

వేదాంగాలు
వ్యాకరణం
బాల వ్యాకరణ సూక్తులు-3


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరవిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

బాలవ్యాకరణసూక్తులు

(బాలవ్యాకరణోద్ద్యోతసంజీవనీవిషయానుశీలనము)

తృతీయభాగము

సమాసతద్ధితక్రియాకృత్ప్రకీర్ణకపరిచ్ఛేదములు,

డాక్టర్ అంబడిపూడి నాగభూషణం

కృతజ్ఞతలు

జననీజనకు లాదిలక్ష్మీప్రసాదులకుఁ బాదాభివందనములు.

లక్షణాక్షరభిక్షవెట్టి యాదరముతోఁ నన్నివిషయములఁ బ్రోత్సహించుచున్న మాపూజ్యగురువర్యులు డాక్టర్ బేతవోలు రామబ్రహ్మంగారియెడ సదా కృతజ్ఞుఁడ.

ఇం దుద్ధరింపఁబడిన, ఉద్ధరింపఁబడకయు నాధారము లనఁదగిన యాయా గ్రంథములకర్తలకును,

ప్రథమరచనముగా నాదరమునకుఁ బాత్ర మైన యీగ్రంథ మిన్నాళ్ళ కేని మూఁడుభాగములుగా ముద్రించుప్రయత్నమున బూన్చిఁయయిదువేల రూపాయిల యార్థికసహాయమందించిన తెలుఁగు విశ్వవిద్యాలయమునకును, కృతజ్ఞతలు

ఈప్రయత్నములో సహకరించిన మా విద్యార్థులు పాలగుళ్ళశ్రీనివాసరెడ్డి, ఘటం భావనారాయణ ప్రభృతులకృషి యెన్నఁదగినది,

ముద్రణమున నాకు శ్రమ చాలవఱకుఁ దగ్గించి శ్రద్ధతోఁ బ్రాధాన్యమిచ్చి ముద్రించిన గౌతమిప్రింటర్స్ మేనేజింగ్ పార్టనర్ శ్రీగునిసెట్టినందశేఖర్ గారికి, తగు సలహాలతో నందముగా 'అట్టహాసము'తో గ్రంథమునకు సౌముఖ్యనుగూడఁ గల్పించిన ప్రముఖకథారచయిత శ్రీవల్లూరు శివప్రసాద్ గారికి అభినందనలు.

పెక్కుఁరవలెఁ గాక సమర్థముగా నీగ్రంథముల కూర్పరులు నేర్పరులు పి. చంద్రశేఖర్, టి.వి. రామారావులను ప్రత్యేకముగా నభినందింప వలసినదే.

☞ క్రిందిభాగము నీగ్రంథమున 48 పుటకుఁ బిదపఁ జేర్చుకొనఁ దగు.

ఇటఁ గొన్నివిశేషములను వీ రిట్లు వివరించిరి. 'నినవర్ణకముల (న.తద్ధితము) తుదిస్వరము లోపించి సరళాదేశసంధి జరుగుట గలదు. కమ్మని+దేనె కమ్మందేనె. (నైష.2.99) చక్కన+పడు చక్కంబడు (ఉద్యో.1.312) [ఉ.288]

ఇట 'నినవర్ణకములు' అనఁగా నిగాగమమును నవర్ణకము నని యర్థము నెన్నఁదగును.

చక్కఁజాయ మున్నగురీతిగా నప్పకవి సాధించినరూపము లసాధువులే [ఉ.288] యనుటకు సందేహము లేదు. కాని ప్రస్తుతవివరణమున వీరును దానికిసన్నిహితముగ నపరూపములనె సాధించుచున్నారు. నినవర్ణములలో స్వరలోప మెట్లో చేసికొనఁగా తెల్లందమ్మి నల్లందొర యిత్యాదిరూపములు గాక తప్పునా? 'సరళాదేశసంధి' యని వివరించుచో సరళాదేశమును మాత్రమె ప్రస్తావించినను ద్రుతకార్యము లెల్ల నగును.కమ్మందేనె యనుచో నిట్ల కదా. ఈవివరణమునకు లక్ష్యముగా 'కమ్మందేనె'యన్న దొక్కటియ కన్పించుచున్నది. ఇట్టియెడలఁ బ్రౌఢ.కొన్నియెడల [సమా.13]నని చెప్పుటయె యెంతవఱ కుచితమో నిర్ణయింపరాకుండఁగా వీ రింకను సామాన్యముగాఁ జెప్పుట సంగతము కా దనక తీఱదు గదా.[చూ.ద్రు.]

ద్విత్వపరకహ్రస్వము :

'ద్విరుక్తం బగుహల్లు పరం బగునపు డాచ్ఛికం బగుదీర్ఘంబునకు హ్రస్వం బగు' [13]ననుసూరిసూత్రమును వీరు ద్విరుక్తం బగుహల్లు పరం బగునపుడు పదద్వయసంధిలో నాచ్ఛికం బగుదీర్ఘంబునకు హ్రస్వం బగు [ఉ.76సూ] నని సవరించిరి. "పదద్వయసంధిలో" ననుదానిని వీ రధికముగాఁ జేర్చిరి. సూరిలక్షణము ననుసరించి యేకపదమునందును [సంధికి భిన్నమైనదశలో?] ద్విరుక్తహల్పరకత్వమున హ్రస్వము రావలసియుండఁగా నది సరి కా దని యీసవరణముచే వరుులవారియభిప్రాయము నెన్నవలెను వేన్నిళ్ళు మూన్నాళ్ళు [నాన్నాళ్ళు] నీళ్ళు త్రాళ్ళు కాళ్ల విళ్ల మున్నగు స్థలములందును గల్గుహ్రస్వమును వైయాకరణులు సమ్మతింపరు. [వ్యా.సం.స.1215]నీళ్లు మున్నగునేకపదములహ్రస్వమును వారించుటకయి యిట్లు పదద్వయసంధి యని చెప్పి రేమో.

బాలవ్యాకరణసూక్తులు

తృతీయభాగము

విషయసూచిక

* ఉ.3, 25 సూత్రములు సిద్ధసమాసములనుగూర్చి వివరించునవి. ఇందుఁ గొన్ని సూత్రములు బాల.2.సూ.వివరణమున గమనింపవచ్చును. ఉ 26.అ.సూత్రము (సిద్ధసమాసములందు జీప్రత్యయము దీర్ఘము పాక్షికముగా హ్రస్వ మగుటయుఁ గలదు) హ్రస్వోదీర్ఘసమాసేఽపి క్వచిన్ జీపః ప్రయోగతః అను వి.వి.వచన మాధారముగాఁ జెప్పిరి. ఉ.27నుండి 68వఱకు సూత్రములు సంస్కృతసంధికార్యములను గూర్చి పేర్కొనునవి. ఉ.83.సూత్రముఁగూర్చి బాల.క్రి.115సూ.వద్ద పరామర్శింపఁబడును. ఉ.90.సూ.ప్రౌఢ.సమా.3.

---

*ఈలక్షణములు చాలవఱకు కాచ్ఛికపరిచ్ఛేదమునను నితరములు కొన్నియితరస్థలము లందును ఉ.లోఁ జెప్పఁబడియున్నవి.

బాలవ్యాకరణసూత్రములు
తృతీయభాగము
సమాసపరిచ్ఛేదము

సమాసము :

సమర్థంబు లగుపదంబు లేకపదం బగుట సమాసంబు. (1) ఈ సూత్రమును వజ్ఝలవా రుద్ద్యోతమునఁ బరిహరించిరి. 'సమర్థంబు' అని లక్షణమునఁ బ్రస్తావింపఁబడుటచే సూరి పిదప సామర్థ్య మన నేమో వివరించెను. వీ రావివరణము సూత్రముగా నిట్లు చెప్పిరి. "పృథక్ప్రసిద్ధార్థంబు లగు పదంబుల కేకార్థీభావంబు సామర్థ్యంబు. ఇది సమాసములందలిసామర్థ్యము. వాక్యములందలిపదములయన్వయము (రాముఁడు రావణుని జంపె) వ్యపేక్షాసామర్థ్యము." వఝలవారియీసూత్రమునం దాలక్షణములు గానరావు. సమాస మన నేమో చెప్పకుండుటచే నది యితర గ్రంథములనుండి తెలియవలయు నని వారియభిప్రాయమా? ప్రధాన మైనసమాసలక్షణమును వీరు వ్యాఖ్యానములోఁ దెల్పిరి. వ్యపేక్షాసామర్థ్యమును గూడ నుదాహరణముతో సూత్రముననే తెల్పుట యిందలిమిక్కిలివిశేషము.

రామునిగుణములు :

"ఇంక సాధ్యము లగునలుక్సమాసములు. రామునిగుణములు, రాముల గుణములు. (ఉ.245) రామునియొక్క గుణము లని యుండఁగా 'సమాస విభక్తికి లోపం బగు.... (సమా.25) అనుసూత్రముచే యొక్కవిభక్తి లోపించును గావున సూరిమతమున వీని నలుక్సమాసము లనరాదు.

వీ రిట సూరిప్రణాళికను విడచి చిం. ననుసరించుచు షష్ఠికి ద్వితీయాతుల్యత్వము విధించికొన్నవా రగుటంజేసి రామునియొక్క గుణములు, రామునిన్, గుణములు, రాముని గుణములు. అనురీతిగా షష్ఠీస్థానిక మగుద్వితీయ

నిల్చియేయుండును గావున వీని నలుక్సమాసము లందురు. ఇది యసంగత మని పైని గమనింపఁగలము.

రాములగుణము లనునది వీరిమతము ననుసరించి యైన నిట నలుక్సమాస మనుటకు వీలు లేకున్నది. కూర్చిలనునయో భవేద్ద్వితీయా తు, లు జసో లశ్శో౽లా స్తా' త్తనియుఁ జిం. 'ల' అనుదానిని ద్వితీయావిభక్తిగాఁ జెప్పినది. కావున షష్ఠి ద్వితీయా(ల)తుల్యరూపము నంది యది లోపింపమిఁ జిం.లో నిట్టివి యలుక్సమాసములు గావచ్చును. కాని యీవ్యాకరణమున ల ద్వితీయావిభక్తి కాదు. సూరి ననుసరించి వఝులవారు నుద్ద్యోతమున నువర్ణ మొక్కటె ద్వితీయగాఁ జెప్పిరి. ఇంక బహుత్వమున సూరి వలెనె ద్వితీయయందును లడాగమమును జెప్పిరి. కావున రాములయొక్క గుణములు, రాములనున్ గుణములు అనుచో నువర్ణము ద్వితీయయును, లవర్ణ మాగమము నై యున్నవి. అట్టియెడల నువర్ణరూప మైనద్వితీయాకారము గలషష్ఠి లోపించినది గదా. మఱి యిది యలుక్సమాస మగుట యెట్లు? (ను ద్వితీయ లోపించినను) లట్టు (ద్వితీయా)విభక్తి కైనయాగమము గావున యుడాగమన్యాయముచే విభక్తివంటి దగును. అట్టి 'ల'వర్ణము లోపింపమింజేసి యిది యలుక్సమాసమె యగు నని వఝులవా రభిప్రాయపడి రేమో తెలియదు. కాని యట్టియెడల రాములయొక్క గుణము లనుచో యొక్కవిభక్తి లోపింపఁజేసినసూరిలక్షణమున 'ల' నిల్చియె యున్నను వీని కలుక్సమాసము లనువ్యవహారము లేనట్లే షష్ఠ్యర్థక మైనద్వితీయ లోపించుటనుబట్టి యిటను నీయవి యలుక్సమాసము లనరాకున్నవి. వీ రట్లు పేర్కొనుట సరి గా దనవచ్చును.

సమాసభేదములు :

'సాంస్కృతికాచ్ఛికమిశ్రభేదంబుచే సమాసంబు త్రివిధంబు' (2) అనుసూరిసూత్రమును మార్చి వీ రిట్లు సూత్రించిరి. "సిద్ధసాధ్యభేదమున నీసమాసము రెండువిధములు. సంస్కృతమందే సిద్ధించిన దనఁగా సంస్కృతవిభక్త్యంతవిగ్రహము గలది సాధ్యము." సూత్రము వ్యాఖ్యానప్రాయ

వైయుండుట వీరిగ్రంథమున సాధారణమె. కాని సూరి సాంస్కృతికసమాస మునే సిద్ధము సాధ్యము ననురీతిగా విభాగించెను. సూరిలక్షణము ననుసరించి సాధ్యసమాస మనఁగాఁ దత్సమములకుఁ జేయఁబడినదే. అచ్ఛికమిశ్రసమాసములకు సాధ్యసంజ్ఞ లేదు. అచ్ఛికమిశ్రసమాసములు (సంస్కృత వ్యాకరణ) సిద్ధము లగుట యసంభవము. అట్టిభేదము కేవలము సాంస్కృతిక సమాసములందే, అందుకే సూరి సాంస్కృతికసమాసమునే సిద్ధసాధ్యములుగా వింగడించెను. సూరిపద్ధతిని మార్చుటలోఁ బ్రయోజనము గాని సూరి పద్ధతిలో దోషము గాని వఝలవారు నిరూపింపరైరి. సూరిలక్షణమును మార్చుటవలన నాయభిప్రాయమును సాధించుటకై వీ రింకొకసూత్రము రచింపవలసివచ్చినది. "సాంస్కృతికమిశ్రాచ్ఛికభేదంబులచే సాధ్యసమాసములు మూఁడువిధములు." (సూ. 70) ఇందును సూరిమతముకంటె భేదము గలదు. సూరి సాంస్కృతికసమాసమును సిద్ధసాధ్యములుగా విభాగించుటచేత సిద్ధసమాసము సూరిమతమున సాంస్కృతికమె యగుచున్నది. వీరు సాధ్యసమాసమును మాత్రమె యటులు పేర్కొనుటచేత సిద్ధసమాసమును సాంస్కృతిక మనుటకు వీలు లేదు. సూరి సిద్ధసమాసమును సాంస్కృతిక సమాసముగాఁ జెప్పుటలో దోసఁ గేమియో చెప్పక దానిని సవరించుట యేలకో యర్థము గాదు. సూరిలక్షణము దురుక్తము గాదు. కాని వీ రాసూరి సూత్రమును దొలఁగించి 2 మఱియు. 70, రెండు సూత్రములుగాఁ జెప్పుటలోఁ బ్రయోజనమును లే దని మాత్రము గ్రహింపఁదగును.

అసలు సమాస మెల్లపుడును సాధ్యమే. కాని తెలుఁగుభాషలో నున్న సాంస్కృతికసమాసములలోఁ గొన్ని సంస్కృతభాషయందే యేర్పడి- సమాసమే తెలుఁగునఁ బ్రాతిపదికగా నిలుచుచుండుటచే నట్టిచోటఁ దెలుఁగున సమాసము చేయుప్రసక్తి లేదు. కావున సిద్ధ (సాధ్య)మను భేదము సాంస్కృతికములందే యుండును. అందుకే సూరి సాంస్కృతికములనే యట్లు విభాగించెను. ఇంక వీరు సిద్ధసమాసమును గొంతవఱకు సూరివలెనే చెప్పియును సిద్ధసమాసములప్రక్రియను గూడఁ దమవ్యాకరణమున నుపదేశించు

చుండుటచే నయ్యది యిటఁ దమగ్రంథముచే సాధింపఁబడుట సాధ్యమె యగు ననిపించును. అందుకే యొకవేళ వీరు సమాసలక్షణమును సూరికి భిన్నముగా 'సంస్కృతవిభక్త్యంతవిగ్రహము గలది, ఆంధ్రవిభక్త్యంత విగ్రహము గలది' యని చెప్పియుందురు. తెలుఁగుసమాసము విగ్రహమున సంస్కృతవిభక్త్యంత మైయుండుట యసంగతము గదా. కాఁగా నీలక్షణ మున విగ్రహము ప్రసక్తియే కేవల మనవసర మని గ్రహింపఁదగును.

ఇట వఝలవారు 3 మొదలు 68 సూత్రములవఱకు సిద్ధసమాసము లనుగూర్చి చెప్పియుండిరి. 'సిద్ధసమాసలక్షణము సంస్కృతవ్యాకరణా దులవలననే తెలిసికొనవలయును' (ఉ.246) కావుననే సూరి యట్టివానిని వివరింపలేదు. కాని వీ రి ట్లని నిర్ణయించియును సాధ్య మాంధ్రవ్యాకరణ సాధ్య మని చెప్పి తమయాంధ్రవ్యాకరణములో సిద్ధసమాసములు సాధిం చుట స్పష్టతకుఁ గావలెను. సంస్కృతవ్యాకరణము నెఱుఁగకయె తెలుఁగు వారలు తెలియుటకు వీలుగాఁ గావచ్చు నిట్లు సిద్ధసమాసములతోపాటు సంస్కృతసంధులు గూడ వివరించిరి.

'సిద్ధసమాసములందు జీప్రత్యయము దీర్ఘము పాక్షికముగా హ్రస్వ మగుటయుఁ గలదు.' (ఉ.265) అనువీరిసూత్రము "హ్రస్వో దీర్ఘ సమాసేఽపి క్వచిన్ జీపః ప్రయోగతః" అనునధర్వణోక్తి ననుసరించి చెప్పఁబడి నట్లు వారును సూచించిరి. కాని 'కుంతీదేవి' దీనికి సరియైనలక్ష్యము గా దని యింతకు ముందు పేర్కొనియు (వ్యా.సం.స.1194) నిట దీనికి లక్ష్యముగాఁ జూపుట విశేషము. మాద్రిదేవి, గౌరిదేవి (ఉ.265) ఇట్టివే.

తత్పురుషాదులు :

'తత్పురుషాదులకు లక్షణంబు ప్రాయికంబుగా సంస్కృతోక్తంబ యగు' (3)ననుసూరిలక్షణమును వీరు "సాధ్యసమాస మవ్యయీభావము లేదు, తక్కినతత్పురుషాదులు సాధారణముగా సిద్ధసమాసలక్షణములతోనే సాధ్యసమాసములును వర్తిల్లును' (సూ.69)అని సూత్రించిరి.

సాధ్యసమాస మనునారంభముచేతనే సాధ్యసమాసవిషయక మవుట స్పష్ట మగుచుండఁగా వీరు తమసూత్రమునఁ బైని రెండవవాక్యమునను 'సాధ్యసమాసములును' అని పేర్కొనుట మిగుల స్పష్టత కని యెంచుదము. సూరి ప్రాయిక మనఁగా వీరు సాధారణముగా ననిరి. సూరి సంస్కృతోక్తంబు యనఁగా వీరు 'సిద్ధసమాసలక్షణము' అనిరి. 'సిద్ధసమాసలక్షణముతోనే' యన్న వీరిలక్షణముకంటె 'లక్షణంబు సంస్కృతోక్తంబ' యనుసూరివచనమె సూటిగను నుద్దిష్టార్థమును స్పష్టముగా నిర్దేశించుచు నున్న దని గమనింపఁదగును. విశేషముగా నేమి సాధింపఁ దలఁచి వీ రీలక్షణముచే సాధించిరో తెలియదు. సూరివివరణము ననుసరించి తెలుఁగున నవ్యయీభావాభావస్థితి స్పష్టము. వీ రాయంశమును సూత్రమునఁ జేర్చిరి.

సూరిలక్షణమున దోషము లని వీ రిట్లు వివరించిరి. "సూరి యీ సందర్భమున మిక్కిలిగఁ బ్రమాదపడెను. తత్పురుషాదులకు.... అని సూత్రించియు, దాని కాచ్ఛికసమాసములను మాత్ర ముదాహరింపక లక్ష్యములు కాని మిశ్రసమాసములను సాంస్కృతికసమాసములను గొన్నిటి నుదాహరింపసాగెను." (ఉ.276)

'అచ్ఛికసమాసములను మాత్ర ముదాహరింపక' యనుటలో నాచ్ఛికసమాసములను మాత్రమే యుదాహరింపవలసియుండఁగాఁ దదితరములను గూడ నుదాహరించె నని వీరియభిప్రాయ మూహింపఁదగును. అంతే కాని యాచ్ఛికసమాసము లసలే యుదాహరింపరా దని యభిప్రాయముగాఁ దలఁపరాదు. ఏ లన నెలతాల్పు, దేవరమేలు, మాటనేర్పరి, తల్లిదండ్రులు ఇత్యాదిగా సూరి చూపినయుదాహృతు లాచ్ఛికసమాసములే కదా. కావున మిశ్ర సాధ్య(సాంస్కృతిక) సమాసములను గూడ సూరి చూపుట పొరపా టని వీరియభిప్రాయము నెన్నఁదగు.

మిశ్రములును, సాధ్యసాంస్కృతికములును సూరిసూత్రమునకు లక్ష్యములు గాకుండు టెట్లో తెలియకున్నది. ఎవరో వ్రాసినసూత్రములకు

సూరి యుదాహరణము లిచ్చిన నేమో. కాని తాను జెప్పినలక్షణమునకు నయ్యవి యుదాహృతు లని తానే చెప్పుచుండ లక్షణమునభిప్రాయ మది కా దని తల్లక్షణకర్త నితరులు విమర్శించుటలోనిసామంజస్య మేమి?

మొదట సమాసమును నిర్వచించి పిదప సాంస్కృతికాదిగా దానిని వింగడించి యటు పిమ్మట తత్పురుషాదుల కని యిట్లు సూత్రించుటచేఁ బూర్వోక్తము లయినసాంస్కృతికాచ్ఛికమిశ్రసమాసములు మూఁడింటి యందును దత్పురుషాదిలక్షణము సంస్కృతోక్త మగు నని సూత్రార్థ మగుట సక్రమము గదా. సిద్ధ(సాంస్కృతిక)ములు సంస్కృతముననే యేర్పడిన వగుటచే నవి సంస్కృతలక్షణయుక్తము లగుట వేఱ విశేషముగాఁ జూప నక్కఱ లేదు గదా. కావున సాధ్య(సాంస్కృతిక)ఆచ్ఛిక,మిశ్రసమాసముల నీసూత్రమున కుదాహరణములుగాఁ జూపవలసియున్నది. సూరి యట్లే చూపెను. అది యుచితము.

వీరు నాచ్ఛికమిశ్ర(సాధ్య)సాంస్కృతికములు సాధ్యసమాసములుగాఁ జెప్పియున్నారు గదా. మఱి వీరిసూత్రమునకు మాత్ర మవి యెల్ల లక్ష్యములు గాకుండు టెట్లు? ఆచ్ఛికసమాసములు మాత్రమె యుదాహార్యము లని తలఁచినవీ రయినను దమసూత్రమునం దిచట సాధ్యసమాసము (ఉ.69.సూ) మొదలుగా నేల పేర్కొనిరి? ఆచ్ఛికసమాసముల కనియే యనక పోయిరా? కాఁగా వీరిలక్షణము ననుసరించి చూచినను మిశ్ర (సాధ్య) సాంస్కృతిక సమాసము లిచట నుదాహరింపవలసినవే. వరుల వారు తద్భిన్నముగా సూరిలక్షణమును విమర్శించుట వారిలక్షణమునకును విరుద్ధమే. వీరు సయిత మిట "ముల్లోకము ము న్నగుద్విగువులును సాధ్యములు సాధువు లగు" (ఉ.276) నని పేర్కొనిరే కద. మఱి సూరిని విమర్శింప నేల?

"షష్ఠీతత్పురుషకర్మధారయద్విగువులు సాధ్యసాంస్కృతిక మిశ్ర సమాసములు గావచ్చును". (ఉ.276) అన్న వీరిపలుకులనుబట్టి యైనను సూరి యాచ్ఛికములనే యుదాహరింపవలె ననుట యెట్లు?

పయివాక్యమం దొకవిశేషము గమనార్హము. సూరికి భిన్నముగాఁ జేర్కొన్నవరుసలవారిలక్షణమునుబట్టి సాంస్కృతికసమాస మనఁగా సాధ్యమె. సూరి సాంస్కృతికమును సిద్ధసాధ్యములుగా విభాగించెను గావున నాతనిమతమునఁ దత్సమములకుఁ జేసినసమాసమును సాధ్య సాంస్కృతిక మనక తీఱదు. వీరు సిద్ధసమాసమును సాంస్కృతికసమాసము గాఁ జెప్పలేదు. కాఁగా సాంస్కృతికసమాస మన్న నే సూరిమతమునందలి సాధ్యసాంస్కృతిక మనునర్థము వీరిలక్షణముచే సిద్ధ మగుచుండఁగా వీరు 'సాధ్యసాంస్కృతిక' మనుట సూరిలక్షణప్రభావమునకు లోనగుటచేఁ గావలయును.

దొంగభయము :

షష్ఠీతత్పురుషేతరసాంస్కృతికమిశ్రసాధ్యతత్పురుషములు సాధువులు కావు. దొంగభయము అనునది సూరి వ్రాసినట్లు పంచమీతత్పురుషము కానేరదు. అదియు షష్ఠీతత్పురుషమె. (ఉ.276) ఇట్టిది షష్ఠీసమాస మని నిర్ణయించియును బిదప "దొంగభయము అనునది మిశ్రసమాసము. ఇది చోరభయము అనుదానివలెఁ బంచమీతత్పురుషము గానేరదు. ఇది షష్ఠీ తత్పురుషము కానోపు" (ఉ.276) ననిరి. కానోపు ననుటలో నిశ్చయము గానరాదు. ఏ మైన నీవివరణమువలన దొంగభయము పంచమీతత్పురుషము గా దనుట కయ్యది మిశ్రసమాస మవుట కారణ మని తేలుచున్నది.

సంజీవనిలోఁ గూడ దొంగభయ మనుదానిని మిక్కిలివివాదాస్పదము చేసిరి. సూరి తత్పురుషాదుల కనుసూత్రమును, వివరణమును ద్విగుకర్మ ధారయౌ యనుచిం.లక్షణము సాధారము చేసికొనియే వ్రాసె ననియు, నాచిం. సూత్ర మాచ్ఛికవిషయకమె యనియు నందువలన సూరి యిట సాధ్యసాం స్కృతికమిశ్రసమాసములను జూపుట సరి కా దనియు వివరించిరి. (వ్యా. సం.న.1156) చిం.విషయము గ్రంథాంతరమున స్పష్ట మగును. ఒకవేళఁ జిం. ద్విగుకర్మధారయౌ యనుదానిచే సాధ్యసాంస్కృతికమిశ్రసమాసముల

సుద్దేశింపలే దని లక్షణమున నాధారము లేకయు నంగీకరించినను సూరి యట్టి వానిని గూడఁ దెల్పుటలో నసాంగత్య మేమి? చిం.కి భిన్నముగాఁ జెప్ప రాదా? చిం.లో విరసపువచనము లనురీతివి జ్ఞాపకసిద్ధము లని వీరును గుర్తించిరి. అట్టిసమాసము లుండఁగా వానిని సూరి యంగీకరించి వివరించు టలో నిర్మూలత యెట్టిది?

దొంగభయ మనుసమాసమును వీ రందుకే తిరస్కరించిరి. ఇంకను నొకవింత యిది. 'దొంగభయము అనునది పంచమీతత్పురుష మనుట చింతా మణివిరుద్ధము. సూరి నిర్బాధ మగురామునిబాణము అనునది తప్పఁ దక్కిన యుదాహృతు లెల్ల సమాసపరిచ్ఛేదతృతీయసూత్రవివరణమున నాచ్ఛిక తత్పురుషసమాసములనె యుదాహరించుట నరయఁగాఁ జింతామణివిరుద్ధము కానిదొంగబయము అనునాచ్ఛికసమాసమునె యుదాహరించె నని తోఁచు చున్నది'. (వ్యా సం.స.1012) దొంగభయ మన్నది (వీరిమతమున) చిం. విరుద్ధము గావున సూరి దొంగభయ మని యుదాహరించినట్లు తద్గ్రంథము లం దున్నను దొంగబయ మనియే సూరి యుద్దేశించె నని చెప్పుట తాత్ప ర్యము. దొంగభయ మని చూపుట సరి కా దనుటకంటె దొంగబయ మని చూపియుండు ననుట మిక్కిలియనుచిత మనకతప్పదు. పిదప నట్లు చెప్పు కుంట కొంతవఱకు బాగే.

కాని భయం బెద్దాన నగునో దానికి వలనవర్ణక మయి (చోరుని వలన భయ మన్నట్లుగనె) దొంగవలన (నితరులకు) భయ మని యర్థము సముచితముగనే కుదురుచున్నది గదా. పైఁగా వీ రింతకు ముందు దొంగ వలనిభయ మనుచోఁ బంచమి చూపియే యుండిరి. (ఉ.245) దొంగవలని భయ మనుచోఁ గలపంచమ్యర్థము దొంగభయ మనుచో నుండకుండుటకు హేతు వేమి? మాటయందలినేర్పు, మాటనేర్పు అన్నట్లుగా, దొంగవలని భయము దొంగబయము అని పంచమియు లోపించుట నంగీకరించిన దొంగ భయ మనునది పంచమీసమాస మనుటలో దోష మేమి? పైని వీరే దొంగ బయము (దొంగవలనిబయము) (ఉ.277) పంచమీతత్పురుషముగాఁ జూపి

యున్నారు. దొంగబయ (దొంగవలనిబయ) మనుచోఁ గుదిరినపంచ మ్యర్థము దొంగభయ మనుచోఁ గుదురకుండు టేమి?

సంజీవనిలో నిట్లు పేర్కొనిరి. "చింతామణిపద్ధతులచొప్పున దొంగ భయము అనుపంచమీతత్పురుషసమాసము సాధువు కాదు. ఎల్లకారకము లందును శేషషష్ఠివివక్ష నిర్బాధము గావున దొంగయొక్క భయము దొంగ నున్, దొంగన్ దొంగభయము అని షష్ఠీతత్పురుషము మాత్రము సిద్ధిం చును" (వ్యా.సం స.1158, 1012) 'ఎల్లకారకములందు శేషషష్ఠివివక్ష'అను వీరివివరణమువలననే యిక్కడియొక్కషష్ఠి యపాదానపంచమ్యర్థమున సైన దనియు నట్లు వలనప్రత్యయార్థమున యొక్క యగుట నిర్బాధ మనియు వరులవారిసమన్వయము స్పష్టమే. దీనినిబట్టి దొంగవలన నని యుంచి నను జిం.లో సమాసము గుదురదు. కావున నాయర్థమునందు దొంగయొక్క యని యుంచుకొని సమాసమును నిర్వహింపవలెను.

పంచమీతత్పురుషసమాసము చిం.పద్ధతులచొప్పున సాధువు గాక పోయిన నటఁ బంచమ్యర్థమున యొక్క షష్ఠిని జేసి (పంచమ్యర్థక) షష్ఠీ తత్పురుషము లందురు గాక. బాల.లో నట్టిసమన్వయమే యుండవలె ననుట యేల? బాల. ననుసరించి యిట్టిపంచమీతత్పురుషములు సాధువు లగుచుం డఁగా నది సరి గా దనియుఁ, బంచమ్యర్థమున షష్ఠి చేసికొని వీనిని షష్ఠీ తత్పురుషములుగానె చెప్పవలయు ననుటయు సమంజస మగునా?

సమాసకేతరస్థలములందుఁ జిం. విభక్తిలోపము చెప్పక షష్ఠికి ద్వితీయాతుల్యత మాత్రమె చెప్పుటంజేసి వలనార్థమున యొక్క చేయవలసి వచ్చినది. అట్టియెడల సమాసమున సాధారణముగా విభక్తిలోపమును జెప్పిన నీప్రక్రియ యనవసరమే కదా! వ్యస్తతలో దొంగవలన భయ మనుచో దొంగయొక్క భయ మనురీతివ్యవహార మున్నదా? చిం.కంటె విశేషముగా సూరి సమాసమున సాధారణముగా విభక్తిలోపమును విధించెను గావున

నట్టివి బాల. ననుసరించి సాధువులే యవు చుండఁగా నేతద్గ్రంథమునసె యవి యసాధువు లనుట తగునా?

సూరి సమాసమున విభక్తుల కెల్ల లోపమును విధించెను. కాన దొంగభయ మను మిశ్ర (సాధ్యసాంస్కృతికములును) పంచమీతత్పురుషము బాల. పక్షమున సాధు వగుటను వీరును స్పష్టము చేసిరి. (వ్యా.సం.స. 1158) కాని సూరి విభక్తిలోపవిధానములోఁ గొన్నియనౌచిత్యములు ప్రస్తావించిరి.

'సమాసవిభక్తికి లోపం బగు అనెడిసూరిసూత్రము నిర్మూల మగు టంజేసి యశాస్త్రీయము. లోపశ్చ.... అని యిట్లు చింతామణి సమాసకము లందె విభక్తిలోపము వచించెను గాని తక్కినసాధ్యసమాసములలో విభక్తి లోపము నంగీకరింపలేదు.' (వ్యా.సం.స. 1158) సూరిలక్షణము నిర్మూలము (అందుచే నశాస్త్రీయమును) అగుటకుఁ గారణము చిం. అట్లు చెప్పకుండుట. చింతామణియం దేమి చెప్పఁబడినదో యది యట్లే చెప్పిన మాత్రమె సమూల మగు నన్న మాట. ఉద్ద్యోతమున వీ రట్లె చెప్పిరా? ఏయుద్దేశ్యముతోఁ జెప్పెనో కాని సూరి నకారంబు ద్రుతం బనఁగాఁ జిం.లో నట్లు యుండుటచే 'చింతామణివాసనచే' చెప్పుట సరి కా దని (ఉ.13) సూరిని విమర్శించిరే. అయ్యది లక్ష్యవిరుద్ధ మయిన నాకారణముచే నకారంబు ద్రుతం బనరా దని చెప్పవలె. 'చింతామణివాసన'ను హేతువుగాఁ జెప్పి రేమి? దీనింబట్టి తమ కిష్ట మైనఁ జిం. కనుగుణముగనె చెప్పవలె. తమ కిష్టము గానిచోఁ జిం. కనుగుణముగాఁ జెప్పినను దప్పే. ఇది యనుచితము కదా. కాఁగాఁ జిం. సమాసకములందు మాత్రమే విభక్తిలోపము చెప్పినది గావున సూరియు నట్లే చెప్పవలె ననుటయు సాధారణముగా సమాసమున విభక్తిలోపము చెప్పుట సరి గా దనుటయు ననంగతము లనక తప్పదు. (సూరిప్రణాళికలోనివై శిష్ట్యము పైని గమనింతము.)

ఇట నెవ్వ రేని జిం.కర్త సమాసకములందు మాత్రమె విభక్తి లోపము చెప్పుట నిర్మూల మనియు నందుచే నయ్యది యశాస్త్రీయ మనియుఁ

జెప్పిన నెట్లుండును? తనయితరవ్యాకరణములలో గ్రహించియును సూరి బాల.లో సమాసకసంజ్ఞనే గ్రహింపలేదు.

'సూరిరచనమునందు నెలయవరుఁడు (నెలచేతన్ అవరుఁడు) నెల ప్రభవుఁడు (నెలవలనన్ ప్రభవుఁడు) ము న్నగుననిష్టరూపములు దుర్వ్యాపము లగు' (వ్యా.సం.స.1158) నని మఱి యొకదోషమును జూపిరి. మిశ్రములందును విభక్తిలోప మంగీకరించెను గావున వి ట్లపరూపము లేర్పడిన వన్నమాట. చిం. ఇటువంటియపరూపములను సాధింపదు. చిం. సమాసకములందు విభక్తిలోపము చెప్పినది గదా. అందుకె సూరి యిటఁ జూపిన నెలతక్కువవాఁ డిత్యాదులను వీరు విమర్శింపలేదు. నెలప్రభవుఁ డపరూపమె. నెలవలనన్ పుట్టినవాఁడు అనుచో సమాసకమె. నెలపుట్టినవాఁ డని యగు నది సాధురూపమా? వరుఁలవారు "సమాసకవిభక్తిలోపము నైతము కవిప్రయుక్తములందె చెల్లును' (వ్యా.సం.స.1158) అని యిటనె చెప్పిరి. నెలపుట్టినవాఁ డని కవిప్రయోగము లేదు గావున నయ్యది సమాసకమ యనఁదగినను విభక్తిలోపము రాలేదన్నమాట. మఱి యట్టిసమన్వయము సూరిలక్షణమున మాత్ర మేల చేయరాదు? నెలప్రభవుఁ డనురీతికవిప్రయోగములు లేవు గావున నట విభక్తిలోపము రా దని చెప్ప నపరూపములు వారింపఁబడునే కదా. చిం.సమన్వయమున కొకమార్గము బాల.లో వే ఱక మార్గము నేల ?"

కవిప్రయుక్తములందె విభక్తిలోపము వర్తిల్లు ననుటయు విచార్యము. నెలవలనఁ బుట్టినవాఁ డనుచో సమాసము చేయఁదలఁచిన విభక్తిలోపము రాకతప్పదు. సమాసమె కాని కవిప్రయోగానుసారముగా విభక్తి లోపింప దన్నచో నెలవలనఁ బుట్టినవాఁ డన్నది సమాస మగునా? ఇట విభక్తి లోపింపకుండుటకు సమాసము కాకుండుటయె హేతువుగా గుర్తింపవలసి యున్నది. కాఁగాఁ గవిప్రయోగానుసారముగా విభక్తి లోపింప దని కాక విభక్తిలోపమునకు మూల మయినసమాసమె లే దని చెప్పుట యుచితము. ఇట్లె నెలచేత నవరుఁడు, నెలవలనఁ బ్రభవుఁ డనురీతిస్థలముల సమాసమె

కా దనుట యుక్తము. కాఁగా విభక్తిలోపము ప్రాప్తించుటయు నపరూపము లేర్పడుటయు సన్నస్థితి లేదు.

దొంగవలనిభయ మనురీతిగా చిం.మతమున నిత్య మగును. అయి త్వము సమాసకములయందే యనరాదు గదా.అట్టియెడ నెలచేతన్ + అవ రుఁడు నెలచేతియవరుఁడు, నెలవలనన్ ప్రభవుఁడు- నెలవలనిప్రభవుఁ డని చిం.ప్రకార మైనఁ గావలదా? అట్టివి గలవా? సమాససాధారణమున విభక్తిలోపము చెప్పినసూరిమతమున నేర్పడు నన్నయపరూపములవంటివి యిత్వస్థలమునఁ జిం.బాల.లు రెండింట నేర్పడుచున్నవే. కాఁగా నిద్దానిం బట్టియు నిట్టిచోట్లఁ దెలుఁగున సమాసమే లే దని గుర్తింపవలసియున్నది.

కాఁగా నెలయవరుఁ డనురీతియపరూపము లేర్పడు ననుసదియు సరి యైనకారణము గాదు గావున సూరి సమాసమున సామాన్యముగా విభక్తి లోపము చెప్పుట నిర్దుష్టమె యని స్పష్టము. కాఁగా దొంగవలన భయ మనుచో సమాసము చేయఁగా విభక్తిలోపముచే దొంగభయ మనురీతిగాఁ బంచమీ తత్పురుషములను జిం.కంటె విశేషముగా సూరి సాధించుట యెంతయు నుచితము. 'దొంగభయము'నుగూర్చి వఝలవారు చేసినవివాదము బాల. మతానుగుణముగనె సరి కా దని గ్రహింపఁదగును.

రామునిబాణము :

'రామునిబాణము అనునది తత్పురుషాదులకు అనునీసూత్రమునకు లక్ష్యము గానేరదు.' (ఉ.276)వీరు దీనిని షష్ఠ్యలుక్సమాసముగా సాధించిరి. సూరిమతమున నీయది లుక్సమాసమె. ఒకవేళ వీరు తలఁచినట్లుగా నియ్యది యలుక్సమాసమె యనుకొన్నను బ్రస్తుతసూత్రమునకు లక్ష్యము గాకుండు టెట్లు? విభక్తిలోపింపనంతమాత్రమున నీయది సమాసమే కాదా? దీనిని షష్ఠీతత్పురుష మనరాదా? విభక్తి లోపింపలే దన్నను షష్ఠ్యంతమునకు మీఁదిపదముతో సమాస మవుట యను(వ్యధికరణ)లక్షణ మిందుఁ గలదే కదా. కావున నీయది ప్రస్తుతసూత్రమునకు లక్ష్యము గా దనుట సరి కాదు.

సమాసకాదులు :

"సూరి 'సమాసకము- బిరుదాద్యుత్తరపదసమాసములు' అనువానిని గ్రహించినట్లే యగపడదు. చింతామణి షష్ఠీతత్పురుషపద్ధతి నీతఁడు గ్రహించినట్లు తోఁచదు" (ఉ.276) బాల.లో నివ్వానిని సూరి పేర్కొనలేదు. అంత మాత్రమున వీనిని సూరి గ్రహింపలే దనుట యసమంజసము. "సమాసంబు కేవలవికృతిపదంబులతోడిది సమాసకం బండ్రు.(5.12) కేవలవికృతి పదంబుతోడిది సమాసకంబు, జననామంబులకు రాజాదులు .... ఇత్యాదిగా శ.ల.సం.(ప్ర.21)లో వీనినిగూర్చి సూరి ప్రస్తావించియేయున్నాఁడు.

షష్ఠికి ద్వితీయాతుల్యత్వవిధానముకంటె మేల్తర మగుప్రణాళిక నెన్నుకొన్నవాఁడగుటచే సూరి చిం. అనుసరించినషష్ఠీతత్పురుషపద్ధతిని, సమాసకసంజ్ఞను గ్రహింపలేదు. చిం. పేర్కొన్నతిజ్మధ్యసంజ్ఞాదులవలెనె పరిహరించెను. (వీరును దిజ్మధ్యసంజ్ఞను జెప్పినట్లు గానరాదు.) సూరి 'గ్రహించినట్లే' యనుటలో వరులవారియభిప్రాయ మేమో, వానిని స్వీకరింపలే దనియా? తెలియలే దనియా? మఱి సూరికిఁ జిం.సూత్రము లర్థములు గాలే దందమా? బాలసరస్వత్యాదులవ్యాఖ్యలను జూచి యైనను దెలిసికొనలేక పోయెనా? సూరియభిప్రాయము నెఱుంగమిచేతనె వరులవా రాతనిప్రణాళిక నంగీకరింపలేకపోయి రన్న నె ట్లుండును?

ఇంతకును సమాససంజ్ఞను వీరును సూత్రముచే విధించియుండలేదు. "కేవలాచ్ఛికపదములతో ఘటిల్లినసమాస మాచ్ఛికము. దీనిని సమాసక మనియు నందురు." (ఉ.277) అని సమాసకము లనుట గల దని వివరణమునఁ దెల్పిరి. చిం. విభక్త్యాదిలోపకార్యమును సమాసకములందుఁ జెప్పెను. అందుకయి యాచ్ఛికసమాసములకుఁ బ్రత్యేక మగువిభాగమును నొకసంజ్ఞయును, నావ్యాకరణమున నవసర మైయుండవచ్చును. కాని సూరి యామార్గము ననుసరింపలేదు. సమాసముల నెల్ల సామాన్యముగనే విభక్తిలోపమును జెప్పెను. బాల.లో అచ్ఛికసమాసములను గూర్చిప్రత్యేకవిధులను

గానరావు. ఉన్నను ఆచ్ఛికసమాసములుగా వ్యవహరించినఁ జాలును. కాఁగా సమాసకసంజ్ఞావిధానమువలనఁ బ్రత్యేకముగాఁ బ్రయోజనము లేకుండటచేతనె సూరి చిం. చెప్పినతిజ్మధ్యసంజ్ఞాదులవలె దీనిని బరిహరించెను. అందు గుణమె కాని దోషము లేదు. దానిని వీరు ప్రత్యేకముగా గుర్తించిరి. కాని దానిచే వీరు సాధించినప్రయోజన మేమి? చిం.లో నున్న ప్రయోజనము గూడ పీ రిట లేకుండఁ జేసిరి. అందుకే యాసంజ్ఞను సూత్రమున విధింపక వివరణమును దెల్పి రేమో. అట్లు వివరింపలే దనియా సూరి దీనిని గ్రహింపలే దని విమర్శించుట?

ఇఁక షష్ఠికి ద్వితీయాతుల్యతవిషయము. ఇది పరిహరించినసూరి ప్రణాళికలోనియొక్కప్రయోజమును వీరే యిట సూచించియున్నారు. "షష్ఠీ తత్పురుషేతరతత్పురుషములవలెనే (దొంగభయము?) కర్మధారయద్విగువులును జింతామణిసూత్రములచేతను, మహాకవిప్రయోగములచేతను జ్ఞాపితము లగునవి యభ్యనుజ్ఞాతము లగును' (ఉ.277) అ ట్లభ్యనుజ్ఞాతము లనఁదగినవానిని గూడ సంగ్రహించునట్టిసూరిప్రణాళిక సరిపడుచుండఁగా దానిఁ దిరస్కరింప నేల? చిం.సూత్రములు, మహాకవిప్రయోగములతోపాటు సూరిలక్షణము పైని గూడ నుచిత మగుప్రమాణబుద్ధి యుంచిన బాగు గదా.

షష్ఠికి ద్వితీయాతుల్యత్వవిధానము ననుసరించుటలో వీరివివరణమున ను భేదము గమనార్హము.

కన్నుంగవ- (కన్నులయొక్క + కవ) పులుగు తేఁడు- (పులుగులయొక్క + తేఁడు) ఇట్టియెడల కన్నులకవ అని యుండ నక్కఱలేదు. సమాససామాన్యలక్షణముచొప్పున నలౌకికవిగ్రహ మందే సమాససంజ్ఞ గలిగి కన్నులయొక్క మొద లగురూపములు కలుగక ముందే విభక్తిలోపాదికమున సమాసప్రాతిపదికము సిద్ధించును. '(ఉ.277) సూరి యిట్టిపద్ధతి యనుసరింపనందువలన నీయవి గానేర వని వీరియభిప్రాయము గావచ్చును. కాని యిదే మార్గములో వీరిప్రక్రియలోఁ గూడ భేదము గలదు. సమా.72సూత్ర

ముచే వీరు సమాసకములయందును షష్ఠికి ద్వితీయాతుల్యత్వమును విధించి యున్నారు. ఇది షష్ఠీతత్పురుష మయియుండఁగా షష్ఠికి ద్వితీయాతుల్యత్వము రాకసుబ్విభక్తులు లోపించుటకుఁ గారణ మేమి? కంటిపాప మున్నగు చోట్ల ద్వితీయాతుల్యత్వము చేయక మానరు గదా. కానిచో నారూపము గాదు. ఏ మైనను షష్ఠీతత్పురుషములందును షష్ఠికి ద్వితీయాతుల్యత్వము నియతము గాదు. అట్టిదానికి వీ రాలక్షణమున నవకాశమును గల్పింపలేదు. షష్ఠికి ద్వితీయాతుల్యతనుగూర్చి పైని విపులముగాఁ జూతము.

జ్ఞాపకసిద్ధములు :

వీ రిట విశేషముగా నొకసూత్ర మిట్లు వ్రాసిరి. "జ్ఞాపకసిద్ధసమాసములు సమాససామాన్యశాస్త్రముచొప్పున సాధ్యములు గావు. వానియందాయాసంధ్యాదిసూత్రములవిశేషవిధులచొప్పునఁ దత్తద్విశేషవిధ్యనుకూలముగా నాయాసమాసములప్రక్రియ నడచును." (సూ.71)ఇది యొకసూత్రముగాఁ బేర్కొనఁబడుట యాశ్చర్యమును గొల్పుటలో వింత లేదు. వివరణముగాఁ జూపఁదగినది.

'నిర్దయ + అలు నిర్దయురాలు. వీనికి సమాసమె సాధువు కాదు. అయినను సంధి 26సూత్రపువిధిచే వీనిసమాసము జ్ఞాపిత మై ఉత్వమును సిద్ధించు' (ఉ.278) ననిరి. ఇట సమాసము సమాససామాన్యశాస్త్రముచే సిద్ధింపదు. కర్మధారయమునఁ బూర్వపదము త్రికస్త్రీసమముగంతధాతుజ విశేషణముల నెది యే నొకటి గావలె. ఇది యేదియుఁ గాదు. నిజమే. కాని సూరి బల్లిదాదిసూత్రమున వివరణములోఁ జెప్పఁగా వీరు సూత్రమునందే (సంస్కృతతుల్యము లనుటతోపాటు) మహతీవిశేషణము లవునవు డాలు శబ్దముతో సమసించు ననిరి. (అచ్చి.3) ఆసూత్రముననుసంధి 26సూత్రమును బ్రస్తావించిరి గాని 'సమసించు' నని సమాసము నచ్చటనే (అచ్చి.3) విధించియే యుండిరి గదా. సంస్కృతతుల్యత్వమునుబట్టి యీసమాసము సిద్ధింపఁజేయఁగా నది సంస్కృత(సమ)ములకు సిద్ధింపదా? వీరు ఉ.తత్స.74

సూత్రమున శ్రీమంతురాలు (బాల.తత్స.71) అని యుదాహరించిరి. దానిం బట్టియు నీసమాసము గుర్తింపఁదగియున్నది. కావున సంధి. 26సూత్రము చేతనే యిట్టిసమాసము జ్ఞాపిత మవు ననుట విచార్యము.

శోకార్తములు + ఒడలులు శోకార్తపుటొడలులు మున్నగుచోట్ల సంధి. 30వసూత్రముచొప్పున వీనిసమాసాధికము జ్ఞాపిత మై తత్సూత్రాను గుణముగా ముగాగమము నిల్చుట దానికి పుంప్వాదేశము మున్నగునవి యగుట సంభవించును.' (ఉ.278) సూరిప్రణాళికను మార్చుకొనుటచేతనె వీరు సమాసములు పెక్కింటిని జ్ఞాపకసిద్ధములుగాఁ జెప్పవలసివచ్చినది. సూరిమతమున శోకార్తములు + ఒడలులు అని యుండఁగా సమాసవిభక్తి (లు) లోపింపఁగా ముపర్ణమునకు పుంపు లగుట మొద లగునవి సామాన్యముగనె సిద్ధించును. ప్రాతిపదికకు విహితమైనముగాగమము నిగాగమము వలెనె విభక్తి కాదు గావున సమాసమున లోపింపక పైరూపములు సాధారణముగనె యేర్పడును. పరుఖలవారు మిశ్ర(సాధ్య) సాంస్కృతికసమాసములలో షష్ఠీతత్పురుష మొక్కటియె సామాన్యశాస్త్రసిద్ధముగా భావించిరి గావున నిట్టి వనేకము వీరికి సమాససామాన్యశాస్త్రసిద్ధములు గావు. ఇట్టివాని నెల్ల సూరి సమాససామాన్యవిధిచేతనె సంగ్రహించుచుండఁగా నాప్రణాళికను బ్రమాదముగా నిరసించి పెక్కుస్థలములు జ్ఞాపకసిద్ధములు చేయు టేల? శాస్త్రగౌరవ మినుమడింపఁజేయుటకుఁ గాఁబోలును.

కృష్ణ + రాయఁడు, కృష్ణరాయఁడు. మున్నగు చోట్ల సమాస (71వసూత్ర మని ముద్రణమున నున్న దది యచ్చుపొరపాటు. ప్రస్తుత సూత్రమె 71.) 75సూత్రముచొప్పున శుద్ధసంస్కృతపదముతోడిసమాసము సాధు వగుచున్నది. (ఉ.278) 'శుద్ధసంస్కృతపదముతోడి' యన్నను నయ్యాది యిటఁ బూర్వపదమె యైయుండు. అసలు శుద్ధసంస్కృత మనుట యుఁ బొరపాటు. ఈసమాసమును జ్ఞాపితము చేయుచున్న 76సూత్రమునొద్ద వీరు దీనిని కృష్ణుఁడు + రాయఁడు అని తత్సమముగాఁ జూపియేయున్నారు.

అదియ యుచితము. కావున నిటఁ దత్సమ మనక శుద్ధసంస్కృత మనుట సమంజసము గాదు గదా. 75సూత్రమున నిట్టిచోట్ల సమాసమె విధింపఁబడి యున్నది. కావున నిద్దానిని వీరు జ్ఞాపితసమాసములచోఁ జూపవలసినయవ సరము గానరాకున్నది. ఇందు విశేషాంశ మేమియు లేమి వఝులవారి యీసూత్రము వ్యర్థము.

త్రికము :

ఆ ఈ ఏ యనుసర్వనామంబులు త్రికంబు నాఁబడు (4) ననుదానిని వీరు తమగ్రంథమున సూత్రముగాఁ జెప్పలేదు. త్రికంబుమీఁది (ఉ.77సూ.) అని యీసంజ్ఞ నుపయోగించి యట వివరణమునం దీసూరిసూత్రము నుదా హరించిరి.

ఆ ఈ ఏ అనుసర్వనామప్రాతిపదికములు త్రిక మనఁబడును. (బా. సమా.4) (ఉ.284) త్రికమునుగూర్చి చెప్పినవఝులవారివాక్యము స్వీయమె. బాల.సూత్రసంఖ్య నిచ్చుటచే నది సూరిసూత్ర మనుకొనరాదు. సూరిసూత్ర మాధారముగా నట్లు స్వయముగాఁ జెప్పి రనవలె.ఏ లన సూరి సర్వనామము లనెనే కాని 'సర్వనామప్రాతిపదిక' లనలేదు. అన నక్కఱ లేదు గనుక. ఆ ఈ ఏ యనునవి ప్రాతిపదికములే యయియుండఁగా మఱలఁ బ్రాతిపదిక లనుట వివరణమె యగును. సూత్రమున వివరణ మేల? అవసర మైనఁ బిదపఁ జేసికొనవచ్చును వ్యాఖ్యానము. సూరిసూత్రము నిర్దుష్టమె. వఝుల వారును సూత్రముగాఁ జెప్పలేదు. వివరణమునఁ జూపిరి.

ఇది సూత్రముగాఁ జెప్పుటలోనిదోష మేమో వారు వివరింపలేదు. సూత్రముగాఁ జెప్పవలసినది యగుట నిర్దుష్టము.

కర్మధారయము :

కర్మధారయంబు త్రికస్త్రీసమముగంతధాతుజవిశేషణపూర్వపదంబయి

యుండు (5) ననుసూరిసూత్రము దుష్ట మని వరుసగా నిట్లు ప్రతిపాదించిరి.

'అ ఈఏ అనునవి పదములు కావు. కావున నట్టిత్రికమునకు సమాస యోగ్యతయే లేదు. కావున సమా.76సూత్రముచెప్పిన వానిసమాసము ప్రత్యే కముగా సూత్రింపనగును. (ఉ.283) (వ్యా.సం.స.1198) కావునఁ ద్రికము పీసూత్రమునఁ జెప్పరా దని వీరినిర్ణయము.

ప్రత్యేకముగా విధింపవలయు నన్నవీ రది యెట్లు సాధించిరి? ద్వీరుక్తం బగు- అను76సూత్రము గాని, త్రికంబుమీఁదిహల్లునకు- అను 77సూత్రము గాని ప్రత్యేకముగా వీనికి సమాసము విధించుట లేదు. ఇట్లు వివరించిరి.

అ ఈఏ అనుసర్వనామప్రాతిపదికములు త్రిక మనఁబడును. (బా. సమా.4) ఈసూత్రపుజ్ఞాపకముచేతఁ ద్రికాదిమిశ్రసమాస మభ్యనుజ్ఞాత మగు చున్నది. (ఉ.284) ఈసూత్ర మనఁగా 76,77సూత్రములు గావచ్చును. బాల. సమా.4సూత్రమును వీరు సూత్రముగాఁ జెప్పలేదు గదా. త్రిక సంజ్ఞను జెప్పినయాసూత్రముచే సమాసము జ్ఞాపిత మవుటయుఁ గేవల మసం భవము. హ్రస్వము చెప్పిన76సూత్రముకంటెఁ ద్రికంబుమీఁది-అను77 సూత్రముచే నీసమాసము జ్ఞాపిత మయిన దను టొప్పును. ఇంతకును దీనిచే నభ్యనుజ్ఞాత మగున దేమి సమాసము? త్రికమునకు మీఁదిపదముతో సమా సమా? మిశ్రసమాసమా? అ + అది అయ్యది యనురీతిగా నాచ్ఛికసమాస ములయెడ వీవిధి సార్థకమె యగుచుండఁగా నియ్యది మిశ్రసమాసములకు జ్ఞాపక మగుట యెట్లు? ఇట్టి వాచ్ఛికసమాసములు లేనపుడే మిశ్రసమాసము లందు మాత్రమె యుండవలయుటంజేసి త్రికాదిమిశ్రసమాస మభ్యనుజ్ఞాత మ్మవునట్లు చెప్పవచ్చును. అచ్ఛికసమాసములు గలవు కావున నిట వయ్యుల వారు మిశ్రసమాసములను బ్రస్తావించుట యసంగతము. సూరిప్రణాళికను దిరస్కరించుటచే నె ట్లేని మిశ్రసమాసములు జ్ఞాపకసిద్ధములు చేసికొనవల సినస్థితిచే వీరు మిశ్రములను గలుపుచుండిరి.

త్రికముమీఁదిహల్లునకు ద్విత్వము గల దనుటచేఁ ద్రికము పూర్వపదముగా నుండుట గల దని యర్థముతో నీసమాసము జ్ఞాపిత మయిన దందము. కాని యిట మాత్రము త్రికమునకు వీరు ప్రత్యేకముగా సమాసమును విధించిరా? ఇంకను 'త్రికంబు పూర్వపదం బయియుండు' ననుసూరిలక్షణమె ప్రత్యేకవిధానముగా నున్నదే. ప్రత్యేకవిధానము నంగీకరింపక ప్రత్యేకవిధానము చేయవలె ననుచు జ్ఞాపితము చేయువఝలవారిమార్గ మెంత సక్రమముగా నున్నదో వేఱ చెప్ప నక్కఱ లేదు.

అసలు వీ రనుసరించినపద్ధతిలో నీసమాసమును బ్రత్యేకముగాఁ జెప్పవలసినయవసరము గానరాదు. 'అది + కన్య-అక్కన్య, వానికిన్ + పురుషునకున్- అప్పురుషునకున్ ము న్నగుచోటులందు అది, వానికిన్ ము న్నగు రూపములు సిద్ధింపకముందే సమాససంజ్ఞ కలిగి విభక్తిలోపాదికము గల్గుటచేత ఆ ఈ ఏ అనుప్రాతిపదికలు నిల్చుటయు సంభవించెను' (ఉ.295) సూరివలెఁ గాక వీరు సమాసములలో నలౌకికవిగ్రహమును, నందు సంస్కృతవిభక్తులే లోపించుటయు ననుమార్గ మెన్నుకొనిరి. కావున వాఁడు కొడుకు అనుచో ఆ + సు కొడుకు + సు- ఆకొడుకు అనురీతి నేర్పడుటలో విశేషమేమి? (ఉ.242) కావున వీనిసమాసమును బ్రత్యేకముగా సూత్రింప నగునని వీరు చెప్పుట వీరిప్రక్రియావిధానమునుబట్టియె యనవసర మని నిర్ణయింపఁదగును.

సూరి యిట్టిప్రక్రియామార్గము ననుసరింపలేదు. మఱి యాతనిమతమునఁ ద్రికమునకు సమాసము ప్రత్యేకముగా విధింపవలసినయవసర మున్నదా? ఉన్న దన్నఁ 'ద్రికంబు పూర్వపదం బయియుండు' నన్నయీలక్షణమట్టి దనుట యింతకుముందే గుర్తించియుంటిమి. కాని యిట నింకను బరిశీలించి నిర్ణయింపవలసినయంశ మొండు గానవచ్చుచున్నది.

'కర్మధారయంబు త్రిక- పూర్వపదం బయియుండు' ననుసూరిలక్షణమున (ద్వంద్వాదులవలె) త్రికాదులకు మీఁదివిశేష్యముతోఁ గర్మధారయ

మును విధించుట ప్రధానముగాఁ దోఁపదు. కర్మధారయస్వరూపాభివర్ణనమె యిందుఁ గలదు. 'ఆకన్య-అను కర్మధారయసమాసమున 'ఆ' అనునది పూర్వ పదముగా నున్నది' యనురీతిగాఁ జెప్పుటయె కాని 'ఆ అనుదానికి కన్య యనుదానితోఁ గర్మధారయ మగు' నని చెప్పుట సూత్రాభిప్రాయము గాదేమో. ఆపక్షమున నీయవి పదములు కావు కావున సమాసయోగ్యత లే దిత్యాదిగా వఝలవారు వివరించుట సరి కా దని చెప్పవచ్చును. రాముబాణ మనుచో రాము అన్నది పూర్వపద మనుచో అది పదము గాదు గావున నట్లు చెప్పరా దనుట యెట్లు యుక్తము గాదో యట్లే యిదియును. అయిన సూరిమతము ననుసరించి ఆకన్య యని యేర్పడుట యెట్లు? అది + కన్య అనియె యుండఁగా (మిశ్రసమాసము సూరిమతమున జ్ఞాపితము చేసికొనన క్కఱ లేదు.) ప్రస్తుతవిధానముచేతనె అది యనుదానికి 'ఆ' యను (సర్వనామ) త్రికరూపము గల్గు నని చెప్పఁదగు. ఈయంశ మింకను నిశితముగాఁ బరిశీలింపవలసియున్నది.

అట్లు గాక ఆ ఈ ఏ యనుప్రాతిపదికలకే సమాసము వివక్షిత మైన దన్నపక్షమునను నం దసాంగత్య మేమి? సమాసయోగ్యత లేదు గావునఁ బ్రత్యేకముగా విధించుకొనవలె ననిరి వీరు. ప్రత్యేకముగా విధించినఁ బ్రాతిపదికమున కైనను సమాస మగును గదా. అట గుణవంతురాలు ఇత్యాదు లెట్లయినవి? అజ్ఝలోరాలుశబ్దేన సమానార్థకతా యది- అని చెప్పుటచేతనే కదా. (వ్యా.సం.స.357) 'కర్మధారయంబు త్రిక- పూర్వపదం బయియుండు ననునీలక్షణమె యట్టిప్రత్యేకవిధానముగా గుర్తింపఁగా నీప్రాతిపదికలకు సమాస మగుటలో వింత యేమియు లేదు గదా. త్రికంబుమీఁదియసంయుక్త హల్లునకు ద్విత్వంబు' అనుదానిచే జ్ఞాపితము చేసినవఝలవారిమార్గముకంటె 'కర్మధారయము త్రిక- పూర్వపదం బయియుండు ననుసూరిలక్షణముచేతనె యిట్టిసమాసములు సముచితములుగా సాధింపఁబడును.

కావున నీసూరిసూత్రమునఁ 'ద్రిక'శబ్ద ముండుట యవసర మని గుర్తింపఁదగును.

'స్త్రీసమముతోడికర్మధారయమును వేఱ చెప్ప నేల?' (ఉ.283) యని ప్రశ్నించిరి. అనఁగా సూరిసూత్రమందలిస్త్రీసమదళము వ్యర్థ మని భావము. అందుకే కాఁబోలుఁ దమలక్షణమున వీ రద్దానిని దొలఁగించిరి. వేఱ చెప్ప నేల యందు రేమి? స్త్రీసమమునకు సమాసము మఱి యే దేని శాస్త్రముచే సిద్ధించుచున్నదా? దాని నుదాహరించిన బా గుండెడిది. స్త్రీసమమునకుఁ గర్మధారయము గుదు రనిచోను, అట్లు సమాస మగుట వే ఱొకసూత్రముచే సిద్ధ మైయున్నచోను మాత్రమె యీసూత్రమున స్త్రీసమశబ్దము వ్యర్థ మగును. అట్లు గాకుండుటచే సూరిలక్షణమున స్త్రీసమశబ్ద మవసర మని గుర్తింపక తప్పదు గదా.

కర్మధారయసామాన్యలక్షణము ననుసరించి విశేషణము లెల్లఁబూర్వ పదములుగా నుండఁదగినవే. అవి త్రికస్త్రీసమముగంతధాతుజవిశేషణములు మాత్రమె యనియు నితరము లుండ వనియు సూరిలక్షణము నియమించు చున్నట్లు గ్రహింపవచ్చును. వీరు దమసూత్రమున 'డుమంతములు గా' వని చెప్పిరి. ఏవి యుండునో కాక యేమి యుండవో తెల్పుట యుక్త మని వీరియభిప్రాయము గాఁబోలును.

స్త్రీసమములు పూర్వపదములుగా నుండుట సహజసిద్ధమె' కాన వేఱ చెప్పఁ బని లే దని భావించుచో మఱి వీరు తమసూత్రమునఁ బూర్వపదము 'మువర్ణకాంతము గావచ్చు' నని యేల చెప్పిరి? మువర్ణకాంత మగుటను వీరు చెప్పుట యుచితమె. కాని స్త్రీసమ మగుటను సూరి చెప్పుట యుచితము గాదు, పూర్వపదము లేవి యగునో చెప్పుటలో లాఘవముతోపాటు సమగ్రత కూడ సూరిలక్షణమున సిద్ధించినది. అట నట జ్ఞాపితములు చేయుటకంటె సూత్రమున స్పష్టముగా నిర్దేశించిన సూరిమార్గ ముచితము.

ద్వంద్వాదులలో నేది కూడదో యది చెప్పక సూరివలెనె వీరును నేది యుండునో యదియే పేర్కొనిరి. ఇట సూరి స్త్రీసమమును బేర్కొనుట

యవసరము, సంప్రదాయానుగుణము నని గమనింపఁదగును.

"వర్ణకాంత- అనినచో ముగంతసిద్ధి యగును గాని ముగంత- అను టచే ముకవర్ణకాంత అనునర్థము రానేరదు గదా. ఆపట్టున సరసపువచనము అనుదానిసిద్ధి యెట్లు?" (ఉ.283) కావున సూరిసూత్రమున 'ముగంత' అనుట సరి గా దనియు ముకవర్ణకాంత అనవలయు ననియు వీరియభి ప్రాయము. ఇది యుచితముగానే కన్పించుచున్నది.

కానీ యిట ముగంతశబ్దముచే సూరి యాగమమునే యుద్దేశించె నని భావించుట కవకాశము గానరాదు. సూరి దీనికి లక్ష్యముగా బెడిదపుటడిదము అనునది చూపెను. బాల.చే సాధ్యము గా దని వఝలవారు పేర్కొన్న 'సరసపువచనము' వంటిదే బెడిదపుటడిదము. 'అడిదము' అనునేకవచనాంత రూపమునుబట్టి పూర్వపదము ముకవర్ణకాంతమె కాని ముగాగమాంతముగాదు. అసలు ముగాగమాంత మనుటయె సమర్థింపవలసిన దై యున్నది. ముకవర్ణ కేతర మయినవిభక్తి పర మగునపుడు ముగాగమ మగును. అట్టియెడల ముకవర్ణకేతర మయినయావిభక్తియే యంతమం దుండును గాని ముగాగమ మంతమం దుండదు గదా. ఇంక సమాసమున విభక్తి లోపించును గావున ముగాగమమే చివరి దగుటవలన ముగంత మని యుండు నని సమర్థించు కొనవలసియుండును. అది యెంతవఱ కుచితమో చెప్పఁజాలము.

ఇంక బెడిదపుటడిద మనులక్ష్యము ననుసరించి 'ముగంత'శబ్దముచే ముకవర్ణకాంతమునే సూరి యుద్దేశించె నని చెప్పకతీఱదు. అట్టియెడల ముకవ ర్ణకాంత- అనుదైర్ఘ్యమును, మ్వంత అనురీతి నస్పష్టక్లిష్టతలను వారించు టకై యుచ్చారణసౌకర్యమునకుఁగాను ముకవర్ణముపై కకారమును జేర్చి సూరి ముగంత-యని ప్రయోగించె నని యెన్నఁదగును. మొత్తముపై ముగంత అనుటలో నాగమమె సూరి యుద్దేశించె ననుట (అతఁడు చూపిన లక్ష్యము ననుసరించియు) విరుద్ధమె. ముకవర్ణకాంతమునె సూరియుద్దేశించె ననుట స్పష్టము.

అయ్యును -మువర్ణకాంతంబులయు బహువచనంబునకు (కార.20) అనుచోవలె నిచటఁ గూడ సూరి మువర్ణకాంత- అనియె చెప్పిన నింకను స్పష్టముగా నుండెడి దనవచ్చును. ప్రయోజనాంతర మెది యేని సూరి యుద్దేశించె నేమో తెలియకున్నది.

'ధాతుజవిశేషణములును స్త్రీసమములె. అట్లంగీకరింపనిచో వానికిఁ బ్రథమైకవచనలోపము గల్గు టెట్లు? కల్గనిచో వానికి వాక్యప్రయోగయోగ్య మగుపదత్వము సిద్ధించు టెట్లు?' (ఉ.283) అనిరి.అనఁగా ధాతుజవిశేషణములు వేఱుగాఁ బేర్కొనఁ నక్కఱ లే (అవి స్త్రీసమములు గాన స్త్రీసమశబ్దముచే సంగ్రహింపఁబడును.) దని వీరియభిప్రాయము.

ధా.వి.లు స్త్రీసమములు గావు. (చూ.ద్రు.) ధాతుజవిశేషణములకు విభక్తి వివక్షించునపుడు తచ్ఛబ్దం బనుప్రయుక్తం (సమా.9) బయి విభక్తితో వచ్చినవాఁడు, వచ్చినది మున్నగురీతిగాఁ బదత్వముతో వాక్యప్రయోగయోగ్యములగుచునే యున్నవి.ఇట్లుప్రథమైకవచనము నిల్చియుండుటచే పేనిని స్త్రీసమము లనుట కుదురదు.వఝులవారిమతముచొప్పున నివి స్త్రీసమములు. కావునఁ బ్రథమైకవచనలోపముతోఁ బ్రయోగయోగ్య మగుపదత్వము కల్గఁగా రాముఁడు వచ్చిన, సీత రాఁగల, లక్ష్మణుఁడు రాని- మున్నగురీతిగాఁ బ్రయోగింపఁబడుచుండవలయును. కాని యట్టి వుండవు.

వీరు సూరిలక్షణము నింకను విస్తృతపఱచి "విశేషణములకు విభక్తి వివక్షయందుఁ దచ్ఛబ్దం (అది,వాఁడు-అవి-వారు మొ॥ఆశబ్దరూపములు)బనుప్రయుక్తం బగు-చేయుచున్నవాఁడు' (ఉ.289) అని చెప్పిరి. విభక్తివివక్షలో ననుప్రయుక్త మవు ననుటచే చేయుచున్న- అనువిశేషణమునకుఁ బ్రథమావిభక్తి వివక్షింపఁగాఁ దచ్ఛబ్దము విశేషణముపైఁ జేరి యేకత్వమున మహదర్థమునందు చేయుచున్నవాఁడు అని యవుచున్నది. ఇది ప్రథమైకవచనాంతరూపము.(ద్వితీయాదులలో చేయుచున్నవానిన్, చేయుచున్నవానిచేత ననురీతిగా నగును.) ఇటఁ బ్రథమైకవచనలోపప్రసంగమే లేదే.

వీనిని స్త్రీసమము లనుట యెట్లు. ఉమంతకార్యము లవుచుండఁగా. వఝల వారియభిప్రాయము పైని విపులముగాఁ బరామర్శింతము.

కాఁగా ధా.వి.లు స్త్రీసమము లనుట సూరిప్రణాళికకే గాక వఝల వారిప్రక్రియావిధానమునకును విరుద్ధమె. ఇట్లు ధా.వి.లు స్త్రీసమములకంటె నితరము లగుటచేఁ బై సూరిసూత్రమందలిస్త్రీసమశబ్దముచే నివి సంగ్రహింపఁబడనేరవు గావున వానిని బ్రత్యేకముగఁ బేర్కొనుట యవసరము.సూరి యట్లు చెప్పుట యుచితము.

సంజీవనిలో మఱియుఁ గర్మధారయమే యన నేల? మూఁడులోకములు నాలుగువిధములు మున్నగుద్విగువులు సయితము మి ట్లుదాహరింపఁదగినవే కద.' (వ్యా.సం.స.1198) యనిరి. అనఁగా మిశ్రములు కర్మధారయములె గాక ద్విగువులును గలవని యుద్దేశ్యము.అట్టిచో 'కర్మధారయమే యన నేల?' యనుట వింత. వీరు చూపిన మూఁడులోకము లన్నది కర్మధారయేతరమా? 'ఇయ్యది సంఖ్యాపూర్వంబు ద్విగువు నాఁబడు' నని సూరి పూర్వపదము సంఖ్యావాచక మగుకర్మధారయమె ద్విగు వనఁబడు నని స్పష్టము చేసెను గదా. అట్టియెడల (నుద్ద్యోతమున వీరు చెప్పినట్లు) కర్మధారయముకంటె వేఱుగా ద్విగువును బ్రత్యేకముగాఁ బ్రస్తావింపవలసిన యవసర మేమి?

ఇంతియ కాక 'సూరి యీసూత్రమున కాచ్ఛికసమాసములనే యుదాహరించుటలో నభిప్రాయ మేమో తెలియకున్న (వ్యా.సం.స.1198) దనిరి. ఇట సూరి యుదాహరించిన 'ఏబ్రుందము' అన్నది యాచ్ఛికసమాసమా? బృంద మనుతత్సమముచే నీయది (మూఁడులోకము లనువిధముగనె) మిశ్రమె కదా.

మొత్తముమీఁద నీసూరిలక్షణము వఝలవారు తలఁచినట్లుగా దుష్టము గా దని స్పష్టము.

ఇంక నిర్దుష్టముగా నుండు నని వీరు సూరిసూత్రస్థానమునఁ గల్పించినసూత్రము పరామర్శింపవలసియున్నది.

"సమానాధికరణము లగుకర్మధారయద్విగువులలో సమాసపూర్వావయవము డుమంతము కారాదు. ముడర్ణకాంతము కావచ్చును. కాని యాముడర్ణమునకు పుంపు లాదేశము కావలయును. ముడర్ణకవిరహితము కారాదు." (ఉ.74సూ.)

ఇది సూత్ర మగుటంగూర్చి వింతపడ నక్కఱ లేదు. వచ్చులవారి సూత్రము లిట్లు వ్యాఖ్యానప్రాయముగా నుండుట సాధారణమె. ఇందు 'సమానాధికరణము లగు' అనుదళము కేవలము వివరణప్రాయము. సమానాధికరణములు గానికర్మధారయ'ద్విగు'వులు లేవు గదా. అట్టియెడల 'సమానాధికరణము లగు' అని చెప్పుటవలనఁ బ్రయోజనమే మున్నది? చెప్ప నక్కఱ లేదు.

రాముఁడు రక్షించినభృత్యుఁ డనుచో రక్షించినది రాముఁడు కాఁగా రక్షించిన అనుధా.వి. భృత్యు డనుదానితోఁ గర్మధారయము నందినది. ఇది కర్మధారయ మయ్యును సామానాధికరణ్యము లేదు గదా! అందుకే వీరు 'సమానాధికరణము లగుకర్మధారయద్విగువు' లని చెప్పి రందమా? అట్టి యుద్దేశ్యము వీరికి లేదు. ఐనను నిట్లు చెప్పనిసూరిమతమున దోష మున్నదా? ఇట సామానాధికరణ్యము గుదురమింజేసియె కదా సూరి యిట్టిసమాసమును 'గర్మాదులకుం బ్రాధాన్యవివక్షయందు ధాతుజవిశేషణంబులు కర్త్రాదంబులె వానితోడ సమసించు' (సమా.26) అని ప్రత్యేకముగా విధించెను. వీరు గూడ నదేపద్ధతిలో (ఉ.82.సూ) సూత్రించియే యుండిరి. ఇట్లాసమాసము ప్రత్యేకముగా విధించుటచే నిట సయ్యోదువిరోధ మేమియు లేదు. పయిఁగా నట్టిప్రత్యేకస్థలములలోనికర్మధారయములందును బూర్వపద మిట సూరి పేర్కొన్నలక్షణమున కనుగుణముగా ధా.వి. అగుట గమనింపఁదగు. కావున 'సమానాధికరణంబులగు' ననువచ్చులవారిసూత్రమునందలిదళము వ్యర్థమే.

సంఖ్యాపూర్వక మైనకర్మధారయమె ద్విగువు నాఁబడును. కర్మధారయ మనరాని ద్విగువు కలదా? అయిన ద్విగువును వేఱుగాఁ బరిగణింపనేల? సమానాధికరణంబులగు, ద్విగువు అనువానిని జెప్పుటవలనఁ బ్రయోజనవిశేష మేమియో తెలియకున్నది. వఝలవారు వివరింపలేదు. 'కర్మధారయంబు' అనున దొక్కటి పేర్కొనఁదగియున్నది. సూరి యట్లు చెప్పుట సూత్రలక్షణయుక్త మైయున్నది.

ఇవి యెల్ల సమాసములె యైయుండఁగా మఱల 'సమాసపూర్వావయవము' అని సమాసశబ్దమును జేర్పనవసర మేమి? కర్మధారయంబునఁ బూర్వావయవం బన్న మాత్రముననే వఝలవా రుద్దేశించినయర్థము సిద్ధమగుచున్నది. సూరి 'పూర్వపదంబు' అనుటలో దోష మున్నదా? లాఘవమును గలదు. అది సూక్తమె కదా.

ఇట్టిసమాసమునఁ బూర్వావయవము 'డుమంతము కారాదు' అనిరి. దీనికిఁ బ్రయోజన మేమి? ఇట్లనుటవలన 'బల్లిదుఁ డగుమగఁడు అను విగ్రహము గల బల్లిదమగఁడు అనురీతివి యుండరాదు.' (ఉ.283) ఈ యంశము సూరి తనలక్షణమున స్పష్టము చేసియుండెను. 'త్రికస్త్రీసమముగంతధాతుజవిశేషణపూర్వపదం బయియుండు' ననుటచేఁ ద్రికాదిభిన్నమగుడుమంతము పూర్వపదముగా నుండ దని యీయర్థము సూరిలక్షణసిద్ధమె. కాన నిందు వఝలవారు విశేషముగాఁ జెప్పినది గాని యందుకయి సూరిలక్షణమును మార్పవలసినయవసరము గాని లేవు. కాని వీరిసిద్ధాంతమునకు వీరిలక్షణముకంటె సూరిలక్షణమె సాధక మైయుండుట గమనింపవలసియున్నది.

వీ రొకచో 'వానికిన్ + పురుషునకున్'-అప్పురుషునకున్'(ఉ.285) అని చూపిరి. ఇట 'వానికిన్' అనుచోఁ బూర్వావయవము డుమంతము గాదా? డుమంత మగుట నుదాహరించుచు డుమంతము గా రా దని లక్షణము చేయుట యెప్పునా? ఇంక వానికిన్ అనురూపము సిద్ధింపకముందే (అలా

కికవిగ్రహమునందు) విభక్తిలోపముచే అపురుషునకున్ అని యవును గాన నయ్యది డుమంతము గా దందురా? పురుషునకున్ అనుదానికి విశేషణ ము 'అ'శబ్దము ప్రథమైకవచనమున వాఁడు(అతఁడు) అని కాక తప్పదు. కావున 'వానికిన్' అనురూపము గాక ముందే యయిన నిచ్చటి 'అ'శబ్దము డుమంతము కాకపోవు టెట్లు? అది యట్ల యనుకొన్న-వీ రెల్లయెడల నిట్లే యలౌకికవిగ్రహములో విభక్తిలోపము చూపుచుందురు. కావున బల్లిదుఁ డైన మగఁడు అనుచోఁ గూడ బల్లిద+సు, మగ+సు అను రీతిగాఁ జూపవలె. అపు డియ్యదియుఁ బై ని 'అ'శబ్దమువలె డుమంతము గా దనవలె. అట్టిచో బల్లిదమగఁ డని యగుటలో విప్రతిపత్తి యే మున్నది? ఇంకను నెల్లయెడల నలౌకికవిగ్రహముచేఁ బ్రాతిపదిక డుమంత మసరా కుండుటచే డుమంతము కా రా దను నిషేధము వ్యర్థము కాదా?

ఇఁక 77. (వఝల వారు 76 అనుట ప్రమాదము) సూత్రపుఁ బ్రత్యేకవిధివలన అపురుషుఁ డనురీతిస్థలములఁ బూర్వపదము డుమంత మగుట జ్ఞాపిత మందురా? అ ట్లని వీరు స్పష్టము చేయలేదు. ఇంకను నాసూత్రముచే త్రికమునకు సమాసమునా? (లేక మిశ్రసమాసమునా?) కాక పూర్వావయవము డుమంత మగుటనా? దేనిని జ్ఞాపితము చేయుదురు?

సూరిమతమున నన్న వాఁడు+పురుషుఁడు అపురుషుడు, వచ్చిన వాఁడు+రాముఁడు వచ్చినరాముడు అనురీతిగాఁ బూర్వావయవము డుమం తమ యైనఁ గావచ్చును. త్రిక,ధా.వి.లకు సూత్రమునఁ బ్రత్యేకగ్రహణము కలిమింజేసి యిట విరోధ ముండదు. కాఁగా (సూరి సిద్ధాంత మేయదియో పరిశీలించి కనుఁగొనవలసియున్నది కాని) ఇట్లు, వీరిలక్షణముకంటె సూరి లక్షణమె వీరి ప్రక్రియాపద్ధతికి సాధక మైయున్నది గదా.

కాఁగా వఝలవారు 'డుమంతము కారాదు' అని సూత్రించుట వారి ప్రక్రియావిధానమునుబట్టియే సమంజసము గా దని నిశ్చయింపవచ్చును.

సూత్రమునఁ బిదప వీరు 'మువర్ణకాంతము గావచ్చును' అనిరి సూరి 'ముగంత' అని చెప్పుట సరి గా దనుటకే వీ రిట్లు చెప్పిరా? సూరి

లక్షణమునందలిమిగిలినభాగమువలెనె దీనిని వివరణమునసే స్పష్టము చేయ వచ్చునే. కాక యువర్ణకాంత మగుటను సూత్రమునఁ జెప్పవలసియున్న దనునుద్దేశ్యముతోనే వీరు చెప్పియుందురు. అపుడు 'స్త్రీసమ మగు నని వేఱ చెప్ప నక్కఱ లే' దని (ఉ.283) వీరు సూత్రిని విమర్శించుట సంగ తము గాదు. అంతే కాక స్త్రీసమములను వీరు సూత్రమునఁ జెప్పకుండు టయు సరి కాదు. అపుడు డుమంతము కారా దని వేఱ చెప్ప నవసరము లేదు, ఇ ట్లీవాక్యముచే వీరిలక్షణమున ననౌచిత్యములు పెక్కగుచున్నవి.

ఆపిదప వీరు 'కాని యాయువర్ణకమునకు పుంపు లాదేశము కావల యును' అనిరి. ఇదియు సూత్రమునందే చెప్పుట కేవల మనవసరము. కర్మధారయమునఁ బూర్వపదము యువర్ణకాంత మగుటను జెప్పినఁ జాలు. ఆయువర్ణకమునకు 'కర్మధారయంబులందు-(సంధి.32) అనుసూత్రముచే పుంపు లెట్లు నవును. ఆసూత్ర మిచ్చటియువర్ణమునకే గదా పుంపులను (నిత్యముగా) విధించుచున్నది. కావున పుంపులు కాక తప్పదు. అట్టియెడల నిట విశేష మన్నట్లుగా పుంపులు గావలయుటను బేర్కొన నవసర మేమి? కావున సూత్రమం దీవాక్య మనవసరము. వివరణమునఁ జెప్పుకొన నిబ్బంది లేదు.

ఇట వీరు 'యువర్ణకముగాగమములకు పుంపులు వచ్చిన బల్లిదపు కొలము బల్లిదంపుకొలము అనునవి నిర్బాధము" (ఉ.283) లనిరి. వీరు చెప్పినట్లుగనే పుంపు లయినవి గావున నివి నిర్బాధము లని తలఁచియుం దురు. కాని యివి సాధువు లనరాకున్నది. సంధి.25.సూత్రముచే పుంపు లకుఁ బరుష (సరళ)ములు పర మైనపుడు నుగాగమము రావలెను. పుంపుల పట్ల సంస్కృతసమములమీఁదను మిశ్రసమాసములందును నుక్కు వచ్చును. వరవడపుంజరిత్రము' (ఉ.54) అనియే వీరు చెప్పిరి. పుంపులపై నుగాగమము లేకుండుట వీరును బేర్కొనలేదు. రాకుండుట కవకాశము లేదు గావున నిటఁ గూడ నుగాగమ మయి బల్లిదపుఁగొలము బల్లిదంపుఁ గొల మనురీతిగాఁ గావలె. కావున నుగాగమము లేని వయులవా రుదాహ

రించిన- బల్లిదపుకొల మనురీతివి నిర్బాధము లనుట సరి కాదు.

'సంధి30సూత్రముచొప్పున జ్ఞాపితము లైనసాంస్కృతికమిశ్రము లును సాధువులె. సరసపుమాట. సరసంపువచనము' (ఉ.283) అనఁగా మువర్ణకాంతము గావచ్చు ననుప్రస్తుతలక్షణ మాచ్ఛికసమాసములకు మాత్రము పరిమితము. వఝలవారిమతమున మిశ్ర(సాధ్య)సాంస్కృతికసమాసములు జ్ఞాపితములు గావలసినదే గాని సామాన్యశాస్త్రముచే సాధింపఁ బడరాదు.

సంధి30సూత్రము కర్మధారయమున మువర్ణకమునకు పుంపులు చెప్పునది. దీనిచే మిశ్రసాంస్కృతికసమాసములు జ్ఞాపిత మవుట యెట్లు? పుంపు లాచ్ఛికసమాసములందు రావా? అట పుంపువిధానము సార్థకము కాదా? సామాన్యశాస్త్రము ననుసరించి సాంస్కృతికమిశ్రసమాసము లభ్యనుజ్ఞాతములు గానపు డనుజ్ఞాతము లైనయాచ్ఛికసమాసములందే యాపుంపు లవును. బెడిదపుటడిదము ఇత్యాద్యాచ్ఛికసమాసములయెడఁ బుంపువిధానము సార్థకమె. కావున దానిచే సాంస్కృతికమిశ్రసమాసములు జ్ఞాపితము లగు ననుట సక్రమము గాదు.

పుంపువిధానముచేఁ బూర్వావయవమువర్ణము లోపింప దనునర్థము గ్రహింపవలెను. బెడిదము అడిదము అనుచో సమాసమున ము(సు?)విభక్తి లోపింపవలసియుండఁగా నది లోపింపక దానికి పుంపు లగును. కావున నద్దానిచే మువర్ణకము లోపింప దనునర్థము సిద్ధించుచున్నది కావున వఝలవారు ప్రస్తుతసూత్రమునఁ జివర 'మువర్ణకవిరహితము గారాదు' అని చెప్పుట యనవసర మని స్పష్ట మగుచున్నది.

మొత్తముమీఁద మిశ్ర(సాధ్య)సాంస్కృతికకర్మధారయములు జ్ఞాపితము లయ్యెడునవకాశము లేమి నట్టివి వఝలవారిమతమున సముచితముగా సాధింపఁబడ వనవలెను. రక్షణ మొనర్చుకేశవుఁడు, రక్షించుకేశవుఁ

దనురీతిస్థలములు నిల్లే. సూరిప్రణాళికను మార్చి వఝులవారు సాధించిన ప్రయోజన మొకటి గానరాకున్నది.

'మువర్ణకవిరహితము గారాదు' అన్నది వీరియీసూత్రమునఁ జివరి యంశము.ఇదియు ననవసరమె. మువర్ణకంబునకుఁ బుంపు లగు ననుటచేతనె పుంపు లగుటవలన మువర్ణము లేకపోవుట యనఁగా లోపించుట నివారింపఁ బడుచున్నది.కావున మఱల మువర్ణకవిరహితము గారా దనుట పునరుక్తియె. అట్టియెడలదీనిచే మువర్ణకమున కొకవేళఁ బుంపులు రాకున్నను నామువర్ణము నిలిచియే యుండును గాని లోపింప దని వీరియభిప్రాయ మేమో. మత్స్య మైనరూపంబున (ఉ.59) మొద లగువాని నుద్దేశించి యిట్లు చెప్పిన నది కేవల మసంగత మగుట సంధి.30సూత్రమునొద్ద స్పష్టము.

అచ్చము + తెల్పు- అచ్చతెల్పు, దట్టము + కెంపు దట్టకెంపు ఇత్యాదు లలో మువర్ణకవిరహితత్వము గలదు. ఇది ప్రత్యేకస్థలము గావున బాధ లే దని చెప్పుటకు వీలు లేదు. ప్రత్యేకస్థలముల నెట్లును లోపించునపుడు 'మువర్ణకవిరహితము కారా' దని యిట విశేషముగాఁ జెప్ప నేల? ఇట్లు ప్రత్యేకముగాఁ జెప్పకున్న మువర్ణము నిల్చియుండునా? ప్రత్యేకముగాఁ జెప్పినను నెల్లయెడల లోపింపకుండుటయె గలదా?

కాఁగా నీసూత్రమునందలిచివరివాక్యమును జెప్పఁదగినది కా దని గుర్తింపఁదగును. ఇట్లు వఝులవారికర్మధారయసమాసలక్షణము సముచిత ముగా లేమి నగ్రాహ్యము. సూరిలక్షణ మెంతయు సూక్త మగుటయు స్పష్టము.

అనేకమాఱులు :

"ఆంధ్రవిభక్త్యంతము కానిశుద్ధసంస్కృతశబ్ద మాచ్ఛికశబ్దముతో సమసింపదు. ఉదా. అనేకమాఱులు- మొద లగునవి యసాధువు" (ఉ.284) లని వీ రిట వివరించిరి. సూరి చెప్పెను గదా యని వీరును నట్లు చెప్పిరి. కాని వీరు చెప్పుట యనవసరము. సూరివలెఁ గాక మిశ్ర(సాధ్య)

సాంస్కృతికసమాసములు సమాససామాన్యశాస్త్రసిద్ధములు గా వని నిశ్చయించుకొని యే దే నొకసూత్రమునకు నెట్లో ముడిపెట్టి వానిని జ్ఞాపితములు చేయుట గదా వీరిమార్గము. అట్టియెడల నీవివరణ మేల? ఆంధ్రవిభక్త్యంతము కానిశుద్ధసంస్కృతమున కాచ్ఛికశబ్దముతో సమాసము లే దనుట కస లాంధ్రవిభక్త్యంత మైనసంస్కృతశబ్దమున కిట్టిసమాసము నంగీకరించిరా? (జ్ఞాపకసిద్ధస్థలముల నిట్టివానికిఁ బ్రసక్తియే లేకుండుట స్పష్టమే) షష్ఠీసమాసము లంగీకరించిరి. కాని యిట అనేకమాఱు లిత్యాదిగా నన్నియుఁ గర్మధారయములే యుదాహరించిరే. ఇఁక నిట నిట్లు చెప్పుటచే నాంధ్రవిభక్త్యంత మయినచో సంస్కృతశబ్ద మాచ్ఛికముతో సమసించు ననునర్థ మేర్పడుచున్నది. ఎట్టియర్థమువలన వీరు సూరిలక్షణమును విమర్శించిరో యట్టి యర్థమే వీరు వివరణముచేఁ జెప్పుట వింత. బాల.ప్రభావమునకు లో నగుటచే నిట్లు చెప్పియుందురు. కాని యిది వీ రనుసరించినసమాసలక్షణ విధానమును బట్టి వీరు చెప్ప నవసరము లేనిది.

వీ రలౌకికవిగ్రహమున సంస్కృతవిభక్తులకె లోపము చేయుదురు. మృదు వయినబట్ట యనుచో మృదు + సు బట్ట + సు అని యుండ విభక్తి లోపించి మృదుబట్ట కాకతప్పదు. సంస్కృతవిభక్తి లోపింపఁజేయువీరి మార్గములో నాంధ్రవిభక్త్యంత మగుట యన్న నది యెట్లు? వీరి సామాసిక విభక్తిలోపవిధానమును నీవివరణ మనవసర మని తెల్పును.

ఆంధ్రవిభక్త్యంతము కానిచో సమసింప దని బల్లిదపురుషుఁ డన్నది యుదాహరించిరి. ఆంధ్రవిభక్త్యంత మై బల్లిదుఁడు పురుషుఁ డన్న సమాస మగునా? కర్మధారయమునఁ బూర్వపదము డుమంతము కారాదు. కావున సమసింపదు. ఇది యిట నుదాహరించుట యింకను ననవసరము.

బిరుదోత్తరపదకసమాసము :

"అన్న-అన, అమ్మ-అమ, రాయ రావు రెడ్డి మొదలగుబిరుద వాచకము లుత్తరపదములుగాఁ గలమిశ్రకర్మధారయములును సమ్మతము

లగుచున్నవి. (సయిసూత్రములన కపవాదము) అట్టిసమాసములలోఁ బూర్వావయవ మగుసంస్కృతశబ్దముతుదిని అఇపమ ము న్నగునవి చేరుటయుఁ గలదు" (ఉ.75.సూ.)

ఈసూత్రము వివరణమువలె స్పష్టము. "(సయిసూత్రమున కప వాదము)" సూత్రమున నుండ నక్కఱ లేదు. అన్న-అన, అమ్మ-అమ అనుచో, అన, అమ అనునవి అన్న అమ్మ అనువానిరూపాంతరములే కాని ప్రత్యేకశబ్దములు గావు. అట్టియెడల వానిని వేఱుగాఁ జూపవలసిన యవసరము లేదు. బిరుదవాచకములు మొత్తము సూత్రమున నిర్దేశింపఁబడ లేదు. 'మొదలగు' శబ్దము తప్పలేదు. కాక బిరుదవాచకము లెల్ల నిర్దేశించి నను నవి యెల్ల సూత్రముననే పట్టికగాఁ జూపుట యనవసరము. అన్నాదు లగుబిరుదవాచకము లని చెప్పుట లాఘవము గదా. ఇతరములు వివరణ మునఁ జూపఁదగును. వివరణమును సూత్రమున కెక్కిన నందు సూత్ర లక్షణము సరిపడునా ?

అన్నాదు లగుబిరుదవాచకము లుత్తరపదములుగాఁ గల మిశ్రకర్మ ధారయములును సమ్మతము లగు ననుటకంటె నట్టిబిరుదవాచకములతోఁ గర్మధారయమును విధించిన బా గుఁడెడి దేమో. (లాఘవముతోపాటు విధా నము సూటిగ నుండెడి దనిపించు.)

'మిశ్రకర్మధారయములును' అనుచోటి 'ను' శబ్దముచే నాచ్ఛికసమా సములును సంగ్రహింపఁబడవలసియున్నది. తిమ్మన్న, సుబ్బమ్మ యిత్యా దులు గలవు గదా. సుబ్బారావు సుబ్బారాయఁ డని వరుులవారు నుదాహ రించిరి. మిశ్రము లసామాన్యము లని యెంచుటచే వీ రిట్లు చెప్పియుందు రనఁదగు.

'అ,ఇ,ప,మ' ము న్నగునవి పూర్వావయవ మగు 'సంస్కృత శబ్దముతుదిని' జేరుటయుఁ గల దనుట సరి కాదు. దీనివలనఁ బూర్వావయవ మొకవేళ నాచ్ఛిక మయినచో దాని కికారాదులు వచ్చుటకు వీలు లేదు.

సుబ్బారావు సుబ్బారాయఁ డనుచో నాచ్ఛికముల కాత్వము చేసి పీ ఋదాహరించిరి. సంస్కృతశబ్దముతుదిని నిల్చు నని సూత్రించి యాచ్ఛికములందును నుదాహరించుటలోనిపై రుధ్యమును బరిహరించునవకాశము లక్షణమునఁ గానరాదు. కాఁగా నీసూత్రమున సంస్కృతశబ్దముతుదిని అనుట లక్ష్య విరుద్ధము.

లోపస్స్యాడ్వాదివర్ణానాం శబ్దే రాయాదికే పరే-క్వచిదత్వ మిత్రత్వాదిగా వి.వి. పూర్వావయవము డువర్ణాదులకు లోపమును జెప్పి యత్త్వమును గూడ విధించినది. వీరు ఆ-ఇ అనురీతిగాఁ బ్రారంభించుటనుబట్టి హ్రస్వాకారము విధింప నక్కఱ లే దని భావించి రనవలె.

కృష్ణుఁడు + రాయఁడు అనురీతిస్థలమున నలౌకికవిగ్రహముచే కృష్ణ + సు, రాయ + సు అని యుండఁగా సమాససంజ్ఞచే విభక్తి లోపింపఁగా కృష్ణరాయ అని యవును గావున నత్త్వము ప్రత్యేకముగా విధింప నక్కఱ లే దని వీరు భావించియుందురు. అందుకే వి.వి. చెప్పినడ్వాదిలోపమును వీరు విధింపలేదు. అధర్వణునికంటె భిన్నమగుమార్గము నెన్నుకొనుట విశేష మనవచ్చు. కాని వీరు తమయభిప్రాయమును వి.వి.కర్త యందును జూపుటయె విశేషము.

డ్వాదివర్ణానాం = సుబ్విభక్తులకు- డ్వాదు లనునది మూలభూత సుప్పులకే వాచకము. (వ్యా.సం.స.1182) అని వి.వి.వాక్యములకుఁ దమమతములో నర్థము చేసిరి. లోపశ్చ విభక్త్యాదేః అనుచిం లక్షణమున సంస్కృతవిభక్తులకు లోపము చెప్పిరి. వి.వి. స్పష్టముగా డ్వాదివర్ణానాం లోపః స్యా త్తని చెప్పుచుండఁగా నిందుఁ గూడ సుబ్విభక్తులకే లోప మని యర్థము చేయుట యెట్లో తెలియకున్నది. వీరివలెనే 'సుపోధాతుప్రాతిపదికయోః' అనుసంస్కృతలక్షణముచేతనే విభక్తిలోపము చేయనుద్దేశ్యమేచిం.,వి.వి.కర్తల కున్న వారు లోపశ్చ విభక్త్యాదేః అనియు లోపస్స్య

డ్వాదివర్ణానా మ్మనియు నేల చెప్పుదురు? కావున వీరిమార్గము చిం.,వి.వి. సమ్మతము గా దనఁదగును. వీరియర్థమునఁ బ్రయోజనము లేకపోఁగా వైరుధ్యము గల్గుటయు గుర్తింపవచ్చును.

వి.వి.లో నిట్టియెడల 'క్వచిదత్త్వమ్' అని యత్త్వమును విధింపఁబడినది. అత్త్వము విధింపఁబడుట వ్యా.సం.స(1185)లో వీరును గుర్తించిరి. కాని యందు కుదాహరణము చూపలేదు. కృష్ణుఁడు+రాయఁ డని యుండఁగా లోపస్త్వేడ్వాదివర్ణానా మ్మనుదానిచే డుజ్వర్ణము లోపింపఁగా కృష్ణ+రాయ అని యుండఁగా నత్త్వ మయి కృష్ణరాయఁ డని యగును. ఇట్టియత్త్వమె వి.వి. సాధించినది. దీనినిబట్టి వి.వి.మతమునఁ దెలుఁగు విభక్తులే లోపించు నని (వి.వి.లక్షణానుగుణముగనె) గుర్తింపవచ్చు. కాని వఝులవారు సంస్కృతవిభక్తులకు లోపము చేయుటంబట్టి (కృష్ణ+సు రామ+సు) యిట నత్త్వము చేయ నవసరము లేకపోయినది. కావున నత్త్వ మగునన్న వి.వి.వచనమునకు వీరికి లక్ష్యము దొరుకలేదు. అందుకే కాఁబోలును బ్రస్తుతసూత్రమందు హ్రస్వ మైనయకారమును విడిచిపుచ్చిరి. మఱి యథర్వణుఁడు డ్వాదిలోపము చెప్పుటయు నత్త్వమును విధించుటయు సరి గా వని వఝులవారియభిప్రాయయ మగు నేమో.

ఈలక్షణమునకు వఝులవారు కృష్ణమరాజు అనునదియు నుదాహరించిరి. బహుశః ఇందలి 'రాజు' తద్భవ మని వారియభిప్రాయముగా నెంచుదము. ఇది తత్సమమె యైన కృష్ణ, రాజు రెండుశబ్దములును సాంస్కృతికములే యగుటచే కృష్ణమరాజు అనునది (సాధ్య)సాంస్కృతికసమాస మగును. వీరి లక్షణమున మిశ్రసమాసములును సమ్మతము లనుచో (సాధ్య)సాంస్కృతికములను బేర్కొనలేదు గదా. (సాధ్య)సాంస్కృతికములలో లేనివిశేషము మిశ్రసమాసములం దేమి? కావునఁ గృష్ణమరాజు అనుచో రాజు వైకృత మనియె వఝులవారియభిప్రాయముగా నెన్నఁదగును. అపు డీయది మిశ్రకర్మధారయ మగుచు లక్షణానుగుణ మగును.

కాని దీని నిట్లు సమర్థించినను నిట్టివి (సాధ్య) సాంస్కృతికము లసలే లే వని చెప్పలేము. 'రామశాస్త్రి' మొద లగునవి (సాధ్య)సాంస్కృతికములే కదా! కావున వఝులవారు తమలక్షణమున (సాధ్య)సాంస్కృతికములను బేర్కొనవలసియున్న దనవచ్చును. 'మిశ్రకర్మధారయములును' అనుచోటిచార్థకనుశబ్దముచే నాచ్ఛికములతోపాటు (సాధ్య)సాంస్కృతికములును బరిగ్రహింపఁబడు నని వీ రెంచిరా? ఆచ్ఛికములు మాత్రమె సమాససామాన్యశాస్త్రముచే సిద్ధించు నని తలఁచినవీరు విశిష్టము లగు (సాధ్య)సాంస్కృతికమిశ్రములలో నొకటి విశేషముగాఁ జెప్పి యొకదాని నట్లు చెప్పకుండు టుచితమా? వివరణమున నైన నిట్లు పేర్కొనలేదు గావున (సాధ్య)సాంస్కృతికసమాసము లిచట వఝులవారిదృష్టిలో లే వనియె చెప్పవలె. కాఁగా సాధ్యసాంస్కృతికములును గలవు గావున వీరు వానిని బ్రస్తావింపకుండుట సమంజసము గా దని నిశ్చయింపఁదగును.

బహువ్రీహి :

స్త్రీసమఘటితంబ యొకానొకండు బహువ్రీహి చూపట్టెడు (6) నను సూరిసూత్రమును యథాతథముగనే గ్రహించిరి.

'పూర్వోత్తరపదంబులు రెండును నాచ్ఛికము లగుటయె కాక యవి స్త్రీసమము లై యుండవలెను. ఆచ్ఛికబహువ్రీహులు గవిప్రయుక్తములె గ్రాహ్యములు. తెల్లకంటి అని ప్రయోగింపరాదు.' (294) ఈవివరణ ముచితము. ఆచ్ఛికబహువ్రీహులు కవిప్రయుక్తములె గ్రాహ్యము లనఁగా మిశ్రాదులు కవిప్రయుక్తములు గాకయు గ్రాహ్యము లని యర్థము చేయ రాదు. ఇంక స్వతంత్రముగాఁ గల్పింపరా దని యభిప్రాయము. సూత్రము 'చూపట్టెడు' ననుటచే నీయర్థము సూత్రోక్తమ యగుచున్నది. అట్లు సూరియు వివరించెను. 'ఒకానొకం' డనుటచేఁ దెలుఁగున బహువ్రీహులు విరళము లనియుఁ జెప్పనవును. వింటివా తెలిగంటి (శుక.2.323) నిను వంటి తెలిగంటి (సమీ.2.6)

ఇట విశేషము. మచ్చెము+కన్ను- మచ్చెకంటి అని ప్రయుక్త

మగుచున్నది. ఇందలిపూర్వపదము నపుంసకసమము. అయినను సమాసములలో నట్టిమువర్ణకము లోపించి మచ్చె అను స్త్రీసమమువంటిరూపమె నిల్చెను. కవిప్రయుక్తము కాన సాధువె. (ఉ.294)

మువర్ణకము లోపించినది గావున నిది స్త్రీసమమువంటి దనుట సంగతము గాదు. బల్లిదుఁ డగుమగడు అనుచోఁ గూడ సమాసమున విభక్తి లోపింపఁగా బల్లిద + మగ అని యుండఁగా బల్లిద స్త్రీసమమువంటిదే కావున నలఁ గర్మధారయము నిర్బాధముగా సిద్ధించు నని చెప్పుదురా? సమాసమునం దెల్లెడల విభక్తి లోపించును గావున నట్టియపు డవి స్త్రీసమముల వంటి వనుట యసంగతము. అసలు విభక్తి లోప మగునది సమాస మయిన పిదపఁ గదా. మచ్చెము + కన్ను అనుచో ముందఱిపదము స్త్రీసమము గాకుండటచే సమాసమె కుదురకపోవుచుండఁగా విభక్తి లోప మెట్లు? విభక్తి లోపించినపిదపఁ గదా స్త్రీసమమువంటి దగుట? విభక్తి లోపించినఁ గాని స్త్రీసమమువంటి దయి సమాస మేర్పడదు. సమాస మేర్పడినఁ గాని విభక్తి లోపించి స్త్రీసమమువంటిది గాదు.

అసలు 'స్త్రీసమమువంటిది' యని చెప్పుటచేతను నీయది స్త్రీసమము గా దని వఝులవారు ననుమానించి రేమో. కాకున్న అయిన స్త్రీసమము కావలె. లేకున్న మ తొకటి గావలెఁ గాని స్త్రీసమమువంటి దగుట యేమి? కాఁగా వఝులవా రీసమాసమును సాధించినతీరు సక్రమముగా లే దనక తప్పదు.

'కవిప్రయుక్తము కాన సాధువె' యనుటలో నిందుఁ బూర్వపదము స్త్రీసమము గాకున్నను నీయది కవిప్రయుక్త మై యున్నది గావున సాధు వని యెంచిన నది యుక్తమె కొంతవఱకు. కాని స్త్రీసమమె యయ్యును గవిప్రయుక్తములె గ్రాహ్యము లగు ననుదాని ననుసరించి కవిప్రయోగము ప్రమాణముగా నెంచిన మాత్రము గుదురదు.

మచ్చెము అనుచో మువర్ణము ప్రాతిపదికావయవ మయిన నియ్యది

స్త్రీసమ మనఁ జెల్లును. కాని మువర్ణము ప్రథమైకవచనమె యనక తీఱదు. కాఁగా సూత్రమునందలి 'యొకానొకండు' అనుదళముచే నె క్లీని నిటఁ గ్లీబ సమమునకు (స్త్రీసమముతో) బహువ్రీహి యైనట్లు గుర్తించుటయె లెస్స యని తోఁచు.

వీ రిట వివరణమున 'మువర్ణకము లోపించి' యనుటవారి సిద్ధాంత మునకు విరుద్ధము. అలౌకికవిగ్రహమును జూపి యందలిసంస్కృతవిభక్తు లకు లోపము చేయుట వఝులవారిప్రక్రియామార్గము. దాని ననుసరించి మచ్చెము + కన్ను అనుచో మచ్చె + సు కన్ను+సు అని యుండగా సువిభక్తి లోపించును. తెలుఁగువిభక్తి యగుమువర్ణకము లోపించిన దనుట యెట్లు? కాన సూరిమతమున మువర్ణకమె లోపించును గాని వీ రట్లుపేర్కొ నుట వారిమార్గమునకు విరుద్ధ మని గుర్తింపవలయును.

కఱకంఠుఁడు :

కఱకంఠుఁడు అన్నది నన్నయప్రయుక్తము గా దనియు నన్నయ కఱకంటు అనియె ప్రయోగించె ననియు వఝులవారిసిద్ధాంతము. (ఉ.294) దీనినిగూర్చి విపులముగ త్రి.శే.లోఁ జర్చింపఁబడినది గాన నిటఁ బున రుక్తము చేయ నక్కఱ లేదు.

ద్వంద్వము :

'అచ్ఛికశబ్దంబుతోడ స్త్రీసమంబు ప్రాయికంబుగా ద్వంద్వం బగు' (7) ననుసూరిసూత్రమును 'అచ్ఛికంబుతోడ స్త్రీసమంబు ప్రాయికంబుగా ద్వంద్వం బగు'నని చూపిరి. అచ్ఛికశబ్ద మనుటలో సూరివచనమున దురుక్తి లేదు. 'శబ్ద'మును దొలఁగించుట వఝులవారిలక్షణమునఁ గొంత లాఘవము గల దని తోఁచెడు. ఇది పరిగణింపఁదగినదా?

'మగఁడును బిడ్డలును, పల్లమును గళ్లెమును ఇత్యాదులు సమసింపవని యీనియమంబున నెఱుంగునది' (ఉ.296) అని సూరివలెనె వరుఖలవారును జెప్పు టుచితముగా నున్నది. ఇంతకుఁ బూర్వము మచ్చేకంటి యనుచోఁ జెప్పినట్లుగా నిటఁ బ్రథమైకవచనము లోపింపఁగా మగ, పల్ల అనునవి స్త్రీసమములవంటివె యగును గావున లక్షణానుగుణముగ ద్వంద్వసమాస మేర్పడు నని చెప్పకుండుట యుచితమె కదా.

ఇట వీరు వివరణమునఁ బ్రౌఢ. పేర్కొన్న(సమా.29,33)కొన్ని విశేషద్వంద్వములను జూపిరి. (ఉ.296) ప్రస్తుతసూత్రమునందలిప్రాయిక శబ్దముచేఁ గ్వాచిత్కముగాఁ బ్రయోగదృష్టము లగుచున్నఅందచందము లనురీతివానిని సంగ్రహించుట యుచితము. అవసరమక్కఱ లనుదానిని బ్రత్యేకముగాఁ బేర్కొన నవసరము గానరాదు. (చూ.త్రి.శే.)

ద్వంద్వమును ఇతరేతరయోగద్వంద్వము సమాహారద్వంద్వ మను రీతిగా సంస్కృతసంప్రదాయము ననుసరించి విభాగించిరి. సూరిప్రభృతులు తెలుఁగున నిట్టివిభాగము నుద్దేశించినట్లు గానరాదు. కూడుసీర ఇత్యాదుల నేకత్వమును బ్రౌఢ.ప్రత్యేకముగా విధించుటయు(సమా.30)గమనార్హము. "సిద్ధసమాసములవలెఁ బ్రాణ్యంగాదులందె కాక స్థలాంతరములందును బైరీతిని సమాహారద్వంద్వము లుండును" సమాహారద్వంద్వముల నితరేతరయోగద్వంద్వములుగాను బ్రయోగింపనగును." (ఉ.296)కావుననె సూరిప్రభృతులు సంస్కృతసంప్రదాయము తెలుఁగుద్వంద్వమున సరిపడకుండుటచేతనె యట్టివిభాగమును నుపేక్షించి రేమో యనఁదగును.

సంబంధము-సమాసము :

'సర్వశబ్దంబులు సంబంధంబునందుఁ దచ్ఛబ్దంబుతోడ సమసించు' (8)ననుసూరిలక్షణ మనవసర మని వీరు దొలఁగించిరి. అది సరి కాదు. (చూ.కార.15)

ధాతుజవిశేషణములు :

'ధాతుజవిశేషణంబులకు విభక్తి విభక్తివివక్షించునపుడు తచ్ఛబ్దం బనుప్రయుక్తం బగు' (9) ననుసూరిసూత్రమును వీ రొకసూత్రముగాఁ జూపలేదు. కాని "విశేషణములకు విభక్తివివక్షయందుఁ దచ్ఛబ్దం (అది వాఁడు అవి వారు మొ॥ అశబ్దరూపములు) బనుప్రయుక్తం బగు. (బాల. సమా.9) అట్టివానియందును విశేషణవిశేష్యభావ మాభాసరూపమే కాన నట్టి సమాసములును గర్మధారయాభాసములె. చేయుచున్నవాఁడు వాఁడు-- (ఉ. 289) అని వివరించిరి. సూరిసూత్రమునందలియంశమును వివరణమునఁ జెప్పిరి. సూత్రముగాఁ జెప్పుటలోనిదోష మేమియో వీరు పేర్కొనలేదు. ఈయర్థము ప్రధాన మయియుండుటచే సూరిసూత్రము సూత్రముగాఁ జూపి పైయంశములు దానికి వివరణముగాఁ జెప్పుట యుచితము.

సూరి తనసూత్రమున ధాతుజవిశేషణములకు మాత్రమె విభక్తివివక్షలోఁ దచ్ఛబ్దానుప్రయోగమును జెప్పెను. వీరు విశేషణము లని సామాన్యముగాఁ జెప్పుటవలన ధాతుజేతరములకును దచ్ఛబ్దానుప్రయోగము సిద్ధించుచున్నది. కాని యిది యాచ్ఛికవిశేషణములకే యగుటను స్పష్టము చేసిన బా గుండెడిది. బాల.సూత్రమును బ్రస్తావించునపుడు వఝులవారు దానితో భేదము నూహింపవలయు నని యెంచి యుందురు. ప్రౌఢ. తెలుఁగున విశేషణములు సాధారణముగా నవిభక్తికము లనియె. (ప్రౌఢ.శబ్ద.)

అయిన ధా.వి.లకు భిన్న మగునాచ్ఛికవిశేషణములకుఁ దచ్ఛబ్దానుప్రయోగము ప్రాయికముగాఁ జెప్పుట యవసరమే యనిపించుచున్నది. అల్లువాఁడు, అల్లువారు, మగవాఁడు, మగవారు, ఆడుది ఆడువారు ఇత్యాదులలోనితచ్ఛబ్ద మిట్టిదే యనిపించును. 'నల్లనివాఁడు కృపారసంబుపైఁ జల్లెడువాఁ డనుచో నివి యెల్ల విశేషణములె. చల్లెడువాఁ డనుచోవలె నల్ల అను విశేషణమునకుఁ గూడ విభక్తివివక్షలోఁ దచ్ఛబ్ద మనుప్రయుక్త మైన దనవలెను. వాఁడు నల్లనివాఁడు, నీవు నల్లనివాఁడవు, నేను నల్లనివాఁడ ననుచోట్ల నీతచ్ఛబ్దము స్వార్థముతో నుండకుంట గమనింపవచ్చు. ఇఁక నిది

సమాసము గాదు గావున నిగాగమము నా(సమా.12) సూత్రమునందలి బహుళశబ్దముచే సంగ్రహించుకొననగును. చక్కనితన మనియుఁ గాన వచ్చు.

పెద్దవార లగుమీరు పెద్ద లగుమీరు అనురీతిగాఁ గొన్నియెడల విశేషణములపైఁ దచ్ఛబ్దము చేరుటయుఁ, జేరకుండుటయుఁ గలదు. జాణ యగువాఁ డనురీతిగాఁ గొన్నివిశేషణములపై నసలు చేరకుండుటయుఁ గలదు. వాలంబు నల్ల నేసితి రేని(ఆది.2.34) అనుచో నల్లఅనునది విశేషణమే. ఇటఁ దచ్ఛబ్దము చేరలేదు. కాఁగా సాధారణముగాఁ జెప్పక బహుళముగా విధింపవలెను. ధా.వి.లకు మాత్రము తత్సమములకును నాచ్ఛికములకును నియతముగాఁ దచ్ఛబ్దానుప్రయోగము గలదు. బహుళః అందుకే సూరి యాగమముగనే సూత్రించియుండును. బహుళముగా విశేషణములకు సామాన్యముగాఁ జెప్పిన ధా.వి.లయెడఁ బ్రవృత్తిమాత్రమె గుర్తింపనవును. అట్లు చెప్పుటలో నిబ్బంది గల దేమో పరిశీలింపవలె. తచ్ఛబ్దానుప్రయోగము లేనపు డీయాచ్ఛికవిశేషణములు స్త్రీసమములో యితరములో యగుట గుర్తింపఁదగును. పెద్దవాఁడుఁ పెద్ద, (మగవాఁడుఁ మగఁడు)

వయ్యులవా రిచట ననుప్రయుక్త మగుతచ్ఛబ్దమును 'అది- అవి- వాఁడు- వారు మొ॥ అశబ్దరూపములు'గా వివరించుట స్పష్టతకుఁ గాఁబోలు. తచ్ఛబ్ది మన-'అ'శబ్దము. సూరిలక్షణము ననుసరించి 'అ' అనునదే యను ప్రయుక్త మగును, దానిపైఁ బ్రథమ చేరిన నమహత్త్వమున అది, అవి యనియు, మహత్త్వమున వాఁడు వారు అనియు నగును. అంతియ కాని యీలక్షణముచే అది, అవి, వాఁడు, వారు అనుప్రథమాంతము లగుపదములనుప్రయుక్తములు గావు. విభక్తివివక్షలో నివి చేరఁగా నప్పటి కింకను విభక్తి వివక్షాదశలోనే యుండుటచే- వివక్షిత మయినవిభక్తి పిదపఁ జేయవలయును గదా. అది యన్నది చేరిన పిదప దానిపైఁ బ్రథమ చేరినరూపమె స్థిరపడును? ద్వితీయాదులవివక్షయం దెట్లు?ఉదాహరణమునకు వచ్చిన

అనుధా.వి.పై ద్వితీయైకవచనమును వివక్షింపఁగా నీసూత్రముచే (నమహత్త్వమున నది చేరఁగా వచ్చిన + అది అనుదానిపై నుద్వితీయ చేరి వచ్చినదిను అని యగునా? అది ప్రథమాంతమై యుండ దానిపై మఱల విభక్తి యెట్లు నిల్చును? కాఁగా ననుప్రయుక్త మగునది 'ఆ'అనుప్రాతిపదికమె. దానిపై విభక్తినిబట్టి తచ్ఛబ్ద మాయారూపము లందును. వచ్చిన + ఆ + ను. వచ్చినవానిని మొ॥ కాఁగా వఝలవారు అది అవి వాఁడు వారు మొ॥ ఆశబ్దరూపము లనుప్రయుక్తము లగు నని కాక 'ఆ'అనుప్రాతిపదిక మనుప్రయుక్త మగు నని చెప్పుటయే సక్రమము.

వఝలవారు 'చేయుచున్నవాఁడు, విదితం బగుదాని- అనురీతివానియందు విశేషణవిశేష్య మాభాసరూపమె కావున నట్టిసమాసములు కర్మధారయాభాసములె' (ఉ.2.89) (వ్యా.సం.స.1175)యని నిర్ణయించిరి. ఇది సరి కాదు.

ఇందు విశేష్యమె లేదు. ఇయ్యవి సమాసములె కావు. కానఁ గర్మధారయాభాసము లనుట యసంగతము. విభక్తివివక్షయందు ధా.వి. కనుప్రయుక్త మగుతచ్ఛబ్దమునకు అగు అనుధా.వి.ప్రాతిపదికపై సప్తమ్యేకవచనమును వివక్షింపఁగా అగు + అ అని యగును, అనుప్రయుక్తమైనయాతచ్ఛబ్దముపై వివక్షిత మైన సప్తమ్యేకవచనము చేరఁగా నమహదర్థమున అగుదానియందు అని యేర్పడును. ఇది అగు అనుధా.వి.యొక్క సప్తమ్యేకవచనాంత మగురూపమె. ప్రాతిపదిక కనుప్రయుక్త మైనతచ్ఛబ్ద మాప్రాపదిక కవయవ మగునే కాని యది విశేష్య మగుట యెట్లు? అట్టియెడల (రామ)- రాముని- అనురీతిగా (అగు-) అగుదానియందు- మున్నగునవి సమాసము లగుట యసంభవము.

అనుప్రయుక్త మగుశబ్ద మర్థశూన్య మగు ననియు నర్థవత్త్వమును బట్టి శబ్దపల్లవాదులందు సూరి యనుప్రయుక్తము లనుట సరి గా దనియు

వీరే పేర్కొనిరి. ఇట వీరును దచ్ఛబ్దమును బ్రాతిపదిక కనుప్రయుక్తముగా విధించిరి గదా. అట్లిదియు నర్థశూన్యమే యగుచుండఁగా విశేష్య మగుట యెట్లు? 'విభక్తివివక్షలో ననుటచే' ముందటివిశేషణము ప్రాతిపదికావస్థ లోనే యున్న దనుట స్పష్టము. ప్రాతిపదికకు సమాస మగు టెట్లు? త్రికము పూర్వపద మగుటను జెప్పినస్థలమున సూరిని విమర్శించినతీ రేమి? వచ్చిన మొద లగుధా.వి. ప్రాతిపదికలకు అనుప్రయుక్త మైనతదర్థక మగు 'ప్రాతిపదిక'తో సమాసమా?'

అచ్చికవిశేషణములకు విభక్త్యంతరూపభేదము లుండవు. అవి స్త్రీసమములు గాన వానికిఁ బ్రథమైకవచనలోపము గల్గి పదత్వము సిద్ధించును. అట్టివిశేషణము విశేష్యముతోఁ గర్మధారయముగ సమసించును. చదివినపుస్తకము- (వ్యా.సం.స.1175) ఇతరము లట్లుంచి ధా.వి.లు స్త్రీసమములు గావు. అది వీరును గుర్తింపకపోలేదు. 'సూరిపక్షమున ధాతుజ విశేషణములు స్త్రీసమములు కావు. కావుననె (సమా.5.సూత్రమున స్త్రీసమములు) వేఱుగఁ బేర్కొనఁబడెను. ఇట్లగుటంజేసియె బా.సంధి25సూత్రముచొప్పున మడిసెడుదడములు అనుచో నుక్కు రాలే దని యెఱుంగునది' (వ్యా.సం.స.1197,342) 'మడిసెడుందడములు అనునది యనిష్టరూప మని సూరితలంపు.' (వ్యా.సం.స.1197) సూరితలం పనుటచే నట్టివి వీరి కిష్ట రూపము లని తెలియవలె, కాని వాలా రుంగొనగో ళ్లని యరుదుగఁ గాన నయినను మడిసెడుందడము లని సమాసరూపములను సామాన్యముగా నంగీకరించుట యసంగత మనక తప్పదు.

ఇంక వీరిమతమున నివి స్త్రీసమములె. "వాఁడి పోఁడి మున్నగు విశేషణములతోపాటు ధాతుజవిశేషణములును స్త్రీసమములె యైయుండఁగా వానిని వేఱుగా వచించుటయు సరి కాదు. వికృతౌ సర్వే శబ్దాః అని చిం.ధా. వి.లను స్త్రీసమములుగాఁ జెప్పెను గాన సూరియు నట్లె చెప్పవలె"(వ్యా.సం. స.1198) నని వీరిసిద్ధాంతము. చిం.మతమున నివి స్త్రీసమము లనుటకుఁ బ్రమాణము లేదు. అవుఁ గాక. స్త్రీసమము లని చెప్పినవీ రిట, విభక్తి

వివక్షలోఁ దచ్ఛబ్దానుప్రయోగము నేల చెప్పిరి. స్త్రీసమములు గా వని తలఁచినసూరిమార్గము ననుసరించుటచే (విశేషణము) ధా.వి.లు స్త్రీసమములు గాకుండబోయె నది వీరిసిద్ధాంతమునకు విరుద్ధము గదా. ఇంకను వీరు విశేషణప్రాతిపదికలకుఁ దదర్థకముతో సమాసమును జెప్పుట యేని దగును గాని విభక్తివివక్షలో ననుప్రయుక్త మనరాదు. అట్లన్నపుడివి సమాసములే కావు. సమాసములే కాకుండఁగాఁ గర్మధారయాభాసము లనుట నిరాధారమై యగుచున్నది.

వఝులవారివచనముల ననుసరించి చూచినను నీసూరిలక్షణము సూక్తమె యని గ్రహింపవచ్చును. 'వచ్చినవాఁడు'- అనునిట్టిస్థలముల యందుఁ దచ్ఛబ్దార్థము లేకుండుటచేఁ దచ్ఛబ్దము ననుప్రయుక్తము చేయ వలయును. వచ్చినను వచ్చినచేత ఇత్యాదిని విభక్త్యంతప్రయోగములు లేవు. అట నెల్లయెడలఁ దచ్ఛబ్దాంతములె యగుచున్నవి. కాన విభక్తివివక్షలోఁ దచ్ఛబ్దము ననుప్రయుక్తము చేయుటయె యవసరము. ఇంక నీయవి సమాసము లనుటకుఁ దగినయాధార మందు లేదు గావున వీనిని సమాసములుగాఁ జెప్పకుండుటయు నుచితము. తత్సమములు నాచ్ఛికములు నగు ధా.వి.లపై నెల్లయెడలఁ బైస్థితి నియతముగా నుండుటచే ధా.వి.లకే యట్లు విధించుట యెంతయు యుక్తమైయున్నది.

ఆచ్ఛికవిశేషణములకుం గొన్నింటికి విభక్తివివక్షలోఁ దచ్ఛబ్దానుప్రయోగము బహుళముగా విధింపఁదగియున్నది. ఆయంశము పరిశీలించి సూరి దానికిఁ బ్రత్యేకముగా లక్షణము చేసిన నింకను బాగుండెడి దని మాత్రము చెప్పినఁ జెప్పవచ్చును.

అట్టియనుప్రయోగము :

'ఎల్లయెడల ధాతుజవిశేషణంబుల కట్టియనుపదంబు విభాష ననుప్రయుక్తం బగు' (10) ననుసూరిలక్షణమును వీరుద్ద్యోతమునఁ దొలఁగించిరి. ఇందలియపసిద్ధాంత మేమో వీరు పేర్కొనలేదు.

సం.లో "ధాతుజవిశేషణములకు అట్టిశబ్దమువలెనె ఇట్టిశబ్దమ అదిశబ్దమువలెనె ఇదిశబ్దము ననుప్రయుక్తము లగుట గలదు. ధవళై యిట్టిగుజ్జములు-' (వ్యా.సం.స.1175) అని పేర్కొనిరి. ఇట్టిశబ్దమ గలదు గాన నట్టిశబ్దమును మాత్రమే విధింపఁదగ దని యీసూత్రమ దొలఁగించిరా? అట్టిశబ్దమువలెనె యిట్టిశబ్దము గూడ ననుప్రయుక్త మ ననియే తెల్పిరి గదా. అనుప్రయుక్తమైన 'అర్థవిశేషబోధము లేకం (వ్యా.సం.స.1175) యుండును. అట్టియెడల నట్టిశబ్దముతోపా టిట్టిశబ్ద గూడ ననుప్రయుక్త మగుటను విధింపవలెను గాని యట్టిశబ్దానుప్రయో విధానమును గూడఁ బరిహరించుట యెట్లు? అదిశబ్దమువలె నిదిశబ్దము గల దనిరి. కాని యదిశబ్ద మనుప్రయుక్త మగుటను విధించుట మానిర కాఁగా నట్టిశబ్దానుప్రయోగవిధిని దొలఁగించుట సరి కా దని నిర్ణయిం దగును.

'ధవళ మైనయిట్టిగుజ్జము' లనుచో నిట్టిశబ్దము స్వార్థమునం దుండు గమనింపఁదగును. కాఁగా నిట్టిశబ్దము ననుప్రయుక్తముగాఁ తనయర్థమ లేనిదిగా) జెప్పుట తగ దని గ్రహింపఁదగును. సూరిలక్షణము సూక్తమె.

'ఎల్లయెడల' నని ప్రారంభించి సూరి యట్టియనుప్రయోగవ సమస్తవ్యస్తస్థితులం దెల్ల నగుటను 'వచ్చినట్టిరాముఁడు, వచ్చునట్టివా డనునుదాహృతులచే స్పష్టము చేసెను. ఇట్లు తచ్ఛబ్దానుప్రయోగముత నున్నవచ్చునట్టివాఁ డనురీతివి సమస్తములు గాక వ్యస్తములే యని సూ స్పష్టము చేసెను. (బా.ప్రౌ.స.185) వఝలవా రివియుఁ గర్మధారయ ఖాసములుగా సమస్తములుగాఁ జెప్పుట యసంగతము.

దుగాగమము

యుష్మదస్మదాత్మార్థకంబుల కుత్తరపదంబు పరం బగునపుడు దుగ గమంబు విభాష నగు (11)ననుసూరివిధానము సరి గా దని వఝలవ

రుద్ద్యోతమునఁ దొలఁగించిరి. తొలఁగించుట సరి కా దని కార.12.సూత్ర మునొద్ద స్పష్టము.

నిగాగమము :

'గుణవచనంబు లగునల్లాదులకుం గర్మధారయంబునందు నిగాగమంబు బహుళంబుగా న' ననుసూరిలక్షణము నంతయు నట్లే గ్రహించి చివరలో బహుళ మనుటను మార్చి 'వైకల్పికంబుగా నగు-' (ఉ.7.సూ1) నని సవరించిరి.

నివర్ణకస్యాద్బహుళమదన్తాద్గుణవాచకాత్తను వి.వి.లక్షణమునొద్ద అహో. "బహుళగ్రహణాత్ చక్కనివాఁడు ఇత్యేవ. ఉదన్తాదపి క్వచిత్. సవురనివాఁడు. ఇతి రూపం. తత్రోకారస్యాత్వం చ.' (కవిశి.502) యని వివరించె కాని వఝులవారు 'చక్క-శబ్దమునకు నివర్ణకరాహిత్యము కవి ప్రయోగములందుఁ గన్పట్టుచున్నది. చక్కచాయ' కాశీ.2.121, 159- (వ్యా.సం.స.1220) అని నిరూపించిరి. కాని గు.ప్ర.ప్రభృతులు చక్క-చిక్క-శబ్దములకు నిత్య మనఁగా వీ రందు చక్క-శబ్దమునకుమాత్రమె పయి రీతిని విరుద్ధప్రయోగ ముండుటఁ బ్రస్తావించిరి. కావున చిక్క-శబ్దమునకు నిత్య మనుటను వీ రంగీకరించినట్లే కదా. చక్క-శబ్దమునకు నిత్య మనెను. చిక్క-శబ్దమునకు నిత్య మయ్యె నది బహుళగ్రహణముచేతనే కదా. బహుళగ్రహణమునకుఁ బ్రయోజనముగా అహో. సవురు- సవురనివాఁ డను నదియుఁ జూపెను. వఝులవారు 'సవురు(సవురని) మనోజ్ఞము అనునహో బలపత్యంగీకృతశబ్ద ముకారాంత మగుటచేతను సూరి పఠించిన వెల్ల నకారాంతములె యగుటచేతను నది సూరిచే నుపేక్షిత మేమో (వ్యా.సం.స. 1221) యనిరి. కాని యది సరి కాదు. సూరి యకారాంతములే యుదాహరించి సూత్రమున బహుళ మనెను. వి.వి. 'అదన్తాత్' అని లక్షణమునఁ జెప్పియె బహుళ మన్నది. కాఁగా నుదంత మయినసవురుశబ్దమునకు నివర్ణ

మగుటయు నత్వ మగుటయు బహుళశబ్దముచే నన్యకార్యముగ సిద్ధించు వి.వి.లోవలె బాల.లోఁ గూడ సిద్ధింపఁగలదు. ఏ మయినను సవురనిఁ దన్నదాని వీరు తిరస్కరింపకుండుట గమనార్హము. అయ్యది సాధింపఁ డుటకు లక్షణమున బహుళశబ్ద మవసరమె కదా. మఱి వీరు బహు మనక వైకల్పిక మనుట యుక్తమా? ఉద్ద్యోతమున 'సవురు'నకుఁ బ్రయో గము లే దనిరి.(287)సవురు ప్రసిద్ధమె. నుగాగమమునకుఁ బ్రయోగము దని యుద్దేశ్యము. అహో. ఎచ్చటనుండి యిచ్చెనో?

ప్రౌఢ. ననుసరించి వీరును మార్గాంతరమున సాధించిన 'కమ్మ దేనె' యన్నది. యీచోటిబహుళశబ్దముచేతనె కమ్మనితేనె యని నుగా మముతోపా టన్యకార్యముగా నుగాగమ మగుటను గుర్తించిన కమ్మందే యనురీతిస్థల మొక్కటి యిచ్చటనే సులువుగ సంగ్రహింపఁబడును.

నల్లాదులు

నల్లాదులవిషయమున వరుులవారు సూరితో విభేదించిరి. "తద్ధ సూత్రమునందును నీనల్లాదిగణము పేర్కొనఁబడెను. ఈరెండుస్థలముల భేద ముండరాదు. సూరి ఒయ్యశబ్దము నిందుఁ జేర్చెను గాని ఒయ్య ఒయ్య నన్ అనునవి క్రియావిశేషణములు" (ఉ.287) సూరి 'ఒయ్య'శబ్దమ నీనిగాగమస్థలమునఁ జూపలేదు. తద్ధితసూత్రమునొద్దఁ జూపెను. అచ్చ నిచ్చట నల్లాదు లనఁ గాన నవి యొక్కటియై యుండవలెఁ గాన నిం సూరి చేర్చకున్నను ఒయ్యశబ్దము చేరినట్లే యని వీరు విమర్శించి రనవ ఒయ్యశబ్దమునకు సవర్ణకమును రా దని యభిప్రాయము. అయిన నాసూ ముకడ ని ట్లనుట యుచితము. రెండుచోట్ల నల్లాదు లన్న రెం చోట్ల నాగణ మొక్కటి కావలెనా? అయిన సూరి రెండుచోట్ల నల్లాదుల జూప నేల? ప్రస్తుతసూత్రముకడఁ జూపెను గాన తద్ధితసూత్రమునొ నల్లాదులను జూపు టనవసరము కదా. (వీ రీయుద్దేశ్యముతోనె సంధి64 సూత్రస్థలమునందు పద్వాదు లనఁగా క్రియా.51 సూత్రస్థలమున సూ

పడ్వాదు లనుటను దిరస్కరించి యుడ్వాదు అని మార్చిరి.) కాని క్రియా. 22.సూత్రమునఁ జెప్పిన అన్వాదులను క్రియా.78 సూత్రమునఁ జెప్పినయన్వాదులు సమానమా? కాను, మను అనునవి క్రియా.22. సూత్రస్థలమునందలి యన్వాదులలోఁ గలవు. కాని క్రియా.78సూత్రస్థలమునందలియన్వాదులలో లేవు. అయిన రెండుచోట్ల వీరు నన్వాదు లనియె చెప్పిరి. అది వీరికి గోచరించియుండదు. ఉన్న మార్చెడివారే.గణాదిశబ్దమును వేఱుగాఁ బేర్కొన్న నింకను స్పష్టముగా నుండెడి దనుటలో దొసఁగు లేదు. కాని గణాదిశబ్దము నొక్కటిగా ననేకముల యెడలఁ జెప్పిన నన్నిగణములయందునుశబ్దములు సమానములై యుండవలయు ననుట సరి గాదు. సంస్కృతమునను గణాదిశబ్ద మొక టయి యందలిశబ్దములు భిన్నస్థలముల వేఱుగా నుండుట 4-2-90 (సి.కౌ.) సూత్రమునఁ గుముదాదిగణసందర్భమున నితరములను గమనింపఁదగును.

కాఁగా సూరి రెండుచోట్ల నల్లాదులను బ్రదర్శించినతీరునుబట్టి తద్ధి. 6సూత్రముచోటివి, ప్రస్తుతస్థలమునందలివి యొక్కటయియుండవలయు ననుట సంగతము కాదు. వీరే 'ఒక్కగణమునె యిట్లు పరస్పరభిన్నముగాఁ బఠించుట వింత' (వ్యా.సం.స.1222) యని భేదమును గుర్తించియే యుండిరి. కాఁగా ఒయ్యశబ్దమును సూరి యిచ్చటినల్లాదులలోఁ బేర్కొనమింజేసి దాని నిటఁ బ్రస్తావించుటయె తగ దని గ్రహింపఁదగును.

"వ్రేఁక (భారమైన) శబ్దము లేదు గాన వ్రేఁకనబండివానికి, వ్రేఁకనమోపు అనియె గ్రహింపనగును. వ్రేఁకని. అనుశ.ర.సరి కాదు' (ఉ.287) వ్రేఁకశబ్దమును గూడ సూరి యిచ్చటినల్లాదులలోఁ బ్రదర్శింప లేదు. అయ్యు నిందుఁ జేర్చుకొనఁదగినది. వ్రేఁక లగుమ్రాఁకుల అను (భాగ.8.447)ప్రయోగముతో సూ.ని. వ్రేఁకశబ్దమును జూపినది. వ్రేఁకని భల్లము వ్రేఁకనిచన్నులు వ్రేఁకనిశూలము మున్నుగా తిక్కనాదిప్రయోగముల నెల్ల (సూ.ని.) వ్రేఁకన యన్నదె కవిప్రయుక్త మనురీతి వఝులవారిసమన్వయ ముచితముగాఁ దోఁపదు.

సూ.ని. ఇంకను దీనికి నిగాగమము నిత్య మని పేర్కొన్నది. వ్రేఁకశబ్దమును జూపని శ.ర.కూడ 'విశేషణ మగుచో వ్రేఁకనిమోపు' అని పేర్కొన్నది. వ్రేఁకనివిభవంబు (శృం.శా.4.156)

ఇట్లు వ్రేఁకశబ్ద మంగీకృత మగుటంజేసియు వ్రేఁకనిమో పనురీతిగా నిగాగమమె కాననగుటంజేసియు వ్రేఁకశబ్దము ఇట సూరి స్పష్టముగాఁ జూపకున్నను నాదిశబ్దముచే నల్లాదులలోఁ బరిగణింపఁదగియే యున్నది.

'సూరి చామశబ్దము నిందుఁ జేర్చెను గాని యది శ్యామలశబ్దభవము. చామనచాయ. చామని అనుప్రయోగము లేదు' ఉ.287) నిగాగమముతో ప్రయోగము లేదు గాన దీనిని నిట నల్లాదులలోఁ జేర్పరా దని వీరియభి ప్రాయము గుర్తింపఁదగును. శ.ర. చామనము అని దీనిని ముపర్ణాంత ముగాఁ బేర్కొని (చామనపుమేని) 'వృత్తియందు హల్లు పర మగుచో అంత్యవర్ణము వికల్పముగా లోపించు' నన్నది. చామనమైన చాయ చామన చాయ యనుచో ముపర్ణము లోపించిన దనవలయును. వఝులవారు(ఉ. సమా.74సూ) ముపర్ణకవిరహితము గారా దందురు. కాని చామనచాయ యనురూపమును జూపిరి. చామనము (చామనపుమేని) అనుదానితోపాటు చామన అనుస్త్రీసమరూపమును గూడ నంగీకరింపవలయు నేమో. వఝులవా రిట ముపర్ణాంతరూపమును బ్రస్తావింపలేదు. శ్యామలకు- చామన(ము) అని సూ.ని.

శ.ర. శ్యామాశబ్దభవముగా 'చామ' చూపినది. కాని 'చామ. చామని అనువిశేషణరూపములను నిర్వహించుప్రయోగములు గాని ప్రామాణికలాక్షణికోదాహృతులు గాని(కవి ప్రయుక్తము గాకున్నను నన్న యాథర్వణులవంటివారు పేర్కొన్నచో గ్రహింపవలసినదే.) లే (వ్యా. ు.స.1222) వని వఝులవా రనిరి. శ.ర. 'చామ'కుఁ బ్రయోగము నీలేదు. ునశబ్దమునె చూపలేదు. వ్యస్తస్థలమున చామన అనుదానికిఁ బ్రయోగ ు వీరును జూపలేదు.సూరి నిరాధారముగా 'చామ'శబ్దము నిందుఁ జేర్చె ఎకంటె దాని కాధారములను వెదుకుట యుచిత మని తోఁచుచున్నది.

అయినను వీరు ఆయె- అయ్యె (ఉ.418)ఊయెల- ఉయ్యెల (ఉ.173)మున్నగుస్థలముల నేకపదములయందును (ఇవి సంధికార్యము లనుటకును వీలు లేదు) నీహ్రస్వ మీసూత్రముచే నవు నని వివరించిరి. 'పదద్వయసంధి'యందుఁ జెప్పినయీహ్రస్వ మటఁ బదద్వయసంధి కాని స్థలముల నెట్లయినది?

'....ఊయేల-ఉయ్యేల -మున్నగుసమానపదములందును నీహ్రస్వ ద్విత్వములు వచ్చు నని విశదపడుటకయి మార్గాంతరమున సూరి సూత్రించుచున్నాఁ' (వ్యా.సం.స.1214) డని సం.లోఁ దెల్పిరి. మఱి యిట సమాన పదములందు హ్రస్వము సాధించుటను వీ రేల తిరస్కరించిరి? వేఱుగా విధింపనులేదే. పైసం.లో వీరు హ్రస్వముతోపాటు ద్విత్వమును గూడఁ బేర్కొనుట పొరపాటు. ఉయ్యేల ఇత్యాదులందు ద్విత్వము బా.ప్రకీ.6 సూత్రమునఁ బ్రత్యేకముగ విధింపఁబడినది కదా. ఇట్లే ముజ్జగములు మున్నగువానియందు ద్విత్వము వేఱుగా విధింపఁబడినది.

ఇట నొకవిశేషము 'వేఁడి+నీళ్ళు, వే+నీళ్ళు వేన్నీళ్ళు- మూన్నాళ్ళు అనురీతి గలచోటులందు వర్ణలోపనిమిత్తక మగుద్విత్వము హ్రస్వము గల్గింపదయ్యె.' (ఉ.సంధి.36సూ.285) ఇది వీరిలక్షణమున కనుగుణము గాదు.వర్ణలోపనిమిత్తక మగుద్విత్వము పరమయినచో హ్రస్వము రా దని వీరిసూత్రము మాత్రము చెప్పుచున్నదా? 'పదద్వయసంధి' మొదలుగా నీసూత్రమునఁ జెప్పఁబడినలక్షణము లన్నియుఁ గలతావే. హ్రస్వము రాకుండుట నిట్లు సమర్థింపరాదు.

ఈవివరణము ననుసరించి వర్ణలోపనిమిత్తక మయినద్విత్వము పర మైన హ్రస్వము రా దని చెప్పవచ్చునా? సంధి.35సూత్రముకడ పూవు+విలుకాఁడు- పువ్విలుకాఁ డని చూపిరి. ఆట వర్ణలోప (ద్విత్వ)

మున్నను హ్రస్వ మయిన దేమి? ఇట్లే పూవు + పొడి- పుప్పొడి, (క్రిందు + ఊట- క్రీయూట క్రియ్యూట) నాలుగు నూఱు నన్నూఱు ము న్నగుస్థలములు గలవు కదా.

వీ రిట 'మూన్నాళ్లు' అనునదియుఁ జూపుట విశేషము. ముక్కంటి -ముజ్జగములు ముల్లోకము లిత్యాదిగా నిటువంటిస్థలములలో నెల్లెడల హ్రస్వము ప్రసిద్ధమే కదా. "సమా.76చొప్పున లుప్తడువర్ణం బగుమూ శబ్దంబునకు హ్రస్వంబు (ఉ.292).

ఇంకను వేన్నిళ్లు ఇత్యాదుల నన్వయములలోఁ జేర్చినచో లుప్తశేషము నకుఁ బర మైనపుడే ద్విత్వ మగును గావున ద్విత్వమునకు వర్ణలోపము నిమిత్తముగాఁ జెప్పినఁ జెప్పనవు నేమో. కాని మూన్నాళ్లు అనున దట్టిది కాదే. సూరిమార్గములోనె వీరును 'డులోపమును ద్విత్వమును జెప్పిరి. అంతే కాని ద్విత్వమునకు డు(జ్)లోపమును నిమిత్తముగాఁ జెప్పలేదే. అట్టియెడల వీనిని వర్ణలోపనిమిత్తకద్విత్వము లనుట మాత్రము గుదురునా?

కాఁగా వేన్నీళ్ళు ఇత్యాదులందు హ్రస్వమును వారించుటకు సూరి లక్షణమే కాక వఝలవారి(సవరించిన)లక్షణము గూడ సమర్థము గాదు.

వఝలవారే సూరిగారినిక్కలాదిసూత్రమునకు మూలముగాఁ జెప్ప భాషేయమమితేత్యాదివి.వి.లక్షణసందర్భమున'నిక్కల మూన్నాళ్లు, నాన్నా ళ్ళు (వ్యా.సం.స.1258) అని చూపిరి. కావున నిందును వీనిని నిక్కలాదు లలోఁ జేర్చి సాధించుట యెప్పును. ఇం తేల వీ రట వి.వి.లక్షణమునొద్దఁ జూపిన మూన్నాళ్ళు, నాన్నాళ్ళు, అనువానిలో నాన్నాళ్ళు అనుదానిని నిక్కలాదిసూత్రమునొద్దఁ బ్రస్తుతగ్రంథమునందును [ఉ.298] జేర్చియు న్నారు. కాన వేన్నీళ్ళు మూన్నాళ్ళు ఇత్యాదుల నటనె చూపఁదగును. కాన హ్రస్వాభావమును వఝలవారు సమన్వయించినతీ రుచితముగా లేమి వీనిని నిక్కలాదులలోఁ బఠించి సాధించుకొనుట తగు నని గ్రహింపఁదగును. వఝలవారిసవరణము దీనిని సాధింపక ప్రయోజనము లేకుండఁగా ఉయ్యేల

ఇత్యాదిసిద్ధికి బాధక మై యనర్థక మైనది. సూరిలక్షణమె సముచితము.

ద్విత్వము :

'త్రికంబుమీఁదియసంయుక్తహల్లునకు ద్విత్వంబు బహుళంబుగా నగు'[14] ననుసూరిలక్షణమును "త్రికంబుమీఁదిహల్లునకు నూష్మరేఫభిన్నమునకు ద్విత్వంబు విభాష నగును" [ఉ.77లూ] అని సవరించిరి.

సూరిసూత్రమందలి'అసంయుక్త' మనువిశేషణమును దొలఁగించుట యిందలి మొదటిమార్పు. 'ఊష్మరేఫాన్వినాద్విత్వమయుక్తస్య హాలోమత' మ్మని వి.వి. అసంయుక్తమునకె యగు నన్నది. దీనింగూర్చి 'సంయుక్తహల్పరకత్వమున త్రికహ్రస్వము హల్‌ద్విత్వము గల్గవని యధర్వణుఁడు చెప్పినను నట్టిహ్రస్వద్విత్వములకుఁ దదనంతరమహాకవిప్రయోగములు గలవు. నీవిప్రభావము --ద్విత్వములో నొకటి హలంతరసంయోగమున లోపించినది. [ఉ.285][ఇటః ద్రికహ్రస్వమును బ్రస్తావింపకున్నను బాధ లే దనిపించును] అప్ప్రేముడిపలుకు [అర.2.88] అని తిక్కనప్రయోగము ముద్రితప్రతులందుఁ గానరావు. ముత్త్రోవ ఇత్యాదిగా మూఁడుశబ్దముపై నిట్టికార్యము గలదు. కాని త్రికముపై నప్రసిద్ధము. బా.సా.పే. ఇట్టివి ద్వ్యర్థికావ్యములందే కల వనఁగా వీ రది సరి గా దని 'అక్షత-,అక్షణంబుల- ననురీతిబసవపురాణప్రయోగములు చూపిరి. దీనినుండి ప్రౌఢవ్యాకర్త యు? బ్రయోగము నుద్ధరించినజాడ లేదు. అది య ట్లుండఁగా వీరే అక్షత- అక్షణంబున అని యిట్లు కవి ప్రయోగించె నన్నను క్షతి గానరా (వ్యా.సం. స.1213) దనిరి. వేఱుప్రయోగములను వీరు చూపలేదు. ద్వ్యర్థికావ్యమున సబిందునిర్బిందుమేళన మాదిగాఁ బెక్కు వెసులుబాటులు గలవు. ఇట ద్విత్వమయిన దన్నను హలంతరసంయోగముచే నొకహల్లు లోపించుటను వీరు ప్రస్తావించిరి. అనఁగా నిచట ద్విత్వము హ్రస్వముకొఱకే యన్నమాట. ద్వ్యర్థికావ్యములలో నిట్టిస్థితిని బట్టించుకొన నవసరము లేదు.కావున ద్వ్యర్థిస్థలములు మాత్రమె యాధారముగా భాషాసామాన్యలక్షణమును జెప్పుట

యుచితము గాదు. వీరు విభాష యనిరి గదా. అవ్యాధుఁడు అవ్యాధుఁ డను రీతిగా నెల్లెడల సంయుక్త మగుహల్లున కీకార్యమును గుర్తించుట యుక్తమా? ఎట నే నున్నను నయ్యవి మిక్కిలివిరళము లని నిస్సంశయముగాఁ జెప్పవచ్చును. అరు దైనయట్టిస్థలములను సూరిసూత్రమునందలిబహుళపదముచే సంగ్రహించుకొనవచ్చును. కాఁగా సామాన్యముగా సంయుక్తస్థలమునను ద్విత్వమును జెప్పుటకంటె నరు దగుటను విశేషముగా గుర్తించుటయె భాషాస్వరూపనిరూపణమున కుచిత మైయుండును. కాన సూరివచనముచితమె.

వఝలవారిసూత్రమున 'ఊష్మరేఫభిన్నమునకు' అన్నది సూరిసూత్రముకంటె నధిక మై యున్నది. సూరి బహుళముగా నగు నని చెప్పి 'బాహుళకముచే నూష్మరేఫములకు ద్విత్వము లే' దని వివరించెను. వీ రా విషయమును సూత్రమునఁ జేర్చిరి. తప్ప సూరిలక్షణమున దురుక్తి లేదు. ఇంకను సూరిసూత్రముచే నిష్టార్థసాధనముతోపాటు లాఘవము విశేషప్రయోజన మనఁదగియున్నది.

బహుళపదప్రయోజనమును సూత్రముననే చేర్చుటచేఁ గాఁబోలును వఝలవారు బహుళపదమును దొలఁగించి విభాషగాఁ జెప్పిరి. సూరి యీ బహుళశబ్దముచే సూత్రమున లాఘవమును సంపాదించెను. ఇంకను సంయుక్తస్థలమున నిది యన్యకార్యముతోఁ బ్రయోజనవంతము ననవచ్చు.

కాఁగా వఝలవారిసూత్రముకంటె సూరిలక్షణమె లక్ష్యానుగుణముగా గ్రాహ్యమై యున్నది.

'ఆయెడ-అడ, ఈయెడ-ఈడ, ఏయెడ-ఏడ అనుచోటులందు ఎడశబ్దపుఎకారము లోపించిన గాన ప్రకృతసూత్రముచెప్పిన హ్రస్వద్విత్వములు గల్గనేర' (ఉ.285) వని యొకవిశేషము దెల్పిరి. ఎడశబ్దపుఎకారమేసూత్రముచే లోపించినదో వీరు పేర్కొనలేదు. ప్రత్యేకవిధానము లేమి నిక్కలాదిసూత్రముచే నయిన ననవలెను. ఆసూత్రము యథాప్రయోగంబు

గ్రాహ్యంబు లనుచున్నది గావునఁ బ్రయోగానుసారముగా నెత్వలోపమాత్ర ముచేతనె యట గ్రహింపఁబడును. కావున ద్విత్వము రాకుండుటనుగూర్చి యిటఁ బ్రస్తావింప నక్కఱ లేదు. వీరిసూత్రమునను నీయంశము స్పష్టముగాఁ జెప్పఁబడలేదు. (ఇఁక నీయర్థమును వీరు విభాషకు వ్యవస్థ చేయవలెను. కాని వీరు సూత్రముచే సాధారణముగనె సిద్ధించుచున్నట్లు తలఁచి రేమో యనిపించును.)

అయ్యు ద్విత్వము మాత్రము రా దని చెప్పఁగా సరిపోవుదానికి హ్రస్వముఁ గూడఁ బ్రస్తావింప నేల? ద్విత్వము పర మయినపుడు గదా హ్రస్వము వచ్చునది. ద్విత్వము రాకున్న హ్రస్వ మె ట్లగును? ద్విత్వము రా దన్నఁ జాలు. (అదియు ననవసరము.)

ముచ్చట్లు :

బాల.సమా.15.16.లక్షణములను వీరు యథాతథముగనె గ్రహించిరి. ముచ్చోటులు,ముచ్చొటులు,ముచ్చటులు ముచ్చట్లు అనురూపములుప్రయోగ దృష్టము లగుచున్న వనుచు సూరి వ్రాసెనే కాని యట్టిప్రయోగములను జూపలే' (వ్యా.సం.1217) దనిరి. కెంధూళి కెంజడప్రభృతులకును సూరి కవిప్రయోగములను జూపినట్లు లేదు. ఇట విశేష మేమో స్పష్టము కాదు అయ్యు వీరు 'ముచ్చట్లు చఱచి-' అనుప్రయోగమును జూపిరి. ముచ్చట్లు అనునది ముచ్చోటులసంక్షేపరూప మని తోఁపకుండుటచే బా.సా.పే. గ్రహింపలే దనిరి తప్ప నిం కేమి విచారింపలేదు. కాఁగా నిది సూరివివరణ మునకు సరిపడుప్రయోగమె యవుచున్నది గదా. (ఇంతకును సూరి 'ముచ్చట్లు' అనుదానిని దనవివరణమునఁ జూపలేదు. అవసరము లేదు.) ఉద్ద్యోతమున వీరు సూరివివరణమును విడువ నీప్రయోగమును జూపి, సూరి తఱచుగా ననుసరించినమార్గములోఁ గవిప్రయోగమును జూపకున్నను దద్వి వరణ ముచితమె యని నిరూపించిరి.

మూఁడు-డులోపము :

'సమానాధికరణం బగును త్తరపదంబు పరం బగునపుడు మూఁడు శబ్దము డుజ్వర్ణంబునకు లోపంబును, మీఁదిహల్లునకు ద్విత్వంబు నగు' (17) ననుసూరిలక్షణమును వీరు సవరించి యిట్లు పేర్కొనిరి. 'సమానాధికరణం బగును త్తరపదంబు పరం బగునపుడు మూఁడుశబ్దపుతుదిబిందుపూర్వకడువర్ణంబునకు లోపంబును మీఁదిహల్లునకు ద్విత్వంబును విభాష నగు' (ఉ.85సూ.) సూరి మూఁడుశబ్దముడుజ్వర్ణంబున కనఁగా వీరు 'మూఁడుశబ్దపుతుదిబిందుపూర్వకడువర్ణం' బనిరి. 'శబ్దపుతుది' యనుచోఁ పుంపులపై నుగాగమము చేయవలసియున్నను సూత్రమున స్పష్టతకై మాని యుందురు. అసలు 'తుది' యనువిశేషణమే స్పష్టత కనవలెను. అది లేకున్నను జివర నున్నడువర్ణమే కదా లోపించునది? 'మూఁడు'శబ్దములో (బిందుపూర్వక) డువర్ణము లెన్ని యున్నవి? 'తుది'- అనుటకు? కావున సూరికంటె విశేషముగా వీరు 'తుది'శబ్దమును జేర్చి సాధించినప్రయోజన మేమియు లేదు. అది లేనిసూరిరచన మెంతయు నసంధిగ్ధము.

సూరి 'డుజ్వర్ణ' మనె. 'జిత్తు బిందుపూర్వం బగు' (తత్స.19) ననులక్షణము ననుసరించి 'డుఙ్' అనఁగా బిందుపూర్వకడువర్ణ మనియ యర్థము. కాన వరుులవారు సూత్రమునఁ జెప్పిన 'బిందుపూర్వకడువర్ణంబు నకు' అన్నది సూరి 'డుజ్వర్ణంబు'న కనుదళమునకు వ్యాఖ్యానమె. (వ్యా. సం.స.1226)లాఘవముతోఁ జెప్పుట సూరిలక్షణమున గుణమెకాని యందు దోషము లేమి స్పష్టము.

సూరి 'ద్విత్వంబు నగు' నని యీకార్యము నిత్యముగనె విధించెను. వీరు 'విభాష నగు' ననిరి. 'సూరి యుపదేశింపకున్నను నీవిధి బహుళమె యనఁదగు' (వ్యా.సం.స.1228) నని సం.లో ననిరి. మూఁడుజగములు, మూఁడగన్ను లనురీతిప్రయోగములనుబట్టి (వ్యా.సం.స.1228)విభాష యని రన్న మాట.

మధ్యమపదలోపి కానట్టిద్విగువున హ్రస్వద్విత్వములు వైభాషికములు.

మూఁడగ్నులు, మూఁడాకృతులు. (ఉ.292)అని యిందును స్పష్టము చేసిరి. 'మధ్యమపదలోపిద్విగుసమాసము లగుముయ్యేడ్వాదులందు హ్రస్వద్విత్వములు నిత్యముగా నగును. (ఉ.295) ఈనిత్యస్థలములను వీరు తమ సూత్రమందలి విభాషాపదమునకు వ్యవస్థ చేసి సాధింతు రనవచ్చు. ఇట్లె వ్యవస్థ చేసికొని 'మూఁడుశబ్దము సమాసపదాది నున్నపుడు మాత్రమె వైకల్పికముగా నైన హ్రస్వద్విత్వము లగును. పదుమూఁడేడులు' (ఉ.292) అనునదియుఁ జెప్పవలె.బహుళః ఇట్టిస్థితులనుబట్టియె సం.లో బహుళ మని భావించియుందురు.

నిత్యముగాఁ జెప్పుటలో సూరియభిప్రాయ మేమో గమనింపవలెను. రెండుగుఱ్ఱములకు, గుఱ్ఱములు రెండింటికి అనుసూరిస్థలాంతరోదాహృతులను గమనించిన రెండుగుఱ్ఱములు అనురీతిగా మూఁడుజగము లనురీతివి వ్యస్తస్థలములుగా గుర్తింపవచ్చును.'లోకములు మూఁడు'అనువిధముగా మూఁడులోకములుఅని వ్యస్తము లై యుండుటలో వింత యేమి? ఎల్లయెడల సమాసమే యవు నని నిర్ణయింప నేల? కావున సమాస మయినపు డీకార్యములు నిత్యమే యనియు (నికార్యము లేనిరూపము సమస్తమే కా దనియు) సూరియభిప్రాయము నెన్నఁదగును.

ఈసూత్రమునొద్ద మూఁడుజగములు, మూఁడులోకములు అనురూపములు ముమ్మొదటనే సూరి చూపియున్నాఁడు. ఇట్టిరూపములను గుర్తించినాఁడు గదా. ఈసూత్రముకడనె చూపుచు నవ్వాని నసాధువులు చేయునా? కాన నీయవి వ్యస్తము లనియె సూరిమత మనఁదగు.

ఇందు కిం కొకయాధారమును లేకపోలేదు. ద్విగువున కేకవచనంబు ప్రాయికంబు (సమా.18) గదా. మూఁడైనచిచ్చులు- మూఁడుచిచ్చులు- ముచ్చిచ్చు, 'మూఁడుచిచ్చులు' అను(లోపద్విత్వములు లేని) నదియును సమాసమె యన్నచో నాద్విగువు గూడ 'మూఁడుచిచ్చు'అనురీతిగా నేకవచనాంతమ కావలయును గదా. అట్టివి గానరావు. ఇట్టిలోపద్విత్వములు రాని

స్థలము సమస్తము గా దని గుర్తించుచో నట నేకవచనము లేకుండుట సరి పడును. లేనిచో బహువచనమె నియతముగా నుండుట యెట్లు గుదురును? కాఁగా నాచ్ఛికద్విగువున లోపద్విత్వములు రానిస్థల మేకవచనాంతము గాకుం డుటయె నియత మగుటంబట్టియె యీయవి వ్యస్తములే యని స్పష్ట మగు చున్నది. లోపద్విత్వములు లేనిస్థల మేకవచనాంత మగుటకు వఝలవారు నొక్కప్రయోగమును జూపలేదు. (వ్యవహారమున మూఁడుగాల మనుచో నేకవచనమె విన్పించు నది సమాస మన్న మిశ్రము నగు. దీనికిఁ గవి ప్రయోగప్రామాణ్యము మృగ్య మైయున్నది.) కాఁగా మూఁడుజగములు వ్యస్తము.ముజ్జగములు సమస్తము. కావున నిందుకయి సూత్రమున నిక్కా ర్యము విభాష యని చెప్పరాదు.

ముయ్యేడ్వాదులందు మూఁడేడు లనురీతివ్యవహారము లేదు గదా. అది యెట్లు? అనవచ్చును. (మూడేళ్లు మూడార్లు మూడొకట్లు మున్నగు తీరుగా లోపద్విత్వము లేని(వ్యస్త)రూపములు లోకవ్యవహారమునం దున్నవి.) కాని వీరిలక్షణము ననుసరించి యైనను సమానాధికరణ మగు నుత్తరపదము పర మగునపుడే గదా యీకార్యము నిత్యము. సమాసమె చేయకున్న నీకార్యములకుఁ బ్రాప్తి యుండ దేమతమునను.మూఁడేడు లను రీతిరూపము (వ్యస్తముగా నైన) నుండరా దని నిర్ణయించుపక్షమున సమా సమె నిత్య మనవలసియుండును. ఎల్లయెడల నిత్యముగా విధించినసూరి మతమునను నిట బాధ లేదు గదా.

పదుమూఁడేడు లనుచోఁ గూడ వ్యస్తముగా నీరూపము సూరిమత విరుద్ధము గానేరదు.

దీనింబట్టి "పయిరీతిని నన్నయతిక్కనలప్రయోగము లుండఁగా ద్విగుమాత్రమున హ్రస్వద్విత్వములకు నిత్యత్వమును సూరి సూత్రించుట పొరపాటు' (ఉ.292) అని వీరు సూరి నిత్యతావిధానమును దిరస్కరించుట యనుచితము.

ఇంక వీ రిట ద్విగుమాత్రమున ననుట విశేషము. మధ్యమపద లోపిద్విగువులలో నిత్య మనియుఁ దద్భిన్నము లగుద్విగువులలో విభాష యనియుఁ జెప్పవలె నని వీరితాత్పర్యము. 'ముయ్యేడ్వాదులు మధ్యమపద లోపసమాసములు. మూఁటిచే గుణిత మగునేడు మూఁడు + ఏడు- ముయ్యేడు ఇరువదియొకటి' (వ్యా.సం.స.1228) 'గుణిత మగు' అను మధ్యమపద మిట లోపించిన దన్నమాట. ఇరువదియొకటి యనునర్థము రావలె నన్న మధ్యమపదలోపియే గావలయునా? ఒకయే డనుచోఁ గూడ ఒకటిచే గుణిత మగునే డనియె యర్థము, చేయక తప్పదా? మూఁ డైనయేడు లనుచో 'ఏడు'శబ్దమునకు 'మూఁడు'విశేషణముగా (మూఁడేళ్లు- ఇరువది యొకటి) నీయర్థము సిద్ధింపదా? (పదుమూఁ డనుచో పది యధికముగాఁ గలమూఁ డన్నట్లుగా ముయ్యే డనురీతి'మధ్యమపదలోపిసమాసములలో' మూఁ డధికముగాఁ గలయే డని యర్థము చేయరాదు.) కాఁగా నీద్విగువులు మధ్యమపదలోపులుగానే చెప్పవలసినయవసరము గానరాదు.

ఇంకను నీసూత్రముచే ద్విగుమాత్రమున లోపద్విత్వము లగు ననుటయు విచార్యమె. మూఁడు + కన్ను- ముక్కన్ను- ముక్కంటి యనుచో నీసూత్రముచేఁ గాదా లోపద్విత్వము లవునది. (ఉ.295)

సూరిలక్షణమునిర్దుష్ట మై నన్నయాదులప్రయోగములకు సంగ్రాహకమె మైయున్నది.

వఝులవా రీలక్షణమును 'మిశ్రద్విగువు'గా సూచించిరి. ముక్కంటి యనుచో బహువ్రీహియం దీసూత్రముచేతనే లోప(వఝులవారు హ్రస్వమనుట ప్రమాదము) ద్విత్వములు వచ్చు నని (ఉ.295) పేర్కొనియే యుండిరి. ఇంకద్విగువులలో ముక్కారు ముత్తోవ,ముమ్మొగము మున్నగు రీతిగా నాచ్ఛికసమాసములందు నైత మీకార్యము గలదు. అట్టియెడల మిశ్రద్విగువుగాఁ జెప్పుట యెట్లు గుదురును? మిశ్రసమాసము వీరిమతమున

నసాధారణము.అది యిటఁ జెప్పఁబడుచున్న దనుటకై (ఈలక్షణము వానిని గూడ సాధించుచున్న దనుటకై యట్లు పేర్కొనియుందురు.)

"ముల్లోకములు మున్నగుమిశ్రసమాసములు ప్రకృతసూత్రపుజ్ఞాపకముచే సాధువులు." (ఉ.292) మిశ్రసమాసములకు పీ రెదియో యొక సూత్రముచే జ్ఞాపకము చేసికొనకతప్పదు. కాని యట్టిజ్ఞాపనమున కాయా సూత్రముల నవకాశము గల్పించుటమాత్రము గానరాకున్నది.

ప్రస్తుతసూత్రమున లోపద్విత్వములు విధింపఁబడినవి. అచ్ఛికసమాసములవఱకు వీరు సాధారణముగ సామాన్యశాస్త్రసిద్ధములుగనె చెప్పుదురు. ముక్కారు, ముప్పాతిక మున్నగునాచ్ఛికసమాసములయందు లోపద్విత్వములను సాధించుచు నీవిధి సార్థక మయియే యున్నది. 'మీఁదిపల్లున' కనుచోఁ దత్సమపల్లును గావచ్చు నని విశేషముగాఁ జెప్పుట కం దాధార మేమి? మీఁదితత్సమపల్లునకును' నని యున్నమిశ్రసమాసము లీసూత్రముచే జ్ఞాపితములు గాఁగలవు. పీ రట్లు చెప్పలేదే. కాఁగా నీసూత్రముచే మిశ్రసమాసములు జ్ఞాపితము లవు ననుట కం దాధార మేమియు లే దనక తప్పదు.

సూరిమతమున నిట్టికల్పనమే యనవసరము గాన నందు బాధలేదు. అచ్ఛికసమాసములవలె మిశ్రములును సమాససాధారణలక్షణసిద్ధము లని గదా సూరిమతము.

ద్విగువు-ఏకవచనము :

'ద్విగువున నేకవచనంబు ప్రాయికంబుగా నగు మిశ్రంబునకుఁ గాదు' (18) అనుసూరిలక్షణమును సవరించి వఝలవా రిట్లు పేర్కొనిరి. 'ద్విగువున(కు?) [అచ్ఛిక] సమాహారంబున నేకవచనం బగు' [ఉ.86లూ]

'సమాహారంబున' నని పీ రధికముగాఁ జెప్పిరి. ఏల? 'సంస్కృత

మునందలి ద్విగురేకవచనమ్ అనుసూత్రము చెప్పిన సమాహారద్విగువునఁ గల్గునేకవచనమాచ్ఛికసమాసమందుఁ బ్రాయికముగాఁగల్గు ననియుఁ బ్రాయిక మనుట నాచ్ఛికసమాసమందును గ్వాచిత్కముగా బహువచనము వచ్చుట గల దనియుఁ దాత్పర్యము' [వ్యా.సం.స.1229] అని వీరు 'ద్విగోరమిశ్ర తాయాంప్రాయఏకత్వమిష్యతే, మిశ్రతాయాం బహుత్వం స్యాత్' అను వి.వి.వాక్యమును సమర్థించి తుది కిట వ్యర్థము చేసిరి.అయ్యు నావివరణము ననుసరించి వఝలవారియీసూత్రము కేవలము వ్యర్థ మని నిర్ణయింప నగు చున్నది. ద్విగురేకవచనమ్ అనుసంస్కృతలక్షణముచేతనె యేకవచనము సిద్ధించినను నాచ్ఛికముల కరుదుగ లేకుండుట.మిశ్రముల కసలు లేకుండుట యనువిశేషములనుబట్టి యథర్వణుఁడు విధించుట సమంజసమె యని వీరి యచ్చోటిభావము. అదేవిధముగఁ జెప్పఁబడినయీసూరిలక్షణముగూడ నట్లే సమంజస మగుచున్నది.

ఇంక వీరు 'ప్రాయిక' మనక 'ఏకవచనం బగు' నని నిత్యముగనె చెప్పిరి. మిశ్రములందు లే దనియు వీరు విధింపరైరి. [మిశ్రములు జ్ఞాపి తములె యైనను నున్న వని వీరును జెప్పకతప్పలేదు గదా.] అట్టియెడల సమాహారమున నేకవచనము సంస్కృతవ్యాకరణముచేతనె సిద్ధ మవుచుం డఁగా నింతకంటెఁ దెలుఁగున విశేష మేమియు లేకుండఁగా[ఉన్నను దానిని వీరు చెప్పలేదు గనుక] సిద్ధ మగునర్థమునే వీరు విధించుట వీరిమాటల ననుసరింపయే వ్యర్థ మని స్పష్ట మగుచున్నది.

'నల్గడ ఇరుగడ అనునవి సమాహారద్విగువులు నల్గడలు,ఇరుగడలు- ఆచ్ఛికములె యైనను సమాహారద్విగువులు కావు' [ఉ.293] ఇట్టివీరివివరణ మునుబట్టి ప్రస్తుతసూరిసూత్రమె కాక యింతకు ముం దుచిత మని వీరే సమర్థించినవి.వి.వచనము గూడ వ్యర్థమె యని నిర్ణయించి న ట్లయినది. పై వివరణమునుబట్టి యేకవచనాంత మయినపుడు సమాహారముగాను,బహు వచనాంత మయినపుడు సమాహారము గానిదిగాను జెప్పవలె నన్నమాట.

సంస్కృతమున నేకవచనము సిద్ధించుస్థలముతో సమాసముగాఁ దెలుఁగునను సమన్వయించుసుద్దేశ్యము మాత్రమె యిందుఁ బ్రధానముగాఁ గన్పట్టును. అయిన నీయంశము ద్వంద్వతత్పురుషములలింగమువలె (ఉ.) సంస్కృత వ్యాకరణసిద్ధ మగుచుండఁగా మఱల వీ రేల చెప్పినట్లు?

మిశ్ర మయిన రా దనుటకా? ఆవిషయము సూరిలక్షణమున నున్నను వీరు దానిని దొలఁగించిరి. ఆచ్ఛికములకె యగు నన్న మిశ్రములకుఁ గాదని వేఱ చెప్ప నక్కఱ యుండ దేమో. కాని వీరు సూత్రముననే ఆచ్ఛిక శబ్దము కుండలీకరణములఁ గూర్చిరి. అది ప్రధానముగాఁ జూపిన దీవిచేతనైనను మిశ్రద్విగువులు జ్ఞాపిత మగుచు, మిశ్రములం దేకవచనము లే దనునంశము తెల్పుచు నీవఝలవారిసూత్రము కొంతవఱకైన నుచిత మయ్యెడిది. అయ్యు సిద్ధించుదానిని (ఆచ్ఛికముల నేకవచనము) విధించుదానికంటె నవసర మైనదానిని (మిశ్రములకు లేకుండుట) పేర్కొనుటయె యుచిత మనఁదగును.

ద్విగుద్వంద్వములలో నేకవచనమును విధించినబాలప్రౌఢ(వి.వి.) వ్యాకర్తలు సమాహార మనుభేదమును దెలుఁగున స్వీకరింపలే దని నిశ్చయింపవచ్చు. అది తెలుఁగునఁ గుదుర దని వారియభిప్రాయము గుర్తింపఁదగు. నల్గడ- (నాలుగుదిక్కులమొత్తము) నల్గడలు (నాలుగుదిక్కులు) అనుచో వఝలవారు చూపినయర్థభేద మందుఁ గానరా దనుట యహోబలాదులవివరణమునుబట్టి (కవిశి.621) గూడ స్పష్టమె. కాఁగా వఝలవారు 'సమాహారంబు' లని విశేషముగాఁ గల్పించుటవలనఁ బ్రయోజనము లేదు.

కావున వి.వి.వచనమువలెనె యీసూరిలక్షణమును సూక్తమె యని గుర్తింపఁదగును.

ముల్లోకము, నల్దిక్కు అనురీతిగాఁ బ్రౌఢవ్యాకర్త చూపిన[సమా. 20]మిశ్రద్విగువులందలియేకత్వము నిపాతగా సాధువులుగాఁ జెప్పుటనుబట్టి వఝలవారును మిశ్రద్విగువున నేకత్వము లేమి నంగీకరించి రనవచ్చును.

సామాన్యముగా నంగీకరింపకున్నను జ్ఞాపితములుగా నైనను మిశ్రద్విగువు లను గ్రహించినవీరు సూరిలక్షణమునందలియీయంశమునుదమసూత్రమున్ దొలఁగించుట యసమంజసము.

గసడదవలు :

'నల్లగడ, నల్లగడలు, ఇరుగడ,— —మున్నగుస్థలములందలిగసడదవా దేశములు ద్విగుసమాసాశ్రయవిధులు కాని యవి సంధి.14సూత్రపులక్ష్యము లని భ్రమింపరా' [ఉ.293] దనిరి.కాని యీయాదేశము కర్మధారయమున నితరస్థలములందును గనిపించును. మాఱుదల్లి [హరి.పూ.1.182,2-170] వెలిదమ్మి [హరి.పూ.7.112] ఇల్లెయిందు నెఱగత్తులు [6-80], తెల్ల దామరతేకులు [9.47]మొ॥ అఱగన్నువెట్టి [మను.3.58] ఏనుట్టంబులు- [కాశ.3.65]మొ॥ ఇట్టిగసడదవాదేశకార్యమును ద్వంద్వేతరసమాసములం దలిదానిని సంధి.14.సూత్రమునందలిబహుళపదముచే సాధించుకొనుటలో దొసఁ గేమియుఁ గానరాకున్నది. తెల్లదామర, నలువది, వేగంటి,మున్నగు చోట్ల గసడదవాదేశము నిత్యమె యనఁదగియున్నది. సూరియు బహుళశబ్ద సాధ్య మనియె యెంచె నేమో స్పష్టముగా నిర్ణయింపరాకున్నది. సంధి.14 సూత్రము కేవలము వ్యస్తవిషయకమె యని చెప్పు టెట్లు? ఉత్తున కచ్చు పరం బగునపుడు సంధి యగు నవఁగా వ్యస్తసమస్తస్థితులు రెంట రాముఁ డత్తఁడు, చిగురాకు అనురీతిగా నవుట లేదా? పూర్వపదము ప్రథమాంతము గాఁ జెప్ప నగు చోట్లఁ బ్రయోగానుసారముగా నీసూత్రముచే గసడదవాదేశ ము బహుళశబ్దముచే నిత్యముగాను దదితరస్థలముల నప్రవృత్తిగాను జెప్పఁ దగును గదా. అవరోధములు గానరావు. పరిశీలింపఁదగు .

వఝులవారివలె నిది సమాసాంతకార్యముగాఁ జెప్పుటకు సూరి యట్టి వానిని బేర్కొనలేదు. వీరును సూరివలెనె బహువ్రీహియందలిసమాసాంత

కార్యములనె సూత్రమునఁ దెల్పిరి. సంధి14సూత్రముచే రాఁగూడ దనియు నిది సమాసాంతకార్యము [నడుమ నైనయంతకార్యము] గానే చెప్పవలె ననియు నెంచిన దీనిని వీ రైనను ప్రత్యేకముగా సూత్రించిన వీరిమతమున కనుగుణమై యుండెడిది గదా యనిపించు.

పజ్బ్వలు :

'కొండొకచో సమాసంబులందు నామ్వాదికనుమ్వాదులమువర్ణంబులు పజ్బ్వవర్ణంబు లగు' [19] ననుసూరిలక్షణము నట్లె గ్రహించుచు "మువర్ణకంబులు పజ్బ్వవర్ణకంబు లగు' ననిరి వీరు. సూరి ము. పజ్బ్వలు వర్ణములుగాఁ జెప్పఁగా వీరు వర్ణకము లనుట మాత్రము విశేషము. 'పజ్బ్వవర్ణకములు' అని ఈయంశపుసూచిక నుంచిరి. పజ్బ్వలను వర్ణకము లన నక్కఱ లేదు. వానిని ప్రత్యయములుగనె చెప్పవలె ననునుద్దేశ్య మున్నను ననవసరమె. 'మువర్ణకంబులు' అనుట స్థానిప్రత్యయమె. కావున దాని కగుపజ్బ్వ లెట్లును ప్రత్యయముల యగును. సూరి వీనిని ప్రత్యయము లనలేదు. వీరు ప్రత్యయములుగాఁ జెప్పి సాధించినప్రయోజన మేమి? సూరిమతమున దురుక్తి లే దనుట స్పష్టము.

నామ్ము కనుము మొద లగునిచ్చటిశబ్దములలోని మువర్ణము ప్రాతిపదికావయవమె కాని ప్రత్యయము గా దని సూరిమతము స్పష్టము. ఈము వర్ణాంతములు స్త్రీసమములు. వరుులవారు తుదిని మువర్ణము దాదా పెల్ల యెడలఁ ప్రథమైకవచనముగనె యెంచిరి.కావున వీరు స్వమతానుగుణముగా మువర్ణమును ప్రత్యయముగాఁ జెప్పిరి. [ప్రత్యయమె యైనను మువర్ణముగాఁ జెప్పినను లాఘవమె గాని యిబ్బంది లేదు. వర్ణ మన్నఁ ప్రత్యయమును గావచ్చును గదా.] కాని శబ్దాంతమువర్ణ మెల్ల సామాన్యముగాఁ ప్రథమైకవచన మనుట యసంగత మని గుర్తించియుంటిమి. కావున సూరి మువర్ణమును వర్ణకముగాఁ జెప్పకుండుట యెంతయు సముచితమైయున్నది.

'ఈపఙ్ప్వవర్ణకములు నౌపవిభక్తికములై యయ్యు సమాసములందు మాత్రమె వచ్చును గాన నౌపవిభక్తికప్రకరణమునఁ బేర్కొనఁబడలే' (ఉ. 283) దనిరి. పఙ్ప్వలు ప్రత్యయము లనుచునే వీ రౌప లనిరి. కాని సూరి యౌపలను బ్రత్యయములుగాఁజెప్పు టెక్కడను గానరాదు.ఆదేశాగమాత్మక ములు నగుటనుబట్టి సూరి వీనిని బ్రత్యయేతరములుగనె యెంచియుండనగు. అది యుచితమ. 'పామునకు, పాఁపతేఁడు, వేమునకు, వేఁపచెట్టు ఇత్యాదౌ సమాస ఏవ' (కవిశి.329) నహో.పంక్తులనుబట్టి (సమాసేచ యని చిం.) వీరు పఙ్ప్వ లౌపలుగాఁ జెప్పియుందురు. చిం.లక్షణమునుబట్టి యట నట్లు చెప్పవచ్చును. ఔపవిభక్తికప్రకరణము'నఁ జెప్పక స్థలాంతరమునందుఁ జూపినసూరి వీని నౌప.లని తలఁచె ననలేము.ఔప.లనుగూర్చి సూరి'విభక్తి నిమిత్తకము' లయినవిగాఁ జెప్పెను. ఈపఙ్ప్వలయం దాలక్షణమె లేదు. సూరి పఙ్ప్వల నౌప.లుగా నెంచలే దనియు నింకను దద్భిన్నము లనియె యెంచె ననియుఁ జెప్పవచ్చును. చిం.,కవిశి.ప్రభృతులను గాంచియు సూరి వీని నౌపవిభక్తికత్వమును సూచింపలే దనఁగా నివి యౌప. లనుట సరి కా దనియే సూరితలఁపుగాఁ జెప్పవలెను గదా.

వీరిలక్షణమునుబట్టి యైన నివి యౌప. లగునా? ఔప.సందర్భమున సూరిలక్షణము సరిగా లే దని వీరు 'ఇవి ద్వితీయాద్యేకవచనంబులు పర మగునపుడు మాత్రమె యాచ్ఛికస్త్రీసమజడవాచకములకు బహుళముగా నగు ను.' (ఉ.ఆచ్ఛి.71సూ) అని సూత్రించిరి. కాన నౌప.లు ద్వితీయాద్యేక వచనములు పర మగునపుడు మాత్రమె రావలయును. (నామును, నాముక కనురీతిగా ద్వినపు డివి లేవు. సమాసమున మాత్రమె యగు ననిరి. కాని యాలక్షణ మిటఁ జెప్పలేదు.)'నాము + చేను– నాఁపచేను(కర్మధారయము)' (ఉ.282) కదా. ఇట నాముప్రథమైకవచనాంత మయినది. మఱి ఔప.అగు టెట్లు? దాని కయినపఙ్ప్వ లౌప. లగుట యెట్లు?

ఇంక ఔప. లాచ్ఛికస్త్రీసమజడవాచకముల కలగు ననిరి కదా. సూరి

మతమున నీమువర్ణము ప్రత్యయము గాదు గావున నాతనిమతమున నీయవి స్త్రీసమములే. కాని వీరు 'మువర్ణకంబులు' అనిరి గదా. కాఁగా నివి యాచ్ఛికములె జడవాచకములె యైనను స్త్రీసమములు గావు. క్లీబసమములు. క్లీబసమములపై ఔప. లగు టెట్లు? క్లీబసమములపైఁ గూడ ఔప. లగుచుండఁగా వీరు స్త్రీసమములపై మాత్రమె చెప్పుట తప్పు గాదా.

'పాములయొక్క తేఁడు- పాఁపతేఁడు, అమ్ములయొక్క శయ్య- అంపశయ్య' (ఉ.282) అనుచో నీయవి బహుత్వస్థలమున నయినవి. ఔప. లు బహుత్వమునం దగుట కల దని వీ రేని జెప్పిరా? ఇంకను 'గోతులు నేతులు మున్నగుబహువచనస్థలము లౌపవిభక్తికవిషయములు గామింజేసి యచట తివర్ణమును వేఱుగ' (ఉ.203) సూత్రించి సూరి 'బహువచనమందలితివర్ణకమును (సూరి వర్ణక మనలేదు) నౌపవిభక్తికమె యనుతలంపున నౌపవిభక్తికములసందర్భమున నేకవచనముతోపాటుగ' (ఉ.203) విధించుట పొరపా టనిరే.

ఔప. లకు వీరు చెప్పినలక్షణ మేదియు పఱ్ఱవర్ణములందు లేదు. అట్టియెడ నివి ఔప. లనుట కాధార మేది? అ ట్లనవలె నన్న నాసూత్రమందలి(ఉ.అచ్ఛి.71) బహుళపదము నాశ్రయింపవలె. సామాన్యలక్షణ విరుద్ధ మైయుండఁగా బహుళపదముచే సంగ్రహించుకొన్నను వీనియౌపవిభక్తికత్వమువలనఁ బ్రయోజన మే మేని వీరు చూపఁగలరా?

కాఁగా నీపఱ్ఱ లౌప.లు గావు. అందుచేతనే వీని నౌపవిభక్తికప్రకరణమునఁ జెప్పుట తగదు.

అమ్మ మొన నద్దితరఁగలు గ్రమ్మన్ (హరి.ఉ.1.36)

నిక్కలాదులు:

నిక్కలాదులు యథాప్రయోగంబుగ గ్రాహ్యంబులు (20) అనుదానినట్ల గ్రహించిరి. (ఉదా.లు చూపినపిదప సూరి 'ఇత్యాదులు' అన వీ రది

తొలఁగించిరి. అయ్యు నిక్కాలాదు లింకను గల వని ప్రౌఢ అనుసారముగా వీరు చూపినయుదాహృతులనుబట్టి గ్రహింపవచ్చును.)

ప్రౌఢ.సమా.36సూత్రమునుదాహరణములతో నీసూత్రమునకు వివరణముగాఁ జూపి వఝులవా రాసూత్రము బాల.సూత్రమునకు వివరణప్రాయముగా సూచించు టెంతయు నుచితము.

ఉదా.లలో -నాలుగు + నాళ్లు నాన్నాళ్లు అనుదానివలె మూన్నాళ్లు, వేన్నీళ్లు అనుమున్నగునవియు నిటఁ జేర్పఁదగినవే. అండాక, ఇండాక, ఎందాక, సాఁబాలు పెత్తనము అనునవి సంధి.34సూత్రముచే సాధింపఁదగినవి. పెను + ధూళి-పెంధూళి (ఉ.63)అనుచోఁ బెనుశబ్దమును వీరు ప్రాఁతాదులలోఁ జేర్చియేయుండిరి. కావున పెనుపు + తుఱుము-పెందుఱు మన్నదియు వీరు ప్రాఁతాదిలక్షణముచేతనె సాధింపఁదగు.

కావునఁ బైవానిని నిక్కాలాదులలోఁ జేర్ప నక్కఱ లేదు. సం.లో నిక్కము + కల- ఇటఁ బ్రాఁతాదిసంధిచొప్పున నిక్కల అని కానేరదు. లుప్తశేషమునకు బా.సంధి.37సూత్రముచొప్పున నుగాగమము రాఁగా నింగల అనుననిష్టరూపము సిద్ధించు' (వ్యా.సం.స.1259) ననిరి. దీనిని బ్రాఁతాదులలోఁ జేర్చినపుడే యాద్యక్షరశేష మగుట మున్నగుకార్యము లగును. అట్టి కార్యములు లే వని గుర్తించినపుడు ప్రాఁతాదులలోఁ జేరదు గావున లోపప్రసక్తియే లేమి నపరూపములనుగూర్చినసందేహమే యనవసరము. అయ్యు 'నన్యంబులకు సహిత మిక్కార్యంబులు గొండొకచోఁ గానంబడియెడి' ననుదానిచే నిక్కము + కల- నిక్కల అని కాఁగలదు. నెఱ + తావి నెత్తావి యనుచోవలె నిటఁ గూడఁ బరుషమె పర మైనను నుగాగమము కల్గవలె ననునిబ్బంది లేదు. ఇట్లే కవ + వడి కవ్వడి. పూవు + విలుకాఁడు పువ్విలుకాఁడు మొ॥ అన్యంబుల కనునాసూత్రముచే నేల రాదని శంకించిన వఝులవారు ఆ'సూత్రమునైతము ప్రయోగమూలకమె కావున నిది? ప్రస్తుత

సూత్రప్రపంచమె యని గ్రహింపనగు.' (వ్యా.సం.స.1259) ననిరి. అన నాసంధిసూత్రము వ్యర్థమె యన్నమాట. ప్రస్తుతసూత్రము సమాసమునం దాగమాదేశాదులను బెక్కుదెఱఁగులుగాఁ జెప్పుటచే సమాసమునందలివికారములను జెప్పిన సూత్రము లెల్ల దీనికి వ్యాఖ్యానప్రాయము లగును. అట్టియెడల శాస్త్రప్రయోజనమె విరుద్ధ మగును. కాని 'నిక్కల' యనురీతిగా విటఁ జెప్పుటతో సూరిమత మేమో పరిశోధించి గుర్తింపవలసియున్నది.

రెండు + వారు ఇరువురు. మూఁడు + వారు-మూవురు, మూగురు, ముగ్గురు. నాలుగువారు-నలుగురు. వేయివారు-వేవురు, వేగురు. (ఉ.298) వరుసలవారియీవిభాగ ముచితముగాఁ దోఁపదు. అంత + వారు అనురీతిప్రౌఢ వ్యాకర్తృప్రక్రియామార్గములో వీని నిట్లు సాధింప నెంచియుందురు. రెండు ఇత్యాద్యమహత్సంఖ్యావాచకశబ్దములమహద్రూపములె ఇరువురు ఇత్యాదులు. ఒక + లు-ఒకరు అని యవు నట్లే రెండు+లు ఇరువురు అని సాధింపవలె. అంద అనుదాని నట్లు సాధించినప్రౌఢవ్యాకర్తయు నిరువురిత్యాదుల నిమ్మార్గముననే సాధించుట గమనార్హము. సూత్రాంధ్రాదీతర వ్యాకరణములలో సూరియును రెండు+లు-ఇరువు రనురీతిగనె ప్రక్రియను నడపెను.

వీరు చూపినమార్గములో నీయవి సమాసములుగా వీరు తలఁచిన ట్లున్నది. ఈయమహత్సంఖ్యలమహద్రూపము సమస్త మయి మాత్రమె ప్రయోగింపఁబడు నని చెప్ప టుచితముగాఁ గానరాదు. ఏఁబండ్రు ఎనమండ్రు ఇత్యాదులలో నీరీతిప్రక్రియ యనుసరణీయమో కాదో వీరు స్పష్టము చేయలేదు. (ఉ.197) ఇంక నీచోటి తచ్ఛబ్దము తదర్థకము గాకుంటయు, ఇరువురను ఇత్యాదిద్వితీయాద్యంతరూపములనుబట్టియు వీరి ప్రణాళిక యుచితము గా దని నిశ్చయింపఁదగును.

అయి-ఆయి:

'అకారంబున కామ్రేడితంబునకుం దదర్థకంబున కయియాయియను

శబ్దంబులు విభాష నగు' (21) ననుసూరిలక్షణమును 'అయి-ఆయి అను శబ్దంబులు' అనుతీరుగా సంధికార్యము లేక చూపుట మాత్రమె వఝలవారి సూత్రములో విశేషము. స్పష్టత కయ్యును నది యవసరము గాదు.

'ఈసూత్రవృజ్ఞాపకముచేత నిట్టియామ్రేడితమును, వానితోడిమిశ్ర సమాసమును నభ్యనుజ్ఞాత మగుచున్నవి' [ఉ.286] సూరిప్రణాళికను దిర స్కరించుటచే వీరెల్లయెడల మిశ్రసమాసములను జ్ఞాపకసిద్ధములు చేసికొనక తప్పదు. మిశ్రసమాస మభ్యనుజ్ఞాతము చేయుటకు లక్షణమున నాధార మేమియు లేకుండుట స్పష్టమె. ఇంక నిది మిశ్రసమాసములందు మాత్రమె వర్తించు ననుటకును వీలు లేదు. ఆయయివారికి, ఆయాయిపనులు ననురీతి గా నీవిధాన మాచ్ఛికసమాసములయందుఁ జరితార్థ మగుచునే యున్నది. మొత్తముపై వీరిలక్షణముచే మిశ్రసమాసముల కనుజ్ఞ లభింపదు. సూరి పద్ధతిని మార్చుట తగ దని యిట మఱియొకసారి నిరూపిత మగుచున్నది.

ప్రక్రియను వీరు 'అది+అది+కాలము ఆయాకాలము, వాఁడు+ వాఁడు+పురుషుఁడు-ఆయాపురుషులు' (ఉ.286) అనురీతిగాఁ జూపిరి. అది వాఁడు అనుతీరుగాఁ జూపి యట్టిరూపములు గాకముందె యలౌకికవిగ్రహము నందు విభక్తి లోపాదికము గల్గుటచేత 'అ' అనుప్రాతిపదికము నిల్చు (ఉ.287) నందురు. అలౌకికవిగ్రహమున లోపము చేయునపు 'డారూప ములు సిద్ధింపకముందే' యనుట స్పష్టత కనుకొనవలెను. ఇట్టియలౌకిక విగ్రహమార్గము తెలుఁగున ననుచిత మని పైని గుర్తింతము. వాఁడు+ వాఁడు అని చూపుటవలన వీరికర్మధారయలక్షణమునకు నిది విరుద్ధ మగుట యట గుర్తించితిమి.

సమాసాంతకార్యాలు :

'బహువ్రీహిని సమాసాంతకార్యంబులుం గానంబడియెడి' (22) ననుసూరిలక్షణమును మార్చి' బహువ్రీహి నౌపవిభక్తికాదులవంటివి సమా

సాంతము లగును' (ఉ.88సూ.) అని సూత్రించిరి. ఔపవిభక్తికవదన్తవిధ యశ్చ' యనుచిం.లక్షణము ననుసరించియే పీ రౌపవిభక్తికాదులవంటివి' యని సూత్రమునఁ జేర్చి రనుట స్పష్టము. ఆదిశబ్దముచే నౌప.వంటివి కానివియుఁ జేరు నని యుద్దేశ్యము. ఇది చిం.కంటె విశేషము.

'అచ్చిక.70సూత్రమున పేర్కొనఁబడిన ఇ,టి,ంటి,తిప్రభృతులు బహువ్రీహిని సమాసాంతప్రత్యయములుగా వచ్చును. ఆదిశబ్దముచే ఆఇఉ మున్నగుమత్వర్థీయప్రత్యయములును బహువ్రీహిని సమాసాంతప్రత్యయ లుగా నిల్చు' (ఉ.295) సూత్రమునం 'దౌపవిభక్తికాదులవంటివి' యన్న ను వివరణము ననుసరించి యౌపవిభక్తికాదుల'వంటివి'గాక యౌపవిభక్తి కాదులే చేరు నని యెన్నవలెను. అట్టియెడ నీవివరణము సూత్రమునకు విరుద్ధము గదా. విపుల మయినవివరణమునుబట్టి సూత్రమునందలి (ఔప విభక్తిక'వత్' అనుచిం.వాసనచేఁ జెప్పిన)'వంటివి' యనుట వ్యర్థము.ఔప విభక్తికాదులే యవు ననుట యే నుచితమా? ద్వితీయాద్యేకవచనము పర మవునపు డగుట మొ॥ఔప.లక్షణము పీనియం దుండదు. ముక్కంటి, ముక్కంటులు మొ॥ ఇట్లె మత్వర్థీయము సమాసాంతమున నగు ననుట యుచి తము గాదు. ఈభేదమునుబట్టియె చిం. 'ఔపవిభక్తికవత్' అన్నది.పీ రౌప విభక్తికములే యగు ననుట యింకను ననుచితము. కాఁగా వివరణమె పొరపా టనియు సూత్రానుగుణముగ ఔప.లవంటివె యగును గాని ఔప.లు గా వని చెప్పుదుమా?

ఔప.లతో పీనికి సామ్యము కేవల మాకారమునందు మాత్రమె యనఁదగును. ఆకారమునఁ బోలికనుబట్టి ఔప.లవంటివి యనుటవలన విశేషార్థసిద్ధి యన్నదా? ముక్కంటి యనుచో 'ంటి' యవుచున్నది. ఇది ఔప.వంటిదిగాఁ జెప్పకయె సమాసాంతప్రత్యయముగాఁ జెప్పిన నష్టమేమి? ఆదిశబ్దముతో నౌపవిభక్తికేతరములు నగుట పీరును గుర్తించిరే కద. నలువ యని యుదాహరించి సూరి యది స్పష్టము చేసె.

ఆదిశబ్దముచే మత్వర్థీయములు అ-ఇ-ఉలు గ్రహించిరి. ఇందు 'ఇ'వర్ణ మౌపవిభక్తికము నగును. 'కదలిరాచూలి' యనుచో విత్వ మట్టు నది. ఇది ఔప.వంటిదా? లేక మత్వర్థీయమువంటిదా? గట్టువిలుతుఁడు అనుచో 'తి'పై 'ఉ' (మత్వర్థీయమె కావచ్చును) అగు ననిరి. కేవలము 'ఉ'ప్రత్యయ మొక్కటి యయినతావు నొక్కదానిని జూపిన బా గుండెడిది. ఉత్వ మిత్వం తద్ధైనాత్వం సమాసే మతుబర్థకమ్' అనఁగా నహో. పువ్వు సీల్లు (కవిశి.639) దాని కుదాహృతిగాఁ దలఁచెను. కాని యిది సరిగాఁ దోఁపదు. సూరి యుత్వమును మత్వర్థీయముగా విధించినజాడ లేదు. ఇంక మిగిలినది యత్వ మొక్కఁడె.

ముక్కంటి యనుచో 'ంటి'వర్ణ మౌపవిభక్తికమె.(లేదా'వంటిది') కాని గోతులు అనుచో 'తి' ఔప. అనరాదు. వఝులవారియీనిర్ణయము సక్రమమా?

వఝులవారు 'ఔపవిభక్తికాదులవంటివి అని చెప్పుటచేత గట్టు విల్తుఁ డనుచో గట్టు + విల్లు + తి+ఉ-గట్టువిలుతుఁడు అని 'తి'వర్ణము చేసి మఱల ఉవర్ణము చేయవలసివచ్చినది. 'తి' అనునౌప.(వంటిసమాసాంతము)పై 'ఉ' అనుమత్వర్థీయము సమాసాంతప్రత్యయ మైన దన్న మాట. సమాసాంతము లిట రెండు వచ్చినవి. ఔప.లప్రసక్తి లేనిసూరిమత మున 'తు' అనునదే సమాసాంతముగాఁ జేసిన నిట్టియనవసరకల్పన ముండదు గదా.

కాఁగా ఔపవిభక్తికాదు లవి గాని, ఔపవిభక్తికాదులవంటివి యని గాని చెప్పుటవలన నిచ్చట విశేషముగా సిద్ధించునర్థ మేమియును లేదు. అదె యుచితము. ప్రయోజనము లేకుండుటతోపాటు కొన్నియెడల ననవసరకల్పనము నవసర మగుట నౌపవిభక్తికాదులవంటివి యని పేర్కొనుట తగ దని గ్రహింపఁదగును.

సూరి 'సమాసాంతకార్యములు' విధింపఁగా వీరు 'సమాసాంతములు' ఔపవిభక్తికాదులవంటి వగు ననిరి. వివరణమున నౌపవిభక్తికాదులు సమాసాంతప్రత్యయములుగాఁ జెప్పిరి. ఇట్లు సమాసాంతములను బ్రత్యయములుగాఁ జెప్పుటవలన సమాసమునకుఁ బరముగా నీప్రత్యయము లుంచి మిగిలిన సమాసాంతకార్యములను నిక్కాలాదిసూత్రముచేఁజేసికొనవలసినయవసరము వీరికిఁ గల్గినది. ఉదాహరణమునకు- 'నాలుగు+వాయి+అ నలువ. ఇట సమా.92సూత్రమునె యుపయోగించునది.' (ఉ 295) ఇందు 92సూత్రమనుట యచ్చుపొరపాటందము.(అంతకు ముందువాక్యమున నిట్ల పేర్కొనిరి) అది యీపరిచ్ఛేదమున వరుసలవారిగ్రంథమునను లేదు. 91కావచ్చును. అయ్యది నిక్కాలాదిసూత్రము. ఆసూత్రముచే 'వాయి'లో 'అయి' లోపించు నని వీరియభిప్రాయముగా నెన్నవచ్చు.కాని నిక్కాలాదిసూత్రము నాశ్రయించునెడల 'నలువ' యనురూప మద్దానిచేతనె సిద్ధింపదా? ఈసూత్రముచే నత్వము విశేషముగాఁ జేయవలయునా? అని సందేహము.

సూరిమతమున నిట్టియనవసరగౌరవము లేదు.'సమాసాంతకార్యము'గాఁ జెప్పుటచే నాగమాదేశాదు లే మయినను గ్రహింపనగును గదా. కావున 'నలువాయి' యనుచో 'అయి' అనుదాని కీసూత్రముచే 'అ'త్వ మాదేశమయినట్లుగాఁ జెప్పుటలో లాఘవము గలదు. గదా.ఇట్లే మోటబరువు'ఉవు' అనుమొత్తమునకు ఇత్వ మాదేశ మగుట సమాసాంతకార్యము.

కాఁగా 'సమాసాంతకార్యములు' అనుసూరివిధానమె సూక్తము.

ఆభాసబహువ్రీహి :

"షష్ఠీతత్పురుషమూలమున బహువ్రీహ్యర్థము లభించును.అట్టివి బహువ్రీహిలక్షణలక్షితములు కావు. గాన బహువ్రీహ్యాభాసము లనిపించుకొనును. ఉదా. పీతాంబరమువాఁడు (పీతాంబరముయొక్క....వాఁడు) పీతాంబరము గలవాఁ డని యర్థము" (ఉ.295) ఇవి బహువ్రీహిలక్షణలక్షిత

ములు గానపుడు ఆభాసములుగ నైనను బహువ్రీహులుగాఁ జెప్పఁబూనుట యర్థము ననుసరించి కావలయును. కాని యిది యవసరము గాదు. 'తెలుఁగున శేషషష్ఠి యర్థవిశేషబోధక మగుచున్నది. (వ్యా.సం.స.1033)"బాహువీర్యములయొక్కవారు. బాహువీర్యములు గలవారు. కవలవాడు, బలము వాఁడు, పేదమనసువాఁడు" (వ్యా.సం.స.1034) అనురీతి పీఠివివరణము ననుసరించి యిట నస్త్యర్థము యొక్కప్రత్యయమువలనన సిద్ధించుచున్నది. అట్టియెడల వీని(నాభాస)బహువ్రీహులుగాఁ జెప్ప నవసర మేమి? 'స్యాదాభాసబహువ్రీహిః ప్రథమాదిప్రయోగతః' (కవిశి.629) అని వి.వి. చెప్పినను సూరి వానిని బాల.లోఁ బ్రస్తావింపలేదు.

మిశ్రబహువ్రీహి :

వసుులవా రీస్థలము నారంభమునందు 'ఆచ్ఛికబహువ్రీహి-మిశ్రబహువ్రీహి' యని సూచించిరి. బహువ్రీహిలోఁ బూర్వోత్తరపదములు రెండు నాచ్ఛిక(స్త్రీసమము)లు గావలసియుండఁగా(ఉ.294)నిఁకమిశ్రబహువ్రీహి యెక్కడిది? అహో. కలికంఠుఁడు మిశ్రబహువ్రీహి యనె. కాని వీ రట 'కలికంటు'శబ్దమును గల్పించిరి. కాఁగా వీరిమతమున బహువ్రీహులు మిశ్రములు లేనేలేవు.

పీతాంబరమువాఁ డన్నది బహువ్రీహ్యాభాసముగాఁ దెల్పిరి. ఆభాస బహువ్రీహులు మిశ్రములు నుండనగును గావునఁ బైనట్లు పేర్కొనిరా? ఇవి మిశ్రము లని వీ రిటఁ జెప్పలేదు. పైఁగా వీరిమతమున మిశ్ర(సాధ్య) సాంస్కృతికములు జ్ఞాపకసిద్ధములు గావలసినదే కాని సమాససామాన్య శాస్త్రసిద్ధములు కావు. మిశ్రబహువ్రీహులను జ్ఞాపకము చేయుస్థల మేది? పీఠియీవివరణమ యగునా? పైనట్లు పేర్కొనకున్న బాగుండెడిది.

పీతాంబరమువాఁ డిత్యాదులు బహువ్రీహులె కావు. కలికంఠుఁడు విశిష్టస్థలము. కాఁగాఁ దెలుఁగున మిశ్రబహువ్రీహులు మృగ్యములు.

'బహువ్రీహిని స్త్రీ వాచ్యం బగుచో నుపమానంబు మీఁది మేనునకు బోఁడి యగు' (23) ననుసూరిసూత్రమును దొలఁగించి 'అలరుబోఁడీత్యాదు లుపమానపూర్వపదకర్మధారయంబులు' (ఉ.84సూ)అను ప్రౌఢ.లక్షణమును జేర్చిరి.ఇది బహువ్రీహి కా దనియుఁ గర్మధారయమె యనియుఁ దలఁచినవా రగుటచే దీనిని గర్మధారయసమాసప్రకరణముననే చూపిరి.

"సూరి 'మేనునకు బోఁడి యగు' నని సూత్రించెను. పిదప సంస్కర్తలు 'మేనునకుఁ బోఁడి యగు' నని సవరించిరి. ఇట్లు సవరించినదియు సరి గాదు. సంస్కర్తలు సవరించుటచే బోఁడి పోఁడి యైనది. కాని ప్రథమ ముద్రణము ననుసరించి యాదేశము 'బోఁడి'యే కదా.సంస్కరించినపాఠము ను వీరు విమర్శించిరి. అంతకు ముందు సంస్కరించుపద్ధతినె తిరస్కరింప వలసియున్నను నాయాగ్రంథములందు 'గవిప్రయోగములతోఁగూడ వీరిట్లు సంస్కరించుచుందురు.కావున నది వీ రంతగాఁ బట్టించుకొనలే దనవచ్చును. పోఁడిశబ్దమె యుండఁగా బోఁడి యనునాదేశ మసంగతము గదా.(ఉ.291) అట్లయిన సూరి యథార్థముగా నాదేశము చేసిన 'బోఁడి' యనునది ప్రత్యేకముగా లేదు గావున బోఁడి యాదేశము సుసంగతమె యని వీరిమతము ననుసరించియు గుర్తింపవచ్చును.

ఒకవేళ పోఁడి యన్నదే యాదేశము చేసినను, నాశబ్దము ప్రత్యేకకముగా నుంటుటకును, నిట నాదేశము చేయుటకును సంబంధ మేమి? మేనున కాదిష్ట మైనపోఁడిశబ్దము మేను అనునర్థము నిచ్చుచుఁ బ్రత్యేకప్రయుక్త మగుపోఁడిశబ్దముకంటె భిన్న మని స్పష్టము చేయుచున్నదే కద. అయ్యు సూరి యాదేశించినది'బోఁడి' కావున నట వయులవారు చూపినతగని యనుపపత్తియును లేదు.

'మఱియు చిగురుంబోఁడి యున్నగురూపము లీపక్షమున సిద్ధింపనేరవు' (ఉ.291) ఈపక్షమున నన నేపక్షమున? బోఁడిపక్షముననా? పోఁడిపక్షమునా? పూర్వవాక్యము పోఁడిపక్షమునకుఁ జెందినది. కావున పోఁడి నాదేశించి

నచోఁ బూర్వోక్త మగునసంగతియె కాక 'మఱియుఁ జిగురుంబోఁణి యను రీతిరూపములు గానేర వని యిచటియభిప్రాయ మగును. కాని ణత్వ మేల రాదు? 'పోఁడి' యడంగ్వాదులలో సూరిచేఁ బరిగణింపఁబడియే యుండెను గదా. (ప్రకీ.13) తద్భిన్న మగు'పోఁడి'యే యాదేశింపఁబడినను, లేదా, బోఁడి యాదేశింపఁబడినపక్షమునను జిగురుంబోఁణి యనురీతిరూపములు గా వనరాదు. అడంగ్వాదిగణ మాకృతిగణమె యైయుండఁగాఁ బ్రయోగాను సారముగా ణత్వ మయినస్థలముల నందుఁ జేర్పఁదగును గదా.

కావున నాదేశ మేది యైనను (బోఁడియే యాదేశింపఁబడినను) ణత్వ మగుటలో బాధ లేదు. కానఁ జిగురుంబోఁణి యనురీతిరూపములు గానేర వనునదియు సరి యైనహేతువు గానేరదు. కావున బోఁడియాదేశము లో నవరోధము లేదు.

సం.లోఁ జూపిన కొన్ని యనుపపత్తులు గ్రంథాంతరమునఁ బరా మృష్టములు. (త్రి.శే.)

ఇది కర్మధారయ మగు నన్నది ప్రౌఢ.లక్షణము. అది సరి కాదు. (చూ.త్రి.శే.) అలరుఁబోడి యనుదానికి అలరువలె మనోజ్ఞురాలు(ఉ.291) అని యర్థము చెప్పిరి. ఇది యెట్లు? పోఁడి యనుదానికి ఒప్పు, ఒప్పిదము అని యర్థము. అలరువంటిపోఁడి పూవు(విశేషణము) వంటిఒప్పిదము (విశేష్యము) అనియే యర్థ మగును. కాని పూవువంటియొప్పిదము గలది యనురీతిగా నన్యపదార్థప్రాధాన్య మెట్లు? జుంటిమోవి యిత్యాదుల నిట్లు గలదా? అందుకే కాఁబోలును పీరును అలరువంటియొప్పిదము గలది అనెడి విగ్రహము గలయుపమానపూర్వపదబహువ్రీహిని గ్రహించినను సరియే' (ఉ 291). [సూరి చెప్పినది మాత్రము గ్రహింపరాదు.] అనిరి. కాఁగా పీవివరణమునుబట్టి యిది కర్మధారయమెయనిపీరును నిశ్చయింపలే దనుట స్పష్టము. అట్టియెడల సూత్రమున నట్లును నిర్ణయించి చెప్పు టేల?

ఉపమానపూర్వపదబహువ్రీహి యనునంతవఱకు సూరియభిప్రాయ మంగీకరింపఁబడినట్లె. కాఁగా నుత్తరపదము మేను (దానికి బోఁడి యాదేశము) అని సూరి పేర్కొనఁగా 'పోఁడి' కావలె ననుటయె వీరిమతము.

తీయంబోఁడియనునర్వాచీనస్థల మొండు దక్క నుదంతేతరములపైఁ బూర్ణబిందువు గానరాకుండుట, పోఁడిశబ్దపరకతయందుమాత్రమె యుదంతేతరములపై నుగాగమము గానవచ్చుట మున్నగువిశేషములనుబట్టి పోఁడి శబ్దముతోడిసమన్వయము కేవలము సహజ మనలేము. ఈయంశమున బోఁడి యాదేశము నాక్షేపింప నక్కఱ లేదు.

అర్థమునుబట్టి చూచిన మేనుశబ్దముతోడిసమాసమె యుచితముగా నుండు నని నిర్ణయింపఁదగును. అర్థానుగుణముగా శబ్దస్వరూపమును లాఘవముతో లాక్షణికుఁడు నిరూపించునపు డందు సహజత్వమో శబ్దచరిత్రమో తప్పక యనుసరింప నవసరమును లేదు.

బోఁడ్యాదేశపక్షమునఁ జూపినయనుపపత్తులు సముచితములు గాకుండుటనుబట్టియును సూరిలక్షణము దుష్ట మనుటకుఁ దగినప్రమాణము లేమి నయ్యది నిర్దుష్టమై గ్రాహ్య మయ్యున్న దని నిశ్చయింపఁదగును.

ఋకారము-రవర్ణము :

'ద్వంద్వంబునందు ఋకారంబునకు రవర్ణంబు విభాష నగు' (24) ననుసూరిలక్షణమును మార్చి వీ రిట్లు పేర్కొనిరి. 'సిద్ధఋదంత(పుత్ర శబ్దోత్తరపదకత్వమందును)ద్వంద్వంబునందలిఅనక్ ఆదేశముచోటఁ దెల్గున విభాషగా రేఫాదేశ మగును' (ఉ.26సూ) ముందుగా వీరిలక్షణమునుగూర్చి పరామర్శింతము.

'సిద్ధ' అనువిశేషణము వివరణాత్మకమె కాని ప్రయోజనము గలది కాదు. 'ఋదంతద్వంద్వ' మనుటచేతనె యయ్యది సిద్ధసమాస మనుట స్పష్టము. తెనుఁగున ఋకారమె లేదు. ద్వంద్వము తెలుఁగున సాధ్య మాచ్ఛికమె

కాని మిశ్రము లే దని వీరును స్పష్టము చేసియేయున్నారు. (సాధ్య)సాం స్కృతికము నుండదు. కాఁగా ఋదంతద్వంద్వ మనఁగా నయ్యది తప్పక సిద్ధసమాసమే కావలసియుండును. కావున వీరిసూత్రమున 'సిద్ధ' విశేషణము చెప్ప నక్కఱ లేదు.

"పుత్రశబ్దోత్తరపదకత్వమునందును" అని వీరు కుండలీకరణమునఁ జూపిరి. పుత్రశబ్దము ఋదంతము గామి దానితో ఋదంతమునకె ద్వంద్వ మయినను నది ఋదంతసర్వావయవద్వంద్వము గామింజేసి వీ రిట్లుపేర్కొ ని రనఁదగు. కాని పుత్రశబ్దపరకత్వమునను సంస్కృతమున నానజాదేశము' వచ్చును.(సి.కౌ.921సూ) వీ రిసూత్రమున "నానజాదేశము" నకె రేఫమును విధించిరి. కావునఁ బుత్రశబ్దపరకత్వమున నయినయానజ్ఞునకును రేఫము వచ్చుటలో బాధ లేదు. కాన నావిషయమును విశేషముగాఁ బ్రస్తావింప నక్కఱ లేదు. అందుకె వీ రప్రధానముగాఁ గుండలీకరణమునఁ జేర్చి యుం దురు. కాని వివరణమునఁ జెప్పనగును. కుండలీకరణమున నైనను సూత్ర మునఁ జేర్ప నవసరము లేదు.

ఉర్ద్వంద్వేరః అనుచిం.లక్షణము ననుసరించి సూరి ద్వంద్వమున ఋకారమునకు రవర్ణమును జెప్పెను. వీరు ఆనజ్ఞునకు రేఫ విధించిరి. ఇది "ఆనజస్స్యాదృతోద్వన్ద్వే రేఫశ్చారికవేర్మతే" యనువి.వి. ననుసరించి చెప్పఁ బడిన దనఁదగు.

సూరి ఋకారమునకురవర్ణము విభాష యనుటవలన రవర్ణము రాని పక్షమున మాతృపితృ అనురీతిగ నుండఁగా మఱల (తెనుఁగువ్యాకరణ ప్రక్రియ నడుచుచోనడుమ)సంస్కృతవ్యాకరణము నాశ్రయించిఆనజాదేశము చేయవలసివచ్చుచున్నది. "ఆనజ్ఞునకె రవర్ణమును విధించినచో- విభాష గావున రానిపక్షమునందు మాతాపితృ అనియె యుండును. అపుడు తెలుఁగు నఁ బ్రక్రియలో నడుమ సంస్కృతవ్యాకరణాశ్రయణావసర ముండదు.

అప్పుడు కావున ఋకారమునకుఁ గాక యానజ్ఞునకె రవర్ణము విధించు టుచిత మని తోఁచును.

కాని 'నేష్టోద్గాతలు' అనుచో నేష్టా + ఉద్గాతృ అని యుండఁగాఁ దెలుఁగున నానజ్ఞునకు రవర్ణము చేసినపిదప నేష్ట్రి + ఉద్గాతృ అనుచో 'నాద్గుణ' యని గుణము మఱల సంస్కృతవ్యాకరణము నాశ్రయించి చేసి కొనకతప్పదు. అందుచే వీనిని దెలుఁగులోనికిఁ దెచ్చినపిదప నిఁక సంస్కృత వ్యాకరణప్రసక్తి లేకుండఁ జేయుట కవకాశము లేదు. నేష్టోద్గాత లని కవిప్రయోగ మున్నదా యని సందేహము రావచ్చును. కాని మాత్రపిత లనురీతిప్రయోగములును గానరాలే దని వఝలవారు స్పష్టముచేయుట గమ నింపఁదగును.

కావున నానజ్ఞునకు విధించుటవలన సాధింపఁబడిన ప్రయోజనము లేమి ఋకారమునకు విధించినసూరిమార్గము నిర్దుష్టమె యగుట గుర్తింప వచ్చును.

వి.వి. ననుసరించియె వఝలవారు 'రేఫాదేశ మగు' నని రేఫను విధించియుందురు.

సూరి యధర్వణాహోబలులసమన్వయము(వ్యా.సం.స.1251)నకు భిన్నముగా రవర్ణమును విధించెను. దీనిచే నత్త్వసహిత మయినరేఫము అనఁగా 'ర' అనునక్షర మాదేశ మగుచున్నది. మాత్రపితలు. కాని వీరు రేఫను విధించుటచే రేఫ యనఁగాఁ బొల్లయిన 'ర్' (ఉ.341) అనునది మాత్రమె యగును. మాత్ర్పితలు అని కావలె. ఇది యపరూపము గదా. కావున వఝలవారు రేఫమును విధించి 'ర'వర్ణమును జేయుటకంటె 'ర' వర్ణమునే విధించుట యుచితము. సూరిలక్షణమున నధర్వణాహోబలుల సమన్వయము జాడలేకుండుటచేతనె యది యుచితముగా నున్న దన్న మాట.

వీరిసూత్రమున 'అనజ్ఞునకు' అనుచోటిషష్ఠిచే నిందు విహిత మయిన రేఫము అనజ్స్థానమునసే యగు ననునర్థము సిద్ధించును. కావున 'రేఫాదేశము' అని 'ఆదేశము' సూత్రమునఁ జెప్ప నవసరము లేదు. రేఫం బగు నన్నఁజాలు.

సం. లో 'అధర్వణాహోబలపతిసమన్వయములఁజూడ యీసూత్రము నందుఁ గానరా (వ్యా.సం.స.1251) దనిరి. అది యానజ్ఞునకు వచ్చు నని చెప్పకుండుటయె యనవచ్చును. వరుులవారిలక్షణమునుబట్టి, యీద్వంద్వమున 1.శబ్దము లెల్ల ఋదంతములే కావలయుట 2.అనజ్ఞునకె వచ్చుననుట యనురెండంశములె సూరిలక్షణమున లేనివిగాఁ జెప్ప నగును. ఇఁక మూఁడవది రేఫము. రేఫము విధించుట సరి కా దనియు, సూరి 'ర'వర్ణమును విధించుటె యుచిత మనియుఁ బైని గమనించితిమి.

ఇంక మిగిలినయంశములు. సూరి 'ఉర్ద్వన్ద్వేరః' అనుచిం.లక్షణము ననుసరించె ననుట స్పష్టము. ఆయది ద్వంద్వము ఋదంతసర్వావయము గావలె నని చెప్పుట లేదు. కావున రవర్ణ మానజ్ఞున కగు నని చెప్పఁబడు నవకాశమును లేదు. ఆసూత్రముచే మాంధాతృరఘుక్షితీశయనురీతిసమాసమున నయితము ఋకారమునకు రవర్ణము వచ్చుట కవకాశము గలదు.వీరి లక్షణముచే నాయవకాశము లేదు. మాంధాత్రరఘుక్షితీశుల(ఆది.2.176)అని కొన్ని(వావిళ్ళ.)ముద్రణములం దిట రేఫ ముంటుటయు గమనార్హ మయి యున్నది. కాఁగా నిట్టిప్రయోగమును దృష్టియం దిడుకొన్నచో 'ఋదంత ద్వంద్వము- అనజ్ఞునకు' అనునధర్వణాహోబలపతులసమన్వయమును, దదనుగుణ మగువరుులవారియీలక్షణమును గ్రాహ్యములు గా వనక తప్పదు. (అప్పకవికిఁ దరువాతివాఁ డగునహో. ఆకారికను సృష్టించె ననుట సాహస మేమో.)

కాఁగా సూరిలక్షణమున దోష మెన్నుటకు బల మైనయాధారము లేదు గావున గ్రాహ్యమె.

"దీనికి మంచికవిప్రయోగము దొరలే" [ఉ.265] దనిరి వీరు. మఱియొకరీతి దగుప్రయోగము దొరకిన దేమో. చూపిన బాగుండెడిది. మఱి వీ రేల సూత్రించిరి? చిం.,వి.వి.లు చెప్పియున్న వని యేమో. చిం., వి.వి.లు ప్రస్తావింపక సూరియె చెప్పియున్న హనుమానుఁ డిత్యాదులవలె నీరూపము లసాధువు లని చెప్పి యాలక్షణమును దొఱఁగింపకుందు రని చెప్పఁజాలము.

ఇట్టిప్రయోగము లెట నే దొరకు నేమో వెదకుదము. ఇప్పటికిఁ బక్షాంతరము గల"మాంధాత్రరఘుక్షితీశు"లన్నది యొక్కటె కొన్నియెడలఁ గాననవుచు చిం,బాల.లలక్షణములు సమంజస మని తెల్పుచున్నది.

సామాసికవిభక్తిలోపము :

'సమాసవిభక్తికి లోపం బగు లట్టునకుఁ గాదు (25)అనుసూరి లక్షణమును వీ రంగీకరింపక విభక్తిలోపప్రక్రియను 'గంద్రగోళము'గా మార్చిరి.

వీరిమార్గమును బరిశీలించుటకు మున్ను సూరిలక్షణమున వీరు చూపినదోషములనుగూర్చి విచారింపవలసియున్నది.

'సమాసపూర్వావయవవిభక్తి మాత్రమె లోపమును సూరి యుద్దేశించెనన్నచో సమాసమున సముదాయమున కేకపదీభావమె దుర్ఘట మగును. విశిష్టైకార్థబోధమె లేదు. సమాసమునకుఁ బ్రాతిపదికత్వమె సిద్ధింపనేరదు. (ఉ.279,వ్యా.సం.స.1170)సూరిపూర్వపదావయవవిభక్తిమాత్రమెలోపించు వని యెంచెనా? తత్స.21సూత్రమునొద్ద దిద్ధ, రామ, భార్గవ రాజపురుష యని ప్రాతిపదికలను జూపుచో సమాసమును గూడఁ బ్రాతిపదికముగాఁ

బ్రత్యేకముగాఁ జూపెను. 'అనుప్రయుక్తం బయినయాటశబ్దంబు ప్రాయికం బుగాఁ గ్లీబసమం బగు' (కృత్.7) మున్నగువివరణాదులనుబట్టి తెలుఁగు నను నట్లె కృత్తద్ధితసమాసములు ప్రాతిపదికము లవు ననియే సూరి యభి ప్రాయపడుట స్పష్టము.

సూరి పూర్వపదావయవవిభక్తిమాత్రమె లోపించు నని చెప్పలేదు గదా. కాఁగా పూర్వావయవవిభక్తి మాత్రమే లోపించు నన్నచో-నని వీరు చూపినయిబ్బందుల కిటఁ దావు లేదు.

పూర్వోత్తరావయవములు రెండింట విభక్తులు లోపించు నని సూరి యభిప్రాయపడుచోఁ గల్గునిబ్బంది వీ రిట్లు పేర్కొనిరి. 'గుణములప్రోకల చేతన్ మున్నగుచోటులందు (విభక్తి మాత్రము లోపించి లట్టునకుఁ గా దనుటవలన లట్టు నిల్చి) గుణములప్రోకల మున్నగురీతిగల సామాసిక ప్రాతిపదికము లేర్పడవలసివచ్చును.' (ఉ.279 వ్యా.సం.స,1170)

కాని యిది సరియైనహేతువు గాదు. ఉత్తరావయవమును బ్రథ మాంతముగాఁ జెప్పుటయే సంప్రదాయ మైయున్నది. ఉదాహరణమునకు సంస్కృతమున 'రాజపురుషేణ' అనుసమాసమునుగూర్చి యెట్లు చెప్పుదురు? రాజన్ + జస్, పుత్ర + టా యని యలౌకికవిగ్రహమును జూపుదురా? రాజ్ఞః పుత్రః రాజపుత్రః తేన రాజపుత్రేణ అనురీతిగాఁ జెప్పుట గదా సంప్ర దాయము.

చిం.మతమున 'శోకార్త + జస్, ఒడలు, శోకార్తములు + ఒడలు, శోకార్తపుటొడలు- శోకార్తపుటొడలులతో' (వ్యా.సం.స.1162) నని వివరించిరే. అదేపద్ధతిలో గుణములయొక్క- ప్రోక- గుణములప్రోక- (వానితో గుణములప్రోకలతో) యనురీతిగాఁ జెప్పఁగా నిం దనిష్టరూపోత్పత్తి యెట్టిది? గుణములప్రోకల యనుప్రాతిపదికరూప మేర్పడునవకాశ మేది? కాఁగా నుత్తరావయవమునఁ బ్రాతిపదికావస్థయందు

లడాగమము నిల్పియుండెడిప్రమాదమే లేదు. [ఒకవేళ నట్టిదే మే నున్నను నాలోటును సవరించి పూర్వావయవంబు లట్టునకుఁ గాదు' ఇత్యాదిగ నెట్లో పేర్కొనుట యొప్పును గాని యసలు విభక్తిలోపవిధానమే సరి గా దనుట సమంజసము గాదు గదా.)

వీరు చిం.ప్రణాళికను బాల.లోఁ గలుపుటచేఁ గొన్ని భేదములు గల్గిన వనవచ్చును. అది యెట్లో చూతము. చిం.మార్గములో గుణములయొక్క ప్రోకలతో ననుచో షష్ఠికి ద్వితీయాతుల్యతయు, ద్రుతలోపమును వచ్చి-గుణములప్రోకలతో నని యగును. ఇట షష్ఠీసమాసము ప్రాతిపదిక మగుట యనుప్రశ్నయె లేదు. ఉత్తరపదలోపప్రసక్తి షష్ఠీతత్పురుషమునఁ జిం.లో లేదు. బాల.లో వీరు చూపినయనుపపత్తి ఉత్తరపదవిభక్తిలోపింపమి సామాసికప్రాతిపదికత్వము సిద్ధింపకుండుట యన్నది షష్ఠీతత్పురుషములందుఁ జిం.లో నున్నది.

"సాధ్యసాంస్కృతికమిశ్రసమాసములం దట్టిలోపాదికము (విభక్త్యాదిలోపము)ను" విధింపలేదు. కావున శోకార్తపుటొడలులతో మున్నగుసమానాధికరణసమాసరూపములను సాధించునపుడు ముందుగాఁ బ్రథమాంతముతో విగ్రహము నిల్పి సమాసము చేసి సామాసికప్రకృతిరూపమును సంపాదించి పిదపఁ దత్తద్విభక్త్యనుకూలవిభక్తివచనములతోడిరూపములను యథాసందర్భముగా గ్రహింపవలయు నని ప్రకృతనన్నయాథర్వణసూత్రములచే విదిత మగుచున్నది." (ఉ.362)

నన్నయాథర్వణసూత్రములు గావున నేయర్థము నైన నెట్లయినఁ దెల్పఁగల వేమో. లేనిచో పుంపులను జెప్పునన్నయాథర్వణసూత్రములు సమాసమును జెప్పఁగల వేమో కానిశోకార్తపుటొడలులతో ననుచోఁ బ్రథమాంతములకే సమాస మని యెట్లు చెప్పును? శోకార్తములతో ఒడలులతో అనుచో సమాసము చేయ (బాల.లోఁ జూపిన) విరూపోత్పత్తి యగును. గావునఁ బ్రథమతోనె చేయవలె. బాల.లో నట్లు చేయవలసివచ్చిన నది

నిర్మూల మగుటతోపా టశాస్త్రీయము నగును.

కాఁగా నదేమార్గమున నిచ్చటను నుత్తరపదము ప్రథమాంతముగా నుంచి గుణములయొక్క ప్రోక యనుచొప్పున సమాస మైనపిదప గుణములప్రోక యనుసామాసికప్రకృతిని సంపాదించి పిదపఁ దత్తద్విభక్తులను జేయ విరూపోత్పత్తి బాల.పక్షమున మాత్ర మెక్కడనుండి వచ్చును?

అట్లు గాక సంప్రదాయము ననుసరించియు గుణములయొక్క ప్రోక గుణములప్రోక- (వానితో- గుణములప్రోకలతో) అనుతీరుగా సమాసమును జేసినపిదప నాసమాసప్రాతిపదిక తత్తద్విభక్త్యంతరూపములు పొందును గాన వీరు చూపినయనర్థము సూరిలక్షణమున లేదు.

"అలౌకికవిగ్రహవాక్యములోనే సమాససంజ్ఞ కలిగి యట్టిసమాసము నకుఁ బ్రాతిపదికత్వము సిద్ధించి తదవయవీభూతసుబ్విభక్తికి లోపము కల్గ నపుడు లట్టునకుఁ బ్రాప్తి యెట్లు? (వ్యా.సం.స.1170)

సూరిలక్షణమున లట్టునకుఁ గా దనుట సరి కా దని వరుఖవారి భావము. కాని యన లలౌకికవిగ్రహము, సంస్కృతవిభక్తిలోపము నను విధానమును సూరి యనుసరించెనా? సుపోధాతుప్రాతిపదికయోః అని ప్రాతిపదికావయవము లగు విభక్తులకు లోపము చెప్పఁబడినది.సూరి ప్రాతిపదికములె యనలేదే. కావునను నెవరు నట్లు వ్యాఖ్యానింప వీలు లేదు.వీరే యే తత్సూత్రవివరణమున రామునియొక్క బాణము అని విభాగించి యొక్క లోపము చేయుటయు లడాగమలోపనిషేధము సమన్వయించినవిధమును (వ్యా.సం.స.1169) సూరిమార్గమున కనుగుణము. కాఁగా వీరివ్యాఖ్య ననుసరించియె సూరిమతమున సమాసములో లోపించునది తెలుఁగువిభక్తియే కాని సంస్కృతవిభక్తి కాదు. కావున నలౌకికవిగ్రహప్రసక్తి సూరిమతమున లేనేలేదు.

కాఁగా గుణములయొక్క ప్రోక యనుచోఁ దెలుఁగువిభక్తిర లోపించుచో లడాగమము విభక్త్యవయవ మగుటచే నదియు లోపింపవల యుండుట వపులవారివివరణమువలననే స్పష్టము. కాఁగా వీరే లట్టునకు ప్రాప్తి యెట్లని శంకించుట యసంగతము. చిం.మార్గము ప్రభావముచే రిట్లు పేర్కొని రేమో.

"కావున 'లట్టునకుఁ గాదు' అనువిధానసామర్థ్యముచే నది రాఁదగి చోటివిభక్తులు లోపింపవు" (వ్యా.సం.స.1170) అనుటయు నసంగతమే కాన నాపక్షమున వీరు చూపినయనుపపత్తులు కేవలము నిర్మూలము లగు చున్నవి.

అలౌకికవిగ్రహము సుబ్విభక్తిలోపము అన్నదే సూరిమత మఁ యంగీకరించినను లట్టునకు లేదనుటచే నది రాఁదగినచోట విభక్తులు లోపి ప వనుట యెట్లు? అట సూరియె చూపిన రామునిబాణ మనుచో నిగాగవ మెట్లు నిల్చినది. వీరు జ్ఞాపితము చేసినయర్థము సూరిలక్ష్యలక్షణములక విరుద్ధము గదా. ఇఁక లట్టునకు లోపము లే దనుటచే నంతకు ముందఁ సూత్రభాగముచే లట్టునకుఁ గూడ లోపము ప్రాప్తింపవలెను. అనఁగ (అలౌకికవిగ్రహము, సంస్కృతవిభక్తిలోపము నని సంస్కృతవ్యాకరణ ప్రభావమునకు లోనయి యెవ్వ రే నర్థము చేసికొన్నచో నట లడ్లోపప్రసక్తి యుండదు గాన లోపనిషేధసామర్థ్యముచే) సూత్రముపూర్వభాగముచేఁ దెలుఁగువిభక్తులకు లోపము గల్గు ననియుఁ దన్మూలమున లట్టునకును ప్రాప్తింప నీనిషేధము చరితార్థమై రామునిబాణ మిత్యాదులయొక్కాదులు లోపించి నిగాగమాదు లుండుట ప్రయోజనముగా గుర్తింపఁదగును. కాఁగా విధానసామర్థ్యమును ప్రస్తావించినను సూరిమతమున నిటఁ దెలుఁగువిభక్తు లకే లోప మనియు, నలౌకికవిగ్రహప్రసక్తి లే దనియు స్పష్టమే. అయిన నిట సట్టివిధానసామర్థ్యసమన్వయ మనవసరమే యనుట స్పష్టము.

'లట్టు లోపింపనపుడు దానికి మూలము లగువిభక్తులును లోపింప

వనక తీఱదు గదా. ఇంక లట్టు రానిస్థలముల సమాసవిభక్తులే లోపించు నని సూత్రమున కర్థము చేయవలసివచ్చును." (వ్యా.సం.స.1170) ఇదియు నసమంజసమే. లట్టునకు లోపము లేదన్నఁ దన్మూలకవిభక్తి లోపింప దనుట యెట్లో యర్థము గాదు. లణ్మూలక మగువిభక్తికిని లోప మిష్టము గాకున్న లట్టునకు లే దని చెప్ప నేల? లట్టు బహుత్వమునఁ గదా యవునది. అట్టియెడ బహువచనమునకు లోపము లే దని చెప్పు టుచితము గాని లట్టునకు నిషేధించి తన్మూలమున విభక్తిలోపము నాపుకొనుట యేల?

అన్నఁగావీ రింకను నలౌకికవిగ్రహము నుద్దేశించియే వివరించుచుండి రన్నమాట. గుణములప్రోక యనుచో గుణ + ఆమ్, ప్రోక + సు అని యుండఁగా ఆమ్ అనునది లట్టు రాఁదగినవిభక్తి కావున లట్లోపనిషేధముచేఁ దన్మూలక మగు 'ఆమ్' విభక్తి లోపింపదు. అట్టియెడల లట్లోపమును నిషేధించి యందువలన 'ఆమ్' లోపింపమిని సాధించుటకంటె ఆమ్ (బహువచన)విభక్తి లోపింప దని స్పష్టముగాఁ జెప్పఁదగును గదా.

లట్లోపనిషేధముచే ఆమ్విభక్తి లోపింపకుండఁగా నచటఁ దెలుఁగు విభక్తియు లట్టు నగును. లట్టు నిల్చి యున్నను దెలుఁగువిభక్తి యే మగును. వీరిప్రక్రియయం దౌచిత్యములేదు. ఇంకనీపక్షమునను లణ్మాత్రలోపనిషేధముచే ఆమ్విభక్తి లోపించియు లట్టుమాత్రము(వచ్చి) నిలిచియుండు నని చెప్పు టేని గొంతవఱకు యుక్త మగు నేమో.

కాని పిదప ని ట్లనిరి. "గుణములప్రోక అనునుదాహరణమునుబట్టి విభక్తిప్రత్యయము లోపించి 'ల' మిగులు ననుట దుర్ఘటము. ల అనుదాని తోఁ గూడినమొత్తము విభక్తి యగునపు డందుఁ గొంతభాగము లోపించు ననునర్థ మెట్లు లభించును? -(వ్యా.సం.స.1170)

ఇది యింకను విచిత్రముగా నున్నది. 'విభక్తి లోపం బగు లటున కుఁ గా' దని లక్షణమునఁనె చెప్పఁబడఁగా నుదాహరణమునుబట్టి విభక్తి లోపించి లట్టు మిగులు ననుట యేల? లక్షణమునుబట్టియె య ట్లగును.

ఇంకను లక్షణము విభక్తి లోపించును గాని లట్టు లోపింప దని చెప్పుచుం డఁగా న ట్లగుట దుర్ఘట మనుట విచిత్రము గాదా? లట్టు విభక్తిభాగమె కావచ్చును. లక్షణము కొంతభాగమునకు మాత్రమె లోపము చెప్పుచుండఁగా నది మాత్రమె లోపించును గాని మొత్త మేల లోపింపవలయును? కొంత భాగము మాత్రమె లోపించు నన్నర్థము సూత్రముచేతనె లభించుచున్నది. సూత్రము విధించుచున్న దదియే. కావున నాయర్థ మెట్లు లభించు నని సందే హింప నక్కఱ లేదు.

చిం. లోపాదికమును విధించినసమాసకములం దెట్లు? అందపునడక లతో ననుచో అందములతో నడకలతో నని చెప్పి అంద + భిస్, నడక + భిస్ అని యుంచి విభక్తిలోపము చేసిన అందనడక లని యగును. అది యనిష్టము. కావున పుంపువిధానసామర్థ్యముచేఁ బూర్వపదము ముప్వర్ణము నిలుచు ననవలె. పైని విభక్తి సంస్కృతమో తెలుఁగో లోపింపవలె. అట్లు యిటఁ గూడ లట్టునకుఁ గా దనుచో లట్టును నిల్పి యాలట్టుమీదివిభక్తి యేల లోపింపఁజేయరాదు. అందపులతో నడకలతో నని యట నగుచున్నదా? ఇట లట్టుతో మీఁదివిభక్తియు లోపింపవలె ననియు లట్టు మాత్రమె (కొంత భాగము) లోపింపక నిల్చుట దుర్ఘట మనియుఁ జెప్పుటకు (ఉత్తరపదము ప్రథమాంతముగా నుండుట నింతకు ముందే గుర్తించితిమి. కావున గుణ ములప్రోకల- యని ప్రాతిపదికరూప మేర్పడు ననుబాధ లేదు. అందపు నడకలతో ననుచోఁ గూడ అందమైననడక అందపునడక యని యైయాపిద ప నందపునడకలతో నని యవు నని గుర్తింపఁదగును.

ఇటనే సూరి రామునిబాణము లని యుదాహరించెను గదా. ఇందు నివర్ణ మెక్కడిది? అలౌకికవిగ్రహమున సుబ్విభక్తి లోపింప రామబాణ మని గదా కావలె. చిం. వలె సూరి తాను షష్ఠికి ద్వితీయాతుల్యత విధింప లేదు, పైఁగా దీని నీసూత్రమున కుదాహరణముగాఁ జూపుచుండె. ఇటుఁ గూడ నుదాహరణసామర్థ్యమునుబట్టియె 'ని' యగు ననుకొనవలెనా? అస

లిట సూత్రమును జెప్పక యీరూపములు చూపివిడచిన లక్షణము నింక నుచితముగా నూహించుకొనలేమా యనిపించును.లక్షణవిరుద్ధ మగువ్యాఖ్యానముచేతనె యిన్ని యనుపపత్తు లేర్పడినవి కాని లక్షణము నిర్దుష్టమె.

రామునిబాణము లనునుదాహరణమునుబట్టియే సమాసమున దెలుగువిభక్తులు లోపించుటయే సూరిమత మని స్పష్ట మగుచున్నది. కాఁగా లద్లోపనిషేదావశ్యకమును స్పష్టమే. కాన సూరిలక్షణ మెంతయు నుచిత మనియుఁ దద్విరుద్ధముగా నలౌకికవిగ్రహప్రసక్తి తెచ్చినవరుులవారివ్యాఖ్యానమె సూరిలక్షణమునకు విరుద్ధ మనియు నిశ్చయింపఁదగును.

సూరిలక్షణమున నిం కొకదోషము నిట్లు ప్రస్తావించిరి.

'మఱియు సమాసపూర్వావయవవిభక్తిమాత్రలోపవిధానముచేత నుత్తరపదలోపిసమాసములు చలోపాదులు గలద్వంద్వాదులును సిద్ధింపనేరవు.' (ఉ.279,వ్యా.సం.స.1170)

చలోపాదిక మనఁగాఁ జార్థకాదిలోప మని వీరియుద్దేశ్య మెన్నఁదగు. అన్నదమ్ము లనుతెలుఁగుద్వంద్వమున అన్న చ తమ్ముఁడు చ అను రీతి చశబ్దము నిల్వదు గదా. ఇంక చలోపప్రసక్తి తెలుఁగున నెక్కడ? ఉత్తరపదలోపాదులు సూరి ప్రస్తావించినట్లు గానరాదు.

'లోపశ్చ విభక్త్యాదేః' అని చిం. ఆదిశబ్దమును బ్రయోగించుటచే విభక్తీతరము లగుమధ్యమపదాదులకును లోపము సిద్ధించుచుండఁగా సూరి సమాసవిభక్తికి లోపం బగు నని విభక్తికి మాత్రమె లోపము చెప్పుటచే నట్టిలోపము బాల.పక్షమున సిద్ధింప దని వీరితాత్పర్యము. కాని వీరే 'విభక్తికి- విభక్త్యాదులకు అని వ్యాఖ్య చేయవలయు ననియు సూరియాశయము (వ్యా.సం.స.1265) అనిరి. ఇట్టిసూరియాశయము నెఱింగియు వ్యా.సం.స. 728,730,761 మొదలగుపుటలయందు సూత్రమున నాదిశబ్దము లేకుండుటను విమర్శించుట విశేషము.

నల్లని దైనకలువ, పూవు విల్లుగాఁ గలవాఁడు, మున్నగురీతిగాఁ గర్మధారయాదులందును నెన్నెన్నిపదములు లోపింపవలసియుండును? అవి యెల్ల నుత్తరపదలోపిసమాసములు గాక తప్పునా?

కావున నుత్తరపదాదులలోపప్రసక్తియేలేమి నది సాధింపక విభక్తికి మాత్రమెలోపము చెప్పుట యన్న దొకదోషముగా సూరిలక్షణమునఁ జెప్పఁ బూనుట నిరాధార మై యసంగత మని నిశ్చయింపఁదగియున్నది.

చిం. సమాసకము (ఆచ్ఛికసమాసము)లందు మాత్రమె విభక్తిలోపమును జెప్పఁగా సూరి తక్కినసాధ్యసాంస్కృతికమిశ్రసమాసములందును సాధారణముగా విభక్తిలోపమును జెప్పుట నిర్మూల మశాస్త్రీయము నని యీసూత్రమువిషయమున వఝులవారింకొకయనౌచిత్యమును బేర్కొనిరి. (వ్యా.సం.స.1158) ఇది సరి కా దని 'దొంగభయము' ఘట్టమున గమనించితిమి.

దీనివలన మిశ్ర(సాధ్య)సాంస్కృతికసమాసములను జ్ఞాపితములు చేసికొనవలసివచ్చుటయు, నట్లు జ్ఞాపిత మగుచున్న వని వఝులవారు చెప్పినచోట్ల లక్షణమున నట్టియవకాశము లేకుండుటయు గమనించి యుంటిమి.

చిం.,వి.వి.లలోను, దారార్థేఽత- మున్నగుసూత్రములచేనిట్టి వభ్యను జ్ఞాతము లగుటయు, ననుక్తన్యాయముచే నందు సుపోధాతుప్రాతిపదికయోః అని విభక్తులు లోపించుటయు (వ్యా.సం.స.1161) వీరే స్పష్టము చేసిరి. అం దనుక్త మగుటచే ననుక్తన్యాయము నాశ్రయించి యితరవ్యాకరణముచే విభక్తిలోపమును జెప్పిరి. సూరి యుక్తము చేసెను అది పొరపాటా? మిశ్ర (సాధ్య)సాంస్కృతికములు(షష్ఠీతరములును)గలవు.అందు విభక్తిలోపము గలదు. (వ్యా.సం.స.362) దానిని సూరి తెలుఁగువ్యాకరణముననే సాధింపఁగా నట్లు గా దిటఁ జెప్పకుండఁగా ననుక్తన్యాయముచే నితరవ్యాకరణములచే సాధించుట శాస్త్రీయ మని చెప్పుట యెంతయుక్తమో యర్థము గాదు.

అస లివి యుత్తరపదలోపసమాసము లనవలసినయావశ్యకమె లేదు. నీచేతన్ గలుగుప్రోపు అనుచో 'కలుగు' అనుశబ్దము లేకున్న నాయర్థము గలుగదా? చేతన్ విభక్తి యేయర్థమున నైనది? ఇట్లె నీవలనన్ భయ మనుచో మాత్రము నడుమఁ గలుగు అనుశబ్ద మేల? కాఁగా సూరి యుదాహరించినచోట్ల నుత్తరపదలోపప్రసక్తియే లే దనియుఁ దత్తదర్థములం దయినవిభక్తులచేతనె యాయాయర్థములు సిద్ధ మగుచున్న వనియు గుర్తింపఁదగును.

ఇట్లె చశబ్దము లేదా చార్థకములోపింపవలె ననుటయు నసంగతము. రామశ్చ కృష్ణశ్చ యనువిగ్రహము చొప్పునఁ జార్థమున ద్వంద్వ మేర్పడఁగా (ఉ.243) సంస్కృతమున 'చ'శబ్దము లోపించుట యున్నదా? తెలుఁగున మాత్ర మట్లేల కాదు? అన్నయును దమ్ముఁడును అనునర్థమున అన్న, తమ్ముఁడు అనుశబ్దంబులకు ద్వంద్వసమాస మేర్పడఁగా సమాసమున విభక్తి లోపించును. అంతే కాని చార్థక మైనను శబ్దము నిల్చుటయు నయ్యది సమాసమున లోపించుటయు నన్న ప్రసక్తి లేనేలేదు. కావున నవ్వానిలోప మెట్లన్న సందేహమునకే యవకాశము లేదు.

ఇట్లె యుపమావాచకాదులకును లోపప్రసక్తి లేదు. స్పష్టతకయి లౌకికవిగ్రహమున నట్టిశబ్దములు చేర్చినను నయ్యవి యాయయియర్థముల సమాస మేర్పడుటను బేర్కొనునవే. కాని వీరు చూపిన ట్లలౌకికవిగ్రహమున నవి నిల్చుటయుఁ బిదప లోపించుటయు నన్న ప్రసక్తి లేదు. పురుషః వ్యాఘ్ర ఇవ యని లౌకికవిగ్రహమున ఇవశబ్ద మున్నను, నలౌకికవిగ్రహము పురుష + సు, వ్యాఘ్ర + సు అనియె కాని యట ఇవశబ్ద ముండునా? ఇవశబ్దలోపము విహితమా? తెలుఁగునను నట్లే కదా: జున్నువంటిమోవి యనునర్థమున జున్ను మోవి శబ్దములకు సమాసము కాఁగా నందు విభక్తి లోపించును 'వంటి'లోపప్రసక్తి లేదు. అట్లు యయిన భాషలో దాదాపుగా నెల్లవియు నుత్తరపదలోపసమాసములే యవును.

కాని విభక్తికి నన్నదానికి విభక్త్యాదుల కని యర్థము చేయుట సక్ర మము గాదు గావున విభక్తీతరలోపస్థితి బాల. లోఁ జెప్పఁబడలే దనియె నిశ్చయింపఁదగు.

అయిన నుత్తరపదాదిలోప మెట్లు? ద్విగుకర్మధారయౌ యనుసూత్ర మునఁ జిం. అవ్యయీభావములను బేర్కొనలేదు. సూరియుఁ బ్రస్తావింప లేదు.కాన చిం.ఆధారముగనె సూరి తత్పురుషాదుల కిత్యాదిసూత్రవివరణము చేసె ననిరి. కాని చిం. చెప్పిన'లోప'(రూపక)సమాసములను గూడ సూరి యిటఁ బ్రస్తావింపలేదు. ఉత్తర పదలోపసమాసములను జెప్పని సూరియట్టి లోపమును సూత్రింపకుండుట వింత కాదు గదా.

కాని వజ్ఝలవారు 'నీచేతఁ గలుగుప్రోపు- నీచేతిప్రోపు, నీవలన నగుభయము నీవలనిభయము- -అని యిట్లంతటను నుత్తరపదలోపసమాస విగ్రహములను గల్పించుకొనవలయు' (వ్యా.సం.స.397) ననిరి. సూరి యట్లు భావించె ననుటకుఁ దగినయాధారము బాల.లో లభింపకున్నది. చిం., వి.వి.లక్షణసందర్భమున వీరు (చేతన్ అగుప్రోపు) 'నీవలనిభయము' (వ్యా.సం.స.395) చూపిరి. దొంగభయ మనుచో సమాసకము గామి (పంచమీ)విభక్తి లోపించె ననుటకు వీలు లే దన్న వీ రిట నీవలనిభయ మని చూపుట యెట్లు? సూరిమతమున నుత్తరపదలోపసమాస మనక తప్ప నప్పుడు చిం.మతమునఁ దప్పునా? నీవలనన్ గలుగుభయ మనుచో నుత్తర పద మెట్లు లోపించినది? లోపశ్చ విభక్త్యాదేః అని విభక్తి లోప మెటఁ జెప్పఁబడినదో యాసమాసకములందే యాదిపదముచే నుత్తరపదాదిలోప మును సమ్మతింపవలయును. కాఁగా సూరిలక్షణమునఁ జూపినయీలోటు చిం.మతమునను దదనుగుణముగ వజ్ఝలవారిమతమునను గల్గును. ఇంక నెన్నేనీలోపాదులు వీరు జ్ఞాపితము చేయుదురు.(ఇట్లు పెక్కెడలఁ గన్పిం చునీవిభక్తి(ఆది)లోపము నట నట జ్ఞాపితము చేసికొనుటకంటె సామా న్యముగా సమాసమున విభక్తిలోపమును జెప్పినసూరిమత ముచితముగదా.)

మొత్తముమీఁద మిశ్రాదిసమాసములయందు సాధారణముగ విభక్తి లోపమును జెప్పుచున్నయీసూరిలక్షణము నిర్దుష్ట మగుటతోపాటు ప్రసిద్ధము లైనసమాసాదుల నెల్ల నెట్లో జ్ఞాపితము చేసికొనుక్లిష్టతను దొలఁగించుచుఁ బ్రయోజనవంత మైయథాతథముగా గ్రాహ్య మైయున్న దని గుర్తింపఁ దగును.

షష్ఠి-ద్వితీయాతుల్యత :

సూరిలక్షణము సరి గా దని వఝులవారు చేసినలక్షణమునుగూర్చి పరామర్శింతము.

"సాంస్కృతికమిశ్రతత్పురుషము షష్ఠీసమాసమే సాధువు. అట్టిషష్ఠీతత్పురుషమునందలిపూర్వావయవషష్ఠి ద్వితీయారూపమున నిల్చును. ఇది సమాసకములందును వర్తిల్లును. మధ్యమపదలోపాదిసమాసములందును నీవిధి వర్తిల్లుట గలదు. ఇట్టివి షష్ఠ్యలుక్సమాసము లనఁదగును. షష్ఠ్యర్థక దివిదుప్రత్యయపరకత్వమునందును ద్వితీయయే నిల్చును"(ఉ.72సూ)

ఇది వ్యాఖ్యానముగాఁ జెప్పఁదగినసూత్రము నీస్థానమున నుంచిన వా గుండెడిది గదా.

షష్ఠీతర మగుతత్పురుషము మిశ్ర(సాధ్య)సాంస్కృతికము లసాధువు లని వీరినిర్ణయము. మిశ్ర, (సాధ్య)సాంస్కృతికములు ద్వంద్వబహువ్రీహు లెట్లును లేవు. అట్టియెడఁ దత్పురుషములయెడనె యిట్టి వంగీకరించెను గావున సూరిమతమును దిరస్కరించుటయే వఝులవారిప్రధానలక్ష్యమేమో యని యీవాక్యముచేఁ జెప్పవలసియున్నది.

నిర్దయురాలు, శోకార్తపుటొడళులు, ముల్లోకములు సరసపువచనము మున్నగురీతి మిశ్ర(సాధ్య)సాంస్కృతికసమాసములను వీ రంగీకరింపక పోరు. కాని యట్టి వాయాస్థలముల నెట్లయిన జ్ఞాపితములు గావలసినదే

కాని సామాన్యశాస్త్రసిద్ధములు గారా దని వీరిప్పట్టుదల. జ్ఞాపితముల యయు నప్పవి సాధువులే కదా. అట్టిసమాసములు ప్రయోగములం దుండుటను గుర్తించి వానిని మార్గాంతరమున గ్రహించుచునే యసాధువు లని నిర్ణయి చుట యేలకో యర్థము గాదు. సామాన్యశాస్త్రముచేతనె సాధించినసూరిలక్ష ణమును గా దని వీరు సాధించినప్రయోజన మే దే నున్నదా? ఆయార్థ ముల వీరు జ్ఞాపితములు చేసినతీరు సక్రమముగా లేకుండుట గుర్తించితిమి. సూరియు నట్లే యసంగతముగాఁ జెప్పవలెనా? సామాన్యశాస్త్రసిద్ధములు చేసినను నెల్లెడల నట్లు సమాసములు నియతముగాఁ జేయవలసియుండునా? వీ రాచ్ఛికసమాసములంగీకరించిరి గదా. అట నిట్టిస్థితి గలదా? నెలప్రభవుఁ డని యుండ నట్లే నెలపుట్టినవాఁ డనియు నుండకుంట గ్రహించియుంటిమి. (సమా. 3) ఏమయినఁ బ్రయోగానుసారముగా గ్రహించునపు డనుచితముగ జ్ఞాపితములు చేయుటకంటె సామాన్యశాస్త్రసిద్ధములు చేయు టుచితము.

అందులకే సూరి చిం.మార్గమును విడిచిపుచ్చెను. షష్ఠీతర మగు మిశ్రాదితత్పురుషము గల దనుటకే సూరి దొంగయలు కనునహో. లక్ష్య మును దృష్టియం దుంచుకొని దొంగభయ మనుమిశ్రసమాసము నుదాహ రించెను. వీరు దాని నంగీకరింపమిచేతనే దొంగవలనిభయము, దొంగయలు. కన్నవి పంచమీతత్పురుషములుగనే చెప్పియు దొంగభయ మనునది షష్ఠీ తత్పురుష మని సమర్థించుకొనవలసివచ్చినది. షష్ఠీతత్పురుషములు మిశ్ర (సాధ్య)సాంస్కృతికము లసాధువు లన నేల?అట్టివానిని గూడ నెట్లే షష్ఠీ తత్పురుషము లని సమర్థించుకొన నేల?

కాఁగా వరుసలవారియీనిర్ణయ ముచితము గా దనియు (సూరి మతమె సముచిత మనియు) స్పష్టము. ఈయంశము సూత్రముగాఁ జెప్ప నవసరము లేదు.

తమసూత్రమునఁ బై ని రెండవవాక్యమునఁ బూర్వావయవపుషష్ఠి ద్వితీయరూపమున నిల్చు ననిరి.ఇది 'షష్ఠీ భవేద్ద్వితీయాతుల్యా తత్పురుష,

సంస్థితానామ్నా' మ్మనుచుం లక్షణము ననుసరించి చెప్పఁబడుట స్పష్టమే. (చూ. ద్రుత. షష్ఠికి ద్వితీయాతుల్యత)

పిదప సూత్రమున ఇట్టివి షష్ఠ్యలుక్సమాసము లనఁదగు ననిరి. ఇది యు సూత్రభాగమె యగుట విశేషము. అనఁదగు నేమి నిజముగా నలుక్స మాస మైన నట్లని నిశ్చయముగాఁ జెప్పరాదా? షష్ఠీవిభక్తి లోపింపనిచో నయ్యది యలుక్సమాసమె యగును. అట్లని సూత్రింప నక్కఱలేదు. షష్ఠి లోపించినచో నలుక్సమాసము గాదు. అవు నని సూత్రించుట తప్పు. మొత్త ముమీఁద నీవాక్యము సూత్రమునఁ జెప్ప నక్కఱ లేదు. షష్ఠీవిభక్తి ద్వితీ యారూపమున నిల్చుటచే నిది షష్ఠ్యలుక్సమాస మగు నని వీరియుద్దేశ్యము గుర్తింతము.

షష్ఠి ద్వితీయారూపమున నిల్చు ననఁగా షష్ఠీప్రత్యయమునకు ద్వితీ యాప్రత్యయము చేయవలయునా? రామునియొక్క + గుణములు, రాముని + న్ + గుణములు, రామునిగుణములు (ఉ.53) అని వీరు లోఁగడఁ జూపిరి. దీనినిబట్టి యొక్కప్రత్యయము స్థానమున ద్వితీయాప్రత్యయము చేయవలె నని తలఁచి రనవలె. అట్టిచో ద్వితీయా(రూపమును బొం దినషష్ఠి) ద్రుతము సమాసంబున యందు (సంధి.24) లోపించినది. మఱి యది నిల్చుట యేది? సూరిమతమునవలె షష్ఠి సరాసరిగా లోపింపలేదు గాని యది ద్వితీయారూపమును బొందినపిదప లోపించినదే కదా. అనఁగా షష్ఠి లోపించినట్లే. (వీరిమతమునఁ బ్రక్రియాగౌరవ మొండ విశేషము.) అట్టియపుడు దీని నలుక్సమాస మనుట సరి కాదు గదా.

షష్ఠీస్థానమున ద్వితీయ యవుచో రామునియొక్క అని యుండ యొక్కస్థానమున (నువర్ణంబు ద్వితీయ) నువర్ణము నిలువవలె. మఱి 'రామునిన్' అనురీతిగా వీరు నకారపుఁబొల్లు యెట్లు చూపిరి. అవుఁ గాక. సూరిమార్గమును విడిచి వీరు ద్వితీయాదులకు నుగాగమమును (ఉ.తత్స.8)

జెప్పిరి. కాఁగా షష్ఠిస్థానమున ద్వితీయానువర్ణకము చేసి దానిపై స
మమును జేయవలె.అపుడు రామునినిన్ అని యగును.సమాసమున (చి
ద్రుతము లోపింపఁగా ద్వితీయ నిల్చియే యుండును. అపు డలుక్సం
మనవచ్చును. కానీ యప్పుడు రామునినిగుణములు అని కావలసియుండు
అట్టిది భాషలో నుండునా?రాముయొక్క- రాముని గుణము లని కాఁగ
కావి రామునియొక్క యని వీరు చూపించుట గమనింపవలయును.

ఇట్లే సీతయొక్క- సీతనున్- 'సీతనుగుణములు' అనురీతిగా
లక్షణము సాధించురూపములు భాషలోఁ గానరావు.

మఱి యీవిధి ప్రవర్తించుట యెట్లు?

'ప్రకృతసూత్రజ్ఞాపకముచేత సమాసపూర్వావయవషష్ఠి లోపిం
ద్వితీయారూపమున నిల్చును. యొక్కలోపించిన షష్ఠియాకారము గలద్వి
యారూపము మాత్రమె నిల్చు నని వ్యాఖ్యానము చేయనగును.' (ఉ.27
ఈసూత్రజ్ఞాపకముచేఁ బూర్వావయవషష్ఠి లోపింప దనుటకే సూత్రము
బూర్వావయవషష్ఠి లోపించునో పేర్కొన్నబా గుండెడిది.

యొక్క లోపించినషష్ఠియాకారము గలద్వితీయారూపము వచ
నని సూత్రాభిప్రాయ మన్నమాట. అనఁగా షష్ఠీవిభక్తిస్థానమున ద్వితీ
యగుట కాక షష్ఠ్యంతరూపము పోయి ద్వితీయాంతరూపము నిల్చున
రామునియొక్క యనుషష్ఠ్యంతరూపము పోయి (యొక్కలోపించిన
రాముని అనుదానివంటి ద్వితీయాంతరూపము రామునిన్ అనునది నిల్చున
ఇట్లు చెప్పు టేల? ద్రుతము లోపింపఁజేయుటకా? ద్రుతము తప్ప విశేషవ
లేదు. ఆద్రుత మెట్లును సమాసమున లోపింపవలసినదే.స్పష్టముగాఁజెప్పి
యొక్కస్థానమున ద్రుత మై యది సమాసమున లోపించు ననవచ్చు. దీ
కంటె యొక్కయే లోపించు ననుసూరిమార్గ ముచితము కదా.

కావున షష్ఠికి ద్వితీయాతుల్యత విధించువీరిలక్షణము సముచితమ
గా దనవచ్చును.

యొక్క-విభక్తి లోపించినషష్ఠియాకారము గలద్వితీయ వచ్చు ననఁగాఁ బరోక్షముగా వీరు షష్ఠిలోపము నంగీకరించినట్లై యైనది. యొక్క-విభక్తి లోపించినయాకారము సాధించుచో నది ద్వితీయగాఁ జెప్పు టేల? యొక్క-విభక్తి లోపించినయాకారమును సూరి చెప్పెను. వీ రదే ద్వితీయగాఁ జెప్పిరి. ప్రయోజన మేమి? ద్వితీయ యనువిశేషకల్పనమువలన ద్రుతలోపరూప మైనప్రక్రియాగౌరవము గల్గినది. ఈపక్షమున నయినను నీయవి షష్ఠ్యలుక్సమాసము లగుట యన్నది సముచితముగా సిద్ధించుట లేదు.

ఈమార్గమున -రామునియొక్క- అనుదానిస్థానమున రామునిన్ అనునది నిల్చును. 'ఇందునిగాగమము గల్గదు. ద్వితీయానుప్రత్యయము లోపింపఁగా దానిద్రుతము నిల్చినది' (ఉ.104) అనువీరివివరణము ననుసరించియిట నివర్ణమును ద్వితీయావిభక్తిగా సమన్వయింపనవసరము లేదు. మఱి యీసమాసమున షష్ఠి యేరూపముతో నిల్చియున్న దని దీనిని షష్ఠ్యలుక్సమాస మందురు?

ఇట్లై బహుత్వమున రాములయొక్క- యనుచో రాములన్ అని కావలయును. వీరు సూరివలెనె ద్వితీయాదివిభక్తులకు లడాగమము చెప్పిరి. చిం.వలె 'ల'వర్ణము ద్వితీయావిభక్తిగాఁ జెప్పలేదు. అట్టియెడల రాములన్ అనుచో (షష్ఠ్యర్థక) ద్వితీయావిభక్తి నిల్చియుండు టెక్కడ? నిల్చిన రాములనున్ అని కావలయును. రాములను గుణము లనురీతిరూపము లుండవు. కాన నిట ద్వితీయావిభక్తి లోపించు నని యెట్లును జెప్పకతప్పదు. సీతశక్తి యిత్యాదుల నిట్లే. అట్టియెడల షష్ఠి ద్వితీయారూపము నందినను నది నిలువలేదు గావున నీయవి షష్ఠ్యలుక్సమాసము లగుట యసంభవము. బహుత్వముననను, నేకత్వమున డుమంతేతరస్థలములను నీయలుక్సమాసవ్యవహార మసలు గుదురకుండఁగా వచ్చులవారివివరణమునుబట్టి యేకత్వమున డుమంతములయెడను నయ్యది గుదురదు. అచ్చికడుమంతములయెడ

విగాగమము నిత్య మగుట నటను గుదురదు.

కాఁగా వయులవారు వీనిని షష్ఠ్యలుక్సమాసములుగాఁ జెప్పుట పొరపాటనక తీఅదు. చిం. ద్వితీయలో విగాగమము చెప్పలేదు. బహుత్వమున లవర్ణము ద్వితీయావిభక్తిగాఁ జెప్పినది. కావున నట నలుక్సమాసములుగాఁ జెప్పుట కొంతవఱ కేని సరిపడు నేమో. కాని వీరు చిం.బాల.విధానములు రెంటిని గలుపుటచే ననర్థములు గల్గిన వనఁదగును. కాఁగా దీనిమూలమున వయులవారు షష్ఠికి ద్వితీయాతుల్యత విధించుట తగ దని నిర్ణయింపఁ దగును.

తమవిధానమున నొకలోపమును వీరే స్పష్టము చేసిరి. 'నీనాతామన శబ్దములపట్ల ద్వితీయాకారస్థితిప్రయోగవిరుద్ధము గాన షష్ఠీసమాసములలో నేకత్వమున నీనాతనశబ్దములును (మనశబ్దము నిత్యబహువచనము గాన నిటఁ జెప్పకుంట యుచితమె.) బహుత్వమున మీమాతమమనశబ్దములు విల్పు నని వ్యాఖ్యచేయవలయును. నీగుణములు మీగుణములు' (ఉ.280)

ఇట్లని యేసూత్రమునకు లేదా పైసూత్రములోనియేభాగమునకు వ్యాఖ్య చేయవలయునో యందుల కాధార మేదియో కూడ వీరుపేర్కొనన్నటా గుండెడిది. ప్రయోగముల ననుసరించి వ్యాఖ్య చేయుట తప్పనరాదు. కాని ప్రయోగానుగుణ మగులక్షణమును దిరస్కరింప నేల? ప్రయోగములకు భిన్నముగా లక్షణము చెప్ప నేల? ఆలక్షణమున నాధారము లేకుండ వ్యాఖ్యానింప నేల యని సందేహము.

దీనినిబట్టి షష్ఠికి ద్వితీయాతుల్యత యనువిధానము తెలుఁగునకు సరిపడ దనక తప్పదు. యొక్క లోపించినషష్ఠ్యంతశబ్దముతో ద్వితీయాంత రూప మాకారమున సమానమైయుండుస్థలముల మాత్రమె ద్వితీయాతుల్యత సరిపడును. నాప్రభృతిశబ్దములకు షష్ఠిలో నాయొక్క మాయొక్క యను రీతి రూపము లుండఁగా ద్వితీయయందు నన్నును మమ్మును అనురీతి రూపము లుండును. నాశక్తి యనునర్థమున ద్వితీయాతుల్యతచే నన్నుశక్తి

యని కావలె. ఇట వైషమ్య ముండుటచేతనె ద్వితీయ కుదురలే దనుట స్పష్టము కదా. అట్లని సంస్కృతవిభక్తులు లోపించి ప్రాతిపదికయె నిల్చు ననుటకును వీలు లేదు. నానీశబ్దములఁ బ్రాతిపదికమె నిల్చునట్లు కన్పించు ను. (యొక్క లోపించినషష్ఠి యట్లు యుండును గావున) తాప్రాతిపదిక ద్వితీయలోఁ దన్నున్ తమ్మున్ అనియు షష్ఠిలో తనయొక్క తమ యొక్క యనియు నుండును. తనగుణ మనుచో ద్వితీయాతుల్యతయె కాదు. ప్రాతి పదిక (తా) కూడ నిల్వదు. ఇంక యొక్క లోపించిన షష్ఠ్యంతరూపమె తన(యొక్క) తమ(యొక్క) నిల్చును.అనఁగా నిజమునకు సమాసమున నవునది యొక్కవిభక్తిలోపమె కాని ద్వితీయాతుల్యతయో మఱియొకటియో కాదు. కావుననె సూరి చిం.తలపెట్టినయట్టిమార్గము ననుసరింపక లక్ష్యాను గుణముగా సామాన్యముగ విభక్తిలోపమును జెప్పెను. అదియె యుచిత మని స్పష్టము. ప్రయోగవిరుద్ధ మని (స్వీయ)లక్షణమునకు భిన్నముగా వింతయర్థములు గల్పించుకొనవలసినయవసరమును దప్పును. కాఁగా వీరి ద్వితీయాతుల్యతావిధాన ముచితము గా దని నిర్ణయింపఁదగును.

పిదప వీరు సూత్రమున 'ఇది సమాసకములందును వర్తిల్లు' నని చెప్పిరి. సమాసక మనుసంజ్ఞను వీ రెచ్చటను సూత్రముచే విధించినజాడ లేదు. వివరణమునఁ దెల్పిరి. అనుక్తన్యాయమునఁ జిం.నుండి గ్రహింపఁ దగు నని వారియభిప్రాయము గానోపును. ఏ మైన సమాసక మన నాచ్ఛిక సమాసము. సమాసక మన్నది విశేషసంజ్ఞయె.వీనికి సమాస మనుసామాన్య సంజ్ఞ యెట్లును గలదు. అట్టియెడల సమాసకమున షష్ఠికి ద్వితీయాతుల్యత గల్గుట ప్రత్యేకముగాఁ జెప్పవలసినయవసర మేమి? సాధారణముగనే షష్ఠీతత్పురుషమున షష్ఠికి ద్వితీయాతుల్యత యగు నని చెప్పఁజాలదా? ఒకే కార్యమును సాంస్కృతికమిశ్రసమాసముల కొకసారియు నాచ్ఛికసమాస ముల కొకసారియు వేఱుగా విధింప నేల?

సమాసకములం దిట్టివిధాన మనవసర మగుటయు వచులవారి వచనముల విరోధములును ద్రుత.లోఁ జూడఁదగు.

పిదప సూత్రమున 'మధ్యమపదలోపాదిసమాసములందును నీః వర్తిల్లుట గల దనిరి. జవ్వాదియొక్కసెట్టి (జవ్వాది నమ్మెడిసెట్టి) జవ దిన్ + సెట్టి జవ్వాదిసెట్టి- (ఉ.280) మధ్యమపదలోపిసమాస మను యొక్కను జూపెద రేమి? ద్వితీయాతుల్యతకా? లోపించినమధ్యమపద యొక్క యర్థమునందు యొక్క యయినదా? ఎట్లయినను యొక్కనిఁ టచే నియ్యది షష్ఠీసమాసమె యగును గదా. ప్రత్యేకముగాఁ జెప్పుట య వసరము కాదా?

జవ్వాదిన్ (అమ్ము) సెట్టి- మధ్యమపదము లోపించి జవ్వాదిసె ద్రుతము లోపించి- జవ్వాదిసెట్టి యనురీతిగాఁ జెప్పఁదగును గదా. ఆ యెడల షష్ఠి లేమి ద్వితీయాతుల్యత యగు ప్రశ్నయే లేదు. (ఇట్టివి సు బాల.లోఁ బ్రస్తావింప లే దనిపించు.)

వీ రిట్లు షష్ఠిగాఁ జూపుటవలననే 'ఇరువదిటియొక్క అయిదు ఇ వదియయిదు. ఇట్టియెడల నౌపవిభక్తికములబాహుళ్యముచేత టింటులు ర ప్రథమ నిల్చె నని యెఱుంగ నగు'- (ఉ.280) ప్రథమయె నిల్చునపు టింటుల బాహుళకముచే వారింప నవసర మేమి? ఔప. ప్రథమావిభక్తియ దును నగునా? ఇట షష్ఠికి ద్వితీయాతుల్యతకు బదులుగాఁ బ్రథమ యైనద లక్షణమున నవకాశము లేకున్నను బ్రయోగములకు విరుద్ధ మైనచో ట్లయిన వ్యాఖ్య చేయవచ్చు నని వీరు నీనాతనాదిశబ్దములప్రసంగము సూచించిరి కదా.

'శాకముయొక్కపార్థివుఁడు (శక్తిప్రియుఁ డగుపార్థివుఁడు) శా పార్థివుఁడు, (ఉ.280) ఇందు లోపించినమధ్యమపద మేమియో స్పష్టమ గాకున్నది. అయినను యొక్కతో సమన్వయము గమనార్హము. శా ప్రియః పార్థివః అనురీతిగా (ఉ.251) దీనిని వీ రింతకుముందు సిద్ధసమ సముగాఁ జెప్పిరి. ఇట సాధ్యసమాస మయినది. (అయిన నిట్లె రామ + క రామకృష్ణ యనుతీరుగా సిద్ధసమాసములను గూడఁ గొన్నింటి నిచట

జ్ఞాపితము చేసి సాధ్యములుగాఁ జెప్ప నగు నేమో.)

మోముయొక్కతమ్మి- మో మనెడితమ్మి (ఉ.280) ఇట్లు (ఉప మానపూర్వపద)కర్మధారయములందును యొక్కషష్ఠితో వీరు ద్వితీయా తుల్యతను జెప్పుట విశేషమె.

ఇచట యొక్కతో సమన్వయము కేవల మసహజ మైయుండుట గమనింపఁదగును. కాఁగా సూత్రమునఁ జెప్పినమధ్యమపదలోపాదులద్వితీ యాతుల్యతావివరణ మనవసర మని గుర్తింపఁదగు.

పిదప సూత్రమున 'షష్ఠ్యర్థకదివిదుప్రత్యయపరకత్వమందును (కార.19)ద్వితీయయే నిల్చును' అనిరి. ఇట్లు చెప్పుట యవసరమా?

'ఈదివిప్రత్యయములు పర మగునపుడును తన అనుతద్ధితప్రత్యయము పర మగునపుడును బూర్వావయవ మగుప్రకృతి (షష్ఠీతత్పురుషపూర్వావ యవమువలె) ద్వితీయావిభక్తిరూపమున నిల్చును' (కార.19) అని యీ విషయము నింతకుముందే కారకపరిచ్ఛేదమునఁ జెప్పిరి. కాఁగా నిది పున రుక్తి యగును.

దివిదు అనునవి షష్ఠ్యర్థకప్రత్యయము లనిరి. కుయొక్కదివిలోపల షష్ఠీవిభక్తి (తత్స 6) అని వీరు ది,విఅనువానిని షష్ఠీవిభక్తులుగానే పేర్కొనిరి. ఈనామవిభక్తులు ప్రాతిపదికములపైఁ గదా నిలువలసినది. (ఉ.53) అట్టియెడల నివి పర మైనపుడు ద్వితీయయే నిల్చు నని చెప్పెద రేమి?

కార.19సూత్రమునఁ బూర్వావయవ మగుప్రకృతి ద్వితీయావిభక్తి రూపమున నిల్చు ననిరి. ప్రకృతి విభక్తిరూపమున నిల్చుట యెట్లు?కావునఁ బ్రకృతి ద్వితీయావిభక్త్యంతరూపమున నిల్చు ననవలె. ఇట్లనుటలో నిచట

షష్ఠికి ద్వితీయ యగుట లేదు. ప్రకృతి షష్ఠ్యంత మై పిదప నాషష్ఠికి ద్వితీయావిభక్తి యగు ననుట లేదు గదా వీరు. ప్రస్తుతస్థలమునను షష్ఠ్యర్థకదివిదులు పర మగునపుడు ద్వితీయ షష్ఠి కగునది గా దన్న మాట. (షష్ఠ్యర్థకములు దివిదులు కావున దానికి ద్వితీయ కావలె. వాని పరకత్వమున నగుట కుదురదు.) కాఁగా నిట షష్ఠి పరకత్వమున ద్వితీయయే కాని, షష్ఠికి ద్వితీయాతుల్యత లేదని వఝులవారివచనములనుబట్టియె స్పష్ట మగుచున్నది. కావున వఝులవా రీదివిదులప్రసంగము నిచ్చోటఁ జేయుట తగ దనుట నిశ్చయమె కదా. ఈవివరణము నిట ననవసరమె కాక యయుక్తము నైనది.

ఇంక నీలక్షణమున మిగులునది యేమి? 'సమాససామాన్యమున షష్ఠికి ద్వితీయాతుల్యత యగుట' యన్న దొక్కటియె. అదియు నసంగత మని పయిని స్పష్ట మయియున్నది.

కార. 19సూత్రమున వీరు సంబంధార్థమున యొక్క ప్రత్యయమును జెప్పి యయ్యది లోపించు ననియు నెచ్చటను నిలువ దనియు స్పష్టము చేసిరి. వ్యస్తతలోఁ గూడ యొక్క నిల్వదు. వచ్చినచోట్ల నెల్ల లోపించును. సమాసములందు లోపించు ననుట మాత్రమె సరి గా దని వీరియభిప్రాయము. అట నది ద్వితీయాతుల్యరూపము నంది నిల్చియే యుండును. అలుక్సమాసము లగుటకు బహుశః యొక్క లోపించిన వ్యస్తస్థితికిని నిచ్చటిసమస్తస్థితికిని భేదమును జూపుటయు నవసర మేమో.

ఇట్టి వీరు షష్ఠీసమాసమునందచ్చు పర మగునపుడు ద్వితీయాతుల్యరూపమునందలియుత్తునకుఁ బైని ద్రుతము లోపింప దని మాత్రము చెప్పినఁ జాలెడి దేమో ద్రుతమును జేసి దానిని లోపింపఁజేసి మఱల నాగమము చేయుట విశేషమె. సమాసకములందును ద్వితీయాతుల్యత చెప్పిరే కద.

ఏ మైన నీవిధానము లక్ష్యములసామాన్యలక్షణమును సరిగాఁ బ్రతిబింబింపఁజేయుట లే దనక తప్పదు.

సమాసకము - విభక్తిలోపము :

వీరు షష్ఠీతత్పురుషములందు ద్వితీయాతుల్యత దప్ప సమాసకము లందును విభక్తిలోపమును విధింపలేదు. చిం. 'లోపశ్చవిభక్త్యాదేః' అని చెప్పినదానిం గూడ వీ రిట విడిచిపుచ్చిరి. చిం., బాల.లకు రెండింటికిని భిన్న మగుమార్గమును వీ రెన్నుకొని రన్నమాట.

లోపశ్చ యనుచిం.సూత్రము సంస్కృతవిభక్తులకే లోపము చెప్పుచున్న దనితలంచుటచే వీ రీలోపము సంస్కృతవ్యాకరణము ననుసరించియె చేయందగు ననిరి. 'ఏతత్సూత్రవిధానసామర్థ్యముచేతనె (ద్వితీయాతుల్యతా విధానము) సమాససామాన్యపద్ధతిచొప్పున నలౌకికవిగ్రహమునందే సమాస సంజ్ఞ గల్గి రాజయాన మున్నగునసిష్టరూపములు గల్గనేరవు.ఇట్టిస్థితిలో నితర తత్పురుషములందు విభక్తిలోపమునకు విధియే లే దనుట స్పష్టమె కదా' (ఉ.279) యనిరి. ఈచివరివాక్యము దొంగవలనభయము దొంగభయ మను సూరి లక్ష్యము సరి గాదనుట కుద్దేశించినది.ఇతరతత్పురుష మన మిశ్రసాధ్య సాంస్కృతికతత్పురుషము. సమాసకముల నెట్లే విభక్తిలోపము గలదు. దొంగయసులు కని వీర చూపిరి.కాంగా సమాసకములందు సిద్ధసమాసములందు వలెం దెలుంగున గూడ నలౌకికవిగ్రహమునందె విభక్తి లోపము గల్గు (ఉ. 243) నని వీరినిర్ణయము.

అనుక్తమన్యశబ్దానుశాసనవ త్తని సంస్కృతవ్యాకరణము నాశ్రయించి విభక్తి లోపింపంజేయుట దుష్టము గాకపోవచ్చును. కాని తెలుంగు సమాసమున విభక్తిలోప మవుట గుర్తించుచు, లోపశ్చ యని చిం. ప్రత్యేకముగా లోపమును విధించియుండంగాం దమవ్యాకరణమునం జెప్పకుండుటయుం, జెప్పలేదు గావున ననుక్త మగునీయంశము నన్య(సంస్కృత)వ్యాకరణముచే గ్రహింపవలయు ననుటయును సక్రమమా? సంస్కృతవిభక్తికే లోప మిష్ట మయిన దానిని విధింపరాదా?

చిం.సంస్కృతవిభక్తులకే లోపము చెప్పె ననుటెట్లు? బా.స.ప్రభృతులు తెలుంగువిభక్తులకే లోపము చేసిరి. షష్ఠికి ద్వితీయాతుల్యత యను

చోఁ దెలుఁగులుగా సమన్వయించి విభక్తిలోప మనుచో సంస్కృతవిభక్తి లోపముగాఁ జెప్ప నేల? వీరివలె నలౌకికవిగ్రహము మొదలగుప్రక్రియయే యుద్దేశించిన చిం. మఱల విభక్తిలోపము నేల చెప్పును? 'స్వస్వవిభక్తి వికారైర్బహవశ్చ యథాయథం సమస్యన్తే'- యన్నది గదా చిం.

జవ్వాదిని అమ్మ్మె సెట్టి యనుచో జవ్వాదియొక్క సెట్టి జవ్వాదిసెట్టి యనువర్థులవారిసమన్వయము సరి గా దనుట స్పష్టము. జవ్వాది అమ్మ్మె సెట్టి యని యుంచి 'అమ్మ్మె' మధ్యమపదమును 'ని' ద్వితీయావిభక్తియును లోపించి జవ్వాదిసెట్టి యని యగు నని చెప్పుట యుక్తమా లేక జవ్వాది+ అమ్ అమ్మ్మె సెట్టి+సు అని యుంచి ప్రక్రియ నడపు టుచితమా?

గోఁగునార:

రేఁగు గోఁగు 'దీని రేకత్వమందలిపాక్షికగుజ్ఞన కాంధ్రభాషార్ణవము మాత్రమే యాధారము గోఁగునార మున్నగునవి యేకత్వగుజ్ఞసాధకము లనరాదు. గోఁగులయొక్క నార గోఁగునార రేఁగులయొక్క మ్రాను రేఁగుమ్రాను అని విగ్రహము నెన్న నగును. వేల్పుటావు. వేల్పుమ్రాను మున్నగునవి లేవా? (ఉ.164) యనిరి. ఇది వీ రనుసరించినయేపద్ధతిప్రకారమును సిద్ధింపదు.

ఇట షష్ఠికి ద్వితీయాతుల్యత చేసిన? గోఁగులనార, రేఁగులమ్రానని యగును. లవర్ణము నిల్చియుండవలెఁ గదా. కావుననె వీరు వేల్పుమ్రాను వేల్పుటావు అనువానివలెఁ జేయఁదగు ననిరి. కాని యాపక్షమున వేల్పు+అమ్, మ్రాను+సు అనురీతి నలౌకికవిగ్రహముతో గోను+ అమ్+నార+సు అని యుంచి విభక్తిలోపము చేయఁగా వేల్పుమ్రాను అనుతీరుగా గోనునార (ఇక్లే రేనుచెట్టు) యని యగును. గుజ్ఞగుట యెట్లు?

వీ రేకత్వమునఁ గూడ గుజ్ఞనంగీకరించినను నలౌకికవిగ్రహముతోఁ

ప్రాతిపదికమాత్రమె నిలువవలయును గావున గుణాదివికృతు లగునవకాశమె లేదు. కాన వీ రేపద్ధతి ననుసరించినను గుణతోడిరూపములు సాధింపఁ జాలరు.

అట్లు గాక గోఁగు + అమ్ అని చూపుదురా? వాఁడనురీతిరూపము లేర్పడుటకు ముందే యలౌకికవిగ్రహముతో అపురుషుఁ డని యవు నట్లుగా నిట గోఁగునార అని సిద్ధించుటకై గుణ వచ్చినపిదప అమ్విభక్తి లోపించు నందురా? అది సక్రమము గాదు గదా. ఇల్లై ఇంటి + జస్ అలు + ను ఇంటియా లగుఁ గాని ఇల్లాలు గాదు. నీగుణము లిత్యాదులఁ బ్రయోగాన గుణముగా న ట్లుండు నని చెప్పుకొన్నలై యిచటను జెప్పుకొను టొక్కటె మార్గము. కావున వేల్పుటావు. వేల్పుమాను మున్నగునవి యున్నను వానితో గోఁగునార రేఁగుచె ట్టనువీనికిఁ బోలిక లేదు.

సంస్కృతవిభక్తులకు లోపము చెప్పుటచేతనె వీరు సమాసకమందును షష్ఠికి ద్వితీయాతుల్యత గొన్నియెడలఁ జేయవలసె. వేల్పుటావు. కన్నుంగవఇత్యాదుల విభక్తిలోపమన్నను తమ్మునికొడుకు కొడుకులబిడ్డలు మున్నగుచోట్ల ద్వితీయతుల్యత తప్పదు. సమాసమునఁ బూర్వావయవము ప్రాతిపదికార్థమున నిల్చిన విభక్తిలోపమును షష్ఠి లోపించినశబ్దమువంటి యాకారముతో నున్న ద్వితీయాతుల్యతయుఁ జేయవలె నని చెప్పవలెను. వీనికంటె తనప్రభృతులకు మఱలఁ బ్రత్యేకవ్యాఖ్యాన మవసరము. ఇన్ని కృత్రిమకల్పనములకంటె నన్నింట సామాన్యముగా నున్నయొక్కవిభక్తి లోపముగా నెల్లెడల నాంధ్రవిభక్తులే లోపించినట్లు చెప్పు టుచితము గదా.

అమ్మ(యొక్క) మాట, తమ్ముని(యొక్క) కొడుకు, ఇంటి (యొక్క) వెలుపల మున్నగురీతిగా నీసమాసము రూపములను బరిశీలించిన యొక్క లోపించుటయుఁ దన్నిమిత్తకముగాఁ బ్రాతిపదికకు వికారములు

వచ్చినవి నిల్చుటయు స్పష్టముగా గమనింపఁదగును. కన్నుంగవ, గోఁగు నార, వేల్పుమ్రాను ఇత్యాదుల జాతినిబట్టి యేకవచనముతో నీరూపములు సులభసాధ్యములే యగు. ఇట్లు సముచితముగా గ్రహించినసూరిప్రణాళికను విడిచి వీ రేల యిన్నికృత్రిమమార్గముల నెన్నికొనిరో తెలియకున్నది. చిం.,వి.వి.లకుభిన్నమె య్యైనను లాఘవాదిప్రయోజనవిశేషముల ననుసరించి సూరిమార్గము స్వీకరింపవలసియుండఁగా దానిని దిరస్కరింప నేల? అట్లు తిరస్కరించుటకుఁ దగినప్రమాణములు లేకుంటయు గమనించితిమి గదా.

ఇంక నీసూరిపక్షమున షష్ఠీతత్పురుషములందును నుత్తరపదవిభక్తి లోపించి సమాసప్రాతిపదిక సిద్ధించుచుండఁగా, పూర్వపదషష్ఠికి ద్వితీయా తుల్యతామాత్రముచే (ఉ 279) నుత్తరపదవిభక్తి లోపింపకపోవుటయు మధ్యమపదలోపాదిసమాసములఁ గూడ షష్ఠితో నిల్లె సమన్వయించుచుఁ దెలుఁగున సమాసములు పెక్కింటి కిట్టిస్థితి కల్పించుటయు సమంజసములా?

వైరిసమాసములు:

వీరు సంస్కృతవిభక్తులకు లోపము చేయుమార్గము నెన్నుకొనుటచే వైరిసమాసవివరణమునఁ గొంతవిరోధ మేర్పడినది. ఆంధ్రవిభక్త్యంతము గానిసంస్కృతశబ్ద మాచ్ఛికశబ్దముతో సమసింపదు. అనేకమాఱులు అల్ప దండులు, బల్లిదపుపురుషుడు మృదుబట్ట మొదలగునవి యసాధువులు. (ఉ.284) వీరు మిశ్ర(సాధ్య) సాంస్కృతికసమాసములు జ్ఞాపకసిద్ధములే కాని (షష్ఠీతత్పురుషము దప్ప) ఇతరము లంగీకరింపరా దని సూత్రించిరి. కావున వీరిపద్ధతినిబట్టి యీవివరణ మనవసర మనవచ్చును.

అనేకము లైనమాఱులు అనుచో అనేక + జస్ మాఱు + జస్ అనునలౌకికవిగ్రహములో సమాససంజ్ఞ కలిగి విభక్తి లోపించుట గదా వీరిప్రణాళిక అనేకము లైనమాఱు లని యర్థము చేయునపు డాంధ్రవిభక్త్యంతమె య్యైనది. అనేకములు-మాఱులు అని సమాసముననాంధ్రవిభక్త్యంత

మగుట వీరిమార్గమున సాధుసమాసములయెడనె కుదురదు. వేల్పుటావు అనుచోఁ గూడ వేల్పు + ఆమ్ ఆవు + ను అనియే చూపవలెనె.

ఇట వీరు 'బల్లిదపుపురుషుఁడు' అని యుదాహరించుట విశేషము. ఇందు బల్లిదశబ్దము సంస్కృతతుల్యమె కాని శుద్ధసంస్కృతము కాదు. 'పురుషుఁడు' వైకృతము గాదు. ఉత్తరపద మైనది. ఉత్తరపద మగుటచే దానిపై విభక్తులు చేరును గావున నది శుద్ధసంస్కృతముగా నుండుట యసంభవము (ఇంకను గర్మధారయమునఁ బూర్వపదము డుమంతము గా రా దని చెప్పిరి గానఁ బరపదమును శుద్ధసంస్కృతము గాకున్నను సమాసము కుదరదు. బల్లిదమగఁడని యగునా, బల్లిదపురుషుఁ డని యగుటకు? వీరు చూపినవృదుబట్టి యున్నదియు నిట్టె కర్మధారయసామాన్యలక్షణమునకు ననుగుణము గాదు. అందులకే సూరి అనేకమాఱులు అల్పదండు అను 'మువర్ణకాంతపూర్వపదములనే' యుదాహరించెను.

సంస్కృతవిభక్తులకు లోపము చేయువీరు చేసిన పైరిసమాసము వివరణము సముచితముగా సరిపడదు.

వారణావంతమునవారు :

వారణావతమునవా రెల్ల (ఆది.6) మున్నగుస్థలములందు నవర్ణకము సప్తమ్యర్థకము కా దనియు షష్ఠ్యర్థకమే యనియు నట్టి వెల్ల షష్ఠ్యలుక్సమాసములె యనియు గ్రహింపవలయును. (ఉ.279) సప్తమ్యలుక్సమాసము లెట్లో జ్ఞాపితము చేయలేకపోరు. మిగిలినవానివలె. కాని వీ రెందుకో దీనిని షష్ఠ్యలుక్సమాస మనిరి.కాని సప్తమీనవర్ణకము లోపింపని మధ్యమపదలోపిసమాసములును నలుక్సమాసములుగ నెన్నఁదగును. కువలయంబునవారు, వారణావతంబునవారు (వ్యా.సం.స.1166) అనిరి. దానిం బట్టి యియ్యవి సప్తమ్యలుక్సమాసములు. ఇట షష్ఠ్యలుక్కు లైన వెట్లో.

అట్లు కావలయు నన్న వారణావతముయొక్క వారు, వారణావత

మున్ వారు, వారణావతమువారు అని కాఁగా షష్ఠియందు నగాగమ మయి నట్లు చెప్పవలె. షష్ఠిలో నప్రత్యయము లేదు గదా. అయిన నిట షష్ఠి కయినద్రుతము లోపించియే పోయినది.ఆగమ మయిననవర్ణము షష్ఠిగాదు. ఇంక నిది యలుక్సమాస మగుట యెట్లు? ప్రౌఢ.షష్ఠీతత్పురుషమున నీనగాగ మము (సమా.1) చెప్పెను.కాని యది లుక్సమాసప్రకరణముననె పేర్కొ నె. దానింగూర్చి వఝులవారు 'ఎలజవ్వనంబుననిలసనంబు, జవ్వనంబునన్ కలుగువిలసనంబు అనురీతిని సప్తమ్యలుక్కుఁలగానే సమర్థింపనగును'. (వ్యా.సం.స.1166) అనిరి.అట్టియెడల షష్ఠీసమాసమున నగాగమ మయిన, దన్నప్రౌఢ.మతము సరి గా దన్నవీ రిట మఱల నదేసమన్వయము చేయు టెట్లు? పైఁగా 'జవ్వనంబున విలసనంబు' షష్ఠీతత్పురుష మన్న ప్రౌఢ. సైతము వారణావతంబునవారు (సమా.37) సప్తమ్యలుక్సమాసముగాఁ జెప్పె. వీ రది షష్ఠ్యలుక్సమాసముగాఁ జెప్పుట విపరీతము.

నవర్ణక (ప్రత్యయ)మనుచునే యిది సప్తమ్యర్థక మనుట మఱియు వింత. షష్ఠియందు నప్రత్యయము లేదు. (రాదు) ప్రౌఢ.కూడ షష్ఠీసమా సమున నవర్ణము నాగమముగనె చెప్పె. వీరు ప్రత్యయముగాఁ గాని యాగ మముగాఁ గాని నవర్ణమును విధింపనేలేదు.

ఏ మయిన వీనిని షష్ఠ్యలుక్సమాసములుగాఁ జెప్పుట తగ దని గుర్తింపఁదగును. షష్ఠ్యలుక్సమాసము లనువఝులవారిసమన్వయ మెప్ప టను సంగతముగా లే దని యింతకు ముందు గమనించితిమి.

ఉపమానవాచకసమాసములు:

పిదప వివరణమున 'ఉపమానవాచకసమాసములను బేర్కొనిరి.ఇవి ప్రౌఢ.సమా.38-43 మున్నగులక్షణములఁ జెప్పినయంశములు.

వీరు 'ఉపమానవాచకశబ్దములతోఁ దఱుచుగా షష్ఠీతత్పురుషమె యుపమేయము ప్రథమాంత మై యున్నపుడు సంభవించు'(ఉ.280)ననిరి.

దీనికంటె షష్ఠి యగును' మున్నగురీతిగా నున్నప్రౌఢ.లక్షణమే యుచిత మనిపించుచున్నది. షష్ఠిని విధించినచోఁ బిదప నవునది షష్ఠీసమాసమే కదా. సమాసము చేయక తప్ప దన్న నట్లు వివరింపఁదగు.

అట్లు-కరణి-శబ్దములును-ఉపమానశబ్దములతో షష్ఠీతత్పురుష మగు ను' (ఉ.281) ఇట్లన్నను ఉపమానము పూర్వపద మైయుండుటయు,అట్లు ప్రభృతు లుత్తరపదములె యగుటయు గుర్తింపఁదగును. బకునట్లు- ఇట వీ రింకను సూరి చెప్పనికొన్నివిశేషములు పేర్కొనిరి. (ఉ.281) ఇందుఁ బెక్కంశములు ప్రౌఢ. పేర్కొన్న వగుట నాలక్షణములను స్మరించిన బా గుండెడిది. సం.లోఁ గల దని యిట నుపేక్షించి రేమో.

మొత్తముమీఁదఁ బిదలకు సారాంశముగా సూరి సామాసికవిభక్తి లోపము సముచిత మని స్మరింతము. 494.8135 NAG

58=00 కర్మాదులతో సమాసము:

'కర్మాదులకుఁ బ్రాధాన్యవివక్షయందు ధాతుజవిశేషణంబులు కర్త తోడంబలె వానితోడ సమసించు' (26) ననుదానిని యథాతథముగ గ్రహించిరి. Acc No. 12192

ఏతద్విషయమును 'కర్మధారయాభాస(ము)'గా సూచించిరి. స్యాత్ కర్మధారయాభాసః కర్తృత్వే కారకాశ్రితే' యనువి.వి.లక్షణము ననుసరించి వీ రిట్లు గ్రహించి రనఁదగు. [రాముఁడు] రక్షించినభృత్యుఁడు అనుచో విశేషణవిశేష్యభావము కుదురుపడమింజేసియే సూరి యీసమాసమును బ్రత్యేకముగా విధించెను. వయ్యలవారు నట్ల చేసిరి.

వి.వి. చెప్పినఆభాసబహువ్రీహికిని నాభాసకర్మధారయమునకును భేదము గలదు. 'పట్టుపుట్టమువాఁడు' [ఆభాసబహువ్రీహి:] బహువ్రీహి సమాసలక్షణములక్షితము కాదు. [ఉ.295] ఇటు నట్లుగాక సమాసము లక్షణలక్షితమే. అర్థమున భేదము గలదు.

వరుసలవా రిట చేయుచున్నవాఁడు, నల్లవాఁ డనురీతిగా విభక్తివివక్షలోఁ దచ్ఛబ్దానుప్రయోగము గల విశేషణరూపములను గర్మధారయాభాసములుగాఁ బేర్కొనిరి. కాని యివి సమాసములె యనరామింజేసి కర్మధారయాభాసము లను టొప్ప దని గుర్తింపఁదగును.

ఈ సూరిలక్షణమునుగూర్చి సం.లో నిట్లనిరి. 'సూరి- నన్నయాధర్వణులు తలంచినయాప్రయోగములలోనియనుపపత్తులను గ్రహించిన ట్లగపడదు. గ్రహించియున్నచో నవర్ణకాదులప్రాప్తిని మాత్రము విధించియుండఁడా? [వ్యా.సం.ప.1206] నవర్ణకాదులను విధించినచో సూరి నన్నయాధర్వణులయభిప్రాయమును గ్రహించినట్లు అనగా వారు సూత్రించినట్లుగనె సూత్రించినపుడే సూరి కవ్వారియభిప్రాయ మర్థ మయినట్లు. లేనిచోఁ గాదు. రక్షించిన మున్నగుధా.వి.లు ఏర్పడుటలో బాధ లేదు. అవి కర్మాద్యర్థములయం దయినవి కావు గదా. కావునఁ గర్మాదులతో సమసించుటయె విశేషము. కర్త్రర్థమునం దయిన నిప్రభృతివర్ణకాంతములు కర్మాదులలో సమసించుటను సూరి విధించినదియ యుచితము. వరుసలవా రుద్ద్యోతమునఁ జిం.లో వలె నిట నవర్ణకాదులను దిరిగి విధింపక సూరిలక్షణమును యథాతథముగా గ్రహించుటచే ని దనౌచిత్యము లేమి వారు పిదప గుర్తింరనఁదగును.

ఇది సమాసపరిచ్ఛేదము

తద్ధితపరిచ్ఛేదము

తనము:

తనవర్ణకంబు త్వార్థంబునం దగు(1) ననుసూరిలక్షణము నట్లు గ్రహించిరి.

సూరికంటె వీరిమతము భిన్నముగావునఁ దదనుగుణముగా వీరు షష్ఠికి ద్వితీయాతుల్యత చేసిరి. రాముని యొక్క + తన-యొక్క-విభక్తిలోపము-తోరామునితన(ము) అనురీతి నున్న సూరిప్రక్రియలో లాఘవమితఃపూర్వమె స్పష్టము.

"ఇది కార. 19సూత్రముచే జ్ఞాపితస్థల మగుటచే నీతనప్రత్యయము తత్సమములపైని నయితము నిల్చుటయు--" (ఉ.300) నని వివరించిరి. ఇట రామునితన మని యుదాహరించుచు సూరి యిది తత్సమములపై నగు టను స్పష్టము చేసెను.

వీరికార.19సూత్ర మిది తత్సమములపై నగుట నెట్లు జ్ఞాపితము చేయునో స్పష్టము కాదు. అట 'తన అనుతద్ధితప్రత్యయము పర మగునపు డును బూర్వావయవ మగుప్రకృతి (షష్ఠీతత్పురుషపూర్వావయవమువలె ద్వితీయావిభక్తిరూపమున నిల్చును' అని చెప్పిరి. ఈలక్షణమునఁ దత్సమ ములప్రసక్తి యేమియు లేదు. ప్రస్తుతతద్ధి.1.సూత్రముచే తనప్రత్యయము రాఁగా నది పర మైనపు డాకార.19సూత్రముచే షష్ఠికి ద్వితీయాతుల్యత యగును. ఇటఁ గూడఁ దత్సమములప్రసక్తి లేదు. ఈసూత్రముచే నగునపు డు కార.19సూ.చే జ్ఞాపిత మగు ననునక్క-అయు లేదు గదా. కార.19సూ. చే విధింపఁబడినతనపరకద్వితీయాతుల్యత మనుమనియొక్క-భావము మను మనితనము (దొంగతనము) మున్నగునాచ్ఛికశబ్దములయెడ చరితార్థ మగు

మున్నదే కదా. తత్సమములు దప్ప గతి లేనిస్థలము గాదు గదా యది. సమాసకములలో విభక్తిలోపమును జెప్పినను షష్ఠిస్థలమున నాచ్ఛికముల కును ద్వితీయాతుల్యతయే చెప్పుకొనిరి. లేనిచోఁ దమ్మునికొడు కిత్యాదులు వీరివ్యాకరణముచే సాధ్యములు గావు గదా. కావున ఇది సమాసకము లందును వర్తిల్లును. (ఉ.సమా.72)

ఇట్లు కార.19సూత్రమునఁ జెప్పినకార్యము తనపరకాచ్ఛికశబ్దముల యెడ సార్థక మగుటచే నాలక్షణముచే దత్సమములపైఁ దనప్రత్యయము జ్ఞాపిత మగుచున్న దని వరుులవారు పేర్కొనుట సరి కా దనక తప్పదు. వీరు మిశ్రసమాసములను లెక్కింటి నిట్లే నిరాధారముగా జ్ఞాపితములుచేయుట సరి కా దనియు నట సూరిమార్గమె యుక్త మనియు గుర్తించితిమి.

తనప్రత్యయము సంస్కృతాంధ్రసాధారణముగాఁ బ్రసిద్ధ మైయున్న ది. ఇతరములు కొన్ని తత్సమములపై నసలు లేకుండఁగాఁ గొన్నియరు దుగమాత్రము గానవచ్చును. ఇట సామాన్యముగా విధించుట నిది సంస్కృత సమాచ్ఛికశబ్దములపై సాధారణముగనె యగు నని సూరి యుదాహరణముల తోను స్పష్టము చేసె.

"గొప్పవానితనము-గొప్పదానితనము- గొప్పతనము (చూ.సమా. 83సూ.తచ్ఛబ్దలోపము.) (ఉ.300)సూరి ధా.వి.లపై మాత్రమె విభక్తి వివక్షలోఁ దచ్ఛబ్దానుప్రయోగము సూత్రింపఁగా వీరు విశేషణములపై నెల్ల సాధారణముగ వివరించి (ఉ.289) యవి కర్మధారయాభాసములుగాఁ జెప్పి రి. కావున గొప్పవానితన మనియును వీరు చూపిరి. ఇట సూరిమతమునఁ దచ్ఛబ్దమె లేమిఁ దల్లోపప్రసక్తియు లే దనియె చెప్పవలెను. గొప్పయొక్క తనము గొప్పతన మనియె చెప్పవలె. ధా.వి.లపైఁ గూడ నిట్లు. (చూ. త్రి.శే.) వీరు విభక్తికి-విభక్త్యాదులకు- ననురీతిని సూరిమతమునను దచ్ఛబ్ద లోపము చేయుట విచార్యము. (వ్యా.సం.స.1265)

దులలోనిదె యనిసూరి తలఁచిన ట్లాతనివివరణము స్పష్టము చేయుచున్నది. టీకాదులు రానిపక్షమందుఁ దనప్రత్యయం బిన్నిఁటి కగు ననుదానికిముందే సూరి దీనిని జూపుట గమనార్హము. మగఁటిమి- మగతనము అనఁగా నిట సూరి యర్థము వివరించె నని వీరు భావించి రేమో.కాని చిన్నటీకము మొద లగుపూర్వస్థలములం దిట్లు చెప్పెనా సూరి?

ఇది మగఁటిమ్యాదులలో వీరును జేర్చుకొనకతప్పదు.కానిచో మను మనియొక్క భావముమనుమనితనము అని యైనట్లుగా నిచట మగనియొక్క భావము మగనితనము అనియే కావలయును. మగతన మని యొకపక్షమున నయ్యేడునవకాశము లేదు. సూరి మొదటిసూత్రమునొద్ద 'రామునితనము రాముతనము' నని రెండింటిని జూపెను. పిదప మనుమనితన మనుచో (రాముతన మనురీతిని) మనుమతన మని చూపలేదు. అనుదంత మగునీ తెనుఁగుడుమంతమునకు నిగాగమము నిత్య మవుటచేతనె యని స్పష్టమే. కాఁగా నట్లే యిట మగనితన మని మాత్రమె కావలె. మగతన మనిమాత్ర మెయగుటకు నివర్ణము తొలఁగించు టెట్లు?అందు కిది మగఁటిమ్యాదులోఁ జేర్పఁబడినది. 'ని'లోపము మగఁటిమ్యాదిత్వముచేత సిద్ధించిన దని తాత్ప ర్యము. మనుమనితనము, తేనితన మిత్యాదుల నివర్ణము తప్పక నిల్చి యుండుటయు నిట్లు స్పష్టమె.

షష్ఠికి ద్వితీయాతుల్యత చెప్పుకొన్నవీరిమతమున నైనను ద్వితీయ లో 'మగని' (మగన్) అని యుండుటకు వీలు లేదు.కావున వీరును దీనిని మగఁటిమ్యాదులలోఁ జేర్చుకొనవలసినదే. కావున వీరు మగతనమును కుండలీకరణమునఁ జూపుట సరి కా దని నిశ్చయింపఁదగు.

దీనినిబట్టియె సూరిమతమున మిండటీకము మిండతన మనుచో మిండ శబ్దము స్త్రీసమ మని గ్రహింపవచ్చును. లేనిచో 'ని'గాగమలోపమునకై 'మగతనము'ను మగఁటిమ్యాదులలోఁ జేర్చినట్లే మిండతన మన్నదియుఁ

జేర్పకతప్పదు గదా. 'చుట్టము' అని క్లీబసమమును మువర్ణకాంతముగాఁ జూపె. ఎల్లెడల నాయాగణములందలిశబ్దములను బ్రథమాంతములుగాఁ జూపుట స్పష్టమె. చూపవలయుటయు స్పష్టమె. అట్లే చిన్న- దొంగ-మిండ ఇత్యాదులును స్త్రీసమప్రథమైకవచనాంతములే యని గుర్తింపవలెను. మిండ చేరొక్కము మిండలు మొ॥ దీనినిబట్టి చిన్నశబ్దముపైఁ దచ్ఛబ్దముతోఁ జిన్నదానియొక్క భావ మనురీతిని జెప్పుట సూరిమతము కా దని గుర్తింప వలయును.

మగఁటిమి యనుచో వఝులవారు 'మగ + ట్ + ఇమి' (వ్యా. సం.స.1273) అని చూపుటలో నచ్చుపొరపాటు గల దేమో. మగంటిమి యనియుఁ జూపుచు టకారమునకు ముం దఱసున్న చూపకుంట యెట్లు? 'మగాదిభ్యష్టిమిజాదయః' అని సూరి సూత్ర.లోఁ జెప్పినట్లు ఇట టిమిజ్ ప్రత్యయ మై 'ని'గాగమము లోపించిన దనఁదగు. ఇట్టియెడల సూరి'మగ టిమిని' సం.14సూత్రమునొద్దఁ జూపుట విచార్యము.

అగ్గలంపుఁదన మని సూరి యిట నుదాహరించుటను దిరస్కరించుచు వీరు [వ్యా.సం.స 1276,1266మొ॥] తనపరకత్వమున పుంపులును నుగాగమమును రా వని చెప్పుట కవిప్రయోగవిరుద్ధ మని సంధి.35సూత్రమువద్ద గుర్తించియున్నారము. ఇట నధర్వణకారికను సూరి పొరపాటుగా నర్థము చేసికొనె ననువఝులవారియభిప్రాయ మసంజస మని యచ్చోటితిక్కనాదుల ప్రయోగములే నిరూపించినవి.

బా.సా.పే. 'కోమలశబ్దంబుపై ఇకప్రత్యయము గలుగ'- ననుటను దిరస్కరించుచు వఝులవారు "సంస్కృతకోమలశబ్దముపై నాచ్ఛిక మగు ఇకప్రత్యయ మగుటయు నట నపదాదిస్వరసంధి వర్తించుటయు నసంభవములు" [వ్యా.సం.స.1274] అనుట విషమము. కోమలముయొక్కభావ మనుచో సంస్కృతసమముపైఁ బ్రత్యయ మైన దనవలె. ఆచ్ఛికతద్ధితము సంస్కృసమములపై నగుట యసంభవమా? 'నావెఁడు అనుప్రయోగ

మునుబట్టి నావ వైకృత మనుకొనరా దనియుఁ గటిబంటి యను రీతిగాఁ దత్సమంబులపైఁ దెలుఁగుప్రత్యయములు నిల్చుట క్వాచిత్కముగ లేకపోలే (వ్యా.సం.స.609) దని చెప్పిరే కదా.ఇది యట్టిద యన్న నిం దసంభవత్వ మేమి? అది గాకున్న కోపగాఁడు మొ॥

ఇట వీరు ప్రత్యయ మగుటనుగూర్చి చెప్పినఁ జాలెడుదానికినపదాది స్వరసంధి యగుటయు నసంభవ మనుట విశేషము. ప్రత్యయము వచ్చు నంతవఱ కంగీకరించిన నిఁక సంధి యగుటలో బాధ లేదు. అపదాదిస్వర పరకత్వమున సంస్కృతీయస్వరమునకు సంధి యగుటలో బాధ లేదు గదా. అట సూరి 'అర్థ + ఇంచు - అర్థించు, నిర్జి + ఇంచు - నిర్జించు' అని యుదా హరించియే యుండెను. కావున నీపక్షము కేవల మసంభవ మనరాదు. వే తే దేని గారణము చూపవలె.

ప్రౌఢ. పేర్కొన్నాయఁకరము(తద్ధి.12)ఒంటి, (తద్ధి.15)యను వానిని వఝులవా రిటనే మగఁటిమ్యాదులలోఁ జేర్చుట యుచితమె యనఁ దగును. ఇందు లాఘవమును గలదు. ప్రౌఢ. స్పష్టము చేసె.

స్వార్థికములు :

బాల.తద్ధి.9,10సూత్రము లట్ల గ్రహించిరి. (ఉ.9,10సూ) మెలఁత యనుచో "మెలుఁత అనఁదగును' (ఉ.303)అనుటలో సూరి మెల్త యని చూపుట పొరపా టని తలఁపరాదు.దానిని వీరును బేర్కొనిరి.చిఱుతాదులలో మెలఁతశబ్దముతోపాటు 'మెలుఁత' యనుశబ్దమును గల దనియే వఝులవారి యుద్దేశ్యము. 'మెలఁతుక మెలుఁ తుక' యని వ్యా.సం.స.(1276)లో వీ రీరెండింటిని జూపిరి. కావున నిట వివరణమున 'మెలుఁతి' యనునదియుఁ జూపిన సరిపోయెడిది. 'మెలుఁత' యనఁదగు' ననుట వలన నపార్థమున కవకాశము గల్గినది.

ఇటఁ బ్రౌఢ.లోనిస్వార్థికములు చూపిరి. (ఉ.తద్ధి.12-26)

బాల.తద్ధి.11,12సూత్రము లట్ల గ్రహించిరి. (ఉ.17,18సూ)

"కాగాప్రత్యయాంతములకుఁ బుంలింగసమత్వముచేతనె డు జ్ఞగు' (ఉ.30.4) ననిరి. కాప్రత్యయాంతము మగాదులలోని దనుసూరిమత ముచి తముగాఁ దోఁపకున్నది.కాన బుంలింగసమత్వముచేతనెడు జ్ఞగు ననువర్ఖుల వారివివరణము సమంజసమే.

కాని సూరి 'కాప్రత్యయాంత' మనఁగా వీరు'కాగాప్రత్యయాంతము' లని 'గా'వర్ణము నధికముగాఁ జూపుట సమంజసము గాదు. 'కాఁడుర్గాడుఁ' అని వి.వి. కా,గాప్రత్యయములుగా వీనిని భిన్నములుగాఁ జెప్పినను వీ రిట సూరికివలెనె కాకత్తియలకకారమునకు గకారము చెప్పి 'గా' యనురూప మును సాధించిరి. కావున 'గా'యన్నది 'కా'కంటె వే అగుప్రత్యయము గాదు గదా. కాన నిట వివరణమున నైనను భిన్నముగాఁ జూపుట సరి కాదు. కాప్రత్యయాంతమున కని చెప్పినను అందగా- ఇత్యాదులకును బుం లింగసమత్వమువలన డుజ్జు రాకపోదు గదా.

"కాఁడుర్గాఁడుర్భవేదీఁడుఃఅసునధర్వణవచనముచొప్పున గత్వము లే దనఁజాలము గాని యట్టిగకారమునకుఁ బ్రాసాదిగతప్రయోగము దొరకలేదు' (ఉ.304)దీనినిబట్టి యధర్వణుఁడు చెప్పఁబట్టి యంగీకరించిరి గాని కానిచోఁ 'ప్రాసాదిగతప్రయోగములు లేమింజేసి యితరస్థలములం దున్నగత్వము కవిప్రయుక్తము గా దనియు[ముద్రణసంస్కృర్తలె యట్లు నిల్పి రనియు] కవు లట్టిచో నందకాఁ డనురీతిగనె ప్రయోగించి రనియు నిర్ణయించి చెప్పెడి వా రనవచ్చును. [వ్యా.సం.స.1287] 'కత్తియ నధర్వణుఁడు చెప్పలేదు. అయ్యు 'గాఁడు'అనుదానిసామాన్యమున నేని కత్తియలోను గత్వమును వర్ఖులవా రంగీకరించు టుచితముగ నున్నది.

అన్న మీతండ్రి కోపగాఁ డౌనొ కాఁడొ [కాశీ.4.60] మున్నగు ప్రయోగములనుబట్టి యీకాకత్తియవర్ణము లరుదుగా సంస్కృతశబ్దముల మీఁద నిల్పుటయుఁ గల దని కొందఱయాశయము. ఇట్టియెడల కోపకుండు

అనునది కవిప్రయుక్తపాఠ మనుట యుక్తము"- (ఉ.305) ఇట్లు కవిప్రయోగములను దిద్ది యవియే కవిప్రయుక్తము లనుటకంటె నవ్వాని నట్లె విశిష్టస్థలములుగ నేని గుర్తించుట యుచితము.

'సంస్కృతశబ్దముల మీఁద నిల్చు' ననువఝులవారివచనమున నభిప్రాయ మస్పష్టము. 'కోప' అనుసంస్కృతశబ్దముపై 'కా' తెలుఁగు ప్రత్యయ మగుటలేదు. అందము + కా ఇత్యాదులవలె కోపము గలవాఁ డనునర్థమున కోపముశబ్దముపై కాప్రత్యయ మయి కోపము + కా అని యుండఁగా విభక్తి లోపించి కోపకా- అని యగును. ఇట 'కోప' యనుదానిపైనె కాప్రత్యయము నిల్చియున్నను ములోపముచేఁ గోప శబ్దము సంస్కృతసమ మనుట యుచితము గదా. బహుశః పై వివఝులవారి యభిప్రాయ మదియ యగు నేమో.

వ్యా.సం.స.లో కోపకాఁడు, కోపకత్తె యనువానికిఁ బ్రయోగములు చూపి కవిప్రయుక్తము లనుచు నవ్వాని నింకొకతీరుగా నూహించియుఁ బిదప 'కాని తిక్కయజ్వయె తత్సమముపై 'కా'ప్రత్యయమును బ్రయోగించియున్నాఁడు. ఆమిషము గాలకాని కెట్లట్ల (అను.5.256) (వ్యా.సం. స.1283) ఇట్లనుచునే పిదప నిది యాచ్ఛిక మనిరి.

గాలవమువిషయమునను నిట్లె సూ.ని.అభిప్రాయమును బరామర్శించుచు పాం.లో 'గాలము'ను బ్రత్యాఖ్యానించుచు "ఆమిషము గాలకాని కెట్లు (అను.5.256) అనుచో "సోమయాజిప్రయోగములోని 'గాలకాఁడు' అనుచోట కాప్రత్యయము తత్సమములపై నైతము నిల్చు నన్నపక్షము చెప్పునవ్వాని కాచ్ఛికత్వము నంగీకరింపకతీర దనరాదు కదా -- పయి సందర్భమును బట్టి 'గాల' యనుధాతు వాచ్ఛికము లగునంగలాదులలోఁ బఠించుట సరి కా దని తోఁచుచున్నది' (వ్యా.సం.స. 1554,5 మొ॥)యనిరి.

గాలవమువిషయము పిదపఁ జూతము. వీరివివరణముచెప్పున ఇటఁ

దిక్కున 'గాలకాఁడు' అనుచోఁ దత్సమముపై 'కా' ప్రత్యయము చేసె నని యుఁ బేర్కొనుట స్పష్టమె కదా. ఇట్లంగీకరించుచునే కోపగాఁ డిత్యాదులఁ బఠాంతరములను గల్పింప నేల? వ్యా.సం.స. లోఁ దామె యంగీకరించియు నిటఁ దత్సమములపై నగుట కొందఱయాశయ మనుటయు విశేషమె. అయిన సంస్కృతముపై నిల్చు నని కొందఱయాశయము కాఁగాఁ దత్సమములపై నిల్చు నని వీరిమతమా? అయిన వీరిమతమె యుచితము.

గాలకాఁడనుచో వఝలవారిసమన్వయము తత్సమముపై నివి యగు ననుటవఱకు గ్రహింపఁదగు కాని గాలకాఁ డనుచో కాప్రత్యయము తత్సమముపై నైన దనుట సరి కాదు. గాల మాచ్ఛికము కా దనియుఁ దత్సమమె యనియు వీరు పేర్కొనిరి. అయ్యు నాచ్ఛికగాలశబ్దము నంగీకరింపవలయు.

'గాలము' అనుపాం. ప్రయోగమున ఇది యేతాదులవంటిది గా దనియు, 'గాలము' అని భగణముతో నున్నను సీసపద్యమున గణభంగము లే దనిరి. ఛందోనియమానుసారముగా నైనను గవిప్రయోగములను దిద్దఁదలఁచుటయె సరి కాదు. ఇంక సూరి యేతాదులలో 'గాలము' శబ్దమును జేర్చియే యున్నాఁడు. వఝలవారును దమయాగ్రంథమున 'గాలాము అని' (ఉ.175) దీర్ఘము వచ్చినరూపమును జూపి యిది యేతాదులలోనిదిగా నంగీకరించియే యున్నారు. ఇటనే యేమి? తత్సమ మని చెప్పినవ్యా.సం.స.లోనె గాలము ఏతాదులలోనిదిగాఁ జూపియే (1766) యుండిరి. వాలారుగోరు మేల్గాలాము నేసె- పాండు. (వ్యా.సం.స.1766) అని సూ.ని.నుండి చూపిరి. ఇంకను పాండు.ప్రయోగమునే దీర్ఘ మయినందులకుఁ బ్రమాణముగాఁ జూపి యదే పద్యమున దీర్ఘమధ్య మగుపాఠము నంగీకరించిరి. కాఁగా నీదీర్ఘముంబట్టియు నిది యాచ్ఛికమే యని యంగీకరింపవలసియేయుండుట స్పష్టము. కావున "గాలము అనుశబ్దమును గాని గాలించు అనుధాతువును గాని వైకృత మనుట కవకాశము లేకున్నది. ఇంక వానిని దత్సమము లనియే చెప్పక

తీరకున్నది' (వ్యా.సం.న.1554) అనుట యసమంజసము గదా.

కాఁగా గాలించు అనునదియు నాచ్ఛికధాతువే యనియు నాచ్ఛికము లవునంగలాదులలో "గాల" చేర్చుట యుచితమే యనియు గుర్తింపవలెను. గాలించు (బియ్యమును) (ఉ.355)

అది య ట్లుండఁగా "గాలించు" అనుధాతువునకు నీగాలము అనుశబ్దమునకు నెట్టిసంబంధమును లే దని గుర్తింపవలె. "గాలము"నుండి యేర్పడినచో నాయర్థము గాలించుధాతువున కుండవలయును. కరుణించు పయనించు ఇత్యాదు లిట్టివె కదా. అట్టియెడ నియ్యది నామధాతు వగును. సూరి యంగలాదు లన్నది యాచ్ఛికధాతువులనుగూర్చి గాని నామము(ధాతువు)లను గూర్చి కాదు. నామంబుల కించుగాగమము జ్ఞాపకసిద్ధ మని గదా సూరి క్రియా.65సూత్రమున, జెప్పియున్నది. కావున నంగలాదులలోని"గాల" శబ్దము "గాలము"కంటె భిన్నము. ఇది ధాతువు. అంగల, అడక, అరగ ఇత్యాదిగా నిటఁ జూపిన వన్నియు ధాతువులే. స్వంతములు లేవు గదా. ఒకవేళ వఝలవారు చెప్పినట్లు "గాలము" అన్నది తత్సమమె యైనను నంగలాదులలో గాలశబ్దము(ధాతువు)చేర్చుట విరుద్ధము గా దని స్పష్టము. తత్సమ మన్న "గాలము" ధాతువు గాదు గదా. అంగలాదులలోని గాల ధాతువు. తద్భిన్నము. (ఉ.355)

"గాలకాని" అనుతిక్కనప్రయోగమున వీరు తత్సమముపై 'కా' ప్రత్యయ మున్న దనరాదు. అయ్యునట్టిప్రయోగములు ప్రసిద్ధములు లేక పోలేదు.

విటకత్తెలయల్కలు (హం.4.150)అరజ్జులాని (ద్రోణ.4.248) మహామాయలాఁడు (హరి.ద్వి.1854) రజ్జులానికి(కర్ణ.2.96)అయతికాఁడు (శాం.2.363)

బాల.తద్ధి.13,14సూత్రములట్లగ్రహించిరి. (ఉ.19,20సూ.)

కాప్రత్యయాంతము లైనను దిర్యక్కులకుఁ బుంలింగసమత్వము వలన డుజ్జు రాదు. ఇవి యమహత్తులు గదా. కావున వీనికిఁ బుంలింగ సమత్వమె లే దనఁదగును. వీనిని గయిరాదులలోఁ జేర్చి డుజ్జును సాధించు కొనవలెను. వఝులవా రిట నట్లు చెప్పకున్నను "ఏకార్థకాద్యమహత్తులలో (ఇవే సూరిపేర్కొన్నకయిరాదులు)కొమ్మకాఁడు అనుదానిం జూపుటనుబట్టి వారియభిప్రాయము నదియే యని చెప్పఁదగు.

ఈ :

బాల.తద్ధి, 15, 16, సూత్రము లట్లగ్రహించిరి. (ఉ.2122సూ)

ఈప్రత్యయాంతములకు మగాదిత్వముచే డు జ్జవు ననియె సూరి. "పుంలింగసమత్వముచేతనె డు జ్జగు" (ఉ.306) ననువఝులవారియభిప్రాయమె యుచితము. ఇయ్యవి మహత్తు లవుటచేఁ బుంలింగసమత్వముచేతనె డుజ్జు సిద్ధించుచుండఁగా నందుకయి వీనిని మగాదులలోఁ జేర్పవలసినయవసరము గానరాదు.

"వీనికి మత్వర్థీయేతరప్రత్యయములు నగు" అటమటకాఁడు-- (ఉ.306) అనువీరివివరణ ముచితమ. మత్వర్థీయేతరప్రత్యయము లనఁగా మత్వర్థీయము లగునితరప్రత్యయములు. మత్వర్థీయములకంటె నితరము లైనప్రత్యయము లనుకొనరాదు. తద్ధి.2.సూ.చే విశేషవిధి యగుతద్ధి.15 సూత్రము సామాన్యవిధి యగుతద్ధి.11సూత్రమును విభాషను బాధింపఁగా నిట్టిద్వైరూప్యము సిద్ధించు. గణద్వయపాఠమువలనఁ గొన్నింటికి. అటమటాదిత్వముచే సుంకీఁడు, జాలాదిత్వముచే సుంకరి.

అం_ఇ :

బాల.తద్ధి.17.సూత్ర మట్ల గ్రహించిరి. (ఉ.23.సూ.)

"అరిప్రత్యయాంతములు స్త్రీసమములు గానఁ బ్రయోగానుసారముగా మహన్మహతీవాచకత్వము వీనికిఁ గలదు." [ఉ.306] అనఁగా మహత్త్వ

మునను మహతీత్వమునను రూప మొకేతీరున నుండు నని వీరియుద్దేశ్యము గావలెను. మహన్మహతీవాచకము లగుటకు స్త్రీసమత్వము నిమిత్తము గానేరదు గదా.

చదువుకలది, లేదా చదువుకలవాఁడు అనురీతిగా స్త్రీత్వమునను, పుంస్త్వమునను రెండింట నీసూత్రముచే అరిప్రత్యయ మగు నని చెప్పుట సరిగా నుండును.

ఇటనే వీరు పూజ-పూజారి, పూజరి, సొన్నము సొన్నరి' అనియుఁ జూపిరి. దీర్ఘము నూహింపవలయును. ప్రౌఢ.తద్ధి.లక్షణమును సంస్కరించి చూపవలసినది. ప్రౌఢ. సొన్నారి యనియె చెప్ప వీరు సొన్నరి యనియుఁ జూపిరి. వ్యా.సం.స.లో దీనికిని దీర్ఘము వికల్ప మనినజాడ లేదు. ఇటఁ బ్రత్యేక మైనయాధారమును జూపలేదు. సొన్నారి యనియ చూపఁదగుఁ గదా.

'జూదరికత్తె జూదకత్తె జూజగాఁడు జూజకత్తె సిగ్గరికత్తె ఇత్యాది ప్రయోగములును గలవు.' (ఉ.307) జూదగాఁడు జూదకత్తె యన్నవి తద్ధి.11.చే సిద్ధించునవే. (ప్రకీ.21) జూదరికత్తె యన్నవి తద్ధి.13సూ.చే సాధ్యములు. (కల్లరీఁడు-తద్ధి.16)

బాల.తద్ధి.18.సూత్ర మట్ల గ్రహించిరి. (ఉ.24.సూ.)

త :

'తవర్ణకంబు కులవాచకంబునకు స్త్రీ వాచ్యంబగునపుడు మతుబర్థంబు నం దగు' (19) ననుసూరిలక్షణమును సవరించి యిట్లు పేర్కొనిరి. "కుల వాచకములు మహద్వాచకములు నగు. బోయప్రభృతిశబ్దములపై ని వానిస్త్రీ అనునర్థమున తప్రత్యయ మవును" [తద్ధి.26]

సూరిసూత్రమందలిదోషము నిట్లు చెప్పిరి. "చాకి బోయ ప్రభృతులు కేవలకులవాచకములు కావు. -మదావివేకిన్ చాకిన్-- చాకి అనఁగా నిట రజకుఁడు. అట్లే బోయ--" [ఉ.308) కావున నియ్యవి మహత్తులు నగుట స్పష్టము.

"ఇత్యాదులు కులవాచకంబులు" అని సూరి పేర్కొనుటవలనబోయవాఁ డనురీతిగా మహత్తగుబోయశబ్దము నిట గ్రహింపరా దనవలె. ఇట్లితరములు. కాఁగాఁ గులవాచకములను మాత్రమె యిట గ్రహింపవలె నని సూరిమతము స్పష్టమే.

'ఇయ్యవి కులవాచకంబు' లనుటచే నివి కులమాత్రవాచకము లని సూరి తలఁచినట్లు భావించి వరుఁలవారు మహత్తులునయియుంటను సూత్రించియుందురు. ఇయ్యవి కులవాచకములు మాత్రమె యగు నని సూరి తలఁచె ననరాదు. మగాదులలోఁ జేర్చి మహత్తుగాఁ జూపిన వ్రేశబ్ద మిందును సూరి చేర్చెను. ఇది కేవలము కులవాచకమె యగు నని సూరి తలఁచె నన్న మహత్తు లగుమగాదులలో దీనిని జేర్చుట విరుద్ధము కాదా?

'కులవాచకంబులు' అని ప్రత్యేకముగాఁ బేర్కొనుటనుబట్టియు నీ 'త'వర్ణకము వచ్చుసందర్భమున కులమాత్రవాచకములే కాని మహత్తులుగా వని సూరిమతమును గ్రహింపవలయును. సూరిలక్షణము నపుడ సమన్వయించును. 'స్త్రీ వాచ్యం బగునపుడు' అని గదా సూరి చెప్పునది. మహత్తయినచో స్త్రీ వాచ్య మగుట యెట్లు సంభవించును? బోయ, మహతియయిన బోయత, మహతీత్వమున మహత్త్వ మసంభవము.

వీరు దమసూత్రమున 'కులవాచకములు మహద్వాచకములు నగు' ననిరి. కులవాచకము లన్న సూరిమతమును దిరస్కరింపఁదలఁచినవలనఁదప్ప నీయంశము సూత్రముగాఁ జెప్పవలసినది కాదు, అర్థమునుబట్టి మహత్తో మహతియో యవును, మహదమహత్తులు చెప్పఁబడఁగా మఱల నీశబ్దము మహత్తు లేదా యమహత్తు అనురీతి వేఱుగా సూత్రింప నవసర మేమి?

సూరియభిప్రాయమున దోషము లేమి పైని స్పష్టము. ఇంక నిట వీరిసూత్రమున 'మహద్వాచకములును' అనుచోటిచార్థకనుశబ్దముచే నియ్యవి కులవాచకములు మాత్రమె కాక మహత్తులు గూడ నగు నని యర్థము. చాకి బోయ ప్రభృతులు కేవలకులవాచకములు కావు" (ఉ.308) అనుటలో వఝులవారియభిప్రాయ మిదియే యగు. అనఁగా మహత్తులు గాని(కేవల) కులవాచకములు లే వన్నమాట. కావున నుశబ్దమునకుఁ గులవాచకములు మహత్తు లగుటతోపాటు కాకుండుటయుఁ గల దనురీతిగా నర్థము చేయుటకు వీలు లే దన్నమాట.

శ.ర. కొఱవ, వానె, సాలెశబ్దములను గేవలము కులమాత్రవాచకములుగాఁ(మహతీతరామహత్తు) జూపినది. వీరు 'కొఱవ బోయ మున్నగు నవియును కొఱవవాఁడు బోయవాఁడు మున్నగునవి పురుషులకును వాచకములె' (వ్యా.సం.స.1300) అనిరి. కొఱవశబ్దము పురుషవాచకమగుట, శ.ర. కాని సూ.ని. కాని పేర్కొనలేదు. వీరు నుదాహరింపలేదు. కాఁగాఁ గులవాచకములు నియతముగా మహత్తు లగు నని నిర్ణయింపరా దని స్పష్టము.

సూరిమతము ననుసరించి యయ్యవి మహత్తు లెప్పుడు గా వనరాదు. కులమాత్రవాచకము లయినపుడె తవర్ణక మగు నని సూరిమతము. అది యుచితము. అట్లు గా దని వీరు 'వానియొక్క స్త్రీ' యనునర్థమునఁ జెప్పఁ దలఁచిరి. ఆపక్షమున నైనను నీయవి మహత్తు లగుటను వేఱుగా సూత్రింప నవసరము లేదు. బోయప్రభృతిశబ్దములు మహత్తులు గానిచే వానిస్త్రీ యనునర్థ మెట్లు గుదురును?

మొత్తముపై వఝులవా రేపక్షము ననుసరించినను కులవాచకముల మహత్త్వమును సూత్రించుట యనవసర మనియుఁ గొండొకచో ననర్థకము (కొఱవ మొ॥) ననియుఁ జెప్పవచ్చును.

తమసూత్రమునఁ బిదప వీరు 'వానిస్త్రీ' యనునర్థమున తప్రత్య

యము వచ్చు ననుట యిం కొకసవరణము. సం.లోనె "తత్తజ్జాతిపురుష వాచకముకంటెఁ బరముగ తప్రత్యయము వచ్చు ననుట యుక్తము. చాకి యొక్క-చాకలవానియొక్క స్త్రీ-త- చాకిత. (వ్యా.సం.స.1300) అనిరి.

కులవాచకము లెప్పుడును మహత్తులే యగు నని భావించుట మూల మున వీరు 'వానిస్త్రీ' యనునర్థమును జెప్పుకొనిరా యని సందేహము. 'బోయత' యనుచో సూరిమతమున బోయజాతికిఁ జెందినస్త్రీ యనియర్థము. వీరిమతమున బోయవానిస్త్రీ యని యర్థము. కోశములు సూరి నిరూపించిన యర్థమునే ప్రదర్శించినవి.

'వ్రేతలు గోపకులు రండీ' (సూ.ని) అనుచో వ్రేత లనఁగా గొల్ల కులమునకుఁ జెందినస్త్రీలు, (గోపకులు=పురుషులు) అనునర్థమె సముచితము గాని గొల్లవానిస్త్రీలు అనునర్థ ముచితమా? వివాహితలైన 'వానిస్త్రీ'లనఁగా బెండ్లము లనియుఁ గాకున్నఁ గూఁతు లనియుఁ జెప్పవలె నేమో. సూరి చేసినయర్థమె సముచిత మని స్పష్టము గదా.

కొలవ, వానె, మున్నగునవి మహత్తులుగాఁ గాన్పింపవు. అయ్యవి కేవలము కులవాచకములె. అట్టియెడల 'వానిస్త్రీ' యనునర్థము వివక్షించు టయే యట నసంభవము. ఆజాతి కలిగినస్త్రీ యనువిధముగా సూరి చెప్పిన మతుబర్థమె పొసఁగును.

'కొలవత వానెత అనుశబ్దములు శ.ర. నుదాహరింపఁబడెనే కాని వానికిఁ బ్రయోగములు చూపఁబడలేదు' (వ్యా.సం.స.1301) అయ్యు వీరును సూరివలె ఉ.లో వానెత చూపిరి. (ఉ.308)

శబ్దస్వరూపమునను భేదము గలదు. 'వానిస్త్రీ' యనునర్థమును వివక్షించినపుడు తవర్ణకము షష్ఠ్యంతము లగుబోయప్రభృతిశబ్దములపైఁ జేరవలయును. వ్రేనియొక్క స్త్రీ యనుచో వీరిపక్షము ననుసరించి షష్ఠికి ద్వితీయాతుల్యతయైన దన్నను 'వ్రేనిత' యని కావలె. వ్రేత యగు

యొక్క [గల]వాఁడు వగ + వాఁడు వగ + ఆఁడు 'వగాఁడు' అని కావలదా? ఇట్లె వన్నె + వాఁడు వన్నాఁడు ఇత్యాదిగాఁ గాదా? అయిన వన్నెయాఁడు అని యగును.

ఏకవచనముపై వకారము లోపింపదా? పూనికాఁడు (ఉ.305) అనునది వీర చూపిరి కదా?

అన లీతచ్ఛబ్దవకార మెట్లు లోపించినది? 'తచ్ఛబ్దవస్య లోపస్స్యాత్ దధాతోః' అని చెప్పినది. వి.వి.(వ్యా.సం.స.1305) ఆఁడు 'స్త్వన్యథా మతః స్త్రియామాఁడిర్బహుత్వే స్యాత్' అని సూరికి ముందే 'యధర్వణుఁడు' 'ఆ'ప్రత్యయమును మతుబర్థకముగా విధించెను. (వ్యా.సం.స.1281) ఇట సూరి యధర్వణసమ్మతి ననుసరించి కాక వికృతివివేకవాసనచే సూత్రించె ననవలె నేమో. మొత్తముపై వీరిప్రక్రియ నన్నయాధర్వణీయ (అధర్వణుఁడు చెప్పిన నన్నయ చెప్పి నట్లే యని వీరిమతము.) సమ్మతికి విరుద్ధము. అట్లయయిన వి.వి. ఆప్రత్యయమును విధించుట వ్యర్థము గదా. సూరిలక్షణమువలె నదియుఁ దొలఁగింపవలసినదే యగును.

తచ్ఛబ్దవకారమునకు వీ రేలక్షణముచే లోపము చేయుదురు? సూరి ఉన్నకలనవర్ణకములపై మాత్రమె యిట్టిలోపమును జెప్పెను. అందుకె వీరు తమసమా.83సూ.చే నగు ననిరి. కాని వీరు చెప్పుకొన్నయా సూత్రముచేఁ గూడ నీలోపము రానేరదు. అది వీరు గుర్తించినట్లు లేదు. ఏ లన నాసూత్రమున వీరు తచ్ఛబ్దవకారలోపమును, ఉన్నకలనవర్ణములపై మాత్రమె సూరివలెనె చెప్పిరి. అట్టిఇట్టిఎట్టిఅనువానిపై 'వా'లోపమును, కొఱకుప్రభృతిపరకతలో నమహత్తచ్ఛబ్దలోపము, తనపరకతలోఁ దచ్ఛబ్దలోపమును జెప్పిరి. ఆభాసబహువ్రీహులలోఁ దచ్ఛబ్దవకారలోపమును వారు చెప్పలేదు. (పట్టుపుట్టమువాఁడు మొ॥) మఱి యాసూత్రముచే వగల+వాఁడు అనుచోఁ దచ్ఛబ్దవకారము లోపించు టెట్లు?

ఇటఁ దచ్ఛబ్దవకారము లోపించు నని వేఱుగా సూత్రింపవలెను. దానికంటె 'ఆ'ప్రత్యయ మగు ననుటుచితము గాదా?

అధర్వణుఁడే కాక కేతనయును 'ఆఁడును నీఁడును గత్తెయుఁ గాఁ దనుచో'- నని (ఆం.భా.భూ.)'ఆ' మతుబర్థకముగాఁ జెప్పెను.

తచ్ఛబ్దవకారము లోపించిన వచ్చుచున్నాఁడు ఇత్యాదులలో ద్వితీయాదులలో వచ్చుచున్నానిని, వచ్చుచున్నారిని అనురీతిరూపము లప్రసిద్ధములు. ఉన్న వేమో వెదుకవలె. అట్టియెడల నిట మాత్రము వగలానిని, వగలానికి ఇత్యాదిగా రూపములు ప్రసిద్ధములే. వీరే సమా.9.సూత్రము చొప్పున--- ప్రకృతసూత్రము (క్రియా.117)చే వాఁడు వాడు శబ్దముల మొదటిహల్లు లోపించి (వ్యా.సం.స.805) అనిరి. (అది విచార్యము.)

తచ్ఛబ్దవకారము లోపింపనివగలవాఁ డనురీతివియునిట నప్రసిద్ధములె యగుట గుర్తింపవలెను.

కాఁగా బహువచనాంతములపై మాత్రమె యుండుటంబట్టియు, వీనికి ద్వితీయాద్యంతరూపములు ప్రసిద్ధము లగుటంబట్టియు, వగలవా, డనురీతివియు వగలాఁ డనురీతివానివలెఁ గానరాకుండుటనుబట్టియు నిటఁ దచ్ఛబ్దవకారలోప మనుట సరి కా దనియుఁ బ్రాచీనార్వాచీనలాక్షణికులు పేర్కొన్నట్లుగా 'ఆ'అనుమతుబర్థకతద్ధితప్రత్యయమె యయినట్లుగా నంగీకరించుట సమంజసము.

కావున వి.వి. చెప్పినయీవిధానమును లక్ష్యానుగుణముగా సూరి గ్రహించి చెప్పుట యుక్తమే. వఝులవారు దీనిని దొలఁగించుట సరి కాదు.

కాఁగా మాయలాఁడు (మహామాయలాఁడు హరి.ద్వి.1.1854) రజ్జులాఁడు (అర.6.63) అనురీతిగా నిది తత్సమములపై నగుటయు గుర్తింపఁదగును.

బాల.తద్ధి.24,25,26.సూత్రము లట్లు గ్రహించిరి (ఉ.29,30,31).

మతుబర్థంబునందు ఇఁడి అని సంధి వేఱు చేయుట యనవసరము. ఇట్లే ఉ.30.సూ.

నావెఁడు మద్దసంబు గొని (వ్యా.సం.స.609)

ఇట విశేషము. 'విభాగమందలిపరిమాణార్థమునఁ గొన్నిట ఏసి వర్ణక మవును. నాలుగేసి గంపెఁడేసి -అంతలు నేసి గోరంత- అంతఇంత ఇత్యాదులు తద్ధితప్రత్యయములు గావు. అవి ప్రత్యేకశబ్దములె. (ఉ.310) అంతలు అనుచో 'లు' అనునదియుఁ దద్ధితము గా దనియె వీరియభిప్రాయ ము నెన్నఁదగు. [వ్యా.సం.స.1308)

అంత, ఇంత ఇత్యాదులు ప్రత్యేకపదము లనియు 'ఏసి' ప్రత్యయ మనుట విశేషము. దీనికి మానార్థాచ్చేసిరత్రస్యా త్తనువి.వి.వచనము మూల మనఁదగు. పై కారికార్థము గ్రంథాంతరమున స్పష్ట మగును.

గంపెఁడేసి యనుచో ఎఁడు, ఏసి అనుప్రత్యయములు రెం డైన వన్నమాట. ఇటఁ బరిమాణార్థమున 'ఎఁడు'ప్రత్యయము కాఁగా దానిపై విభాగార్థమున ఏసిపదము ప్రయుక్త మైన దనుట లెస్స.

'ఏసి' అనునది యవ్యయముగాఁ గోశములు పేర్కొన్నవి. ఇది యేన్యాదులవలె వాక్యమునఁ బ్రయోగమునందుఁ గ్రమాపేక్ష కల దని చెప్పఁదగును.

"ఎఁడుప్రత్యయాంతము లౌపవిభక్తికవర్ణములతో వ్యస్తముగా వాడఁబడును. బారెంట, మూరెంటన్ [బసవ.4.557]అడుగెంటనె[పాండు. 1.114]పదాదిహ్రస్వముమీఁదవలెనె యిందును నిండుసున్న మాత్రమె. [సంధి.22] బారెటన్, మూరెటన్ అని యుండరాదు." [ఉ.310] [వ్యా. సం.స.1309] వీరియీవివరణమునకుఁ బ్రయోజన మెఁడుప్రత్యయాంతము లౌప. లని చెప్పుటయె యనఁదగును. వ్యస్తతను బ్రస్తావించుటవలన నితర

తద్ధితాంతములు వ్యస్తముగాఁ బ్రయోగింపఁబడ వని యర్థము చేసికొన రాదు. ఎఁడుప్రత్యయాంతములు స్త్రీసమములు గావున అశ బారెఁడు అను రీతిగాను బ్రయోగింపఁబడును. బారెంటన్, మూరెంటన్ అనుచో సంధి.22 (అఁటయిఁక-) సూత్రమువలన ఖండబిందువు లే దనుట సరి కాదు. బారెఁడు అనుచో ఖండము నుడితొలిహ్రస్వముపై లేదు. ఉండదు. అపద మగునీప్రత్యయము స్వతంత్రముగాఁ బ్రయోగింపఁబడదు గదా. నుడితొలి హ్రస్వ మనఁ బదాదిహ్రస్వ మని వారు నట (సంధి.22)వివరించియే యుండిరి.

అయినను మూరెట ననుచోనే నిషేధింపఁబడు టేమి? 'మూరెఁడు' అనుచో మాత్రము ఖండ మె ట్లున్నది. మూరెఁడు అనుచో నున్న ఖండము మూరెఁట ననుచో నుండుటకు మాత్ర మాసూత్రము విరోధించునా? వీరివివరణము విరుద్ధ మని 'మూరెఁడు' అనురూపమె నిరూపించును.

మూరెఁట, బారెఁట ననుచో ఖండ ముండును. (మూరెఁడు బారెఁడు అనుచోవలెనె) దానికి సం.14సూత్రముచే నిండుసున్న వచ్చినపుడు మూరెంట, బారెంట నని యగును. మూఁటికి, నిత్యాఘలండువలె మూరెఁట నమరీతి నిట ఖండ ముండుట లక్షణవిరుద్ధము గానేరదు.

ఇంక నిట వీరు 'బారెటన్ మూరెటన్' అని యుండరా దనిరి. వీరిమతము ననుసరించి యిదియు నసంగతమే. వీరే వ్యాఖ్యానించినట్లు సంధి.22సూ.చే ఖండబిందు వుండుటకు వీలులే కున్న నాఖండము లేకుండ బారెట మూరెట నని యుండవచ్చునే కదా. వేసఁగి- వేసవి యనుమొద లగుచో ని ట్లుండుట లేదా? ఖండబిందు వుండరా దనుచో బారెఁటన్ అను రూపము లుండరా దనవచ్చు. కాని ఖండము లేనిరూపములు నుండ వను టెట్లు?

కంటికి మంటికి ననుతీరుగా బారెంట మూరెంట నని మాత్రమె

యన్నవి తద్ధితాంతముల యనవలెఁ గదా. ఇట నౌపవిభక్తిక మెట్లు నిల్చినవి? (వ్యా.సం.స.1312) మోఁకాలియొక్క యనుషష్ఠ్యంతముపై నైన నదకతప్పదు గదా. మోఁకాలుపరిమాణముగాఁ గలది యనుచోఁ [మానెఁడు రీతిగాఁ] ప్రథమాంతముపై నిల్చి 'మోఁకాలుకొలఁది' యని వీరు చూపవలె. మోఁకాలికొలఁది యనుటచేతనె యిది [పరిమాణమాత్రవాచకము గాదనియు] షష్ఠ్యంతముపై నగు ననవలె. కుత్తుకబంటి [స్త్రీ.2.8]కుచంబులబంటి [భాగ.10.పూ.1099] కార.19.సూ.చే తనప్రత్యయపరకతయంద మాత్రమె షష్ఠికి ద్వితీయాతుల్యత చెప్పిరి. కావున నీబంటికొలఁదిప్రత్యయములు పర మగుచో నాకార్యము లేదు. మోఁకాలిబంటి యని యగుట యెట్లు? వ్యస్తతలో యొక్కలోప మెట్లును సాధారణమె. కావున నిట లోపించిన దనవలె. తనపరకత్వమున ద్వితీయాతుల్యత యగుటకును బంటికొలఁదిపరకత్వమున మాత్రము వ్యస్తస్థితియందువలె లోపించుటకును భేద మేమి? వీరిప్రక్రియ యొకక్రమములోఁ గానరాదు.

మానార్థమునకు దఘ్నార్థకబంటికి [కొలఁది] భేద మిటను స్పష్టమె కుచములబంటి యనుచో కుచములయంత పరిమాణ మని యర్థము కాదు గదా. కుచములవఱకు, కటివఱకు ననురీతి నర్థమునుబట్టియుఁ బూర్వశబ్దము షష్ఠ్యంతమె యైయుండవలె. తెలుఁగున షష్ఠ్యంతముపై నవుటయు నిచటి విశేషము.

ఇఁక నీయవి షష్ఠీసమాసములవంటివి గాఁ దలఁచిన వీరు ముక్కుయొక్క బంటి- ముక్కునబంటి యనురీతి నవర్ణము నాగమముగాఁ[ప్రౌఢ. సమా.1] జెప్పక ప్రత్యయ మనుట యేలో, ఇది కొలఁదిపరకత్వమునఁ గానరాదు. దీనిని సూరి పేర్కొనలేదు. 'తతః పూర్వత్ర నః క్వచిత్'అని వి.వి.

ఈప్రత్యయ[బంటి]పరకత్వమునవర్ణమునుతెప్పినది.వి.వి.లోనీ'నవర్ణము' ప్రత్యయ మన్నచో బంటి షష్ఠీసమాసోత్తరపద మనుట యొప్పదు. వి.వి. మార్గ ముచితము.

ఇయ్యవి ప్రత్యేకపదములు గనుకనె షష్ఠీసమాసములుగాఁ దత్సమ ములపైఁ గూడ నిల్చుచున్న వనిరి. ప్రౌఢ.తద్ధి.17.సూ. సరి కా దని కటి బంటి యనుచో నిది తద్ధితప్రత్యయమె కా దనిరి. [వ్యా.సం.స.1312] కొలఁది యట్లు కావచ్చును. కాని'బంటి' అపద మనియ కోశములు పేర్కొ న్నవి. వీరునుదగినయాధారముఁ జూపలేదు. ప్రౌఢ. బంటిని మాత్రమె [తద్ధి.17] ప్రస్తావించుట సమంజస మై యుండ వీ రద్దానిని దిరస్కరించు టకుఁ దగినయాధారము లేదు. [ముక్కనబంటి యనునదియు బంటిప్రత్యేక పద మని నిరూపింపఁజాలదు.]

తనమయము :

వీ రీసందర్భముననె 'సంస్కృ-తనమయము'[ఉ.311]అని చూపుట విశేషము.(తద్ధి.18) పమయట్ప్రత్యయార్థకమయశబ్దము ప్రత్యేకముగాఁదత్స మముగాఁ గల దనివీరియభిప్రాయము. (వ్యా.సం.స.1313) మయట్ప్రత్య యార్థమున సంస్కృతమున మయపదము లేదు.తెలుఁగునఁ దత్సమ మగుట యెట్లు? మయట్ ప్రత్యయము తత్సమముగాఁ బద మయ్యె ననరాదు గదా.

'సంస్కృతమయట్ప్రత్యయార్థకమయశబ్దము నైతము ప్రత్యేకపదముగా నాంధ్రకవులచేఁ బ్రయోగింపఁబడసాగె నని చెప్పనగును. కరుణమయతన్ (శ్రీ.2.141)-మయము-ప్రచురము.' (వ్యా.సం.స.1313) ఆంధ్రకవులు ప్రయోగించి రనుటచే నిది యీయర్థమున సంస్కృతమున లేదని వారును స్పష్టము చేసినట్లే. సంస్కృతమున లేకయె తెనుఁగున సంస్కృతసమ మేర్పడుట యీయొక్కశబ్దమునెడలనె యనవచ్చు నిట్టిది భాషలో మ ఱొకటి గానరాదు.

ఇది యైన నంగీకరించుటకు దిక్కనప్రయోగము మూలము. 'కరుణ మయత' యనుచో నట మయశబ్దముపై 'తల్' సంస్కృతప్రత్యయ మైనది. తత్సమముగా నంగీకరించిన సంస్కృతప్రత్యయ మెట్లు? అనఁగా 'మయ'పదమును సంస్కృతముననే తెలుఁగుకవులు చేర్చి రనవలె. స్పష్టముగాఁ జెప్పవలె నన్న మయట్ప్రత్యయార్థమున 'మయ'పదమును దిక్కనయె సంస్కృతమున సృష్టించె ననవలె. సంస్కృతమునఁ బుట్టించినపిదప నిఁక దానినుండి తత్సమ మేర్పడుటలో బాధ లేదు. కాని తెలుఁగుకవులు సంస్కృతమునఁ బదమును సృష్టించి రనుటయే సముచితముగాఁ దోఁపదు. ఒకవేళఁ బొరపా టయిన నది తెలుఁగుకవులది యగు టుచితము కాని దీనికి ఫలము సంస్కృతమున కంటఁగట్టుట యెట్లు? సంస్కృతమున నీయర్థమున మయపదము ప్రయుక్త మగుట లేదే. తత్సమముగా సాధించినను దెలుఁగునఁ గూడఁ దనమయ మనురీతిసమాసములందే కాని వ్యస్తముగా మయము పదము ప్రయుక్త మగుచున్నదా? అట్టిది గల దనుటకు వీ రొక్క యాధారమును జూపలేదు. సంస్కృతాంధ్రములు రెండింట లేనియాదానిని గల్పింప నేల?

సమాసమునను నిది పూర్వపదముగా నెచ్చటను లేదు. ప్రోవులమయ మనునర్థమున మయపుఁబ్రోవులు (ప్రచుర మైనప్రోవులు) అనురీతిని జూపఁగలమా? మయ మనునది యుత్తరపదముగా మాత్రమె యుండుటకు హేతు వేమి?

కరుణమయత- కరుణామయత్వము. కరుణశబ్ద మాకారాంతస్త్రీలింగము కాన కరుణామయత యనవలె. హ్రస్వముతోఁ 'గరుణమయత' యని కావలె నన్న కరుణయొక్క మయత యని దీనిని సాధ్యసమాసముగాఁ జెప్పవలె. అపుడు 'మయ'పద మంగీకరింపవలె. నని వయులవారిమతము. నదిసుత, మున్నగుచోట్ల సిద్ధసమాసములలో జీప్ప్రత్యయమునకు హ్రస్వ

మగుటగాఁ (ఉ.సమా.26సూ) జెప్పిరి గదా. అట్లే యిట టాప్రత్యయము నకు హ్రస్వ మైనట్లు చెప్పుకొనవచ్చు. ఇట్లిది విశేషస్థలముగాఁ జెప్పు కొనుట యుచితము. లేనిపదమును సంస్కృతాంధ్రములఁ గల్పించుటకంటె భాషలో నొకానొకచోటఁ గన్పించువిశేషమును విశేషముగానె తలఁచుట సమంజసము గదా. (కరుణ-దయాయుక్త మనునర్థముతో నిది సంస్కృత మునను హ్రస్వాంతమ. అట్టియర్థము నె ట్లేఁగుదుర్చుకొనుటయు నొక మార్గము కాకపోదు.ఁ

కావున నీయొక్కప్రయోగమునుబట్టి మయపదము (నీయర్థమున) గల్పించుట సరి కాదు. దీనినిబట్టి ప్రౌఢ.లక్షణము సరి గా దనుటయు నట్లే సరి కాదు. ఇంకఁ బ్రౌఢ. తెలుఁగుశబ్దములపై (సంస్కృత)మయ ప్రత్యయ మగు ననుట యసంమజసము గావునఁ దెలుఁగుననే 'మయ' (అపద ముఁగా)ప్రాచుర్యార్థకతద్ధితప్రత్యయముగాఁ జెప్పఁదగును.ఇవి యేర్పడుటలో సంస్కృతప్రత్యయమె మూలము కావచ్చును. కాని సంస్కృతప్రత్యయ ముగా విధించుట మాత్ర మిట శబ్దశాస్త్రసంప్రదాయానుగుణము కాదు. (చూ.త్రి.శే.)

కాఁగా సంస్కృతాంధ్రములం దెందును మయపదము నంగీకరించుట సరి కాదనియు, తనమయ మిత్యాదులలో 'మయ'యనునది తెలుఁగుతద్ధి తముగాఁ జెప్పఁదగిన దనియు నిశ్చయింపఁదగును. మయప్రత్యయాంతము క్లీబసమము. కావున ముపర్ణక మగును.

వర్ణకాంతరములు:

బాల.తద్ధి.28.సూత్ర మట్లుగ్రహించిరి.(ఉ.33.సూ.)

ప్రౌఢ. సాధించిన చెడుగఁడు దుడుకఁడు నిడుపఁడు అనువాని నిటనే వయులవారు చూపు టుచితమ యనఁదగు. 'అడప' యనుచో సూరి మతు

బర్థమునం దఱ్రప్రత్యయము చూపె. ఏతదంతము స్త్రీసమము. దుదుకఁడు ఇత్యాదుల దుదుక మొ॥ మగాదులలోఁ జేర్పవలసినవి. పుంలింగసమము లగుట కొంత భేదము గలదు. చెడుగు- ధూర్తుఁడు (సూ.ని.) చెడుగుల్ కొందఱు (కాళ.శ.101) కాఁగాఁ జెడుగు (మహదమహదర్థకము నగునుఁ. శబ్దముపై మహత్త్వమున స్వార్థమునం దఱ్రప్రత్యయము చెప్పఁ దగు నని తోఁచు. (చూ.త్రి.శే.)

'సంఖ్యకుఁ బూరణార్థమున అవప్రత్యయ మగును' మున్నగునవియు నిందుఁ జేరఁదగినవే.' (ఉ.311) మున్నగున వేవో యిట వీరు దెల్పలేదు. 'అవ'నుగూర్చి అచ్చి.25.సూ.కడ స్పష్టము.

పిదప వీరు సంస్కృతతద్ధితములు గొన్ని ప్రదర్శించిరి.

ఇది తద్ధితపరిచ్ఛేదము

క్రియాపరిచ్ఛేదము

బాల.క్రియా.లక్షణములు 1నుండి25 వఱకు వీరు దాదా పట్లుగనె గ్రహించిరి. (ఉ.క్రియా.1,11నుండి 33సూ॥) అట నట పరం బగునపుడు ఉన్న (ఉ.21) డుజ్ఞనకు ఎను (ఉ.24) అనురీతిగా సూరి సూత్రములందలి సందిని వేఱుచేసిరి. స్పష్టత కైన నది యనవసర మగుట స్పష్టము.

ఉన్న యనునది యనుబంధ మగును (ఉ.21)ఉన్న యనెడిఅనుబంధం బునకు (ఉ.23) మున్నగురీతిగా (ఉన్నానుబంధంబు- సూరి) (ఉ.క్రి.31) మొ॥వీరు సూత్రమును వివరణాత్మకముగాఁ జెప్పుటయుఁ గలదు. ఇదియు స్పష్టతకె కావచ్చును. వివరణముననె చెప్పవచ్చు. ఇందువలన సూరిలక్షణ ములందు దురుక్తి గల దని తలఁపరాదు. ఇట్లె ఉ.క్రియా.16 సూత్రవివ రణమున ఇందుఁ దుదిఇకారంబు ప్రత్యాహారార్థంబు' అని సూరివివరణ మున లేనితుదిశబ్దమును జేర్చుటయు స్పష్టతకుఁ గావలె. ఏ లన నాసూత్ర మునఁ జెప్పిన ఙుఙ్రుపురునుముఙ్' అనువానిలో ఇకారము తుదినే తప్ప నాదిమధ్యములయం దెచ్చటను లేదు గదా సూరివివరణమును సూక్తమె.

లడంతములు

ఉన్నాను- ఉన్నావు- ఉన్నాము- చేయుచున్నాను, చేయుచున్నాము చేయుచున్నావు అనురీతి గలప్రయోగములు నన్నయభారతభాగమందే కా! తిక్కనశ్రీనాథాదులగ్రంథములందును లేవు. అవి ప్రాచీనప్రామాణికక! ప్రయుక్తములు కావు. వీనిని సూరి విడిచి తక్కినవానిని సాధించు టు! తము' (వ్యా.సం.స.1357) ఇట్టి వాంధ్రభాషలోనె లే వని వఝులవారుఁ జెప్పలేదు. ఉన్నపుడు వానిని సాధించుటలోఁ ద ప్పేమి? "వచ్చినావు అను రీతిరూపములు నైత ముత్తరాంధ్రకవులు ప్రయోగించిరి. ఇట్టీ రూపము

నర్వాచీనకవులు ప్రయోగించుటచే నివి సంగ్రహించు టుచితమె-- (వ్యా.సం.స.1357) అనిరి కదా. మఱి నేఁటివైయాకరణుఁ డగుసూరి చేయుచున్నాను అనురీతిరూపములు సాధింపరా దను టెట్లు? "ధూర్జటి మొదలొక్కన్నమహాకవులు చదువుచున్నాను- మున్నగువానిని నైతము ప్రయోగించిరి. నేఁటికాలపుసూరియిట్టివానిని సంగ్రహించుట యుక్తమె కాని సూరి ప్రాచీనమహాకావ్యభాషను మాత్రమె సంగ్రహింప నుద్యమించినవాఁ డగుటంచేసి యిట్టిరూపములు సాధించుట సరి గా దనక తీరదు. (వ్యా.సం.స.1358) అని సమర్థించిరి. అంతే గాక 'నన్నయ గాకున్నను దిక్కన యైనఁ బ్రయోగింపలేదు. సూరి సాధించుట యుక్తము గా' (వ్యా.సం.స.1480) దని మఱి యొకసిద్ధాంతము చేసిరి. సూరికి నన్నయతిక్కనలప్రయోగములు మాత్రమెసాధింపవలె ననునియమ మున్నట్లు చెప్పుట కాధారము చూపరైరి. భాషాసామాన్యలక్షణమును దిక్ప్రదర్శనముగఁ జూపఁబూనిన దగుటచే బాల. లో విశేషప్రయోగములు ప్రముఖముగా స్వీకరింపఁబడకపోవచ్చు నేమో. కాని నన్నయతిక్కనలప్రయోగములె కాని లేదా ప్రాచీనములె కాని మాత్రమె సూరి యుద్దేశించె ననుట నిరాధారము. పెద్దనాదులప్రయోగములను సూరి ప్రదర్శించియే యుండెనే. కెంధూళికెంజడ లనియుఁ జూపట్టు ప్రయోగములు నన్నయతిక్కనలు చేసిన వగునా? ఈకార్యము లాఁతిచోనహితము గానంబడియెడి నని చూపిన 'గతానుగతికోలోకోయటంచు, నన్నది కళాపూర్ణోదయమందలిదే. పద్యాదిసూత్రము నొద్ద తిక్కనప్రయోగమునందలి పెట్టును జూపక యాముక్తమాల్యదలోని దుదాహరించె నని వీర చెప్పిరే. ఆకర్ణింపుదురు మున్నగువానిగూర్చి (వ్యా.సం.స.1625) వీ రిట్లు చెప్పలేదు ఇవి భాగవతాదులనుండి కల వనిరి.

నన్నయాథర్వణసమ్మతి లే దని కొన్నియెడల సూరిలక్షణములను దిరస్కరించి నప్పటికిని ఉ.లో వీరు పైలడంతరూపములను సాధించిరి. ప్రౌఢవ్యాకర్త సూత్రించుట కనుమతించిరి కావునఁ దాము చెప్పుట యుక్తమె యని వీరియభిప్రాయము కావచ్చును. అయ్యు క్త్వార్థకేకారసంధివలె

నిట్టిరూపములు భారతాదులందు లేకుండుటను సూత్రింపక సామాన్యముగా సాధించి నన్నయకాలమునాఁటిరూపము లని **వివరణమునఁ** బేర్కొనుట యుచిత మైయున్నది. (ఉ.63)

విశేషణరూపములను సూరియుఁ బ్రత్యేకముగ సాధించెను. కావున **లడంత**క్రియాపదములుగా వీని నిట్లు. సూరి సాధించుట యుచితమె కాక యవసరము నని గుర్తింపఁదగును.

విడంతములు :

"యకారము తుదిని గలకొన్నిధాతువులప్రథమపురుషైకవచన మున 'ఎను' అనుదానితోపాటు అనుఅనునది బహుళముగా నిల్చుట కవి ప్రయోగదృష్ట మగుచున్నది. ఆయలె. తన్నుకొని పోయన్. మొ॥ (ఉ.364) 'అద్యః' క్రియాసుభూతార్థద్యోతిఁనమాద్యగం వినా" యనుచిం. లక్షణ మిట్టివానినే తిరస్కరించినది. నన్నయసమ్మతికి విరుద్ధ మయినను ప్రయోగములనుబట్టి గుర్తించుట యుచితమె. మిక్కిలియరు దగునిట్టివానికి సూత్రమున నవకాశము కల్పింపక వఝలవారును వివరణముననే ప్రస్తా వించుట యుచితముగానె యున్నది. కానీ వీరు 'అను-బహుళముగాఁ గల దనుట సమంజసము గాదు. ఇట బహుళ మన నేమి? సూరిలక్షణములందు బహుళపదమును బెక్కుచోట్ల దిరస్కరించినవీ రిట సార్థకముగాఁ బ్రయో గించిరా? క్వాచిత్కముగా నిల్చుట గన్పించుటను బేర్కొనఁదగును. ఇది యేసూత్రముచేతను సాధింపఁబడునదియుఁ గాదు గదా.

వీరివివరణమును సరిగా లేదు. 'యకారము తుదిని గలకొన్ని ధాతు వులు' అని పోయ ఆయ అని యుదాహరించు టేమి? ఇట **ధాతువులు,** అగు పోవు,అనునవిఇందుఁజివర యకార మేది? అగుపోవులకడ**ప్రాలుకిద్వ**క్రంబులు పరం బగునపుడు యకారం బగును (ఉ.క్రి.133) ఆయెను, పోయెను అని యకారము వ్యాకరణము సాధించినది. **ఆ**సూత్రముచే నగుయకార మిద్వ

క్రములు పర మగునపుడె. 'అను' అనునది పర మైన యకారమె రాదు. పోయ ఆయ అని యగు టెట్లు?

తీయు పోయు మొద లగునవి యాంతములు. వీని కిద్వ్రక్రములు పర మగునపుడు సకార మగును. తీసెను. అట వీరు చెప్పినయీకార్యమునకుఁ బ్రసక్తియె లేదు.

కావున వీ రిట 'భూతార్థక ప్రథమపురుషైకవచనములో యకారము పైని యెత్వమున కత్వ మొక్కచోఁ బ్రయోగదృష్ట' మవు ననురీతిగా వివరించుట యుక్తము. వీనిని విశేషస్థలములుగా నెన్నఁదగును. ('గతానుగతి కోలోకోయటంచు' సనువానివలె,

ఇట నొకవిశేష మిట్లు చెప్పిరి. "భవిష్యత్సామీప్యము మొదలగు కొన్నియెడల భూతార్థక్రియలు ప్రయోగింపఁబడుట గలదు. తా వచ్చె సుదర్శనాయుధుఁడు. మానవపతి న న్నెక్కెడిదానవు నీ వనియె నేని అది యేల యవగుణ మయ్యెన్- ఇట అగున్ అని ప్రయోగింప నగును. నిన్నెద్దిగఁబిపిరి నెమ్మితోడ దానిన చేయుట ధర్మమవు' -(ఉ.361)

ఇందు "నీ వనియె నేని- అనుచోఁ జేదర్థయోగమున భావిని లృట్టునకు (క్రియా.119) ననుదానిచే లి ట్టయినది. నిన్నెద్దిగఁబిపిరి యనుచో న్యూనవచోవాక్యమున నది యధ్యాహరింపఁబడఁగా నట్ల లృట్టునకు లి ట్టగును. భవిష్యదర్థమును జెప్పియుఁ బక్షాంతరమును వీరు లాడంతరూపముఁ (అగు అనురీతిని) జూపిరే కాని లృడంతమును జూపకుండుట గమనార్హము.

స్త్రీరక్ష సూక్ష్మ మీ వ ట్లేరూపున నైన వంశహీనత మమ్ముం జేరకయుండం దగఁ బరిహారము నేసి తది యేల యవగుణ మయ్యెన్' అనుచోఁ బరిహారము నేసి యనుభూతక్రియ ననుసరించి 'అయ్యెన్' అని భూత

క్రియ ప్రయుక్తము. ఇటఁ బక్షాంతరమున లాడ్రూపమె. అయ్యు నిట భవిష్యదర్థము గల దనుట చింత్యము.

తా వచ్చె సుదర్శనాయుధుఁడు అనుచోఁ ద్వరితార్థమున భావిని భూతమును ప్రౌఢ. చెప్పుటను వీ రిట స్పష్టము చేసిరి.

చేసినానుమొ॥ :

చేసినాను- చేసినాము- చేసినావు అనునవి ప్రాచీనసమ్మతములు గావు. [ఒక్క రంగనాథరామాయణము దప్ప.] ఇవి సమాపకక్రియలవలెఁ జూపట్టును. వర్తమానభూతార్థములందె విధేయవిశేషణములం దిట్టిభేదము గల్గెను. భవిష్యద్విధేయవిశేషణములం దిట్లు చేయఁగలవు, చేయఁగలము, చేయఁగలను అనురూపములను మహాకవు లెవ్వరును బ్రయోగింపలేదు" [[illegible].365]

పోవఁగలా వనియు [సమీ.6.138] గోపాలుఁడు గలాఁడు [పాం. 5.44], చావఁగలా రని శాప మిచ్చె [అను.1.198] మొ॥

చేసినావు అనురీతి వర్వాచీనకావ్యములం దఱుచుగనే కలవు. సూరి వీనిని సాధింపలేదు.ఇవి విధేయవిశేషణము లనియుఁ గ్రియాపదములవలెఁ జూపట్టు ననియు వీరియభిప్రాయము. వచ్చినవాఁడను వచ్చినాఁడను- వచ్చినాను అనియే వీనియేర్పడినచరిత్ర అయ్యుండవచ్చును. కాని యిట్టియెడలఁ దచ్ఛబ్దవకారలోపముతోఁ దచ్ఛబ్దముపైని విభక్తియును లోపించిదాని కయిన యాగమములు [నువురు] మాత్రము నిల్చియున్న వని చెప్పుటకంటె శబ్దశాస్త్రోచితముగా లాఘవ మగుమార్గమునఁ గ్రియాపదములుగాసాధించుటయె యుచిత మనిపించు. వఝలవా రన్న ట్లివి క్రియాపదములవలెఁ జూపట్టుటయే కాక క్రియాపదములుగా నన్వయించుటలోనె సౌలభ్యము నధికము.

'వచ్చుచున్నవాఁడు' అనురీతిని విశేషణములుగా బ్రయుక్త మయినవే 'వచ్చుచున్నాఁడు' అని యై పిదప వర్తమానార్థకక్రియాపదములుగా

స్థిరపడినట్లే చేసినవాఁడు- అను క్తవదర్థకవిశేషణరూపములే చేసినాఁడు అని యై పిదపఁ గ్రియాపదములుగా స్థిరపడినవనియు వీనిసామ్యమున చేసినావు చేసినాను- చేసినాము అనునవి మధ్యమోత్తమపురుషార్థములందుఁ గల్గిన వనియుఁ జెప్పఁదగును.

ఏమైనను వచ్చుచున్నాఁడను రీతివి వర్తమానార్థకక్రియాపదము లన్నట్లుగనే, చేసినాఁడు- చేసినావు- చేసినాను అనురీతివి భూతార్థకక్రియా పదములుగాఁ జెప్పుట సక్రమమె. చేసెను, చేసితివి- చేసితిని అనువానితో పాటు భూతార్థమున నీయవియుఁ గ్రియాపదము లగుట విశేషముగా గుర్తింపఁదగును.

'ఇట్టిరూపముల నర్వాచీనకవులు ప్రయోగించుటచే నేఁటివైయాకర ణులు సంగ్రహించు టుచితమె' (వ్యా.సం.స.1357) యని గుర్తించిన వరుఖులవారైన నుద్ద్యోతములో నీక్రియాపదములను సాధించిన బాగుండెడిది.

ౡడంతములు :

'కలనుకలము కలవు అన్నవి నన్నయభారతభాగమునఁ జూపట్టలేదు' (వ్యా.సం.స.1367) కావున చేయుచున్నావు అనురీతివానివలెనె చేయఁగల వనురీతివియు సూరి సాధించుట యుచితము గా దని పైరీతిగనె చెప్పిరి. (వ్యా.సం.స.1368) సూరి సాధింతుట యుక్తము గా దనుచునే "చేయఁ గలను చేయఁగలము చేయఁగలవు అనురీతిరూపములు నేఁ డసాధువు లన రాదు. అట్టివి సయిత మర్వాచీనకవులచేఁ బ్రయుక్తము లయియున్నవి (వ్యా.సం.స.1368) [ఉ.367] యనిరి. ఇట్లు వీరు సూరి నన్నయభాషకు మాత్రమే లక్షణము చేయవలెఁ గాని యది మీర రా దని నియమించుటలో సామంజస్య మేమో తెలియకున్నది "ఎఱ్ఱాప్రెగ్గడ వండఁగలఁడు వండఁ గలరు అనురీతిని ప్రథమపురుషమునందుఁ బ్రయోగించెను. -అమహత్త్వ

మున నెల్లరును వండఁగలదు వండఁగలవు అనియె వాడిరి" (ఉ.366) (అమహదర్థమున విశేషణరూపముగ సాధించునవకాశమె లేదు.) అట్టి యెడల లృడంతములు ప్రథమపురుషలే కాని మధ్యమోత్తమపురుషక్రియలు లే వనవలెనా. తాము సాధించుచునే సూరిమాత్రము సాధింపరా దనుటయెట్లు? ఉ.లో సూరి సాధింపరా దని చెప్పకుంట కొంత యుచితమ యగుచుసం.లో వీరు చేసినవిమర్శనమును విడిచిపుచ్చి రేమో. అది యుచితమ.

జయింపఁగలను [జై.7.13] భేదంబు లె నైన॰ దెలుపఁగలము [రామా.2.126] నిర్వహింపఁగలనా నిను బాసి రఘూద్వహా [రామా.5. 10] ఎట్లు వేఁడఁగలమయ్య [కాశ.3.123] ప్రీతి నాహారంబు పెట్టఁగలము [పం.1.252] మొ॥

దుగాగమం :

'ఓడుదురు నీ విట వచ్చి యేల కదున్'- దీనినిబట్టి ఉదు కాదు, దు అని విదిత మగును'- [వ్యా.సం.స.1375] దుగాగమ మనక ఉదుగా గమ మన్న స్వరయతి చెల్లవలయు నని యెంచి రేమో. కానిచో నీప్రయో గము 'ఉదు' కా దని నిరూపించు ననుట యెట్లు? ఎడు, ఎద మున్నగు నాగమస్థలముల నెత్వమునకె యతి గుదుర్పవలయునా? దీనిఁ గ-ప్పెద ఘనపాంశుజాలముల భీమశిఖావళి'- అని వీరే యుదాహరించిరే. ఇటవ్యంజన యతినిబట్టి ఎదగాగమము గా దన్న నారూప మగుట యెట్లు? ఉత్వము ధాత్వంతమున నిట నెల్లెడల సహజముగా నుండుటచే 'దు' వర్ణమునుమాత్ర మాగమముచేయఁజాలము. కాన లాక్షణికులు 'దుతివర్ణకౌ క్రమాత్ స్తః' అను రీతిగా దువర్ణమును మాత్రమె విధించి రనఁదగును.

ఎడుగెడిక్కులు :

ఎడుగెడిక్కులు కేవలవర్తమానార్థకము లనుసూరియాశయము సరి కాదు" [ఉ.365, వ్యా.సం.స.1378] ఇది సరి కాదు. ఇట సూరి వక్ష్యమాణ

విధిచేఁ బ్రాయికంబుగ వర్తమానంబునం దెడుగాద్యాగమంబు లగు నవి వివరించెను. ఇట నెడుగెడిక్కులు మాత్రమె పేర్కొనఁబడలేదు. ఆవక్ష్యమాణవిధి[క్రియా.23]ఎదగాగమమును గూడఁ బేర్కొనుచున్నది.అదియుఁ గేవలము వర్తమానార్థముననె యగు నని సూరియాశయమా?సూరి ప్రాయికంబుగా వర్తమానంబునం దనుచుండ నీయవి కేవలము వర్తమానార్థమున నగు నని సూరియభిప్రాయముగాఁ జెప్పుట యసంగతము గదా. వర్తమానార్థమున వచ్చెడును వచ్చెదను అనురీతివి తఱచుగాఁ బ్రయుక్త మవు చున్న వనియు, ననఁగా వచ్చును. వత్తును అనురీతివి ప్రాయికముగా వర్తమానార్థమున లే వనియు [అరుదుగ నుండు ననియు] సూరివివరణ వాక్యములవలనఁ దెలుచుండఁగాఁ దద్భిన్నముగా నర్థము సేసి యది సరిగా దను టుచితము గాదు గదా.కేవలవర్తమానార్థముననే యగు నని తలఁచుచో సూరి యటిలుక్రియా.23సూత్రమున లాట్టురుఙ్పరం బగునపు డని సామాన్యముగా లా ట్టని యేల చెప్పును వర్తమానార్థకలాట్టురుఙు అని చెప్పఁడా? ఇతరకాలములందు వీనిని వాడరా దని సూరియాశయము గానేరదు. (ఉ.367)

భూతము-లాట్టు :

'వచ్యర్థంబుల కొకానొకచో భూతంబున లాట్టు గానంబడి యెడు' నని సూరి యిట వివరింపఁగా వీరు 'వచ్యర్థస్థలములందే కాక పెక్కుస్థలముల భూతమందును లాట్టురూపములు గన్పట్టుచున్న' (వ్యా.సం.స.1372) వనిరి. (ఉ.268) పెక్కనిరి కావి విందును- వింటివి (ఉ.268) ఒక్కటి సరియైనదిగాఁ దోఁచును. సం.లో 'నిత్యంబు నివేదింతురు తల్లికి'- నివేదించుచుండెడివారు. (వ్యా.సం.సం.స.1376) అవి చూపిరి. వీ రర్థముగా విచ్చిన 'నివేదించుచుండెడివారు' అనునదియుఁ దద్ధ

ర్మార్థకవిశేషణరూపమే యగుట విశేషము. నివేదించినవారు- నివేదించిరి. అనురీతిగాఁ జూపఁదగును గదా. 'నిత్యము నివేదించి' రనురీతిభూతర్థకముగా నన్వయించుటకంటె నిత్యము నివేదింతు రనురీతి తద్ధర్మార్థకముగాఁ జెప్పుటయే యుక్తము గదా.

ఉన్న :

చన్నె, ఉన్నె అనురీతివిశేషములను ప్రౌఢ. ననుసరించి వీరు పేర్కొనిరి. ఉండుధాతువున కిట్టివర్ణలోపరూపములు స్థలాంతరములందును గలవు. ఉండునది, ఉన్నది ఉండునేనిన్ ఉన్నేనిన్ ఉన్నన్- ఉండినన్- (ఉ.368) ఇందు, ఉన్నది, ఉన్నేనిన్ అన్నవి విశేషస్థలము లనవచ్చు. కాని ఉన్నన్ (ఉండినన్) అనున దట్లు గాదు. 'చేదాద్యర్థనాంతం బయిన యుండున కున్నాదేశంబు విభాష నగు' (క్రి.657) కావున నీరూపముబాల. చే సాధ్యము. వీరును ఉ.క్రి.67సూ.గా దీనిని బేర్కొనిరి. కావున నిట ఉన్నన్ అనునది పేర్కొనఁదలఁచినను నాసూత్రసంఖ్య నీయఁదగును. ఇట వర్ణలోపము లేదు. 'ఉన్న' యన్నది మొత్త మాదేశము.ఉండునేని,ఉండు నది యనుచోట్లఁ గూడ బిందుపూర్వకడువర్ణమునకు మొత్తమునకు నకార ద్విత్వ నాదేశము చేయుట లాఘవము.

లూడంతవచనాలు :

'లూట్టుడుక్షున కెడుతవర్ణంబులు ద్రుతాంతంబు లగు' (26)నను సూరిసూత్రమును మార్చి' లూట్టుప్రథమడుప్రజలకు ఎడుమ,తన్వర్ణకము లాశీశ్చాపార్థములం దగును. (ఉ.37సూ)

సూరి డుక్షున కనియన్నిపురుషలయం దన్నివచనములకును జెప్పఁగా వీరు ప్రథమపురుషయందు మాత్ర మేకబహువచనములు రెంటికిఁ జెప్పుట మొదటిసవరణము. "లూడాదేశము లగుడుజాపురుషబోధకప్రత్యయము లన్నిటికిని నాదేశమును ఎడు-త- అది అనువానిని విధించుటచేత (ఇందు

అది సూరిదుఙ్ఙానకుఁ జెప్పలేదు. లూట్టునకు మాఱుగా విధించెను.) నయ్యావి పురుషత్రయమునందును బ్రయోగింప నర్హము లనునపార్థము సూరిపక్ష మున దుర్వార మగుచున్నది. సూరిగారియుదాహరణస్వారస్యమునుబట్టి ప్రథమపురుషమునందు మాత్రమె యేకత్వబహుత్వభేదము లేక యెడు తలు వచ్చు ననియు-' (వ్యా.సం.స.1392) అని మొదలుగాఁ జెప్పుటంబట్టి వీరు సూరియుదాహరణముల ననుసరించి యీసవరణమునకుఁ బూనుకొని రనవలెను. లక్ష్యములనుబట్టి లక్షణమునర్థము సంకుచితము చేయు టెట్లు గుదురును? ప్రథమపురుషయందు మాత్రమె యగునని సూరియుఁ దలఁచినచో వీరివలె డుఙ్ఙన కనక డుఙ్ఙన కనుట యేల? అట్లనుటవలన నుదాహరణ ములయం దెట్టిస్వారస్య మున్నదో కాని సూత్రముమాత్ర మనర్థక మగుట లేదా? కాన సూరియభిప్రాయ మిది కాదు. ఏది యపార్థ మని వీరు పేర్కొనిరో యదియే సూరి లక్షణముచేఁ జెప్పినయర్థము. మధ్యమోత్తమ పురుషలయందును నీకార్య మున్నను రూప మెల్లెడల సమాన మగుటం జేసియును సూరి ప్రథమపురుషకు మాత్రమె యుదాహృతు లిచ్చియుండ వచ్చును.

డుమ్రులకు దువు లగు నన్న 'వురునుము' లట్లే యుండునా? నీవు రాక్షసుఁడ వగువు మీరు అగురు అని మధ్యమపురుషయందు మాత్రము లూణ్మధ్యమపురులకు ముడుఙ్ఙు లవును గాన నిబ్బంది లేకపోవచ్చును. (కాని సూరిమతమున నొకపక్షమున నీవు రాక్షసుఁ డ వయ్యెడును రాక్షసుల రగతను అని యేర్పడురూపములు వీరిమతమున నసాధువు లగును.)

ఉత్తమపురుషయం దెట్లు? నేను దీర్ఘాయు వగును, మేము అగుము అని యుండునా? లేక యీయర్థములం దుత్తమపురుషక్రియారూపము లుండవా? నిర్ణయించిచెప్పమింజేసి డుమ్రుల కన్నవీరిలక్షణము పైరీతి నప రూపములను సాధించుచున్న దనక తప్పదు.

సూరి 'లూ' ట్టని సామాన్యముగాఁ జెప్పఁగా వీ తాశీశ్శాపార్థములందు

మాత్రమె చెప్పిరి. కాని లూదర్థములలో నొక టగుప్రార్థనమునఁ బ్రథమ పురుషయందును దుఁబ్రు లల్లె యుండి హరి ప్రసన్నుఁ డగును. హరి హరులు ప్రసన్ను లగురు అనురీతిగా నుండవలెను. ఇవి యాశీరర్థకము లనుట గుదురదు గదా. (వ్యా.సం.స.1393)(ప్రార్థనార్థమునఁ బ్రథమో త్తమపురుషక్రియ లుండ వని నియమింపలేదు.)

కావున వీరు ప్రథమయందె యగు ననియు, నాశీశ్చాపార్థములంద యగు ననియుఁ జెప్పుట సరి కా దని నిశ్చయింపఁదగును.

సూరి 'ఎడుతవర్ణంబులు ద్రుతాంతంబు లగు ననఁగా వీరు 'ఎడుమ తన్' అని విధించిరి. ఇందు తన్ సూరి విధించినదే. కాని భేద మొందు. (సూరివలె) వీరు ద్రుతము 'ను'వర్ణముగాఁ జెప్పిరి. ద్రుతాంత మగుచో 'తను' అని యుండవలె. వీరు పొల్లను (తన్) జూపిరి. నువర్ణమును జూపిన నం దవపానద్రుతస్వరలోపముతో 'తన్' అనునది సాధ్యమ యగును. కాక 'తన్' అని పొల్లనే విధించినపుడు 'నీబుద్ధి ధర్మైకనిష్ఠ గావుతను' (అను.5.442) (ఉ.360) అని నుస్వరూప మెట్లు సిద్ధించినదో వివరింపకయె వీ రుదాహరించుట విశేషము. 'తను' అని విధింపవలె నను టుచితమె కదా.

సూరి 'ఎడును' విధింప వీ రది సరి కా దని 'ఎడుమ' విధించిరి. 'ఎడును' సరి కా దన్న మాట. (ఉ.370)

కలిగెడున్ మున్నరూపములు లాట్టుప్రథమపురుషైకవచనరూపములె యగుటచేతను లాదర్థములలో నాశీరర్థ మొకటి యగుటచేతను సూరి ప్రకృత సూత్రమం దుపదేశించిన 'ఎడున్' అనునది పునరుక్త మని శంకింపరాదు. నీకు బహుపుత్రులు కలిగెడున్ అనురీతివాక్యములందలికలిగెడున్ మున్న గునవి లాడ్రూపము లని సమర్థింపరాదు గదా. (వ్యా.సం.స.1393) అని వీరు సూరి 'ఎడును' విధానమును సముచితముగా గుర్తించియును నీకు

బహుపుత్రులు కలిగెడున్ అనురీతివాక్యములు నన్నయాథర్వణసమ్మతములు గామింజేసియు నట్టిమహాకవిప్రయోగములు లేమింజేసియు నయ్యవి సాధువులు కానేరవు. అట్టియెడల నీకు బహుపుత్రులుకల్గెడుమ అనియె ప్రయోగింప నగు నని డుమకాతావిత్యాద్యథర్వణవచనముచొప్పున గ్రహింపనగును' (వ్యా.సం.స.1394) అనిరి.

'ఎడును' లూట్టున రా దనుటకు వీరు చూపినవి రెండుకారణములు. అందు నన్నయాథర్వణసమ్మతము గా దన్న మొదటికారణము సరి యైనది కాదు. నన్నయాథర్వణులు సమ్మతింపలే దనుటకు వారు 'ఎడును' అవి యుండరా దని నిషేధించిరా? అది గ్రామ్య మని చెప్పిరా? 'ఎడును' విధింపలేదు. అంతియ కదా. నన్నయాథర్వణులు చెప్పనిలక్షణభాగమె లేదా. వీరు ఉ.లోఁ జెప్పిన దెల్ల నన్నయాథర్వణులు చెప్పినదె యగునా? 'ఆ'పతుబర్థకము గా దనిరే. అది నన్నయాథర్వణసమ్మతముగాదు గదా, విరుద్ధ మైనది.

ఇంక రెండవకారణ మట్టిమహాకవిప్రయోగములు లే వనునది. వి.వి.కారికావివరణమున నింతకు ముందు ఇష్టసంసిద్ధి యయ్యెడు, పుట్టువు కాకుండెడు బ్రాహ్మణకులమునంద యయ్యెడు కాచుచుండెడున్ అని 'ఎడును చూపియేయుండిరి. (వ్యా.సం.స.1389) దీనినిబట్టి డుమాదులలో 'ఎడును' ప్రత్యయ మున్నట్లు వీరివచనములచేతనే చెప్పవలదా? ఇపు డివి యెల్ల [illegible]ాద్రూపము లందురా? 'డుమాదులకు' నుదాహరింప నవసర మేమి?

'పుత్రులు కలిగెడున్' వంటిప్రయోగములు లే వనుటయు నసంగతము. 'ప్రసన్ను లయ్యెడున్' అనునన్నయగారిప్రయోగమును ఓరుసు ద్రు.ప్ర.లలోఁ బ్రదర్శించిరి. అది తద్ధర్మక్రియ యని యట వారు వివరించిరి. అట్లనుట యసంగత మని మనము గుర్తించితి మటనే. ఇం తేల

వీరే వ్యా.సం.స.1392పుటలోఁ బైని జెప్పినసమన్వయ మది లాడ్రూప మనుట యసంగత మని నిరూపించుచున్నది. అథర్వణుఁడు చెప్పెను గదా యని 'ప్రసన్ను లయ్యెడుమ' యనియె నన్నయ ప్రయోగించియుండు ననియు సంస్కర్తలు ప్రక్షిప్తము చేసి రనియుఁ జెప్పుటకు నిట వీలు లేదు. అట్టియెడల గణభంగ మగును. ఇంక నది తిర్యక్కర్తృక మై బహువచనమున నేకవచన మైనలాడ్రూప మనుటకును వీలు లేదు. 'ప్రసన్నులు' అనుచోను మహత్త్వము బాధకమె కదా.

ఇట్లే "ఆశీరర్థమునఁ దద్ధర్మక్రియామాత్రమె ప్రయుక్త మవుచున్నది. వాసుకి మాకుఁ బ్రసన్నుఁ డయ్యెడున్" (ఆది.1.106) ఇట్లే 105, 107, 108 పద్యములలో సయితము ప్రయుక్త మయ్యె' (వ్యా.సం.స.1388) అనుట సరి కాదు. 'మహానుభావు లైరావత కోటిఫణిరాజులు మాకుఁ బ్రసన్ను లయ్యెడున్' (107పద్యము) అనునది లాడ్రూప మగుట యెట్లు? పుత్రులు గలిగెదునువంటిది కాదా యిది. 'వాసుకి ప్రసన్నుఁ డయ్యెడున్' అనునేకత్వస్థలము నుద్ధరించుటలో వీరు మిగిలినవానియందలి భేదమును గమనింపలే దేమో. ఇవి లాడ్రూపము లనుట వారివివరణమునకును విరుద్ధమే.

గు.ప్ర. ఇట 'పతిహీన లైనభామినులతిధనవతు లయ్యుఁ గులజ లయ్యును ననలంకృత లయ్యెడు, మాంగల్యరహిత లయ్యెడుఁ గృపణ వృత్తి నిదియు మొదలుగాన్' (ఆ.ది4228) అనునన్నయ పద్యమును శాపార్థమున కుదాహరించె. ఇట 'అయ్యెడు' లాడ్రూప మనుట గుదురునా? అసలు లాడ్రూప మిటఁ గుదురునా? 'క్వచిద్ధర్మక్రియామాత్ర' మ్మనువి.వి. లక్షణమునకు 'నాశీర్వాదార్థమందు' (వ్యా.సం.స.1387) అని వీ రర్థము చేసిరి. మఱి శాపార్థమునఁ దద్ధర్మక్రియాప్రయోగ మథర్వణసమ్మత మన వచ్చునా? 'ఆశీరర్థేతు సమ్మతాః' అని చెప్పినదుమాదులను వీరు శాపార్థము నను జెప్పుట విశేషమె. అట్లే యిటఁ గూడఁ దద్ధర్మక్రియ శాపార్థమున నైన దందురు

అనలంకృతలు మాంగల్యరహితలు- తిర్యగ్జడములు గావు. మహతి వాచకములు. వీనిబహువచక్రియాపదము మహత్తునకువలెఁ గావలె. అట్టిచో లాడంత మగునీక్రియ ప్రథమపురుషయందు బహుత్వమున అయ్యెదరు' అనురీతిగా నుండవలె. ఇట బహువచనమున కేకవచన మగుట యెట్లు?

కాఁగా 'పుత్రులు కలిగెడున్' అనురీతిప్రయోగములు లేమింజేసి' యనుట సరి కాదు. ఈనన్నయప్రయోగ మట్టిదె. ఇట్టిమహాకవిప్రయోగ ములకలిమి 'నన్నయాథర్వణీయ'లక్షణగ్రంథములు చెప్పకున్నను 'ఎడును' లూట్టునకు విధింపక తప్పదు. అథర్వణుఁడు చెప్పె నని ఎడుమ నిల్పిన గణభంగము.

కాఁగా బహుత్వస్థలమునఁ గన్పించు 'ఎడున్' అనుదానివిజట్టియె వాసుకి ప్రసన్నుఁ డయ్యెడున్, అనంతుఁడు ప్రసన్నుఁ డయ్యెడున్ మున్నగురీతిగా నేకత్వస్థలములందలియెడున్నంతములును లాడ్రూపములు మాత్రమె యని నిశ్చయింప నక్కఱ లేదు. లూడ్రూపము లనియుఁ జెప్ప వచ్చును.

'నాగపతుల నెల్ల ని ట్లవి స్తుతించి' (ఆది.1.103) అని ప్రారంభిం పఁబడుటనుబట్టి యాస్తోత్రమునందలియెడున్నంతములు ప్రార్థనార్థకములే యని వఝులవారు నంగీకరించిరి. కావున వీని నెల్లో యాశీరర్థకములుగా సమన్వయించుట సరి గా దని వారిపలుకులనుబట్టియె తెలియవచ్చును. కావ వీ రీసూత్రమునఁ బ్రార్థనార్థమును జేర్పకుండుట సరి కా దనుట స్పష్టము.

ఎడుమ :

ఎడుమ ప్రత్యయ మొకవేళ నంగీకరించినను, సూరి విధించిన ఎడుముప్రత్యయము చెప్పవలసియే యున్న దని స్పష్టము. వఝులవారు 'ఎడును' విధింపకుంట యసంగత మనియు స్పష్టము.

'ఎడుమ' అన్నది గల దనుటకు నాధార మధర్వణవచనము. 'పుత్రులు కలిగెడుమ' అనియె యుండవలె ననుటకు 'చంద్రాదిత్యులు-- రక్షించెడు మెల్ల' నన్నద యాధారముగా (వ్యా.సం.స.1394) వఝలవారు తలఁచియుండుదురు. ఇట్లై 'సీతమ్మలందఱు లబ్ధజీవను లయ్యెడు మని (అర.7.459) కాని యిట స్వరపరకస్థితి గమనార్హము. సూరి 'ఎడును' ప్రత్యయము చెప్పి యచ్చు పర మయినపు డెడుతలద్రుతమునకు మకార మును విధించెను. (క్రి.28) దానిచే నీరూపమునందలిమకారము బాల.సిద్ధ మగుచున్నది. 'ఎడుమ' ప్రత్యయ మని చెప్పుటకు బల మైనయాధారము హలవసానపరకతయం దట్లున్న దానిని జూపవలెను. పైని 'అనలంకృత లయ్యెడు మాంగల్యరహిత లయ్యెడుఁ గృపణ- అనుచో హల్పరకత యందును ప్రసన్న లయ్యెడున్ అనుచో నవసానమునందును 'మ'కారము లేదు. ఇంక ద్రుతాంత మగు'ఎడు' అనునదే ప్రత్యయ మనియు నిరూపించుచున్నవి.

'ప్రాచీనతాళపత్రగ్రంథములందును నాశీరాదులందు ఎడుమ కాన వచ్చుచున్నది. డుమకాతౌ కావుతాద్యాః అని యధర్వణుఁడును వచించెను. (ఉ.370) తాళపత్రప్రతులనుబట్టి 'ఎడుమ' ప్రత్యయ మందమా? "డుము అని కొన్నియెడలఁ దాళపత్రమాతృకలలోఁ గన్పట్టుచున్నది. (వ్యా.సం.స. 1387) ఉండెడుమ కప్పలు (హల్పరకతలో నిట ఎడుమ కలదు) (శాపము. అను.3.143)--కొన్నియెడలఁ గొన్నితాళపత్రమాతృకలలో ఉండెడుము కప్పలు అని యున్నది. ఇట్టివానిని బట్టి యీప్రత్యయము డుమ అనియో డుము అనియో నిర్ణయింపరాకున్నది' (వ్యా.సం.స.1380) అనియుఁ జెప్పిరి. మఱి 'డుమ' యని చెప్ప నెట్లు. వి.వి.కారిక ననుసరించి యనఁదగును.

'దీవన కెడుమయ్యుఁ గాతయుఁ గావుత-[ఆ'ఘూ.]అనుఅం.భా.అ. అభిప్రాయమును దిరస్కరించి వీరు 'అధర్వణకారికనుబట్టియు 'ఎడుమ'

అనుస్థితి సరి మైయున్నట్లు తోఁచదు. 'ఎడున్' అనుదానినిబట్టి ఎడుమ అనునదే నిజరూపము [స్వరూపము?] అనియుఁ దోఁచుచు న్నది' [వ్యా. సం.స. 1389] యనిరి. 'ఎడున్' అనునదాశీరర్థకప్రత్యయముగా సంగీకరింప నిపీరు దానినిబట్టి 'ఎడుమ' యన్నదె ప్రత్యయ మనుట విచార్యము.

ఈపాఠము వీరిసిద్ధాంతమునకు విరుద్ధముగా నుండుటచేఁ గాఁబో లును 'దీవెన లగునెడఁ గాతయుఁ గావుతయుం దెనుఁగుకవులకబ్బంబులలో శ్రీవెలిగెడు నధిపుఁడు మేల్గావించుం గాత మేలు గావుత యనఁగన్' [ఆం.భూ. 160] [వ్యా.సం.స. 1389] అని చూపిరి. ఇందు 'అగును' అన్నది యధ్యాహార్యము గావచ్చును. వీరిపాఠమున 'ఎడు' ప్రత్యయము చెప్పఁబడలేదు. కాని యిందలి 'శ్రీవెలిగెడును' అనునది ఎడు అనునాశీరర్థ ప్రత్యయ మైనందుల కుదాహరింపఁబడినది. నేఁ డిట 'దీవెన కగు నెడ గాతను గావుతనున్' --- శ్రీవెలిగెడు మధిపుఁడు- ఇత్యాదిగా నున్నది. ఇదియె లక్ష్యలక్షణములు సరిపడుచు నుచిత మనఁదగియున్నది.

భారతాదుల 'ఎడుమ' ప్రత్యయ మనవచ్చునా? నన్నయప్రయోగ ములలో నెచ్చటను 'ఎడుమ' కల దనుటకుఁ దగినయాధారము లేదు. 'పొందెడు మంచు, లగ్గయ్యెడు మని' రక్షించుచుండెడు మెల్లకార్యముల యందును, అయ్యెడు మరుగుండు (వ్యా.సం.స. 1389) అనురీతిగా నచ్చర కత్వమునందలిమకారము క్రియ. 28. చే సిద్ధము. వరుఖలవా రన్నట్లు 'పొం దెడుమ + అంచున్ అనురీతిగా విభాగించిన (వ్యా.సం.స. 1395) నెల్లెడల సంధి నిత్యముగా నగుట విశేష మనక తప్పదు. నన్నయప్రయోగములలో హలవసానపరకతలో 'మ'కార మసలు గనఁబడకుండుటయు, నచ్చర కతలో నిత్యముగా సంధిలోనె కనఁబడుటయు వింత లనక తీఱదు. 'ఎడును' ప్రత్యయ మంగీకరింపకతప్పదు గావునను నచ్చరకతలో దాని ద్రుతమునకు సూరి మకారమును విధించెను గావునను నిట సూరిప్రణా

కలో లాఘవము సమగ్రతయు స్పష్టము. అచ్చరకతలోనియీమకారము నుద్దేశించియె యధర్వణుఁడు 'డుము' ప్రత్యయ మన్నచో దానికంటె సూరి విధాన ముచితము.

ఎఱ్ఱనాదులును 'ఎడుము' ప్రయోగించినజాడ లేదు. తిక్కనప్రయోగములందు మాత్రము వీరు 'ఎడుము' చూపిరి. ప్రసన్నుఁ డయ్యెడుము నీకు (శాంతి.4.222) వైభవము నయ్యెడుము నీకు (అను.2.187) పెక్కుతునియ లయ్యెడుము యనవుడు (సౌప్తి.2.124)

అయ్యెడుము నాకు ననుచో అయ్యెడును నాకు అని భారతసంశోధిత ముద్రణము చూపినది. దీనికిఁ బాఠాంతము 'అయ్యెడమ' అని యిచ్చె. అయ్యెడుము యనుచో 'అయ్యెడుమ' [అయ్యెడము] అనియె పెక్కుప్రతుల నున్నట్లు పేర్కొనె.

ఇట్టి వివాదగ్రస్తస్థలములనుబట్టి 'ఎడుము' ప్రత్యయ మని సాధారణముగా విధించుట యుచితమా? అది భాషాసామాన్యలక్షణమున కనుగుణమా? 'బుగ్గిగాను' అనురీతివానికంటెఁ గూడ మిక్కిలిక్వాచిత్కము లనఁదగినయిట్టిస్థలములను విశేషముగా గుర్తించుట యుచితము. ప్రచురమై కవిప్రయోగప్రసిద్ధమైన 'ఎడుము' అనుదానిని సామాన్యముగాఁ జెప్పి యచ్చరకతలో మకారముతో నిట్టిప్రయోగములను సంగ్రహించినసూరి లక్షణము లక్ష్యానుగుణమై యథాతథముగా గ్రహింపఁదగియున్నది.

'డుమకాతావిత్యాదికారికను సరిగ గ్రహింపమింజేసి' [వ్యా.సం.స.1395] సూరి భిన్నముగాఁ జెప్పె ననువచులవారియభిప్రాయము సరి కాదు. అర్థము కాకుండుట కాలక్షణమున గూఢత యేమి? ఉన్నను సూరి సరిగా గ్రహింపలే దనుట సాహసము కాదా? [డుఙ్మాకారౌ' యని కవిజనమండన పాఠము] సరిగా గ్రహింపనివాఁడు ఎడును, తను అని విధించు టేమి? అచ్చరకత్వమున ద్రుతమునకు మకారమును జెప్పు టేమి? శ.ల.సం.లోను సూరి 'తవర్ణకం బాశీస్సులందు సర్వవచనంబుల కగు, ఎడువర్ణకం

బొందె, --(53,54) ఎడుతల్రదుతం బచ్చురా మకారం బగు. (క్రి.33) అనురీతి నిట్లు చెప్పె. ప్రయోగానుసారముగా భాషాలక్షణమును సముచితముగా గ్రహించియె సూరి యిట్టియేర్పాటు చేసె నని గుర్తింపఁదగును.

సూరి 'ఎడును' విధించుట యుక్తము. ఎడుమ లేదా ఎడుము అను రీతి నొక్కొక్కచో నుంట నయ్యది విశేషస్థలముగా నెన్నఁదగు. (చూ.కావుతమ.) డుమకావుతావాశిషి (వై.చం. అవ్య.9.) రక్షించెడు మమ్ము.

విధ్యర్థమున విశేషవిధి యారంభింపఁబోవుచున్నాఁడు గావున సూరి యిట నాశీశ్శాపసంప్రార్థనముల నుదాహరించెను. కావున 'లూట్టుడుక్షు' అని చెప్పినను నాశీశ్శాపసంప్రార్థనములు మూఁటనే యీకార్య మగును. వడ్డులవారు సంప్రార్థమును దొలఁగించి యాశీశ్శాపములు రెండే పేర్కొనిరి. అది సరి గా దని వారివచనములతోనె గుర్తించితిమి.

కాఁగా సూరిలక్షణము సూక్తము.

విధి :

'విధియందు లూట్టునకు మాఱుగ నది యనుతచ్ఛబ్దంబును ముందునుగాగమంబు నగు (27) ననుసూరిసూత్రమును వీరు "లూణ్మధ్యమపురుచో విధిప్రభృత్యర్థవిశేషములందు ద్రుతపూర్వక మగుఅదిశబ్దము నిల్చును." (ఉ.35సూ) అని పేర్కొనిరి.

"సూరిగారియుదాహరణస్వారస్యమునుబట్టి --ద్రుతపూర్వక మగు నదిశబ్దము ప్రథమమధ్యమపురుషములందు మాత్రమె వచ్చు ననియు--- విధ్యర్థమునందు మాత్రము వచ్చుననియు సూరి తలఁచినట్లు తోఁచుచున్నది. ---ద్రుతపూర్వక మగుఅదిశబ్దము విధ్యర్థమందే గాక ప్రార్థనాద్యర్థవిశేషములందును మధ్యమపురుషమందు మాత్రమె వచ్చుటయు మహాకవిప్రయోగములందుఁ గన్పట్టుచున్నవి' [వ్యా.సం స.1392]

సూరి 'విధియం' దని చెప్పఁగా వీరు విధిప్రభృత్యర్థవిశేషములం దనిరి. ఈయర్థ మనవసరమె యని తోఁచుచున్నది. 'ద్వారవతినుండియును నిట నారసియుంచునది దానవాంతక' (సభా.2.82) అనురీతిస్థలములలో విధ్యర్థ మనుట యుచితము గాదు. ప్రార్థనార్థము.

కాని యిద్దానికై వీరు 'ప్రభృత్యర్థవిశేషములం' దనుట యుచితముగాఁ దోఁపదు. "లూట్టు వురుల కనుటచే నిది లూడర్థ మనుట స్పష్టము. "ఆశీశ్శాపసంప్రార్థనవిధులందు లూ ట్టగు" ననుచో విధి చివరిదిగాఁ బేర్కొనఁబడినది. విధిప్రభృతు లనుచోఁ బ్రభృతిశబ్దముచే నేది గ్రహింపవలె. ఆశీశ్శాపార్థములం దీ'అది' కానరాకుండుటచే వీరు 'సంప్రార్థనవిధులం దని స్పష్టముగాఁ జెప్పఁదగును గదా.

వీరు 'అనుష్ఠించునది ఇత్యాదులలో నుపదేశ మర్థ మనియు, నన్నుఁ బ్రియమ్మున నిచ్చునది యనుచో సమ్మతి యనియు' మున్నుగా "ఇట్టి యర్థవిశేషము లింకను బెక్కు గలవు గావున నర్థవిశేషద్యోతక మవు నని యధర్వణుఁడు (అదిశబ్దప్రయోగస్స్యాద్విశేషార్థే నిరీక్షితే) వచించుట యెంతయు సమంజసముగా నున్న దనియు (వ్యా.సం.స.1391) వీరు పేర్కొనిరి. అనఁగా విధిప్రభృత్యర్థవిశేషములం దనుచో నుపదేశాదులు ప్రభృతిశబ్దముచే నుద్దేశించి రేమో. కాని వి.వి.మార్గము వేఱు. "తద్ధర్మ ప్రథమైకత్వవాచకాద్ధిక్రియాపదా" త్తని చెప్పుటచే నది యెట్టియర్థవిశేషములై నను దెల్పునవు నేమో. ఇవి ప్రత్యేకలకారమున నుపదేశింపలేదు.

కాని యిట వీరు "లూట్టుపురులచో" అనుటవలన లూట్టున కాదేశ మయినవురులనే గ్రహింపవలెను. ఉపదేశాద్యర్థములు సంగ్రహింపఁబడు నన్న ముం దను లాయర్థములలో లూట్టు విధింపఁబడవలెనే. అది లేకుండ లూట్టున కాదేశ మయినవురులచో వచ్చుఅదిశబ్దమునకు విశేషార్థ మెట్లు వచ్చును?

అధర్వణుఁడు చెప్పినదే సమంజస మని తలఁచుచో వీ రిట లూట్టు

లెల్ల రట్లు నిత్యసంధినె ప్రయోగించి రని సమర్థించుటకంటె సూరిమార్గ ముచితము కాదా?

వరులవారు పొరపడిరి గాని యాశీరర్థమున 'ఎడును' ప్రత్యయము ప్రత్యేకముగాఁ జెప్పవలసియె యున్నది. అట్టియెడల 'ఎడుమ' ప్రత్యయమందలి 'మ' వర్ణమునకు హలవసానపరకతలో ద్రుతమును, (అచ్పరకతలో నిత్యసంధియు) జెప్పవలె. లేదా ఎడుమప్రత్యయముతోపాటు "ఎడును" అనునది వేఱుగా విధింపవలె. ఆరెంటికంటె సూరిమార్గము లాఘవముతో నుచితముగా లేదా? వరులవారు "ఎడును" ప్రత్యయమును గుర్తించిన సూత్రవిధానమునందలియౌచిత్యమును గుర్తించెడివా రనవచ్చును.

కావుతము :

ఒనరించుచుండుఁ గావుతమ యఖండితముగ (ఆది.8.63) ఒనరించుచుండుఁ గావుత న్నఖండితముగ- నని కవిప్రయుక్త మనఁదగును. కావుతాదులలోనిమకారస్థితి విశ్వసనీయము కాదు" (వ్యా.సం.స.1389) ఇట్లు వీరు నన్నయప్రయోగమునెడలను గవిప్రయుక్త సునుచు నిం కొక పాఠమును సృజించుటలో విశేషము లేకపోవచ్చును. ఇందుఁ దమసిద్ధాంతముతో విరోధము గల్గి నిట్లు చేసిరనవచ్చు. అట్టివిరోధ మేమి?

అథర్వణుఁడు వీనిని వివరించుటలో "డుమ" అనుదానిని మాత్రమె మవర్ణఘటితముగఁ బేర్కొని తక్కినవాని నట్లు పేర్కొనకుండుటచే డుమేతరములందు మవర్ణస్థితి లే దని తోఁచుచున్నది. వీనిలో నెద్దానియందును మకారస్థితిని నిర్వహింపఁజాలుప్రామాణికకవిప్రయోగము గానరాకాని ముద్రణములందే గాక తాళపత్రమాతృకలందును వీనిలో మకారస్థితి కన్పట్టుచున్నది. డుమలోనిమకారమునుబట్టి సామ్యముచేఁ దక్కినకావుతాదులందును స్వరసంధిలో మకారస్థితి యర్వాచీనులచేఁ బ్రక్షిప్త మగుచు

వచ్చె నని తోఁచుచున్నది. ఇష్టసిద్ధులఁ జేయు నెల్లప్పు డీశ్వరుఁడు మున్నగుచోటులందువలెనె చేసెడున్- చేసెడిన్ మున్నగువానియందును మకారాభావము న్యాయ్యము. ఇట్లగుటచేతనె గదా డుమ అని మకారఘటితము నథర్వణుఁడు విధింపవలసెను. కాఁబట్టి కావుతాదులద్రుతమునకును స్వర పరకతలో మకారాదేశము రానేర దనుట యుక్తము' (వ్యా.సం.స.1387) అని విస్తరించిరి.

డుమేతరములలో మకారస్థితిని నిర్వహింపఁజాలుప్రయోగమె లే దనుట సరి కాదు. ముద్రణములందే కాక తాళపత్రప్రతులందును మకారము గల దని వీరె చెప్పుచుండిరి కదా. పైఁగా 'స్వరసంధిలోమకారస్థితి' యనుట స్వరపరకత్వమున ద్రుతమునకు మకారము చెప్పినయీసూరివిధానము సమంజస మని వారివాక్యములె నిరూపించుచున్నవి. 'అయ్యేడుమ నీకు' ఇత్యాదిగా నెల్లెడలఁ గానవచ్చినను నట 'అయ్యేడును నీకు' అనియె కవి ప్రయుక్త మని చెప్పుచో 'ఎడుమ'ను నిర్వహింపఁజాలుప్రయోగము మాత్ర ముండును. (అయ్యేడుమ యనవుఁ డనుచో నర్థవిశేషము చెప్పుదుము.) తాళపత్రప్రతులందున్న దని 'డుమ' యంగీకరించినవీ రందె యున్న స్వర పరకతలోనిమకారము నంగీకరింపకపోవుట సక్రమమా? ఇట్లుండుటనుబట్టి యే సూరి ద్రుతమునకు మకారము విధించె నని గ్రహింపఁదగదా?

ఈమకార మర్వాచీనులచేఁ బ్రక్షిప్త మయిన దనుటయు విశ్వసింప రాకున్నది. తాళపత్రప్రతులందును నర్వాచీనులే ప్రక్షిప్తము చేసి రను టెట్లు?

'స్వరసంధియందే ప్రక్షిప్తము చేయు టేమి? హల్పరకతలో నేల చేయలేదు. గణభంగ మగు నని కాఁబోలును. అనఁగా మకారము పైస్వర ముతోఁ గూడియె యుండును గాని విడిగా 'మ' యని యుండ దన్నమాట. ఇదియు సూరిమకారవిధానమును సమర్థించుచున్నది.

డుమలోనిమకారము సామ్యముచే స్వరసంధియందుఁ బ్రక్షిప్తము

చేసి రనఁగా 'దుమ' యన్నది కూడ స్వరపరకతలోనె యున్న దని వీరు నంగీకరింతురా? (హల్పరకతలో అయ్యెడును నీకు ననురీతి ద్రుతమువర్ణము కవిప్రయుక్తమందు రని కాఁబోలును వీరు స్వరపరకస్థితిని బేర్కొనుట) హల్పరకత్వమునను 'దుమ' అని యుండఁగా 'త'వర్ణముపై స్వరసంధి యందు మాత్రమె మకారమును ('మ'వర్ణమును గాదు)ప్రక్షిప్తము చేయు టేమి? 'సామ్యము' స్వరపరకతలో మాత్రమె యనుసరించుటకుఁ గారణ మేమి?

ఇష్టసిద్ధులఁ జేయు నెప్పు డనుచో మకారము లేదు గావున చేసె డున్, చేసెడిన్ అనుచోట లేకుండుట న్యాయ్య మనిరి. ఈరెండింటికి సామ్య మేమి? చేసెడిన్ అనుచో మకారమును సూరియుఁ జెప్పలేదు. చేయు నెప్పు డనుచో చేయు నన్నది తద్ధర్మక్రియ. చేసెడిన్ అని చూపుటను బట్టి వీ రిటఁ బేర్కొన్న 'చేసెడున్' అనునదియుఁ దద్ధర్మక్రియయే తద్ధర్మక్రియలో ద్రుతమునకు మకారమును సూరియుఁ జెప్పలేదే. కావున నీతద్ధర్మక్రియలలో ద్రుతమునకు మకార మవుట న్యాయ్యమె కాదు. లక్షణ విరుద్ధమును. ఇట్లనుటనుబట్టి లూట్టులోని 'చేసెదును' అనుచో ద్రుతమునకు మకార మగుట న్యాయ్యమె. లక్షణానుగుణమును. కాఁగా లూట్టులో మకారము లే దనుటకు వీరు లాట్రూపములను జూపుటయె న్యాయ్యము గా దని గుర్తింపఁదగును.

లూట్టులో (ఎదు)'త'ద్రుతమునకు మకారము కవ్పించుచున్నను లే దనుట కధర్వణుఁడు దుమవలె 'తమ' అని చెప్పకుండుటయె కారణ మనవలె.

అధర్వణుఁడు చెప్పకున్నను 'తన్'ప్రత్యయమును వీ రిట విధింప లేదా? ప్రయోగములనుబట్టియే కదా. అట్లైె యధర్వణుఁడు 'దుమ' అని మాత్రమె చెప్పినను 'తన్'వర్ణకమందును ద్రుతమున కచ్పరకత్వమున మకారమును ప్రయోగానుగుణముగాఁ జెప్పు టుచితమె కదా.

కాఁగా నిట మకారము లే దనుటకు వయులవారు చూపినకారణములు విరుద్ధార్థకము లై సూరివిధాన ముచితమ యని నిరూపించుచున్నవి.

'కనుఁగావుత మంచు (అను.3.34) కనుఁగావుత నంచు- అని ప్రయుక్త మనఁదగును. ఇచ్చుచుండుఁ గాత మివ్వసుమతి (హరి.పూ.1.124) ఇచ్చుచుండుఁ గాత నివ్వసుమతి అని కవి ప్రయుక్తపాఠ మనఁ దగును. పయిప్రయోగములం దెల్ల మకారఘటితపాఠమువలె తాళపత్ర మాతృకలందును గలవు' (వ్యా.సం.స.1390) అని గుర్తించినవీరు కవి ప్రయుక్తపాఠములనుచు నున్నవానిని దిద్ది వానిని సాధించుసూరిలక్షణము నిరాధారముగాఁ దిరస్కరించుట యనుచిత మనక తీఱదు. ఇట్లు ప్రయోగము లను దిద్దివేసిన వీరిగ్రంథమున మాత్రము 'కవిప్రయుక్తపాఠములలో' మకారము గానరాదు గాని మూలగ్రంథములందు మకారమె కలదు. కాన సూరి యట్లు విధించుటయె సమంజసము. వీరు దీనిని దొలఁగిఁచుట కవి ప్రయోగవిరుద్ధము గాన సంగీకరింపరాకున్నది.

ఇంతకును 'గావుతమ యఖండితముగ' నన్నది బాల సాధ్య మగుట యెట్లు? తిక్కన్నగారియొండురెండు'డుమ' ప్రయోగములవంటి దగునా యిదియు.

కాని యిటఁ గూడ నచ్చరకతలోనె మకార మయ్యె నని తోఁచు చున్నది. "దానహోమజపవిధానముల్ మన కివి గలవ యేని ధరణీవలయ రాజ్య మింద యుండి ధర్మనందనుఁడొనరించుఁ గావుతమ యఖండితముగ" అనుచోఁ బద్యమునఁ బూర్వస్థలముల ననుసరించి యిటఁ గూడఁ గావుతను అనుక్రియాపదముపై నవధారణార్థక మగు'అ'శబ్దము ముండఁగా కావు తను + అ అనుచో నచ్చు పర మయినది గావునఁ బ్రస్తుతసూత్రముచే ద్రుతమునకు మకార మై 'కావుతమ' యని యయ్యె ననవచ్చును. దీనికి సంధి రాదు గావున కావుతమ యఖండితముగ. 'ధరణీవలయరాజ్యమును

దప్పక యొనరించుచుండుఁ గావుత' మనురీతి నన్వయము సముచితము గనె కుదురుచున్నది.

పెక్కు చునియ లయ్యెడుము యనవుడు, అయ్యెడుమ నీకు నిత్యాది తిక్కనప్రయోగములును ని ట్లవధారణార్థక మగు 'అ' శబ్దముతో సమన్వ యించిన నుచిత మగు నేమో పరిశీలింపవలె. అపుడివియు నిట లక్షణసాధ్య ములు గానివిశేషస్థలము లసవలసినయక్కఱ యుండదు. ఎడుము, ఎడమ యనురూపములును గొన్నియెడల నిటఁ బాఠాంతరములుగా నుంటయు విశేషమె.

ఇందు :

లూణ్మధ్యమపురులకు ముడుజ్జు లగు (26)సనుడాని నట్లు గ్రహిం చిరి. (ఉ.36సూ)

"ఇందలిమువర్ణకమునకు లోపము పాక్షికము. రక్షింపుము- రక్షింపు- ఇందము-ఇంద (-ఇదిగో పుచ్చికొమ్ము.) సూ.రా.నిఘంటువు దీని నవ్యయ మనెను. ఇందధాతురూప మనుట యుక్త మని తోఁచును' (ఉ.371) మధ్యమమువర్ణకమున కెల్లయెడల లోపము వికల్ప మని తలఁ చుటచే వీ రిట్లు పేర్కొనియుందురు. ('న ప్రాణే తు కదాచన' యనునధ ర్వణవచనమునకు విరుద్ధముగ నైనను వీరు స్వరపరకతలో ములోపము చెప్పుట విశేషమె.)

'ఇందు' ధాతు వనుట విచార్యము. 'ఇందు' అనుధాతువు గానరాదు. దీనికి వర్తమానాద్యర్థములందు రూపములును లేవు. శ.ర. ఇందము. దే.స.క్రి.ని. అని చెప్పె. దానినిబట్టి వీరు విది ధాతునిష్పన్న మని తలఁచి యుందురు. శ.ర.క్రియ యని చెప్పియు నిపాత మనుట యితరరూపములు

లేకుండుటవలనన గావచ్చును. ఇట దీనిబహువచనాంతరూపమును శర. ఇందండి మొ॥ అని చెప్పెఁ గాని ప్రయోగము నీలేదు. మొద లగున వేవో యస్పష్టము. 'ఇందము' మధ్యమపురుషైకవచన మన్నను నిందే ఇందఁడు ఇందండు అనుబహువచనాంతరూపములు లేవు. అందుకె సూ.ని. ఇది యవ్యయ మని యుండు. 'శార్ఙ మింద. అనుచో ములోపమునుబట్టి యిది లూణ్మధ్యమైకవచన (వ్యా.సం.స.1399) మనుట పొసఁగునా? స్త్రీసమక్లీబ సమములుగా నెంచుచో ఇంద, ఇందము అని రెండురూపములు నవును. ఎట్లయినను నిట ధాతువు 'ఇంద' అని చెప్పుటకుఁ దగినయాధారము లేమి దీనిని ధాతునిష్పన్నముగాఁ జెప్పుట విశ్వసింపరాకున్నది. ('కొమ్ము రూపాంతర మైన 'కో'తోఁ గూడి 'అదిగో' నిర్దేశవాచక(అవ్యయ)ముగా వీరును జెప్పిరి.(ఉ.180)

వందుదవుం :

"ఉభయప్రార్థనంబున దుగాగమంబున కత్వం బగు" (30)నను సూరిసూత్రమును వీరు "ఉభయప్రార్థనంబున లూట్టునకు దుగాగమంబును దానియుత్వంబున కత్వంబు నగు" (ఉ 37సూ) నని సవరించిరి.

"సూరి -- ప్రార్థనార్థమున దుక్కును విధింపలేదు. ప్రార్థనార్థము లూట్టె కాని లాట్టు గాదు గదా" (ఉ.371)అందు కని వీ రిట దుగాగమ మును బ్రత్యేకముగా విధించి రన్నమాట. "సూరి లాదర్థములలోఁ బ్రార్థ నార్థమును వేర్కొనియుండలేదు" (వ్యా.సం.స.1406)కాని "యాశీరాదులు" అనుచోటియాదిపదముచేఁ దద్ధర్మాదులలోఁ బ్రార్థనార్థమును సంగ్రహింప రాదా? సూరి లాట్సూత్రము నట్లు గ్రహించి వీరును దద్ధర్మాదులలోఁ బ్రార్థనమును వేర్కొనలేదు. కాని "వాసుకి మాకుఁ బ్రసన్నుఁ డయ్యెడున్" అనురీతివి లాట్టుయొక్క ప్రథమపురుషైకవచనరూపము లని యెఱుంగనగు (ఉ.370) ననిరి. మఱి ప్రార్థనార్థమున లాట్టు గాక పోవు టేమి? ఆశీరాదు లన్నప్పటియాదిశబ్దముచేతనె వీరును బ్రార్థనమును గ్రహింపవలెఁ గదా.

మూల మయినసూరిలక్షణమున మాత్ర మ ట్లీల గ్రహింపరాదు.

అది యట్లుండఁగా సం.లో వీరు "సంస్కృతవ్యాకరణవ్యాఖ్యల పద్ధతి ననుసరించి ప్రార్థనమున దుక్కున కత్వము విధించినసామర్థ్యముచే "అత ఏవ దుక్" అనురీతి నుభయప్రార్థనమున దుక్కును ఘటించుకొనవలయును (వ్యా.సం.స.1405) అని ప్రస్తుతసూత్రముచేతనె దుక్కును సాధించిరి. ఇట్టిపద్ధతి తెలుగువ్యాకరణవ్యాఖ్యలయందును గలదు."కేషాఞ్చిదుదన్తానాం నేతివిభక్తావునోలుక్ స్యా" త్తనుచిం.సూత్రవ్యాఖ్యయందహో. "ఉకారాన్తాత్ నవర్ణకవిధానమిత్యత్ర ఇదమేవసూత్రం జ్ఞాపకమ్" (కవిశి.483) అనెను. "కేషాఞ్చిదుదన్తానామ్- అనుజ్ఞాపకసూత్రముచొప్పునఁ గొన్నియుదంతములపైని మాత్రమె నప్రత్యయము నిల్చును. (వ్యా.సం.స. 507,) ఉదంతజడవాచకములకు నన్ అనుప్తమీవిభక్తివచ్చు ననుటకును నీసూత్రమె జ్ఞాపక మగుచున్నది' (వ్యా.సం.స.927) అని వీరును నట్లే వ్యాఖ్యానించిరి. నన్నయకు సమ్మత మైయున్నయిట్టిపద్ధతిని బాల.లో సమన్వయించుటకు బాధ యేమి?

సూరిలక్షణమున దురుక్తి లే దని ముందు గుర్తింపవలెను. ఇ ట్లీల యని వీరు స్పష్టముగాఁ జెప్పఁబూని రందును దోషము లేదు. కాని వీరిలక్షణము దోషగ్రస్త మయియున్నది.

వీరు దమసూత్రమున 'లూట్టునకు దుగాగమంబును' అని దుగాగమమును లూట్టునకే విధించిరి.ధాతువున కనునధికారసూత్ర మున్నను నీసూత్రమునఁ బ్రత్యేకముగా 'లూట్టునకు' అని నిర్దేశించుటచే ధాతువునకుఁ బరమైనలూట్టునకె దుగాగమ మగును. దు(క్) కిత్తు గావున లూట్టున కంత్యావయవముగా నయి వండు+ల్+దు- వండుముదు- వండుముద- యను రీతిని గావలె. ఇది యసంగతము గదా. 'లూట్టునకు' అనుట యనర్థకము. లూట్టు పరం బగు నపు డన్నఁ గొంత మేలు.

ఇంక వీ రిటఁ జెప్పినదానినిబట్టి ప్రార్థనార్థమున లూట్టుమాత్రమె

యగును. కావున 'ఉభయప్రార్థనమున' ననుటచేతనే లూట్టని స్పష్ట మగును గావున సూత్రమున దానిని మఱల(బ్రస్తావింప నక్కఱయే లేదు. ఉభయప్రార్థనంబున దుగాగమంబును- అనుతీరుగా మాత్రమె చెప్పినఁ జాలును. సూరి లూట్టులో దుగాగమము చెప్పకుండఁగాఁ దాము చెప్పుచున్న ట్లు చెప్పుటకై వీరు సూత్రముననె 'లూట్టునకు' నని చేర్చుటచే నీయనర్థము వాటిల్లిన దని గుర్తింపవచ్చును.

ఇట్లె వీరు సూరిసూత్రముకంటె విశేషముగా 'దానియుత్వంబున కత్వంబు నగు' ననుచో 'నుత్వంబున' కనుదళమునైతము స్పష్టతకు మాత్రమె. అత్వ మేకాల్లు గావున నంత్యవర్ణమునకె కదా యవును. 'ఉభయ ప్రార్థనంబున దుగాగమంబును దాని కత్వంబు నగు' నని మాత్రమె సూత్రిం చిన నుద్దిష్టార్థము సముచితముగ సిద్ధించెడిది.

'అత్వంబు నగు' అనుచోటినుశబ్దము పూర్వోక్త మగుదుగాగమము తోడిసముచ్చయమునకై వీరు ప్రయోగించిరి. కావున సూరిమతమునవలె వీరిమతమునను దుగాగమమున కత్వము నిత్యమె. "ఉభయకర్తృకప్రార్థన స్థలములం దెల్ల అత్వము కలుగుచుండును. (వ్యా.సం.స.1400) అట్టియెడ వీరు దుగాగమ మని యుత్వముతోఁ జెప్పి దానికి నిత్యముగా నత్వము చెప్ప నేల? ఆగమము నెట్లును బ్రత్యేకముగా విధించుచుండిరి గావున నత్వ ముతోనె విధించిన నుత్వమున కత్వము చేయుగౌరవము తప్పెడిది గదా. (ఉభయప్రార్థనంబున దగాగమం బగు' నని మాత్రమె సూత్రించినఁ జాలదా?)

ఉభయప్రార్థమునందు మాత్రమె వీరు దుగాగమము విధించుటచే నితరము లగులాడర్థములలోను, నితరపురుషవచనములందును, దుగాగమ ము ప్రవర్తిల్లుటకే యవకాశము లేదు. కావున నితరత్ర యత్వము లేక పోవుటతో దుగాగమవిధానము ప్రయోజనవంత మగు నని తలఁప నవకాశ మును లేదు.

వి.వి.లోఁ దద్ధర్మార్థకరూపమునందె ప్రార్థనమున 'నుభయార్థే భవే చత్వ' మ్మని యత్వము చెప్పె. లాదర్థములందుఁ బ్రార్థనమును జెప్పియుండుట వీరు సూరి ననుసరించి యది లాడ్రూపముగనె సాధించిరి.

సూరిమత మేమి? తద్ధర్మాదులలోఁ బ్రార్థనమును సూరియు సమ్మతించిన నాతఁడును దీనిని లాడ్రూపముగా సాధించుట యనవసరమే యగును. లాడంతరూపములు సాధించుసందర్భమున లజ్యంతములకుఁ బూర్వము, నంతకు ముందు చెప్పినలకారములయొక్క క్రమములోను దీనిని సాధించుటనుబట్టి 'వండుద' మన్నది లాడంతముగనె సూరి యుద్దేశించె ననక తప్పదు. (ఉభయార్థము విశేష మైన లజ్యంతములకును విదప నిది చెప్పవలె.) తద్ధర్మాదులలోఁ బ్రార్థనమును సూరి యుద్దేశింపలేదనవలె. అందుఁ బరిగణింపకుండుటయె కాక లాడర్థముల నుదాహరించు సందర్భమునను బ్రార్థనమును జూపలేదు. ఇంక వఝులవారు 'ప్రార్థనార్థకముగులాడ్రూపముగాఁ జూపిన 'ప్రసన్నుఁడయ్యెడున్' అనునదియు సూరి 'ఎడు'ప్రత్యయముగాఁ జెప్పి లాడంతముగనె సాధించెను. కావున నివి లాడ్రూపము లనువఝులవారియభిప్రాయము సూరికి సమ్మతము గా దని నిశ్చయింపనగును. అది యుచితమ.

ప్రార్థనార్థమున దుగాగమముతోడిరూపములును గానరావు. 'మనకు వండవలసియున్న దని తెలిసియున్నచో మన మపుడే వండుదుము' (వ్యా.సం.స.1400) వండుదుము వండియుండెడివార మనురీతిగా నిది సంభావనార్థముతో లాడ్రూపమె. ఇట్టియెడలఁ బ్రార్థనము గోచరింపదు. "రక్షింపుము' అనురీతియర్థములో రక్షింతు వనురీతిదుగాగమముతోడిరూపములు లే వనుట స్పష్టమె. ఇట్లె యితరపురుషలయందును.

అం.శ.శా.లో సూరి 'ధర్మంబునందు దిదుతల్లోపంబు లగు.

ఎత్వంబు దీడులు రా నగు. దువర్ణంబు రా నొండె. అవ్వర్ణకంబుమీఁది దానియుత్వంబున కత్వంబు నిత్యంబుగ నగు (ఎద) ఉభయార్థంబునందు -- వులోపంబునం గలుగదు (4-9) ఎత్వముపై దువర్ణమున కత్వము నిత్యముగాఁ జెప్పెను గావున నుభయార్థమునం దెత్వము రాకున్నను దువర్ణమున కత్వ మగు నని (వండుదము) సూరియభిప్రాయము. ఈలక్షణక్రమములో నుభయప్రార్థనము తద్ధర్మాదులలోనిదిగాఁ జెప్పవలె. కాని రక్షించెదవు- రక్షించెదు అనురీతిని ప్రార్థనార్థమున లేకుండుటంబట్టి సూరి యీమార్గమును బాల.లో విడిచిపుచ్చె ననఁదగును. వీనిని బాల.లో మార్గాంతరమున సాధించుటయు స్పష్టమె.

కావున సూరిమతమున లాదర్థములయందుఁ బ్రార్థనము లేదు· ప్రసన్నుఁ డయ్యెడున్ అనుతీరుగాఁ బ్రార్థనార్థ మిటఁ గల దనువరుల వారియభిప్రాయము సరి గామియుఁ బైని స్పష్టమె. కాఁగా సూరిమత ముచితము.

కాఁగా మనము వండుద మన్నది లాడ్రూపమె. ల్యాట్టులో సూరి దుగాగమము చెప్పలేదు. అం దత్వవిధానసామర్థ్యముచే నీసూత్రముచేతనె యిటనె దుగాగమ మగు ననవలె. ఇట్టియెడలఁ బైని వరులవారిలక్షణ మునఁ గన్పించిన యనౌచిత్య మొండు సూరిలక్షణమునను గల్గుచున్నది. దుగాగమమున కత్వము నిత్యమె యవుచో దగాగమ మని చెప్పక దుక్కును జ్ఞాపకసిద్ధము చేయుచు నత్వము విధింప నేల? చిం.లో నవర్ణ కము జ్ఞాపకము చేసినస్థలమున ఊరున, పేరున అనురీతి నవర్ణకాంతరూప ములస్థితిని సాధించుచు నది ప్రయోజనవంత మగుచున్నది. ఇట 'దు' నిల్చియున్నస్థలము లేవి?

'దు' నిల్వకున్నను స్థలాంతరమున లాఘవరూప మైనప్రయోజ నమును సాధించుటకయి సూరి దుగాగమముగాఁ జెప్పుట యొప్పుచున్నది.

చువర్ణంబుతోడ డుగ్గకారంబు తకారం బగు, ఆగమచకారంబునకు నెఱయున్నమీఁదిదానికి దుక్కు పరం బగునపుడు, పోవునకు దుజ్మాత్తులు-

అనురీతిగా నాయావిధానములందు దుక్కు పేర్కొనఁబడినది. అటఁ జెప్పిన కార్యము లీయుభయప్రార్థనస్థలమునను నగుట గమనింపవచ్చును. (పరిగ్ర హించుదము) పరిగ్రహింతము. ఆకర్ణింపుదము, పోదము మొ॥

అత్వవిధానము గౌరవ మని దగాగమమునే విధించినచో నీస్థలము లందు దుక్కుతోపాటు దక్కును గూడఁ బ్రత్యేకముగాఁ బేర్కొనవలసి యుండును. ఇట్టియవసర మనేకస్థలములఁ గల్గుటనుబట్టి యట నెల్ల గౌర వమును దగ్గించుటకుఁగా నిటనే దుగాగమ మని యత్వము చెప్పుట లాఘవ మును సంపాదించుచున్నది. ఇంక దుక్ స్థలమున నగుకార్యము లెల్ల నిట నగుటనుబట్టియు దుక్కుకంటె భిన్నముగా (దక్ అని) చెప్పుటకంటె దుగాగమముగాఁ జెప్పుటయ యుచిత మగుచున్నది.

ఇంక నిట సూరి దుక్కును ప్రధానముగా విధింపక జ్ఞాపితము చేయుటయు గమనార్హ మైయున్నది. కావున నిత్యముగనె యైనను దుగాగ మమున కత్వము చెప్పుసూరివిధి యుక్తమె.

ఇట్టిప్రయోజనము వరుసలవారిమతమున మాత్ర మేల గుర్తింపరాదు? కాని యట వీరు సూరివిధానములకంటె భిన్నముగాఁ జెప్పుకొనుటచే నీ ప్రయోజనము వీరిమతమున నెన్నరాకున్నది.

బాల. క్రియా. 90, 108 సూత్రస్థలముల నొకచో సంగ్రహించుచు వీరు "తద్ధర్మాద్యర్థకము నుభయప్రార్థనాద్యర్థకము నగుదుక్కుతోఁగూడ- (ఉ. 94సూ) అని యుభయప్రార్థనార్థకదుక్కును వేఱుగాఁ బరిగణించిరి. వేఱు గాఁ జెప్పునప్పుడు దుక్కు యన నేల? దక్కన్న నందుఁ గ్రొత్తగా నేర్పడు గౌరవ మేమి?

'పోవునకు దుజ్కృత్తులు' (ఉ. 102పూ) అనుచో మాత్ర ముభయ ప్రార్థనార్థమును వేఱుగాఁ బ్రస్తావింపలేదు. అయ్యు పోవుదము-పోదము అనియుఁ జూపిరి. ఈయొక్కదానికై యుభయప్రార్థనమున దుగాగమ మని చెప్పవలెనా?

ఏ మైనను వీరిక్రియా. 102. సూత్రవివరణములనుబట్టి దుక్కు-అనుదానిచే నుభయప్రార్థనమందలిదుక్కును గ్రహింపఁబడుట వీరు నుద్దేశించిరనవచ్చును. కాన సూరి సాధించినప్రయోజనము వీరిలక్షణమునను గలదు గాన దగాగమ మనకుండ దుగాగమ మను టుచితమె యనుచు నాపక్షమున ఉ. క్రియా. 94 సూత్రమున నుభయప్రార్థనాద్యర్థక మగుదుక్కును వేఱుగాఁ బ్రస్తావించుటయె యనుచిత మని నిర్ణయింపఁదగును.

అయ్యు దుగాగమము సూరి జ్ఞాపితము చేయఁగా వీరు ప్రత్యేకముగా విధించుట స్పష్టతకే యనవలెను. 'దు' నిలువకుండుటనుబట్టి సూరి దానిని బ్రత్యేకముగా విధించుటకంటె శాస్త్రీయ మగుప్రయోజనమునకై జ్ఞాపితము చేసె ననఁదగు నది యుచితము గదా.

పరిగ్రహింతము. నిశ్చయము గాని ప్రార్థనము లేదు. చూతమ యంచు. మానసోద్దిష్టప్రేరణము మాత్రెము (వ్యా.సం.స. 1401) ఇట్టి స్థలముల నెల్లఁ బ్రార్థన మంతగాఁ గన్పట్టదు. అస్మచ్ఛబ్దవాచ్యుఁడు యుష్మచ్ఛబ్దవాచ్యుని బ్రేరించుట మాత్రమె తఱచుగాఁ దోఁచుచుండును' (వ్యా.సం.స. 1400) అని వీ రింతకుముందు పేర్కొనిరి. దీనింబట్టి సూరి 'ఉభయ ప్రార్థన మనుట సరి గా దేమో యనునభిప్రాయము గల్గుచున్నను, వీరు నిట (దీనిని బొట్టుగాఁ బేర్కొనుటనుబట్టియు) నుభయప్రార్థనంబున నని సూరివలెనె తమసూత్రమునఁ జెప్పుటనుబట్టియుఁ బూర్వపుఁదమయభిప్రాయమును విడిచిపుచ్చుకొని రనఁదగు.

కాఁగా సూరిసూత్రమ సూక్తము.

మముజ్ఞా :

బాల. క్రియా. 31, 32 సూత్రము లట్ల గ్రహించిరి. (ఉ. 38, 39 సూ.)

'ము-డుక్ అనెడిప్రార్థనాద్యర్థకమధ్యమపురుషప్రత్యయములప్రత్యాహారమె ముక్ అనునది యని చెప్పినఁజాలును. అట్లయినను సూరి

యట్టివిషయమునె బా.క్రి.31సూత్రమున మధ్యమముదుజ్ఞులు ముజ్ఞ నాఁబడు అని స్పష్టార్థముగా రచించెను' (వ్యా.సం.స.1533)

ఆసూరిసూత్రము నట్లు గ్రహించి యిటఁ జెప్పినవీరియభిప్రాయము పైనట్లు స్పష్టతయె కాని సూరి యట్లు స్పష్టతకయియే చెప్పెనా యని సందేహము. లకారంబునకు డుభ్రూవురునుముణ్ - అనుచో 'ఇకారంబు ప్రత్యాహారార్థంబు' అని సూరి స్పష్టము చేసెను. ఇచట డుజ్‌లో జకార మిద్వర్ణమె. 'జిత్తు బిందుపూర్వం బగు' నని ముందుబిందువు చేరుట ప్రయోజనముగా నుద్దేశింపఁబడిన దనుట స్పష్టము. అయ్యి మువర్ణముతో దీనింగూర్చి ప్రత్యాహారము చేయుటలో నడ్డంకి లేకపోవచ్చును. కాని యిట్లు చేయుతలఁపు సూరి కున్నట్లు తోఁపకున్నది. సూరి ప్రత్యేకముగాఁ బేర్కొన్నచోఁ దప్పఁ బ్రత్యాహార మితరత్ర చేయుట గానరాదు.

అదాదులు

'సంప్రార్థనంబున ముజ్ఞన కదాదులు విభాష ననుప్రయుక్తంబు లగు' (33) సనుసూరిలక్షణమును వీరు"సంప్రార్థనంబున ముజ్ఞనకు అఆ ఇఈఉఊఅయ్యఅన్న మున్నగునవి విభాష ననుప్రయుక్తము లగు'(ఉ.40) నని చెప్పిరి. సూరి 'అదాదు' లన్నదానిని వీరుసూత్రముననె వివరించి చెప్పుటయె యిందలిమార్పు.

అదాదులలో సూరి పేర్కొన్న ఎ,ఏ,ఒ,ఓలను వీరు తొలగించిరి. దానింగూర్చి పై సూత్రమున గమనింతము. వీనిని బరిహరించినమాత్రమున నదాదు లనుటలో దొసఁగు లేదు. అదాదు లేవియో యవి యన్ని నిర్దేశింప లేదు. 'మున్నగునవి' యని సూత్రమున నిల్పిరే కదా. అన్నింటిని నిర్దే శించునప్పటికిని వాని నెల్ల సూత్రముననే పఠించుట గౌరవమాత్రమునకె. అదాదు లని చెప్పి యవి యేవో వివరణమునఁ దెల్పుట యుక్తము గదా.

ఏమ్యాదులకు నిత్యాదులలో నవి కొన్ని సూత్రమునఁ బఠించిరా?

సూత్రమును వీరు వ్యాఖ్యానప్రాయముగాఁ జెప్పి రనఁదగు. సూరి సూత్రము సూక్తము.

'అదాదులలోని ఇ శబ్దమును నిర్వహించు ప్రబలప్రయోగము కానరాదు'. దీనికిఁ గారణము 'నన్నయ సంప్రార్థనార్థకాదీ' త్తని వచించుట చేత ఇశబ్ద మిట నన్నయ్యకు సమ్మతము కా దని తోఁచుచున్నది' (వ్యా.సం.స.1416) అయిన సూరి అదాదులలో 'ఇ'వర్ణమును బఠింపరా దని వీ రుద్దేశించి రేమో. కాని ఉ.లోవీరు ఇవర్ణమును గూడ నీసూత్రమునఁ బఠించిరి. (అయ్యు దీనికిఁ బ్రయోగము చూపలేదు.) 'సంప్రార్థనార్థకాదీత్' అనుచో 'ఈత్' అనెఁ గాన 'ఇ'వర్ణము గ్రహింపఁబడ దని యెంచినవీరు 'ఉదాత్తౌ ప్రశ్నలక్షణౌ భవతః' అనుచో 'అత్' అన్నను 'అ'వర్ణమునుచిం. లోనె గ్రహించిరి. 'అచ్చతుష్కం భవేత్' అనునధర్వణలక్షణవివరణమున' హ్రస్వదీర్ఘము లగుఇఈలు గ్రహించి చెప్పుమి. చెప్పుమీ' (వాం.సం.స. 1410) అని యుదాహరించిరి. సూరి అదాదులలో 'ఇ' పేర్కొనుట సముచితమె. (నన్నయాధర్వణసమ్మతము ననవలె.)

వినవె-వినరె:

'ఎదాదు లనుప్రయుక్తంబు లగునపుడు ముజ్ఞునకు వుజీ రుజీ యగు' (34) ననుసూరిలక్షణమును వీరు దమగ్రంథమునఁ దొలఁగించిరి. ఈలక్షణముచే సిద్ధించురూపములను సాధించుటకై వయులవారు మార్గాంతరమున వే తొకరెండుసూత్రములు చెప్పిరి.

'వ్యతిరేకార్థకక్రియలమీఁద ఎఎటఓఆయ్యఅన్నఅమ్మమున్నదునవి నిల్చుటచే నది ప్రార్థనాద్యర్థకములగును.(బాల.లోలేదు.) (ఉ.41.సూ) ఇట్టి లక్షణము బాల.లో లేకుండు టుచితము. ఇట్టిరూపములు బాల.34సూ. సాధించుచున్నది గదా. ఆసూరిసూత్రములు ఉ.లో లేకుండుటయు, బాల.లో లేనియీసూత్ర మిట నుండుటయు సరి గాదు.

ఏవి మొదలుగాఁ గొన్నింటిని నిర్దేశించినను వీరు సూత్రమున మున్నగునవి' యనక తప్ప లేదు. అట్టి వీనియన్నింటిని సూత్రమున కెక్కించుట యేల? అన్నింటిని నిర్దేశించినను నివి పెక్కు లయినపుడు సూత్రమునఁ బేర్కొనుట గౌరవమునకె. సూరి చెప్పినట్లు 'ఏదాదులు' అని సూత్రమున నుంచి యవి వివరణమునఁ దెల్పుట లాఘవముతో నుచిత మైయుండును.

ఏవి- మున్నగునవి నిల్చుటచే ననుటచే నవి చేరుట పూర్వసిద్ధముగాఁ జెప్పవలె. వ్యతిరేకక్రియలపై వీనినిలుకడ యిచటను వీరు విధింపలేదు. ఇంక విధానసామర్థ్యముచే నీసూత్రముచేతనె నిల్చు ననవలె. బాల.క్రియా. 30.సూత్రమునెడల వీరివిధానము స్మరింపఁదగును. దాని నట్లు మార్చిన వీ రిట నిట్లు చెప్పుట విరుద్ధము గదా? 'ఏ-ప్రభృతులు నిల్చుటచేఁ బ్రార్థ నాద్యర్థవిశేషములు గల్గు ననుటకంటెఁ బ్రార్థనాద్యర్థవిశేషములందు ఏ-ప్రభృతులు చేరు నని చెప్పుట శాస్త్రమార్గమున కనుగుణ మైయుండును.

'వ్యతిరేకక్రియలమీఁద' నని సామాన్యముగాఁ జెప్పుటచే వ్యతిరేకక్రియ లెల్ల నెదాదియోగమునఁ బ్రార్థనాద్యర్థకములు గావలె. వీ రిట నెల్ల యెడల వ్యతిరేకార్థకమధ్యమపురుషక్రియలనే చూపిరి. ప్రార్థనార్థ మెల్ల మధ్యమపురుషయందే సంభవము గావునఁ బ్రత్యేకముగా మధ్యమపురుష క్రియలమీఁద' నని చెప్ప నవసరము లే దనుకొనిరా? అయిన ఉ.35సూత్రమున 'లూఙ్మధ్యమపురులచో' నని యేల చెప్పిరి.

వాసుకి మాకుఁ బ్రసన్నుఁ డయ్యెడున్. ఘోరఫణిరాజులు మాకుఁ బ్రసన్నులయ్యెడున్ అనుచోఁ బ్రార్థనార్థకక్రియ ప్రథమపురుషయం దుండుట గుర్తించితిమి. కాఁగా (వారు) ప్రసన్ను లయ్యెడున్ అనునర్థమున ప్రసన్నులు కారే ఇట్లే రాదే,పంపఁడటయ్య ఇత్యాదిగాఁ బ్రథమపురుషయందును బ్రార్థనార్థకరూప మేర్పడు నని చెప్పవలె.

కావున 'వ్యతిరేకక్రియలపై' నని సామాన్యముగాఁ గాక 'వ్యతిరేక

మధ్యమక్రియలపై' నని వీరు చెప్పుకొనవలసియున్నది. సూరి శ.ల.సం. లో 'వ్యతిరేకమధ్యమంబు మీఁద నెదాదు లగు సంప్రార్థనపరంబు లగు' (92)ననెను.

'ప్రార్థనాద్యర్థక' అనుచో నాదిశబ్దముచే వీరు ప్రశ్నాద్యర్థము లుద్దేశించిరి. (వ్యా.సం.స.1410)

"సూరి --- ప్రార్థనాద్యర్థకముజ్ఞనకు ఎదాదు లనుప్రయుక్త మగు నపుడు -- (ఉ.373) అని వఝులవారు పేర్కొనుట సరి కాదు. సూరి అదాదులు (ఎదాదు లిందలివే) సంప్రార్థనమున ననుప్రయుక్తము చేసెను. కాని 'ఆది'శబ్దమును సూరి ప్రయోగింపలేదు. (ఉ.40.సూ) కావునఁ బ్రార్థనాద్యర్థక మని సూరియాశయముగాఁ జెప్ప(వ్యా.సం.స.1416)రాదు. చిం.ఆశయము గ్రంథాంతరమునఁ జూతము.

ఇఁక వీరు విశేషముగాఁ జెప్పినఆదిశబ్దముచే గ్రహింపఁబడువ్యతిరేకవ్యంజకప్రశ్నాద్యర్థములుమాత్రముప్రార్థనార్థకములవలె మధ్యమక్రియల పైనె యగు నని చెప్పుటకు వీలు లేదు. నృపులు లేరో -లేరా- ఉన్నారు. వేట రారో- రాలేదా? వచ్చిరి. మేము కామో- కామా? అవుదుము. ఇట్లిది వ్యతిరేకక్రియ లన్నింటిపైఁ గలుగును.

కాఁగా మధ్యమక్రియలపై మాత్రమె గలప్రార్థనార్థమును నెల్లెడలఁ గలవ్యతిరేకవ్యంజకప్రశ్నార్థమును గలిపి 'ప్రార్థనాద్యర్థకము'గాఁ గూర్చుటెట్లు పొసఁగును? చిత్తశాంతి యొనర్పవే- నన్నుఁజూచి నగరె. వ్యా.సం.స.1415.

కాఁగా నిట వీ రాదిశబ్దమును జేర్చుట సరి గా దని నిశ్చయింపఁదగును. అట్లు చెప్పనిసూరిలక్షణము సమంజసము.

వ్యతిరేకవ్యంజకప్రశ్నార్థము వ్యతిరేకక్రియలయెడనే కాక, చెల్లునయ్యె, యనుతీరుగా తద్ధర్మభూతక్రియలయెడఁ గూడఁ గలదు. కావున (ప్రౌ.క్రి.2,4.5)వీరు వ్యతిరేకక్రియలయెడ మాత్రమె చెప్పుటయు సరికాదు.

'వ్యతిరేకక్రియలు- ప్రార్థనాద్యర్థకము లగును' అనువీరిలక్షణముచే వీనిపైని నిల్చినఏదాదు లనుప్రయుక్తము లనియె వీరును దలఁచి రనవచ్చు. కాఁగా నీయంశమున సూరితో విభేదము లేదు.

ముఖ్య మైనమార్పు సూరి ప్రార్థనార్థకక్రియపై నెదాదులను జేర్ప వీరు వ్యతిరేకక్రియ ప్రార్థనాద్యర్థక మగు ననుట. వ్యతిరేకక్రియ ప్రార్థనాద్యర్థక మగు నన వ్యతిరేకార్థవిశిష్ట మగుప్రార్థనార్థక మగు ననుసందేహమున కవకాశము గల్గుచున్నది.' నన్నుఁ బంపవే' యనుచోఁ 'బంపవు'అను వ్యతిరేకక్రియ ఏతోఁడియోగమువలనఁ బ్రార్థనార్థమును బొంది 'పంపకుము' అనురీతిగాఁ బ్రార్థనార్థము గల్గును గదా. వ్యతిరేకార్థము నశించుట యెట్లు? తెలుఁగున నదాదులు పెక్కిటిపైఁ గాననవును. కాని విరుద్ధార్థక మవుట మాత్ర మిచ్చుటనే యనవలె. (పంపవే-పంపుమా)

నన్నుఁ జూచి నగరె యనుచో 'నగరు' అనువ్యతిరేకక్రియపై 'ఎ' అనునది చేరి 'నగరె' అని కాఁగా 'నగరు' అనుక్రియయొక్క వ్యతిరేకార్థము ప్రశ్నార్థయుక్త మగును. దీనికి వాచ్య మగునర్థము నగువారు కారా యనియె. పిదప 'నగుదురు' అనునర్థము వ్యంగ్యముగా సిద్ధించును.

చిత్తశాంతి యొనర్పవే యనుచో నిట్లు గాదు. ఒనర్పవు- అనువ్యతిరేకక్రియపై 'ఏ' యనునది చేరఁగా నేర్పడిన 'ఒనర్పవె' యనుదానిచే 'ఒనర్పుము' అనునదే వాచ్య మగునర్థము. వీని నెల్ల నొకేకోవకుఁ జెంది నవిగా (వ్యా.సం.స.1415) వఝలవారు చూపుట సరి కాదు.

ఈభేదమునుబట్టియె 'ఒనర్పవె' యనురీతివి "ఒనర్పుము" అను రీతిప్రార్థనార్థకరూపమునుండి సాధించుటయె యుచిత మనియు నట్టిసూరి లక్షణ మర్థక్రమానుగుణ మనియును నిశ్చయింపవచ్చును.

అజరత్కారుఁ గని చెప్పవయ్యె వాని నెఱుఁగు దేని, చెప్పుమయ్యె తపతికపత్యుల మైనతెలుఁగు (వ్యా.సం.స.1415) అనుచోఁ జెప్పవయ్యె చెప్పవయ్యె యనునవి సమానార్థకములు. చెప్పుమయ్యె యనుదానినుండి చెప్పవయ్యెయని సాధించినసూరిమత ముచితము.

సూరి యెదాదిపరకత్వమున ముజ్జుస్థానమున వుజీ, రుజీ విధించెను. ముదుజ్జులస్థానమున నైన వగుటచే నాయర్థమె సహజము గాన పంపవే యనురీతివానికి పంపుము అనురీతిగా నర్థ ముండుట సముచితముగ సూరి మతమున సిద్ధించుచున్నది.

ప్రొద్దు వోయెడుఁ బదవమ్మ ముద్దుగుమ్మ (విజ.3.207)చూతము పదరమ్మ (కువ.4.142) పదవే పదరమ్మ యనునీరీతిప్రయోగములు సూరి విధానము నెంతయు సమర్థించుచున్నవి. ఇట వ్యతిరేకక్రియలపై ఎదాదులు చేయవలె నన్న పోవె, పోరమ్మ యనియె యవును.పోవుధాతువునకు వ్యతి రేకార్థమునఁ బదవు, బదరు అనువిధ మైనరూపము లుండవు గదా. పదము పదఁడు అనువానిలో వరుులవారు గుర్తించినవిశేషార్థము వ్యతిరేకక్రియలం దెట్లు సాధ్యము? ఇంక వీరిలక్షణముచే సాధ్యములు గాని యీయవి కవి ప్రయుక్తములు గా వనవలె నేమో.

వ్యతిరేకక్రియనుండి యీరూపములను సాధించువీరిలక్షణము "ఏదోతౌవ్యతిరేకాదసి సంప్రార్థనపరౌ క్రియాణాం స్తః" అనుచిం.లక్షణము ననుసరించియున్న దనుట స్పష్టమె.

సూరియు మొదట నీవరుులవారిపద్ధతిలో ననఁగాఁ జిం.మార్గములోనె వీనిని నిరూపించుట గమనింపవచ్చును. "అదాదిదీర్ఘులు మధ్యమముదుజ్జుల మీఁద నొండె నగు- వ్యతిరేకమధ్యమంబు మీఁద (వీరు దమ 41.సూ.లో మధ్యమమున కనకుంట గమనించితిమి. చిం.ని గ్రహించుచునే సూరి యుచి తముగాఁ జెప్పెను.) నెదాదులు సంప్రార్థనపరంబు లగు" (శ.సం.87,92) కాఁగా చిం.పద్ధతి యర్థ మయియుండియు, సూరి బాల.లో నామార్గమును

బరిహరించి ముడులజకు వుజీ,రుజీ విధించుట యనాలోచితముగ ననఁదగునా? శబ్దస్వరూపమునందలిసామ్యముకంటె నర్థము ప్రధాన మని సూరి ముజనకు వుజీ రుజీ విధించెను. ఇందలియౌచిత్యము నెన్నక వరుులవారు మఱలఁ జిం. మార్గమును బునరుద్ధరించుట యేల?

'వీరితరువాతిసూత్రమె పైసూరిప్రణాళిక యుచిత మని నిరూపించు.

వినతంవె :

'ఏఏలయోగమున వ్యతిరేకప్రార్థనాద్యర్థకమువర్ణకముకారమునకు వకారాదేశ మగును' (ఉ.42)

'ఏఏలయోగమున' ననుటచేతనె ఏఏలు చేరుటను సాధించుకొనవలె. అనఁగా బాల.క్రియా.30.సూత్రమునొద్ద వీరు తలఁచినయనౌచిత్యమె వీరిసూత్రమునను గల్గిన దన్న మాట. సంప్రార్థమున ముజనకు వీరు ఏఏలనుప్రయుక్తములుగాఁ జెప్పలేదు. సూరి యట్లు చెప్పుటను దిరస్కరించిరి కదా. కావున ఏఏలు ప్రస్తుతసూత్రముచేతనె వచ్చు ననుకొనవలె. అపుడు వీరు ఉ.క్రి.37సూత్రమున దుగాగమమును జెప్పుటయు సూరి యట్లు చెప్పలే దని విమర్శించుటయు నసంగతములు.

సూరి(వలె వీరును) "సంప్రార్థనంబున' నని ప్రార్థనముననె ముజనకదాదులయనుప్రయోగమును జెప్పెను. కాని యిట వీరు "పార్థనాద్యర్థక" మని యాదిశబ్దము చేర్చిరి. ఈమువర్ణకము లూట్టువువర్ణమున కైనది. లూట్టు ఆశీశ్శాపసంప్రార్థనవిధులం దగును. మఱి యిటఁ బ్రార్థనాద్యర్థకమన నాదిశబ్దముచే నేది గ్రహింపవలె. ఆశీశ్శాపవిధులం దీకార్య మయినట్లు వీ రొక్కలక్ష్యమును జూపలేదు. వీ రధికముగాఁ జేర్చినయాదిశబ్దము నిరర్థకము.

"మువర్ణకముకారమున" కనుచో ముకారమున కన్నది యచ్చుపొర

పాటు గావచ్చును. మువర్ణక"మ"కారమున కని యుండదగును. (ముకార మన మువర్ణము మొత్త మగును. అట్టియెడల మువర్ణకమున కన్ననే చాలు. మఱలముకారమున కనఁబని లేదు.ముకారమునం దుత్వమునకై యయి వినకుమ్వే యని యపరూప మేర్పడు ప్రమాదమును గలదు.) సూరి ముఖులకు వురులు విధించెను. జీర్ణత్వమునుబట్టి యాతఁ డట్లు చెప్పుట లాఘవము.

మకారమునకు అనుచోటిషష్ఠిచేతనె మకారముస్థానమున నని యర్థ మగును కావున. "వకారాదేశ" మగు నని "యాదేశము"గాఁ జెప్పుట యవసరము గాదు.

ఈసూత్రముచే వీరు లక్ష్యానుసారముగా సూరిప్రణాళికపై వు మఱలిరని స్పష్టము. వినవు + ఎ-వినవె యనుచో వ్యతిరేకక్రియపై నెత్వ మగు నన్నవీరు,వ్యతిరేకక్రియ వినకువు అనురీతి నుండదు గాన సూరిమార్గమును ద్రొక్కి 'వినకుము' అను(వ్యతిరేక)ప్రార్థనార్థకక్రియాపదమునుండియె మకారమునకు వకారమును విధించి సాధించికొనవలసివచ్చినది. 'వినకువె' యన్నది 'వినకుము' అనుదానినుండి సాధించినట్లై, వినవె (వినరె) యన్నది వినుము (వినుఁడు) అన్నదానినుండి సాధించుట సక్రమ మని వరులవారియీసూత్రము సూచించుచున్న దని గమనింపవచ్చును.

సూరిపక్షమున వినవె-వినరె వినకువె వినకురె వినవయ్య మున్నగు చోటులందు వినుము+ఎ-వినవె వినకుము+ఎ- వినకువె- -అనురీతిని బదచ్ఛేదము-- ఇది యెంతయు నస్వాభావికము నసత్యము ననుటకు సందియము లే (వ్యా.సం.స.1418) దన్నవీ రిట వినకుము + ఎ- వినకువె పడకుము + ఎ పడకువె' యని సాధించుట స్వాభావికమును, సత్యము నై యున్నదా? వినకుము + ఎ- వినకువె యనుట స్వాభావికము కాఁగా వినుము + ఎ- వినవె యన్నదే యస్వాభావికమా?

వినవు—ఎ—వినవె— వినుము అనుదానికంటె వినుము + ఎ-వినవె—

వినుము అనురీతిప్రక్రియ స్వాభావిక మనుటలో సందియ మక్కఱ లేదు. 'వినవె' -యనుచోటిశబ్దముసామ్యము (చిం.) ననుసరించి. వీ రిది స్వాభావిక మనుకొని శ్రమో. కాని యర్థస్వరూపము స్వాభావికమా? కారే-కారా-అగుదురు అన్నట్లుగా వినవే- వినువా- వినుము అని యగు ననుకొంటకు వీలు లే దని పైని గమనించితిమి. అర్థవంత మగుసూరిప్రక్రియయె సమంజసము.

చూవె-చూరె :

ప్రార్థనమున ముజ్జునకు ఎఏ లనుప్రయుక్తములు గా వనియు వుజీరుజీ రా వనియుఁ జెప్పుట వీరియుద్దేశ్య మనుట స్పష్టము. కాని వీరే తరువాత నొకసూత్ర మిట్లు పేర్కొనిరి.

'చూచుధాతుప్రార్థనాద్యర్థక సంక్షేపరూపము లగు చుమ్ము-చుము (చూడుము) చుండు- చుఁడు(చూడుఁడు) అనునవి యెదాద్యనుప్రయోగమున చూవె-చువ్వె (చూడవె) చూరె (చూడరె) అనురూపముల నంది-'(ఉ.43.బాల.లో లేదు.) నిట్టిసూత్ర ముండ నవసరము లేదు. చుమ్ము, చుండు అనునవి యేర్పడిన బాల.క్రియా.34సూ.చే నీరూపము లేర్పడును.

చూడుము-చూడుఁడు అనువానిసంక్షేపరూపము లనుటచేతనె చుమ్ము చుండు అనురూపములు సిద్ధించు నని వీరు దలఁచియుందురు. చూఁము, చూడుఁడు అనువానిప్రక్రియ స్పష్టమె.

చుమ్ము చుండు అనువానిప్రక్రియయు నూహింప నవకాశము లేకపోలేదు. చూచు + ము, చూచు + డుఙ్ 'అనుచో చూచున కర్థవిశేషమున ముజ్జ్వరకత్వమునందు 'చు'లోపమును క్రియా.101సూత్రమునందలి బహుళపదముచే సాధించుకొనవచ్చును. అపుడు చూ + ము,చూ+డుఙ్ అని కాఁగా, చుమ్ము,చుండు-(లెమ్ము- లెండు) అని యేర్పడు. అఁటయిఁక

చుఁడుసూత్రము ననుసరించిఖండబిందువును నిర్బాధ మగుట 'చుఁడు' అనియు నగును. 'చుమ్మీ' అనుదాని నక్కటాదులలోఁ జేర్చుటచే 'చుము' అనియు నగు.

సంక్షేపరూపము లనుటకంటె నిట్లు ప్రక్రియనూహించుట యుచితమె. అర్థవిశేషమును బ్రస్తావించిరే కదా.

చుమ్మీ, చుఁడు అనువీనియందలిముదుఙ్జులు మధ్యమముదుఙ్జులె కాన 'బాల.క్రియా.33సూ.చే చుమ్మీ చుమీ ఇత్యాదు లగు. బాల.క్రి.34 సూ.లే వే లేరే యనురీతిని చూవె చూరె యనియు నేర్పడును.ఇ ట్లేర్పడుట యసంగత మను (వ్యా.సం.స.1420) వీరియభిప్రాయము సరి కాదు. ఇమ్మీ+ఎ-ఈవె,ఇండు+ఎ-ఈరె.

ఇ ట్లీరూపములు క్రియా.34.సూ.చే సిద్ధించుచునే యుండఁగా వీనికై వే ఱొకసూత్రము రచింప నవసరము బాల.లో లేదు గదా.

వఝులవారిలక్షణముచే నీరూపము లేర్పడు టెట్లు? వ్యతిరేకార్థమున చూవు, చూరు అని యుండవు గాన వీరు వినవె, వినరె యన్నవి సాధించినపద్ధతిలో చూవె, చూరె యన్నవి సాధ్యములు గావు, (చూడవె, చూడరె యని యగును.) 'ఎదాద్యనుప్రయోగమున- చూవె చూరె అను రూపము లందు' ననఁగా నిది నిపాతసూత్రము గాఁబోలును. ఎదాద్యనుప్రయోగమును నీనిపాతసూత్రముచేతనె యగు ననవలె. ప్రార్థనార్థకముల యైనను ఉ.క్రి.సూ.చే ఎదాద్యనుప్రయోగ మెట్లు? ఇట 'ఎదాదు లన్నవీరు 40.సూ.లో నదాదు లనియు, 41సూ.లో నెదాదు లనియుఁ జెప్పక యందుఁ గొన్నింటిని సూత్రముననే యేల పఠించిరో తెలియదు.

'నామములును యథాప్రయోగముగ అదాదులతోఁ గూడి యర్థవిశేషముల నిచ్చుచుండును. నే నొకబ్రాహ్మణుండనె- ద్రుపదమహారాజులె- అదాదులు -క్రియా40.సూ.వివ)' (ఉ.374) అనువీరివివరణము నను.

సరించి యెదాద్యనుప్రయోగ ముక్త మందమా? ఇట వీరు అదాదులు అని చెప్పి 40.సూత్రమును జూడు మనిరి. ఆసూత్రములో అదాదు లని చెప్పక వానిని నిర్దేశించిరి. అందు ఏఏలు లేవు. ఇంక నెదాదు లన నేవి? వీ రావిషయమును మఱచిరా? బ్రాహ్మణుండనె, ద్రుపదమహారాజులె యనుచో నెత్వమును జూపిరి. ఎదాదు లదాదులలోఁ గల వేమో యని సందేహింపకుండ 40సూ. చూడు మనిరి.

ఇచ్చటివివరణము ననుసరించి యచ్చట (40.సూ.)నున్న 'మున్నగు'శబ్దముచే ఎఏఒఓలు గ్రహింతమా? అపు డట చూడుమే (చూడవే) వండుఁడో (వండరో) ఇత్యాదిగా రూపములు సిద్ధింపఁగలవు. "చూడుమే మున్నగురూపములు లే వని" (ఉ 374) వీరును స్పష్టము చేసిరి. కాన నట నదాదులలో ఎఏప్రభృతులు గ్రహింపరాదు.

ఇంతకు నిట వీరు 40సూత్రమున మఱచనకె యదాదులయనుప్రయోగమును జెప్పిరి. బ్రాహ్మణుండనె ఇత్యాదుల నితరస్థలముల నె ట్లయినది? వివరణముచే నగునా? సూత్రముగాఁ జెప్పి యదాదులలో నెదాదులను బేర్కొన్నబా గుండెడిది.

ఈవివరణమున వీరు 'నామము' లన్నది సుబంతము లనునర్థమునఁ (బ్రాహ్మణుండనె మొ॥) బ్రయోగించుట విశేషము. వ్యాకరణమున దీనికిఁ బ్రాతిపదిక మనియ యర్థము. క్రియ లనఁగాఁ దిజంతము లని చూపిరి. కాఁగా నామము (క్రియ)లనక పదసామాన్యముపైఁ జేరుట నిం కొకతీరుగఁ జెప్పఁదగును.

ఈపదము లదాదులతోఁ గూడి యర్థవిశేషము నిచ్చు ననుటకంటె నర్థవిశేషమున నదాదులు చేరుటను జెప్పిన నుచితముగా నుండెడిది.

ఇఁకఁ బ్రస్తుతస్థలమున నెదాదు లనఁగా నేవో వీరు స్పష్టముగాఁ జెప్పలేదు. ఉదాహరణములనుబట్టి ఎ,ఏలు రెండె యగునా? అయిన 'ఎఏ'

అని స్పష్టముగా నిర్దేశించిన సరిపోవుదానికి 'ఆది'శబ్ద మేల? పెక్కు లున్న చోట్ల సూత్రమునన గొన్ని నిర్దేశించి మున్నగున వనుటయు ఎ,ఏలు రెండే యుండ నిట మాత్రము ఎదాదు లనుటయు వింత గాక తప్పదు. ఎదాదు లనుప్రయుక్త మగునపుడు 'చూవె- చూరె' యగు ననిరి. దీర్ఘ ముప లక్షణ మనుకొనవలె. ఎదాదులలో నేది యనుప్రయుక్త మయినను చూవె, చూరె అనియె యగు నని తలంచుటకు నవకాశము గల్గుఁ గదా. కాక యెదాదులలో నితరము లనుప్రయుక్తము లయినపు డిట్టిమార్గమున రూపము లగు నని చెప్పుచో నెదాదు లనుటయు నొప్పును.

అయిన నెదాదు లేవి? సూరిగారియెదాదులలో ఎఏ,ఒఓ అయ్య మున్నగున వున్నవి. అ వన్నియు నిట గ్రహింపవచ్చునా? అయినచోఁ జూవయ్య, చూరయ్య అనియె కావలెను. చుమ్మయ్య, చుండయ్య యను రీతిరూపము లసాధువు లగును. అట్టియెడల లోఁగడ సూరిలక్షణమున వీరు చూపినదోషము (ఉ.373. దీనింగూర్చి పైని జూతము) వీరిలక్షణమునను నేర్పడును సిద్ధుఁడఁ జు మయ (భోజ.2.190) రప్పింపవలెఁ జుమయ్య (కాశీ.6.32) [సూ.ని.] కాన నయ్యాదు లిచ్చట నెదాదులలో లే వనవలె. పోసీ ఒఓలు గలవా? చేయవలయుఁ జుందొ [రుక్మాం.1.126] తప్పగుఁ జుఁదో [కాశీ.5.270][సూ.ని.] అనురీతి వసాధువు లగును. కావున ఒఓలు గూడ నిట నెదాదులలో లే వనవలె.

"ఇట్టిచూవె మున్నగుచోటులు తప్ప మ తెచ్చుటను ప్రార్థనాద్యర్థక మధ్యమపురుషపై ఎఏలు నిల్చుట లేదు. చూడుమే మున్నగురూపములు లే వని తాత్పర్యము' [ఉ.374]అని వీరే ఎఏలు మాత్రమె యని స్పష్టము చేసిరి. 'ఎదాది' అనుచోటియాదిశబ్దముచే 'ఏ' అనున దొక్కటి గ్రహింపవలె నన్న మాట. ఎఏ లని యిట స్పష్టముగా నిర్దేశింపఁదగును. 40,సూత్రమున అదాదు లనియు, 41సూత్రమున నెదాదు లనియు వీరు చెప్పఁదగును.

ఏ మైన నిటఁ జూవె, (చూరె) మున్నగుచోట్లఁ ముజపై ఎఏలు

వినుము అనురీతిప్రక్రియ స్వాభావిక మనుటలో సందియ మక్కఱ లేదు. 'వినవె' -యనుచో టిశబ్దముసామ్యము (చిం.) ననుసరించి. వీ రిది స్వాభావిక మనుకొని రేమో. కాని యర్థస్వరూపము స్వాభావికమా? కారే-కారా- అగుదురు అన్నట్లుగా వినవే- వినువా- వినుము అని యగు ననుకొంటకు వీలు లే దని పైని గమనించితిమి. అర్థవంత మగుసూరిప్రక్రియయె సమంజసము.

చూవె-చూరె:

ప్రార్థనమున ముజ్జనకు ఎఏ లనుప్రయుక్తములు గా వనియు వృజీ రజీ రా వనియుఁ జెప్పుట వీరియుద్దేశ్య మనుట స్పష్టము. కాని వీరే తరువాత నొకసూత్ర మిట్లు పేర్కొనిరి.

'చూచుధాతుప్రార్థనాద్యర్థక సంక్షేపరూపము లగు చుమ్మ-చుము (చూడుము) చుండు- చుఁడు(చూడుఁడు) అనునవి యెదాద్యనుప్రయోగమున చూవె-చువ్వె (చూడవె) చూరె (చూడరె) అనురూపముల సంధి-'(ఉ.43.బాల.లో లేదు.) నిట్టిసూత్ర ముండ నవసరము లేదు. చుమ్మ. చుండు అనునవి యేర్పడిన బాల.క్రియా.34సూ.చే నీరూపము లేర్పడును.

చూడుము-చూడుఁడు అనువానిసంక్షేపరూపము లనుటచేతనె చుమ్మ చుండు అనురూపములు సిద్ధించు నని వీరు దలఁచియుందురు. చూఁడు, చూడుఁడు అనువానిప్రక్రియ స్పష్టమె.

చుమ్మ చుండు అనువానిప్రక్రియయు నూహింప నవకాశము లేక పోలేదు. చూచు + ము, చూచు + డుజ్ 'అనుచో చూచున కర్థవిశేషమున ముఙ్పరకత్వమునందు 'చు'లోపమును క్రియా.101సూత్రమునందలి బహుళపదముచే సాధించుకొనవచ్చును. అపుడు చూ + ము, చూ+డుజ్ అని కాఁగా, చుమ్మ.చుండు-(లెమ్మ- లెండు) అని యేర్పడు. అఁటయిఁక

చుఁడుసూత్రము ననుసరించిఖండబిందువును నిర్బాధ మగుట చుఁడు అనియు నగును. 'చుమ్మీ' అనుదాని నక్కటాదులలోఁ జేర్చుటచే 'చుము అనియు నగు.

సంక్షేపరూపము లనుటకంటె నిట్లు ప్రక్రియనూహించుట యుచితమె అర్థవిశేషమును బ్రస్తావించిరే కదా.

చుమ్మీ, చుఁడు అనువీనియందలిముదుఝలు మధ్యమముఝలె కాన 'బాల.క్రియా.33సూ.చే చుమ్మీ చుమీ ఇత్యాదు లగు. బాల.క్రి.34 సూ.లే వే లేరే యనురీతిని చూవె చూరె యనియు నేర్పడును.ఇ ట్లేర్పడుట యసంగత మను (వ్యా.సం.స.1420) వీరియభిప్రాయము సరి కాదు. ఇమ్మీ+ఎ-ఈవె, ఇండు+ఎ-ఈరె.

ఇట్టిరూపములు క్రియా.34.సూ.చే సిద్ధించుచునే యుండఁగా వీనికై వే తొకసూత్రము రచింప నవసరము బాల.లో లేదు గదా.

వర్ధులవారిలక్షణముచే నీరూపము లేర్పడు టెట్లు? వ్యతిరేకార్థ మున చూవు, చూరు అని యుండవు గాన వీరు వినవె, వినరె యన్నవి సాధించినపద్ధతిలో చూవె, చూరె యన్నవి సాధ్యములు గావు. (చూడవె, చూడరె యని యగును.) 'ఎదాద్యనుప్రయోగమున- చూవె చూరె అను రూపము లందు' ననఁగా నిది నిపాతసూత్రము గాఁబోలును. ఎదాద్యను ప్రయోగమును నీనిపాతసూత్రముచేతనె యగు ననవలె. ప్రార్థనార్థకముల యైనను ఉ.క్రి.సూ.చే ఎదాద్యనుప్రయోగ మెట్లు? ఇట 'ఎదాదు లన్నవీరు 40.సూ.లో నదాదు లనియు, 41సూ.లో నెదాదు లనియుఁ జెప్పక యుందుఁ గొన్నింటిని సూత్రమునసనే యేల పఠించిరో తెలియదు.

'నామములును యథాప్రయోగముగ అదాదులతోఁ గూడి యర్థవిశే షముల నిచ్చుచుండును. నే నొకబ్రాహ్మణుండనె- ద్రుపదమహారాజులె- అదాదులు -క్రియా40.సూ.వివ)' (ఉ.374) అనువీరివివరణము నను

సరించి యెదాద్యనుప్రయోగ ముక్త మందమా? ఇట వీరు అదాదులు అని చెప్పి 40.సూత్రమును జూడు మనిరి. ఆసూత్రములో అదాదు లని చెప్పక వానిని నిర్దేశించిరి. అందు ఏఏలు లేవు. ఇంక నెదాదు లన నేవి? వీ రావిషయమును మఱచిరా? బ్రాహ్మణుండనె, ద్రుపదమహారాజులె యనుచో నెత్వమును జూపిరి. ఎదాదు లదాదులలోఁ గల వేమో యని సందేహింపకుండ 40సూ. చూడు మనిరి.

ఇచ్చటివివరణము ననుసరించి యచ్చట (40.సూ.)నున్న 'మున్న గు' శబ్దముచే ఎఏఒఓలు గ్రహింతమా? అపు డట చూడుమే (చూడవే) వండుఁడో (వండరో) ఇత్యాదిగా రూపములు సిద్ధింపఁగలవు. "చూడుమే మున్నగురూపములు లే వని" (ఉ 374) వీరును స్పష్టము చేసిరి. కాన నట నదాదులలో ఎఏప్రభృతులు గ్రహింపరాదు.

ఇంతకు నిట వీరు 40సూత్రమున మఱనకె యదాదులయనుప్రయోగమును జెప్పిరి. బ్రాహ్మణుండనె ఇత్యాదుల నితరస్థలముల నెట్లయినది? వివరణముచే నగునా? సూత్రముగాఁ జెప్పి యదాదులలో నెదాదులను వేర్కొన్నబా గుండెడిది.

ఈవివరణమున వీరు 'నామము' లన్నది సుబంతము లను నర్థమునఁ (బ్రాహ్మణుండనె మొ॥) బ్రయోగించుట విశేషము. వ్యాకరణమున దీనికిఁ బ్రాతిపదిక మనియ యర్థము. క్రియ లనఁగాఁ దిఙంతము లని చూపిరి. కాఁగా నామము (క్రియ)లనక పదసామాన్యముపైఁ జేరుట నింకొకరీతిగాఁ జెప్పఁదగును.

ఈపదము లదాదులతోఁ గూడి యర్థవిశేషము నిచ్చు ననుటకంటె నర్థవిశేషమున నదాదులు చేరుటను జెప్పిన నుచితముగా నుండెడిది.

ఇఁకఁ బ్రస్తుతస్థలమున నెదాదు లనఁగా నేవో వీరు స్పష్టముగాఁ జెప్పలేదు. ఉదాహరణములనుబట్టి ఎ,ఏలు రెండె యగునా? అయిన 'ఏప'

అని స్పష్టముగా నిర్దేశించిన సరిపోవుదానికి 'ఆది'శబ్ద మేల? పెక్కు లుః చోట్ల సూత్రమునన గొన్ని నిర్దేశించి మున్నగున వనుటయు ఎ,ఏ రెండే యుండ నిట మాత్రము ఎదాదు లనుటయు వింత గాక తప్పదు.ఎ దు లనుప్రయుక్త మగునపుడు 'చూవె- చూరె' యగు ననిరి. దీర్ఘ మ లక్షణ మనుకొనవలె. ఎదాదులలో నేది యనుప్రయుక్త మయినను చూ చూరె అనియె యగు నని తలఁచుటకు నవకాశము గల్గుఁ గదా. కాక యె దులలో. నితరము లనుప్రయుక్తము లయినపు డిట్టిమార్గమున రూపము ల సని చెప్పుచో నెదాదు లనుటయు నొప్పును.

అయిన నెదాదు లేవి? సూరిగారియెదాదులలో ఎఏ,ఒఓ అః మున్నగున వున్నవి. అ వన్నియు నిట గ్రహింపవచ్చునా? అయినచొ జూవయ్య, చూరయ్య అనియె కావలెను. చుమ్మయ్య, చుండయ్య య రీతిరూపము లసాధువు లగును. అట్టియెడల లోఁగడ సూరిలక్షణమున పీ చూపినదోషము (ఉ.373. దీనింగూర్చి పైని జూతము) వీరిలక్షణమున నేర్పడును సిద్ధుఁడఁ జు మయ (భోజ.2.190) రప్పింపవలెఁ జూమఁ (కాశీ.6.32) [సూ.ని.] కాన నయ్యాదు లిచ్చుట నెదాదులలో లే వనవ పోనీ ఒఓలు గలవా? చేయవలయుఁ జుండో [రుక్మాం.1.126] తప్పఁ జుఁదో [కాశీ.5.270][సూ.ని.] అనురీతి వసాధువు లగును.కావున ఒఓ గూడ నిట నెదాదులలో లే వనవలె.

"ఇట్టిచూవె మున్నగుచోటులు తప్ప మ తెచ్చుటను ప్రార్థనాద్యః మధ్యమపురుషపై ఎఏలు నిల్చుట లేదు. చూడుమే మున్నగురూపము లే వని తాత్పర్యము' [ఉ.374]అని వీరే ఎఏలు మాత్రమె యని స్పష్టః చేసిరి. 'ఎదాది' అనుచోటియాదిశబ్దముచే 'ఏ' అనున దొక్కటి గ్రహిం వలె నన్న మాట. ఎఏ లని యిట స్పష్టముగా నిర్దేశింపఁదగును. 40,సూ మున అదాదు లనియు, 41సూత్రమున నెదాదు లనియు వీరు చెప్పఁదగుః

ఏ మైన నిటఁ జూవె, (చూరె) మున్నగుచోట్లఁ ముజపై ఎః

చేరుట నంగీకరించి సూరిప్రక్రియను గొంత యామోదింపకతప్పలేదు. 'వినకువె'యనునది మొదటిదిగా నిది రెండవస్థలము. వ్యతిరేకక్రియలపైఁ గుదురనిచో నెల్ల వీరు సూరిమార్గము ననుసరించుచుండి రని గమనింపవచ్చును.

మ తెచ్చుటను ప్రార్థనార్థకముపై ఎఏలు లేవు గావునఁ జూడుమే యని యుండ దనిరి. అందుకే సూరి ఏదాద్యనుప్రయోగమున ముజ్ఞానకు వుజీ రుజీ చెప్పి చూడవె యని సాధించెను. చుమ్ము, చుండు అనుచోఁ బ్రార్థనార్థకముపై ఎఏలు గలవు గదా. అట మాత్రము చూడుము+ఏ-చూడుమె వలె చుమ్ము+ఎ- చుమ్మె, చుండు+ఎ-చుండె యగుచున్నదా? ఇటఁ జూవె చూరె యని యె ట్లగునో యట్లే చూము-ఎ- చూడవె యని యగునని చెప్పుటలో దోషమేమి? సూరిమత ముచితమే. సూరి 34 సూత్రమొక్కటి తొలఁగించి, 41,42,43గా మూఁడుసూత్రములు రచించినను వీరు సూరి 34సూత్రాభిప్రాయమును గొన్నియెడల ననుసరింపకతప్పకుండుటయు గమనార్హము.

వినకురె :

వ్యతిరేకప్రార్థనమునందును వీరు 'ము'వర్ణకమకారమునకు వకారమునే చెప్పిరి. (మూకు వుజీ సూరి విధించె) సూరిలక్షణము ననుసరించి ముజ్ఞానకు రుజీ యగును. వినకురె యని సూరి యుదాహరించెను. 'వినకురె మున్నగుబహువచనప్రయోగములు కవిప్రయోగములందు లే' (ఉ.378) వనిరి. 'వినకువమ్మ- వినకురయ్య- అనురూపములు సైత ముత్తరిసూత్రమునకు లక్ష్యము లని చెప్పుటకు వెనుదీయఁ డని చెప్పనగు' (వ్యా.సం.స. 1417) నని గు.ప్ర.కర్తను వీరు విమర్శించిరి. అయ్యవి సూరిలక్షణముచే సాధింపఁబడుచుండఁగా లక్ష్యములు గా వనుట సరి కాదు. బా.సా.చే. అయ్యాద్యులు వ్యతిరేకక్రియలపైఁ జేరు ననుటయుఁ బొరపాటు.)

వినకురె యనురీతిప్రయోగములు లే వనుదృష్టితోనె వీ రి శ్లేకవచన మున నకారము చెప్పి రన్నమాట. అ ట్లయిన బహువచనమందు రూపము లె ట్లుండవలె. వినకుండె, వినకుండే యనురీతి నుండునా? బహువచనముపై ఎవే లనుప్రయుక్తములు గా వని వీరు స్పష్టము చేయలేదు.

చిలుకకు మావికిం బగలు సేయకురే లతకూనలార (కళత్త్వ1.129) నిలువంగ నీకురే యనుచు (కాళ.3.26) మీ రిపుడు గో లని చూడకురమ్మ (విజ.3.34) ఇత్యాదిగాఁ గవిప్రయోగములం దుండుటను జూచియె సూరి యిట 'వినకురె' యని యుదాహరించె నని గ్రహింపఁదగును.

కాఁగాఁ గవిప్రయోగానుగుణముగా సూరి డుజ్జునకు రుజీ చెప్పి యుండఁగా వీరు దానిని దిరస్కరించుట సమంజసము గాదు.

సూరి యెదాద్యనుప్రయోగమున ముజ్జునకు వుజీ రుజీ విధించుట యెంతయు నుచితమె. కాన సూరిలక్షణము సూక్తమె.

కాని యొకవిశేష మిట గుర్తింపకతప్పదు. 'వుజీ రుజీ యగు' నన్నసూరి వినవె, వినకురె యనురీతిగ నుదాహరించెను. 'ఈపక్షమున' 'వినుమయ్య- ముజ్జు నిల్వ నేరదు. ఎదాదులలో సూరి అయ్య అమ్మ అను వానిని బఠించెను' (ఉ.373) అనువయులవారివిమర్శలో నౌచిత్యము లేక పోలేదు. 34సూత్రమునొద్ద సూరి ఎదాదులలో అయ్యాదుల నుదాహరింప లేదు. అయ్యుఁ బూర్వసూత్రవివరణమునుబట్టి అయ్యాదు లెదాదులలోఁ జేరినవే. కావుననె వినవయ్య చూడకురమ్మ యనురీతిరూపము లేర్పడు చున్నవి. వినుమయ్య యనురీతివి సాధువులె, కాఁగా ఎదాదులలో ఎవే,ఒఓలు పర మయినపుడు మాత్రము వుజీ రుజీ నిత్యమె. కాని యందలియయ్యా దులు పర మైనపుడు వుజీ రుజీ రాకుండుటయుఁ గలదు. నన్నయాదుల ప్రయోగములనుబట్టి వీనికి సాధుత్వము గల్పించుటకు వుజీ రుజీ ప్రాయి కముగా నగు నన్న బా గుండెది దేమో. (ఎఏఒఓలు- పర మైన నిత్యము

గను నయ్యాదులు పర మైనఁ దఱుచుగను విధించినను బాగుండులేదా కొన్ని యెడల లేకుండుట వివరించినను బా గుండెడిది.

సూరి 'టితివర్ణంబులు పరంబు లగునపు డుత్వంబున కిత్వం బగు' ననియె చెప్పి కొన్నియెడల లేకుండుటను బేర్కొని నెత్తుటిని నని యుదాహరించె. ఇట నట్లే సూత్రమున నగు నన్నను గొన్నియెడల (నగుటతో పాటు) లేకుండుటయుఁ గల దని వివరించి వినుమయ్య చెప్పఁడయ్య(ఆది. 7.207) యనురీతి నుదాహరించిన బా గుండెడిది గదా యనిపించుచున్నది. కాతపూర్వస్థలమునుబట్టి మన మూహించుకొనవచ్చుఁ గవిప్రయోగానుసారముగా.

చెప్పఁడయ్య :

వివరణమున నొకవిశేష మిట్లు పేర్కొనిరి. "అయ్యాదు లేకవచనాంతము లయ్యు బహువచనాంతములమీఁద నైతము నిల్చును. చెప్పఁడయ్య (ఆది.7.207) చూచివత్తమమ్మ సుదతులార (భాగ.)(ఉ.374) ఇది వివరణము గావున స్పష్టతకుఁగా నిట్లు చెప్పినఁ దప్పు లే దనవచ్చును. చెప్పఁడయ్య యనుచో వీరిక్రి.40.సూ,చే అయ్య అనుప్రయుక్త మైనది. అనుప్రయుక్తము లర్థవంతములు గా వనియు 'నేది లోపించినను వక్త్రభంగము కల్గదో యది యనుప్రయుక్త మనఁబడు ననియు' (ఉ.211) వీరియభిప్రాయము. ఇది యెల్లయెడలఁ గుదుర దను ట ట్లుంచిన నిట ననుప్రయుక్త మగు నయ్యాదులు (సంప్రార్థనమున) క్రియపై స్వార్థమునందే చేరును. కానియవి స్వీయార్థముతో నుండవు. అదాదు లెట్లో యిట నీఅయ్యాదులు నట్లే చేరునవి. వత్తమమ్మ యనుచోఁ గూడ ననుప్రయుక్తమే. కావున వీనివచనముఁ గూర్చిన విచార మనవసరము. [చూ. త్రి. శే.]

కాని మహదర్థముననె అయ్య యనునదియు మహత్యర్థముననె అమ్మ యనునదియుఁ జేరుట గమనార్హము. ఇట నార్యాద్యర్థము లేకున్నను చూచి వత్తమయ్య సుదతులార, పోవమ్మ కుమార యని యుండదు గదా.

వచ్చుధాతుప్రార్థనాద్యర్థకసంక్షేపము లగు రా- ర- రారా- రా[రమ్మ] అనుశబ్దములు యథాప్రయోగముగ నామములపైని గ్రియలపై నిల్చి యర్థవిశేషద్యోతకము లగును' [ఉ.44.సూ.బాల.లోలేదు][వ్యా.స స.1422] వి.వి. ననుసరించి పీ రిది విశేషముగాఁ జెప్పి రని గ్రహిం వలెను.

కాని రార- మొదలగునవి నిల్చినట్లు చూపినస్థలములలో ఏమిర క కాదురోరి, బళిరా, ఏరా తమ్ముఁడ,కానీరా, ఔరా అనుచోట్ల నున్న రా- అనునవి వచ్చుధాతువునుండి యేర్పడినరూపము లనుట యసమంజసమ్ము ర-దే. అపదము నీచమిత్రోద్దేశములయందు ఉద్దేశ్యవాచకమునకు ఏకత్వం న అంతాగమం బగును. కాదురోరి- ఏలర- అవ్య. అనురీతిగా శ.ర.అప ముగ నవ్యయముగను జెప్పినది. ఇది యవ్యయ మనఁదగు. సంస్కృ మందలి రే(అవ్య.నీచాదేస్సంబోధనే శబ్దస్తో.]శబ్దమువంటిదిగాఁ దెలుఁగు 'ర'అనున దవ్యయముగా నెన్నఁదగును. 'ర' యనునదే కాకువుతో 'ర యని యగు ననఁదగును. 'ఏమిర'- ఇత్యాదులలో రవర్ణము నీచత్వాదుల బోధించునే కాని వచ్చుధాత్వర్థమును (రమ్ము ఇత్యాదిగాఁ) దెల్పదు.

అర్థవిశేషద్యోతకము లగు ననుటలో వీరును "రమ్ము" అను ముందు నని తలఁపలే దనవచ్చు. అట్టియెడల నివి వచ్చుధాతునిష్పన ములుగాఁ జెప్పవలసినయవసరము శబ్దశాస్త్రమున లేదు.

ఇఁక వీరు సూత్రమునఁ జెప్పిన రారా- రార అనువానిలో మొద 'రా'రమ్ముశబ్దమె.దీనికి"ర" అనునవ్యయము పరముగ నుండఁగా రమ్ము- ర- అనుచో హల్పరకత్వమున మధ్యమువర్ణకము లోపించి రార అ యగును. దీనినుండి దీర్ఘముతో "రారా" అని యేర్పడు.ఇటఁ బూర్వశబ్ద నెడ "రమ్ము" అనునర్థమును సరిపడుట గమనింపఁదగును.

"ఒక్కటిప్రత్యేకముగాఁ బ్రయుక్త మగునపుడు హ్రస్వాకార మ డదు. ర-రమ్ము- అని వాడరాదు." [వ్యా.సం.స.1421] దీనినిబట్టియు

యనుదానిని కాదు.... ఆ అనురీతి నేర్పడినట్లు చెప్పరాదు. కాని వీరు కాదా-కదా —కా యన్నవి గూడ శబ్దములజంటగాఁ జెప్పిరి గదా. కదయ్య కదవె యన్నవి శబ్దత్రికము గలవి. ప్రార్థనార్థమున శబ్దత్రికమె కాననగు. వినఁ గదయ్య [వినుము] అనునర్థమున విన్గాదా, వినఁగదా, వినఁగా అనురీతిని బ్రయుక్తములు గా వనుట స్పష్టము. నేఁడు గదా, నేఁడుగా యనుచోట్లఁ బ్రార్థనార్థక మగునా?

'కాదా' యన్నది కాదు + ఆ యని యేర్పడె ననుట స్పష్టమె. ఇట్లేర్పడిన కాదా యన్నది ప్రశ్నార్థకమై తద్వ్యతిరేకార్థమును (అవును) వ్యక్తము చేయును- కదా. కద, కా- యనువానియం దర్థక్రమ మిట్లు లేకుండుట గమనార్హము. కావున నివి చారిత్రకముగా నెట్లేర్పడినను, శబ్దశాస్త్రము ననుసరించి కాదు శబ్దమునుండి యేర్పడినవిగాఁ జెప్పకుండుటయె యుచిత మనిపించు. ప్రసిద్ధ్యాదులను బోధించు నివి(కద,కా)ప్రత్యేక మగు నవ్యయము లనుట యొప్పును.

కదవె-కదరె :

"కదా. కద మున్నగువానిపై వె-రె అనునవి నిల్చుటయుఁ గలదు. చెప్పఁగదవె, జయింపఁగదవయ్య (ఉ.375) ఇందు రెండువిశేషము లున్నవి. కదతోపాటు కదా యనుదానిపైఁ గూడ వె,రె నిల్చు ననిరి. కాని కదావె. కదారె యన్న వుదాహరింపలేదు. అట్టివి భాషలో లే వనవచ్చును. 'మున్నగువానిపై' ననిరి. కాని యవి యేవియో చెప్పలేదు. ఉదాహరింపను లేదు. 'కద'పై నయినందుకు మాత్రమె యుదాహరించిరి, (అఁటవె-అరఁటరె?)

వె, రె అనునవి నిల్చు నన్నవీరు 'కదవయ్య యనునది గూడఁ జూపుట విశేషము. ముమ్మరం బయ్యెఁ గదవమ్మ, కూర్చఁగదరయ్య ఎంతడలెనొ కదరమ్మ(వ్యా.సం.స.1425) అన్నవియు సం.లోఁ బ్రదర్శించిరి.

ఇట వయ్యి, రయ్యి,వమ్మ, రమ్మ యన్నవి నిల్చు నని చెప్పుదురా? లేక కదవె+అయ్య కదవయ్య, కదరె+అమ్మ కదరమ్మ అని యగు నందురా? శ.ర. కదరె- కద+రె అని విభాగింపఁగా నది సరి గా దని వీరు కద+ర+ఎ- అని ఛేదము చూపుట యుక్త' (వ్యా.సం.స.1425) మనిరి. కాని యయుక్త మన్న శ ర.విభాగమునె యిట వీరును బేర్కొనిరి. కద+ర+ఎ అను వీ రూహించినవిభాగము సైతము యుక్త మని నిర్ణయింపరాకున్నది. పాఠీ యయ్యి, మున్నగురీతిగా నిట సంధి లేకున్న కదరయయ్య యని యొకపక్షమున నగు నేమో యనుసందేహమున కవకాశము గల్గు. ఇట్లు పైని జూపినచో కదవె యయ్య మొ॥ (కద+ఎ-కదె) అయ్య నింతకంటె ఎదాదులకు ముందు వురులు లేదా వకారరేఫములు చేరుటయుఁ గల దని చెప్పుట యుక్తము గదా.

వె, రె యనునవి నిల్చు నని వీరు సామాన్యముగాఁ జెప్పిరి గాని వీని భేదము గమనింపవలె. కావఁగదరయ్య రామచంద్ర,రక్షింపఁగదవయ్య దేవతలారః అనుట లేదు. కాఁగా 'వె'యన్నది యేకత్వమునను,రె యన్నది బహుత్వమునను గల దనవలె. (సూరి వృజీ విధాన మచ్చోటనె కాక భాషాలక్షణ మైయితరత్ర గూడఁ దగుచు సూరి యీయంశమును గుర్తించుట ప్రశంసార్హ మగుచున్నది.)

ఈయంశములు కొన్ని ప్రస్తావించిన ప్రౌఢ.క్రి.9,28,29సూత్రములను ఉ.లోఁ గూడ వసులవారు సూచించిన బాగుండెడిది.

పో-లే :

'పొమ్ము-పో నిశ్చయార్థకములు'(ఉ.375)పొమ్ము నిశ్చయార్థంబు నం దగు నని ప్రౌఢ (వాక్య.22)చెప్పె. వీరు పో అనుదానిం గూడఁ జెప్పుట విశేషము. వచ్చెఁ బో యిక్కరణిన్ (సూ.ని.) అని స్వరపరకత్వమున ములోపము గలదు. దానిని వీ రంగీకరించిరి. కాన వీరు 'పొమ్ము'ఒక్కటి

చెప్పినం జాలు. పొమ్మ మధ్యమపురుషక్రియ కా దని వీరును జెప్పిరు [వ్యా.సం.స.1428)గదా.

ఆయెలె- ఆయలె (అయ్యెను గదా.) (ఉ.372)'లే' యనుదానికి హ్రస్వము నగుట విశేషము. ఇది కదార్థక మగు నని వివరణమునుబట్టి యూహింపవలె. బాలె మున్నగుచోట్ల నిది నిశ్చయమును సైతము దెల్పు.

కాని యివి శబ్దములజంటలు గాకుండుట గమనింపవలె. కొన్నిశబ్దము జంటలు ప్రార్థనాద్యర్థకము లగు నని కదా వీరు లక్షణము చేసిరి. ఇట, పో, మొదలగునవి జంటలు గావు. చేయంటో మొత్తము నుద్దేశింప రాదు గదా.

ప్రార్థనార్థము నుద్దేశించుటవలనం గాంబోలును వీ రీవాని నిటం బ్రస్తావించిరి. కాని, పో, ప్రభృతుల కిటం బ్రసక్తి గానరాదు.

టవర్ణకలోపము :

టవర్ణకంబు భావంబునం దగు (35) ననుదాని నట్లు (ఉ.46) గ్రహించిరి. విశేషము-

'చేయుకంటెన్- మున్నగునవి చేయుటకంటెన్ మున్నగువావి రూపాంతరము లని యాధునికవ్యాకర్తలు సూత్రించినను (ప్రౌఢ.క్రి.14) నది ప్రాచీనసమ్మతము గాదు. అది చేయుదానికంటెన్ మున్నగువానిరూపాంతరములు' (ఉ.376) అధర్వణుండు 'విభక్తిమాత్రం సర్వత్ర మహితం స్యాట్టవర్ణకా' త్తని చెప్పుట యిందుకు మూలము. (వ్యా.సం.స.1433). కావున టవర్ణకము లోపించినను ప్రౌఢ.ప్రక్రియ సరి గా దనవలె. అధర్వణోక్తికి భిన్నముగా వీరు చెప్పవచ్చును. ప్రాచీనసమ్మతి యెల్లయెడల నుండవలె నంట విచార్యము.

'పాలించుకొఱకు' ఇత్యాదులలోం బాలించుదానికొఱకు అనుదాని కంటె పాలించుటకొఱకు నని యర్థము చేయుట సూటిగ నుండు ననక

తప్పదు. అందుకే ప్రౌఢ.'కన్నకంటె'నిత్యాదిస్థలముల నమహత్తచ్ఛబ్దలోప మును జెప్పియు (క్రి 21) నిట కొఱకుకంటెపొంటెలపరకత్వమున 'ట'లోపమును జెప్పియుండు. అయ్యు నది లక్ష్యసంగ్రాహకముగాఁ దోఁపదు.

సుతులం గనియెడుకొఱకు (వ్యా.సం.స.1434) అనుచో 'ట'లోప మైన దనుట కవకాశ మేది? ఇట్టి వింకను గానవచ్చును.

విశ్వామిత్రుని వాఁ డయ్యెడుకొఱకును (హరి.పూ.2.42) ఊర్వశి గనంగ నరిగెడుకొఱకై (భాగ.9.420) నింద దప్పెడుకొఱకై (భాగ.10.ఉ.70) వ్యవహారలక్షణం బెఱిఁగెడుకొఱకు (భోజ.1.59) ఘోరదురి తంబు నీగెడుకొఱకు (భోజ.7.31) దాన నొకంగము దాచుచేతనో (ఆము.2.33) ఇది దాగెడుకొఱకై (సిం.11.145) పన్నిద మాడిన కోఁమ (వైజ.3.96) పోయెడికొఱకు (రం.రా.299పుట) మొ॥

ఇట్టి వెల్ల సంగ్రహింపఁబడునట్లుగా నిట 'ట'లోపమును గాక యమహత్తచ్ఛబ్దలోపము చెప్పనగు ననువరుులవారియభిప్రాయ ముచితము గనె తోఁచు. కాని యదియు గౌరవమె యనిపించు. (ఇటఁ దచ్ఛబ్దలోప మనుటచే) ఇవి యెల్ల ధా.వి.లుగా గుర్తింపఁదగును. ధా.వి.లకు విభక్తి వివక్షించినపుడు తచ్ఛబ్ద మనుప్రయుక్తముగాఁ జెప్పఁబడినది. అట్టియను ప్రయోగము [అమహదర్థమునఁ] గొన్నియెడల లే దనియు నట ధా.వి. లపై సరాసరిగా కొఱకుప్రభృతివిభక్తులు కొన్ని చేరుట గల దనియుఁ జెప్పిన నివ్వానిప్రక్రియ లాఘవముతో సిద్ధించును. కావున నిటఁ ప్రౌఢ. క్రియా.14,చేఁ గొన్నియెడల టవర్ణకమును, 21చేఁ గొన్నియెడల నమ హత్తచ్ఛబ్దమును లోపించు ననుటకంటె వరుులవా రెల్లయెడలఁ దచ్ఛబ్దము లోపించుననుటకంటె నిట ధా.వి.లకుఁ దచ్ఛబ్ద మనుప్రయుక్తము గాలే దనుటయె యుచిత మని గుర్తింపఁదగును.

భావార్థము-డువర్ణము :

చేయుట మున్నగువానిరూపాంతరములుగ చేయుడు మున్నగునవి కొన్ని కవిప్రయోగములం దగపడుచున్నవి. -చేయుడు- ఆది.7.16. ఓర్చుడు- కు.1.177 --(ఉ 376) నేఁ డీడుప్రత్యయము భావార్థమునఁ గానరాదు. 'చెప్పుడును' ఇత్యాదిగా ద్రుతాంత మగుడువర్ణ మానంతర్యార్థకము. కావునఁ బ్రాచీనప్రయోగములం దరుదుగఁ గాననవునీయంశమును విశేషముగా గుర్తింపవచ్చును.వరుులవా రైనను ప్రత్యేకముగా భావార్థములు [సూరివలె టవర్ణకమునే కాని] డువర్ణమును విధింపలేదు గదా. వివరణమునఁ జూపుట యుక్తమె.

కాని ప్రాచీనప్రయోగముల నైనను దత్సమధాతువులపై డువర్ణమిట్లుగానరాదు.ఆకర్షించుడు[ఆకర్షించుట] ఇత్యాదులు గానరావు. అయ్యు ఎక్కుడు క్రుమ్మడు (బాల.కృత్.20) అనుచోటిడువర్ణముతో దీనికి సామ్యము మృగ్యము. [చెప్పుడుమాటలు?] ఇది టవర్ణకమువంటి దన్నను చేయుటలు ఇత్యాదిగా చేయుడులు, చేయుడుకొఱకు అనురీతిగా నీడువర్ణముపై నితరవిభక్తులు గానరాకుంటయు గమనార్హము. ఇట్లివి యెల్ల తెలుఁగుల విశిష్టములుగాఁదోఁచు. చూ. భావార్థకము- ఆనంతర్యార్థము.

భావార్థము-కజి :

'కజివర్ణకంబు పురార్థయోగంబున విభాషను భావంబునం దగు (36) ననుసూరిలక్షణమును వీరు దమగ్రంథమునఁ దొలఁగించిరి.

'సూరి కజివర్ణకంబు --- మునుపు ముందు మున్ను తొల్లి అనురీతి పురార్థకంబులు అని సూత్రించి యుదాహరించెను. ఇది సరి కాదు --వ్యతిరేకక్త్వార్థకము- -(ఉ.377) అనురీతివి పురార్థకంబు' లనుమాటలు సూరిగ్రంథమున లేవు. -వివరణప్రాయముగా వీరు గలిపియుందురు.

ఇఁక నీకజి వ్యతిరేకక్త్వార్థకమె యని యిట్లు వివరించిరి.'క్రుంకకయ

మున్న - అనుచో క్రుంకకుండుమున్న అని యుండుధాతురూపాధ్యాహారముచే సమానకర్తృకత సిద్ధించుచున్నది. కొన్నియెడల నిట్లుండుధాతురూపాధ్యాహారము లేకయే యుండుధాతుప్రయోగమే వెలయుచున్నది. క్రుంకకుందుమున్న [ద్రో.2.281] [ఉ.381] దీనినిబట్టి యిచ్చటికజీ వ్యతిరేకక్త్వార్థముగా నన్వయింపవలయు నన్న నుండుధాతురూపము నధ్యాహారము చేసికొనవలె నన్నమాట.

ఉండుధాతుజవిశేషణ [వ్యా.సం.స.1441] రూపము నధ్యాహారము చేసి సాధించున దేమి? సమానకర్తృకత యేమో యని వీరివివరణము వలనఁ దోఁచుచున్నది. సమానకర్తృకత లేదు గావున కజీ ప్రాప్తింపక పోవుటచే నిట్లు సూరి సూత్రించెనా? ఆ 'కజీ' వ్యతిరేకక్త్వార్థమునం దగునది గాఁగా నిట 'భావమునందుఁ' జెప్పఁబడినది. వ్యతిరేకక్త్వార్థక మైన కజీ భావార్థకము నగుటయుఁ గాని,లేదా ప్రస్తుతస్థలమున సూరి చెప్పినట్లు భావార్థము గాక వ్యతిరేకక్త్వార్థమే యున్న దని గాని చెప్పుచో నపుడే యీసూరి విధాన మనవసరము గాఁగలదు. కాని వీ ర ట్లాలోచించినట్లు దోఁపకున్నది.

వీరే "వండకమునుపు అనుదానిలోనివండకశబ్దమునకు వండుటకు అనియే యర్థము. పేటికావ్యాఖ్యాత 'వంటచేయుటకు ముందు వంట చేయకుండుటయే యుండెడిఁ గాన వ్యతిరేకరూపప్రయోగము తోఁచుట సహజము అని కేవలము పొరపాటుగా వ్రాసెను. వండకమునుపు అనుదానిలోనివండక శబ్దము భావార్థకమె కాని వ్యతిరేకార్థకము గాదు. ఈసూత్రమునందలికజీ భావార్థమున విధింపఁబడినదే --(వ్యా.సం.స.1441) అనిఇచ్చటికజీవ్యతిరేకార్థకము గా దనియు సూరి సూత్రమునఁ జెప్పినట్లు భావార్థకమె యనియు సముచితముగాఁ జెప్పిరి. పేటికను విమర్శించుటలో సూరిభావార్థమం దనుట సమంజస మనియుఁ జక్కగా నిరూపించిరి. వ్యతిరేకక్త్వార్థమునందు కజీ వేరుగా విధింపఁబడినను నిచట భావార్థమె కలదు గావున భావార్థమందలికజీని వేఱుగా సూత్రించుట యసంగత మను టెట్లు?

వీరి వివరణమునకె విరుద్ధముగా నిది వ్యతిరేకార్థక మని (వ్యతిరేక క్త్వార్థకము) దీనిని వేఱ సూత్రింప నవసరము లే దనుట సక్రమమా?

కాఁగా నర్థము ననుసరించిన సూరివిధానము సముచితమె యని వీరివివరణమె స్పష్టము చేయుచున్నది. అయిన వీరే యేల యీసూరివిధానము దిరస్కరించిరి?

నన్నయాథర్వణులు భావార్థమున కజీని విధింపకపోవుట యొకకారణము గావచ్చును."కజీని వ్యతిరేక క్త్వార్థకకజీగానే యంగీకరించి యయ్యది ఉండు అనునధ్యాహార్యధాతుజవిశేషణముతో నన్వయించునట్లు సమన్వయించుకొని సమర్థించుట యుక్త మనియుఁ దోఁచెడిని. ఇట్టియభిప్రాయము కలవాఁడగుటచేతనెకావలయు నథర్వణాచార్యుఁడు వేఱుగ దీని నుపదేశింపఁడయ్యె. అథర్వణాచార్యుఁడే గాక ప్రాచీను లెవ్వరు నిట్టిసూరిపద్ధతి నుపదేశింపలేదు. (వ్యా.సం.స.1440)

ఇట్టికజీని సాధించులక్షణము నేర్పఱుపఁగా నది వల దని తిరస్కరించి' యెదియో మార్గమున 'సమర్థించుట' యేలకో యర్థము గాదు.

వ్యతిరేక క్త్వార్థమున విధింపఁబడినకజీ యెట్లు సాధింపఁగలమా యనియె కాని యిట నర్థము నది సాధింపఁగలదా యని వీరు ప్రముఖముగాఁ దలఁపలే దనిపించు.

'ఉండు' అధ్యాహార మనుట యొక్కటి సాధారణముగాసాధించులక్షణమును దిరస్కరించి 'యధ్యాహారము' దెచ్చిపెట్టుకొను టేల? పైఁగా నీ పద్ధతియథర్వణుఁడు నుపదేశించియుండు నని యూహించుట యింకను నసంగత మైయున్నది.

అథర్వణుఁడు అధ్యాహారస్య సంయోగ స్త్వత్ర నైవ సుఖావహః అని యధ్యాహార పద్ధతి నామోదింపలేదు. వీరివాఖ్యానపద్ధతి ననుసరించిన ప్రస్తుతవివరణము నన్నయాథర్వణసమ్మతము గాదు సరి గదా విరుద్ధ

మనియుఁ జెప్పవలసియున్నది. కాని పీ రీకారికావివరణమున సుఖావహము గా దనుటచే ననఁగా నిషేధింపఁబడకుండుటచేతఁ గ్వాచిత్కముగా సుఖావహ మగునధ్యాహార ముండిన నుండు ననుసర్థము తోఁచుచున్న' [వ్యా.సం.స.1102] దనిరి. 'నైవ సుఖావహః' అని 'ఏవ'శబ్దముతోఁ జెప్పఁగాఁ గ్వాచిత్కముగా సుఖావహమే యని యర్థము తోఁచుటవింతయే. ప్రౌఢ. చెప్పినయధ్యాహారస్థలము లెల్ల సుఖావహములే యనిరి. అవుఁగాక. అది యథర్వణసమ్మత మని చెప్పఁబూనుట యుచితమా? క్వాఁగా నిట నుండుధాతురూప మధ్యాహార్యమె యని యథర్వణుఁడు తలఁచె నను నూహ విశ్వసనీయముగా లే దనక తప్పదు.

అవసర మైనఁ బూర్వులు సమ్మతింపలే దనియే నుపేక్షింపఁ బని లేదు. కాని యిట నధ్యాహార మవసరమా? అన్వయమున ననుపపత్తి యేర్పడిన నధ్యాహారము చేసికొనవలె. క్రుంకకముందు. వండక మునుపు ఇత్యాదులలో నన్వయమున కనుపపత్తి యేర్పడినదా?

క్రుంకకుండుమున్న, పూవకుండఁగా మున్న అనుచో 'నుండు' ప్రయుక్త మైనది. కాని యిది ప్రత్యేకముగా నన్వయించుచున్నదా యని సందేహము.

పూవక ఉండఁగాన్- మున్న- వికసింపక యన్లే యుండఁగా దానికి మును పని యర్థము. దీనికి వికసించుటకు మును పని యర్థమా లేక వికసింపకుండుటకు మును పని యర్థమా? ఇట 'నుండఁగా' నన్నది స్వతంత్రముగా నర్థవంత మై వాక్యమం దన్వయించు నన్నపుడే యన్వయము క్లిష్ట మగుచు నుద్దిష్టార్థము సరిగా సిద్ధించుట లే దనిపించుచున్నది.

క్రుంక కుండుమున్న- ఉండు అనునది ధా.వి.గా [సం.లో] వీరును జెప్పిరి. అపు డీరూప మెట్లు దీనివలనఁ గదా సమానకర్తృకత సిద్ధించు నందురు వీరు. అట్టియెడలఁ గ్రుంకుటకు, నుండుటకు నొక్కటియ కర్త. తోయజమిత్రుఁడు. కావున 'ఉండు అనుధా.వి. క్వాఁగా విభక్తి

కావలె. తోయజమిత్రుఁడు క్రుంకక యుండువాఁడు. [క్రుంకక] ఉండువానికి మున్ను-ఉండుమున్ను అని సమాసమునమహత్తచ్ఛబ్దము లోపించిన దన్న మాట. [వీరిప్రక్రియలో నిది కష్టమె] అపుడు దీనియర్థ మేమి? క్రుంకక యుండు వాఁ డైనతోయజమిత్రునికి మున్ను అనియా? ఇది యుచితమా? క్రుంకక యుండుటకు మున్ను అని భావార్థము సరిపడును. ఇట 'నుండు' అనుప్రయుక్తముగాఁ జెప్పు టుచితముగాఁ దోఁచు. అపుడే క్రుంకకుండు మున్ను -క్రుంకుటకు మున్ను, పూవకుండఁగా మును- పూచుటకు మును నని యర్థము సులువుగాఁ గుదురు.

ఉండుధాతురూపములు ప్రయోగింపఁబడునపుడే యన్వయించు. లేకుండఁగా, లేనిచోట్ల నధ్యాహారము చేయవలయు నను టుచితమా?ఉండి, ఉంచి అధ్యాహారము చేసినవక్షులవారిప్రక్రియామార్గములోనియిబ్బందులు కొన్ని యిటను గమనింపవచ్చును. (చూ.కార.) వారు గానక ముందర (విరా.4.64) మున్నుగా వీరు చూపినవానియన్నింట నుండుధాతురూప మును దెచ్చిపెట్టుకొన్న నన్వయము క్లిష్టమే. కానకఉండుటకు ముందర వివక్షలోఁ దచ్ఛబ్ద మనుప్రయుక్త మైె మహదర్థమున 'ఉండువాఁడు' అని అని యుండురూపము నన్వయించుచోఁ 'గనినప్పు' డని యర్థ మగు నేమో యనిపించు. కాక పిదప నెప్పుడు గాన లే దనియు నర్థము గానవచ్చును. ఏ మైన నిట నవ్వయము సహజముగా లేమి స్పష్టము.

'వండక' యన్నది భావార్థకమె యయ్యుఁ బురార్థకముతో నన్వ యించునపుడు వ్యతిరేకార్థము స్ఫూర్తి గల్గినఁ గల్గ నగు నని వీర పేర్కొ నిరి. (వ్యా.సం.స.1441) అన్వయమునకై యుండుశబ్దమును దెచ్చికొన్న నట్టివ్యతిరేకార్థస్ఫూర్తి యుండ దేమో.ఉన్న నర్థమువిపరీత మగును గదా.

వచ్చియుండక మున్ను- వచ్చియుండక యుండుమున్ను- అను

రీతిగా నీయన్వయ మెంతసహజముగా నుండునో చెప్పఁ బని యేమి?

కాఁగా వర్ఘులవారిసమన్వయమును సముచితముగా లేమింజేసియు బా.సా.పే.ను విమర్శించుచు నిది భావార్థకమె కాని వ్యతిరేకార్థకము గా దని వీరే పేర్కొన్నదాని ననుసరించియు నిట భావార్థమున సూరి కజీని విధించుట సముచితమె యని స్పష్టము.

మహాకవుల(వ్యా.సం.స.1441(ప్రయోగముల కనుగుణమైయున్న యీసూరిలక్షణమును వీరు దొలఁగించుట సరి కాదు.

మిజి :

'వ్యతిరేకభావంబున మిజి యగు'(37) ననుదాని నట్లె గ్రహించిరి. (ఉ.45)

'మిజి' జిత్తు గాన బా.క్రియా.20సూత్రముచొప్పున ధాతూకారమున కాదేశముగా అకారము వచ్చును' (వ్యా.సం.స,1448) అని స్పష్టము చేసినవర్ఘులవా రిట 'వండు+అ+మి-వండమి ఇట్లే పండు+అ+మి-పండమి- అనురీతిగా ధాతూకారమునకుఁ బరముగా నత్తును జూపుట పొరపాటు. వీ రిట్లే 'ధాతువుతుదిఉకారమునకు అకారదేశ మగును. వండు+అ+క- వండుక (1455), వండు+అనివాడు (1487) కొట్టు+అనుపడు (1497) అనురీతిగా స్థలాంతరములందును (బ్రెకెట్టఁ) జూపుట సమంజసముగా లేదు.

క్త్వార్థకము :

'సమానాశ్రయంబులం బూర్వకాలంబునం దివర్ణకం బగు' (35) ననుసూత్రలక్షణమున (సంస్కృతానుసారముగా) సమానకర్తృకంబులం బూర్వకాలంబునందు 'ఇ' వర్ణకం బగు (ఉ.49) సని సవరించిరి. సమాన కర్తృకము లనక సమానాశ్రయము లనుట ప్రయోజనము నుద్దేశించియే యని సూరి వివరించెను.

దీనింగూర్చి వఝలవారు- -చైత్రునిచేతఁ గొట్టఁబడి మడిసె-మున్నగుచోటులందు సమానకర్తృకత్వము కుదురపడ దనుచు సూరి 'సమానాశ్రయంబులన్' అని సూత్రించెను. కాని యీసూరిసూత్రము నుజ్యంతాదిస్థలములం దతివ్యాప్త మగుచున్నది. చైత్రునిచేతఁ గొట్టఁబడఁగా మైత్రుండు మడిసె. చైత్రునిచేతఁ గొట్టఁబడియున్నమైత్రుఁడు మడిసె. అని యిట్లు ఉండుధాతురూపాధ్యాహారముచే నేకకర్తృకత్వము గల్గుచునే యున్నది' (ఉ.380) యని సూరిలక్షణమున నతివ్యాప్తిని జూపిరి. దానిని వారించుటకే వీరు 'సమానకర్తృకము లనిరా? అయిన నతివ్యాప్తి వారింపఁబడినదా? ఇప్రత్యయ మయినపుడే యుండుధాతురూపము నధ్యాహారము చేయవలెనా? సూత్రమున సమానకర్తృకము లనుటచే నట్లు సమానకర్తృకత్వము సిద్ధించుటకే యధ్యాహరింపవలె. అట్లు సూత్రింప నేల? అందుకై యధ్యాహారము చేయ నేల? సూరి 'సమానాశ్రయము' లనుట యుక్తమని వీరి యీవివరణముచేతనె తెలియవచ్చును.

అసలు సూరిలక్షణ మతివ్యాప్త మనుటకు కొట్టంబడి మడిసె, కొట్టఁబడఁగామడిసె' సమానస్థలములా? 'కొట్టంబడిమడిసె' ననుచో ముందు కొట్టఁబడుటయుఁ బిదప మడియుటయు నర్థము. కొట్టుట, మడియుట యనురెండుక్రియలలోఁ బూర్వకాలిక మైన 'కొట్టఁబడు'అనుదానికి ఇప్రత్యయమె రావలె. అట్ల వచ్చినది. 'కొట్టంబడఁగా మడిసె' ననుచో కొట్టుటఁ పూర్వకాలికమె యయ్యెను, కొట్టఁబడుటచే మడిసె నని యర్థము. 'వసుదేవుఁ డుండగ వృద్ధని పూజించితే' అనుస్థలములందువలె భావలక్షణార్థము విశేషము. కావున నాయర్థమున నుజీయే యగును. నుజీ యగుచోట్ల 'ఇ'ప్రత్యయ మందువలననే కలుగదు. కాన నిట నతివ్యాప్తిదోష మున్న దనుట సరి కాదు. కొట్టఁబడిమడిసె, కొట్టఁబడఁగా మడిసె. ననుచోట్ల సమానార్థకములు గాకుంటయె యీయంశమును స్పష్టము చేయఁజాలుచున్నవి.

అదు లస్పష్టములు గాఁగా -చైత్రుండు వండన్ బోయెను. అనుచో

దుమర్థమున దీనికిఁ బ్రసక్తియే లేదు. (వ్యా.సం.స.1457) చైత్రుఁ వందు నతిథి వచ్చెను అనుచో సమానాశ్రయత్వము లేదు. ఇవ త్త్వ పీ జేస్థలముల నతివ్యాప్తి మగుప్రశ్నయే లేదు. ఉండుధాతురూపాధ్యాహ మును సంస్కృతానుసారముగనె వఝులవారు చెప్పిరి. (వ్యా.సం.స.144 అట్టియధ్యాహారమునవసరము లేకయె సూరి యిప్రత్యయము సాధిం చుండఁగా నది తిరస్కరించి యధ్యాహారముపద్ధతి నాశ్రయింప నేల? స ఉక్త్వార్థమందుఁ దెలుఁగునఁ బ్రత్యేకముగాఁ బ్రథమ విధించినస్థలము స్మరింపఁదగును.

అయినను 'వ్యాకరణముతో విరోధ మేర్పడినపుడు దానిని దొ గించుటకై సంస్కృతపండితు లట్టి సధ్యాహారమార్గ మవలంబిం (వ్యా.సం.స.1418) గదా. ఇట వ్యాకరణమే యవిరుద్ధముగాఁ జెప్పుచుఁ దానిని దిరస్కరించి విరోధమును దెచ్చిపెట్టుకొని దానిని వారించుట యధ్యాహారమార్గము నాశ్రయింప నేల? ఉండుధాతురూపము నధ్యాహార చేయకయు నన్వయమునం దనుపపత్తి లేకుండఁగా నర్థము సిద్ధించుచున్న గదా.

తెలుఁగున నేవి 'రాహుకంఠము తెగి దేహము ధరణిఁ బడి నిత్యాదులం దవసర మైన నిట్టియధ్యాహారము చేయుదురు గాక- (అదియ బరిశీలింపవలె)సూరి యుదాహరించిన 'కొట్టంబడి మడిసె' ననుచో టట్టిద ఇటఁ గూడ నధ్యాహారము చేయుచోఁ దెలుఁగున గర్మార్థకవాక్యము నిట్టిచో నెల్లెడల నియతముగా నధ్యాహారము చేయవలె. ఇది తెలుఁ నందలిప్రత్యేకస్థితి కావుననె సూరి సమానాశ్రయము లనుటకుఁ బ్రయోజ ముగా నీవాక్యము నుదాహరించియుండవచ్చును.

దీనిని గుర్తించి గు.ప్ర. 'సంస్కృతంబులో నీవాక్యంబు(కొట్టంబ మడిసె) తెలుఁగునందువలె వచింప వలనుపడదు'అనుటను దిరస్కరించు వఝులవారు "బాలవ్యాకర్త గాని తద్వ్యాఖ్యాతలు గాని--సంస్కృతమందుఁ

ట్టియెడల క్త్వాప్రత్యయముతోడిప్రయోగముసమ్మతమెయని గ్రహింపరై '
ని (వ్యా.సం.స.1452) విమర్శించిరి. ఇట్టిసంస్కృతవాక్యములు తాము
రూపితి మనిరి గాని యది సరి కాదు. ఇట బాలవ్యాకర్తయుఁ దద్వ్యాఖ్యాతలు
ు జూపినది కర్మార్థకవాక్యము. వీ రట్టి దొక్కటియుఁ జూపలేదు. (వ్యా.
ం.స.1449) బహుశః ఉండు(స్థిత)శబ్దాధ్యాహారము సంస్కృతమునను
ల దని యుదాహరించుటయే యిది యని తలఁచి రేమో. వీ రిటఁ బ్రధాన
ుగాఁ జూచినది ఉండురూపాధ్యాహారము, సమానకర్తృకతాసాధనము
మాత్రమె. కావుననె సూరిప్రభృతులయుదాహరణములకును తా మిచ్చిన
ంస్కృతప్రయోగములకును గలప్రధానమైనభేదమును వీరు పట్టించుకొనలే
నవచ్చును.

సంస్కృతమున నిట్టికర్మణివాక్యముల క్త్వాప్రత్యయము గలుగుటయే
ూసఁగదు. చైత్రేణ తాడితో మైత్రో మమార' అనురీతినే యుండును
అన్న గు.ప్ర.(407) వచనములు గమనార్హములు. వరుులవా రైన నెట
ుండి యుదాహరింతురు? కావున నిది తెలుఁగువాక్యములో సంస్కృతవిల
క్షణ మగుప్రత్యేకతయె. సంస్కృతమున నిట్టిచోట్ల క్త్వాప్రత్యయమెలేకుండ
నట్టిచోట్ల నిట్టియధ్యాహారము సంస్కృతమునఁ గల దనుట యెట్లు? తెలుఁ
గులోనియీప్రత్యేకతను దృష్టియం దుంచుకొని యిట్టియెడల నియతముగా
నధ్యాహారము చేసికొనవలసినయవసరము దప్పించినసూరిలక్షణము సూక్త
మై యుండ నది తిరస్కరించుట యసమంజసము. సూరిమార్గమువలన "సమా
నకర్తృకత్వపునిర్వాహమునకయి పెక్కుచోటులందు ఉండుధాతురూపము
లధ్యాహార్యములు (ఉ.379) గావలసినయవసరము తప్పుట ప్రశంసార్హ
మైయున్నది.

'అధ్యాహారసంయోగస్త్వత్ర నైవ సుఖావహః' అని యథర్వణుఁడు
పేర్కొన్న వీరు విశేషముగాఁ గ్వాచిత్కముగా సుఖావహ మని వ్యాఖ్యా

నించి యిటఁ బెక్కుచోట్ల నది కల్పించుటలో నన్నయాథర్వణసమ్మతి పై విచారింపకుంట విశేషమే.

రాహుకంఠము తెగి దేహము ధరణిఁ బడియె ననుస్థలమునందును 'తెగియున్న దేహము ధరణిఁ బడియె అనురీతిని ఉన్న శబ్దాధ్యాహారముచే సమర్థిత మగుచున్నది' (వ్యా.సం.స.1452) అనుట యుక్తముగాఁ దోఁపదు. (పుత్రం దృష్ట్వా సుఖం భవతి- యనురీతిదానికంటె నిది భిన్నము.)

కంఠము తెగియున్న దేహము ధరణిఁ బడె ననుచో నస లాదేహము మొదలే కంఠము తెగియున్న దనియునట్టికంఠము లేనిదేహముక్రిందఁ బడిన దనియునర్థమగుచున్నది. 'అమరారిమర్దనుఁడు చక్రముగ్రక్కున నేయ రాహు కంఠము దెగిదేహము ధరణిఁబడియెఁ దన్ముఖమమృతస్పర్శముననక్షయంబై నిలిచెన్' అనుచో (నాతనిముఖ మక్షయముగా నిల్చియే యున్నది.) విష్ణు చక్రమువలన ముందుగా కంఠము తెగి పిదప దేహము ధరణిని బడిన దనియే యర్థము. ఉన్నశబ్దము నధ్యాహారము చేసిన నంతకుముందే కంఠము తెగియున్న దేహము విష్ణుచక్రముచే నేలపైఁ బడిన దనురీతిగా నర్థము తోఁచుచున్నది. ఇది యుచితము గాదు గదా. ఇట సూరిలక్షణమున సమానాశ్రయత్వముచే 'ఇ'ప్రత్యయ మైనట్లు చెప్పఁదగు.

భీము గదాహతిఁ గూలి యాతనిచేత సర్వాంగంబులందును గ్రొన్నె త్తురు కాంతిఁ ద్రావఁబడి మతి తెగటారి పడియున్నవాఁడు దుశ్శాసనుఁడు (స్త్రీ.255) అనునది 'కొట్టంబడి మడిసె' ననుసూరియుదాహృతివంటిదె.

ఎనయంగ నార్నూఱు నేఁబది యేండ్లు సనియె నీ విట వచ్చి సంయమి వర్య (బసవ.3.1159) ఇట ఉండు నధ్యాహారము చేసి యన్వయించిన వచ్చియుండి 650 ఏండ్లయ్యె ననఁగా 650 ఏండ్లనుండి యిటనే యున్న ట్లర్థ మగును. 650 ఏండ్లకుఁ బిదప వచ్చినయర్థము గలుగదు. ఇట సమా

నాశ్రయత్వమును గుదురకున్నది. ఏతేర దొరకని యెన్నియో నాళ్లయ్యె' -నిత్యాదిస్థలములఁబట్టి'ని' ప్రత్యయ మర్థవిశేషములందు నగుట గుర్తింపఁ దగును.

అరు దగునిట్టివిశేషస్థలములు ప్రత్యేకముగా గుర్తింపఁదగియుండఁగా ఇప్రత్యయమును భాషాసామాన్యలక్షణము ననుసరించి'సమానాశ్రయంబులం బూర్వకాలమునందు' విధించినసూరిలక్షణము సూత్ర మై యట్లు గ్రహింపఁ దగియున్నది.

కొని-క- :

'ఆత్మనేపదార్థకకొనుధాతుక్త్వార్థకరూప మగు (పట్టు)కొని మున్నగు వానికిఁ బర్యాయములుగ పట్టుక, పట్టుకొ, పట్టుకొన్ అనురీతిని నిల్చుట గలదు. మెడఁబట్టు కొయ్యఁదిరుగన్ --శకు.80 ఇట్టిప్రయోగములు సాధు వు లని విశ్వసింపఁదగదు.(ఉ.380)ఇట్టిరూపములు బాల.సిద్ధములునుగావు. అయ్యు నుపేక్ష్యములా?" ఈప్రయోగములలోఁ గొన్ని ప్రామాణికకవిప్రయో గము లున్నవి. వీనిని సూరి కాకున్నను ప్రౌఢవ్యాకర్త యేని సంగ్రహింప కుండుటకుఁ గారణము తోఁపకున్నది (వ్యా.సం.స.1516) యన్న పీ రిటఁ గారణ మేమియుఁ బేర్కొనకయె సాధువులు గా వని నిశ్చయించుట యుచి తమా?

పైఁగా 'ప్రాచీనప్రామాణికగ్రంథములం దిట్టిప్రయోగము లున్నచో నవి ముద్రణసంస్కర్తలచేఁ బ్రక్షిప్తము లనఁదగును -- కాన నట్టియెడల చుప్రత్యయము కవిప్రయుక్త మని విశ్వసింపఁదగును'- (ఉ.380) అని పేర్కొనుట చూడఁగాఁ గవిప్రయోగములను దిద్దివేయవలె నని చెప్పుచుండి రనవలె. సం.లోఁ ప్రామాణికకవిప్రయోగములు గల వన్నపీ రిట నవి ముద్రణసంస్కర్తలు ప్రక్షిప్తములు చేసి రనుట వింత. ఇంకను కొట్టుకు- కొట్టుచు- అని చువర్ణము కవిప్రయుక్త మని విశ్వసింపఁదగు నన్నపీ రిం తకు ముందు సం.లో. చువర్ణముగా ననుమానించియు నమ్మార్గమును దిర

స్కరించి"అనేకస్థలములందు విస్తరించి యున్నయీప్రయోగము కవిప్రయుక్తమే యనుట విశ్వసనీయ మైయున్నది' (వ్యా.సం.స.1517) అని 'కుక' ఇత్యాదిగనె కవిప్రయుక్త మని విశ్వసింపు మనిరి. ఇట నింకొకవిధముగా విశ్వసింపఁదగు ననిరి. వఝలవారిబుద్ధి ననుసరించి కవిప్రయోగములను గూర్చినవిశ్వాసమును మాఱిపోవలయునా?

దీనికి సాధుత్వమును గల్పించు టొప్పును. విశేషముగా నీప్రయోగములను గుర్తించు టే నొప్పును. కూఁతురిని అనురీతివాని నంగీకరించినవీరివి సాధువులు గా వనుటకు సూరి యివి యసాధువులనకుండుట కారణము గాదు గదా.

మిక్కిలి :

'మిక్కిలుధాతు క్త్వార్థక మగుమిక్కిలిశబ్దము విశేషణముగ నైతము వాడఁబడు నందురు [శ.ర.] వానిమిక్కిలిచేతులు మిక్కిలికన్నెల్ [సభా. 2.57]మిక్కిలు అనుతద్ధర్మవిశేషణమునె నిల్పుట లెస్స' [ఉ.381]

అన నేమి? నన్నయ మిక్కిలి యనియే ప్రయోగించినను దానిని దీసి యట 'మిక్కిలు' అనుతద్ధర్మార్థకవిశేషణమును నిల్పవలె ననియా? వఝలవా రీమార్గమును దఱుచుగా ననుసరించినను నది యంగీకార్యము గాదు. ఇట నన్నయ 'మిక్కిలిచేతులును వానిమిక్కిలికన్నున్'అని ప్రయోగించె శ.ర.కూడ నల్లె చూపె.

వఝలవారిపై వివరణమునుబట్టి వారికి'మిక్కిలి' యనునది విశేషణముగా సమ్మతము గా దని యర్థము తోఁచును. దాటించినమిక్కిలున్ [ఉ. హరి.6] అనుదానింబట్టి మిక్కిలుధాతు వంగీకరింపవచ్చును. కాని వీ రట "మిక్కిలి- అధిక మైనది. అనురీతిని విశేషణమును గలదు '-అని చెప్పి యీనన్నయప్రయోగమె చూపిరి. [వ్యా.సం.స.1424] కాఁగా సం.లో నిది విశేషణముగా నంగీకరించియు నిట 'మిక్కిలు' అని యేల నన్నయప్రయో

గమును దిద్దఁబూనిరో. తమయభిప్రాయమును మార్చుకొనిరా? కాని యింకను సం.లో 'పాండవులవిభవ మది యాఖండలువిభవంబుకంటెఁ గడు మిక్కిలి యై' (సభా.2.104) ధేనువు మిక్కిలి మానవులకు (అశ్వ.2.161) (కర మర్థి మిక్కిలి కన్నిచ్చుట (బసవ.వ్యా.సం.స.1454) -అనియుఁ జూపిరి. ఇటఁగూడ దిద్దవలెనా? 'మిక్కిలు' అని నిల్పుట కీస్థలముల గుదురదే. నన్నయప్రయోగముననె పైని 'మిక్కిలు' అనుతద్ధర్మార్థకవిశేషణరూపము నిల్పిద మన్న మిక్కిలున దై యని యుండవలె. పద్య మే మగును. అవ కాశ మున్న మేర దిద్దవలెనా? అవకాశము లేనిచోట మిక్కిలి యనువిశేషణ రూప మంగీకరింపకతప్పదే. అసలు కవిప్రయోగములను దిద్దు టేమి? ఇష్ట మైన సాధింపఁదగును. ఉపేక్షింప కున్న నసాధువు లనుకొందురు గాక స్వేచ్ఛగా దిద్దఁదలఁచుట యొప్పునా?

'మిక్కిలి' విశేషణ మనుట సమంజసమే.

ఇంక నిది మిక్కిలుధాతువు క్త్వార్థకరూప మనువరుధులవారియభిప్రా యము నుచితముగాఁ దోఁపదు. శ.ర. మిక్కిలి విశేషణ మన్నను నిట్లు క్త్వార్థకరూప మన్నట్లు గానరాదు. మిక్కిలికంటివేల్పు ఇత్యాదుల నిది సమా సగత మయియు నున్నది.

మిక్కిలు- అతిశయించు, (అధికమగు) మిక్కిలి- అతిశయించి (అధికమయి) అధికము అనునర్థ మెట్లు? 'మిక్కిలు'ధాతురూపము లరుదు. 'మిక్కిలి'శబ్దము ప్రచురప్రయుక్తము-చారిత్రకముగా నిది యెట్లేర్పడినను 'మిక్కిలి' ప్రత్యేకశబ్దముగాఁ జెప్పుటయే యుచిత మనఁదగు.

కాక చేయు- చేయి, వ్రాయు-వ్రాయి- యనుతీరుగా మిక్కిలు- మిక్కిలి. 'ఇ' అనుకృత్ప్రత్యయ మైన దందమా? (చేయి యనుచోఁ గర్తృ ర్థకము వ్రాయి-యనుచోఁ గర్మార్థకము మిక్కిలి అనుచో భావార్థకము) ఇది

యాయావిభక్తులతో మిక్కిలిని, మిక్కిలిచేత ననురీతిగాఁ బ్రయుక్త మయి గానరాదు.

వ్యతిరేకక్త్వార్థము :

'కజి వ్యతిరేక క్త్వార్థంబునం దగు' (39)ననుదాని నట్ల గ్రహించిరి. (ఉ.50)

ఇటఁ గూడఁ బూర్వసూత్రానుసారిముగా సమానాశ్రయంబులం బూర్వ కాలంబునం దని సూరియభిప్రాయము గాఁగా సమానకర్తృకంబులం బూర్వ కాలంబుం దని వరుులవారియభిప్రాయము. వీరిమతమున నుండుధాతురూపా ధ్యాహారము తప్పదు. అది యనవసర మగుటయు సూరిలక్షణము సూక్త మగుటయుఁ బూర్వము (క్రి.36.సూత్రమునొద్దను) స్పష్టము.

చదువకయును నాకు సర్వవేదంబులు సంభవిల్లవలయు(అర.3.25) చదువక- అనుదానికిఁ గర్త నేనుశబ్దము. సంభవిల్లుట అనుదానికిఁ గర్త సర్వవేదంబులు. ఇట సమానకర్తృకతకయి 'చదువకయున్నను సర్వవేదం బులు సంభవిల్లవలయు నని యుండుధాతురూపాధ్యాహారము చేయుటచే 'ఉన్నన్' అనుదానితో సమానకర్తృకత్వము సిద్ధించినది' (ఉ.381) సూరి మతమున ని ట్లధ్యాహారము చేయఁ బని లేదు. వేదములు చదువకుండుట, వేదములు సంభవిల్లుట అనునవి రెండును 'నేను'అనునొక్కదానినే యాశ్ర యించియుండుటచే సమానాశ్రయము లగువీనిలోఁ బూర్వకాలిక మగుచదువు ధాతువునకు వ్యతిరేకార్థమున కజిప్రత్యయము సూరిలక్షణముచే సామాన్యము గనె సిద్ధించును.

వీ రధ్యాహారము చేయుటయు 'సమానకర్తృకతాసంపాదనమునకే' యని వారివివరణమే నిరూపించుచున్నది. సమానకర్తృకముల నని చెప్పి యది కుదురనిచోట నందుకయి వేఱొకశబ్దము నధ్యాహారము చేసికొనుట కంటె నట్టియవసరము లేకుండఁ జెప్పినసూరిలక్షణ ముచితము. అధ్యాహ

రించుకొన్నను ఉండుధాతురూపములు సరిగా నన్వయింపక 'యనుప్రయుక్తములవలె మాత్రమె గన్పట్టుట గుర్తించియుంటిమి. కాఁగా సూరిమత ముచితము.

చాల-చాలా :

తుమర్థభావలక్షణంబులందు నుజి యగు(40)ననుదాని నట్ల గ్రహించిరి. (ఉ.51)

చాలన్ అనునది చాలుధాతునుజ్యంతరూపమె యయ్యు విశేషణముగా సైతము వాడఁబడుచున్నది. చాల, చాలా శబ్దములు విశేషణత్వమునఁ గళలుగా నగపడును. చాలకాలము (పాండు)-- చాలా [చాలన్]గౌరవమంద [హరి.నూ.6.147] లక్ష్మీనారాయణకోశమున చాల, చాలా విశేషణములుగాఁ జూపఁబడెను [ఉ.382] వీనిని గళలుగాఁ జెప్పవలెనా యని సందేహము. శ.ర,సూ.ని.లు ఇట్లు పేర్కొనలేదు.అందుకే వీరు లక్ష్మీనారాయణకోశము నుద్ధరించియుందురు. చాల నబల- ఆది.6.220 [వ్యా.సం.స.1460] అని యిది ద్రుతాంతమె. చాలకాల మిత్యాదుల సమాసమున ద్రుతము లోపింపఁగా [ఎల్లకలుషము లిత్యాదిగా] నేర్పడినరూపములుగా గుర్తింపఁదగియున్నవి.

ఇంక నిది చాలుధాతునుజ్యంతమా? ప్రత్యేక మగు[ప్రతిపదోక్తమగు]నవ్యయముగాఁ జెప్పఁదగు నని సూ.ని.వలన నూహింపఁదగియున్నది. అర్థమునందుఁ గలభేదమువలన నిది 'చాలు'ధాతునిష్పన్నముగాఁ జెప్పకుంటయె శబ్దశాస్త్రమునఁ దగు నని తోఁచుచున్నది.

'చాలా' అన్నది [లోకవ్యవహారమునఁ గలదు.] కావ్యవ్యవహారమున నున్నదా? చాలా [చాలన్] గౌరవ మంద అనునది వీరు చూపిరి.కాని యిటనే కుండలీకరణమున 'చాలన్' అని చూపుటనుబట్టి యిటఁ జాలా యని యొన్నదని వరులవారును నిశ్చయించినట్లు గానరాదు. సం.లో నీప్రయోగ

'చాలన్ గౌరవమంద' అని చూపిరి. (వ్యా.సం.స.1460) ముద్రితప్రతియం దిధి చాల, గౌతుక మంద- నని యున్నది. సూ.ని. అట్లే యుద్ధరించినది. (వఝులవారు 'గౌరవ' మని రది యెక్కడిపాఠమో.] కాఁగా నిది 'చాలా' యనుదానికి నిర్వాహకము గాదు. అందుకే' చాలన్ అన్నది పేర్కొన్న సూ.ని. 'చాలా' పేర్కొనలేదు.

కాఁగాఁ గావ్యవ్యవహారమున నాధారము దొరుకునందనుక చాలా శబ్దము నిట నంగీకరింపఁ బని లేదు. ఇంక లోకవ్యవహారమున సముచ్చ యాద్యర్థవిశేషములలో నీదీర్ఘము పెక్కెడలఁ గలదు. ఏమియును- ఏమీ- అన్నయును, దమ్ముఁడును- అన్నాతమ్ముడూ- అట్లే యిట 'చాలా' అని విన్పించు. [దానిని లక్షణబద్ధము చేసి కావ్యప్రయోగార్హత కల్పింపఁదలఁ చుచోఁ బెక్కింటి కవకాశము గల్పింపవలె.]

'చాలా' యన్నది కావ్యప్రయుక్తము గాదు గాన దానిప్రసక్తి యనవసరము. చాల నన్నది కళ కాదు. ద్రుతప్రకృతికమె. ఇది చాలు ధాతునుజ్యంతరూపము గాక ప్రత్యేక మగునవ్యయ మను టొప్పు నని గ్రహింపఁదగును.

చేదర్థము:-అప్యర్థము:

'చేదర్థంబునందు వృత్తం బగుభావలక్షణంబునందు నవర్ణకంబు ద్రుతాంతం బగు'[41] ననుసూరిలక్షణమును వీరు 'చేదర్థంబునందును, నప్యర్థమందును, భూతార్థమందలిభావలక్షణార్థమందును ద్రుతాంతం బగు నవర్ణకం బగు' ననిరి. [ఉ.52సూ] సూరిసూత్రమందలిపదము లటు నిట నగుట యుపేక్షింపఁదగు. ఇంక 'వృత్తంబగుభావలక్షణంబునందున్- భూతార్థక మగుభావలక్షణార్థమందును' [వ్యా.సం.స.1469] అనుచో సూరి సూత్రమందలి'వృత్తం బగు' అనుదానివివరణమే వీరిలక్షణమందలి 'భూతార్థమందలి- అనునది. కాఁగా నిట సూరిలక్షణమున దురుక్తి లేమి

స్పష్టమే. ఇఁక వీరు దమసూత్రమున నధికముగాఁ జెప్పినది. 'అప్యర్థము' [వ్యా.సం.స.1464]

వినినఁ బఠించిన వ్రాసినఁ గొనియాడిన దురితపీడకుం దొలఁగి(శాంతి.3. 382) అనునది చేదర్థమునకును, అడిచినఁ దిట్టినన్ మఱి మహాపరుషం బులు వల్కి యల్కతోఁ బొడిచినను త్తమద్విజులుపూజ్యులు(ఆది.1.139) అనునది యప్యర్థమునకును నుదాహరించిరి. వినినఁ బఠించినన్ అనుచో వినినచోను,బఠించినచోను అని చెప్పినట్లుగనే, అడచినఁ దిట్టినన్ అనుచోను అడిచినచో, దిట్టినచోను, అని యర్థము చేయవచ్చును. కాని విననిచో దురితపీడదొలఁగదు. అడఁపనిచోఁ దిట్టనిచో ను త్తమద్విజుఁడు పూజ్యుఁడు కాఁడా? భేదము గల దనిపించు.

చేదర్థమునవలె నప్యర్థమునను నీవిధాన మవసరమే యనిపించు. సూరిసమన్వయమార్గ మేమో యింకను బరిశోధింపవలె.

'న్యూనవచోవాక్యంబునఁ దద్వచనంబు లధ్యాహార్యంబు లగు' నని ప్రౌఢ. (వాక్య.13) పేర్కొన్నది. అడిచినఁ దిట్టిన ననునీరీతిస్థలములందు 'నేని' నధ్యాహార్య మన్న అడిచిన నేని- అడచినచో నై నప్పటికిని నను రీతిగా నర్థము గుదురు నేమో.

చాద్యర్థకనుశబ్దముతోడిసమన్వయ ముచితమా? శ్రుత్వాపి- వినినను. శృణోతిచేత్ వినినన్ అచుచోఁ జేదర్థమునఁ జివరిద్రుతముపై లేవియూనిక అప్యర్థమున నియతముగా స్ఫురించుట గమనార్హము. అందుకే వరుల వారు పేర్కొన్నట్లు అప్యర్థములో వ్యవహారమున ఎంతచెప్పినా వినడు, ఎంతచెప్పిననూ వినడు' అని దీర్ఘము (వ్యా.సం.స.1472) విస్పించును. ఇది చేదర్థమున లేదు. 'వ స్తే పోతావు సరే రాకపోతే నూ (రాకపోయినా) పోతావా' అనుతీరుగా నున్నవ్యవహారమునుబట్టి చేదర్థకముపై నుశబ్ద

ప్రయోగముచే సప్తమ్యర్థము గలుగుచున్న దనిపించు. పరిశీలింపవలె.

భావార్థకము—అనంతర్యార్థము :

'అనంతర్యంబున దువర్ణకంబు ద్రుతాంతం బగు' (42) ననుసూరి సూత్ర మనవసర మని తొలఁగించిరి వీరు.

భావార్థకము సముచ్చయనుశబ్దముతోఁ గూడి యానంతర్యార్థమును బోధించుట సంప్రదాయము. చెప్పుటయు- ఆది. 1. 134-(ఉ. 377) అని ప్రౌఢ. (క్రి. 12) ననుసరించి భావార్థకమువలననే యానంతర్యార్థము గల్గు నని చెప్పిరి. ఆప్రౌఢ. సూత్రము నట్లు యిచ్చి వివరించిన దా గుండెడిది. (చూ. త్రి. శే.)

కాని 'ఇట్టిస్థలములం దీభావార్థకదుప్రత్యయము.' ధారాళముగ వాడఁబడును. ఆముని యల్గి చూచుడును- (ఉ. 377) అనుటయె విచార్యము. భావార్థమునందు దుప్రత్యయము ప్రాచీనప్రయోగములం గొన్నియెడలనె యరుదుగా నున్నది. అట్టియెడల నువర్ణముతోఁ గూడి యానంతర్యార్థము నిచ్చుట మాత్రము ధారాళ మగుట యేమి? తిక్కనాదిప్రయోగములలోనె భావార్థమున లేనిదుప్రత్యయ మానంతర్యార్థమున మాత్ర మెల్లరప్రయోగముల ధారాళముగా నుండుటనుబట్టియే యిది ప్రత్యేక మని గుర్తింపవలయును గదా!

వీరు సూచించినప్రౌఢ. క్రియా. 12సూత్రమున భావార్థకము (నుశబ్దముతోఁ గూడి) అనంతర్యార్థక మగుట 'కొన్నియెడల' నని చెప్పఁబడినది. దువర్ణము భావార్థమందే యగుట యరుదు. అది నుశబ్దముతోఁ గూడియానంతర్యార్థక మగుట యింకను నరుదుగా నుండవలె. ఇంక దువర్ణమునుభావార్థమునఁ బ్రయోగించినవారిప్రయోగములందే యది యిట్లానంతర్యార్థక మగుట కొన్నియెడల నే నొప్పును. కాని వీరివివరణ మేతద్విరుద్ధముగా నున్నది గదా.

భావార్థమున టవర్ణము కవిప్రయోగప్రసిద్ధము. లక్షణగ్రంథములం దును నట్లే. అది నుశబ్దముతోఁ కూడి యానంతర్యార్థక మగుట యరుదు. భావార్థమున డువర్ణము కొందఱప్రయోగములం దదియుఁ గ్వాచిత్కము. కాఁగా నది నుశబ్దముతోఁ గూడి యానంతర్యార్థక మగుట యెల్లగప్రయోగ ములందుఁ గలదు. అదియు ధారాళము. డువర్ణము టవర్ణకమువంటి దను టకుఁ దగినసామ్య మేది?

నుశబ్దముతోఁ గూడిన నానంతర్యార్థక మగుట 'సంప్రదాయ' మనుట లో పీ రిట్టిస్థితి నియత మని తలఁచియుండకపోవచ్చును. 'చదువుటయు వ్రాయుటయు సమమే' యనుచో నానంతర్యార్థ మున్నదా? సముచ్చయార్థము నుండును. అందుకే ప్రౌఢ. 'కొన్నియెడల' నన్నది. ఇట్లు టవర్ణకము పైని నుశబ్దము చార్థక మగుట ప్రసిద్ధమె యైయుండఁగా డువర్ణముపై నుశబ్దము చార్థమునం దున్నతా వేది? ఇట మాత్రము కేవల మానంతర్యార్థమె యుం డుటయు విశేషము గదా.

ఇట్టియెడల వీరు భావార్థకడువర్ణమునుండి యానంతర్యార్థమును నియ తముగా సాధించుట సరి కా దనక తప్పదు. కాఁగా దీనివలన 'సూరి పయి విషయములు గ్రహింపక 'ఆనంతర్యంబున డువర్ణకంబు ద్రుతాంతం బగు జాబిల్లితోతెంచుడుం గువలయంబులు వికసిల్లె 'అని సూత్రించి యుదాహ రించుట సరి కాదు (ఉ.377) (వ్యా.సం.స.1463) అనువరుులవారివివరణ మసమంజసము. సూరి 'పయివిషయమును' గ్రహించుటచేతనె యానంత ర్యార్థమున డువర్ణమును బ్రత్యేకముగా విధించె నదియ యుచితము.

సం.లో వీరె వరుసగా నానంతర్యార్థకడువర్ణాంతరూపముల నుదాహ రించి "ఇట్లు నుశబ్దముతోఁ గూడియే భావార్థకడుప్రత్యయము తఱుచుగఁ బ్రయుక్త మవుచుండును కేవలభావార్థకడువర్ణకప్రయోగము పయి నుదాహ రించినరీతి నరుదుగ నుండును' (వ్యా.సం.స.1435) అనిరి. తఱుచుగాఁ బ్రయుక్త మగునపు డెల్ల నుశబ్దము తప్పదు. ఆనంతర్యార్థమును నియతము.

దీనినిబట్టియె డువర్ణకము ద్రుతము (నువర్ణము) చివరఁ గలిగి యానం ర్యార్థక మగుట నియత మని నిశ్చయించఁబడినట్లే. అసలైన భావార్థము (ద్రుతము లేక) డువర్ణముప్రయోగము లొండు రెండే. దీనినిబట్టి యొక రెండుప్రయోగములఁ గన్పించు డువర్ణభావార్థమును విశేషస్థలముగా నెన్న దగును.ఇంకఁ దఱచు చగుద్రుతాంతడువర్ణముయొక్క యానంతర్యార్థకస్థితి ప్రత్యేకముగా గుర్తించి సూత్రించు టుచితమ.

ఇంతకును వఝలవారు దమవ్యాకరణమున నానంతార్యార్థమున దువ కమును జెప్పుసూత్రమునె (బాల.క్రి.42)తొలఁగించుటచే నీయర్థమిందు వా వివరణములచేఁ దెలియవలసినదే. భావార్థమున డువర్ణమును వీరున సూత్రింపమింజేసి యది నుశబ్దముతోఁ గూడుట యానంతర్యార్థక మగుట యన్నవి వీరియీవివరణము నాశ్రయించియె తెలిసికొనవలె.ఇదే యంశమ సూత్రించిన బా గుండెడిది. కాని యీవివరణ ముచితము గాదు. సూత్రింప కుంటయె యుచితము.

సూరిలక్షణము సూత్రము.

శత్రర్థము :

'చువర్ణకంబు ద్రుతాంతంబు క్రియాన్వయంబున శత్రర్థంబునం దగు (43) ననుసూరిలక్షణమును '—వర్తమానార్థంబునం దగు'(54) నని చివర సవరించిరి.

దీనిని శత్రర్థ మనరా దని వీరియిచ్చటియభిప్రాయము. "సంస్కృత మందలి 'వసన్' అనుశతృప్రత్యయాంతమునకుఁ దెల్గున వసించుచున్న వాఁడు అనువర్తమానార్థకవిధేయవిశేషణము పర్యాయము. కాఁగా సంస్కృ తమునఁ దెల్గు 'చున్' ప్రత్యయముఁ బోలు వర్తమానార్థకలాక్షణికావ్యయ మువంటిప్రత్యయము లే దని చెప్పనగును. దీనిని శత్రర్థక మనుట సరి గాదు. వర్తమానార్థకలాక్షణికావ్యయ మనఁదగును.' (ఉ.385)

ఇట్లన్నవీరే యీవ్యాకరణముననే ఉ.సంధి.3సూత్రమున "శత్రర్థక చువర్ణకము" అని దీనిని శత్రర్థకముగా వ్యవహరించిరి. ఇంకను 'వచ్చుచున్నాఁడు మున్నగుసమాపకక్రియాసమానపదములందలిచువర్ణము శత్రర్థక చుప్రత్యయము గాదు' (ఉ.35) అని వివరించిరి గూడ. ఇట్లె ద్రుతప్రకృతికనిరూపణమున శత్రంతముగా దీనిం బేర్కొనిరి. సూరిలక్షణమును సవరించి తిరస్కరించినవీ రట్లే చెప్పుట విరుద్ధము గదా.

చిం. చురితిక్రియాపదానాం సర్వేషాం వర్తమానకాలే స్యాత్తనియు చోర్వాస్యాద్వర్తమానవిహితస్య యనియు వర్తమానార్థకముగా వ్యవహరించుటనుబట్టి వీ రిట్లు శత్రర్థక మనరాదని రని తలఁప వీలు లేదు. చిం. 'శత్రర్థేతూతశ్చానోః అనుచో దీనిని శత్రర్థకముగాఁ బేర్కొన్నది. 'అంచున్' ఇత్యాదులు దానికి లక్ష్యములే.

వఝులవారును నొకచో నిట్లు పేర్కొనిరి.

ఇట్టి (సంస్కృతశత్రంతప్రయోగస్థలముల)విధేయవిశేషణస్థలములందు సాధారణముగ శత్రర్థకచువర్ణ ప్రయోగమె తెల్గునఁ బ్రచుర మై యున్నది. --లతాకుంజం గుంజన్- లతాకుంజములందు ధ్వనించు- (వా.సం.స.1476) దీనిని ననుసరించియె తెలుఁగునందలియీచువర్ణకమును శత్రర్థకముగాఁ జెప్పుట యొప్పును గదా.

కాఁగా సూరి శత్రర్థక మనుటలో దురుక్తి లేదు. అది సూక్తమె.

ఇచ్చటిలక్ష్యములం దొకదోషము నిట్లు ప్రస్తావించిరి. 'చూచుచుం బోయెను. మున్నగుచోటులందలిచువర్ణకము వర్తమానార్థకము గాదు. ప్రధానక్రియ యనఁగా సమాపక్రియ భూతార్థక మగునపు డావాక్యములోనిగౌణక్రియ యనఁగా దానితో నన్వయించునసమాపకక్రియయు భూతార్థకమె యగు ననుట సంప్రదాయము --- '(వ్యా.సం.స.) అయిన నీయభి

ప్రాయమును విడిచిపుచ్చుకొని వీరే ఉ.లో 'భూతభావులందును చూచుచున్ అనునప్పటి (పఠన?)దర్శన-వర్తమానక్రియ విరుద్ధము గాదు' (ఉ.384) అని సూరిలక్ష్యములం దౌచిత్యమును గుర్తించు టుచితముగా నున్నది. అట్లే వీరు నిట 'క్రియాన్వయంబున వర్తమానార్థంబునం దగు' నని, సూరి వలెనె యుదాహరించుట సమంజసముగా నున్నది.

సూరిలక్ష్యలక్షణములు సూక్తములు.

ఎడి-ఎడు :

'తృవర్ణకార్థంబునం దెడియెడువన్నియ లగు' వానికి లోపంబు బహుళంబుగా నగు (45)(44) అనువానిని వీరు తద్ధర్మాద్యర్థకవిశేషణత్వమున ఎడు-ఎడి-ఉ-వర్ణకంబులు పర్యాయంబున నగు' (55) అని సవరించిరి,

సూరి 'తృవర్ణకార్థంబున' ననఁగా వీరు 'తద్ధర్మాద్యర్థకవిశేషణత్వమున' ననుట మొదటిమార్పు. కాని 'తచ్ఛీలతద్ధర్మార్థములందును తృన్ప్రత్యయము వైయాకరణసమ్మతము'- [ఉ.385] అనుట ననుసరించి 'తృవర్ణకార్థమున' అనుసూరిసూత్రదళమునకు వ్యాఖ్యానమే వీరి సూత్రము నందలి మొదటిపద మని గుర్తింపవచ్చును. ఇఁక సూత్రమునఁ జెప్పినదాని కనుగుణముగాఁ దద్ధర్మతచ్ఛీలాదు లని [తచ్ఛీలముకంటెను] మొదటఁ దద్ధర్మమును వీరు వివరణమునఁ బేర్కొన్న సక్రమముగా నుండెడి దని పించు.

తద్ధర్మాదులలోనియాశీరాద్యర్థము లిట నుండవు గావున సూరి తృవర్ణకార్థమునం దని యుండ నవు.

ఇట నొకసందేహము. 'ఉదంత మగుతద్ధర్మార్థకవిశేషణమున కని [సంధి.35] సూరి నుగాగమవిధానస్థలమునఁ బేర్కొనె- ఇట్లె సంధి.45 సూత్రవివరణమునందును. ఇట ఎడ్వాదులను 'దద్ధర్మాద్యర్థములందుఁ'

జెప్పినవయులవారును బై చోట్లఁ దద్ధర్మార్థమును' మాత్రమె ప్రస్తావించిరి. ఇట నాదిశబ్దముచే గ్రహింపఁబడునర్థములం దేర్పడినయీవిశేషణములపై నాకార్యము లుండవా? సూరియభిప్రాయమును విచారింపవలసియున్నది.

ఇఁకఁ బిదప -సూరి ఎడిఎడుప్రత్యయములకు లోపమును జెప్పి ప్రహరించువాఁ డనురీతిస్థితిని సాధించెను. వయులవా రట 'ఉ'అనుప్రత్యయమును విధించిరి. పిదప నిది మఱచిన ట్లున్నది.

కలాదేశముమీఁద ఎడ్యేడులు నిల్వ (ఉ.421] వనిరి. కలాదేశముపై నిలువనివి ఎడిఎడులు రెండే. కావున నిట వీరు విధించిన'ఉ'నిలుచుటకవరోధము లేదు. ఇఁక నీమూఁడింటిలో రెండు నిషేధించిరి గావున మిగిలినమూఁడవదె యెప్పుడు ననఁగా నిత్యముగా నిల్వవలెను. కావున కల + ఉ-కలు- కలువాఁ డనియే కావలె. కలవాఁడని యె ట్లుదాహరించిరి?

తాము ఉప్రత్యయమును విధించినట్లు గుర్తున్నచో వీరు ఎడి,ఎడులతోపాటు ఉప్రత్యయమును నిల్వ దనియె చెప్పియుండెడివా రనవచ్చును. ఏమైన వీరిలక్షణముచే కలవాఁ డనుసాధురూపము లక్షణవిరుద్ధ మై యెచ్చటను గనరాని వినరాని కలువాఁ డనునది లక్షణబద్ధ మగుచున్నది.

సూరి ఎడియెడులకు లోపము (బహుళముగా) విధించుటచే (బాహుళకముచే నిట నిత్యలోప మయి యెడియెడులు నిల్వకుండుట సూత్రముచే సాధింపఁబడుచున్నది. వీ రట్లు లోపమును జెప్పియుండమింజేసి యెడియెడులు నిల్వనేర వనువివరణము నాశ్రయించి లోపము చేసికొనవలసియున్నది. ఇందు సూరిమార్గ ముచితము గాదా?

ఎడియెడులలోపముచేతనె (వచ్చువాఁ డనురీతివి సూరిమతమున సిద్ధించుచు) ప్రత్యయలక్షణన్యాయము ననుసరించి యివియు తృవర్ణకార్థవిశిష్టములే యగుచున్నవి. కాఁగా వయులవారు ఉప్రత్యయమును బ్రత్యేకముగా విధించుటవలనఁ బ్రయోజన మేమి? ఉత్వము ధాతువుతుదినిసహజముగనె యుండును. 'కల' యనురీతిగ నొక్కచో నుత్వము లేనపుడు (ఉ

ప్రత్యయమును లేమి) విశేషణరూపమునందును నుత్వములేదు. 'ఉప్రత్యయ విధానము గౌరవమె కాని ప్రయోజనము లే దనుట స్పష్టమే.

సూరిలక్షణము లెంతయు సమంజసములు.

వండుచున్నవాఁడు :

బాల.క్రి.46.సూత్రము నట్ల గ్రహించిరి.(ఉ.56) సం.లో నన్నయా థర్వణులమార్గమువిడిచి "సూరి యీసందర్భమున మార్గాంతరము ద్రొక్కుటచేత బా.క్రి.40,50,13,14,15 సూత్రములలోనివిధులచొప్పునఁ బ్రక్రియ నడుపవలసినవాఁ డయ్యె' నను(వ్యా.సం.ప.1477)వఝలవారితిరస్కారము సరి కా దని, సూరిమార్గముననే వీరు నీగ్రంథమునఁ గ్రమముగా 56,66, 21,22,23సూత్రములతో నడిపినప్రక్రియ నిరూపించుచున్నది. ఇంక నన్నయాథర్వణులమార్గముగా వీరు నిర్ణయించినప్రక్రియలో నెంతసహజత యున్నదో తద్గ్రంథపరామర్శనమున గుర్తింతము.

నిజీ :

'వ్యతిరేకతృవర్ణకార్థంబున నిజీ యగు' (47)ననుదానిని వీరు'వ్యతిరేకతద్ధర్మాద్యర్థములందు నిజీ యగు' (57)అని చూపిరి. ఇంతకుముందు ఎడియెడు(ఉ)లు తద్ధర్మాద్యర్థములం దని చెప్పిరి గానఁ దదనుగుణముగ వీ రిట నిట్లు పేర్కొనిరి. అది యనవసర మని సూరిసూత్రమునకు వ్యాఖ్య వంటిదే యనియు గుర్తించియున్నారము. ఇటను నంతె.

ఇట 'వ్యతిరేకతద్ధర్మాద్యర్థములందు' అనుటనుబట్టి యితఃపూర్వము వీరు 'తద్ధర్మాద్యర్థవిశేషణత్వమున'(55) నని విశేషణత్వమును బేర్కొనుటయు వివరణాత్మకమె యని గుర్తింపవచ్చును. పూర్వ(56)సూత్రమును సూరి ననుసరించియె చెప్పిరి గదా.

క్రియాజన్యవిశేషణములు :

ఇవి ధాతుజవిశేషణములు, క్రియాజన్యవిశేషణములు నామాకాంక్షా సమాపకములు ననఁబడును' (ఉ.387)'క్రియాధాతుః' అనుచిం.లక్షణమును (క్రియాజవిశేషణ మ్మనువి.వి.వ్యవహారమును)అనుసరించి ప్రౌఢవ్యాకర్త వలె వీరును వీనిని గ్రియాజన్యవిశేషణము లనియుందురు. సూరి 'క్రియ' యనుదానిని ధాతు వనునర్థమున వ్యవహరించుట గానరాదు. అట్లే సూరి వీనిని గ్రియాజన్యవిశేషణము లనియుఁ బేర్కొ-లేదు. వీరు 'నామాకాంక్ష సమాపకము లని (ఉ.386) వ్యవహరించుట విశేషము.

లకారాదులు :

'లకారాదులు సకర్మంబునకుం గర్తృకర్మంబులందును లాఁతికిం గర్తయందు నగు' [48] ననుసూరిసూత్రమును వీరు- '-కర్తృకర్మార్థంబు లందును - కర్త్రర్థమాత్రమందును-' [58]అని చూపుట సూత్రమున నిం చుక వివరించి చెప్పుటయె. సూరిసూత్రము సూక్త మనుట స్పష్టమె.

కర్మార్థము :

'పడుజ్యనుబంధంబు కర్మంబునం దగు' [49] ననుదాని నట్ల గ్రహించిరి. [ఉ.59]

పడుజ్యనుబంధపరకత్వమందును కొన్-కన్ [క్రియా.119] శబ్దము లనుప్రయుక్తము లవును. ఉదా. చేకొనంగఁబడునేని (సభా.2.142) దహిం పఁగాఁబడి (అర.1.198)(ఉ.288) ఈవిశేష ముచితమె. 'పడు'పూర్వ మందలిరూపము నుజ్యంతమును గామి క్రియా.119సూత్రముచే నుజ్యంత మగునగుధాతు వనుప్రయుక్తము కాదు.

ఆత్మనేపదార్థమున కొనుధాతువువలెఁ గర్మార్థమునఁ బడుధాతువు ననుప్రయుక్తము చేసి తత్పరకత్వమున ధాతువునకు నుజీ చెప్పిన నిబ్బంది యే మేని గల దేమో పరిశీలింపవలె.

రెండుమూఁడింటి కొక్కటి పడుజ్యనుబంధము నిల్చుటయుఁ గలదు. వినఁ జూడఁ బడు నం డెల్లను (శాంతి.6.285)అని వఝలవారు ప్రస్తావించినవేరొక విశేషమును గ్రాహ్య మైయున్నది. విను, చూచు అనురెండింటిపైఁ బడుజి యొక్కటి (రెండవధాతువుపై) చేరినది. కాని పడుజికి ముందటిచూచుధాతువునందే కాక దానికిముందటి వినుధాతువునందును జీ_త్వఫలమగునత్వము వచ్చినది. పడుజిపరకత్వముసఁ జెప్పిననుగాగమమును రెండు ధాతువుల కయినది.

నగియించు :

గురువిరహితంబు లయి యయాంతంబులయినయేకస్వరద్విస్వరంబుల యించుగ్వక్రంబుల కియుడాగమంబు విభాష నగు' (50)ననుసూరిసూత్రమును సవరించి యిట్లు పేర్కొనిరి. "గురువిరహితంబు లయి యయాంతంబులగునేకస్వరద్విస్వరసంస్కృతధాతువుల కించుక్కు పరం బగునపుడును-ద్విత్రిస్వరాచ్ఛికధాతువులకు ఎకారాదిప్రత్యయము పర మగునపుడును ఇయుడాగమము వికల్పముగా నగును' (ఉ.60)

వీరిసూత్రమునఁ బ్రథమార్థమున సంస్కృతధాతువులకు వక్రపరకస్థితి (ఇయుడాగమము) వారించుట స్పష్టము. "ఇంచుగ్వ్యవధానంబునంజేసి సంస్కృతధాతువులు వక్రపరకంబులు లే' వని సూరి యీయంశమును వివరణమున స్పష్టము చేసియే యుండెను. సూరి లాఘవముతో సూత్రమునఁ జెప్పె నందపార్థము లేమి స్పష్టము.

ఇట వీరు 'సంస్కృతధాతువున' కనుట యొకవిశేషము. ధాతువున కనిసామాన్యముగాఁ జెప్పినసూరిమతమున నాచ్ఛికధాతువులమీఁదియించుక్కునకునియుడాగమము వచ్చు. 'నగియించు'అని సూరి యుదాహరించెను గూడ. కాని యట్టిరూపమును నిర్వహించుమహాకవిప్రయోగము లే [ఉ.389] దని వీ రాచ్ఛికధాతువుల కియుడాగమ మించుక్పరకతలో లేకుండఁ జేసిరి. [వ్యా. సం.స.1510]

సూ.ని. నగి[యి]ంచు-నగియించు శబ్దమును జూపినది కాని ప్రయోగము లీలేదు. -వీరు 'నగుపించె నచటియబలాజనమున్- [విరా.4.39] అనుపద్యము టిప్పణమున నగియించె అనుపాఠాంతరము చూపఁబడెను. తాళపత్రమాతృకలందుగు నగుపించె అనుపాఠమె చూపట్టుచున్నది. సూ.ని. కూడ -- తెగియించినవారు ---[శు.క.4.28] అనుసర్వాచీనసామాన్యకవిప్రయోగము- [వ్యా.సం.స.1502]అందుకె వీరిట మహాకవిప్రయోగములందు లేదని యుందురు.ఏచ్చోటినుంచి- అన్నది కుమారధూర్జటిప్రయోగమర్వాచీనమయ్యు గ్రాహ్య మైనది. కాని వీరి కిది యట్లు గాలేదు. మొత్తముపై 'నగియించు' అనునవి లేవనియు నట 'నగుపించు' అని యుండు ననియు వీరినిశ్చయము.

నగు + ఇంచు- నగుపించు అని యన్నట యెట్లు? ఇంచుక్కు పరమగునపుడు అన్వాదులకు పుగాగమ మగును. కాన అనిపించు తినిపించు అనువానివలెనె నగుపించు' అని యగును. [విరా.4.39.తాళమాతృక] ఇచట టిప్పణిలోనినగియించెదిననెడి పాఠాంతరము ప్రక్షిప్తము [ఉ.389] కవిప్రయోగమును 'దాళపత్రమాతృక' నుండి యుద్ధరించుట యెక్కువిశేషము. అనిపించు, తినిపించు అనువానిని బోలుచు నగిపించు అని కాక నగుపించు అని యగుట యిం కొకవిశేషము

అయినను అనిపించు అనుదానివలె నగుపించు అని యగునా? అన్వాదులలో [క్రియ.78] సూరి నగుధాతువును జూపలేదు. "అను కను తిను విను అనునాల్గిటికే పుగాగమము నిత్యము మాను అనునది అన్వాదులలోనిది గాదు. దానికి విభాష యని వేఱుగ వచింపఁబడెను" [ఉ.406] అని వీరును జెప్పిరి. అయ్యు నగిపించెన్ [క.శా.5.54,65.] నగుపింపఁగా [శాంతి.6.217]- పయిప్రయోగములచొప్పున నన్వాదులలో నగుధాతువును జేర్పవలె ననిరి. [ఉ.406] వివరణమున నన్వాదులలో 'నగు' చూపవలసినది. అవుఁ గాక. అన్వాదులకుఁ బుక్కు నిత్యము గదా.

నగిపించు అనియె కావలె. అనించు, వినించు అని యుండనట్లే నగించు అని యుండుటకు వీలు లేదు. నగింపఁగ (హరి.పూ.8.134) మొద లగు ప్రయోగము లసాధువులా? సూరివలెనె వీరును 'మానునకు మాత్రమె విభాషగాఁ జెప్పిరి. (ఉ.క్రి.81) వీరు' నగుధాతువు నన్వాదులలోఁ జేర్చ అన్వాదులలోనిది గాదని వీరును గుర్తించిన 'మాను'తోఁ గూర్చి పుగాగ మమును విభాషగా చెప్పకొనవలసియున్నది.

అట్లు చెప్పనిసూరి యిట 'నగియించె' ననుపాఠమును బ్రమాణీ కరించె నని ప్రస్తుతస్థలోదాహృతియు నిరూపించుచున్నది. 'నగుపించు అనునదియు గుర్తింపవలసిన సూరిమతమున క్రియా.77సూత్ర ముపయో గించు నని తోఁచుచున్నది.

నగియించు తెగియించు అనువానింబట్టి యాచ్ఛికధాతువులయిం క్కునకును నియుడాగమము క్వాచిత్కముగ నంగీకరింపఁదగియున్నది క్వాచిత్కస్థితిని సూరిలక్షణమందలివిభాషాపదముచే గుర్తింపవచ్చును కాఁగా నిట సూరిమతమున దురుక్తి యేమియు లేదు.

క్రుమ్మరియెద

పిదప వీరు 'ద్విత్రిస్వరాచ్ఛికధాతువులకు ఎకారాదిప్రత్యయము ప మగునపు డియుట్టు చెప్పిరి.

సూరి (సంస్కృతధాతువులకువలెనె) యాచ్ఛికధాతువులకును 'నే స్వరద్విస్వరముల మాత్రమె యియుట్టు చెప్పఁగా వీరు త్రిస్వరములు నధికముగాఁ జెప్పిరి. దీనిప్రయోజన మిట్లు పేర్కొనిరి.' క్రుమ్మరియెదను క్రుమ్మరెదను త్రిమ్మరియెదు త్రిమ్మరెదు- -క్రుమ్మరియెదు- -కా యీప్రయోజనము నం దొక యిబ్బందిని వారే సం.లో గుర్తించి యిట్ట పరిష్కరించిరి. "క్రుమ్మరు త్రిమ్మరు అనునవి లఘుమంతములు కావు ద్విస్వరములును గావు. ఇట్టివానిని వాశబ్దవ్యవస్థావాచిత్వమున సంగ్ర హింపవలయును.

(వ్యా.సం.స.1507) లఘ్వేకాక్షరపూర్వ- అనుచిం.లక్షణమున వీని నిట్లు సమర్థించిరి. అట్లై (సూరిలక్షణమును విభాషాపదము నేయపసిద్ధాంత మున్న దని వీరు వైకల్పికముగా మార్చిరో) సూరిలక్షణమునను నేల సమన్వయింపరాదు?

స్పష్టముగా సూత్రింపఁదగును గదా యని యిట్లు సూత్రమునఁ బేర్కొనిరా? అయిన సం.లోనివీరివివరణము ననుసరించియె యిందుఁ బెక్కు నర్థములు గల్గుటను గుర్తింపవచ్చును.

క్రుమ్మరు ఇత్యాదు లగునివి త్రిస్వరములే కాని యట్లగుటతోపాటు గురుమంతములు నైనవి. మఱి యియుడాగమ మగుట యెట్లు? సూత్రమున నాచ్ఛికధాతువులవిషయము విభాగించి చెప్పుటచే సంస్కృతధాతువులంగూర్చి చెప్పిన 'గురువిరహితంబు లయి' యనునియమ మాచ్ఛికధాతువులయెడ వర్తింప దనవలెనా? అట్లగుచో చొచ్చియెను, వండియెడు వాఁ, డనురీతిగా నెన్నో యపరూపము లేర్పడును.

'గురువిరహితంబు లయి' యనునది వర్తింపనపు 'డయాంతంబులగు' అనునదియు నాచ్ఛికధాతువులకు వర్తింపదు. కావున [అయియెను, పోయియెడివాఁడు] వ్రేసియెను, ఏసియెను అనురీతిగా నవును. వీరు త్రిస్వరముల యెడను జెప్పిరి గావున ఎగసియెను, సొగసియెను ఇత్యాదు లగురూపము లెన్నియు నేర్పడు.

'నగియించు' అన్నది యసాధు వని తిరస్కరించినవీరు పైరీతి నెన్ని యపరూపములను లక్షణబద్ధము చేయుచుండిరో. వీని నివారింపవలె నన్న గురువిరహితత్వము[అయాంతత్వము]అనునియమ మాచ్ఛికధాతువులయెడను వర్తింపఁజేయవలె, అట్టియపుడు 'క్రుమ్మరియెడు' ననురీతిత్రిస్వరములు గురుమంతము లగుటచే నట ఇయుట్టు రాదు.

జలము లోలుకఁ బెగ్గిలియెన్ (భాగ.10.పూ.1443) సంక్రందనసూతి దగ్గఱియె (విరా.4.184)-క్రమ్మఱియెడుమము (కవిక.పీ.60) అనురీతిగాఁ ద్రిస్వరము లగునిట్టిస్థలము లెల్ల గురుమంతము లగుట నియతముగాఁ గానవచ్చుటచే గురుమత్త్వమునుబట్టి యియుడాగమము రాదు గావునఁ ద్రిస్వరము లని వీరు సూరికంటె విశేషముగాఁ జెప్పినదళము వారుద్దేశించినకవిప్రయోగములను సాధింపఁజాలదు. ఇంక కొలిచియెను, నిలిచియెడువాఁ డనురీతిగా గానరానిరూపములనే సాధించుచు ననర్థక మగు.

కాఁగా వీరు సూరికంటె నధికముగాఁ జేర్చిన 'త్రిస్వర'ముల కన్నది కేవల మనర్థకమె.

చిం.లో వాశబ్దముచేఁ (గాని బాల.లో విభాషాపదముచేఁ గాని) ఇట్టివి గుర్తింపఁదగు ననువరులవారియభిప్రాయ మెంతవఱ కామోదయోగ్యమో నిర్ణయింపరాకున్నది. విభాషకు ప్రవృత్త్యప్రవృత్తులను వ్యవస్థ చేయుట ప్రసిద్ధమె. ఇట క్రుమ్మరు ఇత్యాదుల కియుట్టు సాధింపవలె నన్నది యన్యకార్య మగును. విభాష కన్యకార్యమును నియమించుట సంప్రదాయముగాఁ గానరాదు. సంస్కృతమునం దెట నే నిట్టిస్థితి (విభాష కన్యకార్యమును వ్యవస్థ చేయుట) గల దేమో వెదుకవలె.

ఇంకను స్పష్టముగా నీయియుట్టు క్రుమ్మరుప్రభృతులపై వక్రము (ఎ)నకును గానవచ్చుటను ప్రత్యేకముగా సూత్రింప (లేక యీసూత్రనొద్ద వివరించినను) బా గుండెడి దని తోఁచుచున్నది.

కనియెడునం :

ఇంక వీ రీయాచ్ఛికధాతువులకు మీఁది 'ఎకారాదిప్రత్యయమున' యియు ట్టగు ననిరి. సూరి సూత్రమందలి'వక్రము' అనుదాని కిది వివరణముగా నెంచి రేమో. ఎఏ,ఒఓలు వక్రము లయినను నవి పర మగుట

సంభవింపదు. కావున పీ రెకారాది' యని యుందురు. వక్రము లన్న సూరిలక్షణమున నపరూపప్రసక్తి లేదు గాన నందు దురుక్తి లేదు.

ఇఁక వీరే యిట ఎకారాది'ప్రత్యయ' మనుటచే నిష్టరూపసిద్ధి కవరోధము గల్గుచున్నది. ప్రత్యయ మనుటచేఁ బ్రత్యయేతర మగు'ఎ'కారము పరమయినపు డీకార్యము రా వీలు లేదు. కొనియెదను అనుచో 'ఎద', అనియెదిని, వినియెదును ఇత్యాదులలోని ఎదియెదులును సూరివలెనె వీరు నాగమములుగా విధించిరి. [ఉ.క్రి.31] ఆగమములను బ్రత్యయము నరాదు గదా. అట్టియెడలఁ బ్రత్యయమునకుఁ జెప్పిన కార్య మాగమముల కగుట యెట్లు? ఇఁక వీరిలక్షణమందలిప్రత్యయ మన్నది యాగమములకు నుపలక్షణ మనుకొనవలయును. ప్రత్యయప్రత్యయేతరవివక్ష సేయక సూరి వక్ర' మని సామాన్యముగాఁ జెప్పుటవలన నట నీయుపలక్షణమార్గ మనవసరము. కానిచో కొనియెద నిత్యాదు లసాధువు లనవలసివచ్చును గదా.

గురువిరహితంబులు, నయాంతంబులు నగుట యనులక్షణ మాచ్ఛిక ధాతువులయెడను బ్రవర్తించుచు లాఘవముతో నున్నసూరిలక్షణము సూక్తము.దానిని వరులవారు సవరించుటవలన ననర్థములే యెక్కువ.సవరణము లో వీరు ప్రధానముగా నుద్దేశించినక్రుమ్మరియెడు ననురీతివి వీరిలక్షణము చేత నసాధ్యము లయి కొలిచియెదు ననురీతివానిని గల్పించుచు నది యనర్థక మైనది. ఆచ్ఛికములయిఁచుక్కున కీయుట్టు వారింపఁదలఁచుటయె సరి కాదు. అవి క్వాచిత్కముగఁ గలవు. క్వాచిత్క మగుటయు సహజము. ఏన నాచ్ఛికధాతువులకు స్వార్థమునం దించుక్కు వచ్చుటయే యరుదు. పేరణమున చుగాదులు గలవు గావున నటఁ గూడ నించుకప్రరకత యరుదు. ఇటను అన్వాదుల పుగాగమాదివిధులు గలవు. కాఁగా బై లక్షణములు గల యాచ్ఛికధాతువుపై నించు క్కుండుటయె యరుదు గావున నియుట్టు గన్పట యరు దగుటలో వింత లేదు.ఎటనేఁ గొన్నియెడల లే కున్న విభాషా వము దానికి సాధకము. మొత్తముపై వీరిసవరణము సరి కాదు.

చనెన్ :

"చనెన్ వినెన్ కనెన్ అనురీతిరూపములు నన్నయాథర్వణసమ్మత ములు గా వని యప్పకవి వచింపఁగా (వ్యా.సం.స.1505) అప్పకవి వి.విః నెఱిఁగి యథర్వణుఁడును నంగీకరింపలే దని గుర్తించి యట్లు స్పష్టము చేసె నన్నమాట. (ఇది తెలియనియహోబలుఁ డప్పకవి కథర్వణగ్రంథము దొరు కలే దనెను.) నన్నయభారతభాగమునం దెచ్చటను లేవు. తరువాతికవు లట్టి రూపములను బ్రయోగించిరి. కాని సూరి యట్టిరూపముల నేల సంగ్రహిం పఁడయ్యెనో తెలియకున్నది. ప్రౌఢవ్యాకర్త యైన నేల సంగ్రహింపలేదో తెలియకున్నది'- (వ్యా.సం.స.1504)అనువఝులవారివచనముల కాధారము గానరాదు. చిం. చనెన్ అనురీతిరూపములు సంగ్రహించుచున్నదో లేదో గ్రంథాంతరమున గమనింపఁగలము. సూరి సాధింపలేదా? 'చనియెన్' అనున వైన సాధించె నని యంగీకరింతురు గదా. చని + ఎను అని యుండఁగా క్రియా50సూత్రముచే నియుడాగమము వచ్చి చనియెన్ అని యగును.ఇయు ట్టు విభాష గదా. అది రానిచో నగెను, తెగెను- అనురీతిగాఁ జనెను అని కాదా? చనియెను అన్నది కూడ సూరి సంగ్రహింపలే దనవలెనా? వఝుల వా ర ట్లనలేదు. కాఁగాఁ జనియెను సాధించె నన్నఁ జనెను (చనెన్) అని పక్షాంతరమున సూరి సాధించినట్లు ఇయు ట్టిట నిత్య మని సూరి చెప్పలేదు గదా. ఇ ట్టిరూపములు బాల. సంగ్రహించియుండుటచేతనె ప్రౌఢవ్యాకర్త పునరుక్తముగాఁ దిరిగి ప్రస్తావింపలే దని గుర్తింపఁదగును.

పడ్వాదులు :

'పడ్వాదులసవర్ణకంబున కత్వంబును గడహల్లునకు ద్విత్వంబు నగు' (51) ననుసూరిలక్షణమును ఇడ్వాదుల-- (ఉ.61) అని సవరించిరి.

'సంధి43సూత్రపుపడ్వాదులు వేఱు. ఇందలిపడ్వాదులు వేఱు.కావున నిట పడ్వాదు లనక ఇడ్వాదు లనుట లెస్స.' (ఉ.391)(వ్యా.సం.స.1482, 1483)

ఇందలిపద్వాదు లేయవియో యిట సూరి ప్రదర్శించుచుండఁగా సంధి43సూత్రమునందలిపద్వాదు లనుకొన నవకాశ మేది?

స్పష్టత కై న నిట్లు నియమించుకొన్న వీరే తమనియమము నెల్లెడల ననుసరించినట్లు లేదు. ఉ.క్రియా.81సూత్రమును బాల.నుండి (క్రి.78) యథాతథముగా అన్వాదు లని-గ్రహించిరి. ఉ.క్రియా.65సూత్రమునందును 'నన్వాదు' లనియె చెప్పిరి. (బాల.క్రి.54) అందలికొనుమనుధాతువులు 81సూత్రస్థలమున లేవు. వీరే "అన్వాదులు క్రియా65సూత్రమునఁ బేర్కొ-నఁ బడెను. వానిలో కొనుమనుధాతువు లిందు విడువఁబడె" (ఉ.406) నవిరి. ఇట్లు భేదము గలిగినపు డిట కన్వాదు లనకపోయిరా? అట నట్లు చెప్పుటలో దోషము లేనపుడు ప్రస్తుతస్థలమున మాత్రము పద్వాదు లనుటలో దోష మేమి? ఇద్వాదు లన నవసర మేమి? ఇది లెస్స యగుట యేమి?

గణములందలిశబ్దములు కొన్ని వేరై నపుడు, సమానముగా నున్న యొకశబ్దమును రెండుగణములకు మొదట నిలుపరా దని నియమ మే మేని గలదా? సంస్కృతమున నిట్టిస్థితి గమనింపఁదగు. వుఞ్ ఛణ్--- అరీహణ- కుముదకాశతృణ--కుముదాదిభ్యః (4-2-80) అనుచో నొకే సూత్రమున భిన్నప్రత్యయములకై కుముదాదిగణములు రెండు పేర్కొ-నఁ బడినవి. మొదటికుముదాదులలో- కుముదశర్కరాన్యగ్రోధ-- ఆదులుగలవు. రెండవస్థలమున కుముదగోమథరథకార-- ఇత్యాదులు గలవు. ఇట్లు భేద మున్నను రెండింట గణాదిని గుముదశబ్దమె పేర్కొ-నఁబడినది గదా. అట్లే నడాదిభ్యః ఫక్ అనుచో ఫక్స్థలమునందలినడాదులలో నున్నచర,ఇతిక, ఇతిశాదులు- నడాదీనాం కుక్చ అనుచోటినడాదులలో లేవు. కుక్స్థలమందలి నడాదులలోని బిల్వవేణుప్రభృతులు ఫక్స్థలమునందలినడాదులలో లేవు.

కాఁగా సంధిపరిచ్ఛేదమందలిపద్వాదులలోనిశబ్దములును, నిచ్చటి

పద్వాదులును వే అయినను గణాదిని బహుశబ్దమునే గ్రహించి సూరి చెప్పుట సంప్రదాయవిరుద్ధ మనరాదు.

'దీర్ఘపూర్వకనువర్ణాంతముల కిట్టిస్థితి లేదు: మానిన- మానినన్' (ఉ.392) ఇది స్పష్టత కైనఁ జెప్పుట యనవసరమే యనఁదగు. ఏల యన సూరివలెనె వీరును 'ఇవి ఇద్వాదులు' అని పద్వాదులను నియత గణముగనె పేర్కొనిరి. అట్టియెడల వీనిలోఁ జేరనిశబ్దముల కీకార్యము ప్రాప్తించుటయే లేదు గదా.

పయిఁగా దీర్ఘపూర్వకనువర్ణాంతములకు రా దందు రేమి? దీర్ఘ పూర్వక మగునువర్ణేతరమునకు నగునా?

సం.లో "ప్రకృతసూత్రమందలివిభాష వ్యవస్థితవిభాష యగుట చేతను దీనికి మూల మగు క్వచిన్న స్యేచ్ఛలోపవాన్ అనువికృతివివేకకారి కలోనిక్వచిచ్ఛబ్దమహిమచేతను దీర్ఘపూర్వకస్థలములం దీఅత్వద్విత్వములు కల్గ నేర వని గ్రహింపనగును. ఉ.పాడినన్-మానినన్- -(వ్యా.సం.స. 1482)' పాడినన్ అనుచోఁ బై ఉ.వివరణము ననుసరించి నువర్ణాంతము గాదు గావున దీర్ఘపూర్వక మైనను నత్వద్విత్వము లగు ననవచ్చునా? ఇఁకఁబద్వాదిభిన్నస్థలములలో నీకార్యము వారించుటకు దీర్ఘపూర్వకనువర్ణాం తములకు రా దని వి.వి.లో క్వచిచ్ఛబ్దమహిమచే గుర్తింతురు గాక. నియతగణముగాఁ జెప్పినయీలక్షణమున ననవసరము. కాఁగా నీసూత్రము వందలివిభాషకు వ్యవస్థ చేసి దీర్ఘపూర్వకములపై నీకార్యము రా దని యర్థము చేయవలయు ననుట ప్రమాదము.

దీర్ఘపూర్వకములే యేమి? ఇచ్చటిపద్వాదులలోఁ జేరనిధాతువు హ్రస్వపూర్వక మగునెట్టివర్ణ మంతమందుఁ గలది యైనను నీకార్య మగునా? నగినవాఁడు- తెగిన ఇత్యాదులలోను నగ్గ తెగ్గ అనురీతిరూప ములు గలవా? వఝులవారియీవివరణమువలన ననర్థస్ఫూర్తియే ప్రయో జనము.

సూరి పద్యాదులలోఁ జూపినతగుధాతువును వీరు తమ ఇద్యాదులలోఁ దొలఁగించిరి. (ఉ.391) 'మూలమున లేనితగుధాతువును గవిజనమండ నమునుండి సూరి పద్యాదులలోఁ జేర్చెను గాని తగ్గని, చంపఁదగ్గవాఁడు మున్నగువ్యవహారములలో నిట్టిరూపము లగపడుచున్నవే కాని మహాకవి ప్రయోగములం దిట్టివి కన్పట్టలేదు. తగినన్ అనుచేదర్థమునందు తగ్గన్ అనురూపాంతరము వ్యవహారమునందు సైతము వినఁబడలేదు. (వ్యా.సం. స.1482,ఉ.391)

(వి.వి.)మూలమునం దిది లే దనుట కస లేది యున్నదో యందు స్పష్టముగాఁ జెప్పఁబడినదా? 'కవిప్రయోగముల నాశ్రయించి చెప్పకొనవల సినదే. చేదర్థమునందు వ్యవహారమునను 'తగ్గన్' లే దనిరి. తగినన్ ఉన్నదా? అసలు వ్యవహారమునఁ జేదర్థమునందు 'న'ప్రత్యయ మేధాతువు మీఁదను దఱుచుగా వినఁబడదు.కురిస్తే పండుతాయి (రమ్మంటే పోయినా) అనువిధముగా 'తే' అన్నదే కన్పించును. తేచేతి అనిసా.త్రి.శ.దీనిని బేర్కొన్నది. (క్రి.) ఇంక వరులవారు విశేషముగాఁ బ్రస్తావించినయప్య ర్థమునందె వ్యవహారములో వ్యతిరేకార్థముపై నప్రత్యయము విన వచ్చును. వద్దన్నాపోయినా. కురవకపోయినా ఫరవాలేదు.కాఁబట్టి 'తగ్గన్' అన్నది వ్యవహారమున లేకుండుటలో వింత లేదు. (అప్యర్థములోఁ గూడ వ్యతిరేకార్థముపైనె 'న'వర్ణము విన్పించును గావున నటను తగ్గా అను రూప ముండునవకాశము లేదు.

ఆత్మనేపదార్థము :

బాల.క్రి.52,53సూత్రము లట్ల గ్రహించిరి (ఉ.62,63)వీరు వేసుకొని మున్నగునర్వాచీనప్రయోగములను గుర్తించుటయు 'వ్రాసుట' అనురీతి వానిని నిరాకరించుటయు నుచితమె. (చూ.బాల.క్రి.38)

యాకు సకారము :

'ఇకారవక్రంబు లుక్తంబులందలివి పరంబు లగుచో యాకు సకారం బగు' (54)ననుసూరిలక్షణము నిట్లు సవరించిరి. 'ఇంచుక్కృత్ప్రత్యయములు తప్పఁ దక్కినప్రత్యయములమొదట నున్న ఇ-ఎ-ఏ-లు నిల్చునపుడు ధాతువుతుదియకారము సకార మగును. (ఉ.64)

వీరిలక్షణమును బరామర్శింతము. సూరిసూత్రమందలిఉక్తంబులంద లివి అనుదానికి- 'ఇంచుక్ కృత్ప్రత్యయములు తప్ప తక్కినప్రత్యయములమొదట'ననువీరిసూత్రభాగము వివరణాత్మకముగా వీ రెంచియుందురు. కాని యిం దవద్ధములు పెక్కు.

'తక్కినప్రత్యయములమొదట' నని చెప్పునప్పు డాఇంచుక్కు నిటఁ బ్రస్తావింప నక్కర లేదు. ఇంచుక్కు ఆగమమె కాని ప్రత్యయము గాదు గదా. కాఁగాఁ బ్రత్యయము పర మగునపుడు చెప్పినకార్య మాగమము పరమగునపు డెట్లును రాదు. కావున నాగమ మైనఇంచుక్కు పర మైన నీకార్యము ప్రాప్తియే లేదు. ఇఁక దానిని మఱలఁ జెప్ప నేల? 'కృద్భిన్న ప్రత్యయముల' -అన్న నింఁచుక్కు పర మైనపుడు సకార మగునా? సూత్ర మున ననవసర మైనగౌరవము గల్గినది.

ప్రత్యయముల అనుటయె సరి కాదు. ఆగమములు ప్రత్యయములు గావు. కావునఁ బ్రత్యయపరకత్వమునఁ జెప్పినయీకార్య మాగమపరకత్వమునఁ బ్రాప్తింపదు. ఇట్టియెడల ఉ.క్రి. 60సూత్రమునొద్ద వలెనె ఎడు, ఎడి, ఎద మొద లగునాగమములు పర మైన సకారము రావీలు లేమి చేసెడును, చేసెడిని, చేసెదను, చేసిరి మున్నగుచోట్ల సకారము వచ్చులవారిసూత్రముచే లక్షణవిరుద్ధ మయి యిట్టి వెల్ల గ్రామ్యము లగు. ఇఁక నిటఁ గూడఁ 'బ్రత్యయ' మాగమమున కుపలక్షణ మనుకోవలె. అపు డించుక్కును బేర్కొనుట యొప్పు. ఇంచుక్కను బేర్కొన్నసామర్థ్యముచేఁ బ్రత్యయ మాగమమునకు నుపలక్షణ మనవచ్చు. ఇట్టియవసరమును గల్పింపనిసూరిలక్షణము సూక్తము గదా.

'ప్రత్యయములమొదట నున్న ఇఎఏ' అనిరి.క్త్వార్థమునందు వచ్చు 'ఇ' అనునదే ప్రత్యయము. ఇది 'ఇ' మొదటఁ గలప్రత్యయ మనవలెనా? చేసిరి ఇత్యాదులలం దగు 'ఇ'ఆగమము సిద్ధె.

ఇఁక నిట వీరు 'ఇ-ఎ-ఏ- యనుచో 'ఏ'కారమును గూడఁ జేర్చి-నిరి. ఇది యచ్చుపొరపా టేమో యనుకొనుట కవకాశము లేదు. సం.లో 'ఇద్వక్రంబులు- ఇకారమును ఏలును (ఇకారసాహచర్యమునఁ దాలవ్య ములు గానిఒఓలకు గ్రహణము లే దని యెన్నునది.) (వా.-సం.స. 1522) అనుటనుబట్టియు 'ఏ' వీ రుద్దేశ్యపూర్వకముగనె) యుంచి రనవలె. కాని 'ఏ'కార మాదియందుఁ గలప్రత్యయము గాని యాగమము గాని యీవ్యాకరణమునఁ జెప్పఁబడలేదు.వీరు నెచ్చట నుదాహరింపలేదు. ప్రత్య యాగపుము లయిన ఎను-ఇ-ఎడు-ఎడి-ఎద అనునవి మాత్రమె యిట ను క్తపూర్వములు. (ముజ్జున కనుప్రయు క్తము చేసినఎదాదులలో ఏకార మున్న నది ప్రత్యయము గాకున్నను నది ధాతువునకుఁ బరమై యుండదు.) కాఁగా వీ రిట 'ఏ' (దీర్ఘము) చూపుట యనవసరము. 60 సూ.లోవలె 'ఎ'(హ్రస్వము)మాత్రమె చూపఁజాలును.

సం.లో ఇకారసాహచర్యముచేఁ దాలవ్యవక్రములే కాని ఒఓలు గ్రహింపఁబడ వని తాము చేసినవ్యాఖ్యను దృష్టియం దుంచుకొని స్పష్టత కయ్యు వీనిని వివరించియుందురు. కాని పై రీతిని వ్యాఖ్యానింప నవసరము గానరాదు. వక్రశబ్దముచే ఎఏ,ఒఓ లెల్ల గ్రహింపఁబడినను ఒఓ అనువక్ర ములు పర మగుట సంభవింపదు గావున నట సకారప్రస క్తి లేమి నపరూప ప్రస క్తియు లేదు గదా. సంస్కృతధాతువుల కించుగ్వ్యవధానంబుసంజేసి యట వక్రపరకత్వము లేమి నట వక్రమున కియుట్టు లేనట్లే యిటను ఒఓలు వక్రము లై నను నవి పరముగా నుండమి సకారము ప్రస క్తి లే దని సూరియభిప్రాయము స్పష్టము.

ఇకారసాహచర్యముచే వక్రములు తాలవ్యములే గ్రహింపఁబడు ననిరి. అట్లు 'ఏ' గూడ గ్రహింపఁబడినను నట సకారము లే దని గుర్తించితిమి గదా. ఏకారమువలె ఒఓలును బర మగుట లేమి సకారము లేమి గుర్తింపఁ దగియున్నది. కావున వీరు తాలవ్యవక్రములే గ్రహింపఁబడు ననురీతిని జేసినవ్యాఖ్యయె యవసరము గా దని నిశ్చయింపఁదగును. ఏకారమును విడుచుటకు వీరివ్యాఖ్య ననుసరించియే యవకాశము లేదు. వీరు గ్రహించినను బ్రయోజనము లేదు. ఒఓలు నట్లే. వీరివ్యాఖ్య సరి కాదు.

'ఇకారవక్రంబు లుక్తంబులందలివి' యనుటచే ఎఏఒఓలు నాలుగును వక్రములే యైనను నుక్తములందలివక్రము హ్రస్వ మగు 'ఎ'కారము మాత్రమె. కావున నది యొక్కటియె గ్రహింపఁబడు నని వ్యాఖ్యానించిన సూరిమతానుగుణ మైయుండును.

'ధాతువునకు' అనునధికారసూత్రము గలిమి వీరు దమసూత్రమున 'ధాతువుతుదియకారము' అనుట స్పష్టతకె. కావున నది లేనిసూరిలక్షణమున చురుక్తియు లేదు.

మొత్తముపై సూరిలక్షణమే సూక్తము. అం దేయపసిద్ధాంతమును వారింప నిట్లు వీరు సవరింపఁబూనిరో కాని వీరిసవరణమువలననే యనర్థము లేర్పడుచు నిది యగ్రాహ్య మైనది.

ఉండుచున్నను :

బాల. క్రి. 55, 56 సూత్రములు దాదాపట్లె గ్రహించిరి. (ఉ. 66, 67) ఉండుచుండినను, ఉండుచున్నను -అనునవి అపశబ్దములు' (ఉ. 395) ఎచటనే నిట్టిప్రయోగములు గానవచ్చినచో ఉండుచున్ + ఉండినను (ఉన్నను) అనురీతిగా గుర్తించుటలో బాధ యేమో విచారింపవలెను.

ఉన్నాను:

బాల. క్రి. 56, 57 సూత్రములను దాదాపట్ల గ్రహించిరి. (ఉ. 66, 67)

'ఉండు+లట్-ఉండు+చు+ఉన్న+ను ఇటఁ బ్రకృతసూత్రముచే ఉండుధాతువు లోపించుటచే దానితుదిని నిల్వవలసినచువర్ణము లోపించినది' (వ్యా.సం.స.1479) చువర్ణము లోపించిన దనుట సరి కాదు. చువర్ణకము చేసినపిదప దానివలన ఉన్నశబ్దముతో నుండుధాతువునకు వ్యవధానము గల్గుటయు గమనార్హము. ఉండు + లట్, ఉండు + ను ఉండు + ఉన్న + ను, అని యున్నశబ్దము చేరినవెంటనె ప్రస్తుతసూత్రముచే నుండుధాతువు లోపింపఁగా ధాతువునకు రావలసినచువర్ణము ధాతువు లోపించుటచేఁ బ్రాప్తింప నవకాశమె లేదు. కావున వీరు 'చు' లోపించు ననుట యసంగతము. దీని వలననే 'ఏతత్సమానన్యాయమున ఉన్న యనెడియనుబంధము సైతము లోపింపవలసియే యున్నను నేతత్సూత్రవిధానసామర్థ్యమున నట్టిలోపము గలుగ దని సూరియాశయ' (వ్యా.సం.స.1479) మని నిరాధారముగాఁ గల్పించుకొనవలసివచ్చినది. పై ప్రక్రియప్రకారము 'చు' లోపించుటయే లేదు గాన ఉన్న లోపించు ననుప్రశ్నయె లేదు. సూరి 'చు'లోపము నుద్దేశించిన ఉండుతోపాటు చువర్ణమునకును లోపము చెప్పెడివాఁడే. ఉదంతము న కున్నానుబంధము చెప్పఁగా నుదంతమె (ఉండుధాతువు) లోపించును గాన దానికి వచ్చిన'ఉన్న' లోపించు నని తలఁపరాదు. కనుఁగవ కన్గవ. ముత్తియము. ముత్తెము. మొ॥

సూరిగారిఉండుధాతులోపవిధానము వఝులవారికి సం.లో నచ్చలేదు'

'సహజ మగుచింతామణిమార్గము ననుసరించి లదర్థము వివక్షిత మగునపు డుండుధాతురూపము లితరధాతువుల కనుబంధము లగు నని —

చిం. 'వసతిరనుబన్ధకః' అనఁగా నుండుధాతురూపములె యనుబంధము లగునా? వండుధాతువున లదర్థమును వివక్షింపఁగా నుండుధాతురూపమెట్టి దనుబంధ మగును? లడంతమా? అయిన లడంత మగునుండుధాతు వనుబంధ మగు నని స్పష్టముగాఁ జెప్పవలదా? అవుఁ గాక. చిం. ప్రధానమైన ఈయుండుధాతులడంతరూపప్రక్రియ నేని జెప్పెనా? ఉండుఁడు, ఉండు

రు అనునంతవఱకె చిం.లక్షణము నడచినది.ఇది సహజ మగుప్రక్రియయా? శబ్దచరిత్ర కగు నేమో. కాని శబ్దశాస్త్రమున మాత్రము గా దనక తప్పదు.

-ఉండినఅనుదానిలోని డివర్ణలోపమున ఉన్నశబ్దమేర్పడె ననియు--

'ఉండిన' అని యిట నవర్ణ మైన దన్నమాట. దీనిని భూతార్థానాం తు నః క్రియాణాం స్యా త్తని చిం. భూతార్థమునఁ గదా చెప్పినది. లదర్థమున నందును సూత్రమున స్పష్టముగాఁ జెప్పకుండఁగా 'ఉండిన' అను భూతార్థకరూప మనుబంధ మగుట యెట్లు?

'-అట్టివికృతిచే దానిభూతార్థము పోయి వర్తమానార్థము గల్గె ననియు'——

ఎట్టివికృతి? డివర్ణలోపము. వసతిరనుబన్ధ అని చెప్పిన చిం. ఉండిన, ఉన్న అని యగు నని డివర్ణలోపమును (బిందువునకు నకారమును) చెప్పినదా? భూతార్థమున నవర్ణము చేసి, అది వర్తమానార్థమున ననుబంధము చేయుచు నట్టిది భూతార్థము పోయి వర్తమానార్థక మగుటకు డివర్ణము లోపించువర్ణవికృతియె మూల మయినపుడు అట్లని చిం. ఉద్దేశించినపుడు దానిని విధింపకుండు టేమి? 'క్వచిన్నవర్ణే దేర్లోపః' అని డిలోపమును జెప్పినయథర్వణుఁ డేని నట భూతార్థము పోయి వర్తమానార్థము గల్గుటను బ్రస్తావింపలే దేల?

ఇట్టివికృతివలన నట్టియర్థభేదము సహజ మనుకొనియెనా? అసలిట్టివికృతివలన నర్థభేదము గల్గునా? 'క్వచిద్దోశ్చ తథా భవే త్తనె నిక్కడనే వి.వి. ఉండునేని- ఉన్నేని (వ్యా.సం.స.1465) ఇట నర్థభేదము

ఉన్నవాఁడు వర్తమానార్థకవిశేషణము. ఇది భూతార్థకమె కావలసియున్ననువర్ణలోపాదివికార మందినది గాన నన్నయాదిమహాకవులు దీనిని వర్తమానార్థకముగ వాడిరి. (వ్యా.సం.స.1465) ఇటనే యేల? ఉండినన్-

ఉన్నన్ (ఉన్నచో) అనుచో నిట్టివికారమె కలదు. అర్థభేద మేర్పడినదా? వర్ణవికృతివలన నర్థభేదము సహజముగా భావింప వీలు లేదు. కావున నర్థ భేదమును బ్రత్యేకముగా సూత్రింపవలసినదే.

ఇట్లిట వఝలవారు చేసినయూహ లన్నియు నిరాధారముగా సాగినవే. ఆధారము చెప్పవలె నన్న నన్నయాధర్వణులు క్రియాపదములప్రక్రియ సమగ్రముగాఁ జెప్పలే దని పునరాగమః క్రియాణా మిత్యాదుల దేనినో యాశ్రయింపవలె. అవుఁగాక. అది నన్నయాధర్వణులయాశయముగాఁ జెప్పుట విశ్వసించు టెట్లు? ఇందు సహజత్వము నన్నయాధర్వణులపేరి వలనఁ గలిగిన దనుట తప్పు కాదు.

వర్తమానక్రియాపదములందు నన్నయ (వందుచు) ఉన్నవాఁడు అనురీతినె ప్రయోగించు నన్న 'వ్యతిరేకార్థే ల్ఋటి లటి డుక్ స్యాత్' అని లట్టునకు డుఙ్విధాన మేల? దీనినిబట్టియె వఝలవారు చేసిన'సహజ'ప్రక్రియ చిం. (వి.వి.)కర్త యుద్దేశించినది గా దని నిశ్చయింపవచ్చును.

ఇఁక సూరి దాని ననుసరింపలే దనువిచార మేల?

కావున'సూరి ఉన్న అనునది యేదో శబ్దవిశేష మయినట్లు సమాపక క్రియారూపములలో ననుబంధముగాను వర్తమానార్థకవిశేషణప్రత్యయము గాను వచ్చు ననియు'- చెప్పుట యసహజ మను టొప్పదు. చదువుచున్న వాఁడు చదువుచున్నాఁ డనుచో చదువుచుండినవాఁడు చదువుచుండినాఁ డను రీతి వ్యవహారము గలదా?

చదువుచున్నాఁ డనుచో ఉన్నాఁడు, అనుబంధ మని వఝలవారి మతము. ఇట ఉన్నాఁ డనుచో ఉండుధాత్వర్థము (ఉన్నాఁడు అనుప్రత్యేక క్రియాపదముయొక్క యర్థము) నకుఁ బ్రాధాన్యము లేదు గదా. అట్టియెడ ఉండుధాతువుపై భూతార్థమున నేర్పడిన 'ఉన్న' యన్నది వర్తమానా

ర్థక మగు నని దానిని దగిలించుటకంటె. ఎట్లేర్పడిన దను ప్రశ్న లేక 'ఉన్న' అనుశబ్ద మగు ననుట శబ్దశాస్త్రోచితము గాదా?

—అది పర మగునపు దుండుధాతువే లోపించు ననియు నిట్లుసహజ ముగాఁ బ్రక్రియాకల్పనము చేసికొనవలసివచ్చెను -(వ్యా.సం.స.1480)

పయిరెండుపద్ధతులలో నేదిశబ్దశాస్త్రోచితమో గుర్తించుట సులువే.

వర్తమానార్థకక్రియాపదప్రక్రియలో 'ఎక్కువసంఖ్య గలసూత్ర ముల నుపదేశింపవలసివచ్చెను' (1480) చిం.లో 'వ్యతిరేకార్థే లృటి లటి డుజ్ స్యా' త్తనుచో వీరు "వండుచుండు + డు- వండుచున్నవాఁడు వర్ణాగమోవిశేషః ఇత్యాదిసూత్రముచేతనె రూపసాధనము చేసికొనవలెను' (వ్యా.సం.స.1341) నిజమె. ఇట్టికల్పతరువువంటిలక్షణ మున్న నింతటి ప్రణాళిక యనవసర మనుకొన్న నిట సూరిప్రక్రియలో సూత్రసంఖ్య యెక్కువ యైన ట్లొప్పికొనవలసినదే.

కాని పైని వీరు చూపినచిం.ప్రక్రియలో వండుచుండు + డు అనుచో వర్ణాగమోవిశేషః అనుదానిచే బిందుపూర్వకడువర్ణమునకు (ండు) 'న్న' ఆదేశ మైన దనవలె. ఇట భూతార్థానాం తు అని 'న' వచ్చుటయు డిలోపించుటయుఁ దన్మూలమున నర్థము మాఱుటయు ననువీ రూహించిన నన్నయాథర్వణులప్రక్రియలోనిసహజత్వము కొంత నష్ట మగుట గమ నింపవలసియున్నది.

అట్లె ఉండివన్ అనుచేదాద్యర్థమునకు ఉన్నన్ అనునది పాక్షి కముగా నాదేశ మగు నని వే తొకసూత్రము నుపదేశింపవలసెను. -(వ్యా.సం.స.1481)

ఇది మఱియు వింత. చిం,వి.వి.లలో నిట్లు ప్రత్యేకసూత్రము లేకయె ఉండినన్- ఉన్నన్ అని యైనదా? చిం. చెప్పలే దన్న నం గీరూపమె కాదు. వి.వి. క్వచిన్నవర్ణే దేర్లోపః- అని డిలోపమును విధించి

నది. 'నకారపరకానుస్వారము నకారముగఁ బరిణమించె' (ఇట్లె మకారపర కానుస్వారముమకారముగఁ బరిణమించిన చేసెంమహానది చేసెమ్మహానది యగు. కాని వచ్చెంగొండు కిత్యాదులఁ బరహల్లుగా ననుస్వారము మాఱదే. ఇట విశేష మన్నమాట.) నని (వ్యా.సం.స.1465) యూహింపవలసిన యవసరమును లేకుండ సూరి 'ఉండినన్' అనుదానికి 'ఉన్న' ఆదేశము చేసి రూపము సాధించుట ప్రశంసార్హము కాఁగా నీతిరస్కార మేల?

అనుబంధప్రత్యయస్థలములందును 'ఉన్న' యన్నది 'ఉండిన'అను దానినుండి సాధించుటచే వీరి కదియు నీచేదాద్యర్థకస్థలమును సమానముగాఁ దోఁచియుండు. అట 'ఉండిన' అనుదానితో రూపాంతరము లేమి గుర్తించితిమి. ఆభేదము సూరిలక్షణముననె స్పష్టము.

'భూతార్థానాం తు' అనుచో క్త్వదర్థకనవర్ణమును జేదాద్యర్థకనవర్ణ మును గలిపి వివరించిరి. (వ్యా.సం.స.1463) సూరి స్పష్టముగా వేఱుగా సూత్రించుట యుచితము గదా.కావున నాయంశముననను గౌరవముగా నెంచఁ బని లేదు.

కాఁగా నిట సూరిప్రక్రియ యెంతయు శాస్త్రోచిత మైయున్నది.

పిదప నైన నిది గుర్తించి వరులవారు ప్రస్తుతవ్యాకరణమున నిట్టి యెడల సూరిప్రక్రియామార్గమును యథాతథముగా గ్రహించి సం.లో వీరు చేసిన తిరస్కార మనుచిత మని సూచించుట ముదావహము.

ఉండు :

"తిదుటలు పరంబు లగునపు డన్వాదులనుస్థానంబున నున్నయు నుండుడులోపంబును విభాష నగు (58)ననుసూరిసూత్రమున "నున్నయు" ననుచో "నెఱనున్నయు" నని మిగిలిన దట్లు గ్రహించిరి. (ఉ.68) వీరు చేర్చిన "నెఱ"యనువిశేషణము స్పష్టతకే, అది లేనిసూరిలక్షణముచొప్పున నఱనున్న యగునిబ్బంది లేదు.

ఇట నన్వాదు లనఁగా బా.క్రి.54సూత్రమునందుఁ బేర్కొనఁబడిన యన్వాదులే కదా. వీని యన్నింటను "ను"వర్ణము నుడితొలిహ్రస్వముపైనె యున్నది.కావున "అఁటయిఁక-అనుసూత్రము ననుసరించి నుడితొలిహ్రస్వముపై నున్నయన్వాదులలోనినువర్ణమునకు ఖండానుస్వారము రా వీలు లేదు. కావున నెఱబిందువు మాత్రమే వచ్చును. వీరును క్రియా62సూత్రములో పూర్ణబిందు వని సామాన్యముగనే చెప్పిరి. మఱి యట ఖండము రాకుండుట 'కఁటయిఁక-లక్షణమే కదా మూలము. అదే విధముగా నీసూత్రమునను. కాఁగా వీరు నెఱ' యనుట స్పష్టతకే.

వీరు అనుట-అంట- అఁట అని యైన దందురు. ఇట "నెఱ" యనకున్న అనుట అనుచో నిండుసున్నతోపాటు (అఁటయిఁకచుఁడుసూత్రముచే నిట ఖండ ముండుటలో బాధ లేదు గావున)ఖండబిందువు నయి అఁట అను రూపము వచ్చుటనే సాధింపఁబడియెడిది. "నెఱ" యనుటవలనఁ బూర్ణబిందువు మాత్రమె వచ్చుటచే మఱల వీరు దమసంజ్ఞా.14.సూ.చేఁ బూర్ణమునకు ఖండము చేసికొనవలసియుండును.

ఇంక సూరిమతమున నన్న నిట ఖండము రాదనియె యెంచఁదగును. అఁట యన్నది "అనుట" యనుదానినుండి యేర్పడె నని సూరి తలఁచె ననుట కాధారము లేదు. అంట అఁట యన్నవి సమానార్థకములుగా నిశ్చయముగాఁ జెప్ప వలనుపడదు. అంటవలన, అంటకు ననురీతిగా నాయావిభక్తులు "అఁట"శబ్దముపై లేవు. నీయంటకు మెచ్చి యనుచో నీయఁటకు మెచ్చి యని యుండదు గదా. కావున అఁట యన్న దవ్యయముగాఁ గోశములు పేర్కొను టుచితమె. [దీనినుండి ఖండమునకుఁ బూర్ణ మై అంట యనియు నేర్పడు నదియు నవ్యయమె.] అఁటయిఁకసూత్రమునందలి దీయవ్యయశబ్దము] అనుటనుండి యేర్పడిన "అంట" కృదంత మయి యాయావిభక్తులను బొందువేఱొకశబ్దము. కావున నీసూత్రముచే నట ఖండ ముండుట కవకాశము లేదు. కాన సూరిమతమున అనుట- అంట యనుచోఁ

గూడ నీయంటయింకసూత్రము ననుసరించి తింట యిత్యాదులవలెనె ఖండ బిందు వుండదు. సూరిసూత్రము సూ_క్తము.

తెమ్ము :

బాల.క్రి.59నుండి62సూత్రములను దాదా పట్ల గ్రహించిరి. (ఉ.69 నుండి72)

61సూ.స్థలమున "కొనుధాతుస్థలమందే కాక స్థలాంతరములందును నీవిధి వర్తిల్లును (తే.రా.కా.మొ॥) తెమ్ము-తెండు(ఉ.398) సూరి యిటం గొమ్ము, కొండు అని చూపె నని యీకార్య మీస్థలమందు మాత్రమె యని భ్రమింపకుండుకై వీ రిట్లు వివరించియుందురు. తెమ్ము తెండు మొ॥రూపములు సూరియు స్థలాంతరమున నుదాహరించెం గదా.

కోకుము :

వ్యతిరేకప్రార్థనమునందు కొనునకు కో కన్పట్టదు. కొనకుము కొనకుండు చేకొనకుము (ఉ.398)కుజితో వ్యవధానమువలన బాల.క్రి.60సూత్రముచే నిట 'కో' అనునాదేశము రాదు.'కోకుము'అనురీతివి గానంబడుటయు లేదు. ఒకవేళం గ్రై కోకు మనురీతిప్రయోగము గానవయిన నా(60)సూత్రమందలిబహుళపదము నాశ్రయింపవచ్చును. (పీడోక్క లాభమే [పాండు. 3.42] మున్నగున వక్లే కదా.)

అంద్రుం :

బాల.క్రి.62.సూత్రము నట్ల గ్రహించిరి. [ఉ.72]

సం.లో "బా.ప్రకీ.17,18సూత్రములు విభక్తిప్రత్యయపరకత్వము నందలిస్వరలోపమును విధించునవి కామింజేసి సూరి యిట నీసూత్రమును

దేశించినవాఁ డయ్యె" [వ్యా.సం.స.1532] ననిరి. అందుచేతనె 'విన్మ్ర' ఇత్యాదులు బాల.చే నసాధ్యము లనిరి వీరు.

ప్రస్తుతసూత్ర ముల్లోపమును జెప్పుచున్నది. ప్రకీ.18సూత్రము లాఁతియచ్చున కని యుచ్చిన్నస్వరలోపము చెప్పుచున్నది. కాన వరుసలవారిట ప్రకీ18సూత్రమును బ్రస్తావింప నవసరము గానరాదు.

ప్రకీ.17సూ.చే వినుము- విన్మ్ర అని యగు నన్న నీసూత్రము వ్యర్థ మగునా? ఆసూత్రము 'నలడర' లయుత్తునకు లోపము చెప్పుచున్నది. ఈసూత్రమున 'తదడ'లయుత్తునకు లోపము విహితము. ఇందలితద లందు లేవు. రువర్ణకము పర మగునపుడు గొన్నియెడలఁ గలయీలోపమునకై తదల నాసూత్రమునఁ జేర్చి సామాన్యముగ నెల్లెడలఁజెప్ప టుచితముగాదు. ఇంక బహుళపదము నాశ్రయించి సాధించుకొనవలె. ఎక్కడెక్కడ లోప మగునో స్పష్టముగాఁ జెప్పుచున్నయీసూత్రార్థమునే యచ్చటిబహుళశబ్దముచే గ్రహింపవలె. దానికంటె నిట్లు సూత్రించు టుచితము గాదా?

తదడలయుత్తునకు బిందువు మీఁదనె లోపము అనుదురు- అన్ద్రు అని కాదు గదా. పోషింతురు- పోషింత్రు అని యగును. పోషింపుదురు- పోషింప్ద్రు అని కాదు.రువర్ణము పర మగునపుడే కాన పోషింత్వు,అంద్మ్ర ఇత్యాదులు నుండవు.

వినుము-విన్మ్ర అనురీతి నరు దగుస్థలములకంటె, పోషింత్రు, అంద్రు, కొంద్రు అనురీతిస్థితియొక్క ప్రాచుర్యము ననుసరించి యీలోప ము వైభాషికముగఁ బ్రత్యేకముగఁ జెప్పుటయె యుచితము.ఉ.లో వీరు నట్లు చెప్పు టుచితముగా నున్నది.

ఇటఁ గలయితరకార్యముల నెట్లును వేఱుగ సూత్రించుచుండెను. కావున వానితోపాటుగ నీయంశమును గూడ స్పష్టము చేయు టుచితమె.

ఇంకను ఉ.లోఁ దత్సమములందును నీవిధి వర్తిల్లవలయును గాన

అచ్చి.29[ప్రకీ.17]సూత్రముచే విది పునరుక్తము గాదు [ఉ.399] అని చక్కగా ప్రయోజనము నిరూపించిరి,

ప్రత్యయపరకతయందుఁ బ్రత్యేకముగా నిట్టిస్వరలోపము జేర్కొన్నవీరే [అచ్చి.29] యిచ్చటియుత్వలోపము ప్రత్యేకముగా విధింపవలసి యుండుటను సముచితముగా గుర్తించిరి. కావునఁ బ్రస్తుతసూరిలక్షణము [క్రి.62]ప్రకీ.17[18]సూత్రము ప్రత్యయపరకస్వరలోపము చెప్పమింజేసి చెప్పఁబడిన దనుట యసంగత మని గుర్తింపవచ్చు.

ప్రకీ.17,18సూత్రము ప్రత్యయాగమాదిపరకత్వమునఁ బ్రవర్తించు నది కా'[వ్యా,సం.స.1579]దనువీరియభిప్రాయము నిర్మూలము. మఁగుడ్చు కుదుర్చు తేల్చు ఇత్యాదులు దానికి లక్ష్యము లగుటలో బాధ లేదు. [చూ. ప్రకీ 17,18,సూ.]

నామములు-ఇంచుక్కు :

బాల.క్రి.63సూత్రము నట్ల గ్రహించిరి. [ఉ.2] ఈసూత్రమును ముందునకుఁ దెచ్చుటలో సూరిసూత్రమున నపసిద్ధాంతము గల దని వీరి యుద్దేశ్యము గాకపోవచ్చును. కాని యర్థమున భేదము గలదు. సూరి సంస్కృతధాతువులకు అని ధాతువులకు మాత్రమె యీసూత్రముచే నించుక్కు నని స్పష్టము చేసెను. కాని వీరు సంస్కృతధాతువులకును గొన్ని సంస్కృతనామంబులకును నంగలాదు లగుకొన్ని యాచ్ఛిక[ధాతువులకును] శబ్దంబులకును స్వార్థమునందు ఇంచుగాగమ మగును." [ఉ.354] అని వివరించిరి.

సూరివలెనె వీరును మొట్టమొదట "ధాతువునకు" నను నధికారసూత్రమును జెప్పి ఇంక నుపక్రమింపఁబడునది ధాతువున కగుటను వివరించిరి. అట్టియెడలఁ బిదపఁ నీసూత్రమున "సంస్కృతంబునకంగలాదుల" కనఁగా సంస్కృతధాతువునకు నంగలాద్యాచ్ఛికధాతువులకు నని మాత్రమె యర్థము

చెప్పవలసియున్నది. అట్టియెడల 'నామముల' కనునర్థము వీరి కెటనుండి లభ్య మైనదో స్పష్టము గాకున్నది.

అట్లే 'కొన్ని నామముల' కనిరి. కొన్నింటి కనునర్థమున కీసూత్రమున నాధార మేది? ధాతువున కనునధికారసూత్రమును విడిచిపెట్టిన సంస్కృతంబునకనఁగా సంస్కృతశబ్దంబుల కెల్లనని యర్థ మై రామించు, కృష్ణించు ననురీతిగాఁ జెప్పుట తప్పగునా? అందుకే వీరు కొన్ని అని యుందురు. దానికి సూత్రమున నాధారము లేమి స్పష్టము. అగతికము లగుభ్వాదులకుఁ బ్రయోగము వారింపఁబడుటచేఁ దద్విధానమువలనఁ గొన్నిసంస్కృతధాతువుల కించుక్కు ప్రసక్తి లేదు. నామముల కట్టివిధాన మున్నదా?

ఇంక నాచ్ఛికములయెడల (నంగలాదిధాతువులకె యించు క్కు వు నని వివరణమునఁ జెప్పినను) ఎలుగించు అడకించు అనురీతి నాచ్ఛికనామములపై నించుక్కు చూపిరి. దీనికిని లక్షణమున నాధారము లేదు.

సూరి 'నిర్జినామంబుల కయుగాగమంబు గలుగ'దనుచో నామంబుల కయుగాగమనిషేధసామర్థ్యముచేఁ గొన్ని (సంస్కృతాచ్ఛిక) నామముల కించు క్కుగుటను సాధించెను. వీ రాయర్థమును బ్రత్యేకముగా సాధింపఁ దలఁచినచో నామంబులకుఁ గొన్నింటికి ధాతుత్వవివక్షయం దించు క్కు వు టను బ్రత్యేకముగా సూత్రించుట యొప్పును.

'గాల తిలక అసువాని నంగలాదులలోఁ జేర్పరా దని సం.లో భావించినను (వ్యా.సం.స.1553) నిట నట్లు వీరును జేర్చుట (సూరిమతానుగుణ మై) సముచితముగ నున్నది. (చూ.తద్ధి.11సూ.)కాని 'తిలక'ధాతువును జేర్పలేదు. 'తిలక'(ము) అనునామమునకు 'తిలకించు'అనుధాత్వర్థము లేమి కోశాదుల స్పష్టము. 'తిలక' ధాతువుగా గుర్తించుట యుక్తము.

ఉపకృతులు-నామధాతువులు :

ఉపకృతిపరిణతిసంవృతు లని (సంస్కృత)ధాతువును త్రివిధముగాఁ జిం. చెప్పియుండ సూరి దాని ననువదింపక స్వతంత్రప్రణాళిక యేర్పఱచు కొనుట వఝలవారికి సం.లో నచ్చలేదు. సూరిమార్గమున విబ్బందులు పెక్కు ప్రస్తావించిరి.

'నుతించు స్తుతించు ఇత్యాదులను సూరి నామధాతువులుగాఁ జెప్పి వాని కించుక్కను బా.క్రియా.65సూత్రముచే జ్ఞాపకము చేసెను. ఉపకృతు ల నంగీకరింపకపోవుటచే - అని వివరించుకొనునవస్థ సూరికి సంభవించె ననిరి. (వ్యా.సం.స.1552) మంచిదే. వ్యాఖ్యాతల కట్టియవస్థ తొలఁగినది. ఇట వఝలవారు ప్రస్తుతసూత్రమునకుఁ జేసినవ్యాఖ్య యెట్టిది? సూరి పడిన యవస్థలు తాము దప్పించుకొనుటకై వీరు ఉ.లో ఉపకృతిధాతువులను బేర్కొన్నట్లు గానరాదు.

'ఏవో యలంతిధాతువులు జ్ఞాపకసిద్ధము లనుట యుక్తము. పరశ్శ తము లగుధాతువుల నట్లు సంగ్రహించుట యుక్తమా.' (వ్యా.సం.స. 1552)

అనఁగా నుతించు స్తుతించు అనురీతివి పెక్కులు గలవు గావున జ్ఞాపకసిద్ధములు చేయుటకంటె నించుగాగమమును విధించుట యుచిత మని వీరియభిప్రాయ మెన్నఁదగు. పరశ్శతములుగ నున్నట్లు గుర్తించిన వీరు ఉ.లో నామములకుఁ గొన్నింటికి యని యేల చెప్పిరి? కొన్నియనఁ బరశ్శ తములా? జ్ఞాపకసిద్ధము లను టొప్పుఁ గదా.కాక వీనిని చిం.వలె ధాతువులు గనె చెప్పఁదగును గాని నామములుగా భావింపరా దని చెప్పఁదలఁచిరా?చిం. 'ఉపకృతిః కృదన్తా' యనె.ఉపకృతి యను పేరె దానిస్వరూపమును సూచిం చుచున్నది.వఝలవారు 'కృదన్తాభా'యని నన్నయసూత్రమును సరి చేసిరి. సూరికి ముందు చిం.సూత్రమున కీపాఠము పుట్టలేదు కావున నిట్టియర్థము

సూరికిఁ దెలియదు కావుననే కృదంతములను ధాతువులుగాఁ దెలుఁగున నైనను బరిగణించుట సమంజసము గా దని యవి నామములుగ సంస్కృతానుసారముగా నిరూపించెను. సంస్కృతమున ధాతుసంజ్ఞ గలిగినదానినిమాత్రమె తెలుఁగునను (సంస్కృత) ధాతువుగా గుర్తించి పేర్కొన్న సూరిమతముచితము గాదా? నుతి, స్తుతి ఇత్యాదులు సంస్కృతమున ధాతువులు గావు గదా. తెలుఁగున నట్లే యుపకృతులను బేర్కొన్నచిం. అన్యస్మాచ్చాధాతోః- అనియు నామములకు ధాతుత్వవివక్షలో నించుక్క చెప్పినది. 'నుతి' మొదలగున విట్టివి యనరాదా?

'మఱియు నిట్లు ప్రాతిపదికముల నెల్ల సంగ్రహించుకొనునపుడింక ద్వేషించు మున్నగువానికై బా.క్రి.66సూత్రము నుపదేశించుట సిద్ధసాధనమె. (వ్యా.సం.స.1522)

నామధాతువులను బేర్కొనెఁ గావున నెల్లవియు బ్రాతిపదికలనుండియె సంగ్రహింపవలెనా? 66సూత్రముకడఁ జూపిన వెల్ల (సంస్కృత) ధాతువులె యగుట గమనార్హము. సంస్కృతమున ధాతుసంజ్ఞ గలవాని నెల్ల నటనుండి తెలుఁగునకుఁ దెచ్చికొనినపుడు తెలుఁగునను సంస్కృతానుసారముగా ధాతువులుగా గ్రహించి యాపై వికారము లుపదేశించుట సక్రమము గాదా? అట్లు సంస్కృతాచ్ఛికములు ధాతువులనుండి నిరూపింప నవకాశము గుదురునపుడే నామములను ధాతువులుగా వివక్షించుట యొప్పును గాన నట నామములనుండి ధాతురూపమును సాధించుకొను టుచితము. సిద్ధసాధనము చేయుటకుఁ దప్ప సముచిత మైనసూరిప్రణాళికను భంగపఱుచుట యనవసరము.

మఱియు నీతఁ డిట్లు నామధాతువులను సృజించుట కారంభించుటం జేసి కరుణాదికృదంతములనుండి కరుణించు మున్నగుధాతువులను, పల్లవాది సమాసములనుండి పల్లవించు మున్నగుధాతువులను కృత్తద్ధితసమాసాశ్చ అనుచొప్పున నామత్వము ననఁగాఁ బ్రాతిపదికత్వమును సంగ్రహించుకొను

నవస్థయు దుర్వార మగుచున్నది' (వ్యా.సం.స. 155!)ఇది మఱియు వింతగా నున్నది. కరుణపల్లవాదులను బ్రాతిపదికలుగా గుర్తించుట దుర వస్థయా? కరుణించు అనురీతిధాతువుల నెట్లో సాధించిన కరుణాదిశబ్దముల బ్రాతిపదికత్వము గుర్తింప నక్కఱ లేదా? కృత్తద్ధితాంతములు సంస్కృతానుసారముగాఁ దెలుఁగునఁ బ్రాతిపదిక లగుట యిటనే విశేషముగా గుర్తింపవలెనా? ప్రాతిపదికత్వము సహజమె. వానిని ధాతువులుగా వివక్షించుటయె విశేషము. చిం.లో కరుణించు, పల్లవించు అనువాని సిద్దే నామము ధాతుత్వవివక్షచేతనె తాము సిద్ధింపఁజేసినసంగతి (వ్యా.సం.స.1547) మఱచి రేమో. అక్కడ వీనికిఁ బ్రాతిపదికత్వ మెట్లు సిద్ధమో సూరిమతము నను నట్లు కావున నిటఁ బ్రత్యేక మగునవస్థ యే మున్నది? ఈవాక్యము లచే వీ రేమి చెప్పఁదలఁచిరో కాని దీనియర్థము మాత్రము వారిసిద్ధాంతము నకుఁ దోడుపడునది కాదు.

ఇంకను వీరు'కరుణాశబ్దము కృదంతమె యగుటచే దీని నుపకృతిగా నేల యంగీకరింపరా దని శంకింపఁజనదు. ధాత్వర్థస్ఫురణవిదూరము లగు కృదంతములనుబట్టి యుపకృతిత్వ మంగీకరించుట సంప్రదాయము గాదు. (ఈసంప్రదాయ మెక్కడినుండి వచ్చినదో యని విచారింప నక్కఱ లేదు. 'భట్టారకునినామధాతూపదేశమె పయిరీతి గలసంప్రదాయమునకు స్ఫోరక మగుచున్నది' వ్యా.సం.స.1547 అనిరి.) కరుణించు అనుధాతువునందుఁ గృధాత్వర్థభావము లేదు గదా' (వ్యా.సం.స.1547) నన్నయను బ్రక్క నుంచి వచులవారియభిప్రాయమును గమనించిన నుపకృతులను జెప్పుట వ్యర్థ మని స్పష్టము గాఁగలదు. నుతి-కృదంతమె. కరుణ-కృదంతమె. లక్షణము పేర్కొనని 'సంప్రదాయముతో' వీనికి భేదకల్పన మేల? నామ ధాతూపదేశముచేఁ గరుణ కృదంత మయ్యు నామధాతు వైనది. ఉపకృతు లను జెప్ప 'నుతి' యుపకృతి యైనది.ఉపకృతులను జెప్పకున్న నిది నామ ధాతువు గాదా? ఉపకృతి యగుకరుణనామధాతు వైనపు డట్టి 'నుతి' నామ

ధాతు వని చెప్పఁ దప్పేమి? 'ఉపకృతిః కృదన్తా' యన్నది కాని చిం. ధాత్వర్థస్ఫూర్తి సంప్రదాయమును జెప్పినదా? కావుననే కొన్ని కృదంతములు నామధాతువులు నొకకొన్ని యుపకృతులు ననుటకంటెఁ గృదంతత్వముచేఁ బ్రాతిపదికసంజ్ఞను బొందినవీనిని నామములగనె గ్రహించి ధాతుత్వ వివక్షచే ధాతువులుగా (నామధాతువులుగా) సంగ్రహించినసూరిమతము సమ్మతింపఁదగినది.

అంగలాదులు :

'అంగలాదులలో గాల మున్నగువానితోపాటుగ పయన మున్నగు వానిని జేర్చుకొనుటచే -- నట్టివానివి సైతము జ్ఞాపకసిద్ధము లనుచు సంగ్రహించుచిక్కు నేల పడెనో తెలియకున్నది (వ్యా.సం.స) ఇచ్చటి "గాల" యనునది నామము గా దనియు నాచ్ఛికధాతువె యనియు స్పష్టము. ఉ.లో వీరును 'గాల' ధాతువుగాఁ జూపిరి. [ఉ.355] కావున గాలశబ్దముచేర్పఁగాన పయనాదినామములు చేర్పవచ్చు ననరాదు. అంగలాదు లెల్ల [నాచ్ఛిక]ధాతువులే యగుట సూరిమత మది స్పష్టమె. సంస్కృతమె యైన నాచ్ఛికమె యైన నామముల కీసూత్రమునొద్ద సూరిమతమునఁ దావు లేదు.

సంస్కృతమునెడలవలెఁ దెలుఁగుశబ్దములయెడలను నామవిభక్త్యంతముగాఁ బ్రయుక్త మగుశబ్దము [ఇంచుగాదులతో] క్రియావిభక్త్యంతముగాఁ గూడఁ బ్రయుక్త మగుచో నట నామములే ధాతుత్వవివక్షయందు ధాతువు లై యవి నామధాతువు లవును. ధాతుత్వవివక్షచే నామము ధాతు వగుట కలదు గాని నామత్వవివక్షచే ధాతువు నామముగాఁ గావ్యప్రయుక్త మగుట లేదు గదా.

పయనము అనుదానిని సైతము అంగలాదులలోఁ జేర్చి సాధించుకొనుట యుక్తము. అనన్యగతికస్థలములందు మాత్రమె నామములకు ధాతుత్వవివక్షచే ధాతుత్వమును జ్ఞాపకసిద్ధముగా నంగీకరించుట యుక్తము. [వ్యా.

సం.స.1560] అయిన పయనించు అనునది నామమునకు ధాతుత్వవివక్షచే ధాతు వగుటచే నేర్పడినది కాదా? పై వాక్యములవలన 'పయనము' అన్నదియు ధాతువే యని యర్థ మగుచున్నది. ఇది వారియుద్దేశ్యమును గాదు. అంగలాదులు ధాతువులే యని గుర్తించినపుడు (వ్యా.సం,స.1547] అందు నామములు చేరుట యెట్లు?

ధాతువునకు అనునధికారసూత్రము ననుసరించి యిట సూరి సముచితముగా సంస్కృతాచ్ఛికము లెల్ల ధాతువులేచూపియుండఁగా వీరు ఉ లో నిరాధారముగా 'కొన్ని నామములు' చేర్చుట యసమంజస మైయుండ సూరి యట్లు చేయలేదని విమర్శించుట యుక్తమా?

కాఁగా సూరి ప్రస్తుతసూత్రమునొద్ద నామములను బ్రస్తావింపకుండుటయుఁ బ్రయోజనము లేని 'ఉపకృతి' విభాగము ననుసరింపకుండుటయు,నుచితములు. అవి కొన్నియు నామముల ధాతుత్వవివక్షచే ధాతువు లై ప్రయోగింపఁబడుటను జ్ఞాపకసిద్ధము చేయుటయు సంప్రదాయానుగుణమె. దీనిని దిరస్కరించుటకు సరియైనయాధారము చూపలేదు వీరు. సూరిమతము సముచితము. నామములకుం గొన్నింటికి ధాతుత్వవివక్షలో నించుగాదు లగుటను బ్రత్యేకముగా సూత్రించుట తప్పు గాదు. కాని యట్లు గాక సూరి జ్ఞాపకసిద్ధము చేయుటయుఁ దప్పు గాదు. వరుఁలవా రెట్లును లక్షణబద్ధము చేయలేదు.

ఇల్లు ఇలు అనునాగమములను జేర్చుటచేత సైతము కొన్నితత్సమ ధాతువు లేర్పడును.' (చూ.క్రియా.74) (ఉ.355) క్రియా74సూ.చే వీరు ఇంచుక్చకారంబునకు సబిందుకంబునకు ద్విరుక్తలకారము విధించిరి. కావున నట ఇల్లు, ఇలు అనునవి ప్రత్యేకము లగునాగమములుగాఁ జేరుప్రసక్తియే లేదు. కావున ఇల్లు ఇలు అనువానిని బేర్కొనుట యనవసరము స్పష్టతక

యయ్యెను. ఇంచునుండి యేర్పడుట ప్రస్తావింపఁదగు (ఇలు అనునదియు వేఱుగాఁ జెప్పుట యింకను విశేషము.)

అయుఁగాదులు :

'ఇఉఋల కించుక్కు పరం బగునపు డయుగవుగరుక్కు లగు' (64) అనుసూరిసూత్రమును వీరు "సంస్కృతధాతువులతుది నున్న ఇ-ఉ-ఋ- అనువర్ణంబుల కించుక్కు పరం బగునపుడు వరుసగా (అయ్-అవ్-అర్) నయుగవుగరుక్కు లగును [ఉ.3] అని చూపిరి. వఝలవారి యీలక్షణము సూరిసూత్రమునకు సంగ్రహవ్యాఖ్యవంటిదే. సూరిలక్షణమున దురుక్తి లేదు. ఇంక వీరియీసూత్రమువ్యాఖ్యానప్రాయ మగుటచే నిందు దళ సార్థక్య మెన్నుట యనవసరము.

బాల.క్రియా.70.సూత్రమునందలి'సర్వంబునకు' ననుదళ మిచ్చోట్ల విధులు సంస్కృతములకె యని నిరూపించును. వఝలవారు స్పష్టముగా 'సంస్కృతధాతువుల' కనుట యుచితమె.

నవించు :

యథాప్రసిద్ధి ధాతూనాం ప్రయోగస్స్యమ్మతోభవే త్తనురీతిని సూరి వచింపమింజేసి ప్రకృతసూత్రముచొప్పున 'ను' మున్నగుధాతువులనుండి నవించు మున్నగుధాతువు లగునపసిద్ధాంత మేర్పడుచున్నది. (వ్యా.సం.స. 1559) ప్రాదులతోఁ గూడినను గూడకున్నను అద్ మొద లగుసంస్కృత ధాతువులు దెలుఁగున బ్రయోగింపఁబడమింజేసి యిట్లు సూత్రింపవలసినదే యని తోఁచుచున్నది. (వ్యా.సం.స.1567) కాని వఝలవా రైన నాలొటు పూడున ట్లిట నట్టిసూత్రమును జెప్పలే దేలకో.

కాని 'యథాప్రసిద్ధి- యనునది చెప్పకుండుటచే 'నిర్జినామంబుల కయుగాగమంబు గలగదు మున్నగుసూత్రముల నుపదేశించుకొనుప్రక్రియా గౌరవమును గల్గుచున్న (వ్యా.సం.స.1559)దనుట సరి కాదు.'జి'యన్నది

పరిణతిధాతు వనియు 'నిర్జి' సంవృతిధాతు వనియు 'యథాప్రసిద్ధి' అను కారిక చెప్పుచున్నదా? (వ్యా.సం.స.1541) ప్రయోగానుసారముగాఁ బరిణతియో సంవృతియో తెలిసికొనవలె. అట్టియవసరము లేక (సూరి) లక్షణమె స్పష్టము చేయుచుండ దానిం దిరస్కరింప నేల? ప్రయోగముల నాశ్రయించి తెలిసికొ మ్మన నేల? ఇట్లై 67,68,69 మొ॥సూత్రములు.సూరి చిం. వలె ఉపకృతిపరిణతిసంవృతిభేదకల్పనము చేయలేదు.అది యనవసర మని గుర్తించి వయులవారును సూరివలె ఉ.లో నట్టివిభాగము చేయకుండు టుచితముగా నున్నది. ఇంతకును సూరివలెనె యిట వయులవారును నిర్జి కయుగాగమమును వారించుచు లక్షణము చేసి పైని సూరిలక్షణమునఁ బేర్కొన్న యనౌచిత్యము సత్యము గా దని తామే నిరూపించిరి.

అయుగభావము :

'నిర్జినామంబుల కయుగాగమంబు గలుగదు' (65)అనుసూరిసూత్రమును వీరు "నిర్‌పూర్వకజిధాతువునకు అయుక్కు లేదు' (4) అని చూపిరి. 'నిర్జికి' అనుసూరిసూత్రదళమునకు వివరణమె నిర్‌పూర్వకజిధాతువునకనువీరివచనము. సూరిసూత్రమున నపసిద్ధాంత మేది?

నామంబుల కనుదళమును వీరు దమసూత్రమునఁ దొలఁగించిరి.తమ పూర్వసూత్రమున "సంస్కృతధాతువులతుదిని" అని పేర్కొనుటచే నామముల కయుగాగమము ప్రాప్తించుట లే దని వీరు తలఁచి రేమో.కాని యివి సహజములుగా నామము లయ్యు ధాతుత్వవివక్షచే ధాతువు లగును. కావుననే యించుక్కు రాఁగా మీఁద లకారాదు లగుచున్నవి, నామధాతువులును ధాతువులే యగుటచేతను, వీరు ప్రపూర్వసూత్రముచే వానిపై నించుగాగమమె ల్లైని జేసియేయుండుటచేతనె స్తుతి + ఇంచు ఇత్యాదినామధాతువులకుఁ బూర్వసూత్రముచే నయుగాగమము రాకతప్పదు. కావుననె ప్రస్తుతసూరిలక్షణమున "నామంబుల" కనుదళము స్వాంశమునఁ జరితార్థ మయినది, మఱి వీరిమతమున స్తుతయించు నుతయించు అని యగుట నివారింపఁబడునది

యెట్లు? కాఁగా వీరు నామధాతువులకు సూరివలె జ్ఞాపకసిద్ధముగాఁ గాక ప్రత్యేకముగనె యించుక్కను సాధించితి మని తలఁచినను వాని కయుగాగమము ను నిషేధింపకుంతుట సమంజసము గానేరదు. అపరూపము లేర్పడక తప్పదు.

అసలు వీరు నామముల కించుక్క లక్షణముచే సాధించినజాడయె లేదు. ఈసూత్రమున నామంబుల కయుగాగమనిషేధసామర్థ్యముచే నైనను సూరిమతమున ధాతుత్వవివక్షయందునామములకుఁగొన్నింటికించుగాగమము లక్షణబద్ధము చేసెను. వీరు తమవ్యాఖ్యలో వివరించిరి. సంస్కృతంబున కంగలాదుల కనుయుత్రము సాధింపఁజాల దని గుర్తించితిమి గదా. ఇఁక వివరణమున విశేషలక్షణము చెప్పవచ్చుఁ గాన వీరిమతమున నట్లు గ్రహింపరాదా? అన్నవివరణముచేఁ జెప్పువీరిమార్గముకంటె సూత్రమున జ్ఞాపకసిద్ధము చేయుపద్ధతి సంప్రదాయానుగుణముగా సమంజసము గాదా? (తెలుఁగునందలిమిశ్రసాధ్యసమాసము లత్యల్పము లనియె వీరు సామాన్యశాస్త్రసిద్ధములు గాకుండఁజేసిరా. నామధాతువులప్రత్యేకత సూత్రమున గుర్తించిన సూరిలక్షణము దానిప్రాచుర్యమును బ్రస్తావించియు నెట్లేని సూత్రబద్ధము చేయఁజాలనివరుఁలవారిలక్షణమార్గముకంటె సమంజస మనుటలో సందేహము లేదు.

ఇఁక సూరి నామముల కయుగాగమము మాత్రమె నిషేధించెను. తెలుఁగున ఋదంతము లగు(సవితృవిధాతృమాంధాతృ)నట్టినామధాతువులు లేవు. ఉదంతములు గల వేమో చూడవలె.వాని కవుగాగమ మగుటలో బాధ లేదు సూరిలక్షణముచే.

గుణము :

"సంస్కృతంబునకు లఘూపధంబున కించుక్క పరం బగునపుడుగుణం బగు" [66] ననుసూరిసూత్రమును వీరు "సంస్కృతధాతువులయుపధ లగు

ఇఉఋవర్ణంబుల కించుక్కు పరం బగునపుడు గుణాదేశం బగు" [ఉ.5] నని చూపిరి.

'ధాతువునకు' అనునధికారసూత్రమునుబట్టి ధాతుపదమును సూత్రమున(జెప్ప నక్కఱ లేదు. సూరివివరణము 'సంస్కృతధాతూపధలకు' అని వివరించుట నీయధికారము ననుసరించియె. సూరివివరణమందలిదీనిని వీరు సూత్రమున(జేర్చిరి.

సూరి 'లఘూపధంబులకు' అన(గా వీరు 'ఉపధ లగు ఇఉఋ అను వర్ణంబులకు' అని సూత్రమునందు వివరణము చేసిరి. అయినను నిందు(గొంతవిరోధము గమనింపవచ్చును.

"పీడ్ ఘూష్ మున్నగునవి లఘూపధంబులు కామింజేసి పీడించు-ఘూషించు మొ॥ (వ్యా.సం.స.1561) కా(గా వీ రిట లఘువు లని చెప్పకుంటచే పేడించు (పీడించు) ఘోషి(చు (ఘూషించు) వంటియపరూపములను సాధించిరి. ఇంతకు ముందు (క్రియా.3) ఇ-ఉ-ఋ అనువర్ణంబులకు అని సూత్రించి- నీ-నయించు- లూ-లవించు- తౄ-తరించు (ఉ.356)అని చూపిరి. అట్లు యిట(గూడ సూత్రమున ఇఉఋ అనువర్ణంబులు అనుచోటి యనుకరణముచే(దత్పూర్వమం దున్నవి(హ్రస్వములు)మాత్రమె గ్రహింప(బడు నన వీలులేదు.కా(గా సం.లోనివీరివివరణము ననుసరించియె లఘూపధంబున కనుసూరిలక్షణము సూక్త మని గుర్తింపవచ్చును.

సూరి "గుణం బగు" నన(గా వీరు"గుణాదేశం" బగు నని.ఇదియు వివరణమె. లఘూపధంబునకు (ఇఉఋవర్ణంబులకు) అనుచోటిషష్ఠివలన తత్"స్థానమున" నవుట సంప్రదాయసిద్ధము.వీ "రాదేశ" మనుట స్పష్టతకె.

సూరిసూత్రమె సూక్తము.

సంకోచించు

బాల.క్రియా.67,68,69 సూరిసూత్రము లట్ల గ్రహించిరి (ఉ.6,7,8.)

నడుమ(68) సూత్రమునొద్ద కుచధాతువునకు గుణము లే దనుటన దిరస్కరించువివరణమును వీరు దొల్గించిరి.గుణము లేనిలిఖభుజాదులలో వీరు కుచధాతువును బరిగణింపలేదు గావున దీనికి గుణ మగు ననియే వీ ను దలఁచి రనవచ్చు. సం,లో [సంపూర్వకకుచధాతువునకుఁ గూడ ముణి గిపోవు అనునర్థమున గుణము రా దనియు, వెనుదీయు అనునర్థము గుణంబు వచ్చు ననియుఁ జెప్పుట యుక్త మని తోఁచెడిని [వ్యా.సం.ప 1562] అనిరి. కావున నేయర్థమున నైన గుణము వచ్చు నని వీ రిట నేక యు వివరింపకపోవుటనుబట్టి గ్రహింపఁదగునా? "సంకోచించు- కుచరోధే సంకుచించుచున్నాఁడు ఇతి రూపం సంవృతేరపి" [కవిశి.672] అనునహా బలోక్తిని సూరి పై నట్లు నిరసించె.

ప్రేరణేంచుక్కు

క్రి.70. సూరిసూత్రము నట్ల గ్రహించిరి. [ఉ.73]వివరణము "వచించు ఆవులించు మున్నగుస్వార్థేంచుగంతములమీఁద నైతము ప్రేరణా మున ఇంచుక్కు నిల్చు ననుటకయి సూత్రమున "సర్వమునకు" అనుద ము నిల్పఁబడె"[ఉ.399] ననిరి.వీరిసూత్రమున నట్లు గావచ్చును.కాని సూ సూత్రమున నిట్లు గాదు.

"వచింపించు, ఆవులింపించు, వండించు" అని సూరి చూపినలక్ష క్రమము ననుసరించి, సంస్కృతాచ్ఛికధాతువుల కెల్ల వచ్చు ననుటయెసూ యుద్దేశ్యము. "ఇడబులకు" అనునది మొదలుకొని యింతకుఁ బూర్వవ వఱకు నాయాకార్యములు సంస్కృతధాతువులకు మాత్రమె విధింపఁబడిన కావున నిటఁ గూడ నట్లు గాక యాచ్ఛికధాతువులకు నైతము వచ్చుననుట "సర్వంబునకు" ననుదళ ముంచఁబడిన దనఁదగు. వచించు [సంస్కృతము

అవులింపించు [అంగలాదులు] వండించు- (ఇతరము) అనుక్రమ మిదే సూచించు.

ప్రేరణము:-చేయు:

ధాతువునుజ్యంతముపైని చేయుధాతువును నిల్పినచో నది ప్రేరణార్థము నిచ్చును. కొలుచు- కొల్వఁజేయు- కొల్పించు (ఉ.400) ఇది సూరి బాల.లో చెప్పనియంశము. కాని ప్రౌఢ. పేర్కొనె. (క్రియా.18) దాని నుద్ధరించిన బా గుండెడిది. రి గ్రంథాంతరమున నీవిషయమును పేర్కొనెను. ప్రౌఢ.కంటెనువిశేషముగాఁజనుధాతువునకీకార్యమునిత్యమగుటయు (ప్రేరణమున)సూరి స్పష్టము చేసె. (చూ.త్రి.శే.)

పాటిలు:

క్రి.71.సూరిసూత్రమును దాదా పట్లు గ్రహించిరి. (ఉ.74)

వివరణమున సూరి పాటిలు ము న్నగునేకలకారఘటితరూపముల నేల యుదాహరింపలేదో తెలియదు. -అథర్వణుఁడు సద్దానివి సూత్రించి యున్నాఁడు. బా.ప్రకీ.7.చే లకారలోపము రాకపోదు' (ఉ.401) అనిరి. ప్రకీ.7.సూ.చే నగు ననునుద్దేశ్యముతోనె వీ రొకలకారము లోపించుటను సూత్రింపలే దేమో. ఈకార్యము(సూరి) విధింపవలసిన దనుట తప్పదు. కాని వఝలవారు'అకారంబుక్రింది- యనుప్రకీ.7,సూ.చే లకారలోపము రాఁగల దనుట విచార్యము ఇట్లే వీని నక్కటాదులలోఁ జేర్పఁదగు ననుటయు (వ్యా.సం.స.1576) సరి గాదు. ఆసూత్రములచేఁ దత్సమములయందు లోపము చేయుట యుక్తమా? అచ్చటియాయావిధు లెల్ల నాచ్ఛికములకు సంబంధించినవే. వీరును ఉ.లో నాచ్ఛికపరిచ్ఛేదమునన చేర్చిచూపి యవి యాచ్ఛికవిధు లని (ఉ.168) స్పష్టము చేసిరి.అట్టియెడల రంజిలు,సంధిలు అనురీతిని దత్సమములందు లకారము లోపము దానిచేఁ జేయ నగునా? అచ్ఛికముల కొకటియుఁ దత్సమముల కొకటియుఁ గాక సామాన్యముగాఁ బట్టి

లకారమును జెప్పుప్రత్యేకవిధి యుండుటయె యుచిత మని తోఁచు.

ఇల్లుక్కున నొక్కలకారంబునకు లోపంబు (57) అని సూరి ఆం. శ.శా.లోఁ జెప్పెను. ఇటఁ గూడఁ జెప్పవలసినది.

ఇంచుగ్లోపము:

'ఇంచుక్కు పరం బగునపుడు రంజాదులయించుక్కునకు లోపం బగు' (72) ననుసూరిసూత్రమును 'ప్రేరణేంచుక్కు-- -(75) అని యట్ల గ్రహించిరి. ప్రేరణార్థమున నైనది తప్ప రంజాదులయించుక్కుమీఁద నింకొకయర్థమున నైనయించు క్కుండదు. కావున వీరు 'ప్రేరణ' విశేషణమును జేర్చుట స్పష్టతకె. అది లేని సూరిసూత్ర మసందిగ్ధమై సూక్తమై యున్నది.

చుగాగమము:

బాల.క్రియా.73,74లక్షణముల నట్ల గ్రహించిరి. (ఉ.76,77)

ఆచ్ఛికములపయిని చువర్ణకమును నిల్పినచో నవి కొన్నియెడల ధాతువు లగును. (చువర్ణము నిల్పినచో నెల్లయెడల ధాతువె యగును. చువర్ణము నిల్చుటయె కొన్నియెడల నని వీరియభిప్రాయము గుర్తింపఁదగు.)ఎదురు-ఎదురుచు- ఎదిరించు చెమరు- చెమరుచు, చిగురు- చిగురుచు (చిగురించు) కొన్నిధాతువులకు స్వార్థమందును చువర్ణకము చేరును. ఉదా తనరు-తనరుచు, మొ॥' [ఉ.402] వీ రిట 'చు'వర్ణక మనిరి. ఈసూత్రమున [ప్రేరణమున నైనను) 'చుక్' ఆగమముగా విహితము. స్వార్థము నందలిచువర్ణము ప్రత్యయమా? సం.లో 'ఆచ్ఛికనామములకు ధాతుత్వవివక్షయందు చుగాగమము చేరు నని -- [వ్యా.సం.స.1582] ప్రకృతసూత్రములోనిటహాళపదమహిమచేఁ గొన్నియాచ్ఛికధాతువులకు స్వార్థమందును చుగాగమము వచ్చుట కన్పట్టుచున్నది [వ్యా.సం.స.1594] అని యాగమముగనేగుర్తించిరి.ఆగమాన్యచకారముల కనుసూత్రముచే వీనికిఁ బత్వమును

నట [1582]వ్యాఖ్యానించుటనుబట్టి ఉ.లో దీనిని వీరు వర్ణక మనుట సరిగా దని గుర్తింపఁదగును.

ఎదురు అనుధాతువును గలదు. తనరుచు అనుచోవలె ఎడురుచు అనుచో స్వార్థమునందుఁ జు క్కయిన దనఁదగు.'ఎద్రుచు లోనిది స్వార్థిక చుగాగమము.' [ఉ.403]

'ఎదురు అనునామము నంగలాదులలోఁ జేర్చినచో ఎదిరించు అను రూపము సిద్ధించును.' [వ్యా.సం.స.1582] అందుకే వీరు సంస్కృతంబున కంగలాదుల కనుదానిచేతనే నామములకు నించుక్కు వివరించి రేమో. [ఉ.354,355] అట్టియెడల సంస్కృతశబ్దముచే ధాతువులు నామములు రెండు నాసూత్రమున గ్రహింపవలె నేమో. అందలియిబ్బంది లట గుర్తించితిమి. కాని యిట్లు తలఁచినవీరు నుతి, స్తుతి మొద లగువాని కయుగాగమమును నిషేధింపకుండుట యెట్లు సరిపడు నని తలఁచిరో స్పష్టము గాకున్నది.

అచ్చికనామములకు ధాతుత్వవివక్షయందుఁ జుక్కునకు సూరిమతమున నీసూత్రమందలిబహుళపదము నాశ్రయింపవలయును. వయ్యలవారు నీయంశమును బ్రత్యేకముగా సూత్రింపకుండుట విశేషమె.

ఇత్వము :

చుక్పువర్ణంబులు పరంబు లగునపు డిత్వంబున కుత్వం బగు [75] ననుసూరిలక్షణమును చుక్పుగ్వర్ణకంబులు -- [78] అని యించుక మార్చి చూపిరి. వర్ణకము లనుచు చుక్, పుక్. అని కిత్తులుగాఁ జెప్పుట విశేషము. చుగాగమంబు. [76] పుగాగమంబు [77] అని వీరును సూరివలెనె వీనిని కిత్తు లగునాగమములుగనె చెప్పిరి. కావున నిట వీరు 'వర్ణకంబులు' అనుట ప్రమాదము. వర్ణకం బనుచో వీరిసూత్రమున 'క'వర్ణ మచ్చుపొరపాటున

సధికమునఁ బడిన దేమో. సం.లోను నిటఁ ప్రేరణార్థకప్రత్యయము (వ్యా.సం.స.1587) లనిరి.

మూరి 'చుక్పువర్ణంబు' లన వీరు చుక్ పుక్కు లని పువర్ణమును గూడఁ గిత్తుగాఁ జేర్కొనుట విశేషము. (వ్యా.సం.స.1587) సూరి పువర్ణమును కిత్తుగాఁ జేర్కొనమింజేసి కిత్తుగానిపువర్ణము పర మయినను నీసూత్రముచే నిత్యమున కుత్వ మగును. తనియు-తనుపు పులియు-పులుపుఇత్యాదులలోఁ గృత్తయినపువర్ణకము పర మగుచుండఁగా నిత్యమున కుత్వ మగు. (సూరి యిటఁ జూపిన కలుపు తడుపు అనునవి కృదంతములు నగు ననిపించు) 'పుక్' అని కిత్తుగా నిర్దేశించినవరుులవారిలక్షణముచొప్పున నిట నుత్వమున కవకాశ మాసూత్రముచే లేదు.

సూరిలక్షణము సూక్తము.

పెక్కుదెఱఁగులం:

బాల.క్రియా.76.సూత్ర మట్ల గ్రహించిరి. 'బిగియు' మాయ్యాదులకోఁ గాక యడంగ్వాదులలోఁ జేరు ననుట [వ్యా.సం.స.1557] యుచితమె. [79] 'ఇంచుక్చుక్పుగాగమంబులు పరంబు లగునపు డాగమాదేశలోపంబులు పెక్కుదెఱంగులం గానంబడియెడి'[77]ననుదాని నట్ల గ్రహించుచునే పెక్కుదెఱంగు లనుదానిని 'పెక్కుతెఱంగుల' నని చూపిరి. ఇటఁ గర్మధారయమున [గసడ]ద[వ]ఆదేశము విరుద్ధ మని యేమో.కాని బండుగడ ఇత్యాదిగా నీయాదేశము కవిప్రయోగప్రసిద్ధమె. (చూ.సంధి.13)దీనిని బట్టియుఁ గర్మధారయమున నీయాదేశము సూరిసమ్మత మనవచ్చు. (అసలిది వ్యస్త మన్నను బాధ గానరాదు.)

పిన్నతనము మోఁకాలు అనురీతిగా సూరి యిటఁ జూపిననామములను వీ రంగలాదులలోనివిగాఁ జెప్పుట సూరిసమ్మతము గాదు. అంగలాదులు [అచ్ఛిక]ధాతువులు.

పెరుఁగు తునుఁగు అనువానిలో సూరి పేర నున్న యాంధ్రధాతుమాల లోను ఖండానుస్వారము గానరాదు. ఇది యెక్కడి ప్రమాదమో. వసుులవారు చూపు టుచితము.

పసఁచు :

'పసుచు- పంచు- పసుపు- పంపు వీనియాద్యక్షరలోపమున నేర్పడిన వనఁదగిన అనుచు- అంచు అనుపు అంపు (నిలుగుప్రభృతులలోఁ జేర్చిరేమో, కాని యవసరము గాదు.) అనుసవియు- పోవుధాతుప్రేరణరూపములె యనియు వీనికి ఆజ్ఞాపించు అనునర్థము గౌణముగఁ గల్గి నవియు సూరియాశయము. (ఉ.405) అందువలననే కాఁబోలు వీరు 'పుచ్చు' ఒక్కటె చూపిరి.

పోవుసకు పసుచుప్రభృతులకును 'నాకారసామ్యము' లే దని దాని నిట్లు కుదిర్చిరి. 'పనిశబ్దమునుండి చువర్ణకయోగమున(క్రియా.76) పనుచు మున్నగునవియు వానియాద్యక్షరలోపమున అనుచు మున్నగునవియు నేర్పడియుండు' (ఉ.496) ననుటలో నాకారసామ్యము గుదిరినది. కాని ప్రధానమగునర్థమునందే సామ్యము లేదు. 'అర్థము సరిపడినను' (వ్యా.సం.స.15 95) అనుట సరి కాదు.

పనిశబ్దముపై 76.2.వివరణముచే చువర్ణకము చేయు మనిరి. 76 సూత్రము చుగాగమమునే విధించిన వీరు సం.లో చుగాగమమె యన్నను నిట చువర్ణక మనిరి. ప్రత్యయాగమము లభిన్నములుగా వీరు తలఁచుగా వ్యవహరింతురు. పనుచు, పంచు అనురీతివర్ణవికారమునకె ప్రస్తుతసూత్రము నాశ్రయింపవలెఁ గాన దీని ననుసరించి 'చు' ఆగమ మైసనె కుదురును. ఎట్లయిన చువర్ణము చేయవలె. (76.2.వివరణమున వీరు "అచ్చికశబ్దములపయిని చువర్ణకమును నిల్పినచో నవి కొన్నియెడల ధాతువు లగు' ననిరి. ఉ.402) ఇవి స్వార్థమునంద యుండుఁ గాని ప్రేరణార్థకములు

గావు గదా. (వ్యా.సం.స.1584) కాఁగా 'పనుచు' అనఁగా 'పనిచేయు'అను రీతిని స్వార్థమె. కాని యీపనుచుప్రభృతు లన్నియుఁ బ్రేరణార్థకములు గదా. కొన్ని యాచ్ఛికనామములపై చువర్ణకము ప్రేరణార్థమునం దగు నని చెప్పుకొనవలె. వీ రట్లు చెప్పలేదు. ధాతుత్వము లేకయె ప్రేరణార్థకరూప మేర్పడుట భాషలో నింక నెట నేని గల దేమో వెదుకవలె. ఇంక నిది యంతర్భావితప్రేరణమా? (వ్యా.సం.స.1595)స్వార్థమునం దస లుండదా? వింతయే.

ఎ ల్లె నాజ్ఞాపించు అనునర్థమును వీరు దీనికి నియమింతురు గాక. దీనికిఁ బోవుధాతుప్రేరణరూపార్థము లేదా? పోవునకుఁ బ్రేరణరూపము 'పుచ్చు' అనున దొక్కటి వీరు చూపిరి. పనుచు ఇత్యాదులకుఁ బుచ్చు అను నర్థ మెట్లు? పనుచు-పంపు- అరుగఁజేయు- వృద్ధాంగునలం దోడుగఁ బనిచి, (అనుచు అరుగఁజేయు- నిజపురంబున కనిచె [సూ.ని.] అనురీతిని వీనికిఁ బోవుధాతుప్రేరణార్థము ప్రసిద్ధమె. పని యనునామమునుండి ధాతువుగా నేర్పడినపనును అనుదాని కీయర్థ మెట్లు సంభవించును? అందుకై పోవుధాతు ప్రేరణరూపములుగా వీని నంగీకరింపక తప్పదు.

కావున నాకారసామ్యముకంటె ముఖ్య మైనయర్థసామ్యము ననుస రించియె సూరి 'పుచ్చు' అనునర్థమున వీనిని సాధించుట సమంజసము.

'ఆజ్ఞాపించు' అనునర్థమున సైతము వీరినిరూపణము సరిగా లేమి గ్రాహ్యము గాదు. ఇట్టియర్థము లౌపచారికముగా పోవుధాతుప్రేరణరూపము లైనపనుచుప్రభృతులకుఁ గల వని శ.ర. పేర్కొన్న మార్గము సమంజ సము. సూరిసమ్మతము.

పనుచుప్రభృతులవలె ననుచుప్రభృతులను గూడ నిటనే సంగ్రహిం చుటలో సూరిమతమున లాఘవము స్పష్టమె.

లేమి నించుక్కను లేదు. కాఁగా దీనికిఁ బ్రేరణరూపమె యుండ దనవలె. అది యొప్పునా?

శ.ర. సూ.ని.లు కూరుచు కూడుధాతుప్రేరణరూపములుగనె చూపి నవి. 'కొమ్మ నలవరించి కూర్చు టరుదె (విరా.2.280) అనుచో కూర్చు అనుచో కూడునట్లు చేయు అని యర్థము. కూరుధాతువున కిట్టియర్థ మున్న దా?కూరు ధాతువునకు కలుగు పొందు అనురీతియర్థములె యుండఁ బ్రేరణ మున నీవిశేషార్థ మెట్లు?

కాఁగా సూరియర్థానుగుణముగా కూడుధాతువున కీకార్యమును జెప్పు టెంతయు నుచితము. వరుులవా రది తొలఁగించుటయు (పునరు క్త మను టయు) సరి గాదు.

ఇంక సూరి 'చుక్క పరం బగునపు' దనఁగా వీరు ప్రేరణార్థక చుక్క పరం బగునపు డనిరి. వీనికి స్వార్థమునందుఁ జుగాగమము లేదు. కావున వీరు ప్రేరణార్థ మని యధికముగాఁ జెప్పుట ఉ.75సూత్రమునవలె స్పష్టతకె. అసందిగ్ధముగా నున్న సూరివచన ముచితము.

ఇట్లే సూరి "రేఫం బగు" నన వీరు "రేఫాదేశం బగు" నని 'యా దేశము'గాఁ జెప్పుటయు స్పష్టతకే- 'డకారంబునకు' అనుషష్ఠిచే నీయర్థము స్పష్టము.

సూరిసూత్రమె సూక్తము.

ఉత్వమున కిత్వము :

బాల.క్రియా.81నుండి84లక్షణము లట్ల గ్రహించిరి.(ఉ.81నుండి87)

'ఇత్వంబు గాని యెత్వంబు గాని కూడుచోననాద్యం బయినయుత్వం బున కిత్వం బగు' [85] ననుసూరిలక్షణమును 'ఇత్వంబు గాని ఎత్వంబు

గాని గూకుచో ననాద్యం బయినఉత్వంబునకు ఇత్వంబు బహుళంబుగా నగు' [88] నని చూపిరి. నడుమ నడుమ సంధి మానుట స్పష్టత కేమో. అది యనవసరము. ఇఁక సూరి 'ఇత్వం బగు' ననఁగా 'బహుళంబుగా నగు' అని సవరించిరి.

బహుళం బనుటచేత నీసూత్రము ప్రయోగానుసారముగా వర్తిల్లును. -పురుటియాలు- పురుడించు- -పగుల్చి (ఉ.450), పయిసందర్భమును బట్టి యిది బహుళ మనుట యుక్తము. (వ్యా.సం.స.1610) అందుకని యిట బహుళ మనిరి. ఇత్వమునకు యతిస్థలఘటితప్రాచీనప్రయోగము లభింపలే దని యీవిధిని దొలఁగింపకుండుట యుచితమే.

పురుటియాలు, పురుటిల్లు అని ప్రకృతసూత్రవిరుద్ధము లనుట యసమంజసము. పురుడు- పురుటియొక్క- యనుచో నౌపవిభక్తిక మగుటివర్ణ పరకత్వమున 'టితివర్ణంబులు పరంబు లగునపు' (అచ్చ.36) డనుసూత్రముచే రావలసినయిత్వ మచ్చో సూరి 'కొండొకచో నుత్వంబున కిత్వంబు చూపట్టెడు- నెత్తుటికి' నని చెప్పుట కనుగుణముగా నట్టిదిగా నెన్నఁదగును. నుదుటికి ననుదానివి సూరియె సూత్రాంధ్రమునఁ జూపె. కాఁగా నివి యే సూత్రమునకు విరుద్ధము లనఁగలము?

పురుడించు పగుల్చి యన్న విటఁ జూపఁదగినవె. కాని వీనికై 'బహుళ' మనవలెనా? 'మగిడి-మగుడి' యనుతీరుగా వైభాషికస్థితి ప్రచురముగాఁ గలదా? ఇట్టికొన్నిచిత్క-స్థలములకు 'అగు' అనుట విరుద్ధము గా దని పై చోటిసూరివివరణమె నిరూపించును. సూరిలక్షణము సూక్తమె. వీ రై నఁ 'దఱు' చనుట కొంతవఱ కుచిత మనవచ్చు.

చకారమును-పత్వమును :

బా.ల.క్రి.86సూత్రము నట్ల గ్రహించిరి. (ఉ.90) 'ప్రేరణేంచుక్కు- పరం బగునపుడు పకారంబు చకారంబున కగు'(87) ననుసూరిసూత్రమును

'ప్రేరణేంచుక్కు పరం బగునపుడు చకారంబునకు పకారం బగు' (ఉ.89) నని మార్చిరి. '-పకారం' బనుచో వీరు సరళాదేశాదులు చేయకుంట స్పష్టతకై యనింద్యగ్రామ్యముగాఁ (ఉ.సం.24) గావచ్చును. అది యవసరము గాదు. సూరి 'పకారంబు చకారంబున కగు' ననుటలో నేమి యపసిద్ధాంత మున్న దని వీరు తిరుగవేసిరో స్పష్టము గాదు. అనవరము.

'బహూళ మనుటచేత మెచ్చించిన యాజగజెట్టి (ఉద్యో.3.175)-ద్విత్వస్థలములందు విభాషను పత్వ మగును. మెప్పించు అని కోశములందుఁ గలదు గాని యట్టిపత్వమునకు యతిప్రాసాదిస్థలగతప్రయోగము లభింపలేదు' (ఉ.410)

బహూళ మనుటచే ననిరి గాని బహూళ మని యెవ రనిరి? సూరి యనలేదు. వీరు ననలేదు.

'ద్విత్వస్థలములలో విభాష' యని సామాన్యముగఁ జెప్పిరి. సూరి మెచ్చునకు మాత్రమె విభాష యనెను. (మెప్పించు గానరా దనుచునే (వ్యా.సం.స.1615) వీరు విభాష యనుట విశేషమె.) వీరియీయవవరణము సరి గా దని పైవివరణమె స్పష్టము చేయును. 'హెచ్చు హెచ్చించు ఇత్యాదులందు పత్వము లేనేలేదు. ఇచ్చు-ఇప్పించు, తెచ్చు-తెప్పించు ఇత్యాదులందు నిత్యము. వచ్చు-రప్పించు- -విశేషరూపాభావపక్షమున నిత్యమె. (ఉ.411) ఇట్టియెడల ద్విత్వమునకు సామాన్యముగా విభాష యను టెట్లు? నిత్యాదులుదానికి వ్యవస్థ చేసికొనవలెనా? వీరివివరణము సరి గాదు. 'మెచ్చునకు విభాష' యనుసూరిమత ముచితము.

రప్పించు-ఇత్యాదులలోనిపత్వమున కీసూత్రముతో సంబంధము లేదు. ఇంచుక్పుక్పుగాగమంబు (క్రి.80)లను సూత్రముచేతనే (వచ్చు-రప్పు) యది సాధింపఁబడును. వాని నిటఁ జూపుట యనవసరము. (బహూళ మనఁదలంచిన నది యనవసరము.)

సూరిలక్షణము సూక్తము.

ప-వ :

బాల.క్రి.88,89సూత్రము లట్ల గ్రహించిరి. (ఉ.91,92)

"కవిత్రయాదీతరకవిప్రయోగంబులందుఁ గొన్నియెడల నుజ్యంతా దులు పరంబు లగునపుడు పత్వము విభాష నగు (ఉ.412) తత్స28.సూత్ర మునవలెఁ గవిత్రయాదీతరప్రయోగములనుద్దేశించి సూత్రమునందే "ప్రాయి క"పదము చేర్చి సూరిసూత్రమును సవరింపకుండుట గమనార్హము. కవిత్ర యాదీతరప్రయోగముల నైనను "విభాష" యనుటకంటెఁ గొన్నియెడలతే" దనుటయుఁ బ్రయోగానుగుణమె.[ప్రౌఢ.క్రి.16] పై వివరణమున "నుజ్యం తాదు" లనుట ప్రమాదము. నుజ్యంతాదులు ధాతువునకుఁ బర మగుట య సంభవము. నుజ్యాదు లని వీరియభిప్రాయము గుర్తింపఁదగు. "తీర్చుము" అనియుఁ జూపిరి.కావున నుజ్యాదులని ప్రత్యేకముగాఁ జెప్పుట యవసరమా?

విడువన్ :

ఇట విడువన్- ఒలువన్ మొద లగునవి వ్యావహారికము లనిరి. [ఉ.411] అన నివి కావ్యప్రయోగయోగ్యములు గావు. గ్రామ్యములు విడు పన్ విడుపక అనురీతిని ఉండవలె నని వీరినిర్ణయము.[వ్యా.సం.స.1620]

కాని యిట్టిపత్వమునకు వత్వమునకువలె మహాకవిప్రయోగప్రమా ణ మేదియుఁ జూపలేదు. [ఉ.412] లక్షణముచే పత్వము రావలెను. కాని యోగపదకారమునకు వకార మగుటయె యిటఁ బేర్కొనఁదగు. సూరి బా.ల.సం.లో వపవ్యత్యయంబు క్వాచిత్కంబుగం గలదు[4-14]అనె.అట్టి లక్షణ మిట వీ రేల జెప్పవలసినది.

'అడ్రుచు అనుచోఁ బ్రేరణార్థము లేమి అదురు అనుధాతువును లేమి అడ్రుచు అనుచో చువర్ణము ధాత్వవయవమె' (వ్యా.సం.స 1582,1621 ఇది నవి రామ. సూ.ప్ర.కి.20)

గర్జింపుచున్ :

'కవిత్రయాదీతరప్రయోగములందు వర్తమానార్థకచువర్ణకాంతకత్వమునందును నాగమచకారమునకు పత్వము విభాషగ నగును' (ఉ.93) సూరి యీయంశమును జెప్పలేదు. 'పకారంబు కొన్నియెడల శత్రర్థక చువర్ణకంబునకుం గానంబడియెడి' (ప్రౌఢ.క్రి.17) అనులక్షణమున కిది వివరణ మనఁదగు. 'విభాష' యనుటకంటెఁ బ్రౌఢ.పేర్కొన్నట్లు 'కొన్ని యెడలఁ గానంబడియెడి' ననుట ప్రయోగానుగుణముగాఁ దోఁచు.

నుతింపుచున్నాఁ డనురీతిరూపములు నేఁ డసాధువు లనరాదు. (వ్యా.సం.స.1612) అని పేర్కొన్నవీ రిట నట్టి దుదాహరింపకుండుటను బట్టి సాధించునుద్దేశ్యము లే దనిపించు కావున చువర్ణకము శత్రర్థ మనరా దనుతలఁపుతో వర్తమానార్థక మని యందురు. శత్రర్థ మనఁదగు. (చూ.క్రి.43)

నిజక్రీడల్ పచారింపుచో రామా.6.144 అనురీతి నితరస్థలమున కిది గానవచ్చు.

ఆకర్ణింపుదురు :

'అగమచకారంబునకు నెఱసున్నమీఁదిదానికి డుక్కు పరంబగు నపుడు పకారంబు విభాష నగు' (90). అనుసూరి సూత్రమును క్రి.108లోఁ గలిపి విస్తరించి చెప్పిరి.

'తద్ధర్మాద్యర్థకము నుభయప్రార్థనాద్యర్థకము నగుచున్నచోఁ గూడ నాగమతద్భిన్నచువర్ణములు రెండును తువర్ణముగా మాఱును.--- బూర్ణముమీఁదిచుదు వైకల్పికముగా పుదు అనునదియు నగును' (ఉ.94)

'పూర్ణముమీఁదిచుదు' అనువీరిసూత్రమునందలి చివరిభాగము సూరి పైసూత్రమునకు సంబంధించినది.

ఆదేశముగాఁ జెప్పిన 'పుదు'లో 'ఉదు' అనుభాగము ముందఱి 'చుదు' అనుదానిలో నున్నదే. దానినే మఱల నాదేశింప నేల? మార్పుచకారముపకార మగుటయే. అదె విధింపఁదగును. అట్లు చెప్పినసూరిలక్షణమున నపసిద్ధాంత మున్న దనుట యెట్లు?

సూరి 'నెఱసున్నమీఁదిదాని' కనఁగా వీరు 'పూర్ణముమీఁది' అనిరి. భేదము లేదు గదా.

దీనికి ముందు వీరు 'ఆగమతద్భిన్నము లయినచువర్ణములు రెండును' గ్రహించిరి. "ఇట్టియెడల-- బూర్ణముమీఁదిచుదు" అనఁగా నా చువర్ణ మాగమ మయినఁ గావచ్చును, లేదా తద్భిన్న మయినఁ గావచ్చును. సూరి 'యాగమచకారమును మాత్రమ పేర్కొన వీరు తద్భిన్నమును గూడఁ జెప్పుట విశేష మనవలె. ఆగమేతర మగుచకారమునకుఁ బత్వ మగుటను వీ రుదాహరింపలేదు. కాంచులో చకార మాగమేతరము. వీరి లక్షణముచే కాంపుదురు అని కావలె. అట్టివి లేవు. ఇట్లే తలంతురు [తలంచుదురు] సయింతుము (సయించుదుము) ఇత్యాదిగా నాగమేతర మగుచకారముపైఁ బత్వము లేదు. ఇట్లె మంపుదు రిత్యాదుల వీరిలక్షణ మతివ్యాప్త మవుచున్నది.

సూరిలక్షణమె సూక్తము.

మిగిలినవీరిసూత్రభాగము బాల108సూత్రముకదఁ జూతము.

ఈ :

బాల.క్రి.91సూత్రము నట్ల గ్రహించిరి. (ఉ.95) ఇచ్చునకు సర్వంబున కీ యగు(92)ననుసూరిలక్షణమును వీరు 'ముత్తు పరం బగునపుడు ఇచ్చు అనుదానికి ఈ అనునది సర్వాదేశ మగును. జీత్తు పర మగునపుడు ఈయ ఇయ్య అనునాదేశము లగును' [ఉ.96] అని వివరణాత్మకముగఁ జెప్పిరి.

"ముత్తు పరం బగునపు" డనునది ప్రకరణసిద్ధ మగుటచే సూరి య ట్లీసూత్రమునందుఁ జెప్పమివలన నెట్టియపసిద్ధాంతమున కవకాశము లేదు. 'తేతేరులు తెచ్చున కగు' (ఉ.97) అనుతరువాతిసూత్రమున వీరును నీదళ ము నుజ్జగించినను నపసిద్ధాంతము లేదు గదా. ముత్తు పరం బగునపు డన్న ది దీనికి బూర్వసూత్రమున నున్నది. కాఁగా నీవజ్ఝలవారిసూత్రమున 'ముత్తు పరం బగునపు' డన్నది వివరణమే కాని విశేషము గాదు.సూత్రమున నేల?

'ఇచ్చునకు'- 'ఇచ్చు అనుదానికి' అనుటయు నిట్లే(పడునకు.85,86 చెడునకు ఉ.84)

"ఇచ్చునకు సర్వంబున కగు" ననుటచేతనె సర్వమున 'కాదేశ' మగుట స్పష్టము. వీరు మఱల "నాదేశ" మనుటయు స్పష్టతకె.కాఁగా వీరి సూత్రమున మొదటిభాగము సూరిసూత్రమునకు సంగ్రహవ్యాఖ్య.

పిదప వీరు "ఈయ-ఇయ్య" యనునవి రెండు నాదేశములుగాఁ జెప్పిరి. కాని "ఇయ్య" యన్నది ప్రత్యేకముగాఁ జెప్ప నవసరము లేదు. వీని నూయేలాదులలోఁ జేర్పఁగా (ఉయ్యేల)ఇయ్యయనురూప మేర్పడును. [నోవు- నొవ్వు వీ రీమార్గముననే సాధించిరి [ఉ.411]గాని నోవుతోపాటు నొవ్వు అనునాదేశమును వేఱుగా విధింపలేదు గదా. ఇట నేల? కాఁగా "ఇయ్య" యనునది యాదేశించుట యనవసరము.

ఇఁక "ఈయ" యనునది.ఒకానొకచో "ఈయ" యనునాదేశమును గల దని సూరి వివరించెను. దానిని వీరు సూత్రముననె చెప్పిరి. కాక "జీత్తు పరం బగునపు" డనునది "ఒకానొకచో" ననుసూరివాక్యమునకు వివ రణ మనఁదగినను స్పష్టతర మైయున్నది. సూరివివరణమున నింత స్పష్టత లే దన్నను నపసిద్ధాంతము మాత్రము లేదు.

సూరి "యొకానొకచోఁ గానంబడియెడి" నని వివరించుటచే నిట్టిస్థితి ప్రచురము గా దనునభిప్రాయము వ్యక్త మగుచున్నది. కాని వీరు "ఈయ

ఇయ్యి అనునాదేశములు నగు" ననుటలో నట్టియర్థమున కవకాశ మీయ లేదు.

మొత్తముపై నిట సూరిలక్షణమునం దెట్టియపసిద్ధాంతమును లేమి గ్రాహ్యము.

ఈవుత :

"ఈవుతన్ అనురూపముసూ.రా.నిఘంటువున నుదాహరింపఁబడెను. ఇందలివత్వము నిరాధారము. దీనిని నిర్వహించుమహాకవిప్రయోగము లేదు." (ఉ.415) సం.లో ప్రాసాదిఘటితమహాకవిప్రయోగము లభింపలే (వ్యా.సం.స.1635) దని ప్రాసేతరస్థలముల నుంట సూచించి రనవచ్చును.

అయి లీవుత [హరి.పూ.1.3]- అనయంబు నీవుతన్ [పాండు-1-6] అప్పసచివాగ్రణి కీవుత మీప్సితార్థముల్ (రాజ.1.5) విశేషవరంబు లీవుతన్ [భోజ-1.3] ఇట నెల్ల 'నిచ్చుత' అని దిద్దఁజూచుటకంటె నీరూపమును గుర్తించు టొప్పును గదా.

ఇట వత్వ మయిన దనుటకు నిచ్చో వత్వమును జెప్పులక్షణము లేదు. కావున నీవ్రజము సుఖ ముండుఁ గావుత [హర.3.47] రణవీరులు గావుట నీ వెఱుంగవె [ఆది.8.286] భద్రసంపాదిని గావు టచ్చెరువె [శల్య.1.1-275) అనుతీరుగా నిట 'లాతిచో సహితము కాదేశాదు' [క్రి.102] లనులక్షణముచే ఇచ్చునకు ఈవు ఆదేశ మైన దని గ్రహింపఁ దగును.

నేతురం :

బాల.క్రి.93నుండి 96సూత్రము లట్ల గ్రహించిరి.(ఉ.97నుండి100)

నేరుచునకు లిఙ్లాట్టులు ముత్తుం బరంబు లగునపుడు రుచులకు లోపంబు బహుళంబుగా నగు (97) ననుసూరిసూత్రమున 'నేరుచునకు

లాట్టునందును భూతార్థకరూపములందును ఉవర్ణము బహుళముగా లోపిం చును. ముత్తు పరంబగునపుడు దీనితుదిచువర్ణము వైకల్పికముగా లోపించును' (ఉ.101) అని పేర్కొనిరి.

"సూరి భూతార్థములలో లిట్టునందు మాత్రమె ఉలోపము బహుళ మని సూత్రించెను, ఆపక్షమున నీక్రిందిభూతార్థకరూపములు సాధ్యములు కానేరవు. నేచినయట్లు (మౌసల.1.215) నేచియు నేరకుండియును (దశ.3. 140) (ఉ.416) ఇందుకయియే సూత్రము నింతగా మార్చిరా? సూరి సూత్రమందలిబహుళపద మీరూపములను సాధింపఁగలదు గదా. పై చిట్లు సవరించినను బహుళపద మవసరమ యైనది. 'బహుళగ్రహణముచేత నేచు కొనంగలరు [వరా.12.77] మున్నగునవి సాధ్యము లనిరి. వానితోపాటు నేచిన, నేచి యనురీతివి గుర్తింపరాదా? లిట్టుకు భిన్న మయినభూతార్థముల యందు నిట్టిది క్వాచిత్కముగాఁ గల దని బహుళపదముచే సాధించునప కాళ ముండఁగా నివి సూరిలక్షణముచే సాధ్యములు గా వనుట యెట్లు? నేచుకొను అనురీతివి వీరిలక్షణముచే సాధ్యములు గాకుండఁబోలేదే. ఇట్టి ప్రయోజనము నుద్దేశింపనిచో [వీరు చులోపము వైకల్పిక మన్నట్లు సూరియు] వైకల్పిక మనక బహుళ మనుట యేల?

బహుళగ్రహణముచే నేచుకొను మున్నగురూపములు గల్గు నని సూరియాశయము కాఁబోలును. కాని యట్టియెడల ఉవర్ణలోపము భారతాది ప్రాచీనగ్రంథములలోఁ గానరాదు' [వ్యా.సం.స.1642] అనుటచేయుభి ప్రాయము ననుసరించియే భారతాదిప్రాచీనగ్రంథములందుఁ గ్వాచిత్కముగా నున్న నేచిన ఇత్యాదులు గల్గు ననుటయే బహుళపదప్రయోజన మని సూరి యాశయ మనరాదా? (వానితోపాటే నేచుకొను) లిట్టు క్త్వవర్థములందు నుపలక్షణ మనుకొను [వ్యా.సం.స.1642] ఏల?

వీరిసూత్రముత్తరార్థమున 'తుదినున్నచువర్ణ' మనుటచేఁ దుది

శబ్దము స్పష్టతకే, నేరుచున నున్న చువర్ణ మొక్కటె. అది చివర యున్నది. [నడిమిరువర్ణ మనన్లైె] సూరి 'రుచుల'కనుటలో [నెట్టివిశే ణములేక] నవసిద్ధాంతము లేదు,

వేఱుచేసి చెప్పుటవలన చులోపము "వైకల్పిక" మైనది వీరిసూ[మున. అందు విశేషము లేదు.

కాఁగా వరుులవారియీలక్షణము సూరిసూత్రమునకు సంగ్రహ వ్యాఖ్యయె. సూరిలక్షణము లక్ష్యసంగ్రాహక మగుచునె లాఘవముతో సూక్తము.

పొద-పద

"పోవునకు దుజ్మత్తులు ముజ్జుం బరంబు లగునపుడు వులోపంబు పొదపదలును విభాష నగు (98) ననుసూరిలక్షణమును "పోవునకు దుజ్మ త్తులు పరంబు లగునపుడు వులోపంబు విభాష నగు" (ఉ.102)అనిచెప్పిరి అనఁగా సూరి చెప్పిన"ముజ్జు పరం బగునపుడు పొదపదలు విభాష నగు' నన్నయంశమును దొలఁగించిరి. అది సరి గా దని వారివచనములనుండియే గ్రహింతము.

"పొమ్ము-పొదము- పదము మున్నగువానిలోనిము[ప్రత్యయము మధ్యమపురుషైకవచనసంబంధి(ఉ.372)పదము పొదము అనునివి మధ్యమ షైకవచనములు. పదఁడు పొదఁడు అనునవి మధ్యమపురుషబహు వచనాంతములు. యుష్మత్కర్తృకములు. (వ్యా.సం.స.1644)

ముడుజ్జులు మధ్యమపురుషప్రత్యయములె. పొదము- పదము పొదఁడు పదఁడు-అనుచో నున్నవి మధ్యమముడుజ్జు లనియె సూరి పేర్కొ నె. ముజ్జు పరం బగునపుడు [పొద పద లగు] అనుట యుక్తమే కదా.

"ఈమధ్యమపురుషరూపములందును వచనద్వయమునందును దుక్కు నే అర్థ్వమును పోవుధాతువునకు వెలయుచున్నవి" (ఉ.372]

ఈదుక్కాను, నత్వము నెట్లు వెలయుచున్నవో వివరించిరి గాదే. మధ్యమపురుషజ్ఞ అని వీరే యంగీకరించిరి గదా. మధ్యమపురుషలకు ముడుజ్ఞ లగుట లూట్టునందు. లూట్టులో దుగాగమమును సూరి చెప్పలేదు. వీ రేవి జెప్పిరా? ఉభయప్రార్థమున దుగాగమము చెప్పకయె సూరి యత్వము చెప్పు టె ట్లని అట మాత్రమె వీరు దుగాగమము విధించిరి. (ఉ.371)మఱి యీమధ్యమపురుషలో దుగాగమము గానియత్వము గాని లక్షణముచే విధిం పఁబడకయె యెట్లు వెలసినవి. దుగాగ మయి దాని కత్వ మయిన 'ద' వర్ణ మగును. 'పొద- పద' అనుచో 'ద' యనున దిట్లు సూరి పైసూత్రమున విధించె. అది యగుచున్న దని యంగీకరింతురు గాని యగుటను జెప్పిన సూరిలక్షణమును దిరస్కరింతు రేమి?

ఈకార్యము 'పోవుధాతువునకు వెలయుచున్న'దనిరి.సూ॥యీసూత్ర మున పోవునకే విధించెను. అందుఁ ద ప్పేమి?

దుగాగమము నత్వమును బేర్కొనిరి గాని వీ రుదాహరించిన పొద, పద, యనువానిలో నంతమాత్రమె యైనదా? అయిన పోవుదము,పోవుదఁడు అనియు కావలె. కాని వీరు పొదఁడు, పదము అనురీతిని జూపిరే. అనఁగా వీరు వివరింపకున్నను దుగాగమము దాని కత్వముతోపాటు, వులోపము ఇది వీరిప్రస్తుత(602)సూత్రముచే సిద్ధించును వికల్పముగా. కాని పోవుదఁ దనురీతివిలేమి నీయెడ లోపము నిత్యముగా వేఱ విధించుకొనుటయో విభా షకు వ్యవస్థ చేయుటయో యవసరము. (పోదము- ఓత్వమునకు హ్రస్వ మొకసారి (పొదము) అత్వ మొకసారి (పదము) అగు నని చెప్పవలదా? లేనిచోఁ దిక్కనాదులప్రయోగములె విరుద్ధము లగు. ఇ ట్లిన్నికార్యములు విధించుటకంటె, పొద, పద అనునవి యాదేశించినసూరిలక్షణ మెంతయు సముచిత మనుటలో సందేహమె యక్కఱ లేదు.

'పొదము అనునుభయకర్తృకరూపమునకు సంక్షేపరూప మనుభ్రాంతి నొదవించుచున్న'- [వ్యా.సం.స.1402] దనిరి.ఇది భ్రాంతియే కావున సం. లోవలె నిటఁ గూడ నివి మధ్యమపురుషక్రియలే యని నిరూపించిరి. పొద

పొద మనికిన్ పదపదఁ డంచు అనురీతి నామ్రేడితపరకతలో లోపమును బట్టియు నివి మధ్యమముకు జ్ఞులే [వ్యా.సం.స.1403] యని నిర్ణయించు టుచితముగా నున్నది. సూరిప్రక్రియ యెల్ల నొప్పికొనుచునే దానిం దొలఁగింప నేల?

'మఱి కొన్ని యాచ్ఛికధాతువులకును బహుత్వమున నివి ప్రయోగ దృష్టము లగుచున్నవి --వెదకుదండు చూతండు. [ఉ.372] ఇవి సూరిగాని ప్రౌఢవ్యాకర్త గాని చూచుకొనలే దఁట [ఉ.372] అవుఁ గాక చూచుకొనని యవి సాధింపకపోవుటయు దొసఁగె. చూచినవి సాధించుటయు దొసఁగె యగునా? పోవున కేకత్వమునను గలదు. భేదము వీరే స్పష్టము చేసిరే. వెదకుదండు చూతండు అనురీతి నరు దగునొండురెండురూపములు సూరి ప్రౌఢ.సాధింపలే దన్న వీరు ప్రచురములై భారతాదిప్రాచీనమహాకావ్యము లందె ప్రయుక్తమైయున్న పోదము పదఁ డనురీతివి సాధించిరా?

ఇంక మిక్కిలియరు దగు వెదకుదండు చూతండు అనురీతివానిని, ప్రచురము లగు పోదము,పదఁడు అనురీతివానిని సమానముగాఁ జెప్పు టుచితమా?

ఏ మైన వసులవారిపై వివరణమునుబట్టి యీసూరిప్రక్రియ యుక్తమె. అయిన వీ రేల గ్రహింపరు?

పోదము- పదము అనువానిని పోవుము పొమ్ము అనువానికిఁ బర్యాయముగ నుదాహరించుట సరి గాదు--- అందలిఅత్వమహిమచే నస్మదర్థ సాహిత్యము వ్యక్త మగుటమాత్రమె విశేషము. [వ్యా.సం.స.1644) నీవు పోదము -- నీవు వెళ్లుము- -నేనును వచ్చెదను. [ఉ.372]ఇ ట్లర్థమున భేదము గల దసరి.పోదపద అనువానిలో నస్మదర్థసాహిత్యమును గల దని క్రియా.37సూత్రమున వివరింపఁబడుటచే నిందు పోదపదలయాదేశము మఱి లఁ జెప్పలేదు' [ఉ.417] మఱలఁ జెప్పుట యేమి? ఇంతకు ముం దీయాదేశము నొకసారి చెప్పిరా? అస్మదర్థసాహిత్య మర్థమునుగూర్చి చెప్పితి మని

(వివరణమున) వారె పేర్కొనిరి. అర్థమును వివరించుట యారూపములు సాధింప నక్కఱ లే దనుటకుఁ గారణ మె ట్లగునో తెలియకున్నది.

కాఁగాఁ బొదపదాదేశమును వీరు చెప్పక విడుచుట యసంగత మని వారివివరణమె నిరూపించుచున్నది.

ఇంక నర్థభేదమను బ్రస్తావించుటయే వీరు ప్రధానముగా నుద్దేశించి నట్లు వీరివిమర్శనమున గుర్తింపవచ్చును. ఏ మైన నివి మధ్యమపురుష క్రియ లనుట వారును నిశ్చయించిరి. అర్థవిశేష మున్న దానిని విశేషముగాఁ గలిపి చెప్పుట యొప్పును గాని యసలు శబ్దమె సాధింపక విడుచుట యెట్లు- అపు డర్థభేదము లక్షణబద్ధ మయిన ట్లగునా?

దకారమహిమచేతను, (ఉ.372) అత్వమహిమచేతను (వ్యా. సం.స.1644) నస్మదర్థసాహిత్యము వ్యక్త మగు ననిరి. వీరు పేర్కొన్న క్రియనె లక్షణబద్ధము చేయకుండ దేనిచే నైన వ్యక్త మగుట యెట్లు? వివరణముచే గ్రహింపవచ్చు. అపు డత్వమో దత్వమో కారణముగాఁ జెప్ప నేల? అది సూత్రసిద్ధ మయినట్లుగా.

ఈవివరణమున వఝులవారు పేర్కొన్న ట్లర్థమున నీషద్భేదము గుర్తింపవలసియే యున్నది వీ రన్నట్లు 'పొదము- నీవు వెళ్లుము -నీవెంట నేను వచ్చెదను' [వ్యా.సం.స.1403] అనియె కాక నావెంట నీవు ర మ్మనియు నర్థము గల దేమో యనిపించు [లోకవ్యవహారమున నిట్లు గానరాదు.] అది గాను మచ్చోటను వే పొద ప్రాజాపత్యలోకమున కనవుడు [అను.4.72] అనుచోఁ బ్రాజాపత్యలోకము సందిత్తును రమ్మ ని యింద్రునియభిప్రాయము. రావిపాల నిచ్చెద ర [అను.4.70] మ్మనుచోఁ బూర్వ మిట్లే కదా. ఏ మైన వఝులవారు పేర్కొన్న యస్మ దర్థసాహిత్యము గల దని యంగీకరింపవలసినదే.

సూరి యైన 'పొవము- పదము -ఇట నర్థవిశేష'మనురీతిగనో యె
ట్లనుచు దీనిం బ్రస్తావించిన బా గుండెడి దనిపించు.

కాని సూరి "మే మడిగినయర్థం బిక్కడన మఱచి పొమ్ము.
ఒయలనుబ్బకుము పొద మని వానిం బుచ్చి పింగళకుండు ఖిన్నుం డయి'
-[సీ.పం.90పుట] అను పొవము- పొమ్ము అనునర్థముననే ప్రయోగిం
చెను. నేవకుండు పోయెను గాని పొద మన్న పింగళకుం డటనే యుండె.

అయి :

బాల.క్రి.99,100సూత్రము లట్ల గ్రహించిరి. [ఉ.103,104]

"కడద్రావాల కనుటచేత అగుధాతుగకారమునకే యకార మయ్యె నని
వచ్చును గాని యీపక్షమున అవితిని మున్నగునవిష్టరూపములు దుర్వా
రము లగును. కాన అచ్చి69.చొప్పున వకారము చేసి దానికి యకారము
చేయనగును" [ఉ.416] ఈవివరణ ముచితము గాదు. "అగు"లో గకార
మునకే యకార మగు నన్న నందలిగకారమునకు వకారము వచ్చి 'అవు'
అని యైనపక్షమున వకారమున కీసూత్రముచే యకారము రాదు గాన నది
యట్లే యుండి అవితిని అనురీతిని ననివార్యముగ నేర్పడు నని వీరి
నిశ్చయము,

అట్లే చేయుదము. వీరిసూత్రము ననుసరించి యైనను గవలు పర
స్పరము మాఱుట విభాషయే కదా. అవియెను అని కావలె నని గకారము
నకు వకారము చేసి వకారమునకు యకారము చేసిన- విభాష యగువకా
రము రానిపక్షమున గకార మట్లు యుండును గదా. గకారమునకు యకా
రము వచ్చుటెట్లు? వీరివివరణముచే "అవితిని" అనురీతిరూపములు
వారింపబడినవి. కాని దానివలన అగితిని, అగెను అనురీతివి దుర్వారములె
యైనవి. కాన వీరియీవ్యాఖ్య యసంగతము.

సం.లో అగుధాతువుయొక్కయు, నందలిగకారమునకు వకారా

దేశము గల్గినఅవుధాతువుయొక్కయు (వ్యా.సం.ప.1645) గకారవకారములు రెంటికి యకార మగు ననిరి. పై వ్యాఖ్యకంటె నిది కొంతనయము.

అయ్యు "అయి" అనురీతిరూపములు సాధించుటకు ముందు అగు గకారమునకు వకారాదేశము చేయుగౌరవమున కేల పాల్పడవలె? (వ్యా. సం.ప.1758) అని సందేహము.

ఇంక వీరు యకారమునకు గకారవకారములకు పొల్లులకె చేయుటయు నుచితము గాదు. 'అగు + ఇ-అయ్ + -ఉ + ఇ-అయి, పోవు + ఉ + ఇ. పోయి- (వ్యా.సం.ప.1645) "తుదియక్షరంబునకు" కని యట వివరించుచునే పొల్లునకు మాత్రమె చేయుట విశేషము. సూత్రమున "కచట ద్రవాలకు" అనఁగాఁ బొల్లును మాత్రమె గ్రహింను టెట్లు? 79సూత్రమునఁ 'గడద్రవాలు లోపించు' అనఁగా అడఁగు అడఁచు అనురీతిగా కచ ద్రవాలు 'గు' లోపింపలేదా? ఉత్వము మిగిలినదా? ఇట్లే 105సూ. అట్లే యిచ్చుటఁ గడద్రవాల కనఁగా అగు, పోవు అనుచోట్ల నున్న 'గువు' అను వర్ణములకు మొత్తమునకే యకార మగును. కడద్రవాల కనుప్రత్యేకనిర్దేశము ననే యకార మేకాల్లయ్యు నంత్యవర్ణమునకుఁ గాక 'గువు'లు మొత్తమున కగుట సిద్ధించుచున్నది. కావున వీనిప్రక్రియ అగు + ఇ-అయ్ + ఇ-అయి, పోవు + ఇ, పోయ్ + ఇ- పోయి- అని చూపుట లక్షణానుగుణము.

'అయెసు- అయ్యేసు. అచ్చు.36చొప్పున ద్విత్వమును సమా.76 చొప్పున హ్రస్వమును గల్గెను (ఉ.418) సూరిమార్గ మిదే. కాని వీ రాసూరి లక్షణమును మార్చి పదద్వయసంధిలోనె హ్రస్వము చెప్పుకొనుటచే (సమా. 76)నిటఁ బదద్వయసంధి లేదు గాన హ్రస్వము రాక అయ్యేసు అనియె యుండవలె. ఇట్లే నోవు నోవ్వు కావలె. వీ రది గమనించినట్లు లేదు.

పిలుచు :

(ఉ.105)వివరణమున సూరి

బాల.క్రి.101.సూ. నట్ల గ్రహించిరి.

చెప్పినయిత్యాదులనుండి తొలఁగు గెలుచు వెఱచు అనునవి చూపుట యుచితముగా నున్నది.

బాల.క్రి.102సూ. నట్ల గ్రహించిరి. (ఉ.106) "రావించు రప్పించు కావించు మున్నగుచోట్ల నిత్యము. ఇవి క్రియా 80.సూత్రముచేతనె సిద్ధించును" (ఉ.419) అట్టియెడల "లాఁతిచోటులలో" వీనిని ప్రస్తావించుట స్పష్టతకె యైనను నవసరముగాఁ దోఁపదు.

కావున్, కానన్ ద్రు.ప్ర. లనుట సూరిమతానుగుణమె. (ఉ.419) [చూ.ద్రుత.]

అయియవులు-ఐఔలు :

'అచ్చికంబులం దయియవులకు వక్రతమంబులు బహుళంబుగానగు' (103) ననుసూరిలక్షణమును 'అచ్చికంబులందు అయి-అవు అనువానికి వరుసగా ఐ ఔ అనువర్ణములు బహుళంబుగా నాదేశము లగును' [ఉ.107] అని చూపిరి.

'అయియవు లనుసూరిగారిసిద్ధద్వంద్వమును, సంహితాయకారమును ప్రామాదికము' (ఉ.419) లనిరి. దీనినిబట్టి సంహితాయకారమే కాక సిద్ధద్వంద్వమును దప్పే యని చెప్పఁదలఁచి రని తోఁచు. కాని సం.లో 'అయియవు లనుద్వంద్వమునందలియకారాగమము సాధువు కా దని తోఁచెడిని' (వ్యా.సం.స.1665) అనుటనుబట్టి సిద్ధద్వంద్వ మగు నని రని గుర్తింపవచ్చు. అచ్చికద్వంద్వ మయిన యకారాగమము సాధువె కదా. అయి,అవు అనునవి యాశబ్దములను బోధించు స్త్రీసమము లగుశబ్దములు.వీనికిఁ దెలుఁగున ద్వంద్వ మగును. (చూ.అదోడుకూడులు.) ఇందు యడాగమము లక్షణానుగుణము. సూరి 'అయియవు' లనుట నిర్దుష్టమె. కాన నది సరి గాదని వీరు 'అయి-అవు అనువానికి' నని చెప్పుట యనవసరము. వివరణ మనఁదగును. సూరి వక్రతమము లన వీరు 'ఐఔ' లనిరి. సూరివచనముల నపసిద్ధాంతము లేదు గదా.

'వరుసగా' ననునదియు వివరణమె. అగున కనుకనులకు (100) చావునోవులు చచ్చునొచ్చుల కగు నిత్యాదిస్థలముల వీరును 'వరుసగా' నన కున్నను నట్లు గాకపోయెనా? ఇదియు వివరణమె.

అయియవులకు (అయి-అవు అనువానికి) అనుచోటిషష్ఠిచేతనె వాని స్థానమున ననునర్థముతో నాదేశ మగుట సిద్ధించును. కావున వీరు 'ఆదేశము' లని పేర్కొనుటయు వివరణమే.

ఇట్లు వరులవారిలక్షణము సూరిసూత్రమునకు సంగ్రహవ్యాఖ్య యగును.

ఐఔలకు అయి-అవు అనునవి యాదేశము లగుటయుఁ గలదు. కైక-కయిక దైవమ్-తద్భవ- (దై - అము- దయియము) దయ్యము యౌవనమ్ తద్భవ-(జౌవనము- జవువనము)జవ్వనముఇ ట్లీ పద్ధతిమిక్కిలి యరు దనఁదగును. (ఉ.420) ఇ ట్లిది యరు దని గు ర్తించిరి గానఁ జిం. వ్యాఖ్యలోవలె నిట ఐఔలకు అయియవులయాదేశమును సూత్రమునఁ జెప్ప కుం టుచితముగా నున్నది. సూత్రమందలిబహుళపద మిట్టిస్థలములను సం గ్రహింప సమర్థమె కదా. దయ్యము జవ్వన మనుచో వీరిప్రక్రియ యుచి తముగాఁ గానరాదు. దైయము, దయియము, (జౌవనము) జవువనము అనురీతిశబ్దములే గానరావు. 'కైక' యనుచో 'కయిక' పూర్వరూప మను టలో నిబ్బంది యేమో విచారింపవలె. ఈయంశము పరిశీలనార్హము.

కలుగు-కల :

కలుగున క ర్త్రర్థంబునందు లట్టు పరం బగునపుడు కల యగు' (104) ననుసూరిసూత్రమును వీరు అ ర్త్రర్థకంబును బ్రా ప్త్యర్థకంబును (సకర్మక)నగు కలుగుధాతువునకు కల యనునాదేశము లట్పరకత్వమున నిత్యముగా నగు' (108) నని చూపిరి.

కల యనునాదేశము, నిత్యముగా ననురీతి వరుసలసూత్రములోని పదములు సూరిసూత్రమునకు వివరణప్రాయములే. ఇంక వీరిసవరణము "ప్రాప్త్యర్థకకలుగునకను" "కల" చెప్పుట.

సూరి అస్త్యర్థకకలుగుధాతువునకు మాత్రమె కల అనునాదేశమును విధించెను. కాఁగా ప్రాప్త్యర్థకకలుగున కీక్రిందిరీతిరూపములు సాధ్యములు కానేరవు. 'ఎఱుకఁ గలరె మగువ లెందు (ఆది.2.34) ఇది వడిఁ గలదు (ఆది.2.34) -- (ఉ.420,వ్యా.సం.స.1655,1659)ఇట సకర్మకత్వమును గుండలీకరణమున నుంచుటంబట్టియు అస్త్యర్థ్యమున సకర్మకమును ప్రాప్త్యర్థమున సకర్మకము నై యుండ సకర్మకమునకు మాత్రమె యవు నని సూరి తలఁచినట్లు వీ రూహించిన ట్లున్నది.

ఎఱుకఁ గలరె యనురీతిప్రయోగములు బాల.సిద్ధములు గావా? "గుబ్బెత మట్టుత మిండత లస్త్యర్థకములె. (ఉ.తద్ధి.58) గుబ్బెత- ప్రశంశార్థ్యము లగు కుచములు కలది (ఉ.309] అనఁగా గుబ్బలు గలిగియున్న ది అనురీతిగా నది 'యస్త్యర్థకమె' కదా. అట్లె ఎఱుకఁ గలరు.ఎఱుక గలిగి యున్నది- అనురీతివిగా నియ్యవి 'యస్త్యర్థకము' లనుట విరుద్ధమా? 'అస్త్యర్థంబున' అనుసూరిలక్షణముచే నీయవి సాధ్యము లగుచున్న వని స్పష్టమె.

'అస్త్యర్థంబున' కనుటచే నుత్పత్త్యాదు లగునర్థములు వారింపఁబడుచున్నవి. పుట్టుట యనునర్థమున నీయాదేశము లేదు గదా. నాకాశ్చర్యము గలుగుచున్నది యనుచో నాకాశ్చర్యము కల దని కాదు. (ఇది యకర్మకమును) పుత్రులు కలుగుచున్నారు. మొ॥ ధనలాభము కలుగుచున్నది.ధనలాభము గల దన్న నీయర్థము గలుగదు.

క్రియా.21.22.సూ.చొప్పున నుదంతము కామింజేసి చు-ఉన్న (ఉన్న-ఏ) అనునవి రావు. క్రియా.20.సూ.చొప్పున ఉన్న లేదు గావున దివి రావు. ప్రేరకత్వమున కలాదేశము నిత్య మగుటంజేసి 'ధనలాభము గలుగుచున్న

ది మున్నగుచోటులందు కలుగుచున్ + ఉన్నది అనురీతిని వర్తమానార్థక చువర్ణకద్వారమున రూపసిద్ధి నరయునది' (ఉ.421)సూరిసూత్రమును సవరించి 'ప్రాప్త్యర్థకము' చేర్చుటవలన నీయర్థము వీరిలక్షణమున నేర్పడినది. (ఇందుకై సూత్రమున బహుళపదమును జేర్పకుంట కొంతనయమె.)

'ధనలాభము కలుగుచున్నది' యనుచో 'కలుగు' ప్రాప్త్యర్థకము. (ధనము ప్రాప్తించుచున్నది.) కావున వీరిమతమున కలాదేశము రావలసియున్నది. అందుకై మార్గాంతరము ద్రొక్కిరి. ఇంక సాధారణముగా లక్షణము ననుసరించి 'ధనలాభము కలదు' అని కావలె. దీనికి ధనలాభము కలుగుచున్నది యనునర్థ మున్నదా? కలదు'అనుచో నది అస్త్యర్థకమె(ధనము) కలుగుచున్నది యనుచో నస్త్యర్థకము కాదు (లభించు) గావున సూరిలక్షణముచే నీయర్థమునఁ గలాదేశము రానేరదు. కాఁగా 'కలుగు' అని యట్లేయుండును. ఇట్లిది యుదంత మయియున్నది గావున లట్పరకత్వమున నున్నానుబంధాదులు కలిగి కలుగుచున్నది యన్నది సాధారణముగనే సూరి లక్షణముచే సిద్ధించుచున్నది.

ప్రాప్త్యర్థకము లని యందుకై వీరు చూపినపెఱుకఁగలరనురీతివి వీరిదే యైనస్థలాంతరవివరణము ననుసరించి యస్త్యర్థకములె యనఁదగి యుండుటంజేసి యవి సూరిలక్షణముచే సిద్ధించుచునేయున్నవి. అందుకై వీరు 'ప్రాప్త్యర్థమును ప్రత్యేకముగఁ బేర్కొనుట కొండొకచో ననర్థకము నని వీరి 'కలుగుచున్నది' రూపసాధనమె నిరూపించుచున్నది. ఇంక నిట సూరి సకర్మకాకర్మకవివక్ష చేయనేలేదు.

"కలఁడు-కలరు (కలవాఁడు-కలాఁడు- కల్ఁడు.కలవారు- కలారు- కలరు) "[ఉ.420] ఇది యీశబ్దములచరిత్రను నిరూపించుట గావచ్చు. [కలదు-కలవు అనుచో నిట్టియూహ కవకాశము గానరాదు.] శాస్త్రమునందు కలుగు + డుఌ్ - కల్ఁడు కలుగు + రు. అని వీరిలక్షణము ననుసరించియుఁ ప్రక్రియ స్పష్టము. ధాతుజవిశేషణము లయినపుడు కలవాఁడు కలవారు

కలఁడు కలరు. అన్నవి క్రియాపదములుగా మాత్రమె శాస్త్రసిద్ధము లగును.

'ప్రాప్త్యర్థకత్వమందు -కలవు- కలను -కలము'-అనునవి ప్రాచీన భాషలో "లే" [ఉ.420] వవి వీరినిశ్చయము. అందులకే యట్టివి నన్నయ భారతమందె యున్నను నవి "-సంస్కర్తలు ప్రక్షిప్తములను జేసిరి. కానీ యాయాచోటులందు కలదు అనుసాధురూపమె కవిప్రయుక్తము. (ఉ.421) కలదు సాధురూప మన- కలవు, కలను కలము అసాధువులా? లక్షణము సాధించుచున్నను నసాధువు లగుట వింత. ప్రాచీను లిట్లు ప్రయోగింపలేదు గాన వారిమతమున నివి యసాధువులా?

బీరము గల వేని- (అర.1.609) బీరము గల దేని అనునదే కవి ప్రయుక్తపాఠము. నేరుపుగల ననుచు [హరి.పూ.5.247] ఇచట నేరుపు గల దనుచు అనునదే కవిప్రయుక్తము [ఉ.421] ఇట్లు కవిప్రయోగము లను దిద్దుచు నట్టివిప్రాచీనభాషలో లే వన్న విశ్వసించు టెట్లు? [వ్యా. సం.స.1657] నిరాధారముగా నిట్టి వెల్లఁ బ్రక్షిప్తము లను టొప్పదు. ఎఱుకఁగలరు సాధువే. ఎఱుకఁ గలను సాధువు గాదు ప్రాచీనులమతమున.

వీ రిట్లే ప్రాప్త్యర్థమున వ్యతిరేకమునందు 'లేవు లేను- లేము. లేవడి అనురూపములు లేవు" [ఉ.422] ఇట వడిప్రత్యయము లే దనఁదగును. 'లే' యాదేశము లే దన్న వడి ప్రత్యయపరకత్వ మంగీకృత మై 'కలుగు వడి' యనునవరూప మేర్పడవలసివచ్చును.

అంత ఎఱుక లేనె (అర.1.231) లేనె, లేనిదాననా? ఇట అంత ఎఱుక లేదె అని కవిప్రయుక్తపాఠ మనఁదగును. నిలుపు లేవ (ద్రోణ.5. 326] నిలుపు లేద అనియె కవిప్రయుక్తపాఠ మనఁదగును. [వ్యా.సం.స. 1559] ఈరీతిని గవిప్రయుక్తములు గా వని దిద్దుటచేతనె లేవు లేను లేము అనునవి లేకుండఁబోయిన వనవచ్చు. ఇటఁ గూడ మతిలే రైరి [భీష్మ.1.227]లావులే రైరి [అశ్వ.2.152][ఉ.422,వ్యా.సం.స.1659]

అనురీతివి సాధువులె. ఎఱుకలేను,నిలుపు లేను అనురీతి వసాధువులు ప్రాచీనులమతమున.

ప్రాచీనులు కలవాఁడను– కలాఁడను– కలవాఁడు– కలఁడు॥ మున్నగురీతిని దచ్ఛబ్దవకారవాకారలోపమును బ్రయోగింతురే కాని ప్రాప్త్యర్థక కలుగుధాతుస్థలమున కలాఁడను- కలాను- కలను — ప్రయోగింపరు. (ఉ.411, వ్యా.సం.స.1657] ఇదియుఁ జరిత్రయే యైయుండును. తచ్ఛబ్ద వాకారలోపము వీరును విధింపలే దిట.

నన్నయతచ్ఛబ్దవకారము గూడ లోపింపజేయక పోఁగాఁ దిక్కన తచ్ఛబ్దవకారమును లోపింపఁజేయ నాపిదపఁ దచ్ఛబ్దమే లోపించిన దనిరి. అవుఁ గాక. అ_స్త్యర్థమున నన్నయయే కలఁడు కలరు అని ప్రయోగించె ననిరి గదా. తచ్ఛబ్దవకారమె లోపింపఁజేయని నన్నయయుఁ దచ్ఛబ్దమునకే యిట లోపము చేసెనా? తిక్కనాదు ల_స్త్యర్థమున కలవు- కలను- కలము- ప్రయోగించె ననిరి. (ఉ.421) తచ్ఛబ్దవకారము మాత్రమె లోపింపఁజేయు తిక్కన ఇటఁ దచ్ఛబ్దమునకే కాక (కలాఁడను) డకారాదులకును లోపము చేసెనా? అ_స్త్యర్థవ్యతిరేకమున లేను లేవు లేరు మున్నగునవి ప్రాచీనులచే ధారాళముగాఁ బ్రయోగింపఁబడిన(వ్యా.సం.స.1659) వనిరి. ఇట్టియెడల బ్రా_ప్త్యర్థమందలియట్టిప్రయోగములను గవిప్రయు_క్తములు గా వని వీరు దిద్దుట యేల?

కలఁడు కలరు లేను ఇత్యాదినన్నప్రయోగములనుబట్టియే యిటఁ దచ్ఛబ్దలోపప్రస_క్తి (శబ్దశాస్త్రమున) లే దని నిర్ణయింపవచ్చును. ఇట్లే తిక్కనాదులప్రయోగములందును. ప్రాచీనులయాప్రయోగములంగూర్చి వరుసలవారిసిద్ధాంతమునకుఁ దగినయాధారము లేదు.

మొ_త్తముపై సూరిలక్షణము సూ_క్తము. ప్రా_ప్త్యర్థకమును వీరు వేఱ ప్రస్తావించుట యనవసరము ననర్థకమును.

త్రర్థము-కల :

త్రర్థంబునం గలాదేశంబు విభాష నగు (105) ననుసూరిసూత్రమును వీరు 'తద్ధర్మాద్యర్థకవిశేషణస్థలమునందును నర్థద్వయమునందును కలుగుధాతువునకు కల అనునాదేశము విభాష నగు' (109) అని చూపిరి.

'తద్ధర్మాద్యర్థకవిశేషణస్థలమునందును' అనువీరిసూత్రభాగము 'త్రర్థంబునన్' అనుసూరిసూత్రదళమునకు వివరణమె. (చూ. క్రి.54)

'కలుగున కస్త్యర్థంబునందు అనునర్థము పూర్వసూత్రము ననుసరించి యిట సిద్ధించును. ఇట్లే వీరిసూత్రమునను 'అస్త్యర్థంబును ప్రాప్త్యర్థంబున- నగుకలుగుధాతువునకు అన్నది పూర్వసూత్రమునుండి యన్వయించును. కావున వీరు 'అర్థద్వయమునందు కలుగుధాతువునకు' అని చెప్పుట స్పష్టతకై వివరణముగా ననియె చెప్పవచ్చును.

అర్థద్వయమునందును అనఁగా బూర్వసూత్రమున వీరు చెప్పిన, అస్తి ప్రాప్తి అర్థములు రెండు. అందుఁ బ్రాప్త్యర్థము వేఱ చెప్పనవసరము లే దనియుఁ గొందొకచో ననర్థకము ననియు గుర్తించితిమి. అట్లే యిట 'ధనలాభము కలుగువ్యాపారము' అనురీతిగా నిచ్చోటికలాదేశము లేని రూప మొకపక్షమున (విభాష యనుటచే) నగును. కాని యాయర్థమున 'ధనలాభము గలవ్యాపార' మనియు నుండవలసివచ్చుట యనర్థమె. విభాష కిటఁ గలాదేశ మసలు లే దని వ్యవస్థ చేసికొనవలె. ప్రాప్త్యర్థమును జెప్ప నేల? ఇట్లు నియమింప నేల?

ఇట్లె వీరిసూత్రమున "అనునాదేశము" అన్నదియు స్పష్టతకె. వివరణాత్మకముగా నున్న యీపదములు లేనిసూరిసూత్రమునం దెట్టియప సిద్ధాంతమును లేక సూక్త మైయున్నది.

"ఎడియెడులకు లోపం బిట నిత్యంబు" అనివివరించి సూరి కలవాఁడు కలుగువాఁ డని యుదాహరించె. కాఁగా కలుగుపై [కలాదేశము లేనపుడును] ఎడియెడులకు నిత్యముగా లోపము చెప్పె ననవలె. దీనింగూర్చి

సూరి కలఁగు అనుదానిపైని [న?] నైతము ఎద్యేఁడులు నిల్వ వని వచించుట పొరపాటు. ఏర్పడ జగములుఁ గ్రమ్మఱ గలిగెడునప్పుడు" [అర.4.237] సూరి కలుగుధాతువునకుఁ దద్ధర్మాద్యర్థకత్వమున కలా దేశమును దిక్కన ప్రయోగించె నని చూచుకొనలేదు" [ఉ.421] [వ్యా. సం.స.1658]

ఎడియెడు లనరా దని తలఁచినవా రగుటంజేసి యిట వీరెద్యేడు లని యుందురు. 'సిద్ధద్వంద్వము గాన ఎద్యేడుల కని వచించుట యుక్తము. (వ్యా.సం.స.1658) ఎడియెడు లనుట నిర్దుష్టము (క్రి.54) పై ప్రయోగ ను బట్టి కలుగుపై ఎడిఎడులు లోపింపకుండుట గల దని తలఁచిరి గావునవీరు సూరికి భిన్నముగా 'కలాదేశముమీఁద ఎద్యేడులు నిల్వ' (ఉ.421) వనిరి. అనఁగా నత్యర్థమువను కలిగెడువాఁడు (ఉన్నవాఁడు) అనురూపము గల దా? లోప మయినదే వీరు చూపిరి.[వ్యా.సం.స.1658] పై ప్రయోగ మట్టి దా? దీనిని సూరిలక్షణము సాధింపఁజాల దనుట సరి గాదు.

'లోపం బిట నిత్యం' బనఁగా నత్యర్థమునందే యనుట స్పష్టము. పై ప్రయోగమున నత్యర్థ మున్నదా? జగములు గ్రమ్మఱఁ గలిగెడునప్పు డనఁగా జగములు సంభవించునపుడు అని భవన మర్థము.అత్యర్థముగామిఁ బై సూరివివరణముచే నిట లోపము నిత్యముగా రావలసినయవసర మేమి? క్రి.55 ననుసరించి [బహుళము] విభాషగా నగును. కావున నీప్రయోగము సూరిలక్షణముచే సాధింపఁబడునదే.

ఇంకవీరిసమన్వయమునసె దోషము గమనార్హము.వీరివివరణమును బట్టి కలుగుపై ఎడియెడులు గల వనుదాని కిది లక్ష్య మైనపుడు మాత్రమె లోపము నిత్య మని యుద్దేశ్య మగును. అనఁగా నిటఁ గలాదేశము గల దన్నమాట. జగములు తిరిగి ఏర్పడునప్పు డనునర్థమున "జగములు గల యప్పు" డని యగునా? సూరిమతమున నిటఁ గలాదేశమె లేదు.కలాదేశము గలచోటఁ గదా లోపనిత్యత. కావున వీ రిటఁ గలాదేశము గల దని భావిం

చుట సమంజసము గాదు.

పిదప వీ రిటఁ దిక్కన ప్రాప్త్యర్థమునఁ గలాదేశమును బ్రయోగించుటను సూరి చూచుకొనలే దనుటలోఁ బై యెఱ్ఱయప్రయోగమునఁ బ్రాప్త్యర్థము గల దని తలఁచిరా యనిపించు.(జగములు ప్రాప్తించునపుడు?) ఇట నాయర్థము కుదురకపోవు ట ట్లుంచి దీనివలన వీరు ప్రాప్త్యర్థమునఁ గలాదేశము చెప్పుట కవిప్రయోగవిరుద్ధ మనవలసియుండును. జగములు గలిగెడునప్పు డనునర్థమున జగములు గలుగునప్పు డని యుండదు గదా.

సూరి చూచుకొనలే దన్నతిక్కనప్రయోగమును సం.లో వీ రిట్లు చూపిరి. "ప్రాప్త్యర్థకకలుగుధాతువును నిట్టిత్రర్థకరూపములతోఁ బ్రయోగదృష్టమవుచున్నది. దృఢబుద్ధి గల్గుము (శాంతి.2.253) తిర మైననడవడింగలపరిణతచిత్తుండు (శాంతి.5.189)"- (వ్యా.సం.స.1658) 'కల్గుము' అనునది యిట లక్ష్యమె కాదు, నడవడిం గలపరిణతచిత్తుఁ డనుచో(ఎఱుకఁ గలరె -యనురీతిగా) నడవడిని గలిగియున్న -అనుతీరుగా నియ్యది యస్త్యర్థకముగా సుసమన్విత మగుచునే యున్నది.సూరి చూచుకొనకపోవుటేమి? సూరి ప్రస్తావింపనిసకర్మకాకర్మక భేదమును బ్రధానము చేసికొని వీరు భేదమును గల్పించినట్లు తోఁచుచున్నది. అది యనవసరము.

కాక కలుగున కెల్ల యర్థములయందును (అర్థద్వయమందును?)నీకార్యము ముద్దేశించి రన్నది యింకను నసంగత మని పై వారియుదాహరణమె నిరూపించును. (వీరితరువాతిసూత్రమునుబట్టి యెల్లయర్థము లని యూహింపవచ్చును.)

కాఁగా వీరు 'కలాదేశముపై నెడ్యెడులు నిల్వ' వని యస్త్యర్థమందును 'కలుగు'పై ఎడియెడులు నిల్చు నని చెప్పుట సరి గాదు. అయోధ్యఁ గలిగెడువాఁ డనురీతి కవిప్రయోగమును బ్రదర్శించినఁ గాని యిది విశ్వసింపరాదు.(అస్త్యర్థమునందుఁ గలుగువాఁ డనురీతివియు నరు దేమో యనిపించును. పరిశీలింపవలె.)

వీరు 'ఎద్యెడులు నిల్వ' వనుటలోనియనౌచిత్యములను క్రియా.55 సూత్రముకడ గమనించితిమి.

కలుగు-లే :

'అస్త్యర్థంబున లజిమికనివడివర్ణకంబులు పరంబు లగునపుడు లే యగు' (106) అనుసూరిసూత్రమును 'కలుగునకు లజిమిజికజినిజివడి ప్రత్యయములు పర మగునపుడు లే అనునది సర్వాదేశ మగు' (ఉ.110) అని చూపిరి.

సూరిసూత్రమందలి 'అస్త్యర్థంబున' అను మొదటిదళమును దొలఁగించిరి. దీనింగూర్చి సూరి ప్రాప్త్యర్థకత్వమున వ్యతిరేకమందు లేఅనునాదేశమే లే దనుకొనుట పొరపాటు -మతి లేరైరి. (భీష్మ.3.227) --(ఉ.42! అస్త్యర్థ మనుటవలన నిట్టిరూపములు గ్రహింపఁబడ వని వీరు తలఁచుటచె పొరపా టని పైని గుర్తించియుంటిమి.

'కలుగునకు' అని యిట సామాన్యముగాఁ జెప్పిరి. అస్తిప్రాప్త్యర్థములు రెండు మాత్రమె కలుగుధాతువునర్థములా? అయిన వీ రింతకుముందు సూత్రమున 'అర్థద్వయమందును' అనుట యేల? దానికి ముందుసూత్రమున అస్త్యర్థప్రాప్త్యర్థములు రెండింటిని పేర్కొను టేల? 'అర్థద్వయమందు' అనునది పూర్వసూత్రమునుండి యనువృత్త మగు నన్న 'కలుగునకు' అనునది కాదా? సూరి 'కలుగునకు' అనకున్న నిట్లు గాలేదా? అనువృత్త మగు నని వీరు సం.లో వివరించిరి కదా.

కాఁగా వీ రీసూత్రమున 'అస్త్యర్థంబున' అనరా దనుకొంటయు, కలుగునకు అని చేర్చుటయు సరి గావు. "అస్త్యర్థంబున" అన్న సూరిలక్షణముచొప్పున 'నీమాటకు సంతోషము గలుగదు' ఇత్యాదులలో సంతోషము దనురీతిగా నీకార్యము గాదు. ఇట్లె కలుగమి, కలుగక, కలుగని -అనురీతి

రూపములు భాషలో నుండుట కవకాశము గల్గుచున్నది సూరిలక్షణము నను సరించి కలుగక (ఉ.433) అని వీరును చూపిరి. ప్రస్తుతసూత్రమున వీరు కలుగునకు సామాన్యముగా "లే" యనునాదేశము చెప్పిరే. మఱి కలుగదు, కలుగక యనురీతిరూపము లేయర్థమం దైనను గలుగుధాతువునుండి యగుట యెట్లు? వేఱొక ధాతువునుండి యెట్లును గావు గదా.

"అస్త్యర్థంబున" కనుదళమును దొలఁగించుట యనర్థకము.

సూరి పిదప "లజీమికనివడి" యనఁగా వీరు "లజీ మిజీ కజీ నిజీ వడి" యని మికనిప్రత్యయములు కూడ జీతోఁ బేర్కొనుట కేవలము స్పష్టతకే యనఁదగును. జీత్తులు గాని మికనిప్రత్యయములు లేవు గదా. "లజీ" యనుచో సూరియు 'జీ' చూపెను. జీత్తు గాని ల- లట్టు కలదు గావున నట నతివ్యాప్తము గాకుండుట కై దానిని జీత్తుగా నిర్దేశించుట యవసరమె. కాఁగా సూరి 'మికని' ప్రత్యయములు జీతో నిర్దేశింపకుంటలో నెట్టియపసిద్ధాంతమును లేమి నది సూక్తమ. అట్లె వీనిని సూరి వర్ణకము లనఁగా వీరు"ప్రత్యయము" లనుటయు.

సూరి "లే యగు" ననఁగా వీరు "లే యనునది సర్వాదేశ మగు" ననిరి. (అనునది) సర్వాదేశ మని వీరు విశేషముగాఁ జెప్పినది యనవసరము. అగు వచ్చు-- (-ఉ.క్రి.95,బాల.క్రి.91) మొద లగుచోట్ల కా,రా, ఇత్యాదులవలె, నిట 'లే' యనునదియు ననేకా ల్గగుటచే సర్వాదేశముగనే వచ్చును. "అనేకాల్ శిత్సర్వస్య" యని గదా సంప్రదాయము. దీనివలన "కారా" ఇత్యాదులు వీరిగ్రంథమున సర్వాదేశములు గా వేమో యను సందేహమునకు నవకాశము గల్గు. కాఁగా వీరు లే(అనునది) సర్వాదేశ మనుట సూత్రగతవ్యాఖ్యయే కాని విశేషము గాదు.

ప్రాప్త్యర్థక లేవు, లేను, లేము, అనువానింగూర్చి పైని గుర్తించితిమి.

సూరిలక్షణము సూక్తము.

ఒల్లఁబాటు :

బాల.క్రి.107.సూత్రమును దాదా పట్ల గ్రహించిరి. (ఉ.111)

వ్యతిరేకభావార్థమున ఒల్లమి అనుదానికిఁ బర్యాయముగ ఒల్లఁబాటు అనునది యగు నందురు. కాని ఒల్లఁబాటు అనుశబ్దములోనిపూర్వావయవము ఒల్లన్ అనుభావార్థకనిపాత మనుట యుక్తము.' [ఉ.423] ఒల్లమి కొల్లఁబా టని ప్రయోగంబులం గానంబడియెడి' ననుసూరివివరణమును దిరస్కరించుచుండి రేమో యని వీరివాక్యారంభ మనుమానింపఁజేయును. 'ఒల్లఁబాటు'కు 'ఒల్లమి' యనునర్థమును దిరస్కరింపమి సూరివచనముల విరోధము లేదు. పూర్వావయవ మేదో సూరి యిటఁ బేర్కొనలేదు. వీరు విమర్శించినయాయంశముఒల్లమి + పాటుఒల్లఁబాటు అనురీతిని శ.ర.,సూ.ని.లు పేర్కొన్నవి. [వ్యా.సం.స.1661]కోశకారులవచనములు వీరు విమర్శించి రన్నమాట. "తలంబ్రాలు మొద లగుసమాసంబుల ద్రుతమునకు లోపము లేదు" [సంధి.26]అనుసూత్రమునొద్ద ఒల్లఁబాటు అని సూరి యుదాహరించుటంబట్టి, ఒల్లను + పాటు అనువానికి సమాసము గాఁగా నందు ద్రుతము లోపింప లే దని సూరిమతము స్పష్టమె. వఝలవారు దానిని స్పష్టముగా వివరించుట యుచితమె.

చుంద్_తకారము :

'చువర్ణంబుతోడ దుగ్గకారంబు తకారం బగు' [108] ననుసూరిలక్షణమును [క్రి.90.తోఁ గూర్చి] నిట్లు విస్తరించిరి. "తద్ధర్మాద్యర్థకము నుభయప్రార్థనాద్యర్థకము నగుదుక్కుతోఁగూడ నాగమతద్భిన్న చువర్ణములు రెండును తువర్ణముగా మాఱును. ---[ఉ.94సూ.]

సూరిసూత్రమందలి'దుక్' అనుమాటకు వ్యాఖ్యానమే వీరిసూత్రములోని"తద్ధర్మాద్యర్థకము నుభయప్రార్థనాద్యర్థకమునగుదుక్కు."అనుభాగము ఉభయప్రార్థనమున వీరు సూరికంటె విశేషముగా దుగాగమము చెప్పుకొనుటనుబట్టియు నిట్లు పేర్కొని రేమో. అయ్యు సూత్రమున వ్యాఖ్యాన మేల? ఈ రెండుచోట్లు ప్రస్తావించుటకు వే ఱొకచోటిదుక్కు గ్రహింపఁబడకుంట

ప్రయోజన మంద మన్న నసలు పే తొకచో దుక్కు విధింపఁబడలేదు. ఇంక నిది వ్యాఖ్యానము గాక యే మగును? "పోవునకు దుజ్కృత్తులు" అనుసూత్రమున పీరు సూరివలెనె 'దుక్' అని సామాన్యముగనె చెప్పినను నివి రెండును గ్రహింపఁబడవా? [పోదువు-పోదము]

ఉభయప్రార్థనాద్యర్థక మనుచోనాదిశబ్దప్రయోజన మేమో పీరు వివరింపవలసినది. [ఉ.క్రి.37] ఆదిశబ్దముచే నెది యే నర్థవిశేషము చెప్పఁబూనినను నట దుక్కు విధానము వెదుకవలె.

మొత్తముపై సూరి "దుక్" శబ్దము నిర్దుష్టమె. కాక లాఘవమును గలిగినది. [చూ.ఉ.క్రి.37]

సూరి "చువర్ణంబు" అనఁగా పీరు 'అగమతద్భిన్న చువర్ణములు" అనిరి. తద్భిన్న మన నాగమేతర మయిన దెల్ల గ్రహింపఁబడుచునే యున్నది. అగమ, అగమేతరచువర్ణము లెల్ల గ్రహింపఁబడఁగా నింక నిటఁ బ్రసక్తము గానిచువర్ణ మెక్కడ నుండును. ఎల్ల చువర్ణములయెడ నీకార్య మగునపుడు అగమ-తద్భిన్న వివక్ష యేల? సూరి యాగమ మని గాని యన్య మని గాని పేర్కొనలేదె. [ఇంకను నిలుతురు అడతురు అని రెంటి నుదాహరించెఁ గూడ.] కాఁగా నాగమతద్భిన్నము లన్నదియు వివరణప్రాయమె. కావున సూరి "చువర్ణంబు" అని సామాన్యముగాఁ జెప్పుట సముచితమె కదా. సూత్రమున వ్యాఖ్యాన మేల?

సూరి "చువర్ణంబుతోడ డగ్గకారంబు- తకారం బగు" నని "చుద్" అనుదానికి "త"కారమును జెప్పఁగా పీరు 'దుక్కుతో చువర్ణములు తువర్ణ మగు' నని తిరుగవేసి చెప్పిరి. సూరిలక్షణమున నపసిద్ధాంత మేమి?

చుద్-కు 'త'కారపుఁబొల్లు సూరి విధింపఁగా పీరు 'చుదు'కు 'తు' విధించిరి. ఇందు విశేష మేమి? అదేశముగాఁ జెప్పినతువర్ణమునందలి యుత్వ మంతకుముందే "చుదు"లోనె యున్నది. ఉన్న యుత్వమును

మఱల నాదేశింప నేల? భేదము గల "త"కారవ్యంజనమును మాత్రమె చెప్పినసూరిలక్షణమె సముచితము.

కావున నీసందర్భమున వీరిలక్షణము కంటెె సూరిసూత్రమె సముచితము.

ఇంకఁ బిదప "ఇట్టియెడల ద్విరుక్తచువర్ణంబు ద్విత్వతువర్ణం బగు (ఉ.క్రి.94) ననిరి. ఇదియు(వీరి)సూత్రమందలిభాగమె. "ఇట్టియెడల" ననుదానికి దుక్కుతోడి(-ద్విరుక్తచువర్ణము-) అనియర్థము చేసికొనవలె. లేనిచో ద్విరుక్తచువర్ణమునకు మాత్రమె ద్విత్వతువర్ణ మై మీఁదిదుక్కు అట్లే యుండి మెచ్చుదురు. మెత్తుదురు అని యగును. [దీని కర్థము మెత్తు రని గమనింపవలె.)

ద్విరుక్తచువర్ణ మనఁగా ద్విరుక్త మగుచువర్ణము. అనఁగా "చుచు" అని యుండును. వచ్చు అనుచో చకారమె ద్విరుక్తము గాని "చు" ద్విరుక్తము గాదు. [ఇట్లు ద్విత్వతువర్ణమును] సలలోర్బిన్దుయుతోడుః, లువర్ణ సలలువర్ణంబులకు ననురీతిని లాక్షణికు లిట్టిసందర్భమును బేర్కొనుట గమనింపవచ్చును. వఝులవారు నిట నట్టిమార్గ మనుసరింపవలసినది.

"వచ్చుదురు" అనురీతిస్థలముల "చ్చుదు" అనుదానికి "త్తు" అగు నని వీరు చెప్పఁదలఁచినయర్థము సూరిలక్షణముచే సిద్ధింప దనియే వీ రిట్లు సూత్రించిరా?

క్రి.89సూత్రమున వీ రటునిటుగా సూరివలెనే చకారమునకు పకార మగు ననిరి. "ద్విరుక్తచకార- తెప్పించి"- [ఉ.410] అని యుదాహరించిరి. అటనే ఇచ్చు-ఇప్పించు- తెచ్చు- తెప్పించు -అనియుఁ జూపిరి. అట మఱల ద్విరుక్తచకారమునకు ద్విరుక్తపకారము విధింపలేదే. అట నెట్లు పత్వ మయినదో ఇట తత్వ మట్లు గాదా? ఇట్లె 114.సూ.చో చొచ్చు-

చొత్తెంచు. కావున నిది వివరణమం దుండఁదగినయంశము. లేదా యిట్టి సందర్భము లెల్లవానిని సంగ్రహించుచు ద్విరుక్తస్థలముల నాదేశము ద్విరుక్తముగా నగుట సామాన్యముగా వేఱుగా సూత్రించు ఁటని స్పష్టత కొప్పుఁ గాని యిట్టిస్థితి పెక్కెడల నుండ నొక్కచోఁ బేర్కొనుట మిగిలినచోట్ల విరోధము గల్గదా. ఇట నిట్లు చెప్పుటచే మెప్పించు ఇత్యాదులలో 'ప'కార మొక్కటె యగు నని చెప్పవలసివచ్చుట విరోధము గాదా. కా దన్న నీవరుులవారివిధానము వ్యర్థమె.

చేతురు :

సూరి కూఁతురిని ఇత్యాదులవలె చేతురు-కోతురు ఇత్యాదుల నసాధువు లనఁగా వీ రీసూత్రమున "కవిత్రయాదీతరప్రయోగములందు చుదు అనుదానితోఁబాటుగ యుదు అనుపదియు వై కల్పికంబుగాతువర్ణంబును --నగును (ఉ.క్రి.94సూ.) అని వీనిని సాధించిరి.

కవిత్రయాది యనుచో నాదిశబ్దార్థము కవిప్రయోగానుగుణముగ గ్రహింపవలెను. బా.శ.నన్నయతిక్కనలప్రయోగముల నిట్టిస్థితిని బ్రస్తావించినది. (పుట.63)

ఈసూత్రమున వీరు 'చుదుతోఁబాటుగ'ననుట కేవల మనవసరము. చుదు కీకార్య మింతకు ముందు విధింపఁబడియే యుండఁగా మఱలఁ జెప్ప నేల? కవిత్రయాదీతరప్రయోగములలో 'యుదు'కే గాని 'చుదు'కు 'తు' లే దని తలంపకకుండుటకా? 'యుదునకును' అనుచో సముచ్చయార్థమును జెప్పుకొన్న నై యర్థము సిద్ధింపదా?

'చుదు'కు 'తు' చెప్పినట్లే "యుదు"కు తు చెప్పిరి. కాని యుత్వ మాదేశింప నేల? "యుద్" అనుదానికి మొత్తమునకు తకారము విధింపఁ జాలు.

కవిప్రయోగములం దెడ నెడఁ గన్పించునిట్టివానిని సూరి యసాధువు లన్నను సాధించు టుచితమె.

కాని కవిత్రయాదీతరప్రయోగములం దైనను సామాన్యముగా "వైకల్పిక" మని చెప్పుట యుచితమా? ఇట్టిస్థితి యెల్లెడల 'యుద్' అను దానికి వికల్పమునందగినప్రయోగప్రసిద్ధి లేమింజేసి యట్లు గాక యువర్ణంబుతోడి దుగ్గకారంబునకుం గొన్నియెడల తకారంబు చూపట్టెడి ననురీతిని జెప్పుట ప్రయోగానుగుణ మని తోంచుచున్నది.

ఘటకక్రియలు :

స్వార్థవ్యతిరేకములందలికొన్ని క్రియలతుదిని జేరిన అగు—పోవు మున్నగువానిస్వార్థికవ్యతిరేకరూపములు వివిధము లగునర్థవిశేషములకు ఘటకము లగును. కావుననె యవి ఘటకక్రియ లనంబడును. అట్టిజంటలందు వివిధము లగునాగమాదేశలోపాదులును గల్గును. ఇట్టిజంట లీవఱకునుగొన్ని సందర్భాంతరములందు సూత్రింపఁబడెను. ఇంకను సూత్రింపఁబడును. (ఉ. క్రి. 112) వఝలవారు దీని నొకసూత్రముగాఁ జెప్పిరి. కాని యిం దాలక్షణములు గానరావు. దశప్రయోజనమునుగూర్చి పరిశీలించుట వ్యర్థము.

వీరెకొన్నిచెప్పితి మనియుఁ గొన్ని చెప్పఁబోవుచుంటి మనియుఁ బేర్కొనిరి. కాన నిందుఁ జెప్పిన దేమియు లేదు. అట్టిజంటలందు అనునది మొదలుకొని మిగిలిన దెల్ల సూత్రమున నుండఁదగినది గాదు.

'క్రియలపై నగుప్రకృతులు చేరి యర్థవిశేషఘటకము లగునేయవి ఘటకక్రియ లనంబడు' నని చెప్పెడుభాగము మాత్రము సూత్రముగా నుండఁదగినది. సూరి పేర్కొ—ననియీఘటకక్రియలను వీరు వి.వి. (భూగమి క్రియయోర స్తే ఘటకాఖ్యా నిరుచ్యతే) ననుసరించి ప్రస్తావించి రనఁదగు.

వీ రిట ఘటకక్రియలుగాఁ జూపినవానిం బరిశీలించినను వీనిప్రయోజనము స్పష్టము గాకున్నది.

తెల్లగా, లెస్సగా మొ॥ క్రియావిశేషణములు గూడ ఘటకక్రియలుగాఁ జూపిరి. 'కొన్ని క్రియలతుదిని'—అని చెప్పినవీరిలక్షణమున కివి విరుద్ధములు.

ఏమిర- మొద లగునీచోట్లఁ బూర్వావయము క్రియకాదు గదా.చదువవయ్య చదువరెఇత్యాదులలోఁ బైని జేరినది క్రియ కాదు.వీరిసూత్రము పైనిజేరునవి క్రియ లని చెప్పు.మఱి యివి ఘటకక్రియలుగా నెట్లు చెప్పిరి.చేయుచున్నాఁడు మొ॥ వర్తమానార్థకక్రియాపదములు, చేయఁగలఁడు మొ॥ భవిష్యదర్థకములు, చదువుకొనును. మొ॥ ఆత్మనేపదార్థకములు, చేయఁబడును మొ॥కర్మార్థకములు, తెలియఁజేయును మొ॥ ప్రేరణార్థకములు, ఇట్టివి ఘటకక్రియ లనుటలోఁ బ్రయోజన మేమి?

ఇటలడాద్యంతముల వివరణము వీరే యీవ్యాకరణమునఁ జెప్పిన ప్రక్రియకు విరుద్ధము. ఉదాహరణమున కొక్కటి చూతము.

చేయఁగలఁడు- 'భావ్యర్థమున నుజ్యంతము పైని కల్గుధాతువు చేరును.' —(ఉ.424) చేయఁగలఁ డనుచోఁ బ్రక్రియను వీ రిట్లే చెప్పిరా? కలజ్యనుబంధము అత్వనుగాగమాదులును విహితములు. చేయఁగలఁడు చేయఁగలిగెను చేయఁగలుగఁగలఁ డనురీతి నగునా? ఇట్లె చేయఁబడును మొ॥

చేయఁగన్-చెప్పఁగన్— అనుచో 'నుజ్యంతములపై ననుప్రయుక్తములె కాన్—కన్ అనునవి (ఉ.427) అనుప్రయుక్తము లర్థవిశేషమునీయవని వారె యట వివరించిరి. ఇ ట్లివి విశేషార్థఘటకములు గాకుండ నివి ఘటక క్రియ లె ట్లయినవి? అగుదెంచు మొదలగున విట్టియనుప్రయుక్తస్థలములె.

ఇట్లిట వీరినిరూపణము మిక్కిలివివాదగ్రస్తమై వారిలక్షణములకె విరుద్ధముగా నుండుట గుర్తింపవచ్చును.

'ఉభయత్రాపి భవతి రన్యా తు వ్యతిరేకిణీ' యని యథర్వణుఁడు చెప్పఁగా వీరు పోవు స్వార్థరూపమును గూడ నథర్వణవచనమునకు దమ వ్యాఖ్యకును (వ్యా.సం.స.1663) విరుద్ధముగా చేయఁబోవు అనురీతిగాఁజూపుట విశేషము. సూరిప్రభృతులు మాత్ర మథర్వణసమ్మతికి విరుద్ధముగాఁ జెప్పరాదు.

ఈ విరోధ మ ట్లుంచి ఘటకక్రియాభేదకల్పనమువలన శాస్త్రమున నెట్టిప్రయోజనమును గానరాదు. వీరును వివరింపలేదు. శబ్దపల్లవము లెట్లు ను బేర్కొనఁబడుటంజేసియు సూరి ఘటకక్రియలను బ్రస్తావింపలే దని గు ర్తింపవచ్చును.

ఘటకక్రియాకల్పన మనవసర మనియె యిప్పటికిఁ దోఁచుచున్నది.

తెంచు :

బాల.క్రి.109.సూ. సట్ల గ్రహించిరి. (ఉ.113సూ.)

'తెంచుధాతు వగ్వాదుల కనుప్రయు క్తం బగు నగుచో నుత్వంబు పయిని దానిదకారంబు తకారం బగు' (110)అద్దానికి ము త్తు పరం బగు నపుడు తేతేరు లగు (113)ననుసూరిసూత్రములను గలిపి 'తెంచుధాతు వగ్వాదుల కనుప్రయు క్తం బగు,ము త్తు పరం బగునపుడు తెంచునకు తేతేరు లగును' (ఉ.114సూ) అని చూపిరి. సూరి "అద్దానికి" అన వీరు 'తెంచున' కనుట స్పష్టతకే. ఇంక అగ్వాదులకు (110) అరుగ్వాదులకు (111) నను ప్రయు క్త మైన తెంచునకే తేతేరు లగు నని "అద్దానికి" అనుసూరిపలుకు స్పష్టము చేయు.తెగుధాతుప్రేరణరూపమున కీకార్యము లేదు. వీరు తెంచున కని సామాన్యముగాఁ జెప్పినను వీరిసూత్రముపూర్వార్థమునుబట్టి అగ్వాదుల కనుప్రయు క్త మైనతెంచునకె తేత్తేరు లగు నని గ్రహింపవచ్చును. సూరిలక్ష ణమున నపసిద్ధాంతము లేదు గదా.

సూరి110సూత్రమునందలియు త్తరార్థమును వేఱు చేసి వీరు "ఉత్వం బుపై ని తెంచుతకారము దకారం బగు" (ఉ.115సూ) అని చూపిరి. ఇటఁ గూడఁ బ్రకరణమునుబట్టి యనుప్రయు క్త మగుతెంచుననే యని గ్రహింప వచ్చును. వీరు "తెంచు" అని మఱల నుచ్చరించుట స్పష్టతకె.

ఇట నెల్లయెడల నుత్వంబుపయిని తకారము దకార మవుటచేతను తేతేరు లగుట ముత్పరకత్వముననే కావునను, నడిమివికార మగుదత్వము నిటనే చెప్పి విశేషస్థలములలోనికార్యమును సూరి వేఱుగ సూత్రించు టుచి తమె. వరులవా రీసూత్రక్రమము మార్చుటనుబట్టి సూరిలక్షణమున నప సిద్ధాంత మేదో యున్న దని భ్రమింపరాదు.

అరుగుదెంచు :

'అభ్యాగతి నరుగ్వాదుల కయ్యది యనుప్రయుక్తం బగు నగుచో గువర్ణంబు విభాషను లోపించు (111) ననుసూరిలక్షణమును వీరు "అరు గ్వాదులకు తెంచు పరం బగునపుడు గులోపంబు విభాషన గు వీనిని ప్రాచీను లాగమనార్థమందె వాడుదురు" (ఉ.166సూ.) అని చూపిరి.పూర్వసూత్ర మందలిఅగ్వాదులలోనె వీరు అరుగు, ప్రభృతులను గూడఁ జేర్చిరి. కాన నిట గులోపమును నర్థభేదమును మాత్రమె సూత్రించిరి. అగ్వాదులకు స్వా ర్థమునందె చేరు "తెంచు"ధాతు వరుగ్వాదుల కర్థవిశేషమునందుఁ జేరుటను బట్టి సూరి వానిని వేఱుచేసి చెప్పుట సముచితముగా నున్నది. అగ్వాదుల లోఁ జేర్చినను నర్థవిశేషమునుబట్టి యరుగ్వాదు లనునుపగణము చేయక వరులవారికిని దప్ప లేదు. అయిన సూరిలక్షణమున నేమి యపసిద్ధాంత మున్న దని వీరు మార్చిరి.

సూరి 'అభ్యాగతిని' అనుప్రయుక్తము చేయ వీరు ముం దనుప్రయు క్తము చేసి ప్రాచీను లర్థవిశేషమునఁ బ్రయోగించుటను జెప్పిరి. ఇట నర్థ విశేషము 'తెంచు'మూలకమె. "తెంచు" లేని "అరుగు"న కాగమన మని యర్థము లేదు గదా. కాఁగా "తెంచు" అర్థవిశేషమునఁ జేరు ననుసూరివిధా నమె సముచితము. శాస్త్రమార్గమున కొప్పునదియు ననఁ దప్పు లేదు.

ఇట నొకభేదము. సూరి "యభ్యాగతి" నని సామాన్యముగాఁ జెప్పఁగా వీరు ప్రాచీను లాగమార్థమున ప్రయోగింతు రనిరి. అనఁగా నాధునికు లాగమార్థముతోపాటు స్వార్థమునను బ్రయోగింతు రన్నమాట.

"హంసకేతనుపాలికి నరుగుదేర" (జై.4) ఇక్కడ తెంచుధాతువు స్వార్థమం దనుప్రయుక్తమైన దని యెఱుంగవలయును. ఇట్లే ఏఁగుచను క్రియలకును, అట్టిప్రయోగమితర గ్రంథములయందుఁ గానఁబడదు. —శ.ర సూ.ని.ననుసరించియు ఏగుదెంచు, మున్నగునివ్వానిని స్వార్థమున నర్వాచీనులును నరుదుగనె ప్రయోగించిరి. ఇట్టిక్వాచిత్కస్థితిని సాధింపవచ్చును. కాని యందుకై ప్రాచీను లట్లు ప్రయోగింతు రని చెప్పవలెనా? స్వార్థంబునందుఁ గొన్నియెడల నాధునికప్రయోగంబులం జూపట్టుటను బ్రత్యేకముగాఁ బేర్కొనుట యుక్తము. తత్సమస్త్రీవాచకాద్యత్వసంధి యిట్లె గదా.

ఏమైనఁ బ్రయోగప్రాచుర్యము ననుసరించి యర్థభేదము గలవీని నగ్వాదులనుండి వేఱుచేసి విధించినసూరిలక్షణమున నపసిద్ధాంతము లేదు. అది సూక్తము.

చులోపము:

"అయ్యది పరం బగునపుడు చువర్ణంబు లోపించు" (112) నను సూరిలక్షణమును వీరు "తెంచు పరం బగునపుడు వీచుప్రభృతులతుది చువర్ణంబు లోపించు" (ఉ.117సూ) నని చూపిరి. "అయ్యది" యను దానికి వివరణమె. "తెంచు" సూరి "చువర్ణ" మని సామాన్యముగాఁ జెప్పఁగా వీరు "వీచుప్రభృతుల" యనిరి. దీనివలనఁ బ్రయోజన మేమి? ఎటనేఁ దెంచు పర మయినపుడు -చువర్ణము నిల్చియుండునా? అట్లు నిల్చియుండు నని వీరు వివరింపలేదు. ఉదాహరింపను లేదు. కాఁగా "చు"వర్ణ మెల్లయెడల లోపించునే కద, అట్టియెడల "లేచుప్రభృతు" లనుట యేల? (చువర్ణాంతము లెల్ల వీచుప్రభృతులలోఁ జేర్పవలె.)

ఇట వీరినియమున భంగముగలుగుటను గుర్తించుట కీయది యుపయోగించును. సంధి-43లోని పవ్వాదులు వేఱు క్రియా-51లోనిపడ్వాదులు వేఱు కావున క్రి.యా.51(ఉ.61)చో "ఇడ్వాదు లనుట లెస్స" (ఉ.391)

యనిరి గదా పీరు. ఇట చువర్ణము లోపించునట్టివి "పీచుప్రభృతులు" గాఁ జెప్పిరి. పఱల పీచుప్రభృతులకు నజీ యగు (కృత.13) అనుచో పీచు ప్రభృతు లనిరి. ఈరెండుగణములయందలిశబ్దములు సమానములు గావు. తాము స్వతంత్రముగా నేర్పరచుకొన్నలెస్సమార్గము భంగపడుట కిట "పీచుప్రభృతు" లనుట యుపయోగించినది.

సూరి చువర్ణము లోపించు ననఁగా పీరు"తుది" చువర్ణము లోపించు ననిరి. ఇందలి "తుది" విశేషణము వివరణాత్మకమె. పీచు, పఱచు మొదలుగా పీరు చూపినపీచుప్రభృతులలో నెల్లెడ "చు"వర్ణము తుదినే యున్నది. అనుప్రయుక్త మయినతెంచు పరముగాఁ గలచువర్ణ మన ధాతువుతుదిదే యగును. తుదను గాక చువర్ణ మిటఁ గానరాదు. కాఁగాఁ "దుది" యని పీరు విశేషముగాఁ జెప్పినదానికిఁ బ్రయోజనము స్పష్టతయె. సూరి సూత్రమున నట్లు వివరింపకుండుటలో నపసిద్ధాంత మేదియు లేదు గదా.

సూరిలక్షణమె సూక్తము.

లజీ-అగు :

'భూతంబున లజీకి లిడంతంబగుఁ బగుధాతు వనుప్రయుక్తం బగు' (114) ననుసూరిలక్షణమును పీరు 'భూతంబున లజీకి భూతతద్ధర్మాద్యర్థకం బగుఅగుధాతు వనుప్రయుక్తం బగు' (ఉ.118సూ) నని చెప్పిరి.

'సూరి లిడంతం బగుఅగుధాతువుమాత్రమె యనుప్రయుక్త మగు నని సూత్రించెను. అపట్టునఁ నమ్మనేరనయ్యెదను (ఆది.4.30) మున్నగు ప్రయోగములు సంగ్రహింపఁబడవు' (ఉ.426) ఈయభిప్రాయ ముచితమే. నన్నయాదులప్రయోగములలో లిడంతములే కాక లాడంతములు ననుప్రయుక్తము లగుచున్నవి. సూరి వానిని గూడఁ బ్రస్తావించిన బా గుండెడిది.

కాని యాప్రయోగములను సాధించుటకై పఱుల వారు చేసినలక్షణము సమర్థము గాకపోఁగా ననర్థకము నైనది.

భూతతద్ధర్మాద్యర్థకమన భూతార్థకమును తద్ధర్మాద్యర్థకమును. ఇవి రెండును వీరు 'భూతంబున'నే విధించిరి. కావునఁ దద్ధర్మాద్యర్థక మగు నగుధాతువు సైతము లజీకి భూతార్థముననే యనుప్రయుక్త మగు నని వీరి లక్షణము చెప్పుచున్నది. 'నమ్మనేర నయ్యేదను' అనునది భూతార్థకమా? ఇప్పలు కిప్పటికిని నమ్మలేకపోవుచున్నాను అనురీతిగా(తద్ధర్మాదులలోని) వర్తమానార్థకము. కావున నిట్టివి భూతార్థకము లని తలఁచుట ప్రమాదము. లిడంతము ననుప్రయుక్తము చేసినసూరి 'భూతంబున' నను టుచితమె. నమ్మనేర సైతిని- ఇత్యాదులు భూతార్థకములె కాన. లాడంతము నను ప్రయుక్తము చేయునపు డది యాయర్థముననె యగును. భూతంబున భూతార్థకంబును, దద్ధర్మాదులందుఁ దద్ధర్మాద్యర్థకంబు నగునగుధాతు వను ప్రయుక్త మగు నని చెప్పవలె.

సం.లో వీరె 'సూరి ప్రకృతసూత్రంబున -- అని వచించెనే కాని తద్ధర్మాద్యర్థములందును లజీకి లాడంత మగునగుధాతు వనుప్రయుక్తం బగుటయుఁ గలదు'(వ్యా.సం.స.1675) దీనినిబట్టియె ప్రస్తుతపువీరిసూత్ర మునఁ దద్ధర్మాదులం దని చెప్పకుంట సరి గా దని గుర్తింపవచ్చును.

'కాలవచనాదులు ధాత్వర్థములె యనియు నట్టియర్థములకుఁ బ్రత్య యములు ద్యోతకము లనియు' (వ్యా.సం.స.1316) ననుసరించి కాఁబో లును వీ రిట భూతతద్ధర్మాద్యర్థకం బగునగుధాతు వనుప్రయుక్త మగు ననిరి. ధాతువు ననుప్రయుక్తము చేసి దానిపై లిఙ్లాట్టులను జేయవలె నెంచిరా? కాకున్నను సూరివలె "లిఙ్లాడంతములగు" అని చెప్పుట యుచి తము. అట వీ రేల మార్పు చేసిరో. సం.లో లాడంత మనుప్రయుక్త మగు నను టుచితముగా నున్నది.

'నుజ్యంతం బగునగుధాతువు క్రియావిశేషణంబుల కనుప్రయుక్తం బగు' నుజికి విభాష నగు (115)దానికి హ్రస్వంబు విభాష నగు (116) ననుసూరిలక్షణములను బెక్కుమార్పులతో వయిలవా రిట్లు వివరించిరి.

అగుధాతునుజ్యంతరూప మగుకాన్ అనునది వికల్పముగహ్రస్వము నందును. ఇవి (కాన్-కన్) క్రియావిశేషణములకును, విధేయవిశేషణములకు నుజ్యంతములకును బరముగా విభాషను నిల్చును. కొన్నిట నివి యన్వితము లగును- కొన్నిట వ్యర్థము లై యనుప్రయుక్తము లగును. ఇవి ప్రథమమీఁద నిల్చునపుడు గకారాదేశము నిత్యము (ఉ.119).

అగుధాతునుజ్యంతరూపము 'కాన్' అని కాక "కాను" అని చూపుట యుక్తము. అవసానస్వరలోపముతో నిర్దేశించుటలోఁ బ్రయోజన మేమియు లేదు. వీ రిట్లె "చన్వర్ణకము" ఇత్యాదిగఁ బేర్కొందురు. సూరి "కాను" అని వివరణమునఁ జూపుట యుచితముగా నున్నది.

సూత్రముననే చూపుట యనవసరము. అగుధాతునుజ్యంతమునకు వికల్పముగ హ్రస్వ మగు నన్నఁ జాలు. కాన్ అనునది కాక వేఱొకటి అగుధాతునుజ్యంతరూపము లేదు గదా. ఇఁక నట్లు చెప్పుట వివరణప్రాయ మనవలె. అది సూత్రమున నేల?

వయిబాల.116సూత్రము వీరిలక్షణమునఁ బ్రథమవాక్య మైన ట్లున్నది. సూరి "దానికి" అనుటచే ననుప్రయుక్త మయినదానికే విభాషగా హ్రస్వమును విధించెను. వీ రట్లు గాక సామాన్యముగా విధించుటచే స్వతంత్ర మగు"కాను" అనుశబ్దమును వికల్పముగా హ్రస్వమును బొందవలసియున్నది. కాఁబట్టి -కఁబట్టి యని యుండునా? ఇది యె ల్లెడల లే దనుట స్పష్టము. ప్రౌఢ. "ఒకానొకచోఁ గానంబడియెడి" (క్రి.23) ననెను (వీ రాలక్షణము నిటఁ బ్రస్తావింపలేదు. కఁబోవు (కాఁబోవు)కఁగల కార్యము (కాఁగలకార్యము) అనురీతిగా నెల్లెడల హ్రస్వమును వికల్పముగాఁ జెప్పువీరిలక్షణము లక్ష్యానుగుణము గా దనుటలో సందేహము లేదు

గదా. అనుప్రయుక్త మయిన కానునకు హ్రస్వము విభాష యగుటలో విప్రతిపత్తి లేదు. కావున సూరి[116]లక్షణమె స్తూక మనుట నిశ్చయము.

'ఇవి' (కాన్-కన్) అని వీ రీరెంటిని విధించుట యనవసరము. కాన్ అనుదానికి హ్రస్వము చెప్పి 'కన్ అనునది సాధించిరి గదా. నొచ్చునకు నోవుతోపాటు నొవ్వ విధించిరా? 'కాను' ఒక్కటియ విధించిన దానికి హ్రస్వ మగుటచే 'కను' అనురూప మెట్లును సిద్ధించును. కాఁగా సూరి'కాను' ఒక్కటియ విధించుట సముచితము. వీరు 'కన్' కూడ విధించుట వ్యర్థము. కాను(కను) అని చూపుట యొప్పు.

సూరి యిది క్రియావిశేషణముల కనుప్రయుక్త మగు (115)ననఁగా వీరు "విధేయవిశేషణములకును జెప్పిరి. క్రియావిధేయవిశేషణములకును జెప్పిరి. క్రియావిధేయవిశేషణములమీఁది- (క్రి.22)అనుప్రౌఢ.లక్షణము ననుసరించి యిట్లు విధింపవలసియున్న దని వీరు దలఁచి రేమో.

"లెస్సగాఁ బల్కె ననుచో లెస్స యగునట్లు పల్కె నని కాన్శబ్ద మన్విత మగుచుండుటచే దాని ననుప్రయుక్త మనరాదు" (ఉ.427) అని వాక్యమం దన్వయించుపద మనుప్రయుక్త మనరా దనిరి గదా. సూరి యిట ననుప్రయుక్త మగు ననెను. "నామమం దుండువిశేషమును దెల్పుచు ననఁగా నామవిశేషణ మగుచుఁ గ్రియతో నన్వయించునది విధేయవిశేషణమువాఁడు పల్కినది న్యాయముగా నున్నది.ఇట్టియెడల కాన్-కన్శబ్దములు వాక్యమున నన్వితములె యవుచున్నవి" (ఉ.427) ఏ మైన విధేయవిశేషణముమీఁది "కాను" అన్వయించు నని వీరు నిశ్చయించుట స్పష్టము. కావున నిట కాను అనుప్రయుక్త మనరామి నట సూరి యనుప్రయుక్తముగాఁ జెప్పకుంట యుచితమే కదా. [చూ.త్రి.శే.] కాన "విధేయవిశేషణముల" నని వేఱుచేసి విధింప నవసరము లేదు.

మంత్రులనుగా నొనరించితె -మంత్రుల నొనరించితె, నికేతనాతిథిని గాఁ జేసె, నికేతనాతిథిని జేసె ననునవి సమానార్థకములె. క్రియయందలివిశేషమును దెల్పుచు నివి క్రియావిశేషణము లనఁదగియున్నవి.

సూరి "యనుప్రయుక్త" మనఁగా వీరు "విభాషను నిల్చు" ననిరి. నిల్చు ననఁగా మీఁదఁ జేర్చి ప్రయోగింపఁబడు ననియే యర్థము. "కొన్నిట నివి యన్వితతము లగును, కొన్నిట వ్యర్థము లై యనుప్రయుక్తము లగును" అని వీరిసూత్రము కాఁగా గొన్నియెడ నివి యన్వితము లగును గావునను నపు డనుప్రయుక్తము లనరాదు గావునను వీరు "నిల్చును" అనిరా?

అస లన్వితము లగువానిని వీ రీసూత్రమున నేల విధింపవలె? ఇట్టి స్థితి యెం దైన నున్నదా? ఆయాపదము లెల్ల నన్వయమునఁ బ్రయోగింపఁబడుటను బ్రత్యేకముగా సూత్రింపవలెనా? అన్విత మగు"కాను"ను విధింపఁబూనుట యనవసరము. కావున సూరి యది విడిచి యనుప్రయుక్తస్థలమును మాత్రమె పేర్కొనుట యుచితముగా నున్నది.

విధేయవిశేషణముల ని ట్లన్వితము లగు ననిరి. కావుననే సూరి విధేయవిశేషణములుగాఁ జెప్ప లే దది యుచితమే కద. అన్వితము లగు స్థలముల ననవసరముగాఁ బేర్కొని వీరు సూరిసూత్రమును మార్చుట సరి గాదు.కావున "కొన్నిట నివి యన్వితము లగు" ననియు సూత్రింప నక్కఱ లేదు.

అనుప్రయుక్తము లగునపు డర్థవంతములు గా వని వీరు స్పష్టము చేసిరి. అయ్యు సూత్రముననే "కొన్నిట వ్యర్థము లై యనుప్రయుక్తము" లనుచో వ్యర్థశబ్దము వివరణాత్మకము. ఈరెండుచోట్లఁ గొన్నిట" నను దానిచే బ్రధాన మగునచ్చోటమాత్రి మస్పష్టత.

"సుబ్యంతములమీఁద ననుప్రియుక్తములె యనవగును. [ఉ.427] అని వివరించుటనుబట్టి [సూరి పేర్కొన్న] క్రియావిశేషణములపై నిది

యనుప్రయుక్తముగా దనియు నట నన్వితమగు ననియు వీరు భావించి రనఁదగును. కానుశబ్దము క్రియావిశేషణస్థలమున ననుప్రయుక్తమగు నని చెప్పెనే కాని యిట్టికానుశబ్దమునకు వాక్యమున నన్వయము సుసంగతముగఁ గన్పట్టుచుండుటంజేసి యిది యనుప్రయుక్తమన నక్కఱలే దని యెన్నవగును. (వ్యా.సం.స.1676) అయ్యు "ననుప్రయుక్తముగా" దని నిశ్చయింపకుండుట విశేషము. అయినఁ గ్రియావిధేయవిశేషణములపై నెల్లెడ నన్వయించు నని తలఁచినవీరు వానిని సూత్రమునఁ బేర్కొనుటయు నసంగతమె యని నిశ్చయింపఁదగును. అన్వితము లగుస్థలములను గూడఁ జెప్పఁదలఁచుట యనవసరము. అట్లయ్యు భాషలో "కాను" అను నది క్రియావిధేయవిశేషణములపైఁ దప్ప నెచ్చటను బ్రయోగింపఁబడ దనునపార్థమునకు వీరిలక్షణ మవకాశము నిచ్చుచున్నది.

ఇఁక వీరు క్రియావిశేషణములపై నన్వితమగు ననుటయు సరి గాదు. "లెస్సగాఁ బల్కె" ననుచో "లెస్స యగునట్లుగాఁ బల్కె" నని వీరు చెప్పినయర్థము సహజము గాదు. పల్కుట (పలుకు క్రియావిధానము) బాగున్న దనియె కాని బాగు అగునట్లుగాఁ బల్కె నని యర్థమా?

ఇట "కాను" అన్వయించుట లే దనుట స్పష్టమె. ఇట్లె "న్యాయముగా నున్నది" అనుచో ఉండుట న్యాయ్య మనియె కాని న్యాయ మగునట్లుగా నున్న దని యర్థము కాదు.

కావునఁ గ్రియావిశేషణముల కనుప్రయుక్తముగాఁ జెప్పినసూరిలక్షణ ముచితము. దానిని దిరస్కరింపరాదు.

"కానుశబ్దము నిత్యముగాఁ గ్రియావిశేషణముల కనుప్రయుక్తమవు ననియు నుజ్యంతక్రియారూపములకు విభాషగా ననుప్రయుక్తము లవు ననియు 115సూత్రమునకుఁ దాత్పర్యము" (వ్యా.సం.స.1676) అని

తలఁచుటంజేసి వీ రిట" సూరి క్రియావిశేషణములకు నిత్యముగా నను ప్రయుక్త మగు నని సూత్రించుట సరి గాదు. పెల్లుదొరఁగు నెత్తురునై (ఉ.427) యనిరి. అందుకే వీరు దమయీసూత్రమున నుఙ్యంతములపైఁ వలెనెఁ గ్రియా(విధేయ)విశేషణములపైఁ గూడ విభాషగాఁ జెప్పిరి. కాని వీ రిట నుద్ధరించినప్రౌఢవ్యా"కర్తవాక్యము "కొన్నియెడల నని చెప్పు చుండఁగా వీ రెల్లయెడల సామాన్యముగా "విభాష" యనుట లక్ష్యసాధార ణమునకు విరుద్ధ మనక తీఱదు గదా. ప్రాయికముగా నగు నన్నఁ గవిప్రయో గానుగుణ మైయుండెడి దనవచ్చు. అచ్చి.క్రి.87 స్థలములలో సూరి 'యగు' నన్నఁ గ్వాచిత్కము లగుతద్భిన్నప్రయోగములను వివరించెను. ఇట నట్లు వివరింపలేదు. అయ్యుఁ బైని నుఙ్యంతములకు విభాష యనుటంబట్టి యిచ్చటియగునకు (విభాష గాకుండుట) నిత్య మని యర్థము చేయవలెనా యన్నదియుఁ బరిశీలనార్హము. ఏ మైన నిట్టిక్వాచిత్కప్రయోగములకై యెల్లయెడల 'విభాష' యనువరుఙలవారిసవరణము మాత్రము సరి కాదు.

క్రియావిశేషణములపై నన్వితములే యగును. కాని యివి యగుట విభాషయె కావున నన్వయమును విభాషయె యగునా? 'పెల్లుగా' నని కాను ప్రయుక్త మైన నన్వయించు, విభాష యనుటచే రాకున్న 'కాన్' అను శబ్దార్థము లేకయు వాక్యార్థము పొసఁగునా? లేక కాను అధ్యాహారము చేసి కొనవలెనా? అన్విత మగు నని తలఁచినవీరు 'విభాష' యనుట యింకను వింత.

సూరిలక్షణము సూక్తము. 115,116సూత్రము లట్ల గ్రహించి పెల్లుదొరఁగు ననురీతిని వివరింపఁదగును. కాక ప్రౌఢ.లక్షణము(క్రి.22) ననుసంధింపఁదగును.

ఇఁకఁ దమసూత్రమున వీరు చివరఁగా 'ఇవి ప్రథమమీఁద నిల్చి నపుడు గకారాదేశము నిత్యము' -అని చేర్చిరి. ఇది సూత్రమునఁ జెప్పుట యనవసర మని వరుఙలవారివాక్యములచేతనె గుర్తింపవచ్చును. 'ఇట సర

శంబు నిత్యం' బనుసూరివివరణమె యిట్లు వీరిసూత్రమున కెక్కిన దనుట స్పష్టము. దీనింగూర్చి సం.లో వీరు "ఇట్లివి (క్రియావిశేషణములు) ప్రథమాంతము లగుటచేతనె యీవిశేషణములమీఁది కానుకనుశబ్దములకకారము బా.సంధి.13సూత్రముచొప్పున నిత్యముగా గకార మగుచున్నది." (వ్యా.సం.స.1677) ఇటఁ గూడ (ఉ.)సంధి.14 సూత్రము చూడు మనిరి. అనఁగా నిచ్చోటిగకార మీసూత్రముచే నగునది గాదు. ప్రథమమీఁదిపరుష ముల కనుసూత్రముచే (నందలిబహుళశబ్దముచే నిత్యముగా) నగునది. ఒక సూత్రముచే నీకార్య మగుటను వే ఱొకసూత్రమున విధింపవలెనా? వీరు 'సమా.72' సూత్రమున నిట్ల పేర్కొనుట యసంగతముగా గుర్తించియుంటిమి. కాఁగా నీసూత్రమునఁ జివరివాక్యము వ్యాఖ్యానమునందుఁ జేర్చుకొనుటయె యుక్తము.

సూరి 'చూడఁగాను ఇట స్వత్వము లేదు' అని వివరించెను. దానిని గూడ వీరు సూత్రములోని కెక్కింపకుండు టుచితముగా నున్నది. కాని వివరణమునను బేర్కొనకుంట విశేషమె. 'చూడనుగాను' అనురీతిస్వత్వ మ డదు గదా.సంధి.17.సూత్రమందలివిభాషాపదమున కీయర్థము వ్యవస్థ చేయఁబడినట్లు సూరిమతమును గుర్తింపఁదగు.

తచ్ఛబ్దవలోపము :

'ఉన్నకలనవర్ణకంబులమీఁదితచ్ఛబ్దవకారంబునకు లోపంబు విభాష నగు' (117)ననుసూరిలక్షణమును వీరు కొన్నిప్రౌఢలక్షణములను గూర్చి కొన్నిస్వీయవిశేషములను జేర్చి వివరణాత్మకముగా నిట్లు సూత్రించిరి.

1. ఉన్నకలనవర్ణకములమీఁదితచ్ఛబ్దపునకారంబునకును,
2. అట్టిఇట్టిఎట్టిశబ్దములమీఁదితచ్ఛబ్దపువాకారంబునకును,
3. వీనిమీఁది యమహత్తచ్ఛంబునకును,
4. కొఱకుపొంటెకంటెకోలెశబ్దపరకత్వమందలిధాతుజవిశేషణముల

మీఁది యమహత్తచ్ఛబ్దమునకును,

5. తనవర్ణకపరకత్వమున విశేషణముల మీఁదితచ్ఛబ్దమునకును, లోపంబు విభాష నగు (ఉ.సమా.83)

ఇందలి మొదటియంశము ప్రస్తుతసూరిసూత్రమునభిప్రాయ మగుట స్పష్టమె. 'తచ్ఛబ్దవకారంబునకు' ననుసూరిపదమును 'దచ్ఛబ్దపువకారమునకు' నని సాధ్యసమాసము చేయుటలో వీరు విశేషార్థమును సాధించి రనరాదు గదా. సూరిసూత్ర మట్లు గ్రహింపఁదగు. వీ రిట భేదించినదియు లేదు.

వీరిసూత్రమందలి రెండవయంశము. 'అట్టియిట్టియెట్టివిశేషణంబుల మీఁదితచ్ఛబ్దవకారంబునకు లోపంబు విభాష నగు [సమా.9] నను ప్రౌఢ. లక్షణము 'తచ్ఛబ్దవకారంబు'ను తచ్ఛబ్దవాకారము'గా వీరు సవరించు టుచితమె. 'అట్టిఇట్టియెట్టివిశేషణంబులు' అను ప్రౌఢ.ప్రయోగము 'అదియవిశబ్దంబులు' మున్నగుసూరిప్రయోగములవంటిదె.

బాల.ప్రౌఢ.లక్షణసందర్భములందు ద్వితీయాదివిభక్తులలో నీకార్య మగుట కల దేమో వెదుకవలె. వచ్చుచున్నాఁడు వచ్చుచున్నారు అని యున్నట్లుగా వచ్చినానిని, వచ్చినారియం దనురీతిని గానరావు.వచ్చినవానిని వచ్చినవారియందు. ఇట్లె అట్టిఁడు అట్టిరు అన్నట్లుగా అట్టినిని, ఇట్టిరికొఱకు ఎట్టిరియందు నని గానరావు. అట్టివానిని అనురీతిని యుండును.[విభాషా వ్యవస్థతో?] ఈలోపము ప్రథమయందే యని నిశ్చయించుటకు బాధకాంశములు గల వేమో పరిశీలింపవలె.

ఈసూత్రమున మూఁడవయంశమున అట్టియిట్టియెట్టిశబ్దముల పై నమహత్తచ్ఛబ్దమునకు లోపము చెప్పిరి ఇది.బాల.ప్రౌఢ.లలోఁ గానరానిది ప్రథమయందు అట్టిది అట్టివి యనుచో నమహత్తచ్ఛబ్దము లోపించు నను టొప్పునా? [తచ్ఛబ్దాతః అని తచ్ఛబ్దాకారమునకు లోపము విహితము] 'అదియవిశబ్దంబులయత్తునకు' [ఉ.సంధి.42] అని వీరును జెప్పిరి. ద్వితీ

యాదులందు అట్టిదానిని, అట్టివానిని- అట్టిని, అట్టిదానిచేత, అట్టిచేత- ననురీతిరూపములు గల వనుట కాధార మేదియు లేదు.

అమహత్తచ్ఛబ్దలోపమునకు వీరు అట్టిదానియందు అట్టియందు అను రీతి నందుపరకరూప మొండ చూపిరి. దీనికై సామాన్యముగా నమహత్తచ్ఛబ్దలోపమును జెప్పినఁ బై రీతి నవరూపములకే ప్రాధాన్యము గల్గుచున్నది. అందుపరకతయందే యీలోప మని విభాషకు వ్యవస్థ చేయవలె నంతకంటె నందుపరకతయందు మాత్రమె యీలోపమును విధించుట యుచితము గదా. ఈతచ్ఛబ్ద మెట్లును విభక్తిపరకతలో ననుప్రయుక్త మగునదే. కావున నందుపరకతలో నట్టియనుప్రయోగ మమహదర్థమున నరుదుగ లేమి గుర్తింపరాదా? ఇచ్చటి 'అందు' అవ్యయముగా నీరూపము సాధింఁబడునా యన్నదియు నాలోచింపఁదగును.

వఝలవారిస్వీయలక్షణము సముచిత మనరాకున్నది.

వీరిసూత్రమున నాలుగవయంశము- ఇట 'కొఅకుకంటెపొంటెలు పరంబగునపుడు భావార్థకటవర్ణంబునకు లోపంబు విభాషనగు [క్రి.14] కంటెవర్ణకంబు పరంబగునపుడు విశేషణనవర్ణకంబుమీఁదియమహత్తచ్ఛబ్దార్థమునకు లోపంబు విభాష నగు [క్రి.21] ననుప్రౌఢ.లక్షణములను దృష్టియం దుంచుకొని చెప్పినది. 'కొలె' వీ రదనముగాఁ జేర్చిరి. 'ట' లోపమును జెప్పినప్రౌఢ.మతముకంటె, నమహత్తచ్ఛబ్దలోపమును జెప్పిన వీరిలక్షణముకంటె నమహదర్థమున సీధా.వి.లకుఁ దచ్ఛబ్దానుప్రయోగమె యరుదుగ లే దను టుచిత మని గుర్తించియుంటిమి. [చూ.బాల.క్రి.35]

దాచుచేతనో [ఆము.2.33] పన్నిద మాడిన కోసము (వైజ.96) మొదలగుచోఁ నితరస్థలములను నీకార్యము గాననవును.

కాని 'పౌదవుగఁ బెరుగుట లెల్లను బడుటకొఅకె, కూడు టెల్లఁ

బాయుటకొఱకె- [సమీ.4.1-9] అనుచో ముందఱి'ట'ప్రయోగమును బట్టి 'అందుకొఱకె' యనుచో ప్రౌఢ.పేర్కొన్నట్లు 'ట'లోప మను టుచితమా? యనిపించు.

ఇఁక వీరిసూత్రమందలిమొదవయంశము తద్ధితపరిచ్ఛేదమునఁ జూచితిమి. చూ.త్రి.శే. కాఁగా నిది యనవసరము.

శబ్దపల్లవములు :

'ధాత్వాదులకు ధాతువు లనుప్రయుక్తంబు లయి విలక్షణార్థాభిధాయకంబు లగునీయవి శబ్దపల్లవంబులు న్బడు' (118) ననుసూరిలక్షణమును వీ రిట్లు సవరించిరి. "పూర్వావయవము ప్రథమాద్వితీయాన్యతరవిభక్తిగనుండునామ మయియుండ నుత్తరావయవము ధాతు వగు జంటశబ్దము శబ్దపల్లవసంజ్ఞఁ గలఁ దగును' (ఉ.120సూ.)

'ప్రథమాద్వితీయాన్యతరవిభక్తిగ' ననుటవలన 'నామ మయియుండు' టను పేర్కొనుట స్పష్టతకే. ప్రాతిపదికలు గాని విట్లు ప్రథమాదివిభక్తులతో నుండుట యసంభవము గదా. పూర్వావయవము, నుత్తరావయవము నని పేర్కొనుటచేతనె స్పష్ట మగుచుండ 'జంటశబ్దము'అనుదళమును వీరు సూత్రమున నిల్పుట యింకను స్పష్టతకే యనవలె.

శబ్దపల్లవములలో రెండవయవయవము ధాతు వై యుండుటను సూరివలెనె వీరును పేర్కొనిరి. ఇంక భేదము. సూరి 'ధాత్వాదులకు' ననుటచేఁ బూర్వావయవము ధాతువును గావచ్చు ననె. (దానికిఁ బ్రాధాన్యము నిచ్చెనేమో) కూరుచుండు- (కొనిపోవు) అనురీతి నుదాహరించె. దానింగూర్చి వీరు "శబ్దపల్లవములలో నాద్యవయవము ధాతు వై యుండరాదు. క్త్వార్థకాదికమును గాదు. అట్టివి ద్వ్యవయవక్రియ లనిపించుకొనునే కాని శబ్దపల్లవము లనిపించుకొన" (ఉ.429) వనిరి. వీరియీనిర్ణయమునకుఁ బ్రమాణ మేమి? సూరి ద్వ్యవయవక్రియ లని యెచ్చటను వ్యవహరింపలేదు.

ఇట్టిసంజ్ఞను జేయుటచేతఁ దక్కినద్వ్యవయవము లగుజంటశబ్దములను (112వె॥119క్రియా) శబ్దపల్లవము లనుట సంప్రదాయము గాదనియు వానిని ద్వ్యవయవక్రియ లనియె వాడవలయు ననియు నెన్నగును. చూ.ప్రౌఢ.క్రి.25. (ఉ.429) ప్రౌఢ.వ్యాకర్త ననుసరించి ద్వ్యవయవక్రియ లని వీరు పేర్కొనియుందురు. ఈసంజ్ఞ వేసికిఁ గల్గునో వీరు సూత్రింపలేదు. ఇట్టిసంజ్ఞ చేయఁబడిన శైల్లు గ్రహించుటః వీ రింతకు ముందు పేర్కొన్నఘటకక్రియలు నీద్వ్యవయవక్రియలు నొకటె యగునో భిన్నములో. వీ రన్నఘటకక్రియలు ప్రౌఢ. పేర్కొనలేదు.

వీరు ద్వ్యవయవము లన్నవానిని సూరి శబ్దపల్లవము లనుట నేర్పడినయవరోధము లేవియో వీరు పేర్కొనలేదు. ద్వ్యవయవక్రియలకు (ఘటకక్రియలుః) ప్రత్యేకముగాఁ జెప్పినప్రక్రియ గాని యది సూరిశబ్దపల్లవము లన్నచోట వర్తింపకవిరోధ మేర్పడుట గాని యెది యేని నష్టమును వివరింపక సూరిలక్షణమును దిరస్కరింపవలె నన్న నెట్లుః

శబ్దపల్లవములను జెప్పుచోఁ బూర్వావయవము నుత్తరావయవము నని వీరును బేర్కొనిరి. ఇందు రెండవయవము లుండుటచే వీరు పేర్కొన్నశబ్దపల్లవములు ద్వ్యవయవక్రియలు గావాః రెండవయవములును గ్రియలే యైయున్ననే ద్వ్యవయవక్రియ లగు నని చెప్పవలెనాః అట్లని వివరింపలేదు. (ఆపక్షమున ఘటకక్రియలకు వీనిని భేద మేమో) అట్లు తలఁచినను నిట్టిభేదమును గల్పించుటవలన శాస్త్రమునఁ గల్గినప్రయోజనమును బేర్కొనవలసియున్నది గదా. అదియు లేదు. మఱి సూరిచెప్పని, వీరు కల్పించినభేదము నంగీకరించుట కాధార మేమిః

ఇఁక వీ రుద్ధరించినప్రౌఢ.లక్షణమునుబట్టి గ్రహింత మన్న వీరు నియమించినరీతిశబ్దపల్లవములనే యాతఁ డుదాహరింపలేదు. అట నుదాహరించిన-చనుదెమ్ము, చననిచ్చి- యనువానిలో 'చనుదెంచు' శబ్దపల్లవ మన వలె. వీరిలక్షణ మది శబ్దపల్లవ మనునాః పూర్వావయవము ధాతు వయినదేః

కాక అటఁ ప్రౌఢ.శబ్దపల్లవమున కుదాహృతి చూపలే దందురా? మఱి సూత్రమున శబ్దపల్లవములను బేర్కొన నేల?

వ్యాఖ్యాతలు "చనుదెంచు" శబ్దపల్లవముగనె ప్రౌఢ. తలఁచినట్లు పేర్కొనిరి. (తత్త్వ.361,పుం.321 మొ॥) ఇం తేల? వీరు ఇందు చనుదెమ్ము అనునది శబ్దపల్లవక్రియ యనియు, చననిచ్చు ద్వ్యవయవక్రియ యనియు నుదాహరింపఁబడెను.(వ్యా.సం.స.1686) అని "చనుదెంచు" శబ్దపల్లవ మని ప్రౌఢవ్యాకర్త అభిప్రాయమును స్పష్టము చేసిరి. దీనింబట్టి ప్రౌఢవ్యాకర్తయు శబ్దపల్లవములలోఁ బూర్వావయవము ధాతువు నగు నని సూరియభిప్రాయము నంగీకరించినట్లై కదా. ఆలక్షణము వీరినిర్ణయమునకు బాధకమై యుండఁగా దానిని బ్రమాణముగాఁ జూపు టెట్లు?

ఐన చనుదెమ్మ శబ్దపల్లవక్రియ యని సూరికి సమ్మతము గాదు. సూరి శబ్దపల్లవముల నుదాహరించుటలో చనుదెంచు మున్నగుపూర్వసాధితరూపములలో నొక్కటి నేని చూపలే (వ్యా.సం.స.1686) దనిరి. సూరి చెప్పినశబ్దపల్లవలక్షణ మిం దున్నపు డిది సూరి శబ్దపల్లవముగాఁ దలఁపలే దనుట కాధార మేమి? 'పూర్వసాధితరూపములుగా' నుపేక్షించియుండ నవు. కాకయు సూరి యటఁ జూపినవి మాత్రమె శబ్దపల్లవము లనుటకును వీలు లేదు గదా. ఇంకను సూరి తనసూత్రమున 'ఈయపి యనుట యిట్టి లక్షణములు గలవి (శబ్దపల్లవములు) కొన్ని పూర్వోక్తము లగుటయుఁ నుద్దేశించెనా యనియు నాలోచింపవలసియున్నది. --విలక్షణార్థాభిధాయకంబు లగునవి శబపల్లవంబులు నాఁబడు" నన్న విరోధ మేమి? దీనినిబట్టి బాలవ్యాకరణ ప్రౌఢవ్యాకరణముల కైనను నైకమత్యము కాసరా [వ్యా.సం.వ.1685] దనుట నిరాధారము.

పూర్వావయవము ధాతు వైన నది శబ్దపల్లవమె యని చెప్పినవాఁడగుటచే సూరి "శబ్దపల్లవం బగుపడునకు"- (క్రి.89) నని సూత్రించె వీరు దానికి "నిలువరించు నిల్వరించు నిలుచు + పడు- నిల్వడు- (వ్యా.సం.స.

1607) చూపిరి. ఇందుఁ బూర్వావయము ధాతువే. శబ్దపల్లవమునఁ జెప్పిన కార్య మైనది. ఉ.లోను బై సూత్రమునొద్ద ఏర్పరించు- ఏర్పఱచు (ఉ.409 అని యుదాహరించిరి. ఇట ద్వ్యవయవశబ్దములు- కూరుచుండు రుచుకూ) +ఉండు) ఏఱు+పడు (ఏఱు-క్రింద నున్న గింజల నేఱు మొ॥) [ఉ.429 అని యిది ద్వ్యవయవశబ్దమె కాని శబ్దపల్లవము గా దనిరి. దీనింబట్టి వీరి భేద కల్పనము ప్రయోజనవంతము గా దనుటలోఁ దప్పు లేదు గదా. ఇట్లై 'అందిచ్చు ఇట అందు ఇచ్చు అనుధాతువు లేకీభవించిన అందిచ్చు అనుశబ్ద పల్లవమును సోమయాజి ప్రయోగించె ననఁదగును.'(వ్యా.సం.స.242,243)

అయ్యునువీ రి ట్లేల నిర్ణయించిరి? 'శబ్దపల్లవధాతువులలోనిపూర్వా వయవము ధాతువు కావచ్చు ననుటను స్థాపించు ప్రాచీనప్రామాణికవచన ప్రమాణము కానరాదు' (వ్యా.సం.స.1690) అనిరి. వికృతివివేకమునకుఁ బూర్వము 'శబ్దపల్లవసంజ్ఞ' గల దేమో పరిశీలింపవలె. ఇటఁ బ్రాచీనప్రామా ణికవై యాకరణు లథర్వణులె యైయుందురు.

"ధాతువులును నవ్యయములును బూర్వావయవములుగా నున్నవి శబ్దపల్లవము లనుట యథర్వణసమ్మత మని యాతనిపై వివరణమువలనఁ దోఁచనేరదు" (వ్యా.సం.స.1685) (అందుకే వీరిట క్త్వార్థకాదులును గారా దని యుందురు ఉ.429) అథర్వణుఁడు చెప్పినట్లే చెప్పవలయునా? ద్రుతాం తములను ద్రుతప్రకృతికములు, ద్రుతోపజీవు లనురీతి వేఱుచేయుటలో ననవసర మైనద్రుతోపజీవివిభాగమును విడిచిపుచ్చినట్లే ఘటకక్రియలు శబ్ద పల్లవములు నని విభాగింపక సూరి ఘటకక్రియలను విడిచి యవసర మైన వానిని శబ్దపల్లవములుగా గుర్తించుట శబ్దశాస్త్రప్రయోజనమున కనుగుణమై యున్నది. వీరు ఘటకక్రియల నథర్వణుఁడు చెప్పినవిధముగనె చెప్పిరా? 'పోవు'స్వార్థమునఁ జెప్పలేదా? చూపలేదా?

కావున నథర్వణుఁడు (ప్రాచీనవైయాకరణులు) పేర్కొనలే దను

కారణముచే నీయంశమును దిరస్కరింపఁబని లేదు. 'అథర్వణుఁడు తలఁపని యొకనూతనలక్షణము వికృతివివేకానుసారి సూరిచే నుద్దేశింపఁబడుట' (వ్యా.సం.స.1685) శాస్త్రప్రయోజనానుగుణముగా సముచిత మైయున్నది. కదియంబడి యనుదాని నిట సహో. (కవిశి.748) మార్గాంతరమున సమన్వయించి యుదాహరించె.

(శబ్దపల్లవశబ్ద) వ్యుత్పత్తినిబట్టియు బాలవ్యాకరణప్రౌఢవ్యాకరణాదులనుబట్టియు శబ్దపల్లవపూర్వావయవము నామమే కానక్కఱలే దనియు ధాతు వైనను గావచ్చు ననియు --దోఁచుచున్నది (వ్యా.సం.స.1683)ఇటఁ బ్రౌఢవ్యాకరణమును గూడఁ బేర్కొనుట యుచితముగా నున్నది. శబ్ద వ్యుత్పత్తికంటె శాస్త్రప్రయోజనము ననుసరించి యి ట్లంగీకరించుట యుచితము. కాఁగా ఉ.లో వీరు తిరస్కరించుట సరి కాదు.

ఇంక ని ట్లని పూర్వావయవము ధాతువుగా నున్న వెల్లశబ్దపల్లవములే యని సూరి తలంచె ననుటయు సరి కాదు. వజ్ఝలవారు బా.క్రి.109 మొదలు 117వఱకుఁగల సూత్రములందు నిలువఁబడు పండుకొను అగుదెంచు అరుదెంచు (రాఁడయ్యెను) రాఁడగు లెస్సయగు (లెస్సగ) వండుచుండు వండఁగల్గు మున్నగు వివిధము లగుజంటశబ్దములతోడిధాతువులు ప్రయోగింపఁబడెనే కాని యవి శబ్దపల్లవము లని వచింపఁబడలేదు. (వ్యా.సం.స.1685) అనుట విచార్యము.

109-117 అని యిచ్చిరి గాని యితరసూత్రస్థలములు గూడ వీ రిట నుదాహరించిరి. వండుచుండు -వండఁగల్గు, అనునవి లడ్లృడంతముల నుద్దేశించినవి, ఇట సూరి, ఉన్న, కల యనుబంధములు చెప్పెనే కాని ఉండు కలుగు ధాతువుల ననుప్రయుక్తము చేయలేదు. కాఁగా నివి శబ్దపల్లవములు గావు. వీరు వండుచుండు, వండఁగల్గు అని చూపుట సరి కాదు. వండుచుండెను, అనురీతివి వీ రుద్దేశింపలేదు. అవి భిన్నములు. (వండుచున్ ఉండు)

ఇట్లై రాఁడఁగు, లెస్సయగు నన్నవి రాఁడయ్యెను, లెస్సగా ననువాని నుద్దేశించి చెప్పుట యొప్పదు. రాఁడయ్యెను అనుచో లిడంత మనుప్రయుక్తము చేయఁబడినది గాని అనుధాతువు కాదు. అట్లై లెస్సగా ననుచో నుజ్యంత మగునగుధాతువు (కాను) అనుప్రయుక్తముగాఁ జెప్పఁబడినది గాని కేవల మగుధాతువు గాదు. శబ్దపల్లవములపై లడాదు లెల్ల నగు. రాఁడయ్యెను, లెస్సగా ననురీతివానిపై లడాదులు వచ్చునా ? వచ్చుట కివి ధాతువులు గావు గదా. శబ్దపల్లవములు ధాతువులు.

నిలువఁబడి, పండుకొను, అగుదెంచు, అరుదెంచు అనునవి శబ్దపల్లవము లనుటకు విరోధము లేదు. కర్మార్థమందును, నాత్మనేపదార్థమందును నగుపడుజికొనులు స్వార్థమునం దగుట విశేషము గాన పేర్కొనె. తేతేరులు మున్నగువనేకవిశేషములనుబట్టి ఆగుదెంచు, అరుదెంచు అనురీతివి ప్రత్యేకముగాఁ బేర్కొనఁబడెః భయపడు అనురీతివియు శబ్దపల్లవలక్షణములు గలిమి శబ్దపల్లవములె. వీనింగూర్చి ప్రత్యేక మయినప్రస్తావన గలుగకుండుటనే వీనిని శబ్దపల్లవములుగా సూరి వ్యవహరించియుండక పోవచ్చును. శబ్దపల్లవములయెడ నుక్తపూర్వములు గాక విశేషరూపము లుదాహరించుట పూర్వోక్తముల శబ్దపల్లవములు లేనేలే వని తెల్పదు. ఈసూత్రమున 'ఈయవి' యనుట పూర్వోక్తస్థితిని సూచించు ననఁదగు. లక్షణ మేర్పఱుపఁదగినయవకాశమున్న మేర శబ్దపల్లవములను వర్ణవికారాదులతో సూరి సాధించె ననిగ్రహింపఁదగును.

'కొనిపోవు' అనునుదాహరణమునుబట్టి (కదియంబడు,) చననిచ్చు ననురీతివియు శబ్దపల్లవములే యని సూరి తలఁచె ననిపించు.

కాఁగా శబ్దపల్లవములఁ బూర్వావయవము ధాతువు నగుట నిర్విరోధముగా నంగీకరింపఁదగును. ధాత్వాదుల కనుసూరిలక్షణము సూక్తము. వీరు దానిని మార్చుట నిష్ప్రయోజకము.

పిదప సూరి 'ధాతువు లనుప్రయుక్తంబు లయి' యనఁగా నది సరి

గా దని వీరు దమసూత్రమున నట్లు చెప్పలేదు. 'శబ్దపల్లవములోని యుత్త రావయవమును దానియర్థములోఁ గొంతభాగము కల దై యుండును గాన నది యర్థము లేనిది గాదు. కాన దాని ననుప్రయుక్త మనరాదు' (ఉ.429)

కాని సూరి యూపిదప 'విలక్షణార్థాభిధాయకత్వమును జెప్పియుండు టచే ననుప్రయుక్తములుగాఁ జెప్పుటవలనఁ గల్గునవరోధ మేమి?

అరుగుప్రభృతులను వీరు అగ్వాదులలోఁ జేర్చి తెంచుధాతువు నను ప్రయుక్తము చేసిరి. అయ్యుఁ 'ప్రాచీను లాగమార్థమందె వాడుదు' రని యర్థ విశేషమును జెప్పిరి. అట్టియర్థవిశేష మెట్లు? అట తెంచు అనుప్రయుక్తము కదా. అట్లే యిట సూరియు 'విలక్షణార్థాభిధాయకత్వమును' జెప్పుటచే నను ప్రయుక్త మనుట నెట్టి విరోధమును లేదు.

విజయము+చేయు అనునవి రెండును గలిసి (విజయంచేయు) 'వచ్చు' అని విలక్షణ మైనయర్థము నిచ్చుచున్నవి. ఇట మీఁదఁ జేరిన 'చేయు'ధాతువు స్వార్థమునందు లేదు గదా. వీరిపద్ధతి ననుసరించియు నను ప్రయుక్త మనుట దోసఁగు గాదు. కాక యిట్టియర్థవిశేషము గలవానిని శబ్దపల్లవములనుండి వేఱుచేసి వాని కిం కొకసంజ్ఞ నేర్పఱచు కొనవల యును వీరు.

ఇంక వీరు 'విలక్షణార్థాభిధాయకంబులగు'టనే తిరస్కరించి తమ సూత్రమునుండి తొలఁగించిరి. కాని యంగీకరింపవలయు నని వారివివర ణమె నిరూపించు.

శబ్దపల్లవములయర్థము వానియవయవభూతశబ్దములలో నొకదానిదె యైయుండిన నుండును లేదా రెండింటిమేళనమునఁ గల్గఁదగునుచిత మగు నర్థ మేని కానోపును. ఇది యర్థవైలక్షణ్య మనిపించుకొనదు. అది శబ్దమేళన మునఁ గల్గునుచిత మయినపరిణామమె యనఁదగును (వ్యా.సం.స, 1692, ఉ.478).

అర్థమున మార్పు గల దని వీరు నంగీకరింతురు కాని యది సూత్రింప నక్కఱ లే దఁట. ఏల? సహజ మందురు. దానిని లక్షణబద్ధము చేయుట దుష్ట మగుట యెట్లు? 'సహజ' మన్నది యెంతమేర లక్షణము చేయ నక్కఱ లేనిది? క్రియా 43,44,45సూత్రములందు వీరు కొన్ని జంట శబ్దములయర్థవిశేషమును బేర్కొన లేదా.

ఏ మైన "అవయవభూతశబ్దద్వయార్థముకన్న భిన్నముగా విలక్షణార్థము కలుగవలె ననుటయు నిరాధారమె" (వ్యా.సం.స.1690) యని యధర్వణవచననిర్బంధముచేఁ బేర్కొని కూరుచుండు మొద లగుచోట్లఁ జేసినయర్థసమన్వయమునందలియసహజత్వమును గుర్తించి దానిని విడిచి పుచ్చుకొని శబ్దపల్లవములవిలక్షణార్థాభిధాయకత్వమును వరుసలవారు నంగీకరించుట యుచితముగా నున్నది. మిగిలినజంటశబ్దములవిషయ మటుంచి యిట నర్థవిశేషము గల దని గుర్తించినవీరివివరణము ననుసరించియు సూరి 'విలక్షణార్థాభిధాయకంబు లగు' అని పేర్కొనుట యుచితము నవసరము నని నిశ్చయింపఁదగును. వీరిక్రియా.43మున్నగుసూత్రములు నీయంశమును స్పష్టము చేయు. ఆయాజంటశబ్దములయర్థవిశేషబోధకత్వము వీరు చెప్పవచ్చును గాని సూరి చెప్పరా దనుట యెట్లు? సహజ మన్న వీరు చెప్ప నక్కఱ లే దని తలఁచిన నేల చెప్పిరి?

"ప్రథమాయాద్వితీయాయాస్సంబంధ స్తత్ర సమ్మతః" అను.వివి. లక్షణము ననుసరించి 'ప్రథమాద్వితీయాన్యతరవిభక్తిగ' నని వీరు చెప్పిరనుట స్పష్టము. 'ధాత్వాదు'లనుచోటియాదిశబ్దముచే సూరిమతమున నిట్టివెల్ల సంగ్రహింపఁబడుట స్పష్టమె.

సూరిలక్షణ మెంతయు సముచితము.

లృట్టునకు - లిట్టు :

చేదర్థయోగంబున లృట్టునకు లి ట్టగు (119)ననుసూరిలక్షణమును వీరు చేదర్థయోగంబున భావిని లిట్టు విభాష నగు' (క్రి.53సూ) నని సవరించిరి. విభాష యనుట ప్రధాన మగుమార్పు. దీనింగూర్చి-

"సూరి యిట్టిలిడంతత్వము నిత్య మని సూత్రించుట సరి గాదు. రెండుక్రియలును భావ్యర్థకము లైనం గావచ్చును. కడఁగి సమబుద్ధి కల్గె నేని కాదు శాపఫలం బట్లు గాక బుద్ధిహీనుఁ డై గర్వితుం డగునేని శాప హవ్యవాహఫలంబు వీఁ డనుభవించు' (వ్యా.సం.స.1472) ఇటఁ గల్గె నేని నను చో లి ట్టయినది. 'అగు నేని' ననుచో లిట్టు రాలేదు. కావున లిట్టు నిత్యము గా దని వీరియభిప్రాయము. కాని సూరి లిట్టు చెప్పినది లృట్టునకు. అట సూరి వీరివలె విభాష యన్న లిట్టు రానిపక్షమున లృ ట్టల్లే యుండవలెను. 'అగు నేని' అనుచో 'అగును' అన్నది లృదంతమా? లృ ట్టయినచో 'గర్వితుండు కాఁగలఁ డేని' అని యుండవలె. వీ రట్టిప్రయోగము నెటనుండి యేఁ జూపఁగల్గిన నప్పుడు సూరిలక్షణమున దోష మెన్నవచ్చును. అట్టిది వీరు చూపలేదు. ఉండవు.

సూరి లృట్టునకు లిట్టు నిత్యముగాఁ జెప్పుటవలన 'అగు నేని' ననురీతి లాద్రూపము సూరిలక్షణమును విరోధింపదు. భావ్యర్థమున లృట్టు వచ్చిన నట లిట్టు నిత్యముగనె యగును. తద్ధర్మాదులందును భావ్యర్థము గలదు గాన లాట్టును వివక్షించిన సూరి లాట్టునకు లిట్టు చెప్పలేదు గావున నది యట్లే యుండును. 'అగు నేని' ననురీతి నగును. కాఁగా సూరిలక్షణము సూక్తమె.

ఇఁక వీరిలక్షణము చూతము. వీరు భావిని లిట్టు చెప్పిరి. ఈవిశేష విధివలన భావ్యర్థమున రావలసినలృట్టు బాధింపఁబడి (లృట్టు రాకయె) యీసూత్రముచే ధాతువునకు లిట్టు వచ్చును. కల్గె నేని. విభాష యనిరి గదా. లిట్టురానపు డేమి కావలె. లృట్టునకు బాధ లేదు గావున లృట్టె వచ్చును. లృట్టు వచ్చిన 'గర్వితుండు కాఁగలఁ డేని' ననురీతిని గావలె. ఇట్లె కల్గఁగలఁ డేని. ఇట్టిప్రయోగమును జూపఁగలరా? లాదర్థములలో

భావ్యర్థముండుట లాట్టుచే 'అసు నేని' నని యగుటకు వీరిమతమునను బాధ లేదు. కాని భావ్యర్థమున సాధారణముగఁ గావలసిన 'లృట్టు' రాకుండుట యెట్లు? కావున కాఁగలఁ దేని అనురీతిరూపముల నీయర్థమున సాధించువీరిలక్షణము సరి గా దనకతప్పదు గదా.

ఇంకను వీరు లిడంతత్వము నిత్యము గా దనుచు రెండును భావ్యర్థకము లయినఁ గావచ్చు ననుటయు సరి కాదు. లిడంత మైనంతమాత్రమున నిది లిడర్థక మగుట యెట్లు? ఈలిట్టు లృట్టుస్థానమున నై నది గావున లృడర్థకమె. అనఁగా భావ్యర్థకముమాత్రమె యగును. ఋషీశ్వరుండు వచ్చెనా కార్యములు ఫలించు ననఁగా నప్పటికె ఋషీశ్వరుఁడు వచ్చె నని యర్థమా? వీ రై నను లిట్టు 'భావిని' విధించిరి గాన నది భావ్యర్థకమె కావలె. భూతార్థకమె యగుచోఁ బ్రత్యేకముగా విం కొకసారి లిట్టు విధింప నేల?

పిదప వీ 'రిట్టియెడలఁ జేదర్థకప్రత్యయము నిల్పినను నిల్పవచ్చు ననిరి.

ధాతువునందుఁజేదర్థమును వివక్షించినయెడఁ జేదర్థకప్రత్యయ మగుట మాత్రమె యుండును. ఋషీశ్వరుండు వచ్చినన్ గార్యములు ఫలించును.

కాక చేదర్థకము లగు అ, ఏని మున్నగుశబ్దములతో యోగ మున్నపుడు మాత్రము ధాతువునకుఁ బై సూత్రమునఁ జెప్పినకార్యమె కాని చేదర్థకప్రత్యయము రాదు. ఋషీశ్వరుండు వచ్చె నేని అనుస్థలమున 'వచ్చిన నేని, వచ్చిన నా' అనురీతిగాఁ జేదర్థకప్రత్యయము రాదు. పై వివరణమున వరుసలవా రిట్లు తలఁచిన నది యుచితము.తోఁచిన నై నను మున్నగుస్థలముల నర్థవిశేషము స్పష్టమె. (వ్యా.సం.స.1467)

భావము-నంజీ :

బాల.క్రి.120,121.122సూత్రములను దాదా పస్లై గ్రహించిరి. (ఉ.క్రి.121,6.47)

"పెక్కునుజ్యంతముల కొక్కవలయ్యాదిశబ్దము నిల్చుటయుఁ గలదు" -అగ్నిశిఖయుఁబోలె నంటను డాయను జూడ రానియట్టిశుభచరిత్ర (అర.2.91) (ఉ.378) ఇట వలయ్యాదులలోని దగు 'రానిది' అనుదానికి అంటు, డాయు, చూచు అనుపెక్కుధాత్వర్థములు కర్త లయియుండుటంజేసి 'కర్త యగుభావంబునం' దను (క్రి.122) సూరిలక్షణముచే నట్టిధాతువుల కన్నింటికిని నుజ్ యైన దని వరుులవారియభిప్రాయము నెన్నఁదగును.

"ఒక్కొకయెడల వలయ్యాదియోగము లేకయె భావంబున నీనుజ్ ప్రయోగింపఁబడుటయు నరుదుగఁ గలదు. చేయఁ బాడియే చేయన్-చేయుట (సభా.2.10)(ఉ.378) "వలయ్యాదిక్రియలకు" అనులక్షణమునకు భిన్నముగా నిట 'పాడి' క్రియ కాదు గావున 'చేయన్' అని నుజ్ యగుట సూత్రముచే సిద్ధింపదు. వరుులవారు విశేషముగాఁ జూపుట సముచితముగా నున్నది.

వీ రిట సందర్భవశమునఁ గావచ్చును 'భావార్థకనుజ్యంతముపైని షష్ఠీవర్ణకము నిల్చుటయుఁ గలదు. నీవు గల్గఁబట్టి దీనిచే నీభావార్థకము మీఁద నితరవిభక్తులు నిల్వవని విశద మగుచున్నది'(ఉ.379) యని వివరించిరి. కాని వీ రింతకుముందే 'హేతు వగునుజ్యంతక్రియమీఁద షష్ఠీవిభక్తిమాత్రమె నిల్చును' [ఉ.కార.18] అని కారకపరిచ్ఛేదమున సూత్రించి యుండిరి. ప్రస్తుతవివరణమునభిప్రాయమును గూడఁ గలిపి యట 'హేతు వగుభావార్థకనుజ్యంతక్రియమీఁద' నని చెప్పఁదగు నేమో.

వీరు తమసూత్రసంఖ్య నిటఁ జూపి దానిచేఁ బట్టిప్రత్యయ మగుచున్నట్లు పేర్కొనవలసినది. అట 'మాత్రమె'అనుదానికి వివరణమె యిట నితరవిభక్తులు నిల్వ వనుట. [ప్రౌఢ.కార.12].

అనభిహితకర్త - షష్ఠి :

బాల.క్రి.123.సూత్రము నిట్ల గ్రహించిరి. [ఉ.కార.3.సూ.]

'అనభిహితకర్తృ కొకానొకచో షష్ఠి బహుళంబుగా నగు' [124] ననుసూరిలక్షణమును సవరించి యిట్లు సూత్రించిరి. 'అప్రేరణకర్తృవాచకము ప్రేరణమున ద్వితీయాంతము కానపు డది కొన్నియెడలఁ దృతీయాంతమును గొన్నియెడల షష్ఠ్యంతము నగును' [ఉ.కార.4]

వీరిలక్షణమును బరికింతము. పూర్వసూత్రముచే నప్రేరణమునఁ గర్త యగునది ప్రేరణమునఁ గర్మ మగును. దానికిఁ 'గర్మంబున ద్వితీయ యగు' నని ద్వితీయ కావలెను. 'ద్వితీయాంతము కానపు డన ద్వితీయ రానపుడు ద్వితీయ రాకుండుట కవకాశ మేది. (వ్యా.సం.స. 974] అది వికల్పము గాదే. ముందు దాని కవకాశము కల్పింపవలె. ఇట్లనుటచేతనె ద్వితీయ రాకుండుటయుఁ గల దని యూహింపవలె. దీనికంటె ద్వితీయకుఁ గొన్నియెడలఁ దృతీయయుఁ గొన్నియెడల షష్ఠియు నగు నని చెప్ప టుచితము గదా.

అప్రేరణకర్త ప్రేరణమునఁ గర్మ యగును గావున అప్రేరణకర్తృ వాచకము ప్రేరణమున (నింతవఱ కెట్లును పూర్వసూత్రసిద్ధార్థానువాదమె) 'కర్మ మై' ద్వితీయాంతము గానపు డన్న స్పష్టముగా నుండెడిది. ఇది యంతయు నేల? 'దానికి' అని మాత్రమె చెప్పిన తచ్ఛబ్దముచేతనె పూర్వ పరామర్శక మయి యీయర్థ మెల్ల సిద్ధించి సూత్రము సూత్రమువలె నుండెడిది.

కర్మ యగుటను బ్రస్తావింపకపోవుటచే అప్రేరణకర్త ప్రేరణము నను గర్తయే యవు నేమో. కర్తకుఁ దృతీయ గదా రావలసినది. ద్వితీయాంతము కానపు డందు రేమి యనురీతిసందేహముల కవకాశము గల్గు. సూత్ర మసందిగ్ధముగఁ గూడ నుండవలెఁ గదా.

అట్లైె ద్వితీయాంతము గానపుడు, తృతీయాంతము షష్ఠ్యంతము

అనుటకంటె ద్వితీయ రానపుడు (ద్వితీయకు) తృతీయ, షష్ఠి- యగు నని చెప్పుట యింకను నుచితము.

ద్వితీయాంతము గానపుడు కొన్నియెడలఁ దృతీయాంతము, కొన్ని యెడల ననుట నవి రానపు డెట్లును ద్వితీయ రానిస్థితి కావున నిం కేవిభక్తి యగు నని సందేహము. కావున ద్వితీయాంతము కానిచోఁ దృతీయాంతమో షష్ఠ్యంతమో యేదో యొకటి కావలసినదే కాని యాయర్థము వీరిసూత్రముచే స్పష్ట మగుట లేదు.

వీ రిటఁ దృతీయాంతము నై యుండు నని లక్షణమునఁ జెప్పిరిగాని యట్టి దుదాహరించినజాడలేదు.'రాముఁడు భరతుని రాజ్యమునేలించె'నుచో రాముఁడు భరతునిచే రాజ్యము నేలించెను. అని యుండ నవు(వ్యా.సం.స. 975) అది వీ రిటఁ జూపలేదు.ఇట్టితృతీయ పూర్వసూత్రోదాహరణములలో గుర్తింపఁదగు నని యెంచి రేమో. (చైత్రుండు మైత్రునిచేఁ బుడమి నేలించెను)కాని యిది యచ్చటిగతిబుద్ధిప్రత్యవసానశబ్దకర్మాకర్మకములలో నేదియుఁ గాదు.అందుకే సూరి(వీరును)లాఁతిచోసహితము గానంబడియెడి'ననెను కాఁగా నీతృతీయ పూర్వసిద్ధ మగుటచే నిటఁ బ్రత్యేకముగాఁ బేర్కొనవలసినయవసరము లేదు.

ఇంక వీ రిచటఁ జూపినయితరలక్ష్యములలోఁ దృతీయ లేదు.'కష్ణుఁడర్జునునకుఁదరత్త్వంబుం దెలిపె'నుచో నర్జుననిచేఁ దెలిపె నని యుండదు గదా. ఇట నెల్ల వీరు షష్ఠినే యుదాహరించిరి. తృతీయావిధానమునకుఁ బ్రయోజనమును జూపిన బా గుండెడిది.

వీరియీలక్షణము 'తత్ర తృతీయా షష్ఠీ చ విభక్తి సమ్మతే ఉభే' అనునధర్వణునికారిక (వీరివ్యాఖ్యవ్యా.సం.స.974) ననుసరించియున్న దని గుర్తింపవచ్చును.

"అప్రేరణకర్తృవాచకము ప్రేరణమున ద్వితీయాంత మగుటయు (కర్మసంజ్ఞను బొందునవి?) గానపుడు తృతీయాంత మగుటయు (కర్మ

సంజ్ఞను బొందనివి?)సంస్కృతవ్యాకరణములనుండియె తెలియఁగల దన్న వి,వి.లోను నిచ్చుటను వీరు తృతీయ యేల విధించిరి? అట్లు ద్వితీయ రాన పుడు తృతీయ మాత్రమె వచ్చుట కాక కొన్ని యెడల షష్ఠియు వచ్చుట'-(వ్యా.సం.స.974) అని విశేష మగుషష్ఠి యొక్కటి విధింపఁజాలదా?

ఇట విశేషముగా వచులవారు పూర్వసూత్రముచేఁ గర్మమగునవియు నట లక్ష్యములు గాక కర్తయె యగునవియు రెండు నుద్దేశించినచో నీసూత్ర మునఁ గర్మమును బేర్కొనకుం టుచితమె. కాని ద్వితీయాంతము గానపు డను టెట్లు? పూర్వసూత్రము ననుసరించి కర్మసంజ్ఞను బొందనివానికిఁ దృతీ యకుఃగదా షష్ఠి యవునది. పైఁగా నీసూత్రమున వీరు తృతీయయు విధిం చిరి. కావునఁ బూర్వసూత్రానుసారముగాఁ గర్మనే యుద్దేశించి రనవలె. అట్టి యపు 'ఢద్దాని' యని యిటసూత్రమున స్పష్టముగా లాఘవముతోఁ జెప్ప వచ్చును.

ఇఁక సూరి అనభిహితకర్తకు షష్ఠిని బహుళముగాఁ జెప్పె.తిజాదులచే నభిహితము కాకుండుటయె యనభిహితత్వము. వీ రిట సూరిలక్షణలక్ష్యము లును రెండును బొరపాటుగ గ్రహించిరా యనిపించు.

ఇచ్చటి షష్ఠి తృతీయాస్థానిక మనుట సరి గా దని వీరియభి ప్రాయము. (రాముడు వేదములను వినెను.] వేదములు వినఁబడెను. రామునకు వేదము విసఁబడె నన్నవి సమానార్థకములు గావా? ఇట వేద ములు కర్త యగునా?

సూరిలక్షణమున దోష మేమో స్పష్టము గాకున్నది. సూరి కన్వాది యోగమునఁ బ్రయోజ్యకర్తకు షష్ఠి నిత్య మనుటయు సరి గా దని వీరి యభిప్రాయము. [వ్యా.సం.స.978] "తనయన్నలఁ దమ్ములఁ గానిపించె నయ్యుత్తరు నర్జునుండు' అనుచో నుత్తరుఁడు ప్రయోజ్యకర్త. దీనికిఁ దృతీయ కాక ద్వితీయ యె ట్లవును? గతిబుద్ధిప్రత్యవసానాదులలో నేదియుఁ గాదు గదా యిది. దీనిని వీరు ఉ.లోఁ దమసూత్రమున కుదాహరించుటయు

విశేషమె. అది యెట్లు లక్ష్యమైనదో వీరు వివరింపలేదు. ఉత్తరుఁడు కనెను. అనుచో అర్జునుఁ డుత్తరునకుఁ గానిపించెను అని షష్ఠియె యుండును. "కర్మ" కామి ద్వితీయ రాక కర్తృత్వమునుబట్టి తృతీయయే రావలసియుండ నద్దానికి షష్ఠి నిత్యముగా నైనది.

షష్ఠి నిత్యము గా దన్నచో నది రానిపక్షమునఁ గర్తృత్వమునుబట్టి తృతీయ యై ఉత్తరునిచేతఁ గానిపించె నని కావలెఁ గాని 'ఉత్తరుని గానిపించెను' అని ద్వితీయ యగుట యెట్లు?

మైత్రుఁడు వండెను. చైత్రుఁడు మైత్రునిచేత వండించె ననుచో 'మైత్రుని వండించెను' అని మైత్రశబ్దము కర్మ యై ద్వితీయ నందుచున్నదా? అట్లె పైకనుధాతువువిషయమునను.

వీరే అనభిహితకర్తృవాచకమునకు రావలసినతృతీయ పాక్షికముగ నైన రా దనియు షష్ఠియె నిత్యముగా వచ్చు ననియు' (వ్యా.సం.స.977) సూరివివరణము తాత్పర్యమును బేర్కొనిరి. అట్టియెడల 'షష్ఠీనిత్యత పోసఁగ' దని (వ్యా.సం.స.978,ఉ.213) చెప్పఁదలఁచుచో షష్ఠి రానపుడు రావలసినతృతీయతోడిరూపమును బ్రదర్శింపవలెఁ గాని యవకాశమె లేనిద్వితీయను జూపు టెట్లు? ఇఁక నిట్టిప్రయోగములను బూర్వసూత్రమునొద్ద'లాఁతి' స్థలములలోఁ జేర్చి సాధించుకొను టే నుచిత మైయుండఁగా వయ్యలవారు తమవ్యాకరణమున నీసూత్రమునొద్దఁ జూపుట వింత.

కుశలవులు రాముని రామాయణము వినిపించిరి. అనురీతిస్థలములు గూడఁ గ్వాచిత్కమె యనక తప్పదు. "రామునికి వినిపించిరి" అనురీతిని షష్ఠియె ప్రసిద్ధము.

గతిబుద్ధ్యాదిపూర్వసూత్రమునకు సంబంధించినదిగాఁ గాక కృష్ణుఁ డర్జునునకుఁ దెలిపెను- [అర్జునుని దెలిపెను] కృష్ణుఁ డర్జునునికిఁ గానిపించె ననురీతిగా నెల్లయెడలు సంగ్రహింపఁబడునట్లుగా "అనభిహితకర్తకు" అని సూ౩ పేర్కొన్నలక్షణ ముచితమె.

శిష్యులను జదివించెను, శిష్యులచేతఁ జదివించె ననురీతియు సాధింప వీరు తృతీయను బ్రత్యేకముగాఁ దమసూత్రమునఁ బ్రస్తావించి రేమో. కాని యసమగ్రముగాఁ జెప్పుటచే నీయర్థము సిద్ధింపకున్నది.

సూరిసూత్రమందున్న బహుళపదమును "ఒకానొకచో" ననుదళమును శిష్యులను జదివించెను, శిష్యులచేతఁ జదివించె ననురీతిని దృతీయకును సాధక మై యాయయివిశేషములు. గవిప్రయోగానుసారముగా గుర్తించుటకు వీలుగా సూరిలక్షణముసూక్త మైయున్నది.కాన విశేషములు ప్రయోగములం దెలియవలె.

ఇది క్రియాపరిచ్ఛేదము

కృదంత పరిచ్ఛేదము

కృత్తులు_అర్థములు :

'కృత్తుల కర్థంబులు యథావ్యవహారంబుగ గ్రాహ్యంబులు' (1) అనుసూరిసూత్రమును వీరు 'అచ్చికకృత్తులయర్థములు యథావ్యవహారంబుగ గ్రాహ్యంబులు' (ఉ.1) అని చెప్పిరి. 'అచ్చిక' విశేషణము నధికముగాఁ జేర్చుట విశేషము. ఇది సూరియభిప్రాయమునకు వివరణమె. వీరు సంస్కృత కృత్తులను గూడ నిరూపించిరి గావున నిట నాచ్చికవిశేషణమును జేర్చి రేమో' కాని సంస్కృతకృత్తులవిషయమునను కృత్తులును వానియర్థము లును సాధారణముగాఁ బ్రయోగవేద్యములె' (ఉ.4467) యనుట గమ నార్హము.

సంస్కృతద్ధితాంతములు సిద్ధసమాసములవలెనె సంస్కృతకృదంత ము లట్లై తెలుఁగునఁ బ్రాతిపదికముగా నిల్చి తత్సమము లేర్పడును. 'రామ' మొదలగున విట్లై. రాముఁడు. వీరు నిరూపించుట ప్రయోజవంతమె యన వచ్చు.

కృత్తు :

'కృదతిఙ్' అనులక్షణము ననుసరించియే సూరి 'ధాతువునకు విహి తం బగుడుఙ్భిన్నప్రత్యయం' బని వివరించెను. దీనింగూర్చి వఝలవారు ఈపక్షమున ఇంచుక్కు మున్నగునవియుఁ గృత్తు లనుభ్రాంతి కల్గును' (ఉ.432) కావున సూరివివరణము పొరపా టని వీరినిర్ణయము. అందుకే వీరు "ధాతువునకుఁ బరముగా విహితము లగుప్రత్యయములలో డుఙ్ఞును (క్రియా.16) ఇంచుక్కును (క్రియా.2,73) చుక్కును (క్రియా.76)

పుక్కును (క్రియా.77) పడ్వనుబంధమును (క్రియా.59)కొనుశబ్దంబును (క్రియా.62) అనునవి తప్పఁ దక్కినయావలఅ కుపదేశించిన ట మున్నగు క్రియా46సూ.మొ 57సూ.వ) ప్రత్యయములును నిట పైనిఁ జెప్పఁబడు కప్రత్యయాదులును కృత్తు లనఁబడును' (ఉ.432)

అనఁగా సూరివివరణము ననుసరించి ఇంచుక్, చుక్ మొద లగునివి యెల్లఁ గృత్తులు గావలయు నని వీ రెంచి రనుట స్పష్టము. కాని యిది యసంగతము. సూరి ధాతువుకంటె విహిత మైనదుఇష్పన్న 'ప్రత్యయము' గదా కృత్తు అని చెప్పినది. ఇంచుక్కు, చుక్కు పుక్కు అనునవి ధాతువు కంటె విహితము లయినను నాగమములే కాని ప్రత్యయములు గావు గదా. కిత్త్వముచే ధాతువున కంతాగమము లై ధాత్వవయవములే యవును.ఆగమ ములు ప్రత్యయము లగుట యెట్లు? కాక వీ రాగమములు కృత్తు లని యె ట్లూహించిరి. ఇట్లె 'కొను'శబ్ద మాత్మనేపదార్థమున నను ప్రయుక్త మయిన ధాతువే కాని ప్రత్యయము కాదు. ఇట్లె "పడు" అనుబంధము. కాఁగా నివి కృత్తులు గావలసివచ్చు నని వీరు వ్రాయుట కేవలము పొరపాటు.

ఇంక వీరివివరణమె ప్రమాదములతో ననర్థక మై యుండుట గమ నింపవచ్చును.

ఇంచుక్చుక్పుక్కు లాగమము లగుటచేతను.పడు అనుబంధ మవుట చేతను, కొనుశబ్దము ధాతు వగుటచేతను, వీనిని "ఈవలఅ కుపదేశింపఁబడిన ప్రత్యయములు" అని ప్రత్యయములుగాఁ జెప్పుచోఁ బ్రస్తావించుట యను చితము. ఇవి ప్రత్యయము లై నఁ గదా, యేతద్భిన్నము లగుప్రత్యయము లనుట యొప్పును.

ఇంచుగాదులను బేర్కొనుచో వీరు తద్విధాయకసూత్రములను గూడ నిర్దేశించిరి. కాఁగా నివియే వీరు చూపినవానికంటెవేఱుసూత్రముల విధింపఁబడినచోఁ (బ్రత్యయేతరముల యయ్యును) గృత్తు లవు నని చెప్ప వలసియున్నది.

క్రియా 2,73,76,77లచేఁ జెప్పఁబడినయించుకుచ్చుక్కులను వీరు నిర్దేశించిరి. అయిన క్రియా.79,84,85,86, మొదలగుసూత్రములచేఁ జెప్పఁబడినయాయవి కృత్తులే కావలె. అడఁచు, మాపు వెలువరించు మొ॥ కృదంతములు గావలె.

ఇట్లె పడుకొనుట క్రియా.56,62లచేఁ జెప్పఁబడినవె నిర్దేశించుటచే క్రియా113చేఁ జెప్పఁబడినయివి కృత్తు లవును. నిలఁబడు పండుకొను ఇత్యాదులు (ధాతువులు) కృదంతము లనవలె.

ఇట్లె వీ రిటఁ బేర్కొననివి కొన్ని యిట్టియనుబంధాదులు గలవు. అవి యే మగును? కర్మార్థమున పడువలె వర్తమానమున ఉన్న భానిని కల అనుబంధములుగాఁ జెప్పఁబడినవి.ఇవి కృత్తులా? లడాదిపరకత్వమునఁ జెప్పుటఁ గృత్తులు గా వనుకొందమా? కాని క్రియా114చే ననుప్రయుక్త మన్న తెంచుధాతువు, (ఘటకక్రియలు) శబ్దపల్లవములు? కృదంతము లగునా?

ప్రత్యయేతరము లెల్లఁ బ్రత్యయములుగాఁ దలఁచి సూరి నిర్వచనమును దిరస్కరించినవీరిలక్షణము మిక్కిలిగా నతివ్యాప్త మగుచు ననర్థకమైనది. కాన నిది యగ్రాహ్యము.

సూరివివరణమున నన్న ప్రత్యయేతరమునకుఁ బ్రసక్తియే లేకుంట నీసూత్రముచే నైనను వించుగాదిప్రత్యయభిన్నములకుఁ గృత్సంజ్ఞ లేకుంట సముచితముగా సిద్ధించును. సూరివివరణమె సమంజస మై గ్రాహ్య మై యున్నది. సూరిలక్షణమున వీరు చూపినదోష మందు లేదు గాని దానిని దొలగింపఁబూనినవీరివివరణమున విస్తరించినది.

లోపవచనం:

'ఇటం గృత్కగతపవేములు పరంబు లగునపుడు కగచయవలకు లోపం బగు' (2) ననుసూరిలక్షణమును 'ఇటం గృత్కగతపవేములు

(వ + ఇమి) పరంబు లగునపుడు ధాతువుతుది నున్న కగచయవలకు లోపం బగు' (2)నని చూపిరి.

(వ + ఇమి) అని చూపుట వివరణము. ఇది సూత్రమున నవవ సరము. వివరణ మెట్లును బిదప వ్రాయుచున్నారు గదా. 'ధాతువుతుది నున్న' అనుభాగమును సూరికంటె నధికముగాఁ జేర్చిరి. ఇదియు వివరణమే. ఈకగతపవేములు కృత్తులు. ఇవి ధాతువునకే విహితములు. కావున ఇవి పరంబు లగునపు డనఁగా ధాతువున కనునర్థము స్పష్టమె. ధాతువులు గాని వాని కివి రావు గావున నటఁ బర మగుట సంభవింపదు గదా. ఈపరము లగునపు డనుటచేతనె ధాతువునకుఁ దుది నున్న(కగచయవ) దానికె యీకార్య మగుట స్పష్టము. ఆగమాన్యచకారంబుల కద్విరుక్తములకు ముత్తు పరం బగునపుడు పవ లగు' (ఉ.క్రి.91) ననుచో ధాతువుతుది నున్నయాగమాన్యచకారముల కనిరా? అయివను "పచింపఁడు" అనుచో ధాతువుతుది నున్నదానికె కదా పత్వ మయినది. వే తొకదాని కయినదా? ఇట్లే ఉ.క్రి.89 మొ॥ కాఁగా నిటఁ గూడ "ధాతువుతుది నున్న-" అనని సూరిలక్షణమున నపసిద్ధాంత మేమియు లేదు. అయ్యు వీ రి ట్లనుట వివ రించుటయె. అయ్యది వివరణమునఁ జెప్పఁదగు.

సూరిలక్షణము సూక్తము.

వ్రేలిమి :

బాల.కృ.3,4సూత్రము లట్లు గ్రహించిరి (ఉ.3.4సూ) వీ రాయా కృత్తుల నర్థముతోఁ జూపుట ప్రశంసార్హము.

సూరి- వ్రేలుచు- వ్రేలిమి అని యుదాహరింప వీరు "వేలుచు-" అని రేఫను దొలఁగించిరి. "వ్రేలుచు- అనుదానికి హోమము చేయు అను అర్థము లేదు. (ఉ.434)(వ్యా.సం.స.1716) అందుకే వీరు సం.లో సూరి

వచనములందును వీని రేఫరహితములుగాఁ జూపిరి. వ్రేలిమి అనెడువకార రేఫసంయుక్తరూప మేకోశములందును లేదు. (వ్యా.సం.స.1716) కాని సూ.ని. వేలుచుతోపాటు వ్రేలుచు (వ్రేలిమి)శబ్దము నీయర్థముతోఁ జూపినది. వ్రేల్మి వ్రేల్మిబొట్టు మొ॥ సూరిపేర నున్నయాంధ్రధాతుమాలలో వ్రేల్చు- వేల్చు రెండును జూపఁబడినవి.

పోరాటు :

బాల.కృ.5,6,7,సూత్రము లట్ల గ్రహించిరి. (ఉ.5,6,7) 'పోరాట అవియుఁ గలదు. నీటిపోరాటం దోటమిపాటు (భాగ.గజేంద్రో)-కొనియాట అనియే యున్నది. (ఉ.436) సూరి ననుసరించి 'అనుప్రయుక్తం బగు అటశబ్దము ప్రాయికముగాఁ గ్లీబసమ'మనుచోటిప్రాయికశబ్దమున కిది వివరణముగా నుచిత మైయున్నది.

పవర్ణకాంతములు :

బాల.కృ.8,9సూత్రము లట్ల గ్రహించిరి. (ఉ.8,9,సూ.) "ఈ పవర్ణకాంతములు ప్రాయికముగా నపుంసకలింగసమములు." (ఉ.437)వీ రిట సూరి ననుసరించి యుదాహృతు లిచ్చిరి.అవి యెల్లఁ గ్లీబసమములే.మువర్ణకాంతము లై యున్నవి. 'ప్రాయిక' మనుటకుఁ గ్లీబసమము గానిపవర్ణకాంతము నుదాహరించిన బా గుండెడిది.

ఇట సూరి కలియున కత్వమును జెప్పుటంగూర్చి "కలియుధాతువు వకుఁ బర్యాయ మగుకలయుధాతువు సూరిగారికి స్మృతి గోచరము కాలేదాయని యాలోచింపవలసియున్న" [వ్యా.సం.స,1724] దనిరి. అట్టియెడల 'కలపము' కలయుధాతునిష్పన్నముగా గుర్తించి 'కలియు'ను తిరియ్యాదులతోఁ జేర్పకుండు టొప్పును. కాని వీరు ఉ.లో. 'కలియు- కలయు- ప- కలపము' అని చూపిరి. [437] కలియు- కలయు- కావలె నన్న వీరు సూరివలె నిట నత్వమును వివరింపలేదు. మఱి యిటఁ 'గలియు' నేల చూపిరో.

బాల.కృ.10,11,12,సూత్రము లట్లు గ్రహించిరి.[ఉ.10,11,12సూ.]

'అప్పాదులకు నజీ యగు' [13]ననుసూరిలక్షణమును వీరు 'పీచు ప్రభృతులకు నజీ యగు' [ఉ.13సూ] అని సవరించిరి. 'సూరి అప్పాదుల కు నజీ యగు' అని సూత్రించుట సరి గాదు. అవి కృదంతము లనరాదు' [ఉ.429] అప్పన- ఒప్పన- ఉజ్జన గట్టన గడన మన్నన అనుశబ్దములు అర్పణాదిల్యుడంతసంస్కృతశబ్దభవము లగుటచేత వీనిలోని"న"అనునది యాచ్ఛికకృత్ప్రత్యయ మనుట సరి కా దని తోఁచుచున్నది. సూరి భ్రమించి యిట్టిప్రకృతిప్రత్యయవిభాగము చేసె ననఁదగును' [వ్యా.సం.స.1751]

ఇవి తద్భవములుగా నిట్లే యేర్పడియుండవచ్చును, కాని సూరి యిట్లు ప్రకృతిప్రత్యయవిభాగము చేయుటలో భ్రాంతిపడె ననరాదు.

ముఖమ్- మొగము ఇత్యాదులందు మొగప్రకృతి, "ము"ప్రత్యయ మని విభాగింతురు గదా. "ముఖ" యనుదానినుండి"మొగ"యనియే తద్భవ మేర్పడె ననలేము. అట్లె అప్పన అర్పణశబ్దభవ మైన నవర్ణము కృత్తుగాఁ జెప్పుటలో దోషము లేదు. అవసరమును.

సూరివలెనే వీరును క్రి.సూ.81సూ.వద్ద అప్ప- అప్పగించు అప్పించు అప్ప [అర్పణ] [ఉ.407] అని చూపిరి. దీనినుండి అప్పగింత ఒప్పగింత యనురీతికృదంతములు నేర్పడును. అట్టియెడల అప్పించు, ఒప్పించు, ఉజ్జ గించు, గడించు, మన్నించు, గట్టించు [శ.ర] అనుధాతురూపములనుబట్టి "అప్ప" ఇత్యాదు లాచ్ఛికధాతువు లనుట స్పష్టమే. అట్టియెడల అప్పన ఇత్యాదులలోనియప్పాదు లాచ్ఛికధాతువులే అయినపుడు మీఁదినవర్ణకమును [నాచ్ఛిక]కృత్తుగా విధించుట యొప్పును గదా. అప్పాదులు తెలుఁగునఁ బ్రత్యేకముగా ధాతువు లై యుండుటనుబట్టియే సూరి యీరీతి నవర్ణమును గృత్తుగా విధించె ననియు నయ్యది యుచిత మనియు గుర్తింపఁదగు.

వఝులవా రిట అర్పణశబ్దభవ మప్పన అని చూపిరి. క్రియా 81.సూ.వద్ద అప్ప.(ఒప్ప) అర్పణ అని చూపిరి. అప్ప ఒప్ప అన్నవి

అర్వణశబ్దభవము అని కాక తదర్థకము అని చెప్పుట యుద్దేశ్య మేమో.

కాన సూరి యప్పాదుల కనుట సూక్తమె. వీరె వీచుప్రభృతు లనుట వారిపద్ధతికి బాధకము. (చూ.ఉ.క్రి.117)

పుట్టువు :

బాల.కృ.14నుండి17సూత్రము లట్ల గ్రహించిరి.(ఉ.14-17)మన్నా దులలోఁ బుట్టుధాతువును జేర్చి 'పుట్టువు' అని వీరు విశేషముగా నుదాహరించిరి. (ఉ.441) (వ్యా.సం.ప.1736) 'పుట్టుగు' అనియు రూపము గలదు. అట వకారమున గకార మైన దనవలె, విచార్యము,

గీఱ్వాదులు :

బాల కృ.18 20సూత్రముల నట్ల గ్రహించిరి (ఉ.18-20) కాని యిట గీఱ్వాదులు మున్నగుచోట్లఁ 'ఱ్వా' అనుదానికిఁ బిదప (ర్వా) యని కుండలీకరణమునఁ గూర్చి చెప్పుట వీరిలక్షణముల విశేషము. ఇట్లు చూపు టనవసరము.'అలఘురేఫంబు లుప్తాచ్కంబగుచో లఘురేఫం బగు'(ప్రౌఢ. ము.ల.2) నని సాధురేఫ మగు నని యనుమానింప ['ఱ్వా' యని ప్రధానముగాఁ జూపిరి గదా] ననవసరము లేదు. [ఇట యణాదేశకారణమున నలఘురేఫముపై నచ్చు లోపించు ప్రసక్తి లేదు] ''గీఱు' మొదలగు నీశబ్దములు సంస్కృతమున ననుకరింపఁబడుటంజేసి యణాదేశము మొదలగుసంస్కృతలక్షణమె యందు వర్తించును గాని (యలఘురేఫమునకు లఘురేఫ మగు నను) నాంధ్రలక్షణము వర్తిల్లరాదు. కావున వీరు ['ర్వా] యని చూపుట సరి కాదు. అనుకరణ మగుటంజేసి శకటరేఫ మం దుండుట యవసరమె.

మఱికొన్నికృత్తులు :

బాల.కృ.21,22సూ. లట్ల గ్రహించిరి. [ఉ.21,22] పిదప వీరు 23-29 ప్రౌఢ.నుండి 30-33 గాణపతవివరణమునుండి లక్షణములు ప్రస్తావించిరి.

పిదప వీరు "తెలియునకు విడియు కొనునకు కోలు నగు'(ఉ.34సూ) నని చెప్పిరి. "ఇందు కొనునకు కోలును" అని సామాన్యముగాఁ జెప్పుట యుచితముగా లేదు. దీనివలనఁ గొనున కెల్లయెడల -ప్రత్యేకముగా నున్నను 'కోలు' రావలసియున్నది. కాని వీరు పొగడికోలు మున్నగురీతి నను ప్రయుక్త మగుకొనునకే కోలు అగుటను జూపిరి. కొనుట యనునర్థమున 'కోలు' అని యుండదు. కావున వీ 'రనుప్రయుక్తం' బగుకొనునకుఁ జెప్పుట యవసరము. అనుప్రయుక్తమునకును నెల్లయెడల లేదు. వండికొనుట యనుదానికి 'వండికోలు' అనురూప ముండదు. 'కొన్నియెడల' ననుటయు నవసరము.

ఇంక వీరు 'కొనునకు కోలును' అగు ననఁగాఁ గొనుధాతువునకుఁ గోలు అను (కృత్)ప్రత్యయ మగు నని యర్థ మగును. ఈసూత్రమునఁ బూర్వార్థమునందుఁ 'దెలియునకు విడి' యనఁగాఁ దెలియుధాతువుపై 'విడి' కృత్తుగనే గదా యవునది. ఇంక వీరిలక్ష్యములనుబట్టి 'కొను' అనుదానికిఁ గోలు ఆదేశముగా వచ్చుట యుద్దేశించి రనవలె. ఆయంశము సూత్రమున స్పష్టము గాదు.

'కొను' ధాతువు కావున దాని కాదేశ మైన'కోలు'అనునదియు ధాతువే యగును. 'కోలు' కృదంతముగా (భావార్థకము) వీ రుద్దేశించి రనుటకు వివరణమునను నాధారము లేదు. పొగడికోలు- (పొగడు + కొను) అను రీతిగనె 'కొను'నే చూపిరి. పొగడికొను- పొగడికోలు అనునవి సమానార్థకము లని చెప్పవలసివచ్చుట వీరిలక్షణమున నిం కొకయనర్థము. ఇటఁ గృత్ప్రత్యయ మనుక్త మైన దనక తప్పదు.

పొగడికోలు- పొగడికొనుట కావున 'కోలు' కొనునకుఁ గాక భావార్థకటప్రత్యయాంత మగు'కొనుట 'కాదేశించు "భావంబునం దనుప్రయుక్తం

"కొనుటకుఁ గోలు విభాష నగు" నను ప్రౌఢ.లక్షణము దీనికంటెఁ గొంత యుచితము. ఇట నను ప్రయుక్తము "కొను" అనునదే. "కొనుట" మొత్త మనుప్రయుక్తము గాదు. అనుప్రయుక్త మైనకొనుపై "ట"వర్ణక మగును గావునఁ బ్రౌఢ.లక్షణము నించుక మార్పు నపేక్షించుచున్న దని తోఁచు. (సూ.త్రి.శే.)

దీనింబట్టి చూడఁగా పొగడికోలు అనునర్థమునఁ బొగడికొనుట యని యు నుండనవు. కావున కోల్వాదేశమును విభాషగాఁ జెప్పవలె. ప్రౌఢ. అట్లు చెప్పు టుచితమె. మొత్తముపై వీరు "కొనునకు కోలు నగు" నని చెప్పినలక్షణము వా రుద్దేశించినయర్థము నీఁజాలదు. సరి కాదు.

వేఁడికో లుచితంబు (ఆది.5.218) ప్రాణంబుల్ నాఁచికోల్ దప్పు డు (సౌప్తి.2.14) లచ్చిం బుచ్చికోలున్ [ఉద్యో.1.232] ప్రాణంబు రక్షించుకోలు (హరి.పూ.7.65) మొద లగుచోట్ల వేఁడికొనుట యనురీతి నర్థము స్పష్టము. తెచ్చికోలేడ్పులు [కాశ.4.30] అనుచో [తెచ్చికొనున్నట్టివి యగునేడ్పులు] నర్థమున భేదము గోచరించు.

ఇంపు-అడ :

ఇంపు అడప్రత్యయాంతములను వరుసలవారు సాధువులుగాఁ దలఁచు టుచితముగా నున్నది. అయ్యది విధింపఁదగినవి. [ఉ.377]

డాకాలితాటింపులు (శృం.శా.1.39] తాలింపులు [జై.3.50] మాట లలో నందగింపు [కువ.5.5] వీని కారగింపు నేయఁగా [శుక.3.191]కోట ముట్టడము దక్కి [హరి.ఉ.1.25] సోలడములు [శృం.శా.3.220] చల్లి దములతోన్ [కువ.2.398] మొ॥

పిదప "ఇవ" మొద లగుకృత్తులు వివరించిరి. ప్రౌఢ.ప్రభృతిలక్ష ణముల నిట సంగ్రహింపఁదలఁచియే యుండిరి కావున "వడిప్రభృతు లి ట్లె యగునది యనుపరిచ్ఛేదాంతలక్షణమును వీరు నిట నీపరిచ్ఛేదముచివరఁ

వేర్వేఱన్న బా గుండెడి దనిపించు.

"ఇది అచ్ఛికకృదంతపరిచ్ఛేదము" అని దీనిని ముగించి పిదప సంస్కృతకృదంతములు చెప్పి చివర "ఇదిసంస్కృతకృత్పరిచ్ఛేదము" అనిరి. ఇది యెల్లఁ "కృదంతపరిచ్ఛేదము"లోనివిషయమె. దాని నాచ్ఛికకృదంతము సంస్కృతకృదంతమును గలయవి ప్రకరణములుగాఁ వేర్వేఱన్న బా గుండెడి దేమో యని తోఁచును.

కానిచో మొదటనే కృదంతపటిచ్ఛేద మని సామాన్యముగాఁ గాక "ఆచ్ఛికకృదంతపరిచ్ఛేదము" అని ప్రారంభించి, సంస్కృతకృదంతములను "సంస్కృతకృదంతము" అని కాక సంస్కృతకృదంతపరిచ్ఛేదము" అను పేర "కృదంతపరిచ్ఛేదములు" రెండు చెప్పవలె.

ఇట్లై తద్ధితపరిచ్ఛేదవిషయమునను.

రెండుతద్ధితపరిచ్ఛేదములు రెండుకృదంతపరిచ్ఛేదములు చెప్పుటకంటె నొకపేర[తద్ధిత]పరిచ్ఛేదమున నాచ్ఛికతద్ధితప్రకరణము, సంస్కృతతద్ధిత ప్రకరణము, ఇట్లై [యొకే కృదంతపరిచ్ఛేదమున] అచ్ఛికకృదంతప్రకరణము, సంస్కృతకృదంతప్రకరణము" నని నవాంతరవిభాగము, ప్రకరణములుగాఁ జెప్పిన బా వుండెడిది గదా.

ఇది కృదంతపరిచ్ఛేదము

ప్రకీర్ణక పరిచ్ఛేదము

ఉద్ద్యోతమున నీపరిచ్ఛేదమె లేదు. ఇందుఁ జెక్కు విషయము లాచ్ఛిక శబ్దసంబంధు లగుటచే వీ రందుఁ జేర్చిరి. "ప్రకీర్ణకముగా" నీపరిచ్ఛేదమును జేర్కొనుటలోనె సూరియు నిందలిలక్షణము పూర్వోక్తము లగునాయా పరిచ్ఛేదములకు సంబంధించియుండుటను సూచించెను.

ఋౠ-రలతుల్యత :

"పదాద్యంబులు ఋౠవర్ణంబులు రలతుల్యంబులు" [1]అనుదాని నట్లు గ్రహించిరి.[సంధి.2] వీ రిది యుత్వసంధికిఁ బిదపఁ జూపిరి. ఇది యుత్వసంధికి మాత్రమె కాక ద్రుతకార్యాదు లగునితరాంశములను బ్రయోజనవంత మగుట యిటనే స్పష్టము.

నల్లెరు :

"ఆచ్ఛికపదంబులం దుత్తమంబు లగురులుడుల ముందటియేత్వంబు నకు హ్రస్వంబు విభాష నగు" [2]ననుసూరిలక్షణమును వీరు "ఆచ్ఛిక సమానపదంబులం దుత్తమంబు లగురులుడులముందటి"ఏ"త్వంబునకు హ్రస్వంబు విభాష నగు" [ఆచ్ఛి.32సూ] అని చూపిరి. "ఏ"త్వంబున కనుచో యడాగమాభావము స్పష్టతకె. ఇది యనింద్యగ్రామ్య [ఉ.సం.24] మని వీరిమతము సూరి "ఆచ్ఛికపదంబులం దనఁగా వీరు "ఆచ్ఛికసమాన పదంబులం" దని సమానపద మధికముగాఁ జెప్పిరి. "ఉత్తమంబు లగు" ననుతరువాతమాటలనుబట్టియే కాక "ఆచ్ఛికపదంబునం దన భిన్నపదముల నడుమ నని యర్థ మగునవకాశమె లేదు. "సంస్కృతసమేతరంబు లయిన తెలుఁగుశబ్దములయందు"- [ఉ.సం.16] మొ॥స్థలముల సమానపద మున్న

దా? ఇది లేనిసూరిలక్షణమున నెట్టియపసిద్ధాంతమును లేమి వీరు "సమాన" శబ్దమును జేర్చుట వివరణప్రాయ మనఁదగు.

సూరిలక్షణము సూక్తమె. ప్రాతిపదికాంత్యవికారము, మొద లగు నాచ్ఛికపరిచ్ఛేదోక్తలక్షణములకు భిన్నముగా నిది ప్రాతిపదికనడిమివికార మగుట గమనింపవచ్చును.

ఉయ్యేల :

బాల.ప్రకీ.3.4సూత్రము లట్ల గ్రహించిరి. [ఉ.అచ్ఛి.33,34సూ]

"ఉయ్యేల -- వీనియందు సమా 76వసూత్రపుద్విత్వపరకహ్రస్వము గల్గుచున్నది" [ది.173] ఇట "76వ"యనుట యనింద్యగ్రామ్యముగా నేమో. ఇఁక నిట్టివివరణము సూరిలక్షణమున [సమా.13] సరిపడును. వీ రాలక్షణమును మార్చి ప్రస్తుతస్థలమున నుపయోగపడకుండఁ జేసికొన్న విషయము మఱచిరి. "ద్విరుక్తం బగుహల్లు పరం బగునపుడు పదద్వయ సంధిలో నాచ్ఛికం బగుదీర్ఘంబునకు హ్రస్వం బగు (ఉ.సమా.76) నను వీరిసూత్రముచేఁ పదద్వయసంధియందే హ్రస్వము. "ఊచు + హేల-ఏల-ఎల-ఊయెల -- అని చేవ మనియు నివి సమానపదములు గా వనియుఁ జెప్పెదియప్పకవ్యాదులవ్రాఁత సరి కాదు" (ఉ.173) గదా. ఊయేలాదు లెల్ల సమానపదములే గావున నిటఁ బదద్వయసంధిప్రసక్తియే లేదు. వీరి సూత్రముచే నిట హ్రస్వము రాదు. "ఊయ్యేల" యనురీతి నపరూపములే వీరిలక్షణము నిరూపించును.సమా.76సూత్రముతో వీరు సూరి అచ్ఛి.13.లక్ష ణమును సవరించుట యసమంజస మనియే నంగీకరింపవలె. లేదా సమాన పదములం దిట్టియెడల హ్రస్వము నిం కొకసూత్రముచే విధించుకొనవలె.

ఇట సూరిచూపినఓయశబ్ద మేకోశమందును గానరా(వ్యా.సం.స.1759) దనిరి. ప్రయోగములం బరిశోధింపవలె.

అక్కటాదులు :

బాల.ప్రకి.5,6,7,8సూత్రముల నట్లి గ్రహించిరి. (ఉ.అచ్చి.35.36,25,26)

అక్కటాదులలో (సూరి పేర్కొన్న ఇత్యాదులలో) వీరు 'అద్ది ఇద్ది ఎద్ది ఎవ్వఁడు ఎవ్వాఁడు'లను జేర్చిరి. వీనిం జేర్చినవీరు అవ్వి ఇవ్వి ఎవ్వి యనుబహువచనాంతరూపము లేల పేర్కొనలేదో. ఇట దివిప్రత్యయము లను, నట ద్విత్వమును జెప్పి ప్రౌఢ. అద్ది ఇద్ది ఎద్ది అనువానిని సాధించినది.

అద్ది ఇత్యాదులలో ద్విత్వలోపమునకై వీని నక్కటాదులలోఁ జేర్ప వలె నన్నఁ బ్రత్యయము 'ద్ది' అని చెప్పవలె. ఇట్లు చెప్పినచో అయ్యది ఇత్యాదులలో జడ్డలోపము నిత్య మనవలె. విభాష కట్టివ్యవస్థ చేసికొన వీలు లేకపోలేదు. కాని ప్రత్యయము సద్విత్వముగా విధించుకొన నేల? కొన్ని యెడల నిత్యముగను గొన్నియెడల వికల్పముగను లోపమును జెప్పుకొన నేల? [వన్ను ఇత్యాదుల నిత్యలోపమును జెప్పనవసరము లేమి గమనింపఁ దగునన్నెలె) కావునఁ బ్రౌఢ. పేర్కొన్నట్లు ప్రత్యయములు దివి యని పేర్కొని యవసర మైనచోట ద్విత్వము వికల్పముగా విధించుకొనుటయే యుచితము. కావున వీని నిటఁ జేర్పరాదు.

మన సేకాగ్రత :

'జడ్డక్కారంబుతోఁ బదాది స్వరంబు గూడుచో జడ్డకు లోపంబు లేదు. (9)అనుసూరిలక్షణమును వర్ధులవారు 'జడ్డక్కారంబుతోఁ బదాదిస్వరంబు గూడుచో 25,26(అచ్చి)సూత్రములకు లక్ష్యము లగుజడ్డలకు లోపములేదు' (ఉ.అచ్చి.27)అని సవరించిరి. సూత్రముగా దీనిస్థితి విలక్షణమె. "25,26 సూత్రములకు లక్ష్యము లగు" అనుటచేత మన సేకాగ్రత (శాంతి.5.121) మున్నగునవి విరోధింపనేర [ఉ.170]వని తమసవరణమునకుఁ బ్రయోజన మును వివరించిరి. సూరిలక్షణమున కివి విరోధించు నని తాత్పర్యము.

కాని యి ట్లనుట యసంగతము. ఇట విధింపఁబడుచున్నది ద్విత్వ మునకు లోపము రా దని. లోపము ప్రాప్తించుచున్నపుడు గదా రా దని నిషేధించుట.. 'మనస్సు' అనుచో నేసూత్రముచే నైన వీ రైన లోపమును జెప్పిరా? 'మనఃప్రభృతులసకారంబునకు ద్విత్వంబు విభాష నగు' (తత్స. 84) అని సూరివలెనే యిట ద్విత్వము వచ్చుటయే విభాష యని వీరును జెప్పిరి. అట్టియెడల 'మనసు' అనురూపము ద్విత్వము రానిపక్షమున నేర్పడినదే కాని ద్విత్వము లోపించుటచే నేర్పడినది గాదు. ద్విత్వమున కిట లోపమె ప్రాప్తింపకుండఁగా నిషేధింప నేల?

కావున మన నేకాగ్రత యనురీతివి సూరిలక్షణమును విరోధింపఁ నేరవు.

'ఇట్టియాచ్ఛికవిధులు పెక్కు ప్రకీర్ణము లనుచు సూరి సూత్రించె (ఉ.168) నని యివి యాచ్ఛికవిధులుగా గుర్తించియు వసులవారు 'మనసు' అనుసంస్కృతసమరూపము నిటఁ బ్రస్తావించుట వింతయే. (సూత్రమున నాచ్ఛికముల కని లేదు. అవసరము లేమి.)

ఇట్టితత్సమశబ్దములను నుద్దేశించియే వీరు 25,26సూత్రముల నీసూత్రమునఁ బ్రస్తావించిన నది యనవసరము. అస లీసూత్రములవేఁ గాక వే తొకదానిచే జడ్డలోపము విధింపఁబడినదా? అట్టిది లేదు గావున వీరు సూరికంటె నధికముగా సూత్రమునఁ జేర్చినభాగము సూరిసూత్రవివరణమె కాని ప్రత్యేకప్రయోజనము గలది గాదు.

అఱ్ఱెత్తె:

పయి,7,8సూత్రములచొప్పున హల్లోపము గల్గిన దాపిపై నుండు సచ్చునకుఁ బరరూపసంధి గల్గనేర దనిఖసూత్రపు పర్యవసితార్థము అఱు + ఎత్తె ననున్ + అడిగె. -ఇట్టిచోటులందుఁ బరరూపసంధి కల్గ నేరదు' (వ్యా.సం.స.795) ఇది సరి కాదు. ఇట సంధి లేకున్న ననుసడిగె

ననుచో మాత్రమె యిష్టరూపసిద్ధి మిగిలినచోట్ల జడ్డలోపముచేఁ బరరూప సంధి లే దనుటవలన అఱు + ఎత్తె=అఱెత్తె నని సంధి జరుగదు గాని సంధి లేనపుడు రావలసినయడాగమము రాదా? పరరూపసంధి లే దనిరే కాని యడాగమము లే దనలేదే వీరు. అఱుయెత్తె, కనుయదరె నని యుండునా? యడాగమమును లే దందురు గాక అఱు ఎత్తె కను అదరె నని యుల్లేయుండవలె నట్టివి మాత్ర మున్నవా? అఱ్ఱెత్తె నని మాత్రమె యుండును గాని యింకొకతీఱుగా నుండ దనియే ?సూత్రపుఁబర్యవసితార్థము. జడ్డలోప మైనఁ బరరూపసంధి కా దని కాదు పరరూపసంధి యగుచో జడ్డలోపము లే దని. (చూ. త్రి. శే.) కావున వీరియీవివరణ సమంజసము.

తొలిహల్లులోపము :

'హాదులయు నీలుగులోనగువానితొలిహల్లునకు లోపంబు బహుళంబుగ నగు'(10) ననుసూరిసూత్రమును వీరు 'హాదులయు నీలుగుప్రభృతులయుఁ బదాదిహల్లు విభాషను లోపించు' (అచ్చ.28) ననిరి.

'లోనగువానితొలిహల్లున' కనుసూరివచనమునకు వీరి "ప్రభృతులయుఁ బదాదిహల్లు" అన్నది వివరణమా? సూరివచనముల నపసిద్ధాంతమే మొ? వివరణముగానే యైనను వీ రధికముగాఁ జేర్చిన "పద"శబ్దము వలన నిబ్బంది. "హాదు లైనపదము లయు, నీలుగుప్రభృతు లైనపదము లయు" -అనురీతిగా నన్వయింపవలెఁ గదా. కాని నీలుగుప్రభృతులు పద ములా? సూరివలెనె వీరును నీలుగు నెగయు అనురీతిని ధాతువులనెఁ ప్రకృతులనె చూపిరి.] ఇఁక నీయవి క్రియావిభక్తులో కృత్తులో చేరి పదము లైనపుడే తొలిహల్లు లోపించు నని యెంచిరా? అది యనవసరము. వీరు నట్లు తలఁచినట్లు లేదు.

సూరిసూత్రము సూక్తమె కదా.

పూను-పొదవు :

పూనుపొదవుల కాదిలోపమును సూరి తిరస్కరింపఁగా రవ్వాని నీలుగుప్రభృతులలోఁ జేర్చిరి. అనఁగా సూరియభిప్రాయము సరి గా దన్న మాట.

అద్యక్షరలోపమున నేర్పడిన దని యంగీకరించినశబ్దమునకును నాద్యక్షరలోపము లేని మొదటిశబ్దమునకును నర్థములం (సకర్మకత్వాదులం) దించు కేని భేద ముండరా దని సూరిగారియాశయము -- ఇట్లగుటం జేసియే సూరి -పూనుపొదవు- అని వ్రాసెను' (వ్యా.సం.స.797) సూరి యాశయము సమంజస మై యెల్లరు నంగీకరింపవలసిన దై యున్నది. ఏమైన నిట వీరు సమంజస మైనసూరియాశయము ననుసరించి పూనుపొదవుల నాదిహల్లోపము లే దనువంశము నంగీకరించి రనవలె. అంతే గాక సూరిని సమర్థించుచు శ.ర.అభిప్రాయమును దిరస్కరించిరి. (వ్యా.సం.స.798] మఱి యట్టియెడల నిటఁ బూనుపొదవులను నీలుగుప్రభృతులఁ జేర్చు టెట్లు? పూను యథాతథముగా గ్రహించిరి. పూను-సకర్మకము నకర్మకమునుగా ఊనుసకర్మకము మాత్రమె. సూ.ని. ఊనుధాతువున కకర్మకత్వమును నంగీకరించినను నకర్మకత్వమున పూనుధాతువునకు 'కదఁగు' అని యర్థముగా ఊసునకు నాఁటుకొను అని యర్థము -కొన్నియర్థ విశేషములం దైక్యము నంగీకరించుటుచిత మని శ.ర. గు.ప్ర. ఆశయము -(వ్యా.సం.స.797)అనఁగా సూరి యాశయమును దిరస్కరించి శ.ర.,గు.ప్ర.లయాశయమునామోదించిరాయిట. సం.లో వీరు "పూను" నిందుఁ జేర్ప లేదు. (వ్యా.సం.స.797)

సూరి యుదాహరించినశబ్దముల నెల్ల నట్టియభేదస్థితిని వీరు గుర్తించిరి. వర్ణలోప మైనంతమాత్రమున నర్థభేద మెట్లు (చిలుక-చిల్క- నేరిచెను- నేచెను మొ॥ సూరియాశయ మెంతయు నుచిత మైయుండఁగా దానిని

వీరు తిరస్కరించుట కేవల మసమంజసము. 'పూను'ను జేర్చుట సరి గా దని వారిసం.వివరణమె స్పష్టము చేయు.

ఇంక వీ రిట పొదవు చేర్చినను 'సంభవించు, కలుగు' అనునర్థ ములు చూపుటచే నీయర్థములందే యాదిహల్లోప మగు నని చెప్పఁదలఁచి రన్నమాట. సం.లోను నీయర్థములం దిది నీలుగుప్రభృతులలోఁ జేర్పఁ దగిన దనిరి. (వ్యా.సం.స.789,800) కాఁగాఁ బొదవుధాతువునకు వీ రంతకు ముందు చూపిన వ్యాపించు పయికొను ఇత్యాద్యర్థములు ఒదవుధాతువునకు లేవు. ఒదవుధాతునకుఁ గలలభించు, వర్ధిల్లు, నెఱవేరు (సూ.ని.) ఇత్యాద్యర్థ ములు పొదవుధాతువునకు లేవు. అట్టియెడలఁ బొదవులో నాదిహల్లోపముచే "ఒదవు" ఏర్పడిన దను టెట్లు? లభించు ఇత్యాద్యర్థములం దెట్లును ఒదవు ధాతువును ప్రత్యేకముగా నంగీకరింపవలసినదే కదా. సూరియాశయము సముచిత మైయుండ సరి గా దనుట కెట్టిప్రమాణములు చూపకయె వర్యుల వారు తద్విరుద్ధముగాఁ బేర్కొనుట సరి గాదు గదా.

కావున వీరు పూనుపొదవులను నీలుగుప్రభృతులలోఁ జేర్చుట సరి గాదు. సూరిమతము సమంజసము.

సూరి నీలుగుప్రభృతులలోఁ బొందును జూపుటనుగూర్చి వీరు "పొందుశబ్దము క్రియయు, సంధి, మైత్రి యనునర్థములలో విశేష్యము నై యుండగా ఒందుశబ్దము క్రియమాత్రమె యగుచున్నది. ఇది సూరి చూచికొనలేదు గాఁబోలు" [వ్యా.సం.స.797) ననిరి. సూరి నీలుగు మొద లుగాఁ జూపిన వెల్ల ధాతువులె యగుట స్పష్టము. పొందునకు ముందువెను కల నున్న వెల్ల ధాతువులె యైయుండ నడుమ నున్నపొందును ధాతువు మాత్రమె యగుట సహజము. పొందు విశేష్య మైయున్నను నది యీధాతు వులనడిమిపొందుశబ్దముచే గ్రహింపఁబడ దని చెప్పుట యుచిత మైయుండ వీరు పొందును జేర్చుటను విమర్శించు టేల? సూరి చూచుకొనియె ధాతు

వగుపొందును ధాతువులనడుమఁ గూర్చినట్లు గుర్తింపరాదా? ఉ.లో నట్లు గుర్తించి "పొందు"ను సూరివలెనె చూపు టుచితముగా నున్నది.

పెండ :

బాల.ప్రకీ.11,12సూత్రము లట్లు గ్రహించిరి. [ఉ.అచ్చి.37,38] పేఁడశబ్ద మోయారాదులలో నుండి తొలిదీర్ఘమునకు హ్రస్వము నొందును. ఇట వజ్ఝలవారు 'పేఁడశబ్దాదిదీర్ఘము హ్రస్వము కాఁగాఁ బదాదిహ్రస్వము మీఁద ఖండబిందు వుండనేరదు గాన నది పూర్ణముగాఁ బరిణమించును. పేఁడ పె+ఁ+డ పెండ [వ్యా.సం.స.1763] ఉ.లోను పేఁడ-పెండ [సంధి. 22వసూ] అనుటలో [ఉ.174] సం.లోనిపై యభిప్రాయమె యుద్దేశించి రనవచ్చు.

కాని యఱసున్న నిండుసున్నగా మాఱిన దని యూహగాఁ జెప్పుట కంటె లక్షణముచే సాధించు టుచితము గదా. 'పేఁడ' యనుచో హ్రస్వము రాఁగా '(పెఁడ' అని యగు) ఖండబిందువు హ్రస్వముపై నుండును గాన 'హ్రస్వముమీఁదిఖండబిందువునకుఁ బూర్ణబిందువు వైకల్పికముగ నగును' (సం.14) అనుసూత్రముచే నిండుసున్న వచ్చి 'పెండ' యగును. వైకల్పిక మనుటచేఁ బూర్ణము రాక యొకపక్షమున ఖండ మట్లే యుండవలసియున్న ను 'అఁటయిఁకచుఁడుశబ్దంబులం దప్ప'- నుడితొలిహ్రస్వముపై ఖండబిం దువు (సంధి 22) ఉండరాదు గావున ఖండ మట్లు యుంకుస్థితి వారింపఁబడి పై (సం.14)సూత్రముచే నిండుసున్నయె నిత్యముగా నగు నని గ్రహింపఁ దగును. వఝలవారును 'పూర్ణముగాఁ బరిణమించు' ననుటలో నీప్రక్రియ యుద్దేశించిన నట్లనుట నమంజసమే.

సీరుంకోళ్ :

బాల.ప్రకీ.13,14,15సూత్రము లట్లు గ్రహించిరి. (ఉ.అచ్చి.40, 41,39)

'పదాంతంబు లయి యసంయుక్తంబు లయిననులురులయుత్వంబునకు లోపంబు బహుళంబుగ నగు' (16) ననుసూరిసూత్రమును 'పదాంతంబు లగునులురుల' యుత్వంబునకు లోపంబు బహుళంబుగా నగు' [ఉ.అచ్ఛి. 24] అని చూపిరి.

కాఁగా సూరిలక్షణమునందలి 'అసంయుక్తంబులయిన'అనుదళమును దొలఁగించి రన్నమాట. దీనింగూర్చి సంయుక్తములందును నీలోపము గలదు. నీరుకోళ్ళు- నీరుకోళ్- --[ఉ.168][వ్యా.సం.స.791] అద్విరుక్తము లయం దీలోపము ప్రచురము. ద్విరుక్తములందు నొండురెండుచోట్లఁ గలదు గదా యని ద్విరుక్తాద్విరుక్తవివక్ష లేక సాధారణముగా నుత్వలోపము చెప్పుట లక్ష్యానుగుణమా? స్పష్టతను దగ్గింప నేల? కన్దెఅచి ఇత్యాదులలో ముందు క్రిందిహల్లు లోపింపఁజేసి [కన్ను-కను] యాపిదపనె యిట నుత్వ లోపము చేసిరి.[అసంయుక్తముల నని కవిభల్లహైః మున్నగుచిం.లక్షణము నెడవలెనె] కాఁగా నీరుకోళ్, అఱువుళ్ అనురీతి నొండురెండుప్రయోగము లకై బహుళపద మాశ్రయింపఁదగియుండ లక్షణము నస్పష్టము చేయ నవ సరము లేదు గదా.

'అసంయుక్తంబు లయి' అనుటచే ద్విరుక్తములందే కాక భిన్న హల్సంయుక్తస్థితిలోను నీలోపము సూరిలక్షణము వారించుచున్నది. తేర్లు తేర్(ల్) గోర్లు- గోర్[ల్] అనురీతి నుండవు గదా. ద్విరుక్తములం దయినను అఱ్ఱు-అర్. కఱ్ఱు-కర్ అనురీతి నవునా? వీనిని వారించుటకై వీరు బహుళపదము నాశ్రయింపవచ్చును. కాని 'యసంయుక్తంబు లయిన' యనుదానిం దొలఁగించి ద్విరుక్తస్థలముల నొండురెండింటఁ దప్ప సాధారణ ముగా నీలోపమున కప్రవృత్తి యని చెప్పుకొనుటకంటెఁ బ్రయోగప్రాచు ర్యము ననుసరించి'యసంయుక్తములయం' దని స్పష్టము చేసి యాయొండు రెండుప్రయోగములు బహుళపదసాధ్యము లనుట మేలురము గాదా? కను కనే యేమో ముం దిట్లును జెప్పిరి.

“బహుళగ్రహణముచే నురులు అనువానికి భిన్నస్థలములందును స్వరలోపము -మాఱు+పల్కన్- మార్పల్కన్- --నీరుకోళ్ళు- నీరు కోళ్ (ఆము-1.71) అఱువుళ్ళు- అఱువుళ్ (భాస్క.యుద్ధ,548) (ఉ. 168) ఇట్లివి బహుళపదసాధ్యము లని వారే నిరూపించియు 'అసంయుక్తంబు లయిన' అనుదానిచే నీరూపములు సాధ్యములు గా వనుట విరుద్ధము గదా.

కాఁగా సూరిసూత్రమందలి “యసంయుక్తంబులయిన” అనుదళము ప్రయోజనవంత మైయుండఁగా వీరు దానిని దొలఁగించుట యసమంజస మని వారిమాటలచేతనె స్పష్ట మగుచున్నది.

“నులురులయుత్వమాత్రమునకే లోపమును విధించుటచే మార్పలుకంగ, కీడ్గురతల్పగుండు, కీడ్పడన్ మున్నగురూపములు బాలవ్యాకరణ సాధ్యములు గానేరవు” [వ్యా.స.సం.791] అని సం.లోఁ బేర్కొన్నను నిట వీరు నట్లే సూత్రమునఁ జెప్పుటనుబట్టి సూరి “నులురుల” కుల్లోపము చెప్పుట సమంజసమె యని ఉ. ననుసరించియు గుర్తింపవచ్చు. బాలవ్యాకరణసాధ్యములు గా వన్న మార్పలుకంగ మున్నగునవి బహుళపదసాధ్యము లని ఉ.లో నిరూపించి యీయవి బాలవ్యాకరణసాధ్యము లగుట [బాల. లోను బహుళపదము గలదు గదా.] స్పష్టము చేసిరి.

కాని “మార్పలుకంగ” నన్నది బహుళపదముచే నిట సాధించిరి. అచ్చి.12.సూత్రమునందలి“ర”అనునది కొన్ని యలఘుఅకారములకును నుపలక్షణము [ఉ.158] అనిరి. అట్లే యిట నేల చెప్పలేదో. ఆసూత్రము [అచ్చి.12]నను బహుళపద మున్నది.

“మఱియుఁ గవిత్రయమువారు పలుమాఱుప్రయోగించిన నిన్, నన్

తన్ అనురూపములును బాలవ్యాకరణమున సంగ్రహింపఁబడవయ్యె [వ్యా. సం.స.791] చిం.లో సాధించినట్లు బాల.లో సాధింపరాదా?

"నిన్, నన్, తన్, అనురూపములు నిన్నున్ నన్నున్ తన్నున్ అను వానినుండి కవిఖల్లటసూత్రముచే సంపాదించుకొనవలయును" [వ్యా.సం.స. 210] కవిఖల్లటసూత్రార్థము నీబాల.సూత్రము చెప్పదా? కవిఖల్లటసూత్రముచే నివి యగుట యెట్లు? వాక్యాన్తగతపదానాఞ్చ యని ద్రుతలోపము చేసి [నను] అన్యతరలుక్చ యుక్తస్య యని జడ్డలోపము చేసి [నన్ను] అపిదపఁ గవిఖల్లటసూత్రముచే నుల్లోపము చేయవలె. "నన్నున్" అను దానిలో 'న్ను' వర్ణము కవిఖల్లటసూత్రముచే లోపింపదు గదా. నన్నైలె ననురీతిరూపములు నన్నయాథర్వణీయసమ్మతములు చేయవలె నన్న "నెల్లట్లో" చేయవచ్చు నని యీమార్గము చూపిరి. వా రనఇట్లిది యెట్లెట్లో యున్నది గాని సక్రమముగా లేదు. అది తద్గ్రంథపరామర్శనమున జ్ఞాతము.

ఉ.లో పీ రిట నన్ను -నన్ -నిన్ను(న్)నిన్ తన్నున్- తన్ అను వవియు నుదాహరించిరి. సద్విత్వము లయ్యును నుత్వలోప మందిన వని చెప్పుట వీరియుద్దేశ్య మేమో. నిన్ను-నిన్ అనుచోవలె నన్నున్ తన్నున్ అనుచోఁ గూడ నవసానద్రుతలోపానంతరరూపమే చూపిన బా గుండెడిది. అయ్యెఁ బిదప ద్రుతము లోపించిన దని యూహించుకొనవలె. కాని యిట సద్విత్వములందే యుత్వము లోపించిన దని చెప్పనక్కఱ లేదు. అకారంబు క్రింది-[.అచ్చి. 25]సూత్రమునొద్ద విల్లు-విలు అనుదానితో నన్నున్ ననున్ అని యిమ్మాత్రఁటిని జూపిరి. [సూరియు నను ఇత్యాదిగా జూపె] -కాఁగా నాసూత్రముచే జడ్డ [అవసానమున ద్రుతము] లో పింపఁగా నసంయుక్త మయిన నువర్ణమునందే ప్రస్తుతసూత్రముచే నుత్వలోప మయిన దనఁదగు. వీరు నిట విల్లు-విలు- విల్వానె అని జడ్డలోపానంతరపు టసంయుక్తస్థితినె చూపిరి. అట్ల నన్ను- నను- నన్ అని యేల చూపరాదో

వీరు స్పష్టము చేయలేదు. సూరియు మిన్వడె నని యుదాహరించె.

కాని యిట్టిప్రక్రియ సూరిసమ్మత మనలేము. నన్ బిలిచి ఇత్యాదు లందు నిట్లు నవసానద్రుతలోప మైన దనుసమన్వయము గుదురదు గదా. ఇట్లు యైన నవసానద్రుతలోప మై నాకొఅకు + ఇచ్చె నాకొఅ కిచ్చె ద్రుతము లోపింప కున్న నాకొఅకు నిచ్చె. ప్రథమేతరవిభక్తివిధిక్షయేల, 'న్ను'వర్ణ మరుదుగ రాకుండుట గల దని యీసర్వనామములప్రక్రియ యం దూహించుట యుక్త మని తోఁచు.

ఇట సూరివివరణమం దొకదోషము నిట్లు పేర్కొనిరి.

"తత్పాలుర్ (ఆది.2.92) నలువుర్ (అను.1.316) చింతుర్ (శాంతి.2.180) మున్నగునవియు సూరిచే సంగ్రహింపఁబడలేదు" (వ్యా.సం.స.791) తత్పాలుర్భయం బందఁగన్, నలువు ర్తనయులు, చింతు ర్భూమి- అని యిట నెల్లెడల హల్పరకత్వమున నుత్వలోప మగుటంజేసి యీవిమర్శ సరి గా దని గుర్తించి ఉ.లో దానిని విడుచు టుచితముగా నున్నది.

"వీనిలో పాలుర్ మున్నగుప్రథమారువర్ణోల్లోపమును ప్రౌఢ. సంగ్రహించె" (వ్యా.సం.స.791) ననుటలోఁ బయిని సూరి ప్రథమా రువర్ణకమునం దుత్వలోపము చెప్పలే దని యెంచి రనిపించు. చింతుర్ అను నదియు [సూరిఁప్రౌఢ.]చే సంగ్రహింపఁబడలే దనిరే. సూరి రువర్ణోదాహృ తులు వత్తుర్వారు కార్కొనియె నని రెం డిచ్చెను. వత్తుర్వారు వంటిది గాదా చింతుర్భూమి యన్నది. ఇది వీరు గమనింపలే దేమో. వత్తుర్వారు అనుచోఁ ప్రత్యయరువర్ణమునందును, కార్కొనియె ననుచో శబ్దగతరు వర్ణమునందును నుత్వలోపమును సూరి స్పష్టము చేసె. చింతురు అనుచో వలె తత్పాలురు అనుచోటిరువర్ణమును ప్రత్యయమె. సూరి యిట నుత్వ లోపమును సంగ్రహింపలే దనుట సరి కాదు.

ఉ.లో నిట్టివిప్రస్తావింపకుం టుచితముగా నున్నది. కాని మఱియు నీవిధి హల్పరకత్వమందే నురులకు వర్తించు నని సూరి వ్రాసెను. అది సరి కాదు. ద్రోహిఁగాన్ [పద్యాంతము.] ఎట్లు సహింతుర్ [పద్యాంతము] అనిరి. [ఉ.168]

ఇదియు సరి గాదు. సూరి నురులకు హల్పరకత్వమం యీవిధి వర్తించు ననలేదు. "ప్రాయికంబుగా హల్పరకంబులకుఁ జూపట్టెడి" ననెను. వీ రవధారణార్థకము చేర్చి విపరీతార్థమును దెచ్చిపెట్టిరి. హల్భిన్న [అవసాన] స్థలములయం దీవిధి వర్తిల్ల దనియే సూరి తలఁచినఁ బ్రాయికంబుగా నన నేల? [చూపట్టెడి ననుటయు] బాహుళకంబుచే నీలోపము నురుల కవసానంబున లే దనిఁస్పష్టముగాఁ జెప్పఁడా? కాఁగా సూరిలక్షణమునకు విరుద్ధ మైనవీరివిమర్శ యసంమజసము.

అవసానమున లోప మైనందులకు వీరు చూపినయుదాహరణములలో మొదటిది సరి యైనది గాదు. 'ద్రోహిని గాను' అనుచో 'కాను' అను క్రియాపద ముత్తమపురుషైకవచనాంతము. కావున నియ్యది ద్రుతప్రకృతికము. అనఁగా నిందుఁ జివరినువర్ణము ద్రుతము. ఈద్రుతస్వరమునకు 'అవసానంబునందు ద్రుతస్వరలోపవిధి వేఱుగా నుండఁగా నది ప్రస్తుత సూత్రమునకు లక్ష్య మగుట యెట్లు? ద్రుతేతర మగు'ను'వర్ణకమున కుత్వ లోపమును జూపఁగలగిన నది యీసూత్రమునకు లక్ష్య మగు. దీనింబట్టియు నిట సూరివివరణ ముచిత మని స్పష్టము. ప్రౌఢవ్యాకర్తయు (శబ్ద.16) లురువర్ణకములయందే చెప్పుట గమనింపఁదగు.

వీ రీసూత్రమునకు నేను-నేన్- తాను-తాన్ అనునవియు లక్ష్యములుగాఁ జూపిరి. నేను, తాను అనునవి కళలుగా భావించియుండుటవలన వీ రీసూత్రముచేతనే యుత్వలోపము చేయఁదగును. కాని సూరి సముచితముగా వీనిని ద్రుతప్రకృతికములుగాఁ జెప్పెను గావున నవి సూరిమతమున దీనికి లక్ష్యములు గావు.

అన్వరంబు, చన్వరము లన్నవి బాల.సాధ్యములు గా వని చిం. లక్షణమును సూరి సంకుచితము చేసె నని (వ్యా.సం.స.791) వఝలవారు పేర్కొనుట సరి గాదు. ఈసూత్రముచే నట నుత్వలోప మేల రాదు? (చూ.త్రి.శే.)

నీకే ౘ్రాఁతియే :

'బహుళగ్రహణముచేతనె ఏమి ఇంద్రుని మున్నగువానితుదిఇకారాదులు లోపించును. నీకే ౘ్రాఁతియే, (ప్రౌఢ.సంధి.16) ఇంద్రున్వలెన్, (ప్రౌఢ.సంధి.17) పల్కుల్వంటి- (ఉ.169) అని ప్రౌఢ. చెప్పినవిశేషాంశము లిచ్చటిబహుళశబ్దముచే వీరు సంగ్రహించిరి.

'ఏమి ఇంద్రుని మున్నగువానిలోనితుదిఇకారాదులు' అనుటలో నిందు మొదటి దైనఏమిశబ్దమునందు ఇకారము లోపించు నేమో యనిపించును. కాని లక్ష్యము ననుసరించి ఇకారాదు లనుచోటియాదిశబ్దముచే ఏమిలో 'మి'వర్ణమే లోపించు నని గ్రహింపవలెను. ఏమ్ౘ్రాఁతియె యని యుండదు గదా. ఇంద్రుని అన్నది మొదటఁ బేర్కొన్న బా గుండెడిది.

'ఇంద్రున్వలె' ననుచోఁ దత్సమమున నిత్వలోపము. ఇవి యెల్ల నాచ్ఛికవిధుల యయ్యు నిట బహుళశబ్దముచే సాధింపఁబడును గావునఁ దత్సమ మైనను బాధ లే దేమో. ప్రౌఢ.విధానము లట్ల గ్రహించిన బాగుండు నేమో కదా.

పదమధ్యస్వరలోపము :

'అచ్ఛికంబులం బదమధ్యంబుల నలడరలయుత్వంబునకు లోపంబు బహుళంబుగా నగు' (17) లాఁతియచ్చునకుసహిత మొకానొకచో నుడి

నడుమ లోపంబు గానంబడియెడి (18) అబ్బురాదులం దుత్వంబునకు లోపంబు విభాష నగు (19) సనుసూరిలక్షణములను గలిపి వీ రిట్లు పేర్కొనిరి

"అచ్చికంబులం దమధ్యంబుల

1. నలడరలమీఁదిఉత్వంబునకు లోపంబు విభాష నగు

2. తద్భిన్నాక్షరములమీఁదను ఉకారేతరస్వరంబులును గొన్ని యెడల లోపించును.

3. ప్రత్యయపూర్వస్వరములును యథాప్రయోగముగ లోపించును అచ్చి.29సూ.(బాప్రకీ.18,19సూ)

ఒకసూత్రముగా నెన్నిరి గాని సూరి మూఁడుసూత్రములయంతయు నిది యున్నది. ఇందలి మొదటియంశము దాదాపుగా బాల.ప్రక్రీ.17 సూత్రమె. వీ రిట నది మూలముగాఁ బేర్కొనియే యుందురు. అచ్చుపొర పాటునఁ బోయియుండును.

సూరి యట బహుళ మనఁగా వీ రిట విభాష యనిరి. బహుళపద ముచే సిద్ధించువర్థ మీతమసూత్రమందలిరెండవయంశముచేఁ జెప్పఁబడిన దని యెంచియుందురు. విభాష యన్నమాత్రమున నాచ్ఛికపదము లన్నింట నడుమ నలడరల కే నుత్వము వికల్పముగా నగు ననరాదు" కొన్నిశబ్దముల లోనినలడాదులలోపమీఁదియుకారమునకు సైతము క్వాచిత్కముగఁ బాక్షిక లోప మేని రాకపోవచ్చు నని వ్యక్త మగుచున్నది" ఉదా. పడుగు వడుగు వాలుగ మొ॥ (వ్యా.సం.స.807) ఆయర్థ మిట వీరు విభాషాపదమునకు వ్యవస్థ చేసికొనవలెను. తరువాతి2,3అంశములు నీవిషయమును సాధింపఁ జాలవు గదా. బహుళపదమువలనియర్థ మేదో వీరు చెప్పలేదు. స్పష్టత నుద్దేశించి రన్నను విభాషకు వ్యవస్థ యవసర మైనది గదా. కాఁగా నీ(ప్రకీ. 17)సూరిలక్షణము సూక్తమ.

సూరి నలడరలయుత్వమున కన వీరు నలడరలమీఁదియుత్వమున కనిరి. ఇది వివరణమె. విశేషము లేదు.

ఇఁక వీరిసూత్రమంతలి రెండవయంశము దాల. ప్ర. క్రి. 18సూత్రము నుద్దేశించిన దనవచ్చును. కాని సూరి లాఁతియచ్చున కనుటచేతను, కల్కి పొల్తి యనురీతి నుదాహరించుటచేతను నాచ్ఛికపదమధ్యమున నుద్భిన్నస్వరమునకు మాత్రమె, నలడరేతరములపై లోపము నుద్దేశించె ననవలె. వీరిలక్షణముచే నలడరేతరములపైఁ గూడ నుద్భిన్నస్వరమునకు లోపము వచ్చును.

నలడరలపై నుద్భిన్నస్వరము గ్వాచిత్కముగ లోపించు ననుసూరి సూత్రాభిప్రాయము సమ్మతమె కద. అట్టియపు డాసూత్రము నట్ల నిల్పి వీరు విశేషముగాఁ జెప్పఁదలఁచినయర్థమును వేఱుగా సూత్రించిన మేలు గదా. నలడరేతరములపై నుత్తును దద్భిన్నస్వరమును గొన్నియెడల లోపించు ననుట యింకను స్పష్టముగాఁ జెప్పఁబడిన ట్లగును గదా. కాని వీరీరెండవయంశమునకుఁ జూపినలక్ష్యము లన్నియు సూరిసాధించినవే కాని వేఱు గావు.

2. అబ్బురము– అబ్రము. కప్పురము. కప్రము. నెత్తురు– నెత్రు. అప్పుడు– అప్డు ఇప్పుడు– ఇప్డు, ఎప్పుడు– ఎప్డు మొ॥ వలచు–వల్చు, కలికి –కల్కి పొలితి– పొల్తి ములికి–ముల్కి బుడిపి–బుడ్పి మొ॥(ఉ 171)

ఇందు వీరు చూపిన కల్కి ముల్కి ఇత్యాదులు సూరి ప్రకి. 18 సూత్రమునొద్దఁ జూపినవే. వీరు చూపిన 'పొలితి' అచ్చు పొరపాటేమో. పొలఁతి' యని యకారమధ్యముగఁ బైని ఖండబిందువుతో నున్నశబ్దమునె వీ రుద్దేశించి రేమో. 'పొలితి' యనుశబ్దము గానరాదు. కలికి–ములికి యను నికారమధ్యము లగుశబ్దములనడుమ నిచ్చుటనుబట్టి సందేహము. వలచు వల్చు అనుదానివెంట నుదాహరించిన వా గుండెడిది. దీనిని సూరి చూపె. వలచు–వల్చు అనునది పొలఁతి–పొల్తి వలె నీసూరిసూత్రముచే సాధ్యమె.

అబ్బురము-అబ్రము ఇత్యాదిగా వీరు చూపిన లక్ష్యము లెల్ల 'అబ్బు రాదులందు- (ప్ర.కీ.19) అనుసూత్రమునొద్ద సూరి యుదాహరించినవే కాని భేదము లేదు.

భేద మొం డున్నది. సూరి యబ్బురాదులలో 'చప్పుడు' శబ్దమున జూపె. చడ్పు అనురూపమునకుఁ బ్రయోగము కన్పట్ట లేదు. అయినను నిఁ కోశములందుఁ జేర్పఁబడియున్నది' (వ్యా.సం.ప.817) కోశములు సూచి నను బ్రయోగము కన్పట్టలే దని వీరు నిటుఁ బరిహరించి రన్నమాట సూ.ని. తారె ఁడి సడ్పు లేక పాతాళమునకు (కాశీ.5.288) అనుప్రయో గమును జూపినది.

"ఒనర నపుడిప్పుడును జప్పు డనెడునుడుల, నుండెడుపువర్ణశృంగంబు లుదు పఁబడును, సరవి నడ్పును నిడ్పును జుడ్పు ననంగ, కోటికోటీందుసంకాశ కుక్కుటేశ.(స.సా.సం. సంధి.44)సడి సడ్పు లేక పాతాళమునకు (కాశీ)"

కాఁగా సూరి చప్పుడు- (చడ్పు-) అనుదాని నబ్బురాదులలోఁ జేర్పు టుచితమె. వీరు పరిహరించుట సరి కాదు.

మొత్తముపై వీ రిటుఁ జూపినలక్ష్యము లెల్ల సూరి చూపినవె. మఱి సూత్రము లేల మార్చిరి? అం దే మే నపసిద్ధాంత మున్నదా? సూరి మూఁడు సూత్రములు చెప్ప తా మొక్కదానితో (రెండంశములతో) సాధించుటలో లాఘవము గల్గిన దని యెంచిరా?

సూరిలక్షణమునందలిస్పష్టత వీరిలక్షణమున నున్నదా? ఉత్వలో పము నలడరలయందుఁ బ్రచురప్రసిద్ధము. నలడరేతములందుఁ 'గొన్ని యెడలనే' ఆకొన్నియెడలును నొకగణముగా నేర్పఱచి అబ్బురాదు లని యం దుత్వలోపమును సూరి వేఱుగఁ జెప్పె నం దనౌచిత్య మున్నదా?

"నలడాదిసూత్రము(చిం.)నందలియాదిశబ్దముచే గ్రహింపఁదగిన వివిధవర్ణములలో నొక్కరేఫమునే సూరి గ్రహించుట యుక్త మైయుండ

లేదు. పలుకుల(జెయ్వుల-- కాయ్వు-- మున్నగు-వెనుకనుదాహరించిన వన్నియతిక్కనాదులప్రయోగములు సూరిపక్షమున సంగ్రహింప(బడనేర వయ్యె. ఇంక నిట్టి వెల్ల బహుళగ్రహణముచే సూరిపక్షమున సాధించుకొన వలసియుండును' (వ్యా.సం.స.815) అనునభిప్రాయముతోనె వీ రిట నిట్లు సూత్రించిరా?

సూరి నలదర లన వీరును వల్లె రేఫమొక్కటి గ్రహించిరే. కాయ్వు మొద లగువానింబట్టి "నలడయర" ఇత్యాదిగా నావివిధవర్ణములు నిందు వీ రైన గ్రహింపలే దేమి? సూరి "నలదర" లనుట యుక్త మనియే గదా వీరు నట్లు చెప్పినది?

ఇట్లని సూరి నలదరేతరముల నుత్వలోపము చెప్పలేదా? సూరి సాధించిన అత్రము మున్నగునవే గదా వీ రిట నుదాహరించిరి. సం.లో చూపిన చెయ్వు. కాయ్వు అనునవి (యిట(జూప(దగు) సాధించుటకు బహుళపదము నాశ్రయింప నేల? (అరు దగునిట్టిరూపములకై బహుళ పదము నాశ్రయించినను ద ప్పేమి?) చెయువు. కాయు వనువాని నబ్బురా దులలో(జేర్పరాదా? ఇత్యాదు లనెనే కాని సూరి యబ్బురాదిని నియతగణ ముగా(జెప్పలేదే.

కా(గా నలదరేతరముల నుల్లోపమును సూరి ప్రకీ.19సూ.చే సాధిం చియే యున్నా(డు. కా(గా సూరి ప్రకీ17సూ.చే నలదరలమీ(ద 19చే నలదరేతరములమీ(ద నుత్వలోపమును, 18చే నలదరలపై నుద్భిన్నస్వర లోపమును సాధించె.

ఈయర్థములు వీరు నంగీకరింతురు. అట్టియెడ నాసూరిసూత్రము లట్లే గ్రహింపరాదా?

ఇంక వీరు నలదరేతరములయందును నుద్భిన్నస్వరమునకు

లోపము నంగీకరించుట యొకటి విశేషము. ఇది సూరి స్పష్టము చేయలేదు.

విశేషమె. కాని వీ రిట్టిలక్ష్య మొక్కటియు నిట చూపలేదే. మఱి వీరివిశేషార్థమువలనిప్రయోజన మేమి. తప్పక చూపవలసినది గదా.

సం.లో వెల్వెల్లఁగ, అయ్యును, వెల్వెలఁబాతె. ము న్నగుపదాంత స్వరలోపములును బాలవ్యాకరణమున సంగ్రహింపఁడవయ్యె (వ్యా.సం. స.815) ననిరి. ఇట్లని వీరు లాఁతిచో (ప్రకీ.18) సూత్రమునొద్దఁ బేర్కొన్నను "పదాంతిమస్వరలోప" మనుటచే దీని కీసూత్రమునొద్దఁ బ్రసక్తియే లే దనియు వఝులవారు పొరవడి రనియు స్పష్టమే. ఇవి పదమధ్య స్వరలోపమును బేర్కొనునవి గదాఁ (ప్రకీ,17,18,19) ప్రస్తుతగ్రంథమున అచ్చ.24(ప్రకీ.17) సూత్రమందలిబహుళపదముచే సముచితముగ సాధించి యిట్టిపదాంతస్వరలోపము బాలవ్యాకరణమున సంగ్రహింపఁబడియే యుంటను నిరూపించిరి. సం.లోనిపై విమర్శన మసమంజస మని ఉ.లోని వఝులవారివివరణముచేతనె స్పష్టము గదా.

మొత్తముపై నిట "తద్భిన్నాక్షరములమీఁదను ఉకారేతరస్వరంబులును గొన్నియెడల లోపించును" అని వీరు సూత్రమునందుఁ బ్రధానముగాఁ జెప్పినయంశమునకు లక్ష్యములే లేవు. లక్ష్యవంత మగులక్షణము సూరి స్పష్టము చేసినదే.

సూరి స్పష్టముచేసినయర్థము వీరిలక్షణమున నస్పష్ట మగుట యొకటి విశేషము.

ఈయంశమున 'తద్భిన్నాక్షరములమీఁదను' అనుట విరుద్ధము నై తోఁచున్నది. దీనివలనఁ బూర్వ ముక్త మైననలడరలును. నిట నుద్దేశించిన నలడరేతరములును 'నక్షరములె.'-- స్వరమె యక్షరము వ్యంజన మక్షరాంగము (వ్యా.సం.స.23) కావున నలడర- తద్భిన్నములు అనుఅక్షరములపై స్వరలోప మెట్లు? 'న' అక్షర మన నత్వసహిత మైననకార

మని పై వరుసలవారివివరణముచే నర్థము స్పష్టము.టాక్షరము (బాల సమా. 16) అనుచో సూరియు నిట్లు చెప్పెఁ గదా. 'స' అనునక్షరముమీఁద ఉత్వ మె ట్లుండును? పదమధ్యమున నచ్చుపై న చ్చుండుట యెట్లు?అట్టియెడల, కినుక-కిన్క- అబ్బురము- అబ్రము కలికి- కల్కి- యనురీతిగా నిచ్ఛోచ్చారణ ము లేవియు వీరిలక్షణము సాధింపఁజాలదనవలె. మఱి వీరిలక్షణము ప్రవ ర్తించుచోటులుపృగ్యములు.

'తద్భిన్నాక్షరములమీఁదను' అనుదానికి'అక్షరములయందును' అను రీతిగా నర్థము చేయుట కవకాశము లేదు గదా. అక్షరశబ్దముచే నలడరాది వ్యంజనమాత్రమునే గ్రహించుట వీరి యుద్దేశ్యముగాఁ దోఁచు. లక్ష్యములం బట్టి యిట నక్షర మన వ్యంజన మని చెప్పుకోవలె. అక్షరము లనకున్న బా గుండెడిది గదా.

అట్టియవసరము లేక సముచితముగాఁ బదమధ్యస్వరలోపమును స్పష్ట ముగా సాధించుచున్నసూరియీలక్షణములం దెట్టియపసిద్ధాంతమును లేమి సూక్తము లై యుండుట నవి (ప్రకీ.17,18,19)యట్లే గ్రహించుట యుక్త మని నిశ్చయింపఁదగు.

ప్రత్యయపరకస్వరలోపము:

ఇఁక నీసూత్రమున వీరు పేర్కొన్నమూఁడవయంశము "ప్రత్యయ పూర్వస్వరంబులు యథాప్రయోగంబుగ లోపించును." అనునది ఇట వీరు "యథాప్రయోగంబుగ" ననుట స్పష్టతకె. పూర్వాంశమునఁ గొన్నియెడల లోపించు నన్నను నదియు యథాప్రయోగముగనె కాని తద్భిన్నముగాఁ గాదు గదా.

విన్కు నిల్కు కాల్దుము ఇత్యాదులను లక్ష్యములుగాఁ జూపిరి. ఇం దుఁ గాల్దుము లక్ష్యము గాదు. ఇట వీరు ప్రత్యయము పర మైన స్వరము నకుఁ గదా లోపము చెప్పుచుండిరి. "కాలుదుము"అనుచో లువర్ణమునకుత్వ ము లోపింపవలయు నన్నఁ బర మైనదువర్ణము ప్రత్యయము గావలె.

"దుతివర్ణకౌ క్రమాత్ స్తః" అని చిం. యీదువర్ణమును ప్రత్యయముగానె చెప్పినది. కాని వీరు ప్రస్తుతవ్యాకరణమున సూరివలె దీనిని దుగాగమము గాఁ జెప్పిరి. (క్రియా. 30) కాఁగా నీదువర్ణ మాగమమె కాని ప్రత్యయము గాదు. ప్రస్తుతలక్షణ మిటఁ బ్రవర్తింపవలె నన్న [ప్రత్యయము ముపర్ణ ము గాన] "కాలుద్మ" అని కావలె. ప్రత్యయాగమము లభిన్నములుగా నెంచియుందురు. అది యసంగతము. [ఉ. కృత్-1] ముపర్ణకంబునకు విధించుకార్యము ముగాగమంబునకు నగు [ఉ. తత్స. 42] అని చెప్పు టేల?

అసలు వీ రీవిధానము చేయు టేల? ప్రత్యయపరకత్వమున ప్రకీ. 17 సూత్రముచే నుత్వలోపము రా దనియు నిట్టిరూపములు బాలవ్యాకరణముచే సంగ్రహింపఁబడ వనియు [వ్యా. సం. స. 815] భావించుటచేతనె వీ రిట్లు సూత్రించిరి.

ఏల సంగ్రహింపఁబడవు? "అచ్చికంబులం బదమధ్యంబుల నను సూరిలక్షణ మిందు సరిపడుచునే యున్నదే. [చిం. లో అన్యేషాం చ ప్రయోగ మహితనా మ్మనుచో నివి యుదాహరించుచోఁ జేసినవిమర్శ (వ్యా. సం. స. 807) యిందుకు మూలము గావచ్చు నది యసంగత మని తద్గ్రంథ పరామర్శనమున స్పష్ట మగు.

సూరి యిట కానుక కాన్క యని యుదాహరించె. ఇందుఁ గనుధాతువుపై "క" (కృత్) ప్రత్యయమే కదా. ప్రత్యయపరకతలో నీసూత్రముచే నుత్వలోపము రా దను టెట్లు? సూత్రమును జెప్పినసూరి ప్రత్యయపరకతలో నాకార్యము నుదాహరించియుండఁగా నయ్యది యీలక్షణమున కనుగుణము నై యుండఁగా వ్యాఖ్యాత యాసూత్ర మటఁ బ్రవర్తింప దని చెప్పు టెట్లు? వీరును నలదరాదిసూత్రమునకుఁ "గాన్క" సూరివలెనె యుదాహరించిరి. ఇఁకఁ దిద్ప్రత్యయములు పర మగునపుడు గా దని నియమింతురా? అస లీవివక్ష యేల?

ఇఁక నిల్లు, ఎగురుము, పడుము ఇత్యాదులందు లేదు గదా యన్న

నలడరల నుత్వలోప మన్న నెల్లయెడలఁ జేయవలసినదే యగునా?వాలుగ ఇత్యాదులలో ప్రత్యయేతరపరకతయందు మాత్ర మది సార్వత్రికమా?

కాఁగా వినుము- విన్మ్ము, కానుక-కాన్క- అనురీతివి ప్రకీ.17సూత్రమునకును, వందు-వల్దు, చెడక చెడ్క- యనురీతివి ప్రకీ.18సూత్రమునకు లక్ష్యములే యగును.

రువర్ణకంబు పరం బగునపు డుత్వలోపమును క్రియా.62.సూ.చేఁ బ్రత్యేకముగా విధించుటకుఁ గారణము వే అనియు నీసూత్రము ప్రత్యయపరకత్వమునందుఁ బ్రవర్తింపకపోవుటచేఁ (వ్యా.సం.స.1532) గా దనియు గుర్తించితిమి. (చూ.క్రి.62)

కాఁగాఁ బ్రత్యయపరకస్వరలోపమును ప్రకీ.17,18సూత్రములుసాధించుచునే యుండుటచే వీ రిట్లు ప్రత్యేకముగా సూత్రించుట యనవసర మని స్పష్టము.

ఇట్లు ప్రత్యయపరకస్వరలోపమును బ్రత్యేకముగాఁ జెప్పుటచే వీ రిట్లు వివరించుకొన్నవలసివచ్చె. ప్రథమాబహూవచనలుప్రత్యయపరకత్వమునందలిఉత్వలోపము (అచ్చు.12) ప్రేరణచువర్ణకాదిపరకత్వమందలి లోపాగమాదేశాదులు (క్రియ.70,80)శత్రర్థకచువర్ణకపరకత్వమందలిఉత్వలోపాదికము (క్రియా.65) క్రియాప్రత్యయరువర్ణకపరకత్వమందలిఉత్వలోపము (క్రియా.72) మున్నగునవి వేఱుగ సూత్రింపఁబడును కాన వానినిం దుదాహరింపరాదు(ఉ.171)

అవియు నిందుదాహరింపఁదగినవే యైనపు డట్లు చేసిన సరిపోవు దానికి వేఱుగ సూత్రింపవలసినవిశేషము లున్నపు డీసూత్రమున కవి యెల్ల నుదాహరణములు గావు గదా. భేదమునుబట్టి విశేషవిధులకె లక్ష్యము లగు.

"ప్రేరణచువర్ణకాది" యనుట సరి కాదు. ప్రేరణమునందలిచుగాదు

లాగమములు అవి ప్రత్యయములు గామి వాని నిటఁ బ్రస్తావింప నవసరమె లేదు. ఇచ్చటియాగమాదేశాదులు పెక్కుదెఱఁగు లగుట ప్రత్యేకముగా నిరూపింపఁబడినవి గాన నవ్వాని కిటఁ బ్రసక్తి యుండదు.

శత్రర్థకచువర్ణకపరకత్వమున 'నన్వాదులు' కొన్నింటనే యాకార్యము గనుక దాసిని వేఱుగఁ జెప్ప నవసరము. కాన నావిశేషవిధిచేత దాని కిటఁ బ్రసక్తి లేదు. ఇంకను వీ రిట 'ఉత్వలోపాదిక' మనుట విశేషము. ఆదిశబ్ద ముచే క్రి.65సూత్రవిహిత మగుబిందువును గూడ నుద్దేశించిరా? ఈప్రస్తుత సూత్రము బిందువును జెప్పునది గామింజేసి యిట నాదిశబ్ద ముపయోగింప రాదు.

క్రియావిభక్తి యగురువర్ణకపరకతలో క్రియా72సూత్రము నున్న మీఁదితదడలకే లోపము చెప్పుచున్నది గావున "చత్రు" మొదలగున విటనే యుదాహరింపఁదగును.

మొత్తముపైఁ బ్రత్యయపరకతలో నిట విశేషముగా స్వరలోపము చెప్పక యట్టిస్థలములును బ్రత్యయప్రత్యయేతరవివక్ష లేక 17,18సూత్రము లచే సాధించినసూరి [కిట్టివివరణముతోఁ బని లేదు]లక్షణము సముచితము వీరు ప్రత్యయపరకస్వరలోపమును విశేషముగా నారంభించుట యనవస రము.

అద్రుచు:

'చుక్పరకరువర్ణంబునుత్వంబునతు లోపంబు విభాష నగు నగుచోఁ దత్పూర్వంబు గురువు గాదు' (20) అనుసూరిసూత్రమును వీరు చుపరక రువర్ణంబునకు ముందటిదువర్ణంబు ఉత్వంబునకు లోపం బగు అగుచోఁ దత్పూర్వస్వరంబు గురువు కాదు (అచ్ఛి.30,31) అని కొంచెము పవ రించిరి. ఇందు సంధికార్యములు మానుట స్పష్టత కేమో. ఇవి యనింద్య గ్రామ్యము లందురు. (ఉ.సం.24) సంధికార్యములవలన నస్పష్టత గాని యపసిద్ధాంతము గాని సూరి లక్షణమున లేదు.

'చుక్పరక' అని సూరి యన 'చుపరక' యని వీరు సవరించిరి. 'చుక్' అనుట సరి గా దని వీరియుద్దేశ్యము.. "వీనిలో అదురుచు-అప్రేరణము. అద్రువన్. చూ ఆవయవికము. ఎదురుచు-ఎదిరించు అనునవి యాగమములె యయ్యెఁ (ఇందలి, చు- ఇంచు అనునవి యని యుద్దేశ్యము) ప్రేరణార్థకములు గావు" (ఉ.172) 'ఎదురించు' అనుదానిప్రసక్తి యిట లేదు. 'ఎదురుచు' ప్రేరణార్థకము గాదు. కాని యాగమమె. చుక్కె. కావున నీసూత్రము వర్తించుటలో బాధ లేదు. సూరి 'చుక్' అనెనే కాని 'ప్రేరణార్థకచుక్' అనలేదు గదా.

ఇంక "అదురుచు" అనుచో 'చు' అవయవిక మనుటవలన నాగమము (చుక్) కాదు గావున సూరి 'చుక్' అనుట సరి గా దనియు, 'చుపరక' యన్న నాగమము, నావయవికమును రెండును గ్రహింపఁబడును గావునఁ దా మట్లు సవరించుట యుక్త మనియు వీరియభిప్రాయము నెన్నవలయును.(వ్యా.సం.స.1580)

సం.లో నొకచో "చౌరేరుపధాత్మనశ్చేత్యాదిచింతామణిసూత్రమునకె యిదియు వివరణము. కావున అదురుచు-మున్నగుచోట్ల- అద్రుచు- అదుర్చు -(వ్యా.సం.స.71) చౌరేరుపధాత్మనశ్చేతిసూత్రముచేఁ బ్రేరణార్థక చువర్ణకపరకత్వమునను -ఉత్వలోపము. (వ్యా.సం.స.807) ప్రత్యయాగమము లభిన్నములుగా వీరు దలఁచుగా వ్యవహరించుచుండురు.కాన నిట వీరు "అదురుచు" అనుచో 'చు' ప్రేరణార్థక మనియు నాగమ మనియు దలఁచి రని చెప్పవలె.

ఉ.లో అదురు-అదురుచు అనునవి పర్యాయరూపములు. కావుననె ముత్పరకత్వమున వకార మవును -అద్రువన్- (ఉ.403) అనిరి.

పర్యాయము లన నివి వేర్వేరుధాతువులా? అట్లు చెప్ప నేల? తనరు తనరుచు అనుచోవలె అదురు- అదురుచు అనుచో 'చు'వర్ణము స్వార్థమం

దాగమ మయిన దని చెప్పు టుచితము గదా. "అదురు" అనుధాతు వొకటి ప్రత్యేకముగా నుండఁగా నదే యర్థమునం దున్న "అదురుచు" అనునది భిన్న మగువేతొకధాతు వన నవసర మేమి? తనరు-తనరుచు నన్న నిట్లు భిన్నములుగాఁ జెప్పిరా?

దానికిఁ గారణము కేవలము "అ్రదువన్" అనురీతిగా నిట ముత్పర కత్వమున వకార మగుటయే యనవచ్చును. ఇట్టిస్థితి యిట నొక్కచోటనె యగునా?

విడుచు-విడుపన్ అని కావలె. ఒలుచు-ఒలుపన్-సాధువు విఱుచు-విఱుపన్ సాధువు-- (ఉ.412) వీనియం దెల్ల "చు" ఆగమమె. కావున పత్వమె రావలె ననియు వత్వము వచ్చినవి వ్యావహారికము లనియు,మహా కవిప్రయోగములలో లే వనియుఁ జెప్పుదురు. విడ్చు- విడుచుయొక్క రూపాంతరము- చాల వయ్యేదీశునకము విడ్వ [భార.మహా.1] అనుతిక్కన ప్రయోగమునే శ.ర. చూపినది. విడ్వన్ అనుచో నాగమచకారమునకు వకార మైనది గదా. ఎగుచు- ఎగువన్- [శ.ర.] మొ॥

చీర లొలువఁబడిరి [విరా.5.222] ఒలుపఁబడిరి. అనియే యుండఁ దగును. ఒలువఁబడిరి అనుముద్రణము సరి గా దని తోఁచెడి [వ్యా.సం.స. 1620] ఇట్లు మహాకవిప్రయుక్తములను దిద్దుచుండఁగా నిట్టివి కవిప్రయోగములం దె ట్లుండును.

కావునఁ గవిప్రయోగములను మార్చుటకంటెను నాగమచకారము నకును ముత్పరకత్వమునఁ గొన్నియెడల వకార మగుటను లక్షణబద్ధము చేయు టుచితము గదా. కావున అదురు అనుదానిపై స్వార్థమునఁ జుగాగమ ముతో "అదురుచు" అని యైన దని గుర్తింపఁదగును. స్వార్థమందలిచుగా గమముతో "అదురుచు" అనునది "అదురు" అనునర్థమునే యుండుటంజేసి శ.ర. అదురుయొక్క రూపాంతర [అదురుచు] మని యుండు.

కాఁగా "చుపరక" యనుసూరిలక్షణము సూక్తము.

వీరు "చపరక" యనుటచే నాగమ మయినను నవ్య మయినను చువర్ణము పర మయినచో నీకార్యము రావలసియే యున్నది.ఎదురుచున్నాఁ డు, అదురుచున్న యది మున్నగుస్థలములయందును "చపరక"స్థితి కలిమి నటను నుత్వలోపము ప్రాప్త మయి ఎద్రుచున్నాఁ డనురీతిని గావలె. అట్టి కార్యమును వారించుటకే కద సూరి "చక్పరక" యన్నది. అపరూపముల కవకాశమును గల్పించువీరిసవరణము సరి కా దని స్పష్టము. ఇట్టిరూపము లను వారించుటకు వీరు విభాషకు వ్యవస్థ చేసికొనవచ్చును. వీ రట్లు చెప్ప లేదు. కాని చేయనవును. అట్టియవసరము లేక యీకార్య మగుస్థలములను స్పష్టముగా నిర్దేశించినసూరిలక్షణము సూక్తమె కదా.

పిదపఁ 'దత్పూర్వంబు గురువు గా' దని సూరి పేర్కొనఁగా వీరు "తత్పూర్వస్వరంబు గురువు గా" దనిరి. ఇది వివరణమె. సూరిలక్షణమున నపసిద్ధాంత మేమియు లేదు.

సూరిలక్షణము సూక్తము.

వళిప్రాసలు :

బాల.ప్రక్రీ.21,22,24సూత్రములను వరుసలవా రట్ల గ్రహించిరి. (ఉ.అచ్చి.42,సంధి.37,సంజ్ఞా.19)

గురులఘ్వాదు లగుఛందోవిషయములను సంజ్ఞాపరిచ్ఛేదమునఁ జెప్పిరి. కాని "పాదంబునం బ్రథమద్వితీయాక్షరంబులు వళిప్రాసంబులు నాఁబడు" (23) ననులక్షణమును వీరు ఉ.లోఁ జెప్పినట్లు గానరాలేదు.

శాస్త్రమునకు శాస్త్రాంతరముతోడిప్రవేశమును సూచించుచుఁ జివర ఛందోవిషయములను సూరి స్వల్పముగాఁ బ్రస్తావించె నని తద్జ్ఞు లందురు.

రేఫలు :

రేఫంబులు లఘ్వలఘువులుం దక్కం గలవిశేషంబులు నార్యవ్యహారంబులఁ దెలియుట శ్రేయంబు (25) అనుసూరిలక్షణమును గూడ వీరు చెప్పినట్లు గానరాలేదు. కాని సంజ్ఞాపరిచ్ఛేదములోఁ గొన్ని శకటరేఫలు గల శబ్దములు సూపిరి. అది దీని నుద్దేశించిన దయ్యేదునవకాశము లేకపోలేదు.

బాలవ్యాకరణమున నీచివరిసూత్రముచే సూరి దానులక్షణమును దిక్ప్రదర్శనముగఁ దెలిపితి నని సూచించుచు నిం దనుక్తము లయిన యంశముల నన్యమార్గమున నెఱుఁగవలయుటను స్పష్టము చేసెను.

అంతే గాక "శ్రేయంబు" అనుశబ్దముతో గ్రంథమును ముగించి యీశాస్త్రమును మంగళాంతముగాఁ జక్కగా నుపదేశించెను.

ఇది ప్రకీర్ణకపరిచ్ఛేదము

॥ ఇతి శమ్ ॥